
కాశీమజిలీ కథలు

9



కాశీమజిలీ కథలు

1 వ భాగము	వరప్రసాదుల కథ	20-00
2 వ భాగము	అదృష్టదీపుని కథ	20-00
3 వ భాగము	మందారవల్లి కథ	20-00
4 వ భాగము	విజయభాస్కరుని కథ	20-00
5 వ భాగము	శంకరుని కథ కాదంబరీ మహాశ్వేతల కథ	20-00
6 వ భాగము	భోజుని కథ	20-00
7 వ భాగము	విభీషణుని కథ	20-00
8 వ భాగము	దత్తకాదుల కథ	20-00
9 వ భాగము	విక్రమార్కుని కథ	20-00
10 వ భాగము	నారదుని కథ	20-00
11 వ భాగము	ప్రహ్లాదుని కథ	20-00
12 వ భాగము	పుండరీకుని కథ	20-00



శ్రీ ర స్తు
శ్రీ విశ్వేశ్వరాయనమః

కాశీమజిలీకథలు

తొమ్మిదవ భాగము

ఇది గోదావరీ తీరస్థితంబగు
రాజమహేంద్రవరంబున నివసించియున్న

బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవిచే

రచింపబడినది

పుట్టగుంట వీరయ్యా చౌదరి
అరండల్ పేట : : విజయవాడ - 2
చే ప్రచురింపబడినది

కాపీరైటు] **1983** [వెల : రూ. 20-00



కాశీమజిలీ కథలు
తొమ్మిదవ భాగము
విక్రమార్కుని కథ

రచన :
బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవి

ముఖచిత్రం :
బాపు

ప్రచురణ :
జనవరి : 1983

ముద్రణ :
శ్రీ లక్ష్మీగణేష్ ప్రింటర్స్
విజయవాడ - 12.

ప్రతులకు :
డీలక్స్ పబ్లికేషన్స్
విజయవాడ-2

వెల : రూ. 20-00

నా సహాధ్యాయి మధిర సుబ్బన్న దీక్షితకవి సర్వవిధముల ధన్యుఁడని వ్రాయుటకు మిగుల సంతసించుచున్నాను అతఁడు నాతో మును మున్ను కొన్ని గ్రంథములు గౌతమీ మాహాత్మ్యము లోనగునవి. వ్రాసియుండియు నిపుడు కాలాను సారముగాఁ గథలు వ్రాయుటకుఁ బ్రారంభించినాఁడు. చిన్నతనములో నుబుసుపోకకుఁ జెప్పుకొను కథలను బుచ్చుకొని "కాశీమజిలీలు" అను పేరుతోఁ జమత్కరించి కథా సంవిధానముం జతపఱచి మొదటి భాగము చెప్పి ముద్రించి ప్రకటించినాడు. అది ప్రజల మదులనాకర్షించినది. ద్వితీయ తృతీయాది భాగములు వ్రాయుటకు బ్రోత్సాహము గలిగించినది. ఇప్పటికి పన్నెండు భాగములైనవి. నేనీ కథలను పూర్ణముగఁ జదువ లేదు గాని యే భాగములోనో యొకటి రెండు కథలు మాత్రము చదివితిని. అది చదివినప్పుడు నాలో నాకే పరమాశ్చర్యము గలిగినది. నా సహాధ్యాయి విషయము నేను జెప్పుట కొంతవరకు దగదేమోకాని పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయ కథకుం బోలె మనోహరత్వము గలిగించినది. ఇట్లు నాటోట్లు వ్రాయుటకుం బూని కృత కృత్యులుగా లేరనియే నా నిశ్చయాభిప్రాయము. ఒక్కొక్క పురుషున కొక్కొక్క దానిలోఁ బ్రావీణ్యము గలుగుననుట నిశ్చయము. వాని కథ లుపకథలతోఁగూడి యొక పెద్దగొలుసువలె మనోహరములై యుండును. ఆ కథలలో ననేక నీతులు, ధర్మములు, ఆచారములు, శృంగారాదిరసములు, అధ్యాత్మావబోధక ప్రసక్తనములెన్నో యుండును. ఇవి సర్వజనాదర పాత్రములగుటయే నా చెప్పిన మాటలు సత్యములను టకుఁ దార్కాణమగుచున్నవి. గద్యశైలియు సుబోధమై పండితపామర హృద్యంబగు చున్నయది ఈ కథలు బృహత్కథవలెనె జగద్విఖ్యాతి గాంచుగాకయని కోరు చున్నాను.

ఇట్లు,

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బ్రహ్మశ్రీ పండిత మధిర సుబ్బన్న దీక్షిత కవిగారిచే రచియింపబడిన కాశీమజిలీ కథలు చదివి యానందించితిని. మృదుమధుర శైలిగలిగి నీతిబోధకములగు పద్యములతో నొప్పుచు బండితపామరజన మనోహరమై తగు నీ కథల విషయమై యభిప్రాయమీయ మే మనస్థులమయ్యు దత్కథాపఠన సంజాత హర్షాతిశయమే యిట్లు వ్రాయుటకుఁ బ్రోత్సాహపరచినది.

ఈ కథలు ప్రారంభించిన తరువాత నెంత పనిలోనున్నను చివరవరకు చదివినంగాని విడువబోవుటయే యుందలి రసాధిక్యము ప్రఖ్యాతమగు చున్నది. ఇందులకు లోకమే ప్రమాణము. వీని కథలని సామాన్యముగాఁ దలంపరాదు. శంకరా చార్యాది మహాపురుషుల చరిత్రములిందు వర్ణింపబడుటచే నిదియొక పురాణగాథా కోశ మని చెప్పుట సమంజసము. ఈ కథ లాంధ్రయోషకు నూత్నభూషా విశేషములై యొప్పుచున్నవని రూఢిగా చెప్పుచున్నాను.

ఇట్లు,

కావ్యనిధి శ్రీ చెలికాని లచ్చారావు

కొలఁది దినములనాఁడు దయాపూర్వకముగ నొసంగిన కాశీమజిలీలు అను పేరుగల భవద్విరచిత గ్రంథము నాకొసఁగుచు దీనిని జదివి యభిప్రాయమును దెలుపవలసినదియని సెలవిచ్చియున్నారు. తదేకదృష్టితో దద్గ్రంథము నందలి కొన్ని కథలను జదివితిని. అవి కేవలము కథలవంటివేకాక వ్యాకరణాదిశాస్త్ర సాంప్రదాయము నందేమి యలంకారాదుల యందేమి మన ప్రాచీనకావ్యముల కించుకయుఁ దీసిపోక పాఠకులకు మంచి సాహిత్యజ్ఞాన మలవఱుచుటకుఁ గడుంగడుఁ దగియున్నట్లు గ్రహింపఁగల్గితిని

ఇట్లు,

శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి

"కథావినోదమేయని మహర్షులు దాని జతుష్షష్టి విద్యలలో బరిగణించి యనుశాసించి అభివృద్ధి పరచిరి. ఇట్టి కథావినోదము వినోదమాత్ర ఫలజనకముగాఁ ధర్మాదిసాధనోపాయ మహత్తరంబగుట సర్వజనవేద్యమే.

కాశీమజిలీకథా నిబంధనము సర్వజన చిత్తాకర్షకంబనుటకును సందియము లేదు. దీనిలో రసభావ పుష్టియు గథాసంధాన కౌశల మట్లుండ జతుర్విధ పురుషార్థ తంబులగు మహాకవి వాఙ్మయములోని నవరత్నములు సాధారణ కథా కథనధోరణిలో వెదజల్లబడి యుండుటచే నివి పండితులకును, గావ్యకర్తలకును గూడ ప్రతిభోన్మేషణ క్షమంబులని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. ఇందు బాలసూక్తులను దప్ప సామాన్యులకు రుచింపని శంకరాచార్య చరిత్రము అతిరమణీయములుగా బరమార్థబోధకంబులుగ కథాధోరణిగా గూర్చబడినవి."

విశ్రాంతి చింతావినోదులకు జన్మసేవన తపఃఫలప్రాయంబగు తీయనియౌషధంబువలె నుండు నీ గ్రంథరాజమెంత పెద్దదిగానున్నను విసుగులేక యుత్తరోత్తర సంపుటముల కెల్లరును వేచియుందురని నిస్సంశయముగా జెప్పవచ్చును.

ఇట్లు,

మానవల్లి రామకృష్ణకవి *M.A.*

"శ్రీమత్పండిత మధిర సుబ్బన్న దీక్షితుల వారిచే రచింపఁబడిన "కాశీ మజిలీకథ" లను పేర నొప్పు కథాసమూహ మింత కాంధ్రదేశమంతయుఁ జక్కఁగా నెఱింగినదే కావున నేను బ్రశంసింపవలసిన యావశ్యకత లేదు. ఆ గ్రంథముల కిడిన కేవలనామము సహితము మనకుఁ బవిత్రమైన భావమును హృదయమున నుత్పాదింపఁ జేయుటయేకాక పూర్వకాలమున రాకపోకలకు మనకువలె సౌలభ్యములు లేకుండియుఁ గ్లేశపడియైన మన పెద్దలు కాలినడకతో పుణ్యపట్టణమైన కాశిని దర్శించి రాఁగలంత భక్తిశ్రద్ధలు వహించి యుండిరను నాశ్చర్యము గలిగించుచున్నవి. జనసమూహముల నాహ్లాదింపఁజేయుటకుఁ గథాకథనము మన హిందూదేశములో నతిప్రాచీన విద్యయే. దానికి రెండువిధముల ప్రయోజనము గలదు. ఈ కథలు ధర్మపరాక్రమముల తత్త్వ ప్రభావముల నుపదేశించుటయేకాక అప్పటి దీర్ఘకాల మార్గాయాసమును యాత్రికసంక్లేశమును తొలఁగించుచుండును. మతవిషయమునను ఆధ్యాత్మిక విషయమునను విశ్వాసములేక శంకాకళంకితులగు నేఁటివారికిని స్వభాషలో సులభశైలి వ్రాయఁబడిన యీ కథలు హిందూదేశమున నాటినుండి వేదశాస్త్ర పురాణాది విద్యాప్రపంచమున నేదియేది శ్రేష్ఠమో శాశ్వత సత్యమైనదో దానినెల్లఁ జెప్పి పునరుజ్జీవనము చేయుచున్నవి. ఇవి యనన్యసామాన్యమగు నద్భుతకథలలోని చమత్కృతి ప్రభావము చూపుచున్నను కల్పనచాతుర్యమునందును, భావముల యందును అశ్లీలధర్మసాంకర్యాది దోషములు లేక భాసిల్లుచున్నవి. కథలన్నియు పేరును సంవిధాన ధోరణియు సమస్తవిషయ సంగ్రాహకమగుటచే యట్లే [illegible] యొరల నిడి తప్పక హిందూపురాణ గాథాకోశమై సర్వవాఙ్మయమున కాదర్శమై యొప్పుననుట యసాధ్యముగాదు.

ఇట్లు,

బ్రహ్మశ్రీ శ్రీమాన్ **యమ్. కృష్ణమాచారి**

M. A. M. L. P. H. D.

సూచిక

మజిలీవరకు వచ్చు కథలు

శ్రీమహాగణాధిపతయేనమః

శ్రీ ర స్తు.

కాశీమజిలీ కథలు

తొమ్మిదవ భాగము

171 వ మజిలీ.

దుందుభి కథ

క. శ్రీవిశ్వనాథ హైమవ
తీవల్లభ భావజిత రతిప్రియ మేరు
ప్రగావాధిప కార్ముక కా
శీవాస ప్రమథప్రమథ సేవితచరణా!

దేవా! అవధరింపుము. మణిసిద్ధ సిద్ధప్రవరుండు శ్రీశుకపవర్గ మాన బుద్ధి శీలుండగు గోపకుమారునితోఁ గూడ నూటడెబ్బదియొకటవ మజిలీ చేరి యందుఁ గాల్యకరణీయంబులఁ దీర్చికొని వింతలం జూడం బోయిన శిష్యునిరాక నరయుచున్నంత వాఁడును.

గీ. హర్షవికసితవదనుఁడై యరుగుదెంచి
యతిపదంబుల కెరగి యిట్లనియె స్వామి!
యిల్లు విడచిన దాదిగా నెట్టి వింత
చూచి యెఱుఁగ మహద్భుతం జోద్య మయ్యె.

అని తాను జూచిన విచిత్రవిషయంబు లాపుస్తకాంతము కెఱిగించుటయు మణిసహాయుండును నయ్యుదంత మంతయు సంతోషకర గోచరముఁ గావించుకొని సంతోషవిస్మయావేశిత చేతస్కుండై యమ్మహర్షి యిట్లనియె.

గీ. బాపురే! వత్స! సెబాసు! భళిర! గోప!
నీవడిగినట్టి ప్రశ్నలన్నియును వింత
కథలుగానుండు నవి యెప్డు వృథలు గావు
కలుగదే? యిందులకు నొక్క కారణంబు.

నీవడిగిన ప్రశ్నయం దంత విచిత్రములు లేనప్పుడు నేతత్కథా ప్రసంగంబున నద్భుతవిషయంబులు గొనగట్టుచున్నవి. అవహితుండవై యాకర్ణింపుము.

ఉ. ఏఁబదియారు దేశముల కేశిరోమణియై నిరంతర
శ్రీ బహుళ ప్రభావితతిచే విలసిల్లి సముల్లసత్కవి
ద్వాబలదీప్త సత్కవియుతంబగుచుం దగు నాంధ్రదేశము
క్ష్మాబృదుత్తరీయమున విశ్రుతశైలనదీ పురాఢ్యమై.

అయ్యాంధ్రదేశ మధ్యభాగంబునుండియే కాదా భద్రాచల రామాచల పట్టిసాచల పద్మాచల ధవళాచలాది పుణ్యశైల విరాజిమాన తీరంబగు గోదావరినది ప్రవహించుచు నేడు మార్గంబుల వాహినియుం గలియుచున్నది. అట్టి తెలుగు దేశము నకుఁ బశ్చిమోత్తర భాగంబున నిరంతర కాంతారసంవేష్టితకూటంబులగు పర్వతకోటు లనేకములు విరాజిల్లుచున్నవి.

అందొకానొక శైలమూలంబున విశాలసమచతురంబగు భూ భాగంబు తృణకాష్ఠజలపూర్ణంబై యొప్పుచుండెను. ఆ ప్రదేశమునకుఁ బశ్చిమోత్తరదిగ్భాగంబుల సమున్నత శిఖరంబులగు భూధరంబులును దక్షిణ రెండుదిక్కుల మిక్కుటముగా నల్లికొనియున్న వెదురుపొదంబులును బట్టుగోటలై కాపుగాయఁ దదభ్యంతరమున,

సీ. జలపూరితంబులై సెలయేరు లొప్పుచు
గిరికూటములనుండి క్రిందుజార
సంపూర్ణముగా సర్వ సస్యంబు లింపార
ముక్కారు కేదారముల ఫలింప
ఫల దళ కుసుమ సంపన్నంబులగు వృద్ధి
కోన లొప్పార నుద్యానములుగ
బహువిధ మంటప ప్రాసాద గృహచిత్ర
శాలావళీ విశేషములు గ్రాల

గీ. నలకుఁ బోలుపొందు పక్కణాభ్యంతరమునఁ
గాపురము సేయుఁ బ్రథిత విఖ్యాతితోడ
దుందుభియనంగ దగు పుళిందుఁడు సిబ్బంది
లధిక సంఖ్యను లేపుడు తన్నాశ్రయింప.

కిరాత చక్రవర్తియని ప్రఖ్యాతి వడసిన యా దుందుభి యా యరణ్య భూ భాగంబుల కధికారియై జనులం బాలింపుచు మహాపురంబువలె మెరయుచున్న యప్పక్కణంబున నొసంగి పుళిందుని యొక్క భార్యయందు రాజసహాసంగను కుమారుని ... సంసారసుఖం బనుభవించుచుండెను.

మరియు నతండు ... యొకానొకనాఁడు గాలికొని మహారణ్యమధ్యంబులందుండు గోమృగ్యాది వన్యమృగంబులఁ [illegible] పెద్దలున్ని యున్నవాలు పిగింప దిక్కులంబులంగట్టి గజ సింహ శరభ శార్దూలాది క్రూరసత్వంబుల పకశారికా

ప్రభృతి విచిత్రపతత్రింబుఁ జంపకుండఁ బట్టికొని బోనులం బెట్టించుచుండెను. అదియునుంగాక,

సీ. ఎఱవట్టి తిరుగు కేసరినయిన నట లాని
మోము నే లంటంగఁ ద్రొమగలఁడు
మదమెక్కి కదిమిఁ గ్రుమ్మరు మహాకరినైనఁ
దెగువ దంతముపట్టి తిగయఁగలఁడు
కడుదెబ్బ దిని బొబ్బరిడు బెబ్బులి మొగానఁ
గరమిడినేలఁ ద్రొక్కంగఁగలఁడు
వడుగడు శరభంబు దరిమి యుద్ధము వచ్చి
గోళ్ళఁ బట్టి విదల్చి కూలఁగలఁడు

గీ. సంగఁ దక్కిన సత్వసంతతులు వాని
భుజబలంబున కెంత సభోగములను
గూతలిడి చెంతదరయఁరఁ జేతబట్టి
దుందుభి బలాసిఁడొంటి దుందుభి యనంగ

అక్కిరాతపతి యట్లు బహువిధ మృగంబుల విచిత్రపతత్రంబులఁ జంప కుండఁ బట్టికొని బోనులం బెట్టించి యింటికిం దీసికొనిపోయి యాటపాటల నేర్పి మహా రాజులకును నాటకాంగ్రకును నామృగాదుల నమ్మి బహుధనం బార్జించుచుండెను. ఆశ్రమ మృగంబులవలె నందలి మృగాదులు దుందుభి శిక్షణంబునం జేసి యన్యోన్య వైరంబులు విడిచి మైత్రితో మెలంగుచుండునవి.

వానియింటి కెటుచూచినను నాలుగు యోజనములవరకు మహారణ్యమే కాని తెరపిలేదు. అయ్యడవిలో గుబ్బములు నెద్దులు తప్ప బండ్లు మొదలగు యానములు నడువవు. అట్లయినను నానాదేశములనుండి మృగంబులఁ బక్షులఁ గొనుటకై మహారాజ ప్రేషితులగు పరిజనులు నాటగాంగ్రలును వాని యింటికి సంతతము వచ్చుచుం బోవు చుందురు.

అందు నేకుఁగులకు గుబ్బములకు మృగములకు పక్షులకు విశాలముగా వేరువేర శాలలు నిర్మింపబడియున్నవి. వాని పరిజనులు సంతతము మృగములకు కాట పాటలు నేర్పుచుందురు. వానిమందిరము మహరాజు మందిరముకన్న సుందరమై యున్నది.

వానికుమారుఁడు రాజవాహనుఁడు, కూఁతురు శశిమణియుఁ గిరాయంబున రెండేసులు వెషమ్యము గలవారయినను జూచువారికిఁ గవల పిల్లలని తోచకమానదు. వారి సౌందర్యము వర్ణనాతీతమై యున్నది. కిరాతకంబునందేకాక మహారాజవంశంబులం గూడ భూ మండలంబున నట్టిచక్కని బిడ్డలు పుట్టలేదని చెప్పుట యతిశయోక్తిగాదు.

రాజవాహనుఁడు చెల్లెలితోఁగూడ గజాశ్వారోహణమునందు, వ్యాయామము

నందు, విలువిద్యయందు నిత్యముసాధనముఁ జేయుచుండును. అప్పుడప్పుడు తండ్రితో క్రాంతారణ్యముల కరిగి యచట వేటపాటవముగూడ నేర్చుకొనుచుండును. రాజవాహనుఁడు పదునాలుగేఁడులు పూర్తికాక మునుపే విలువిద్యలయందు, మృగగ్రహణమునందు, గజాశ్వారోహణలయందుఁ దండ్రికంటె నధికుండయ్యెనని వాడుక వచ్చినది.

నిషాదపుత్రుఁడు సింహశార్దూలాది క్రూరమృగంబులకు గజాశ్వసారంగాది సాధుమృగంబులకు వైరంబు లేకుండునట్లు వానినెల్ల నొకచోట నిలిపి యాటలు నేర్పు చుండును. శ్రీమణియుఁ బక్షిశాలకుఁ బోయి శుకశారికాప్రభృతివిహంగములకు సంగీతము నేర్పుచుండును.

ఒకనాఁడు దుందుభి మృగపక్షి విశేషంబులం దీసికొని నా శబర సేనా పరివృతుండై దూరదేశారణ్యంబులకుం బోవుచుఁ గుమారుం జీరి పత్నీ! వింధ్యారణ్యంబు నకు నద్భుతమృగంబులు విచిత్ర పక్షి విశేషములు చాల వచ్చియున్నవి. యందున్న మన పరిజనులు వార్తలం జెప్పియున్నారు. మఱియు మన శాలలన్నియుఁ జోటుగలిగి యున్నవి. ఈ నడుమ జాల అప్రమత్తుఁడవుగదా! నేను గొత్తవానిం జెప్పువఱకు నిందున్నవాని నమ్మవద్దు, ఈ లోపల నెవ్వరేని వచ్చినచో వారిం గౌరవించి మరల రమ్మని చెప్పుము. అని బోధించి యతండు బలములతో వింధ్యారణ్యమునకుం బోయెను.

అని యెఱిఁగించునప్పటికి వేళయతిక్రమించినది. అవ్వలికథ పైమజిలీయందు జెప్పఁదొడంగెను.

172 వ మజిలీ

పుళిందిని — పత్నీ! రాజవాహనా! మహేంద్రపురమునుండి రాజకింకరులు దాదులు కొందఱు వచ్చిరఁట. వారిం బరామర్శించి గౌరవించితివా? మీ తండ్రిగా దూరలేక లోపము రానీయకుమీ. వా రేమిటికై వచ్చిరి ?

రాజవాహనుఁడు — అమ్మా! మహేంద్రపుర భర్తయగు వసుపాలుండను నృపాలునకుఁ గల్పలతయను గారాబుకూఁతురు గలదఁట. ఆమెకుఁ బక్షిజాతులయందు చాల ప్రీతియఁట. మనయొద్దనున్న వింత పక్షులను రకములను జూచువేడుకతో పెన్నికాతిపులుగులం బంపుమని యా కేసరసుందరముతోఁగూడ మూర్వుర దాసదాసీజనం బులఁ బంపినాఁడు. వారికిఁ దగిన గౌరవము గావించితిమి.

పుళిందిని — పత్నీ! మీ తండ్రి గారూర లేరుగదా! నీవు వెలలెట్లు చెప్పఁ గలవు ?

రాజ — అమ్మా! వెలలకుఁ బక్షిసంతతి చాల కొలఁదిగా నున్నది. తండ్రిగారు వచ్చినంగాని రకములు దొరకవు. ఆ మాటయె ప్రత్యుత్తరము వ్రాయు చున్నాను.

పులిందిని — పట్టీ ! గొప్పవారికి జాబులు వ్రాయునప్పుడు వారివారి మర్యాదల ననుసరించి వ్రాయవలసియున్నది. ఏది యెట్లు వ్రాసితివో వినిపింపుము.

రాజ — అమ్మా ! నేను చెల్లితో నాలోచించియే వ్రాసితిని. వినుము. మహారాజాధిరాజ రాజపరమేశ్వర రాజమార్తాండాది బిరుదాంకితులగు వసుపాల మహీపాల చక్రవర్తిగారి సముఖమునకుం సింహచక్రవర్తిగారి కుమారుండు రాజవాహనుండు వ్రాసికొన్న విజ్ఞాపన పత్రము. మీ కుమారిత కల్పలత నిమిత్తము యుత్తమపతత్రములం బంపుమని మా తండ్రిగారిపేర మీరు వ్రాయించిన చిత్రలేఖ చేరినది. మా తండ్రిగారు పక్షిమృగాదులం బట్టుటకై దూరకాంతారమున కరిగిరి. పదిదినములు తాళి వెండియు మీ దూతలం బంపితిరేని యుష్మత్పుత్రికారత్న మనోరథము సఫలముం జేయం గలము. అని వ్రాసితిమి. బాగున్నదా ?

తల్లి — పుత్రా ! ఈ బిరుదము లన్నియు నీకెట్లు తెలిసినవి ?

రాజ — వారి పరిజను లెఱింగించిరి.

తల్లి — మీ పత్రికలోం జివర వ్రాసినమాట వ్యంగ్యముగా నున్నది బాబూ ! మనోరథము సఫలము జేయుదుమనిన శంకింతురు. అది తీసి మఱియొక మాట వ్రాయుము.

రాజ — పోనీ, నీ కూంతురి యభిలాష తీర్తుమని వ్రాయవచ్చునో ?

తల్లి — అదియును బాగులేదు.

రాజ — కోరికతీర్తు మనిన తప్పా ?

తల్లి — మనోరథము, అభిలాష, కోరిక, ఇవి యన్నియుం బర్యాయ పదములే. ఆ మాట లేమిటికి ! మీరు కోరిన పక్షులం బంపుచున్నామని వ్రాయ రాదా !

కూంతురు — అమ్మా ! శంకించుకొనిన నన్నియుం దప్పులుగానే కనంబడుచుండును. మనోరథ మనినం దప్పులేమి తుదకు వలదు. అదియే యుండనిమ్ము. అన్నా ! పత్రిక మడిచి యిచ్చి వానిం బంపివేయుము.

అనంతరము నగుమొగముతో రాజవాహనుం డా పత్రికపై వ్రాలుజేసి వారి కిచ్చి యంపెను. మఱికొన్ని దినంబులకు దుందుభి యనేక విధమృగ పక్షిజాతులం బట్టించుకొని యట్టహాసముతో నింటికివచ్చెను.

వాని పరిజను లాయాసత్త్వంబులం బోనులం బెట్టియుం గట్టియు, పక్షిజాతులం బంజరంబులం జేర్చియు నాయాశాలలు నించిరి. రాజవాహనుండు చెల్లెలితోంగూడం దండ్రియొద్దకుం బోయి వసుపాలుండు పంపిన వర్తమానము దెలియం జేయుచుం దండ్రివెంటం గ్రొత్తగాం దెచ్చిన జంతువులం జూడ నాయాయి సాలలకుం బోయి

సీ. ఇది మృగేంద్ర విశేష మీజంతువునుబట్టి
బదిదినంబులు పెట్టి నదను గాక
యిది మహానాగంబు మదమెక్కి తిరుగంగఁ
బట్టికొంటిమి గోఁత బడఁగఁ జేసి
శరభేంద్రమిది దీనిసంచార మెఱుఁగ ని
ర్వదిదినంబులువట్టె వలలు బన్న
నిది వింతపులి యొక్క పదమునఁ బట్టితి
మునికొల్పి కుక్కల నరమగతుల

గీ. ననుచుఁ దత్తన్మృగ గ్రహణవిధాన
మెఱుఁగ జెప్పుచుఁ దండ్రి ముం దఱుగుచుండ
వినుచుఁ జూచుచు వెనువెంటఁ జనిరి పిల్ల
లక్కజముతోడ మృగశాల లన్ని తిరుగ.

తండ్రి వెనుకఁబోయి వారట్లు మృగవిశేషములన్నియుం జూచి సంత సించుచుఁ దరువాతఁ బతంగశాల కరిగి యందుఁ గ్రొత్తగా దెచ్చిన శకుంత సంతాన ముల నెల్ల బరికించుచు నందు,

సీ. తెక్కలు మృదువులై చక్కని మైదాయఁ
బాలపిట్ట వితాన గ్రాలఁ గొంత
నెమలిపింఛెముఛాతిఁ గొమరార వాలంబు
కుక్కుటంబున కట్టు కుచ్చు కలిగి
బొలుపొంద రాయంచ పోలియొకకొంత
నడల శారిక బెడంగడరఁ గొంత
యింద్రచాపమునిగ్గు లీను మాలిక కంఠ
సీమ నొప్పార రాజిలుచబోలి.

గీ. యరుణపదునాసికలు మనోహరత సమర
లలిత మణిభూషణాంబరాదుల ధరించు
నట్లు చెలువొందు నొక్క విహంగమంబు
వారి కాలోకనోత్సవమ్మై రహించె.

అదృష్టపూర్వమై గఱుతెక్కలతో ముద్దులమూటఁగట్టు పికిర ప్రవరంబును గని యాబిడ్డ లిద్దరు సుబ్బుచు గొబ్బన నాది నాది యని దాని నంటుచుఁ దండ్రితో జనకా ! ఈ వింతపతంగ మెందు దొరికినది ? దీని పేరేమి ? దీని యాకారమునకుఁ దగినట్లు స్వరమాధుర్యము గలిగినచోఁ గాంచనమునకుఁ బరిమళ మబ్బిన ట్లుండును గదా ? దీని వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నతం డిట్లనియె.

వత్సలారా ! ఇది యేజాతి పతంగమో తెలిసినదికాదు. కొండవాండ్రెవ్వరు

చెప్పకపోయిరి. ఇంతకు మున్నిట్టిదానిం జూచినవారు లేరు. ఒకనాఁడు సాయంకాలమున వింధ్యపాదంబున నొక చూతపోతము కొమ్మపై వసించి రెండు పక్షులు మనోహరస్వరంబున సంగీతము పాడుచుండెను. దేవత లెవ్వరో వచ్చి పాడుచున్నారనుకొని మేమా ప్రాంతములకుఁబోయి చూచితిమి. పత్రరథములని తెలిసికొని మెల్లగా నచ్చు లొగ్గించి వలలం బన్ని యతిప్రయత్నముతో నీపిట్టం బట్టుకొంటిమి. రెండవది పాఱిపోయినది. దానికొఱకుఁ బది దినము లా యరణ్యము లన్నియు వెదకించితిమి. దొరకినదికాదు. పట్టువడినది మొదలు నీపిట్ట మౌనముద్ర వహించినది. ఎన్నఁడైన నాఁడు పాడిన పాట పాడునని పరిశీలించుచుంటిమి. ఏమియు మాటాడదు. రెండు మూడు దినము లాహారము గుడిచినదికాదు. ఇప్పుడు తినుచున్నది. ఇదియే దీని వృత్తాంతమని యెఱింగించిన శ్రమణి యిట్లనియె.

తండ్రీ! దీని నేను పెంచుకొని మాటలాడించెద నెవ్వరికి నమ్మఁగూడదు. కల్పలత దీనకెంత సొమ్మిచ్చినను నమ్మనీయనని పలికిన నవ్వుచు దుందుభి కల్పలత యెవ్వతె? ఈ పతంగము తెలంగదియే యెఱుంగునని యడిగిన రాజవాహనుఁడు కల్పలత యన పసుపాలుని కూఁతురు. ఆమెకుఁ బక్షిజాతులయందుఁ జాల ప్రీతియఁట. వింతశకుంతమున కెంతసొమ్మైన నిచ్చి కొనునట. ఆమె పరిజనులు మీ రూరలేనప్పుడు వచ్చిరి. తిరుగాఁ బది దినములలో రమ్మంటిమి. అందుల కాబోఁటి కమ్మెదరేమోయని యనుచున్నదని చెప్పిన విని దుందుభి పుత్రికం గౌఁగలించుకొని ముద్దుపెట్టుకొనుచు తల్లీ! నీకంటె నాకా వాల్గంటి యెక్కువదియా! ఈ పక్షిని నీవే పెంచుకొనుము. అన్నయ్యకుగూడ నియ్యకుమని పలుకుచు నప్పుడే దాని బంగారు పంజరమునఁ బెట్టించి శ్రమణి గృహంబున కంపెను.

పులిందకన్యకయుఁ దన నెలవునకుఁబోయి యా పంజర మంతయుఁ దోమించి యా పిట్టను వేడినీళ్లతోఁ గడిగి తడియొత్తి పొగవైచి దృష్టిదీసి మంచి ఫలముల దినిపించి ముద్దు పెట్టుకొనుచుఁ బతంగపుంగవా! ఒక్కపలుకు పలుకుము. నీ స్వరమున మిక్కిలి మాధుర్యము గలదని వింటిమి. ఏదీ, ఏదీ పలుకుము. నిన్ను నా బిడ్డగాఁ జూచికొనియెద నెవ్వరికి నమ్మనీయను. దైవముతోడు. మాటాడుము అని బ్రతిమాలికొనియెను.

అప్పుడా విహగవరము పులిందబాలా! నీ లాలన వలన నాకుఁ జాలసంతసము గలిగినది. మీరు కిరాతులు. హింసింతురని యింతదనుక మౌనము వహించి యుంటిని. నీ చర్యలు పరీక్షించితిని. నీ రక్తసంబంధీకు [illegible] కారణజన్ములు. [illegible] సమస్త [illegible] రహస్యములు లేవు. నాకు [illegible] ఏది నీ కభిరుచియో దానిం జెప్పుము సంతోషము గలుగఁ జేసెదను. అని యుపన్యసించిన [illegible]నందమంది [illegible]

నయ్యుంచువఱకు తొందరగా నన్నక్కడకు రప్పించుకొని దాని మాటలతెఱం గెఱింగించినది. అతండు దానిం దువ్వుచు నందజాకల మార్తాండమా! భవదీయ పాండిత్య ప్రకర్షము తెలుపగ నొక పాటపాడుము. ముద్దులమూటా! ఏదీ నీ స్వర ప్రాగల్భ్యము గనుపఱుపుము. అని ప్రార్థించిన విని యా నీలపక్షివరంబు సంగీతభంగీ తరంగితముగా నీశ్లోకము జదివినది.

శ్లో. ఓంకారంజనమేవ వర్ణరచనా శ్రుత్యా న కస్య ప్రియా
నానాలంకృతయశ్చ కస్య న మనస్సంతోష మాతన్వతే
కావ్యే కింతుసతాం చమత్కృతః సూక్తిప్రబంధాస్ఫుటం
శీఘ్రగ్రాహ్యమితి త్రిప్రణయినః కాంతరిటా తాషప.

శ్లో. సరస్వతీ విభ్రమదర్పణానాం
సూక్తామృత క్షీరమహోదధీనాం
సన్మాన సోల్లాససుధాకరాణాం
కవీశ్వరాణాం జయతి ప్రకర్షః.

అని చదివిన విని వారిద్దరు బెద్దగా మురియుచు నా పక్షీంద్రమును ముద్దు పెట్టుకొని విహంగమ లలామా! నీ స్వరము హృదయంగమమై యున్నది మఱియు వినోదకరమైన కథ యేదైనం జెప్పి మాకు సంతోషముఁ గలుగఁజేయుమని కోరిన నా విహగవరం బొక్క కథ యిట్లు చెప్పఁదొడంగెను.

173 వ మజిలీ

విజయపాలుని కథ

కళింగదేశమున విజయపాలుఁడను నృపాలుఁడు తేజస్వినియను భార్యతో రాజ్యముఁ జేయుచుండెను. అప్పుడమిఱేఁడు దాక్షిణ్యవంతుఁడు పరాక్రమశాలి సత్యసంధుఁడని ప్రఖ్యాతివడసెను. ఆ యుర్వీశునికడ సుమతి యను బ్రాహ్మణసచివుఁడు అంతరంగిక మిత్రుండై మెలఁగుచుండెను. మిగుల గుణవంతుఁడగు సుమతి నిష్కాపట్యంబున రాజసేవ సేయుచుండెను. రాజదంపతులకు సుమతికిఁ జాలచనవు గలిగియున్నది. ఎంత పరిచయము మున్నను నతఁడు తలి నెఱిఁగియె నడచుచుండెను.

ఒకనాఁడు రాజదంపతులు లోక నాటకమును జూడఁబోయిరి. అందొక నటుని నాట్యమును గుఱించి ప్రశంసింపుచుండ సుమతి యందలి స్ఖాలిత్యములఁ దెలియఁజేయుటయు రాజు నీకు నాట్యమందుఁ బరిచయమున్నదా? అని యడిగెను. కలదని యతఁడు చెప్పెను. ఏదీ మా యెదుట నీ నటనపాటవము జూపుమని యడిగిన నతండు చేసి సుర మనుష్యపశ్వాది విశేషంబులం జూపి వారి నాశ్చర్యాంబుధియందు నోలలాడించెను.

మఱియొకనాఁ డొకవైణికుని గాన మాలించి యిం దేమైన లోపము లున్నవా ? అని యడిగిన సుమతి తాను మనోహరముగా వీణ వాయించి యితర వైణికునిపాటలో లోపములఁ దెలియఁజేసెను. రాజు సంతసించుచు నీకేయే విద్యల యందుఁ బరిచయము గలిగియున్నదని యడిగిన నన్నివిద్యలు వచ్చునని యుత్తర మిచ్చెను. వెఱగుపాటుతోఁ నీవు మల్లయుద్ధముఁ జేయఁగలవా ? అని యడిగినఁ జేయుదునని చెప్పినంత రాజే వాని దాపలోఁ బరీక్షించి యోడిపోయెను. అదిమొదలు రాజునకు వానియందుఁ బ్రేమగలిగియున్నది. ఒకనాఁడు సుమతి రాజు భోజనముఁ జేయుచుండ దండను గూర్చుండి వినోదములగు కథలు చెప్పుచుండెను. అప్పుడు వంటవాఁ డేమియో పిండివంట వడ్డించెను, సుమతి వాని వైమనస్యము గ్రహించి యా వంటకముఁ దినకుండ నాయంకపఱచి యిందేదియో దోషమున్నదని నిరూపించి చెప్పెను.

రాజు దాని నా వంటవానిచేఁ దినిపించుటయు వాఁడది తినిన గడియలోఁ గన్నులు దేలవైచుచు మహారాజా ! నే నపరాధిని. నీ శత్రుఁడగు మధువర్మ ప్రేరణంబున నీ యింట వంటవాఁడుగాఁ బ్రవేశించి వంటకంబున విషంబిడితిని. సుమతి నా కపటము గ్రహించెను. నిజము చెప్పితిని. నన్ను రక్షింపుము నా దారి నేను బోయెద నని ప్రార్థించెను.

రాజు సుమతిం గౌఁగిలించుకొని ప్రాణదాత వైతివని పొగడుచుఁ దదను మతిని వంటవానికి విషభగ్నమగు నోషధి నిప్పించి మన్నించి విడిచిపెట్టెను. రాజు నను నాఁటంగోలె సుమతియందు మఱియు ననురాగ మధికమై ప్రాణముకన్న నెక్కుడగాఁ జూచుచుండెను. విజయపాలునకు సహజ విరోధియగు మధువర్మ వంటవాని వలన సుమతి వృత్తాంతము విని శత్రువధికుండై యున్నవాఁడని తలంచి మిక్కిలి బలవంతుఁడగు మందపాలుఁడను నృపాలు నాశ్రయించి విజయపాలుని మీఁదికి దండెత్తఁ బోదురమ్మని కోరుకొనియెను.

ఇరువురురాజులు చతురంగబలముతో నరుదెంచి హఠాత్తుగా నొకనాఁటి రాత్రియందు [illegible] విజయపాలుని నగరము ముట్టడించిరి. విజయపాలుండది యెఱింగి శత్రుబలము [illegible] వగచుచు సుమతిం జేరి యిప్పుడు మనమేమి చేయఁదగినది [illegible] మహారాజా ! విజయుఁడు సూర్యోద యమునకు [illegible] జూడుము నాప్ర [illegible] లేపకాలం కృతవిగ్ర హాలంకృ [illegible] ప్రకాశమాన నవ్యఖడ్గంబై మదిపాలుఁడున్న [illegible] నేనింకేమి చూతును. [illegible] విజయపాలుఁడు [illegible] దున్నాడు. వా [illegible] విజయపాలుని మీఁదికి దండెత్తి వచ్చెను.

ఇది మాకుఁ బ్రియముకాదు. అధర్మము. రేపు సూర్యోదయము కాకుండ నీయూరు విడిచి పొమ్ము. లేకున్న మేము నీమద్య మాపుదుమని మహేంద్రుడు మీ కెఱిఁగింపు మనియె. వీనికిఁ బ్రత్యుత్తర మేమిత్తునని యడిగిన గడగడ లాడుచు నాయొడయఁడు ఇతఁడెట్టివాఁడు కానిచో నీవ్యాహమధ్యమునకు రాఁగలడా ? ఇది సత్యము కావచ్చునని నిశ్చయించి చేతులు జోడించి యోహో ! త్రిలోకాధిపతియగు నింద్రుని సందేశము మన్నింపకుండుటకు నేనెంత వాఁడ ! వారి సెలవు ప్రకారము కావించెద నన్నుగ్రహింపుఁడని చెప్పుము. అని పలికి యతని నంపి సూర్యోదయము కాకుండఁదిన బలముల మరలించుకొని నిజనగరంబునకుఁ బోయెను. నిస్సాహాయుఁడగు మధువర్మ బలములను విజయపాలుని వీరభటులు సులభముగాఁ బారదోలిరి.

రాజు సుమతి చేసిన యుపకారమును వేతెఱంగులఁ గొనియాడుచుఁ దన భార్య యొద్ద నతని సుగుణములఁ బెద్దగా సగ్గించెను. సుమతి గుణవంతుఁడేకాక మిక్కిలి రూపవంతుఁడు. పిన్న వయస్సువాఁడు. రాజుభార్య వానిం జూచినప్పుడెల్ల నల్లమున నించుక వికారము నొందుచు సంతతలో నదంచుకొనుచుండునది. వాని గుణగౌరవము విన్న కొలఁది క్రమంబున సయ్యనురాగము వృద్ధి నొందు చుండెను.

శ్లో. కులీనా రూపవత్యశ్చ నాథవత్యశ్చ యోషితః
మర్యాదాసు నతిష్ఠంతి స దోషః స్త్రీషు నార్యః

స్త్రీలు మంచి కులంబునంబుట్టినను రూపవతులైనను భర్తగల వారయ్యును నియమము గలిగియుండరు. స్త్రీలయందుగల పెద్దదోషమిదియే. మఱియు

శ్లో. స్త్రియంహి యః ప్రార్థయతే సన్ని కర్షం చగచ్ఛతి
ఈషచ్చ కురుతే సేవాం స్త్వమయంతి కులస్త్రియః.

స్త్రీలు సమీపమందుండి ప్రార్థించు వాఁడెట్టివాఁడైనను వాని ననుగమింతురు.

రాజపత్ని సుమతి [illegible] బర్రాక్రమమును తలంచుకొని విరాళిం గుందుచు నొకనాఁడు భర్తతో నిట్లనియె. ప్రాణేశ్వరా ! నాకు వీణా పరిశ్రమ చేయవలయునని చాలాకాలమునుండి యుత్సాహము గలిగియున్నది. అయ్యభిప్రాయ మిప్పుడు మీతోఁ జెప్పక మనసులోనే యడంచుకొని యుంటిని. మీరు మదంతికలంబునఁ దెల సడివి నోదముగా నాకెట్టింపుచుండ మహోత్సాహముగా వీణ వాయవలయునని కోరిక. అయ్యభిలాష తీర్పరా ! అని యడిగిన నతండు ఓహో ! దీనికి నన్నింత ప్రార్థింప నేల ? మంచి వైణికుండు మనయింటనే యున్నవాఁడు గదా ? అతఁడు [illegible] వానివలన నేర్చుకొనుము అని చెప్పెను.

ఆమాట విని రాజుభార్య అయ్యో ? [illegible] సెలవిచ్చి [illegible] నింట నిట్లనీతిని. మీరే నాకు నీవ్యాసంగముసింపుము. అని పలికిన విని యతండు సుమతిం బిలిచి మిత్రుఁడా ! తేజస్వినికి వీణ నేర్పవలెనను యభిలాష గలిగిన

డఁట. నీవు మాకాంతరంగిక మిత్రుఁడ వగుట నీ కేయాటంకమును లేదు. ఆమె కోరినప్పు డెల్లఁబోయి వీణ నేర్పుచుండుమని నియమించెను.

సుమతి మహాప్రసాదమని మంచి సుముహూర్తమునఁ బ్రారంభించి నిర్వికారమనస్సుతో నామెకు వీణ నేర్పుచుండెను. ఆచంచలాక్షి పరిజనుల దవదావుల నుండనీయక యేకాంత ప్రదేశమునఁ గూర్చుండి సుమతియొద్ద వీణ నేర్చుకొనుచుండెను. ఒకటి చెప్పిన నొకటి చేయును. స్వరము చెప్పిన గీతము గీతమనిన పదము, పదమనినఁ గృతిపాడును. ఒకరాగము పాడమనిన వేరొక రాగము పాడినప్పుడు నాక్షేపించుచు విలాసముగా మోముపలక్షించుచు శృంగారలీలలఁ బ్రకటించుచుండెను

సుమతి యామె రాజపత్నియను గౌరవమున నేమియు మారుపలుకక యామేడియ యేది పాడిన దానితోనే తప్పులు దిద్దుకొనుచు నేర్పుచుండెను. నాలుగు దినములట్లు గడచిన నొకనాఁడా చపలనేత్ర వారచూపు లతనిమోముపై వ్యాపింపజేయుచు నోహో! విచక్షణుఁడా! నీ శిక్షణము చక్కఁగానున్నది. క్రొత్తకల్పన యేదియుం జెప్పవు. నేను బాడిన దానిలో నందుకొని గొణగెదవు. నీ మనస్సు వేఱొకచోట నున్నదికాఁబోలు. నీసాంగత్యము నాలుగు దినములనుండి గలుగుచున్నది. ఇంచుకంతయును ఫలము గనఁబడలేదని పలికిన విని యులికిపడి యతండిట్లనియె.

సుమతి—అమ్మా! నామార్గము ననుసరింపక నీయిష్టము వచ్చినట్లు పాడుచుంటివి. నేనేమి చేయుదును?

రాజపత్ని—అమ్మా యనుటకు నేను ముసలమ్మను గాను. దేవీ అనరాదా? తరుణీ అనరాదా! మఱియును అట్లు చేయరాదని నన్ను మందలింపరాదా? నీవసవర్తినై యుండిని. ఇటుపిమ్మట నీయిష్టము వచ్చినట్లు నియోగించుము. అర్థము చెప్పితి నేను శిక్షింపుము.

సుమతి—తల్లీ నీవు రాజపత్నివి, నిన్నుఁ దరుణీయని పిలువవచ్చునా? మఱియు నిన్ను శిక్షించుటకు నేనెంతవాఁడను?

రాజ—నీకు నేను వృద్ధురాలుగాఁ గనబడుచుంటిని కాఁబోలు పోనిమ్ము. శిష్యురాలిని మందలింపఁగూడదా?

సుమ—నిన్నేమని మందలింపను? మందలించుటకుఁ జిన్నదానవా?

రాజ—అవును. నీమనస్సులో నేను పెద్దదాననుననియే యున్నది. నాకుఁ దెలియును. అందులకే యుపేక్షించుచుంటివి. కానిమ్ము, చిన్నదాననో పెద్దదాననో నావై దగ్గము చూచిన పిమ్మట నీకే తెలియగలదు.

సుమ—నీమాటలు నాకేమియుం దెలియవు. నే నవ్వలికిఁ బోవలసి యున్నది. సారెల సవరించి తంత్రుల నాలాపింపుము.

రాజ — ఏతీగపైనే వ్రేలెట్లు నొక్కవలయునో నాకుఁదెలియదు. నీచేతితో నా వ్రేళ్ళు పట్టుకొని తీగలపైనొక్కి పలికింపుము.

సుమ — అయ్యో! బొత్తుగా వీణాపరిశ్రమ లేనిదానివలెఁ జెప్పుచుంటివే! ఓనమాలు గూడఁ జెప్పవలయునా యేమి?

రాజ — తప్పక చెప్పవలయు; నేనంతయు బరవశనై మరచి పోయితిని.

సుమ — పరవశత్వ మేల!

రాజ — నిన్నుఁ జూచుటచే నీవయసు, నీరూపము, నీగుణంబులు నా హృదయ మాకర్షించినవి. హృదయశూన్యురాలి కేమి చెప్పిన దెలియును?

సుమ — తల్లీ! పుత్రిగుణంబులు తల్లికిఁ బ్రియములగునట్లు నాగుణంబులు నీకు మనోహరములైన నగుంగాక దానం దప్పేమి?

రాజ — వయసుకాఁడా! నీ మెడగ నొడువులు నాచెవిం బడవు. గడుసు వాఁడవు. నాచే నటింపఁజేసిన నెఱుంగ నట్లభినయించెదవు. నిజము దాచనేల? వినుము. నే నీ వీణాపాఠన నెపంబున నిన్నిందు రప్పించితిని కాని నాకు దీనియందు ప్రీతియు లేదు. నీయందు గాఢానురాగము గలిగినది. నిన్నుఁ గామించితిని. నాయభిలాషఁ దీర్పుము. తెలిసినదా?

సుమ — (చెవులు మూసికొని) దేవీ! నీవు స్వామిభార్యవు. నాకేగాక లోకమున కెల్లఁ దల్లివి. నీవు దుష్టురాలవై తేని రాష్ట్రమంతయుం జెడును. ధర్మ విరుద్ధము. అట్టిపనికి నేనంగీకరింపను.

రాజ — ఇది యధర్మమని యెట్లు చెప్పఁగలవు? ధర్మమేయని నేను వాదింప గలను. వినుము. స్త్రీలు పక్వాన్నము వంటివారు. అందరును భుజింపఁ దగినవారు. అని శాస్త్రములోనే వ్రాయఁబడియున్నది.

శ్లో. పక్వాన్న మివ రాజేంద్ర! సర్వసాధారణాః స్త్రియః
తస్మా త్తాసు న కుప్యేత న రజ్యేత రమేత చ.

అని యుండగా మొన్న మొన్ననే లోకమర్యాద నిమిత్తము పరస్త్రీ గమనము నిషేధించుచు శ్వేతకేతుఁడను మహర్షి స్త్రీలకు గమ్యాగమ్య వివక్షతఁ దెల్పి పెట్టెను.

శ్లో. మద్యపానా న్నివృత్తిర్వై బ్రాహ్మణానాం గరోస్సుతాం
పరస్త్రీభ్యశ్చ లోకానా మృషే రౌద్దాలకేరపి।
తతః పితు రనుజ్ఞానా ద్గమ్యాగమ్యవ్యవస్థయా
శ్వేతకేతు స్తపోనిష్ఠ స్సుఖం శాస్త్రం నిబద్ధవాన్.

లేనిపోని శాస్త్రమును గల్పించి స్త్రీల కపకారము చేయఁ జూచిన శ్వేతకేతుని మాటయే వేదవాక్యమా! అంతకుఁ బూర్వము వారందరు భ్రష్టులేరా?

భ్రష్టులేయైనచో వారి సంతతివా రుత్తము లెట్లగుదురు ? ఇదంతయు లోకవిడంబనము నిమిత్తము గల్పించినది దీనం. బరమార్థహాని యేమియు లేదని నేను ఘంటాపథముగా వాదింపఁగలను.

సుమ — నీ వాచము వేశ్యాలాపము వలె నిరర్థకము. నే నంగీకరింపఁజాలను. ప్రభుద్రోహపాతకము నన్ను బాధింపక మానదు.

రాజ — సీ ! మూర్ఖుఁడా ఇట్టి రూపవతి యాసించి వచ్చి నిన్నభిలషింప నిరసత్వముఁ జూపుచుంటివి. నీ కళావైదగ్ధ్యము కాల్పనా ?

సుమ — దేవీ ! కళావైదగ్ధ్యము పరదారపరిగ్రహణమునకా ? చాలు చాలు నీ చిత్తము మరలించుకొనుము.

రాజ — ఆహా ! మిక్కిలి యనురాగముతో నిన్నుఁ గామించి పరవశనై వచ్చిన నన్నుఁ దిరస్కరింపుచుంటివి. దయాశూన్యుఁడా ! నా కిఁక మరణమే శరణము. కాని నీ యంతము జూచిన పిమ్మట మృతి నొందెదను.

సుమ — శ్లో॥ వరం యద్ధర్మపాశేన క్షణ మేకంహి జీవితం
వరం న యదధర్మేణ కల్పకోటి శతాన్యపి.

తల్లీ ! అధర్మమున బెక్కేండ్లు జీవించుటకంటె ధర్మపాశబద్ధుండై క్షణకాలము జీవించుటయే శ్రేయము. అకృతపాపుండనగు నా కిప్పుడు మరణమే మేలు. నీతోఁ గలుసుకొనుట నరకపతనమునకు హేతువు.

రాజ — నా మాట వినుము. వ్యర్థముగా మన యిద్దరి ప్రాణములేల పోఁగొట్టెదవు ? రాజు నా మాట జవదాటఁడు. వారితోఁ జెప్పి నీ కనేక గ్రామము లిప్పించెదను. సామంతుల నెల్ల నీ పాదాక్రాంతుల గావించెదను. పెక్కేల ? గుణోజ్వలుఁడవగు నీవే యీ రాజ్యమున కధిపతి వగుదువు. నిన్నుఁబరిభవించువాఁడెవ్వఁడు? నిశ్శంకముగా నా యౌవన మనుభవింపుము.

సుమ — (ఇంచుక యాలోచించి) దేవీ ! నీకింత యభిలాషగా నుండిన నట్లే కావించెదను. తొందరపడిన రహస్యభేదము కాగలదు. కొన్ని దినములు సైరింపుము. సర్వనాశనకరమగు నీ విరోధము నా కేల? అని యామెకాస కొలిపి సంతోషపరచి యాపట్టు తప్పించుకొని అమ్మయ్యా ! అని నిట్టూర్పు విగుడింపుచు నప్వలికిఁ బోయెను.

రాజపత్ని యతని యందు బద్ధానురాగయై వాని ననుసరించి క్రమ్మఱయు నెప్పుడెప్పుడని యడుగుచుండ నిదిగో యదిగోయని కొన్ని దినములు గడపెను. కాలవ్యవధి సహింపక యాచంపక గంధి వీణావాదన కైతవంబున వానిని దాపునకురప్పించుకొని గట్టిగా నిర్బంధించి యడిగినది. ప్రాణత్యాగమునకైన సమ్మతింతును గాని, యప్పని కొప్పుకొనని యతఁడప్పు డామెతోఁ జెప్పక తీరినదికాదు.

క్షణకాల మామె యవయవములన్నియు విడిపోయెనట్లు కదలలేక నిలువం బడియుండెను. అంతలో హృదయమున మన్యుదేవత యావేశించినది. మేనఁ జమ్మటలు గ్రమ్మినవి. ఓరీ! దురాత్మా! ఆసన్నమృత్యుండవగు నీకు నా మాటలు చెవి కెక్కునా? నీ విట్టి కొంకరివని యెఱుంగక నీ మాట నమ్మి యింతకాల ముపేక్షించి తిని. నాఁడే నీ పని పట్టవలసినది. నీ యాయుశ్శేష మిన్నిదినము లీడ్చుకొను వచ్చి నది ఛీ! ఛీ! నీవు వట్టి నిర్భాగ్యుఁడవు. నీ శీల మెఱుంగక నిన్ను గామించుట నాదే తప్పు అని నోటికి వచ్చినట్లుగా వానిం దిట్టుచు నొవలు చీరుకొన తొరవులు దీసి తల విరియఁ బోసికొని కోపగృహంబునఁ బండుకొనియుండెను.

రాజు వాడుకప్రకార మంతఃపురమునకు వచ్చి యందు భార్యం గానక నలుమూలలు వెదికి కోపగృహంబున నున్నదని తెలిసికొని యచ్చటికిఁ బోయి తద్వి కారమును బరిశీలించి గ్రుచ్చి యెత్తికూర్చుండఁబెట్టి ప్రేయసీ! యిది యేమి కర్మము? ఇట్టి వికార వేషమేమిటికిఁ బూనితివి? నిన్నెవ్వ రవమాన పరచిరి? నిజముచెప్పుమని గ్రుచ్చి గ్రుచ్చి యడుగుటయు, నక్కుటిలకుంతల కుంతలముల నెగఁద్రోసికొని కన్నీరుఁ దుడుచుకొనుచు నిట్లనియె.

రాజా! సుమతి మహాగుణవంతుఁడనియు నీతి మంతుఁడనియుఁ బలుమారు నా యొద్దఁ బొగడుటం జేసి నిజమని సంగీతము నేర్పింపుమని మిమ్ముఁ గోరికొంటిని. చిన్నవాఁడు రూపవంతుఁడగు పరపురుషుని నా యొద్దకుఁ బంపమనుట నాదే తప్పు. వాని టక్కరితన మంతయు యథార్థమని నమ్మి మీరందుల కంగీకరించిరి. వాఁడు వట్టి ద్రోహుఁడు ఒకటి రెండు దివసంబులు నేర్పినట్లే నేర్పి పరిహాస మాట మొదలు పెట్టెను. ఎఱుగనట్లుగాఁ గొన్ని దినములు వినిపించుకొనక సంగీతపు ధోరణినే యుంటిని. వాఁ డదేపనిగా శృంగారలీలలు వెల్లడింపుచు నాకు మనస్సంకటముగలుగ జేసెను. వీణాగానమందుఁగల నభిరుచిచే నితరాంతరాయములఁ బరిగణింపక యెట్లో విద్య నేర్చుకొనుచుంటిని. సిగ్గు, సిగ్గు, నిన్న వాఁడు చేయఁబూనిన పని చెప్ప సిగ్గు. వెక్కెల? నా పాతివ్రత్యభంగము కాకుండ వానిచేతినుండి తప్పించుకొని యిట్లా వలఁ బడుట మదీయ పుణ్యకృతముకాక వేరు కాదు. అగ్ని నొడిగట్లు కొనినట్లు వానిందెచ్చి యింటఁ బెట్టితిరి నా వ్రతమునకే కాక రాజ్యమునకుఁ గూడ భంగము చేయదలంచు కొనినట్లు తెలియ వచ్చినది వాని చేతికీలు బొమ్మవలె నెట్లు త్రిప్పిన నట్లాడుచుంటిరి. వాఁడు శత్రుపక్షపాతి. సూపకారునిచే విషముఁ బెట్టించుటయు శత్రువులచే నగరము ముట్టడింపఁజేయుటయు నంతయుఁ వాఁడు చేయించిన దేనఁట. భయముగలుగఁ జేసి దానిం బోగొట్టినట్ల భినయించుచు నమ్మకము గలుగఁ జేసి యెప్పుడో రాజ్యము పరా ధీనముఁ జేయింపఁదలంచుకొనియెను. ఇది యంతయు నా కొక పరదేశి మూలమునం దెలిసినదని వానిపైఁ జెప్పవలసిన మాటలన్నియుఁ జెప్పి రాజునకు హృదయంబునఁ గ్రోధాగ్ని రవులుకొనఁ జేసినది.

శ్లో. అదా వసత్యవచనం పశ్చాజ్ఞాతాహి కుస్త్రియః
స్త్రీవచో ప్రత్యయా హంతి విచారం మహతామపి.

మునుపుగా నసత్యవాక్కులు తరువాత దుష్టస్త్రీలు అనిరి. స్త్రీల మాటలనే నమ్ముట చేత మహాత్ములకు సైతము సత్యా సత్య విచారము గలుగ నేరదు.

సీ. భార్య చెప్పిన మాట పాటించియే కాదె
పంపె గానకు రాముఁ బంక్తిరథుఁడు
భార్య చెప్పిన మాట పాటించియే కాదె
దండించె సారంగధరునిఁ దండ్రి
భార్యచెప్పిన మాట పాటించి యుత్తాన
పాదుండు ధ్రువు పదభ్రష్టుఁజేసె
భార్యబోధనెకాదె పరిభవించె సునందు
వసుమిత్రుఁడను మహీవల్లభుండు

గీ. ధాత్రి నెటువంటి యుత్తమోత్తములకైన
నాలి వాక్యంబు వేద వాక్యంబునూవె
తమకు భార్యను గావించు తప్పులన్ని
యొరుల పైబెట్టి నిందింతు రూహలేక.

విజయపాలుండు భార్య చెప్పిన మాటలన్నియు నాకర్ణించి క్రోధాగ్ని జ్వాలలు నిట్టూర్పు గాడ్పులఁ బ్రజ్వరిల్లఁజేయుచు అన్నా! సుమతి కుమతియైయెట్టి ద్రోహము చేయుట కుద్యమించెను! అగునగు! దలంచుకొనినంతయు నిక్కమని తెల్లమగుచున్నది. ఏమియు నెఱుంగని వాని వంతలో వంచకమున విషం బిడినట్టులు తెల్లమగును? దుర్మంత్రంబునం గాక యొక్కఁడు పోయి యేదియో చెప్పినంతనే సేనల మరలించుకొనిపోవునా! అదె యంతయు సత్యమని కావచ్చును. ఇక నీఁడుండిన సనర్థము రాకమానదు. అని యాలోచించి భార్య నూరడించి నాఁడు పెందలకడ సభకుఁ బోయి కూర్చుండెను.

సుమతియు వాడుకప్రకారము నియమితకాలమునకు నికటవేషముతో సభకుఁ బోవుచుండ దారిలో నపశకునములైనవి. దనందన యేలిక కేమి యమంగళము గలుగునోయని స్తుతిశ్లోకములం జదువుచు నోలగంబునకుం బోయి మందు రాజునకు నమస్కారముఁ గావించెను. నమస్కారమందికొనక పెడమోము పెట్టి చూపుల నిప్పుల గ్రక్కుచు నతండు పీఠముపై గూర్చుండిన వెంటనే సభ్యులతో విసుంతి సుమతి సుమతి యని నమ్మి చిరకాలమునుండి యాశ్రయించికొనియున్న మంత్రుల యుగ్రంధ్ర దగ్గించియనేక గ్రామములు గానుకలుగానొసంగి సమానప్రతిపత్తిఁ జూచుచుండ నీఁడు శత్రుపక్షపాతియై యీ రాజ్యమునకు హానిచేయఁ దలంచుచున్నవాడు. అదియునుంగాక యంతఃపురద్రోహము సేయుటకుగూడ బ్రయత్నించెను.

పీనం బట్టించి బందీగృహంబునం బెట్టించి శిక్షింపఁ దలంచుకొంటి. సందులకు మంత్రులు, సామంతులు ననుమతింపవలయునని భార్య చెప్పిన మాటలన్నియు నగ్గడించుచు నుపన్యసించుటయు, నంతకుముందు వానియం దీసుఁ బూనియున్న సామంతులు, మంత్రులు నందుల కంగీకరించితిమని చేతులెత్తి కేకలు పెట్టిరి.

అప్పుడు రాజు వానిఁ బట్టుకొనుఁడని భటుల కాజ్ఞాపించెను. వాండ్రు పెక్కండ్రు విచ్చుకత్తులతో నతనిం జుట్టుకొని పట్టుకొనఁ బోయినంత నాపీయుఁడు రౌద్రావేశముతో నొక్క భటుని చేతినుండి కత్తిలాగికొని మండలాకారముగాఁ ద్రిప్పుచు నందున్న వీరభటుల నెల్లఁ బరిభవించి సభ్యులకు రాజునకుఁగూడ దిమ్ముఁ జంపునేమో యని వెరపుగలుగఁ జేయుచు లఘుగమనంబున నయ్యోలగము దాటి యెందేనిం బోయెను.

వానితలిదండ్రు లెవ్వరో భార్యాపుత్రు లెవ్వరో యేదేశమువాఁడో యెప్పుడును రాజు వాని నడిగియుండలేదు. అతండును జెప్పలేదు. వాఁడు లేచిపోవుట గొప్ప ముప్పుదాటినట్లు రాజు సంతసించుచు నప్పట్టణము ప్రాంతదేశములు గని గుఱించి విమర్శించెను గాని వాని జాడ యేమియుం దెలిసినదికాదు.

సుమతిం బరిభవించినది మొదలు వాఁడు శత్రురాజులం గూడి యేమి యపకారము గావించునో యని నిద్రాహారములు క్షీణింప విజయపాలుండు మనసుచెడి వెఱ్ఱివాఁడుం బోలె వర్తింపుచుండెను. నిరపరాధుల దండించిన పాప మూరక పోవునా? మఱి పది దినములకే మధువర్మ మండపాలునితోఁ గూడఁ జతురంగవాహినీ సమేతముగా వచ్చి పట్టణము ముట్టడించి రణభేరి గొట్టించెను.

ఆ ధ్వనితోఁగూడ నా వృత్తాంతము విని విజయపాలుండు దసుక్కలూఁచినట్లు బెదరుచుఁ గర్తవ్య మేమియో తెలియక కోటతలుపులు మూయింప నాజ్ఞాపించెను. కాని యంతలో శత్రుబలములు సముద్రమువలె విజృంభించి కోట ముట్టడించి తలుపులు మూయనీయక లోపలఁ బ్రవేశించి కనంబడినవారి నెల్లఁ బట్టుకొని కొట్టుచు బంధించుచు గవాటంబులఁ బగులఁ గొట్టుచు, గోడలు గూలద్రోయుచు, మణివేదికలఁ ద్రవ్వుచు, రత్నంబుల దోచికొనుచు, స్త్రీల జెఱఁబట్టుచు పెక్కువిధంబుల నట్టహాసముగాఁ గోట మట్టుమాయఁ జేయుచుండిరి. కొందఱు వీరభటులు రా జెక్కడెక్కడని యుక్కుమిగిలి పై మేడలెక్కి వెదకుచుండిరి. ఆ యలజడి యంతయుఁ దెలిసికొని విజయపాలుండు భార్యపైఁబడి దుఃఖించుచుఁ బ్రేయసీ! మన యాయువులిక గడియలో ముగియుచున్నవి. సుమతివే యీయాపదఁ గలుగఁజేసెను. వానిం బాటవంబునఁ బట్టుకొనవలసినది. పొరపాటు జరిగినది వాఁడిట్టి ద్రోహుండని తెలిసికొనలేకపోయితిమి. అని పలికి నిందించుచుండ వారించుచు నామె చేతులు జోడించి యిట్లనియె. మహారాజా! నాకిం గడియలో మరణమగునని చిహ్నములు గనంబడుచున్నవి. ప్రాణోత్క్రమణ సమయంబునఁ దాను చేసిన పాతకముల నుగ్గడించినచో యమదండనలేదు.

సత్యములు చెప్పుదును. నాజన్మమున కెల్ల గొప్పపాతకము జేసితిని. ఈ మహోప
ద్రవమునకుఁ గారణభూతురాలను నేనే యైతిని. వినుండు అని కన్నీరు గార్చుచు
గద్గదకంఠముతో సుమతి మహానీతిశాలి, పుణ్యాత్ముఁడు పరమోత్తముఁడు, పరదారా
పరధనపరాఙ్ముఖుఁడు, జితేంద్రియుఁడు. అట్టి సుగుణాకరుని నిరపరాధి నపరాధి
యని దండింపఁజేసిన పాపాత్మురాలను నేనే. ఇఁక దాచనేల? స్త్రీచాపల్యంబునంజేసి
వాని సోయగమునకుఁ జొక్కి మక్కువతోఁ గోరినదానను నేనే. ధర్మబుద్ధుండై యతఁ
డంగీకరింపక నన్నుఁ దల్లిగా భావించి పరమార్థోపదేశము గావించినను యౌవనమదం
బున నావేశింపఁబడి లేనిపోని కల్పనలఁజేసి మీతోఁజెప్పి వానిఁ బరాభూతుం గావించి
తిని. మహాత్మా! రక్షింపుము. నిజము చెప్పితిని. నాకుత్తమలోకము గలుగునట్లను
గ్రహింపుము. సుమతి నిరపరాధి. నిరపరాధి. ఇటువంటి మిమ్ము మృత్యుముఖంబు
నుండి తప్పించిన పరమోపకారి. విమర్శింపక వానిం బరిభవించిన మీకు జయమగు
నని పలుకుచున్న సమయంబున శత్రువీరులు కొందఱు వచ్చి యమ్మచ్చెకంటి కొప్పు
బట్టికొని యీడ్చుచున్న సమయంబున రాజు తనచేతనున్న కరవాలంబునఁ దొలుత
న్నాప్రోయాలి శిరంబు ద్రుంచి తరువాత నాక్రమింపరులఁ బలువురం బరిమార్చి కటారి నేలం
బారవైచి గుప్తగృహంబునకుం బోయి యందుఁ బండుకొని యాత్మహత్యఁ గావించు
కొనియెను.

తరువాత శత్రుభూనేతలిరువురు నయ్యుదంతము విని పరమానందముతోఁ
గోట నాక్రమించుకొని రెండు భాగములుగాఁ బంచుకొని పాలించుచుండిరి. కథ
కంచికిఁ బోయె నే నింటికి వచ్చితినను యీకథనంతము కథఁ జెప్పినది.

అప్పుడు రాజవాహనుఁడు మిక్కిలి సంతసించుచుఁ బతంగవతీ! మంచి
కథఁ జెప్పితివి. చెప్పితిమి కాని సుమతిమాట యేమియుం జెప్పితివికావు. అతం
డెందుఁ బోయెను? శత్రువులం గూర్చుకొని వచ్చినవాఁడతఁడా కాఁడా? వారంతట
వారే వచ్చిరా? గుఱిలింగింపుమనవుఁడు నాయంగజము విన్నవారా! నాకేమియుఁ దెలి
యదు సుమతి యేమయ్యెనో నే నెఱుఁగ నాకు వచ్చినకథ చెప్పితిని తరువాతి
వృత్తాంతము నాతోఁ జెప్పినను వచ్చును. నాకేమియు రాదు. విజయపాలుండు గుప్త
గృహంబునుండి పారిపోయెనని యొక వదంతి యున్నది. నే నెఱింగిన కథతో సమసి
నట్లే యున్నదని చెప్పినది.

అప్పుడు రాజవాహనుఁడు చెల్లీ! సుమతి విషయమై నీయభిప్రాయమేమి?
శత్రువులఁ గలిసెనా? లేదా? అని యడిగిన నాబాలిక కలిసియే యుండును. లేకున్న
వారిరువురు నంతలోఁ గోట ముట్టడింపరని చెప్పినది. లేదు లేదు సుమతి గుణవంతుఁడు.
అట్టి కృతఘ్నత్వ కార్యముఁ గావింపఁడు. వాని కేమియు దెలియదని నాయభిప్రా
యము. సుమతి లేఁడని యెఱింగి నాపు ముట్టడించి యుందురు. అని పలికెఁ గాదు
ఎఱిగియు సహింప జేసెనని చెల్లెలు వాదించినది.

ఆ విషయమున వారియువురకు సంవాదము జరిగినది. ఆ శకుంతమేదియుఁ జెప్పలేకపోయినది. తరువాత శిక్ష వచ్చిన పక్షి యెందున్నదో యరసి తెప్పించి దాని వలన నందలి నిజానిజంబులు గ్రహింపవలయునని నిశ్చయించుకొనిరి.

అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించుటయుఁ దదనంతర వృత్తాంతము పై మజిలీయం దిట్లు చెప్పందొడంగెను.

174 వ మజిలీ

కల్పలతకథ

మహేంద్రనగరాధీశ్వరుండైన వసుపాలునకుఁ గల్పలతయను కూతుఁ రొక్కరితయే యుదయించినది. ఆమె మిక్కిలి చక్కనిదని వర్ణించుటకంటె నట్టి సౌందర్యవతి మనుష్యలోకమున నిప్పటికిఁ బుట్టలేదని చెప్పిన సులభముగాఁ దెలియును. అప్పుడమిఱేఁ డప్పడంతి చెప్పినట్టి విధివాక్యముగా నెంచుచు నమ్ముంజబోడి యేమి కోరినను దెప్పించి యిప్పించుచుండును. ఆ బాలికారత్నమునకుఁ జిన్నతనము నుండియుఁ బక్షిజాతియందుఁ జాల ప్రీతిఁ గలిగి యున్నది. ఎక్కడ నెట్టి వింతపిట్ట యున్నదని విన్నను నెంత రొక్కమైన నిప్పించి తెప్పించుచుండును. వింతపక్షులను దెచ్చినవారికి వారు కోరిన వెల నిప్పింతునని దేశదేశములయందుఁ బ్రకటించియున్నది. పురందుని ప్రఖ్యాతిఁ విని యందుగల పక్షిజాతి నంతయుఁ బంపుమని వార్తనంపినది. అందవ్వ దేమియు బక్షులు లేకపోవుటచే నందలి పులుగులు సంప్రాప్తించినవికావు.

ఒకనాఁడు సత్యవంతునికిఁ జిక్కర పారిపోయిన రెంతవపక్షి యొక బోయ వానికి దొరికినది. వాఁడా పిట్టం బట్టుకొని దానియాహార సౌష్ఠవమున కచ్చెరువందుచు మహేంద్రనగరంబున వింతపక్షుల కెక్కుడు వెలయిచ్చి కల్పలతయను రాజపుత్రిక కొనుచున్నదను వార్తవిని యన్నగరంబునకుం బోయి యందలి రాజపురుషుల కత్తెఱం గెఱింగించెను.

వారు వానికి జెప్పి పంజరముతో గూడ నాపత్త్రరథమును రాజపుత్రిక యంతఃపురమున కనిపి వాఁడు జెప్పినవెలఁ దెలియఁజేసిరి. ఆ పక్షిం జూచినతోడనే యాచేడియ వేయిమాట పలుకక వాఁడు సెప్పినవెల కిబ్బడిగా నిచ్చి యంపి దానిరత్న పంజరమునఁ బెట్టించి ముద్దుపెట్టుకొనుచుఁ బలురగములఁ బండ్లఁ దినిపించి మెల్లగాఁ మాటాడించుటయు నాపతంగ మిట్లనియె.

రాజపుత్రీ ! కల్పలతా ! రాజపుత్రీ ! కల్పలతా ? అని రెండుసారులు పిలిచినది. దాని కంఠమాధుర్యము కచ్చెరువడి యప్పడంతి దాపునకు వచ్చి ఓహో ! పతంగపుంగవా ! నన్ను నెఱింగియుంటివి. నాపేరు నీకెవరు చెప్పిరి ? నీ కీమాటల

నెవ్వరు నేర్పిరి ? ఇంతకుముం దెందుంటివి ? నీవు గృహ్యకపక్షివలె నుంటివి. నీ వృత్తాంతము చెప్పుమని యడిగిన నాచిలుక యిట్లనియె.

కల్పలతా! నేను నీచేఁ గొనఁబడుటచే నీ వస్తువనైతిని. నిన్ను సంతోష పరచుటయే నాపని. నాకు సంగీతమునందు సాహిత్యమునందు మంచి పాండిత్యము కలదు. నే ననేకచిత్రములైన కథలం జెప్పగలను. నాచూడని పురాణములు లేవు. శాస్త్రములన్నియుఁ జదివితిని. నీకేది కావలసినను జాతముఁ జెప్పఁగలను. నే నాఁడు పక్షిని. నా భర్తయు, నేనును వింధ్యపాదమూలంబున సహకారతరుశాఖ నధిష్ఠించి యొక వసంత సమయమున వింతగా గానము సేయుచుండ నొక పుళిందుఁ డుచ్చు పన్ని నాభర్తం బట్టుకొనియెను. నేను దొరకక పారిపోయి వచ్చితిని. విధినియామక మెవ్వఁడును దాటలేఁడు. పిట్టప్రాణమున కెల్లయు నాసింతయు మరియొకచోట నొక కోయవాఁడు నన్నుం బట్టుకొని పాపము చంపక మీ కమ్మెను. ఇదియే గొప్ప యుప కారము. తగినచోట నప్పగించి నాకు మంచియుపకారము గావించెను. నాభర్త నా పుళిందుఁడు చంపెనో పెంచెనో తెలియరాదు. ఇంతపట్టు నీ కెఱింగించితిని. పై ప్రశ్నము లేవియు నన్నడుగవలదు. నీకుఁ గావలసిన విద్యల నేర్చికొమ్మని చెప్పి యూరకున్నది.

ఆ పడుచు ఆ యుపన్యాసము విని మిక్కిలి వెఱఁగుపడుచు మణీమియు నడుగక కానిమ్ము. పుళిందుని మే మెఱుంగఁడుము. అతఁడు పక్షులఁ బెంచునుకాని చంపఁడు. వెఱవకుము. నీ భర్తనుగూడ వెలయిచ్చి యిచ్చటికిఁ దెప్పించెద. అందున్న పక్షులనెల్లఁ గొనియెద. నాపుణ్యమున నీవు లభించితివి. నాకుఁగథలనినఁ గాలయత్ను కము. ఏదేని మంచికథ చెప్పి నాకు సంతసము గలుగఁజేయుమని యడుగుటయు నా యండజము మగువా! నవరసములలో శృంగారరసము ప్రధానము. ఆ రసము నీకభి రుచియైనచోఁ దద్రసప్రతిపాదకమైన కథయే చెప్పెద. లేదా వైరాగ్యము, హాస్యము, కరుణము, లోనగు నితర రసములుగల కథలు చెప్పుమనిన వానిం జెప్పెద. నీయభి ప్రాయమే మనవ్వఁడు సిగ్గుపడి యాపడఁతి యూరకున్నంత నాసన్నవర్తిని యను నశోకవతి యను పరిచారిక కారదా! నీవన్నియుం దెలిసిన శారదవు. ఈమె కిష్ట మేది యభిమత మగునో యట్టిదానిం జెప్పుము. వేఱె నిరూపింప నేల ? అన్నిరసములు నీమె కభిమతములే. వరుసగా నన్నివిధముల కథలుం జెప్పవలయు ననియుత్తరముఁ జెప్పిన నవ్వుచు నవ్విహాయసంబిట్లు చెప్పందొడంగెను.

175 వ మజిలీకథ

అచ్చరల కథ

దేవలోకములో నప్సరసలని యొకతెగ మగువలుగలరు. వారికి దేవతా వేశ్యలని పేరు. ఆ స్త్రీలు మిక్కిలి చక్కనివారు. రంభ, యూర్వశి, మేనక,

తిలోత్తమ లోనగు ప్రసిద్ధ దేవకాంతలెల్ల వారిలోనివారే. వారిలో బదునాలుగు జాతులు గలవు. పంచభూతములు, సూర్యబింబములు, సముద్రము, బ్రహ్మ, మృత్యువు, మన్మథుఁడు, వేదములు దక్షపుత్రికలగు మునియు, వసిష్ఠ ఈ పదునాలుగురు నచ్చరలకు కూటస్థులు. మునియరిష్టలవలననే గంధర్వులు కూడ నుదయించిరి. గంధర్వ కులమునందు స్త్రీ పురుషజాతులు రెండును గలవుగాని యచ్చరలలో బురుషజాతి లేదు. దేవలోకముల నన్నిట వారు స్వేచ్ఛగా విహరింపుచుందురు. అమరులు తమ కిచ్చవచ్చిన యచ్చర నేరికొని మిథునముగా విమాన మెక్కి తిరుగుచుందురు. వారికి వివాహములు లేవు. జరలేదు చావు లేదు. నిత్యయౌవనులు వారికి శృంగారలీలలుతప్ప నితర వ్యాపారములులేవు. ఒకనాఁడు కొందఱు అచ్చరలు నందన వనములోఁ బుష్పావచయముఁ గావించి పొలసి యలసి కల్పతరు కుసుమ కిసలయవ రాగవాసితములగు నమృతసరస్తోయముల జలక్రీడ లాడుచు నిట్లు సంభాషించు కొనిరి.

అలంబుస — మిశ్రకేశీ! మొన్న రంభ చేసిన వ్రతమునకు నీవు వచ్చితివా? దాని కెంత గర్వము నుకొంటివి! తాంబూల మాల్యానులేపనాదులు స్వయముగా నీయక పరిచారికలచేత నిప్పించినది. తనపాటి చక్కఁదనము మనకు లేదనియా యేమి?

మిశ్రకేశీ — అది చక్కఁదనము గరువము కాదు ఐశ్వర్యమత్తత. నల కూబరునకు నచ్చిన ప్రియురాలినని.

విద్యుత్పర్ణ — అతఁడు ఇంద్రసూనుండగు జయంతునికన్న నధికుండా యేమి? తిలోత్తమ కంతగరువము లేదేమి?

తిలోత్తమ — నలకూబరుని రంభయం దెట్టి ప్రీతియో యట్టి ప్రీతి జయంతునకు నాయందుఁ గలదా యేమి? దానివలె నెందులకు గర్వపడుదును?

అరుణ — మఘవు పుత్రుఁడు జయంతునకన్న గొప్పవాఁడా యేమి నలకూబరుఁడు?

సురజ — ఇంద్రుఁ డధికుఁడా? కుబేరుఁ డధికుఁడా?

సుప్రియ — సరి సరి. ఇది పొత్తుగా ముగ్గవలె నున్నది. దిక్పతులకెల్ల నధికుం డింద్రుఁడా కాఁడా?

సురజ — అయిననేమి? కుబేరునకు జగత్పతియగు మహేశ్వరుని మైత్రి యున్నది. దానంజేసి కుబేరుఁడే యధికుఁడని నా యభిప్రాయము.

సుప్రియ — మీ రెప్పుడు దేవసభకు మేళమునకుఁబోలేదా యేమి? ఆ సభలో నింద్రుఁ డెక్కడఁ గూర్చుండునో కుబేరుఁ డెక్కడఁ గూర్చుండునో శంకరుఁ డెక్కడఁ గూర్చుండునో చూచినచో వారి వారి తారతమ్యములు దెలియఁబడఁగలవు.

సురజ — ఎట్లు కూర్చుండుదురు?

సు.ప్రి — మనోరమ నడుగుము.

సుర — దాని సాక్ష్యమేల ? నీవే చెప్పరాదా ?

సు.ప్రి — సుధర్మామధ్యభాగంబునఁ జింతామణిపీఠంబున మహేంద్రుఁడు గూర్చుండఁ జుట్టును దిగువపీఠంబుల దిక్పతులు అనుచరులవలెఁ గూర్చుందురు. ఆయన లేచిన వీరందరు లేతురు వీరిలో నెవరు లేచినను మహేంద్రుడుఁడు లేవఁడు. దీనంబట్టి వారి న్యూనాధిక్యములు తెలిసికొనవచ్చును.

సుర — ఇదియా ? కారణము బాగుగ నున్నది. అది యింద్రుని యిల్లు. వారింటిలో వారియిష్టము వచ్చినట్లు కూర్చుందురు అంతమాత్రమునఁనే యధికుం డనరాదు.

సు.ప్రి — కేశినీ! దీనికేమియుం దెలియదే? నీ వైనం జెప్పుము.

కేశి — ఆ విషయము నాకింతగా తెలియదుకాని వారిద్దరి పుత్రులు సమాన ప్రతిపత్తిగాఁ దిరుగుటఁ జూచితిని.

సుర — నీ వలకాపురములో జరిగిన సభకు రాలేదు. కనుక నింతగా వాదించుచుంటివి. కుబేరుని యింటనున్న యొక రత్నమునకు నింద్రుని యైశ్వర్య మంతయు సరిపడదు

అలం — చాలు చాలు. ఊరకొనుఁడు. నేనొకటి చెప్పిన మరియొక వాదములోఁ దిగెదరే ?

అరు — గరువము రంభకు గారి మనకేలఁ గలుగవలయును ? దేవ వేశ్యలలోఁ బేరుప్రతిష్ఠలు దానికే గలవు. ఎప్పుడు మేళముగట్టినను రంభయో, యూర్వశియో, తిలోత్తమయో, మంజువాణియో, ఘృతాచియో ముందు నాట్యము చేయుచుండ మనము వెనుక నిలువంబడి తాళము వాయించుట తప్ప యెప్పుడైన గజ్జెఁ గట్టి ముందుకు బోయితిమా యేమి ? రంభయందు నీకింత యసూయ యేమిటికి ?

అలం — రంభ మాత్రపు సౌందర్యము ఆటపాటలు నాకునుం గలవు. పెక్కుసారులు దేవతాసభలలో నాట్యములుచేసి బిరుదము వందితిని. నీ వెఱుంగవు కాఁబోలు. నేను వెనుక నిలువంబడుదాననుగాను.

అరు — నీ యెదుట నాడినఁ గోపముగాని రంభకంటె నెక్కువ గర్వము నీకునుం గలదు. నావంటి యందకత్తె లేదని నీకు మనసులో నున్నది. నలకూబరుఁడు నీకుఁ గావించిన పరాభవ మెవ్వరికిం దెలియదనుకొంటివా యేమి ?

సురత — అక్కా ! ఏమి గావించెనో చెప్పుము.

అరు — ఏమియును లేదు నలకూబరుని వలచి యిది నందనవనములో నతఁడు విహరింపుచుండ నాసపడి వెనువెంట దిరిగి యాశ్రయించినది దీని మొగ మైన నతఁడు చూడలేదు. అందులకే దీనికి రంభపై కోపము.

అలం — ఓహోహో ! నలకూబరుడు జయంతునికన్న నందమైనవాఁడా

యేమి? జయంతుఁడు నన్నెక్కుడుగాఁ బ్రేమించుచుండ వాని నే నెందుల కాశింతును? ఇది దీని కల్పన సుప్రియ నడుగుము.

అరుణ — నలకూబరుని యందము, పాటవము, దక్షత, జయంతుని కేమియును లేదు.

అలం — చాలు చాలు. నీ మాట నీవే మెచ్చుకొనవలయును ; జయంతుఁ డెంత పరాక్రమవంతుఁడు ? అనేక దేవాసురయుద్ధములలోఁ పేరుపొందిన శూరుఁడు నలకూబరుని రంభాసంభోగ సమరవిజయుండని మాత్రము పొగడుదుము.

అరుణ — నీవు పూర్వోత్తర సందర్భములు తెలియక వాదించుచుంటివి. ఇప్పుడు పరాక్రమముమాట యేమిటికి ? జయంతుడు మహా పరాక్రమవంతుఁడని నే ననుమతించెదను. నలకూబరుండువోలె సౌందర్యచాతుర్య కళావిదగ్ధుండు కాఁడని నే ననుచుంటిని. తెలిసినదియా ?

అలం — అతం డెంత నేర్పరియో నీ వేమి యెఱుంగుదువు. తిలోత్తమ నడుగుము, ఘృతాచి నడుగుము.

అరుణ — తిలోత్తమ జయంతుని పక్షమే పలుకక వే రెట్లు చెప్పును ? ఒకరి నననేల ? ఇందున్నవారి నందఱి నడుగుదము. నలకూబరుండు చక్కనివాడా? జయంతుఁడు చక్కనివాఁడా ? శృంగార లీలావైదగ్ధ్య మెవ్వరియం దెక్కువయున్నది. ఈ రెండు విషయములే మనమడుగవలసినది. అని యందున్నవారి నందరిని ఆ విషయమై పక్షపాతము విడచి న్యాయబుద్ధితోఁ జెప్పవలయునని యడిగిరి.

కొందఱు నలకూబరుండనియుఁ గొందఱు జయంతుఁ డధికుండనియుఁ జేతులెత్తిరి. లెక్కింప నిరుపక్షములవారు సమసంఖ్య గలవారగుట నే పక్షమునకు గెలుపు గలుగదయ్యెను. ఆ విషయమై వారు పోట్లాడుచున్న సమయంబున నా దారిని నారదుం డరుగుచు నచ్చరలారా, మచ్చరముతోఁ బోట్లాడుచుంటిరేమని యడుగుటయు వారు సిగ్గుపడి యందరు లేచి చేతులెత్తి మ్రొక్కిరి.

అప్పుడు తిలోత్తమ వారి వివాదప్రకార మంతయు నెఱింగించి మహాత్మా! మీరు త్రికాలవేదులు. సర్వజ్ఞులు. జయంత నలకూబరులలోఁ గళావిదగ్ధు దెవ్వఁడని యడిగిన నమ్మహర్షి నవ్వుచు జవ్వనులారా ! అది మేము చెప్పవలసినదికాదు. ఈ నందనవనములోఁ గల్పవృక్షశాఖల పారావతశకుంతలములు రెండు గూడుకట్టుకొని కాపురము చేయుచున్నవి. అవి చాల తెలిసినవి. ఆ పక్షులను వారిద్దరి తారతమ్యము తెలియ నడుగుఁడనిచెప్పి యమ్మునిపుంగవుం డెందేనిం బోయెను.

అప్పుడు అలంబుస తిలోత్తమా ! సిగ్గు సిగ్గు. ఇటువంటి మాట లమ్మహర్షి నడిగెదవా ? నేఁడు మన యదృష్టము బాగున్నది. శాంత స్వభావముతో ను త్తరముఁ జెప్పెను. కోపించి యేమని శపించునో యని గుండెలు చేతం బట్టుకొని యుంటి. గండము గడచినది. అయ్యయ్యో ఇటువంటి తుచ్ఛపుమాటల నడిగెదవా ?

అని యాక్షేపించినఁ దిలోత్తమ నవ్వుచు వారి ముఖవిలాస మువలక్షించియే యడిగితిని. నే నామాత్ర మెఱుఁగనా ? అని సమాధానముఁ జెప్పినది.

తరువాత వారిలోఁ గొందఱు యిఁక నీ సంవాదము చాలింపుఁడు. ఇంద్రునికిఁ దెలిసిన శిక్షించు ననిరి. మఱికొందర దది కాదు. నారదమహర్షి వచనప్రకారము దప్పక పక్షుల నడగవలసినదే. అని పట్టుపట్టిరి. ఆ వాదమే నిలఁబడినది. అప్పుడు వారందఱు నందనవనమంతయుఁ దిరిగి కల్పవృక్షములఁ బరిశీలించి యా శకుంతమిథునముఁ గనుఁగొనిరి.

ఓ పారావతశకుంతమాలారా ! మీకు నమస్కారము. మీరు ప్రాజ్ఞులని నారదమహర్షి చెప్పిపోయెను. మాలో మాకొకవిషయమై తగవు వచ్చినది. హెచ్చు కుందులు మీరు చెప్పవలసియున్నది వినుండు. దేవలోకములో సుప్రసిద్ధ సౌందర్యశాలులు చంద్రుఁడు, వసంతుఁడు, కంతుఁడు, జయంతుఁడు, నలకూబరుండునుగదా ! వారిలోఁ జంద్రుఁడు గ్రహము. కంతునకు రూపము లేదు. వసంతుఁడు వృక్షసంక్రాంతుఁడు. కావున వారు మువ్వురు లెక్కలోనివారుకారు. జయంతుఁడు నలకూబరుఁడు సంపదచేతఁ బ్రభుత్వముచేత వయసుచేతం నెగడఁదగి యున్నవారు. శృంగారలీలానుభవము సౌందర్యము కళావిదగ్ధత వారిద్దరిలో నెవ్వరియం దెక్కువగా నున్నదో చెప్పవలసి యున్నది. కొందర తఁడనియుఁ గొంద రితఁడనియు వాదించుచున్నారు. మీ మాటలు శ్రుతివాక్యముగా మన్నింతుము. తారతమ్యముల విచారించి వక్కాణింపుఁడని ప్రార్థించిన నప్పతంగపుంగవము లిట్లనియె.

ఆహా ! మీరు దేవకాంతలు. శృంగారలీలా చాతుర్యాది విశేషముల లెస్సగ నెఱింగినవారు. అనుభవైకవేద్యమగు వారివిదగ్ధత మా కెట్లు తెలియును ? అయినను నారదమహర్షి యా భారము మాపైఁ బెట్టెను. కావున నారియానతి కన్యథాత్వ మాపాదింపఁ గూడదు. ఆ సుందరులిద్దరు, భార్యలతో నప్సరలతో నీ వనములోఁ గ్రీడించుచుండ పెక్కుసారులు చూచితిమి కాని పరీక్షింపలేదు. ఇందులకు రెండు మాసములు గడువీయుఁడు. అందలి తత్త్వంబుఁ దెలిసికొని వక్కాణింతుమని పలికిన సంతసింపుచు నానిలింపకాంతలు తమనెలవులకుఁ బోయిరి.

అని యెఱింగించి యా పక్షీంద్రము మౌనముద్ర వహించుటయుఁ గల్పలత హృదయలతి పల్లవింప నిట్లనియె శకుంతమా ! మీ జాతియందెట్టి గౌరవ మున్నదియో చూచితివా ! నారదుఁ డంతటివాఁడు పారావతముల నడుగుమని యానతిచ్చెను. ఆ పక్షు లెంత తెలిసినవియో అని స్తుతియించుచు నీవు చెప్పినకథ చాల బాగున్నది. తరువాతి వృత్తాంతము వినుదనుక తోఁచుటలేదు. కావున వేగ మవ్వలి కథ చెప్పుము. వారిలో నెవ్వఁ డధికుఁడని చెప్పినవియో వినవలయునని కుతూహలముగా నున్నది. ఎఱింగింపుమని యడిగిన నప్పక్షి ప్రవరంబు అయ్యో ! కల్పలతా ? నే మఱచియుందును. నీకీకథ చెప్పకపోయినను బాగుండును. నాకీ కథ ఇంతవఱకే

వచ్చును. పై వృత్తాంతము నాకేమియుఁ దెలియదు నా జోడుపక్షికి వచ్చునని చెప్పినది.

అక్కటా ! యెట్టి చిక్కు వచ్చినది ? పతంగమా ! నిజముగా నీకీ కథా శేషము రాదా ? ఆహా ! మంచియంతరములో నంతరాయము గలిగినదే అని పరితపించుచుఁ గల్పలత శోకవతియను పరిచారికతో సఖీ ! పుళిందకుమారుఁడు చెప్పినగడువు దాటి చాలదినములైనది. పక్షులనిమిత్తము వెండియుఁ గింకరులఁ బంపుమని చెప్పుము. దీనిజోడు పక్షి నాపుళిందుఁడు పట్టుకొనెనని యశోకుంతమే చెప్పినదిగదా ? దాని నెంతవెలకైనఁ గొనుమని ప్రత్యేకముగాఁ జెప్పుమని బోధించి దాని నప్పుడ తండ్రి యొద్ద కనిపినది.

ఆ పరిచారిక వసుపాలునికిఁ గూఁతురి సందేశ మెఱింగించుటయు నప్పుడే యానృపతి యపరిమితధనముతోఁ గింకరుల నాపుళిందునొద్ద కనిపెను.

రాజభటులు పటురయంబునఁ గిరాతనాథునింటికింబోయి యుత్తరముతో నతనిసందేశ మెఱింగించిరి. సత్యవంతుఁడు బిడ్డలతోఁ జెప్పి అప్పటికి సిద్ధముగా నున్న పక్షి విశేషములనెల్ల నేటి పంజరములతోఁ గూడ వారి కర్పించి తగినవెలలఁ దీసికొని ప్రత్యుత్తర మిట్లు వ్రాసెను.

మహారాజా ! మీరు వ్రాయించిన జాబు చేరినది. మాయొద్ద నున్న పిట్టల రకములన్నియు నుచితమగు వెలఁ దీసుకొని మీకింకరుల కిచ్చితిమి. మఱియు మీరు వింతశకుంతము జోడుపక్షి మాయొద్ద నున్నట్లున్న రెండవది మాకుఁ జేరినట్లున్న దాని నెంతవెలఁ దీసికొనినను సరే తప్పక పంపవలయునని వ్రాసిరి. దాని నాకూఁతురు, గొడుకును స్వయముగాఁ బెంచుకొనుచున్నారు దాని నెంతవెల యిచ్చినను నియ్యనీయరు. మీకవసరములేక రెండుపిట్టల నొకచోటఁ జేర్పవలయునని సంకల్పము గలిగియున్నలో మీరు కొనినవెల కిచ్చెదియుత్తును మీయొద్దనున్న వింతశకుంతము నా యొద్ద కనుపుఁడని మీకు వ్రాయుటకు సాహసించుచున్నాను. క్షమించవలయును.

ఇట్లు పుళిందచక్రవర్తి.

అని వ్రాసి యాపక్షుల కిచ్చి యంపెను. ఆ భృత్యులు సత్వరముగా మహేంద్రనగరంబున కరిగి పత్రికతో నాపతత్రముల నెల్లఁ గల్పలత యంతఃపురమున కనిపిరి.

రాజపుత్రిక యాపతత్రముల నెల్లఁ దిలకించి కొన్నిటిం బరికించి సంతసించుచుఁ దరువాత రాజునకుఁ బుళిందుఁడు వ్రాసిన యుత్తరముఁ జదివికొని మనసు ద్విగుణమున నొక్కింత యాలోచించి చెంతనున్న యశోకవతి కిట్లనియె.

నెచ్చెలీ ! వింటివా ! పుళిందునింటియందు నాపక్షి యున్నదఁట వారి బిడ్డలు దాని నమ్మనిచ్చిరి కారఁట. ఎదుట మనపతంగమునే కొనిరాపెదరఁట. అనుననుసు

వానికేమి ? మనరాజ్యమమ్మినను గొనఁగలఁడు. అది యట్లుండె. మన యభీష్టము తీరుట యెట్లు ? సాధన మేమి ? అని యడిగిన నశోకవతి యిట్లనియె.

రాజపుత్త్రీ ! ఆ పిట్టను బోరన్ను నిచ్చితి కారణమున నీ కింతకోపమేల ? వాఁడు మాత్రము నీవంటివాడు కాఁడా ? నీతండ్రికి నీ యందెంత ప్రీతిగా పున్నదనో వానికి నాపిట్టయందంత ప్రీతియున్నది. తప్పేమి ? కాకిపిల్ల కాకికి ముద్దుగాదా ! అని యుత్తరముఁ జెప్పిన విని కల్పలత యిట్లనియె.

ఓసీ ! మూర్ఖురాలా ! నేను బాసినొసపింపలేదు. జరిగినసంగతి చెప్పితిని. పరిహాసవచనముల కేమి ? ఆ పక్షి నిందుఁ దీసికొనిరావలయును. తరువాయి కథ దానివలన వినవలయు నందులకుఁ దగినసాధన మాలోచింపుమని పలికిన విని యశోకవతి భర్తృదారికా ! నీ వెట్లు చెప్పిన నట్లు చేయుదును. నీకంటె నేబుద్ధిమంతురాలనా ? అనుటయుఁ గల్పలత యిట్లనియె. సఖీ ! నాకొక యుపాయము తోచుచున్నది. వినుము.

కిరాతులయొద్ద నంత ధనమున్నను బౌతిలక్షణ మూరకపోవదు. మనయొద్ద నున్న యంత్రవిగ్రహములు, బంగారుబొమ్మలు, రత్నమండనములు లోనగు వింత వస్తువు లన్నియుం దీసికొనిపోయి యాపిల్లల మోహపరచి యెట్లో యాపక్షిని తీసికొని రావలయును. నీవు తలఁచికొనిన నెట్టికార్యమైనను సాధించుకొనిరాఁగలవు. నీ బుద్ధిబలము నేనెఱుంగనిదికాదు. మాతండ్రి నడిగి కావలసినంత ధనముఁ దీసికొని వెళ్ళుము. నామనోరథముఁ దీర్పుము అని చెప్పిన నప్పడఁతి యొప్పుకొని యానాఁడే రాజు సెలవుఁ బొంది విచిత్ర వస్తునివహము తోఁ దగనవరి జనులఁ గూడికొని పుళిందుని నివాసదేశమునకుం బోయినది.

అశోకవతి బాలనేర్పరి, విద్వాంసురాలు, వృద్ధసేవిని, కల్పలతకు ధాత్రి, సఖి, పరిచారిక, విశ్వాసపాత్రురాలు. తిన్నగా సత్యవంతునొద్దకుఁ బోయి గౌరవింపఁ బడి అయ్యా ! నేను వసుపాలుని పుత్త్రిక యగు కల్పలత సఖురాలను. నాపేరు అశోకవతి యండ్రు. మా భర్తృదారిక మీరు పంపిన పక్షివిశేషములకెల్ల మిగుల నానందించుచు నీయొద్దం దీకానుకలు పంపినది. ఇంక యా పక్షిని కోరుచున్నదని పలికిన విని పుళిందుఁ డిట్లనియె.

అమ్మా ! మాపక్షుల మీ భర్తృదారిక కేమిగాక యీయలేదు. వెలఁ దీసికొని యిచ్చితిని. ఆమె కోరినవస్తువంతయు నీయలేక పోయితిని. అట్లైనను నీరాజపుత్త్రిక నాయందు దయఁ దలఁచుట నామె సుగుణములకాక వేరుకాదు. చాల సంతోషమయ్యెను. నాబిడ్డ లాతోటలో నున్నారు. ఈవస్తువు లన్నిటిని బిడ్డించుకొని వెళ్ళుము. వారే పక్షుల దరము [illegible] నాయుడురని వలయునుఁ దగినమున్నట్లు చెప్పి యమె నిచ్చెదండి [illegible] [illegible] యొద్ద [illegible].

అప్పుడు నాలోక యుద్యానవనసమీపమున నుండగల గున్నమామిడితోపున

ప్రేలంగట్టిన బంగరుపంజరములోనున్న పింతళకుంతముతో ముచ్చటింపుచుండిరి. అశోకవతి వారిద్దరం జూచి దద్దరిల్లి యుల్లమున విస్మయరసంబు వెల్లివిరియ అమ్మ నేవెల్ల ! వీరెక్కడి కిరాతసూనులు ఆహా ! ఏమి ! యూనుమారుని సౌందర్యము ! కంతు వసంత జయంతాదులు వీనిగోటికి సాటిరారే ! అయ్యారే ! వీనిమొగ మెంత వింతగా నున్నది ? పిసుగ్గులు గిల్లిన పాలుగారునట్లున్నవిగదా. ఆ వెలితన్నులచెన్ను తళుక్కు వేయేండ్లు చూచినను దనివితీరునా ? ఓహోహో ! ఎక్కడి యరణ్యదేశము ? ఎక్కడి కిరాతకులము ? ఎక్కడి చక్కదనము ? నిజముగ వీడు పుళిందచక్రవర్తి కాఁడు. నరేంద్రచక్రవర్తియే ? కానిచో నిర్జర సంతానముం బతయునా ? అని యాశ్చర్యముగా వారివంక చూచుచు నేమియు మాటాడలేక నిలువంబడి యుండెను.

అప్పుడు రాజవాహనుఁడు జవ్వనీ ! నీ వెవ్వరిదానవు ? ఎవ్వని నిమిత్తమిందు వచ్చితివి ? ఆ పెట్టెలో నేమి యున్నది ? చెప్పుమని యడిగినఁ దదీయమృదు మధురగంభీర స్వరమునకు మఱియు మురియుచు నమస్కరించి యిట్లనియె.

తరుణీమనోహర ! నేను మహేంద్రనగరాధీశ్వరుని పుత్రిక కల్పలత పరిచారకను. నాపేరు అశోకవతి యందురు. మీస్వరూపముఁ జూచుటకే యిక్కడికి వచ్చితిని. మా రాజపుత్రిక మీ మైత్రికోరి మీకుఁ గొన్ని వింతవస్తువులు పారితోషికముగాఁ బంపినది. ఆ పెట్టెలలో నున్న వస్తువు లవియే యని చెప్పిన నవ్వుచు రమణి యిట్లనియె.

అన్నా ! నీకుఁ గల్పలత యన నెవ్వతయో తెలిసినదా ? మన ముద్దుల మూట నీ వరాలపేటిక నెంత సొమ్మిచ్చినైనఁ గొని తీసికొని పోదలంచిన మించుబోఁడి. ఇప్పు డందులకే మరల నీవరాలిం బంపఁబోలు ఏమమ్మా ! నిజము చెప్పుము ఆ చిన్నది మాకుఁ గానుకల నేల పంపవలయును ?

అని యడిగిన ముసిముసినగవుల నవ్వుచు అమ్మయ్యో ! అమ్మాయీ ! మీ యూహలు బహుకల్పనలతో నొప్పుచున్నవే. మా రాజపుత్రిక యంతఃపురముఁ జూచిన నట్లనకుందువుగదా. పని మాటలేమి ? మీ సౌందర్యచాతుర్యాది విశేషములు పరిజను లెఱింగింప విని యానందించి మీ మైత్రికొఱకుఁ గానుకల నంపినదిగాని మీరియ్యవనిని మీపిట్టను బలవంతముగ లాగికొని పోవునా యేమి ? ఆమె యౌదార్యము కడు విచిత్రమైనది. మీరు వచ్చి యామెయొద్దనున్న వస్తువేది యైనను సరే యడిగిన నీయక మానదు. స్నేహమే ప్రధానము అని యామెగుణములఁ బ్రశంసింపుచుఁ దాను తెచ్చిన యాటవస్తువులఁ గనకమణిగణఖచిత నిర్దరంబులు గన్నులకు మిఱుమిట్లు గొలుపఁ బెట్టెలనుండి తీసి వారి కర్పించినది. అందు——

మరచక్కనము త్రిప్పి బల్లపై నిలిపినంత వడివడి నడచు నేనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కాల్బలములు, వింతగా నెగురు పక్షులు [illegible] గలు [illegible] విస్మయము గలుగఁ జేసినవి. అయ్యద్భుతవస్తువులం జూచి మెచ్చికొనుచు వసుపాలుని యైశ్వర్య మెట్టిదో యని యుఁ గల్పలతయం దెంత ప్రీతిహె

యనియుఁ దలంచుచు శ్రమణి యన్నతో జనాంతికముగా సహోదరా! కల్పలత కిన్ని వస్తువులు వెలగలవి యూరక మనకంపుటకుఁ గారణ మూహింపుము. మన మొకరి మొగ మొకరము చూచి యెఱుంగము. మనము పంపిన పక్షిజాతులకు వెలలు తీసుకొని యుంటిమి. అకారణ వాత్సల్యశాలాయె మైత్రి స్తోత్రపాత్రము కాదా? అనవుఁడు రాజవాహనుం డిట్లనియె.

రాజుల ధనమంతయు రాణ్ణిపాలను సొంతత వినియుండలేదా! అయినను మన మిన్నివస్తువు లూరక యామెవలనఁ గొననేల? ఈ పక్షినిమిత్తమేయైత్తు పంపిన దేమో? ఎట్లయినను వీనికి బదులుగా నిజముగ నేనుఁగులు గుఱ్ఱములు మొదలగు సజీవ జంతువుల నంపుదముగాక! అదియే మర్యాదయని చెప్పెను. వారిద్దరు పెద్దతత నా విషయమై ముచ్చటించుకొనిరి.

రాజపుత్రిక మైత్రిని గుఱించి స్తోత్రము జేయుచు నా వస్తువులన్నియు స్వీకరించి యద్దముల పేటికలయందుంచి యశోకవతిని కొన్నిదినములం దుండుమని కోరిరి. అశోకవతియు వారితోఁ జనువు గలుగఁజేసికొని యిష్టముగా మాట్లాడుచు నొక నాఁడు ప్రస్తావముగా నిట్లనియె.

రాజవాహనా! మీయొద్దనున్న శకుంతము మా రాజపుత్రిక యొద్దనున్న శకుంతము భార్యాభర్తలు. ఇది మగది. అది ఆఁడుదియు పక్షిజాతి జంట విడఁదీసిన జీవింపదని చెప్పుదురు. ఇవి యాశ్రయబలంబునంజేసి కాబోలు సంతోషముతోనే యున్నవి దీనిమాట చెప్పలేను కాని మాయొద్దనున్న పక్షి పౌరాణికుఁడగు సూతుం డని చెప్పవచ్చును. అన్ని పురాణగాథలు, చమత్కారకథలు వినోదముగాఁ జెప్ప గలదు. కాని దానియందొక దోషమున్నది. ఏకథ చెప్పినను బూర్తిగాఁ జెప్పఁజాలదు. సగము సగముగాఁ జెప్పును. ఒక శృంగారకథ సగము చెప్పినది. తరువాయి వినుటకు మా రాజపుత్రిక మిక్కిలి యుత్సుకతఁ జెందుచున్నది. ఆ కథాశేషము మీ యొద్దనున్న పక్షికి వచ్చునఁట. అందులకై నన్నుఁ బ్రత్యేకము మీయొద్ద కనిపినది దీని నమ్మనక్కఱలేదు. మీకుఁ గోరినంత ధనము మీయొద్ద తాకట్టుగా నుంచుదుము. ఈపక్షి నొక్కసారి నాచేతి కియ్యుఁడు. నేను దీసికొనిపోయి యా కథాశేషము చెప్పినతరువాత వెండియుం దీసికొనివత్తు నిదియే మా కోరిక. అని యుక్తియుక్తముగా సభ్యసించిన విని రాజవాహనుఁడు చెల్లెలిమొగము జూచెను. అప్పు డా చిన్నది మీ రాజపుత్రిక కెట్టి సంకల్పమున్నదో మాకును నట్టియుత్సాహమే కలిగి యున్నది. ఈ ఖగపతిరూత మాకొక కథ సగముఁ జెప్పి తరువాయి కథ తనకు రాదనియు రెండవపిట్టకు వచ్చుననియుం జెప్పినది. ఆ కథాశేషము వినవలయునని మాకును జాల కుతుకముగా నున్నది. కావున నీవాపక్షి నిక్కడికిఁ దీసికొని రమ్ము. దానివలన శ్రోతవ్యముల విని నపిమ్మట దీనిం దీసికొని పోవుదువుగాక. ఆ పతంగ

లలామమునకై మేము మహారణ్యములన్నియు వెదకించుచుంటిమని చెప్పిన విని యశోకవతి యిట్లనియె.

రమణీ ! యెవైన జోడు గూర్పవలయు నేయే నా తలంపు వినుము. నాతో నీయన్నగారిని మానగరమున కనుపుము. ఆయన కాపిట్ట నిప్పించెదను. మా రాజపుత్రిక యౌదార్యమును జూతువుగాక ! మీ పిట్టవిషయమై తరువాత నెట్లు తోచిన నట్లు చేయవచ్చునని చెప్పిన విని యబ్బుచుఁ బుండకన్య యిట్లనియె.

అశోకవతీ! నీవు నిక్కముగా నావశి నిప్పింతువేని తప్పక మాయన్న నీతో రాఁగలడు. పెద్దవారలకుఁ దెలిసిన సనుమతింపరు రహస్యముగా నీవెంటఁ దీసికొని పొమ్ము. అనిచెప్పి యన్నతో మాట్లాడి యప్పయనమున కంగీకరింపఁ జేసినది

అశోకవతియు నాసుమాచుని పయనము వలన మిక్కిలి సంతసించుచు నారిత్తుమన్న కానుకల నేమియు నందుకొనక నెందియు వచ్చి తీసుకొందునని చెప్పి యొప్పించి బయలుదేరినది. రాజవాహనుఁడశోకవతి నడవి దాటించి వత్తునని తండ్రి కిం జెప్పి యస్వారూఢుఁడై దాని వెంట బోయెను. పుళిందపుత్రి యన్నకుఁ జెప్ప వలసిన మాటలన్నియుం జెప్పి కొంతదూరము వాని సాగనంపి యింటికి మరలినది.

దారిలో నడచునప్పుడు రాజవాహనుఁడును నశోకవతియు నిట్లు సంభాషించుకొనిరి.

రాజ—అశోకవతీ ! మీగ్రామ మెంతదూరమున్నది ? ఎన్ని దినములకుఁ బోవుదుము ?

అశో—ఈయడవి దాటిన తోడనే మాయంత్రశకటంబు లందున్నవి. వానిమీఁద మూడుదినములకుఁ బోగలము. ఇక్కడికి మారాజధాని నూరామడదూర మున్నది.

రాజ—యంత్రశకటము లననేమి ?

అశో—వానికి జంతువులఁ గట్టము. యంత్రము నావిరి బలమున నడచుచు నతివేగముగాఁ బోఁగలవు.

రాజ — యంత్రమున నావిరి యెట్లు వచ్చును ?

అశో—అదియొక విధముగుడము చు. దా..మూలమున వచ్చును.

రాజ—నాగుఱ్ఱముకన్న వేగముగాఁ బోవునా ?

అశో—నీగుఱ్ఱమునకుఁ గొంతదూరము పరుగెత్తిన నాయాసము వచ్చును. యంత్రము నిర్జీవము. ఎంతదూరమైన నొక విధముగానే పరుగెత్తును.

రాజ— అదియా ? మేలు ! క్రొత్త వింతలు చూడబడుచున్నవి. ధన్యుండనే

అశో—అదియొక్కటియే ! అటువంటివెన్ని యేనిం జూతువుగాక.

రాజ—మరేమి వింత లున్నవి ?

అశో—నీవు జయించిన తర్వాత సరణ్యమేకాని పట్టణములును, పల్లెలును చూచి యెఱుంగవు. భూమిపై నెన్ని విచిత్ర నగరములు, నెన్నియూళ్ళు ఎన్ని వింతలున్నవి ? వానిం జూచినం దిరుగ నీవు మీయింటికిం బోవుదువా ?

రాజ—సరిసరి. మాతలిదండ్రులకు జెప్పకుండ వచ్చితిని. నాకొఱకు మాచెల్లెలు బెంగఁ బెట్టుకొనగలదు నేనెన్నియో దినములు నిలవను. మీరాజపుత్రిక నాకు వెంటనే పిల్లనిచ్చునా ?

అశో—(నవ్వుచు) నీకిష్టమైనప్పుడే యుండువుగాక ! బలవంతము సేయుము. మాటవరుస కంటిని.

రాజ—అయ్యో ! నీవు నాగుఱ్ఱమును నెంత ముందుగా నడిపించినను నడువలేకున్నాను. అదవి యింక చాలదూరమున్నది. గుఱ్ఱము వెనుకభాగమునం గూర్చుండెదవా ? వేగముగా నడిపింతును ?

అశో—ముందేకాని వెనుకఁ గూర్చుండఁ జాలను. మార్జాల కిశోర న్యాయము గాని మర్కట కిశోరన్యాయము పనికిరాదు.

రాజ—నీవు పెద్దమాటలు సెప్పుచుంటివి, ఏమయినం జదివితివా ?

అశో—చదువురానివారల దివాణములలో సంతఃపుర కాంతలకుఁ బరి ఆసులుగా నుండనిత్తురా ? చదివితిని.

రాజ—ఏమి చదివితివి ?

అశో—మారాజపుత్రిక చదివిన దంతయు నాకును వచ్చును.

రాజ—మీరాజపుత్రిక యేమి చదివినది ?

అశో—అబ్బో ! గొప్ప గొప్ప విద్వాంసులే యామెతో మాట్లాడనేరరు. శాస్త్రములు, సంగీతములు, సాహిత్యము, వ్యాయామము పెక్కు విద్యలు వచ్చును. కామశాస్త్ర మంతయు నామెకుఁ గంఠోపాఠమే.

రాజ—కామశాస్త్ర మనఁగా నేమి ? వ్యాకరణమా ? తర్కమా ?

అశో—తర్క వ్యాకరణములు కావు అందు స్త్రీ పురుషలక్షణములు, కన్యావిస్రంభము, సంభోగ విధానము, దేశకాలప్రవృత్తి లక్షణములు వశ్యౌషధములు, మంత్రములు తంత్రములు, మొదలగు శృంగార విశేషము లన్నియు నుండును. దానిం జదివిన వారే రసికులు నీవేమి చదివితివి ?

రాజ—నేను మా తండ్రిగారి యొద్దనే శాస్త్రము, తర్క వ్యాకరణములు చదివితిని కాని కామశాస్త్రము చదువలేదు. దాని విధాన మెట్లుండునో శ్లోక మొకటి చదువుము.

అశో—వినుము,

శ్లో. జాతిస్వభావ గుణదేశజ ధర్మచేష్టా
భావేంగితేషు వికలో రతితంత్రమూఢః
లబ్ధ్వాపి హి స్ఖలతి యౌవన మంగనానాం
కిం నారికేళఫల మాప్య కపిః కరోతి.

జాతి స్వభావగుణ విశేషాదు లాగ్రంథమందుఁ జెప్పఁబడి యున్నవి.

రాజ—ఎవరిజాతి స్వభావాదులు ? స్త్రీలవా, పురుషులవియా ?

అశో — ఒకరివి యొకరు.

రాజ — ఈశ్లోకములో నట్లులేదే. పురుషుఁడు స్త్రీయొక్క జాతిస్వభావ గుణచేష్టాది విశేషంబులఁ దెలిసికొనవలసినదనియు నట్లు తెలియనివాఁడు రతితంత్ర మూఢుఁడనియుఁ గోఁతికి గొబ్బరికాయ దొరకిన బ్రద్దలు కొట్టికొని తినసేరనట్లు స్త్రీల యౌవనముఁ బొందియుం దొట్రుపడును. అని యున్నది గదా ? అది స్త్రీల కేమి యుపయోగము ?

అశో — ఇంకనేమి ? ఈమాత్రము పాండిత్య మున్నది గదా ; చాలు కాంచనమునకుఁ బరిమళ మబ్బినట్లు. నీకు విద్యావాసన గలుగుట సంతోషమయినది. గుఱ్ఱము నిలిపెదవా కెక్కెద.

రాజ - (నిలిపి యెక్కించుకొని ముందరనే కూర్చుండ బెట్టుకొని) గుఱ్ఱము జూలు గట్టిగాఁ బట్టుకొనుము. వడిగాఁ దోలెదను.

అశో —నాకును గుఱ్ఱమెక్కు పాటవము గలదు. భయము లేదు. వడిగా దోలుము.

అనుటయు నతండు తత్తడిని వడిగా నడిపించి రెండుగడియలలో నాయడవి దాటించెను. ఆయరణ్య ముఖంబునవున్న కోయపల్లెలో దాని పరిజనులు యంత్ర శకటముతో వేచియుండిరి. అక్కడ నుండి దేశముల మీఁదికి విశాలములైన రాజమార్గములు గలవు. అశోకవతి యందు గుఱ్ఱమును దిగినది. రాజవాహనుఁడును దిగి యాశకటమును బరీక్షించి చూచి వెఱఁగుపడఁజొచ్చెను. అశోకవతి యతని నాబండిలోఁ గూర్చుండ రమ్మనియెను అతండంగీకరింపక గుఱ్ఱమును దానితో సమముగా నడిపించి వచ్చెదనని చెప్పెను. బండి, గుఱ్ఱము నొకసారి వదలిరి. గుఱ్ఱమే ముందుఁ బోయి గమ్యస్థానము జేరినది. అతని యశ్వగమన నైపుణ్యమునకు అశోకవతి వెఱఁగుపడినది.

176 వ మజిలీ

శ్యామల కథ

పుళింద కుమారుం డశోకవతితో నడుగునప్పుడు దారిలోఁ గనంబడిన విశేషములెల్ల దాని నడుగుచుఁ దెలిసికొనుచుండును. అశోకవతియు నతనికి మార్గవిశే

షములం జూపుటకై పయనములు మెల్లగా సాగించు చుండెను. తెఱవున కనతిదూర ములో నేదియేని నగరముగాని గ్రామముగాని యున్నచోఁ దీసికొనిపోయి యందలి వింతలం జూపుచుండును.

ఒకనాఁడుదారికడ్డమై పెక్కండ్రు జనులెక్కడికో గుంపులుగాఁ బోవు చుండుటం జూచి యశోకవతి మీరెందు బోవుచున్నారని యడుగుటయు వాండ్రు ఓహో! జగత్ప్రసిద్ధమయిన యుత్సవ విషయములే మీకుఁ దెలియవా ? ఈ ప్రాంతమందున్న శ్యామలా నగరమున శ్యామలయను రాజపుత్రికకు వివాహము జరిగినది. నేఁడూరే గింపు సేయుదురు. ఆయుత్సవము లోకాతీతముగాఁ గావింతురని ప్రకటనఁ జేసి యున్నారు. ఆ వింతఁ జూచుటకై పోవుచుంటిమని యెఱిగించిరి.

అశోకవతి యావార్త విని పయనమాపి తమ శకటంబుల నాదెసకు మర లించినది. ప్రొద్దుగుంకక పూర్వమే యానగరముఁ జేరి యొక సత్రంబున బసఁ జేసిరి. దూరదేశములనుండి యా వైభవము జూచుటకై ప్రజలు సంఘములుగా వచ్చిచేరిరి. రాజమార్గము లన్నియుఁ బ్రజలతో నిండియున్నవి, పట్టణమంతయు విచిత్రముగా నలంకరించిరి. వీథులన్నియు విద్యుద్దీపములచే మెఱయుచుఁ బట్టపగలుగా నొప్పు చుండెను. అది స్వర్గమేమోయని చూచువారి కాశ్చర్యము గలుగఁ జేయుచుండెను.

పెందలకడ భోజనముఁ జేయించి యశోకవతి రాజవాహనుని చేయిపట్టు కొని యాయుత్సవములోఁ ద్రిప్పుచుండెను. విల్లమ్ముల ధరించి తిరుగుచున్న రాజ వాహనుం జూచి జనులు వీరపురుషుఁడని వెఱచుచు దూరముగాఁ దొలఁగుచుండిరి.

ఎనిమిది గంటలు కొట్టినతోడనే యుత్సవము కోటలో నుండి బయలు దేరినది.

సీ. వివిధ వాద్యములు ముందర మ్రోగనావెన్క
మంగళగీతముల్ నింగిముట్ట
వారాంగనా తాండవంబులావెన్కఁగృ
త్రిమ చిత్రమృగనటనములు వెనుక
తోపులావెన్క బాకులరౌతు లావెన్క
బుట్టబొమ్మలువెన్క బట్టువాండ్రు
నాగవాసంబువెన్కనె రాజబంధుల్
వన్నెకాండ్రావెన్క మన్నెగాండ్రు

ఆ. ఇరుగడల సాదులశ్వంబులెక్కి నడువ
రాజబంధు పటుబాలరాజి నడ్వ
వాహనములెక్కి వెనువెంట వచ్చుచుండి
నడుమ నొప్పారు భద్రదంతావళమున.

నవరత్న ప్రభలచే గన్నులకు మిఱుమిట్లు గొలుపు రత్నపుటంబారియందు వధూవరులు గూర్చుండిరి. ఒకవంక బాణసంచ కన్నుల పండువ సేయుచుండె అప్పు డా యుత్సవము రెండు క్రోశములు వ్యాపించి రాజమార్గంబునఁ జూచువుగా నడచు చుండెను.

రాజవాహనుఁ డాయుత్సవమునందు మంచి దూరముగా యశోవతితోఁ దిరుగుచుండ వినోద విశేషములన్నియు యశోవతి వానికిఁ జెప్పుచుండెను. ఆయూరే గింపు కొంతదూరము వచ్చుసరికి వెనుకనల్లరి బయలుదేరినది. తూర్యనాదము లాగి హాహాకారములు నింగిముట్టినవి. గట్టు తెగిన ప్రవాహమువలె జనులు గుంపులు నలు మూలలకుఁ బరుగిడుచుండెను. కారణమేమియో యొక్కరికిం దెలియదు. వెనుక వారు పరుగిడి త్రోసికొని వచ్చుచుండ ముందరివారును బరుగెత్తుచుండిరి. అయ్యో, అయ్యో, ఎంత ప్రమాదము. చచ్చెఁజచ్చె ననుశోకాలాపములు వినంబడఁ జొచ్చెను. రాజమా ర్గము పట్టక ప్రజలు సందుగొందుల వెంబడి పాఱిపోవుచుండిరి.

రాజవాహనుఁ డాయల్లరియేమని యశోవతి నడిగెను. అది కొంతదూర మేగి తెలిసికొని బాబో, బాబో, పట్టపేనుఁగను మదము దిగినదఁట. దొరకినవారినెల్లఁ దొండముతో మోదుచుఁ గాళ్ళఁజిమ్ముచు, చిత్రవధఁ జేయుచున్నదఁట. తొలుతనే మావటీని నేలఁ బడఁద్రోచి కాలరాచి చంపినదఁట. ముందరి వారిని వేయిమందిని బలి మార్చినదట. బాబూ! దూరముగాఁ బాఱిపోవుదము. రమ్ము. ఈ యూరికేమిటికి వచ్చి తిమో గదాయని పరితపించుచుండ విని నవ్వుచు రాజవాహనుఁ డిట్లనియె.

అహా! ఏమి యీ యువతీమణి ధైర్యము? కొనియాడఁదగినదియే? పెంచిన యేనుగకు మదము దిగిన వారింపలేకుండిరా? వాలువాలుసని యాక్షేపించిన విని యశోవతి బాబూ! మద మెక్కిన దంతావళము నెవ్వరు బట్టగలరు? తుపాకులఁ గాల్చి చంపవలయును. అట్లు చేసిన దానిపైనున్న పెండ్లికొడుకు పెండ్లికూతురు మడియగలరు. ఏయుపాయము లేకయే వీరలుగూడఁ బాఱిపోవుచున్నారు. మనమును మవ్వలఁ బోవుద మనుటయు నతండు ఓసీ? పిఱికిదాన! దీనికి నేను వెఱతునా? మహారణ్యమధ్యంబునఁ గొండలవలె మదమెక్కి తిరుగు మహాగజంబుల నెదురువోయి దంతములు బట్టుకొని నిలబెట్టఁగలము. నీవు భయపడుచున్న దూరముగాఁబొమ్ము. నేనా యేనుఁగురాక వేచి యుండెదనని వీరములు పలికిన విని యాకలికి యులికిపడి కుమారా! నీవు చిన్నవాఁడవు. ఇవి మీ యేనుఁగులవంటివి కావు. మత్తపదార్థములు తిని పొగరెక్కి యున్నవి. పోవుదము రమ్మని బ్రతిమాలికొనినను.

అతం డందుండి కదలక దాని కెదురుగా నిలువంబడి దానిరాక వీక్షించుచుం డెను. అంతలో నామార్గము లన్నియు నిశ్శబ్దములైనవి. జనులు నలుదెసలకు బాఱి పోయిరి. అప్పు డాయేనుఁగు తొండమునఁ బెనచి అంబారీలోనున్న వధూవరులం గొట్టుచు మార్గమున కిరుప్రక్కలఁ బాతిన దీపస్తంభములఁ బన్ని నేలఁ బడవేయుచుఁ

జనుల నదరుచుకొని యామార్గమున వచ్చుచుండెను. గుఱ్ఱపురౌతులు కాల్బల రౌతులు వీరభటులు ఎవరిప్రాణములు వారు దక్కించుకొని పారిపోయిరి. ఒక్కవీరుం డైన దానింబట్టుకొను సాహసము నవలంబింపఁ డయ్యెను. ఆ మేళములు, ఆ బాణ ములు, ఆ వాద్యములు ఎందుఁ బోయినవో యొక్కటియుఁ గనఁబడలేదు. ఇంద్ర జాలమువలె నా యుత్సవము గడియలో నదృశ్యమైనది. ఒక్కయేనుఁగమాత్రమే నిరా టంకముగా రాజవీథింబడి వచ్చుచుండెను. పైనున్న వధూవరుల తొందరను ప్రేటులఁ దప్పించుకొనుచు నొంటిప్రాణములతోనుండి చెట్టుగాని మేడగాని చేరిన నెక్కి యసు వులఁ దక్కించుకొన వలయునని చూచుచున్నారు.

నిర్మానుష్యంబై యున్న యావీథిలో స్తబ్ధముగాఁ నిలువంబడి యున్న రాజవాహనుఁ జూచి యాకరివరం బతిరయంబున నతనిమీదికి వచ్చుచుండెను. అప్పు డశోకవతి అదిగో! మదగజంబు సమీపించుచున్నది. నీపైకే వచ్చుచున్నది. పారి పోవుదము రమ్మని కరమ్ముపట్టి లాగినది. అతండు కదలకయుండెను. అప్పుడది హాహా కారముతో నందు నిలువక మేడమీఁదికిఁ బారిపోయి దాగుకొనుచుండి రాజవాహనునిం జూచుచు వానిం గతాసువుగా నిశ్చయించుకొని శోకించుచుండెను.

ఇంతలో నా దంతావళము వాని యంతికమునకు వచ్చినది. అప్పుడు రాజవాహ నుఁడు అమ్ము చేతం బూని వదియుపలుకు దాని మెడమీఁదికి హుంకారము సేయుచు మాతంగా! నిలునిలు నేనెవ్వఁడనో యెఱుంగుదువా? పుండరీకచక్రవర్తి కుమారుండ. గదలిన నీమద మడఁగింతును సింహనాదపూర్వకముగా గొప్పధ్వనుల వెలయఁజేసెను.

అప్పుడా దంతావళంబు మంత్రించినట్లు, శపించినట్లు, కట్టుకట్టినట్లు కదలక మెదలక యట్టె నిలువంబడినది. పిమ్మట నవ్వసుధాకుమారుండు దాని దాపునకుఁ బోయి మనుష్యరుధిరమేదఃకర్దమాంకమైన తదీయకుంభస్థలంబు బట్టుకొని దువ్వుచు నశోకవతీ! అశోకవతీ! ఎందున్నదానవు విటురా అని పెద్దకేక పెట్టెను. మేడమీఁద నుండి చూచుచున్న యావనితామణి రాజపుత్రుని సాహసమును వెఱఁగుఁ జెందుచున్న దటు పోవుచున్నదనఁ దెగువమ్ము వానివెంట నరిగినది.

అతండు నశోకవతీ! నేనుండ నుండ నీ వింతయును కింకను వెఱచెద వేమిటికి? దీనిం బంధించుకొనఁ బట్టుఁ గట్టుమరను రమ్ము అని పలికి కరస్థితదర ప్రచలనంబునం సంజ్ఞచేసి సంచివలె దానిం బంధించుకొనఁబట్టెను. అప్పుడు అశోకవతి వెఱ వుడిగి దరి కరిగి యతనిం గౌఁగలించుకొని, వీర్యాగ్రేసరా! నీ పరాక్రమము, నీ ధైర్యము త్రిభువన స్తుత్యమై యున్నది. నీవతంబున నీవధూవరులు బ్రతికిరి. బహు లోకోపకృతి గావించితివని పొగడుచుండెను.

అప్పుడందున్న వధూవరుల అతిశయంబున [illegible] డిగి రాజవాహ [illegible] మహాత్మా! నీవు మా ప్రాణంబులఁ గాపాడవచ్చిన భగవంతుఁడ వని సంస్తుతించుచుంటిమి. ఒకరికి యుపకృతి యింతకంటె శక్యమా? [illegible]

నవటింకనుం దీరకున్నది. ఇది మనల లేచి పీచమడంచునేమో యను భయముతో నిందు నిలువకాలము. ప్రాణదాతవైన నీ కులశీలనామంబులు దెలిసికొనుట యావశ్యకమే కాని మాకిందు నిలువధైర్యము గాలకున్నది. మీరు మావెంట మాయింటికి రావలయునని ప్రార్థించుచుండ నా వేదండ మొక ఘీంకారము గావించినది.

అప్పుడశోకపతి వారు కాకావికలై పారిపోయి యొక యింటిలో దూరిరి. రాజవాహనుఁడు హుంకార మొనరించి దాని లేవకుండఁ జేసెను. అంతలోఁ జాటుగాఁ దిరుగుచున్న రాజభటులు తుపాకులం గాల్చి దానిం బంచత్వము నొందఁజేసిరి.

మదపుటేనుఁగ చంపఁబడినదని తెలిసినతోడనే రాజమార్గము లన్నియుం బ్రజలచే నిండింపఁబడినవి. ఇండ్లతలుపులు తెరువఁబడినవి. దాసదాసీజనంబులు పెక్కండ్రు వచ్చి వధూవరుల వెనుక వాహనంబు లెక్కించి కోటలోనికిఁ దీసికొని పోయిరి. ఎవ్వఁడో మహాపురుషుఁడు వచ్చి యా యుపద్రవముఁ దప్పించెనని జనులు చెప్పుకొనఁ దొడంగిరి.

అని యెఱింగించునంతలో వేళ యతిక్రమించినది. తరువాతి కథ పైమజిలీ యందు జెప్పదొడఁగెను.

171 వ మజిలీ

రామచిలుకకథ

అశోకపతి యమ్మరునాఁ డందు నిలిచి రాజదర్శనముఁ జేసి పోవుదమని పలికినది. కాని యతం డందుల కంగీకరింపక నాఁటి వేకువజాముననే వారాయూరు బయలుదేరి పోవుచుఁ గొన్ని పయనములు సాగించిరి.

అట్లరుగుచుండ నొకనాఁ డొకచోట మార్గమున కనతిదూరములో నొక గ్రామము రాజవాహనునకు నేత్రోత్సవము గావించినది. అశోకపతీ ? ఈ యూరిపేరేమి ? గ్రామము చిన్నదైనను సుందరమందిరారామశోభితమై యొప్పుచున్నది అని యడిగిన నది చిఱునగవుతోఁ గుమారా ! నీ వడుగకున్నను నింతలోవింత యొకటి నీ కెఱింగింపఁ దలంచుకొంటి నందులకే యిందు బండి నిలిపితిని. వినుము. ఈ పల్లె యందుఁ దులాధారుఁడను వర్తకుఁడు గలఁడు. పూర్వపుణ్యవశంబున వానికెట్లో యొక రామచిలుక లభించినది. అది యతీతానాగత వృత్తాంతముల శకునములు చెప్పుచుండును.

దాని దేవమందిరమున బంగారుపంజరములో నునిచి నిత్యము నత్యంతాప్తిగ నానావిధముల వాఁడు పూజించుచుండును. అది చెప్పు శకునములవలన వాఁ డైశ్వర్యమున మిక్కిలిగా ధన [illegible] యంతయుం గట్టించెను. చూచినవారందరు మహా[illegible] రాజపుత్రులు, రాజపుత్రికలు, శకునము లడుగ నిచ్చటికి వచ్చుచుందురు. వరుసఁ [illegible] సంపుటించుదురు. దీని వాడుక భూమండల మంతయు వ్యాపించినది.

మహారాజపుత్రిక దీనిం గొనవలయునని యెంతయో ప్రయత్నము చేసినది కాని మా వర్తకున కదియె జీవిక యగుట నమ్మఁదయ్యెను. మన మిప్పు డిందాగి యావింత చూతమా ! అని యడిగిన నతండు సందియమేలా ? చూచుటయేకాక నేను కొన్ని శకునముల నడిగెదనని పలికి పరిజనులతోఁగూడి నతం డావల్లెలోనికిఁ బోయెను.

ఆ వర్తకుఁ డందు వచ్చిన వారికి సమస్త సదుపాయములుగల బసలనేకములు గట్టించి యుంచెను. నా రోజు దానిలోఁ బ్రవేశించి శకునము లడుగుటకై యా చిలుకయొద్దకుఁ బోయిరి. అది దినమునకు నలుగురకుమాత్రమే శకునములు చెప్పును. అది చెప్పినమాట లావర్తకుఁడు పత్రికలపై వ్రాయించి యిచ్చుచుండును. అడుగు వారు గూడ పత్రికలపై వ్రాసియే యడుగవలయును. ప్రశ్నక్రమంబునఁ బ్రత్యుత్తరములు వ్రాసియిచ్చి యంపుచుండును. రాజవాహనుఁ డొకపత్రికపై కొన్ని ప్రశ్నములు వ్రాసి యందుల కీయవలసిన విత్తము తోఁ గూడ నాపత్రిక వారి కర్పించెను. అంతకుమున్నె పెక్కండ్రు వ్రాసియిచ్చిన పత్రికలు నిలువయున్నకతంబున నాఁటికిఁ బదపదివసంబుల నీప్రశ్నముల కుత్తర మీయఁబడునని తెలియఁజేసిరి. కావున నంత దనుక నతం డందుండక తీరినదికాదు.

అప్పు డశోకవతి యాలోచించి రాజవాహనా ! నే నిల్లువెడలి చాల దినములైనది. మా రాజపుత్రిక నాదారి వేచియుండును. నీకుఁ దగిన పరిచారికల నిందుంచ నియమించెదను. పదిదినము లిందుండి ప్రశ్నలం దెలిసికొని పిమ్మట వీరి వెంట మహేంద్రనగరంబునకు రమ్ము. ముందుగా నేను బోయి నీరాక రాజపుత్రిక కెఱింగించి తగిన సన్నాహము గావించెదనని చెప్పి యొప్పించి నమ్మకమైన పరిజనుల నిందుంచి యాయశోకవతి మహేంద్రనగరంబున కరిగినది.

రాజవాహనుఁడు నాఁటిసాయంకాలమున నేమియుం దోచక గుఱ్ఱమెక్కి యం దందు విహరింపుచుండెను. మఱియొక రాజకుమారుఁ డశ్వారూఢుఁడై యతని కెదురు పడియెను. ఇరువురు సంజ్ఞలఁగా బల్కరించుకొని విచిత్రవిహారంబుల దమగుఱ్ఱముల నడిపించుచుఁ గొంతదూరము పోయిరి.

ఆ రాజపుత్రుఁడు రాజవాహనునితో సమముగా గుఱ్ఱమును నడిపింప లేకపోయెను. మఱియుఁ దదీయతురంగారోహణ పాటవమునకు జాలి యక్కజ మందుచు నొక్కచోఁ దనవారువము నాపి యారాజపుత్రుఁడు రాజవాహనునిం బ్రార్థించి గుఱ్ఱమును డింపి హస్తగ్రహణము చేయుచు నిట్లనియె.

రాజ — పురుషసింహమా ? మీ దేయూరు ? యెవ్వని కుమారుండవు ? ఈ యశ్వారోహణ పాటవ మెందు నేర్చుకొంటివి ?

పురుష — మా గ్రామము పర్వత ప్రాంతమందున్నది. నేను పుళింద చక్రవర్తి కుమారుఁడను. నాపేరు రాజవాహనుఁ డందురు. ఇప్పుడు నాపాటవ మేమి

చూచితిరి ? మీగుఱ్ఱముతో సమముగా నడిపించుటచే విచిత్రగతు లేమియుం జూపుటకు వీలుపడినదికాదు.

రాజు— అహా ! మీ వాహనము నింతకన్న చమత్కారముగా నడిపింపం గలరా ?

పులింద— మదీయవిహారచమత్కారము చూతురుగాక యని పలుకుచు వెండియు గుఱ్ఱమెక్కి యా సంధిత, ధోరితక, రేచిత, వల్గిత, ప్లుత, పంచవిధ గతి విశేషములం జూపుచు రాజకుమారుని హృదయము నాశ్చర్య సాగరంబున మునుంగం జేసెను.

రాజు— రాజవాహనునిఁ గౌఁగలించుకొని మహావీరా ! నీవశ్వ శిక్షణమందు నకులుని మించితివి. ఇన్ని గతు లెఱింగినవాని నేను జూడలేదు. నీకు శిష్యుండ నయ్యెద నాకీపాటవము నేర్పెదవా ?

పులింద— మీరెవ్వరు ?

రాజు— నేను ఋతుపర్ణసార్వభౌముని కుమారుఁడ. నాపేరు సుమంతుఁడం దురు.

పులింద— మీరిచ్చటికి యేపనికి వచ్చితిరి ?

రాజు— చిలుకను గొన్ని ప్రశ్నలడుగుటకు.

పులింద— అడిగితిరా ? యథార్థముఁ జెప్పినదియా ?

రాజు— అడిగితిని. ఎల్లుండి ప్రత్యుత్తరమిచ్చు దివసముగా నిరూపించిరి.

పులింద— మీ రెందులకై యడిగితిరో చెప్పవచ్చునా ? రహస్యమా ?

రాజు— చెప్పకేమి ? వివాహవిషయమై.

పులింద— మీకేనా ?

రాజు— అగును. మాతండ్రి నాకొక కన్యకను వివాహము జేయఁదలంచు చుండెను. అది నాకిష్టములేదు. అది తప్పునా ? జరుగునా ? అదియుఁ దప్పినచో నేనెవ నెన్నినాళ్ళకు జరుగును. అని యడిగితిని.

పులింద— ప్రత్యుత్తర మేమని యిచ్చునో చూడవలసినదే.

రాజు— మీరేమి యడిగితిరి ? మీ నిరూపణదివసం బెప్పుడు ?

పులింద— నేనొకవస్తువుం గోరి యడుగుచుంటి నది లభించునా, లభింపదా ? యని యడిగితిని. గడువింక పదిదినములు ఉన్నది.

రాజు— (సంతస మభినయించుచు) ఈ పదిదినములు మీ శుశ్రూషఁ గావించెదఁ దురగవిద్యాపాటవము నేర్పుఁడు.

అని కోరికొనియెను. ఇరువురకు గాఢమైన మైత్రి కలిసినది. నిత్యము కలిసి వాహ్యాళి సేయుచుందురు. ఆ మరునాఁడు సుమంతుఁ డడిగిన ప్రశ్నములకు నుత్తరములు వచ్చినవి. అందిట్లున్నది. మీతండ్రి చేయఁ దలచుకొన్న చిన్నది నీకు

వివాహము గాదు. మఱి రెండునెలలు గతించినతరువాత వచ్చినచో నీకగు కన్యకతెఱం గెఱింగించెదను. అని యుత్తరము వ్రాయబడియున్నది. అప్పుడు పుళిందకుమారుం డాయుత్తరముల విమర్శించుచు నిందలి నిజానిజంబు లిప్పుడు తెలియవు. నిలకడమీఁదం దెలియునని పలుకుచు సుమంతుని మైత్రితోఁ బదిదినములు ద్రుటిగా వెళ్ళించెను.

తరువాత రాజవాహనుఁ డడిగిన ప్రశ్నముల కిట్టులుత్తరము వచ్చినది. కిరాత కులము అను దానిమీద గీటు పెట్టఁబడియున్నది నీవుకోరిన వస్తువు వెంటనే నీకు లభింపదు. కొన్నిదినములు గతించిన తరువాత స్వకీయముగా లభింపఁగలదు.

దాని మున్మూరు చదివికొని రాజవాహనుఁడు బాలుబాలు. ఈపిలుక చెప్పు నదున నొక్కటియుఁ దర్కాలమున నిదర్శనమేమియు గనంబడదు. స్ఖాలిత్యము లగఁ బడుచున్నవి. నాది కిరాతకులము కాదట. ఇంతకన్న నసత్య మేమి యున్నది ? లోకులకు నీతిలేదు. సుజ్ఞానసంపన్నులగు మనుష్యులను, యుక్తాయుక్తవివేక శూన్యము లగు పక్షులు నదుసములు చెప్పునా ? ఆహా ! ఎంత చోద్యముగా నున్నది. ఏదో చెప్పునని నేను వృథగాఁ బదిదినములు గడిపితినే ! రానింక. ఇందువలన మీసాంగత్య లాభము గలిగినదని పలికిన విని సుమంతుఁ డిట్లనియె. వయస్యా ! ఈ శకమటిది కాదు దీనిమాటలయం దొక్కటియు నసత్యముండదని వాదుక. తొలుత నీవలెనే దీని నాక్షేపించినవారే తిరుగవచ్చి ప్రశ్నల నడుగుచుందురట నిదివిమర్శింపఁ గాని నిజము తెలియదుగదా ! ఇది ముఖప్రీతివాక్యములఁ జెప్పదు. నీ సుందరనే యొక రాజపుత్రు నకు మీరు రాజ్యపదభ్రష్టులగుదురని వ్రాయించి యిచ్చినది. తరువాత నట్లు జరిగినద నని యతం డుపన్యసించెను.

నా కులముబట్టియే యది యసత్యము చెప్పినను నేను తలంచుచున్నానని రాజవాహనుఁడు వాదించెను. అందేమి దేవరహస్యము లున్నవో యని సుమంతు డనువదించెను. ఈరీతి వారు పెద్దయుఁ ప్రొద్దు చిలుకం గుఱించి ముచ్చటించుకొనిరి.

అని యెఱింగించి మఱిసద్దుం దన్వలికథఁ దరువాత నెలవునఁ జెప్పం దొడంగెను.

178 వ మజిలీ

అశోకవతి కథ

కల్పలత తనచెంతకు వచ్చి యశోకవతిం జూచినతోడనే మోము వికసింప నెచ్చెలీ ! యావస్తువం దెచ్చితివా ? విశేషము లేమని యడిగినది.

అశో — ఆ పట్టణంబు సుందరమైన వస్తువుం దెచ్చితిని.

కల్ప — స్వజాతియా ? విజాతియా ?

అశో — స్వజాతికాదు కాని స్వజాతియే. విజాతియుఁ గాదు విజాతియే.

కల్పలత— నీమాట లేమియు నాకర్థము లగుటలేదు. నన్ను వేపక యేమి జరిగినదియో సత్యము చెప్పుదూ ?

అశో— త్రిభువనాశ్చర్యకర సౌందర్య శౌర్య ధైర్య విశిష్ట మగు వస్తువుం దెచ్చితినని చెప్పలేదా ?

కల్పలత— ఆ యాశ్చర్య మేదియో చూపుము. అనుటయు నగుమొగం బుతో నశోకవతి తాను వ్రాసి తెచ్చిన రాజవాహనుని చిత్రఫలకము తీసి యామెచేతి కిచ్చి యిదియే నేను దెచ్చిన వస్తువని చెప్పినది.

కల్పలత— భ్రూలతాయుగళంబు ఫాలతలం బెగంద్రోయ నాచిత్రఫలకం బందిపుచ్చుకొని యబ్బురపాటుతోఁ జూచుచుఁ బ్రతి ప్రతీకశోభా చమత్కారసౌష్ఠవం బభివర్ణించుచు సఖీ ! ఈ చిత్రపటము కంతువసంత జయంతాదులలో నెవ్వరిదో కావచ్చును. సర్వావయవ సుందరుఁడగు నిట్టి పురుషరత్నము మానవజాతిలో నుదయించుట యసంభవము. దీని నెక్కడఁ దెచ్చితివో నిజము చెప్పుమని యడిగిన నప్పుడతి యుల్లసిలె.

అశో— ఇట్టి సుందరుఁడు మనుజులలో లేఁడని నీవెట్లు చెప్పఁగలవు ?

కల్పలత— ఇదివఱకు మనము భూమండలమ్మునం గల రాజపుత్రుల చిత్రఫలకముల నెన్ని జూచితిమి ? ఒక్కటైన నిట్టి సౌందర్యము గలిగినది కనంబడి నదా ?

అశో— రాజపుత్రులలోఁ గాక యితరులలో సౌందర్యశాలు రుండరనియా నీ యాశయము ?

కల్పలత— అభిజాత్యము లేని సౌందర్యము సంస్తుత్యము కాదని నా తలంపు. మఱియు నుత్తమసౌందర్యవంతు లుత్తమకులంబునంగాని పుట్టరని నిరూఢ ముగాఁ జెప్పఁగలను.

అశో— ఔనమ్మా. ఇట్టిసుందరునిం దీసికొని వచ్చిన నాకేమి పారితోషిక మిత్తువు ?

కల్పలత— నా యైశ్వర్యమే నీది. వేర పారితోషిక మేయనేల ? నిజ ముగా నిది మనుష్యరూపమే ?

అశో— అగునని యే చెప్పఁగలను.

కల్పలత— నీవు చూచితివా ? వింటివా ?

అశో— చూడక వినిన మాటలం బట్టి చెప్పుదునా ?

కల్పలత— వీఁ డెవ్వని కుమారుఁడు ?

అశో— చక్రవర్తి కుమారుఁడు.

కల్పలత— అట్లైన వీఁడే నాథుడు.

అని పలుకుచు నా చిత్రఫలకమును గౌఁగిటం జేర్చుకొని ముద్దుపెట్టు

కొన్నది. అశోకవతి నవ్వుచు జవ్వని ! నీకింత తొందరయేల ? నీవు వలచినవానిం
దెలిసికొనక చక్రవర్తికుమారునంతని యంతనే భర్తయని నిరూపింతువా ? చాలు చాలు
నని పరిహసించుటయు నాయింతిబోఁడి ఏమో భగవంతుఁడు నానోట నట్లనిపించెను
నేను స్వయముగాఁ దెలిసి యనిన మాటగాదు. వాఁడు క్షత్రియకులుఁడు కాఁడా
యేమి ? యా రహస్యమేమో తెలియఁ జెప్పుమని యడిగిన నశోకవతి యిట్లనియె.

ప్రియసఖి ! వినుము. నే నాపత్రముఁ మిత్రుఁడు పుళిందునొద్ద కరిగితిని
గదా ! ఆ సింహళపు క్షత్రియుఁ బుత్రుఁడుం గలిగియున్నాఁడని మనము విని
యున్నారము. నే నీయాటవస్తువుల దీసికొని పుళిందునకు జూపించితిని. అతండు తన
పిల్లలతోఁటలో నున్నారు. వారికిమ్మని నన్నందుఁ బంపెను. అప్పుడు వా రావక్షి
ప్రవరముతో నుచ్చరించుచున్నారు. తరుణీమణీ ! నేను వారిద్దరం జూచి వెఱఁగు
పాటుతో గడియసేపు నేమియు మాటాడలేక పోయితిని. ఆహా ! ఏమి వారి సౌంద
ర్యము ! అం దొకకుమారునిబుగ్గలు గిల్లి ముద్దు పెట్టుకొనవలయునని బుద్ధి పుట్టినది. ఏ
రాజకుమారుఁడు ఏకుమారుఁడు ఏమన్మథుఁడు ఏ వీరుఁడు వానింబోలఁగలఁడు ?
మన వస్తువులచే వాడు లోభపడుడుగా ! వానిసౌందర్యము నీకుఁ జూపు దలంపుతో
మనయొద్దనున్న పటినే నీకిప్పింతునని చెప్పి వానిం దీసికొని వచ్చితిని. శ్యామలా
పురంబునఁ బ్రజలకు మహోపద్రవంబుఁ దప్పించె వీఁడే యా పురుషరత్నము. వీఁడే
పుళిందకుల చక్రవర్తి కుమారుఁడు. అని తాను పోయి వచ్చిన వృత్తాంతమంతయు
నెఱింగించినది.

అప్పు డక్కాంతారత్నంబు చింతాకులస్వాంతయై యొక్కింత సేపేమి
యుం దోఁచక ధ్యానించి తల యూఁచుచు బోఁటి ! నీమాటలంచే నేను మోసపోయితిని.
చక్రవర్తికుమారుఁడంటివి కాని పుళిందకుల చక్రవర్తి కుమారుఁడంటివేని నేను దొంకర
పడకుందునుగదా ! వీఁడే నా భర్తయని పలికి మరల వెనుక తీయుట యెట్లు ? కిరాత
కుమారునెట్లు పెండ్లియాడుదు ? యిపుడు కర్తవ్యమేమి ? అని యాలోచించుచు
పెండియు నా చిత్రఫలకముపలక్షించి చక్కదనం బభివర్ణించుచుఁ గులము మాట
మరచిపోయి మరల ముద్దు పెట్టుకొనుచు నశోకవతీ ! యా సుందరు నెందు విడిచి
వచ్చితివి ? వీనింటఁ బెట్టితివా యేమి ? వేగఁబోయి దీసికొనిరా. అని యాజ్ఞాపించు
టయు నా జవరాలిట్లనియె.

నాతీ ! నీతోఁ జెప్ప మరచితిని. దారిలో శకునములు చెప్పు చిలుకను
వాఁడు కొన్ని ప్రశ్నము లడిగెను. వానియుత్తరములఁ బనయుటకై పదిదినములం
దుండవలసి వచ్చినది. తరువాత వానింటికిఁ [illegible] రమ్మని మన పెరటి[illegible]లనుండుంచి
[illegible] నీకుఁ [illegible] వచ్చి[illegible]. [illegible] నన్నదిలో [illegible]నది. నాలుగవదిన
[illegible] గలఁడని చెప్పినది.

మరల స్మృతి నభినయించుచు రాజపుత్రిక అశోకవతీ ! మరచిపోయితిని.

అతండు పిషాదికుమారుఁ డంటివికాదా ! కులహీను నెట్టువరింపమి. యేమనియెదవు ? అని యున్మత్తవారెఁ బలుకుచున్న కల్పలతతో సఖి యిట్లనియె.

సఖి : అతండు వచ్చిన తరువాతఁ జూచి యిప్పటికి తోఁచినట్లుఁ గావింప వచ్చును. ఇప్పుడీ తర్కములతోఁ బ్రయోజనములేదని చెప్పినది. అనుసగు సనుప తించితిని. అతని నీవు వెంటఁ బెట్టికొనిరాక యందు దిగవిడిచి వచ్చితివేల ? ఇప్పుడే పోయి తీసికొనిరమ్ము. పొమ్మని యాజ్ఞాపించినది.

అశోకపతి హుటాహుటి పయనంబులఁ బోయి చిలుకయున్న పల్లెఁ జేరి మున్ను బసఁజేసిన యింటికిఁ బోయి తన వారేమైరని యడిగిన నాయింటివారు, ఇందుండి నాలుగు దినముల క్రితమే వెళ్ళిపోయిరని చెప్పిరి. అప్పు వది యోహో ? మాయూరికి రాక వారెందుఁబోయిరి ! దారితప్పి మఱియొక చోటికిఁ బోయిరి కాఁబోలు నాకెదురు పడలేదే ? అక్కటా ! నేఁ జేసిన సన్నాహ మంతయు వ్యర్థమైపోవునా ? వారు వినుగను తెంది యింటికే పోయినా ? అని యనేక ప్రకారముల దలపోయుచు దిరుగ మార్గములు పరికించుచు మహేంద్రనగరాభిముఖంబుగా బోఁవదొడంగినది మహేంద్ర నగరంబున కనతిదూరములో మఱియొక మార్గమునుండి వచ్చుచున్న కింకరులు గనం బడుటయు వారిం జూచి పల్కరించి మీరింత యాలసించితిరేల ? ఎందు బోయిరి ? రాజవాహను డేఁడి ? యని యడిగిన నా రాజభటు లిట్లనిరి.

అమ్మా ! మీ సెలవు ప్రకారము మేమాయన కుపచారములు సేయుచుఁ బదిదినము లాపల్లెలో నుంటిమి. ఆయన యడిగిన ప్రశ్నములకుఁ జిలుక యుత్తర మిచ్చినది. అందుఁ దాను కిరాతకులమని వ్రాసికొనిన దానిమీఁద గాదని తెలియుటకై గీటు వ్రాయించినదఁట. అందులకై యాయన కాచిలుక మాటలయందు విశ్వాసము కుదిరినదికాదు. అప్పుడే యక్కడనుండి బయలుదేరితిమి. అతని గుఱ్ఱము వెంట మేమును వచ్చుచుంటిమి.

ఒకచోట మార్గము చీలి రెండు విధములుగాఁ బోయినది. మన యూరికి వచ్చు మార్గమిది యని మే మెఱింగించితిమి గాని యతని గుఱ్ఱ మీ దెసకు మరలక యా రెండవదారిం బరుగెత్తినది మేమును వెంటఁబోయితిమి. ఆ మార్గము జయపుర మునకుఁ దీసికొని పోయినది. మంచిపాలుఁడను మధువర్మయను రాజు లిద్దరేకమై కొన్ని సంవత్సరముల క్రిందట తన్నగరాధీశ్వరుండగు, విజయపాలుం బరిమార్చి యా దేశ మాక్రమించుకొని తమ ప్రతినిధుల నందుంచి పాలించుచున్నారఁట ఇప్పు డా దేశమును జయనగమునఁ బంచుకొనుటకై వచ్చి యప్పురంబున బసఁ జేసి యున్న వారఁట. పట్టణ మంతయుఁ జక్కఁగా నలంకరించిరి. వారిద్దరు వాహనారూఢులై రాజ మార్గమున నూరేగింపుచు నగరసుందరులఁ జూచుచుండిరఁట. అట్టి సమయమున మే మరుగుదెంచుటయు నతిమనోహరాకార వయోవిలాస సంపన్నుండగు రాజవాహనుం బరికించి వారు ఆశ్చర్యమందెను. పౌరులు వింతగా నతనిం జూడఁ దొడంగిరి.

కొంతదూర మేగువరకు రాజకింకరు లాటంకపరిచి పోవలదు. గుఱ్ఱము దిగుము. మా ప్రభువులు పాపదారులై తిరుగుచుండ నీ వెవ్వఁడ వశ్వమెక్కి పోవు చుంటి వాఁగు మాఁగుమని యదలించిరి. అతండు వారి మాటలేమియు వినిపించుకొనక పురవిశేషములఁ జూచుచు దత్తడిని నడిపించుచుండెను. అప్పుడే సమూహముల యూడి సంత పెక్కండ్రు రాజభటు లాయుధపాణులై యరుదెంచిరి.

వాని గుఱ్ఱమున కడ్డము నిలిచి పోవలదు, దిగు దిగుమని నిర్బంధించిరి. అతండు నాదారిం బోయెద. బోనిండు గుఱ్ఱము దిగి నడచువాఁడను కానని పలుకుచు గాలిమరపులతో గుఱ్ఱము కిడుపుటకై నొక్కినంత నది రెక్కలుగలదివోలె నెవ్వన నెగిరి వారిం దాటి యవ్వల బోఁ బొడంగినది. రాజభటులు బిటురయంబున బరుగిడి కొని పోయి పెండియు గుఱ్ఱమున కడ్డమైన కసలం దీసికొని యశ్వముఖంబున గొట్టుటయు నది చిందులు త్రొక్కుచు గొండల బరప్రమాణంబులఁ బడనేసి గతాసులం గావించినది. ఆ వార్త విని యరుదను రాజుల సైన్యములు ప్రోగుపడి వానిపయిం బడినవి. అప్పుడు రాజవాహనుడు రౌద్రాకారముతో నశ్వమును విచిత్రగమనంబుల నడిపించుచు విల్లెక్కు పెట్టి యిట్టట్టనరాని హాటవంబున రాజభటుల పెక్కండ్ర యుద్ధ విముఖులఁ గావించెను.

ఎట్లయిన నొక్కఁడు పెక్కురతోఁ బోరుట గష్టము గదా! అట్లు వారితో మించిన పరాక్రమమున యుద్ధము చేయుచుండ హఠాత్తుగా నరుసేదిసుండె విల్లు జారి నేలం బడినది. ఎట్టి బలశాలియైనను దైవము మీఱ నేరఁ డుండఁడుగదా! అశ్వముమీఁద నుండియే యా ధనస్సందుకొనవలయునని తలంచి తన ఘోటకమును బాటవముగా దాని చెంతకుఁ జేర్చుచుండ నీలోపల శత్రుసేనలు దెవ్వండో యా కోదండ మెత్తికొని యవ్వలికి బారిపోయెను.

ఆయుధ శూన్యుండయ్యుఁ బెద్దతడవు వారితోఁ బోరెను. అంతలో నేల యీనినట్లు వీధులన్నియు శత్రుసేనంచే నిండింపఁబడినవి. ఆయుధశూన్యుఁడై యుటు బోవుటకుం దెరపి దొరకక చివరకు వారికిఁ జిక్కవలసినవాడు. చేత విల్లుండిన వాని మూఁడులోకములు లేకమై వచ్చినను బట్టుకొన లేరు. అట్టి మహావీరుండు శత్రువులకుం జిక్కిపోయెను. రాక్షసులు హసమంతురా ఎట్టికొనినట్లు రాజకింకరు లతనిం బంధించి తీసికొనిపోయి రాజశాసనంబునఁ జెఱసాల బడవేసిరి. మేము వాని వారమని తెలిసికొనిన మమ్ముఁగూడఁ బట్టికొందురని దెలుసక రెంచుదినము లందుంటిమి. ఆ వీటిలో వానిం దలంచి కంటఁదడి పెట్టనివారు లేరు. వాని పరాక్రమమును మెచ్చుకొనని వారును లేరు. ఆ రాజులు దుర్మార్గులు. వాని నేమి చేయుదురో తల్లీ! వాని సంగతి నీకు చెప్పవచ్చితిమని పలుకుచు నాకింకరులు గోలు నేడువఁదొడంగిరి.

ఆ వార్తవిని గరువాల ఖంకితకాయయుండోలె అశోకవతి వెక్కి వెక్కి యేడ్చుచు నను. కాంతరౌరి ఎక్కడుంటివి హా! మహావీర! హా! పురుషసింహ! హా! సుగుణ

సాగరా! హా! సౌందర్యమందిరా! నిన్నింటికడ సుఖముగా నుండనీయక యాపత్సముద్రములో నుంచుటకై లేవదీసికొని వచ్చితిని. పెద్దపులుల వశమైతివి. నిన్నెవ్వరు విడిపింపఁ గలరు! నీ కార్యమున కసూయఁ జెంది యీ దుర్మార్గులు నిన్ను జంపక విడుతురా? అయ్యో! నేనేమి చేయుదును. ఈ వార్త వినినఁ గల్పలత ప్రాణములు ధరింపగలదా? తలిదండ్రు లేమి సాహసముఁ జేయుదురో! శ్రమణి యెంత చింతించునో యని యనేక విధంబులఁ బలవరించుచు నక్కటా! వాని కనుసన్నల మెలఁగు నాయశ్వం బీదారిని రాక యీ దారిఁ బోవుట దైవసంకల్పితమని తలంచెదను కానిమ్ము. మా వసుపాలునకుఁ జక్రవర్తులు మిత్రులు ధాత్రీపతులు గలరు. వారి కందరకుం జెప్పి యెట్లయిన వాని విడిపించుటకు వలసెదంగాక. ఈ వార్తవినిన శ్యామలాపుర భర్త సహాయముఁ జేయకుండునా? అని యనేక కోపాయము లాలోచించుచు ముందుగా నీ వార్త కల్పలత కెఱింగించి తరువాతఁ దగు ప్రయత్నము సేసెద నని నిశ్చయించి యనుచరులుగూడదా మహేంద్రపురంబున కరిగినది. అని యెఱింగించి యవ్వలి మజిలీయం దిట్లు చెప్పదొడంగెను.

171 వ మజిలీ.

ఆదిత్యవర్మ కథ

మహేంద్రనగరమునుండి జయపురంబున కరుగు మార్గములో దక్షిణదేశమునుండి యుత్తర దేశమున కడ్డముగా నొకబాట పోయినది. ఆ నాలుగు తెరువులు గలిసినచోట వసుపాలునిచే నొకసత్రము గట్టింపబడి యున్నది. మార్గస్థులు వచ్చి వంటఁజేసికొని భుజించి పోవుచుందురు. అందులకుఁ దగిన సదుపాయము లన్నియు నందున్నవి.

అం దొకనాఁడు ఆదిత్యవర్మయను బ్రాహ్మణుఁడు తగుపరిజనులతో వచ్చి బసచేసి వంటఁ జేసికొనుచుండెను. అంతలో వసుపాలుని దూతలు కొందఱు వచ్చి మహారాజుగారి యుద్యోగస్థులు వచ్చుచున్నారు. ఇం దెవ్వరు నుండఁగూడదు. చోటు చేయుఁడని కేకలువెట్టిరి. బ్రాహ్మణుఁడు వంటఁజేసికొనుచున్నాఁడు. సగము వంట యైనది. భుజించిన తరువాత వెళ్ళిపోయెదమని యాదిత్యవర్మ భృత్యుఁ డొకఁడు వారికి సమాధానముఁ జెప్పెను.

అప్పు డొకఁడు. గదులు [illegible] నున్నదే [illegible] గదులలో [illegible] [illegible] "నా బ్రాహ్మణుని [illegible] [illegible] ప్రయాణము [illegible] పనిగలి యుత్తర [illegible] [illegible] భుజించి పోయెద" మని ప్రత్యుత్తర మిచ్చుచుండెను.

ఇంతలో నొక గుఱ్ఱమెక్కి యొక వీరపురుషుఁ డచ్చటికివచ్చి సత్రమున నవకాశము దొరకలేదా? అని రాజభటుల నడుగుటయు వాండ్రు దేవా! ఇందొక బ్రాహ్మణుఁడు బసఁజేసి వంటఁ జేయుచున్నాఁడఁట. పొమ్మనినఁ బోవకున్నాఁడు. సత్రము మనదని యెఱుఁగఁడు. తమసెల వైనచో లోపలఁ బ్రవేశించి యావలకు లాగికొని వత్తుమని పలికిన విని యా వీరుఁడు తొందరపడకుఁడు. భుజించు బ్రాహ్మణు నవమానపరుపరాదు. మఱికొన్ని గదులు లేవా? అని యడిగిన వాండ్రు దేవా! గొప్పవారు దిగు గదు లివియే, తక్కినవి బాటసారులు సామాన్యులు దిగుచుందురు. అవి పరిష్కారముగా నుండవని పలుకుచుండఁగనే భుజించి యాదిత్యవర్మ యావలకు వచ్చి సత్రముపైనున్న వీరపురుషునిఁ బరికించి చూచుచు అయ్యా! మేము తెలియక యిందుఁ బ్రవేశించితిమి నా భోజనమైనది భృత్యు లివలఁ గుడుతురు. ముహూర్త కాలములో గది ఖాళీ చేయుచుంటిమి మీరు ప్రవేశింపవచ్చునని పలికిన విని యా వీరుఁడు సవినయముగ గుఱ్ఱముదిగి యా విప్రునకు నమస్కరించుచు మహాత్మా? క్షమింపుఁడు. మా భటులెఱుఁగక మిమ్ము లేచిపొమ్మనిరి. అది నా యభిప్రాయము కాదు. మీ వంటి యుత్తముల నిమిత్తమే యీ సత్రములు నిర్మింపఁబడినవి. మేము మఱియొక గదిలో వసింతుము. మీరు సావధానముగా విశ్రమింపుఁడు. అని పలుకుచు జనాంతికముగా నన్ను మీ రయ్యా! అని సంబోధనఁజేసి పిలిచితిరి. మరచి యట్లు పిలిచితిరా? అని యడిగిన నతండు నవ్వుచు నిట్లనియె.

వేషము మార్చిన భాష మారునా? రూపము మారునా? ఎఱుఁగనివారలకుఁ దెలియక పోవచ్చును. మాకుఁ దెలియదా? మొగముఁ జూచినతోడనే గ్రహించితి నని పలికిన నవ్విప్రుఁడు ఆర్యా! మీ రెందలివారలు? ఎందుఁ బోవుచున్నారని యడుగుటయు నతం డిట్లనియె.

నేను మహారాష్ట్ర దేశప్రభువునకు మిత్రుఁడ. నాపే రాదిత్యవర్మయండ్రు. నే నాటవియానతి నేనుఁగులు, గుఱ్ఱములు, సింహములు లోనగు మృగంబులఁ గొనుటకై దుందుభియను పుళిందునొద్ద కరుగుచున్నవాఁడ నని చెప్పుటయు నావీరుఁ డతని చేయి పట్టుకొని చాటునకు దీసికొనిపోయి యిట్లనియె.

మహాత్మా! నిన్ను సర్వజ్ఞు డనవచ్చును. నీ మొగంబున నద్భుత తేజం బొలుకుచున్నది. ని న్నాత్మబంధువుగాఁ దలంచి నా వృత్తాంత మెఱింగించెద నాలింపుము. నేను మహేంద్ర నగరాధీశ్వరుండగు వసుపాలుని కూఁతురు కల్పలత యను దాని సఖురాలను. నాపేరు అశోకవతి యండ్రు. మాతేసపట్టి పంపున నేనా పుళిందు నొద్ద కరిగి రాజవాహనుండను వానికుమారుని అసమానరూపరేఖావిలాసు నిందికర సుఖంబుగా నుండనీయగ మాటల నేర్చిన పక్షి నిత్తునని చెప్పి యిల్లు వెడలించితిని. వాఁడు తెలియక జయపురమార్గంబునఁబడి యా వీటిరాజమార్గంబున గుఱ్ఱమెక్కి యరుగుచుండ దుర్మార్గులైన యీ రాజులు వానిం బందీగృహంబునఁ బెట్టించిరఁట. ఇఁక

మీయొద్ద నిజము దాచనేల ? మా రాజపుత్రిక వాని చిత్రఫలకమును చూచి వరించినది.

ఈ యుపద్రవము విని నిద్రాహారములు లేక పరితపించుచున్నది. నన్నందుఁ బోయి యా పుళిందకుమారుని స్థితిగతు లెట్లున్నవియో విమర్శించి రమ్మన్నది అందులకై పురుషవేషము వైచికొని నేనందుఁ బోవుచున్నాను. మీరు మహాపండితులు గనుక తెలిసికొంటిరి. మీరా పుళిందుని కరుగుచున్నారు. కావున నీవార్త వానికిఁ దెలియఁజేయుఁడు. ఇదివరకొక వర్తమానము పంపియుంటిమి. అని తన వృత్తాంతమంతయు నెఱింగించిన విని యా యాదిత్యవర్మ తలయూచుచు నిట్లనియె.

అశోకవతీ ! నేనా జయపురములోఁ గొన్ని నాళ్ళుంటి. మధువర్మ మంద పాలుర నెఱుంగడు. నాడు కద్దుకూచులు నీ వందుఁబోయి యేమి జేయఁగలవు ! ఒంటరిగాఁ బోయితివని నిన్నుఁ గూడఁ బట్టికొందురు. మీరాజుతోఁ జెప్పి తగుప్రయత్నముతోఁ బోవలయునని చెప్పిన నప్పడతి స్వామీ ! మీనాసగరమున నేమిటికి వసించితిరి ? ఆ రాజుల నెట్లెఱుఁగుదురు ? మీ వృత్తాంతముఁ జెప్పి నా కానందముఁ గలుగఁ జేయుఁడని వేడిన నా బ్రాహ్మణుం డిట్లనియె.

తరుణీ ! నాకథ నడుగుచుంటివి గనుక జెప్పెద వినుము. ఉజ్జయినీ పురంబున భాస్కరవర్మయను బ్రాహ్మణుఁడు గలఁడు. అతనికిఁ జిన్నతనమునందే తలిదండ్రులు గతించిరి. మేనమామగారియింట పెరుగుచుండెను. అతండు క్రమంబున వేదవేదాంగములఁ జదివి మహావిద్వాంసుఁడని ప్రఖ్యాతి వడసెను. ఆ పండితునికి దైవికముగా నొక పరివ్రాజకునితో సహవాసము గలిగినది. ఆ సన్యాసి నిత్యము శ్మశానభూమిలో వసించి యక్షిణీసిద్ధికై జపముఁ జేసికొనుచుండును. భాస్కరవర్మయుఁ దరుచు వానియొద్దకుఁ బోవుచుండును. ఒకనాఁడు అతనిం జూచి మిత్రమా ! నీ వీవల్లకాట వసించి సంతతము జపింతువు. ఇందులకు ఫలమేమి ? ఏమి దలంచి యింత శ్రమ వడుచుంటివని యడిగిన నతం డిట్లనియె.

విద్వాంసుఁడా ! నేనొక యక్షిణీదేవత నారాధించుచుంటిని. అందులకీ భూమి కడుపవిత్రమైనది. ఆ మంత్రము సిద్ధించెనేని జన్మసాఫల్యము నొందఁగలదు. యక్షిణి ప్రత్యక్షమై యభీష్టకామంబుల దీర్పఁగలదని యాకల్పవిధాన మంతయు నెఱింగించెను. అప్పుడు భాస్కరవర్మ యతిస్వామీ ! ఆ మంత్రము నాకుఁగూడ నుపదేశముఁ గావింపుము. నేనుగూడ జపించెదనని యడిగిన నతండు నా మంత్రసిద్ధి చూచిన పిమ్మట నీ కుపదేశించెదఁ బదిదినములలో యక్షిణి ప్రత్యక్షముకాక తప్పదని చెప్పుటయు భాస్కరవర్మ యాసిద్ధి ప్రకార మరయుచు వాని నాశ్రయించుచుండెను.

మఱికొన్ని దినములకు నొక దేవకన్యక దివ్యస్త్రీ సహస్రపరివృతయై విమాన మెక్కివచ్చి యాపరివ్రాజకు నెదుర నిలువఁబడి మధుర గంభీరస్వరముతో

నో పరివ్రాజక! నేను యక్షకన్యకను. వీరందరు నా సఖురాండ్రు. నీ తపంబునకుఁ గట్టుబడి వచ్చితిమి. వీరిలో నీకుఁ గావలసిన కన్యక నేరికొనుము. నీకు వశవర్తినినై భార్యగానుండి నిత్యము నైదుమాడల దీసికొనివచ్చి నీకిచ్చుచుండునని చెప్పిన విని యా పరివ్రాజకుఁడు సంతసించుచు వారిలోఁ దనకు నచ్చిన మచ్చెకంటి నొకదాని నేరి కొని భార్యగాఁ జేసికొనియెను. ఆకాంత నిత్యము రాత్రుల నేకాంతముగా వచ్చి యైదు మాడలు వాని కిచ్చి యభీష్ట కామంబుల వానిఁ దృప్తిపరచి యేగుచుండెను.

భాస్కరవర్మ పరివ్రాజకుని మంత్రసిద్ధిఁ దెలిసికొని మిక్కిలి యుత్సుకముతోఁ దన కామంత్ర ముపదేశింపుమని యా సన్యాసిం బ్రార్థించెను. అతఁ డొక శుభదివసంబున యథావిధీ ప్రయోగముగా నా మంత్రము భాస్కరవర్మ కుపదేశము గావించెను.

భాస్కరవర్మ పరివ్రాజకుని మంత్రసిద్ధిఁ దెలిసికొని మిక్కిలి శ్రద్ధతో నా మంత్రము జపించుచుండెను. అచిరకాలములో నా యక్షిణి భాస్కరవర్మకు సహస్రయక్షకన్యాపరివృతయై ప్రత్యక్షమై నీ యభీష్టముఁ దెలుపు మనవుఁడు నీవే నాకు భార్యగా నుండుమని కోరికొనియెను. ఆ జవ్వని నవ్వుచు నిదివఱ కెవ్వరు నన్నుఁ గోఱలేదు. నేను సులభసాధ్యను గాను. ఆరునెలలు నీవు బ్రహ్మచర్యవ్రతం బాచరింపవలయును. అందుఁ గృతార్థుఁడవు కాజాలవేని నీవు సర్వభ్రష్టుండ వగుదువు. కృతకృత్యుండ వైతివేని నీకు భార్యఁ గాఁగలను. ఇంతయేల వచ్చె? వీరిలో నీయిచ్చవచ్చిన చిన్నారిబోఁడిఁ గోరుకొనుము. సుఖింతువుగాక యని పలికిన నతండు నే నితరులఁ గోర నిన్నే భార్యగావలయును. నన్ను నీ యిష్టమువచ్చిన నియమంబులఁ బరీక్షింపుము. కృతార్థుండ నైనప్పుడే యంగీకరింపుమని పలికిన విని యాకలికి సంతసించుచు నాతని నప్పుడే యలకాపురంబునకుఁ దీసికొని పోయినది.

యక్షస్త్రీ సహస్రమధ్యంబున నిలిచి యారుమాసములు పరీక్షించినది. అతనిబుద్ధి యించుకయు జలింపలేదు. అసిధారావ్రతముగా నతం డాస్త్రీమండలమధ్యంబున సంచరించెను. తన్నియమమునకు మెచ్చుఁ జెంది యాయక్షిణీకాంత యతనిం బెండ్లి యాడినది. భాస్కరవర్మ యలకాపురమున యక్షకాంతతో నభీష్టసుఖంబు లనుభవింపుచుండెను.

ఆ దంపతులకు నేను బుత్రుండనై యుదయించితిని. నేనా యలకాపురమందే మణిభద్రుండను యక్షునివలన సమస్తవిద్యలు నేర్చుకొంటిని. ఎట్టివారికిని పురాకృతము లనుభవింపక తీరవుగదా? ఒకనాఁడు మహేంద్రుఁ డేదో యుత్సవమున యలకాపురంబునకు వచ్చుటయుఁ గుబేరుఁ డతనికి గొప్ప విందుఁ గావించెను. అందొక గానసభయందుఁ జూచియో, చూడకయో దేవేంద్రుఁడు వచ్చినప్పుడు మా తండ్రిగారు లేవలేదఁట.

దేవేంద్రునికిఁ జాలకోపము వచ్చినది. కుబేరునిం జీరి వీఁడెవ్వఁడు?

దేవతావిపరీతాకారము గలిగియున్నవాఁడు. అని యడిగిన నతండు దేవా! ఈతం డొక బ్రాహ్మణుఁడు. భూలోకవాసి. యక్షిణీ మంత్రసిద్ధి వడసి యిందు వచ్చి యున్నవాఁడని చెప్పినవిని యతండు చాలు చాలు. వీఁడు దురభిమానపరిభూతుడు వలెఁ గనంబడుచున్నవాఁడు. వీఁడు దేవతాలోకనివాసమునకుఁ దగఁడు. వేగవ భూలోకమునకుఁ బంపివేయుమని యాజ్ఞాపించెను.

అవాఁర మాతల్లి విని యుదలుమఁ బోయి పురుహూతునడుగు దమ్ముల వ్రాలి మహేంద్ర! రక్షింపుము. ఆ బ్రాహ్మణుఁడు నాభర్త. తపస్సిద్ధివలన నన్నుఁ బడసెను. మిమ్ముఁ జూడక లేవలేదు. గర్వాభిభిష్టుఁడు కాఁడు. అతనితోఁ గూడ నేను భూలోకమునకుఁ బోవలయునుగదా! అందలి దుఃఖములు నే ననుభవింపఁ జాలను. అనుగ్రహించి శాపప్రతీకారము గావింపుమని వేడుకొనియెను.

ఇంద్రుం డాదంభ్రవచనముల కుబేరునకు దగ్గిరపట్టమని తెలిసికొని అయ్యో? కార్యము మిగిలినది. తెలియక శపించితిని. నాశాప మమోఘము. మీకుఁ బోటులకు భూలోకవాసము క్లేశకరము. కర్తవ్యమేమని యాలోచించుచు నీశాప మతఁడు నాక మరియొకం డెవ్వఁడైన ననుభవించిన పోని యంటుచు. అట్టివాఁడిం జూడుమని యుపాయముఁ జెప్పెను. అప్పుడు మాతల్లి నన్నుఁ జేరి పితృప్రతిశాపము నీవు భరింపుము. తొల్లి యయాతి వార్ధక్యము వహించిన పూరుండువలె నీవును విఖ్యాతి నొందఁగలవని పలికిన నేను మహాప్రసాదమని యంగీకరించితిని.

అప్పుడు కుబేరుని దూతలు నన్ను భూలోకమునకుఁ దీసికొనివచ్చి విడిచి పోయిరి. నేను భూసంచారముఁ జేయుచు జయపురంబునకుఁ బోయి తదధిపతియగు విజయపాలుఁడను నృపాలు నాశ్రయించి యతనికొలువు చేయుచుంటిని. ఆ రాజు చాల యుత్తముఁడు. ఈ మధుపర్కవలన నతనికి తటస్థించిన ప్రాణహానులైదుసారులు తప్పించితిని. అతండు నన్ను సుమతియని పిలుచుచుండువాఁడు.

అతనిభార్య తేజస్విని యను సతి పుష్పచాపచాపంబునం జేసి నాయందు లేని పోని యపవాదము సంపాదించి భర్తకు నాయందెక్కుడు కోపము గలుగఁ జేసినది. అతం డామెమాట సత్యమని నమ్మి నన్నుఁ బట్టించి బందీగృహంబునఁ బెట్టింపఁ బ్రయత్నించెను. నే నెట్లో తప్పించుకొని పారిపోయితిని.

ఒకనాఁ డొకయగ్రహారమున నొక్కబ్రాహ్మణుని యింటి కతిథిగాఁ బోయి తిని. అతండు నాలుగువేదములు, ఆరుశాస్త్రములు విద్యార్థులకుఁ బాఠముఁ జెప్పుచుం డెను. భోజనానంతరమున నేను వారివిద్యార్థులకుఁ దప్పులు దిద్దితిని. ఆ బ్రాహ్మణుఁడు నీవేమి చదివితివని యడిగిన నన్ని విద్యలుం జదివితినని చెప్పితిని. వెఱఁగుపడుచు నీ ప్రాయము కడుచిన్నది ఇంతలో నిన్ని విద్యలెట్లు గ్రహించితివని యబ్బుర పాటుతో నడుగుటయు నేను వృత్తాంతమంతయు నెఱింగించితిని. ధన్యుండ నైతినని

సంతసించుచు దివ్యరూపసంపన్నయగు తన కూఁతుర నాకిచ్చి వివాహముఁ గావించెను.

విజయపాలుండు వెదకించి నన్నుఁ బట్టుకొనునను భయముతోఁ గొంతకాల మా యగ్రహారమునఁ బ్రచ్ఛన్నముగా వసించితిని. పాపము నేను లేవఁగొట్టఁబడితినని తెలిసికొని యా విజయపాలుం డసహాయుండని యెఱిఁగి మధువర్మ మందపాలుని సహాయముగా జేసికొని దండు వెడలి జయపురము ముట్టడించి యా రాజదంపతులం బరిమార్చి యానగరము స్వాధీనముఁ జేసికొని యిరువురు నా దేశమును బాలించుచుండిరి.

నేనా వార్త మఱికొంతకాలమునకుఁ దెలిసికొంటిని. విధికృత మసాధ్యము గదా? తరువాత నేను భార్యతోఁ గూడ మహారాష్ట్ర దేశంబునకుఁ బోయి తద్దేశాధిపతి నాశ్రయించితిని. అతండు నన్ను మిత్రునిగా భావింపుచుండెను. తదాదేశముననే మృగంబులం బట్టుటకుఁ బులిందు పెద్ద రయుగుచుంటినని తనవృత్తాంత మంతయు వక్కాణించెను.

అశోకపతి యా కథవిని విస్మయసాగరంబున మునుంగుచు నోహో, మిమ్ము సామాన్యు లనుకొంటిని. మీ ప్రభావ మమానుషము. మీ జితేంద్రియత్వము స్తోత్రపాత్రమైయున్నది. కృతఘ్నుండై విజయపాలుండు భార్య చెప్పినమాట విని మిమ్ము లేవఁగొట్టి తానే చెడిపోయెను. స్త్రీలమాయలకు మేము కాని పురుషులుండుట యరుదు. అది విజయపాలుని రాజ్యమా! పాపము. వృథగా నన్యాక్రాంతమైపోయినది. కానిండు, ఆ చింత మాకేల? మీ చరిత్రము విన మీరు మహాబలశాలులనియుఁ బరోపకారపారీణులనియుఁ దెల్లమగుచున్నది. మా రాజకుమారుని విడిపించు నుపాయము మీరే చేయవలయును. మీ పాదంబులకు మ్రొక్కుచున్న దాననని వేడికొనియెను.

అప్పుడతం డాలోచించి సుందరీ! తొందరపడవలదు ముందుగానే నా మిత్రుఁడు సర్దారుఁ బోయి మృగంబులం గొని మహారాష్ట్ర దేశంబున కంపెదను. మా రాజునొద్ద నుండి కొంత సైన్యమును దప్పించెద నవార్యముగా శత్రువులఁ బరిభవించి రాజకుమారుని విడిపించి యతనినే యీ రాజ్యమునకుఁ బట్టభద్రునిగాఁ జేసెదఁ బొమ్మని యభయముఁ జేసెను.

ఆ మాటలు విని యాపాటలగంధి ప్రహర్షసంపదముఁ బొందుచు స్వామీ, మీవాక్యము వేదవాక్యము. మీ ప్రతిజ్ఞ శ్రీరామ ప్రతిజ్ఞ మీరు సంకల్పసిద్ధులు. నేను మీమాట నమ్మితిని. మీరెంత వత్తురో నా వుండుచు కీర్తిఁ జెప్పెద. అతినిపుణ యుద్ధవీరులు గల పెద్దసైన్యము సంపేదము గలదు. వారితో నతండు మీకు సహాయము చేయుగలఁడు. మఱియు కామరూపపురవర్తి కిరాతులు మీయుఁడలఁచితో నుండెదరు. కోరిన సేనల నీయగలఁడు. ఈ సేనల నన్నిటికి నాయకుండవై నీవు శత్రులఁ బరి

మార్పఁ గలవని పలుకుచు నతనిఁ బెక్కు స్తోత్రములు చేసినది. దాని రాక కతం డంగీకరించెను. ఇరువురుం గలిసి పుళిందపురమున కరిగిరి.

అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించినది. తరువాయి కథ పైమజిలీయం దిట్లు చెప్పఁ దొడంగెను.

180 వ మజిలీ

శ్రమణి కథ

ఆహా ! దైవము జనుల స్వప్రయత్నమున నాపత్పరంపరలపాలు జేయుచుండును. శకుంతలలోభంబునం జేసి తలిదండ్రులకుఁ దెలియకుండ మాయన్నను అశోకవతి వెనుక మహేంద్రపురంబున వసిపితిని. దానిలో జయపురంబున మధువర్మచే వాఁడు చెరసాలం బెట్టఁబడెనని యశోకవతి వార్త నంపినది. ఇప్పుడు నేనేమి చేయుదును ? మాతండ్రి మృగములనిమిత్తము దూరారణ్యములకుఁ బోయెను. ఈ వార్త మాతల్లి కెఱింగించితినా నిత్యము వానికొఱకుఁ బరితపించుచుండుటం బట్టి డెందము పగిలి మృతినొందఁ గలదు. వాఁడు నేఁడు వచ్చునో రేపు వచ్చునో యని గడియలు లెక్కపెట్టుకొనుచుండఁ బిడుగువంటి యీవార్త వచ్చినది. వాఁడేమి యపరాధము జేసెనో, మధువర్మ యెందులకుఁ జెఱసాలఁ బెట్టించెనో తెలియలేను. మాతండ్రి యెప్పుడు వచ్చునో తెలియదు. అంతవఱకు నాగు చేయుటకు నాడెందము తాళకున్నది. నేను స్త్రీచాపల్యంబున వాని సుఖముగా నింటికడ నుండనీయక యాపత్సముద్రములోఁ ద్రోచివైచితిని. అక్కటా ! నామాట మిక్కిలి గారాముగా మన్నించు నాయనుఁగుసోదరుఁ డెట్టి చిక్కులం బడుచున్నాఁడో గదా ! అని వంతఁ జెంది యిట్టులు నంతలో సీ ! ఈ యమంగళకార్యములు చేయవలయునా ? ఇది [illegible] ధానను. మహావీరపురుషవేషము ధరించి నే నానగరమునకుఁ బోయి [illegible] వంచించి వాని విడిపించి తీసికొని వచ్చెదనని నిశ్చయించి పురుషవేషము [illegible] యెవ్వరికిం దెలియకుండ నశ్వారూఢయై పోవుచు [illegible] జనులవలన దక్షిణదేశ మార్గము లన్నియు వినియున్నది కావున [illegible] దారిం బోవు చుండెను.

ఆ పుళిందపుత్రిక త్రిభువనాశ్చర్యకర సౌందర్యవిరాజమాన తెల్లదామరలఁ బోలు సోగకన్నులతోఁ బక్కలిను చెక్కులతో నక్కలికి మొగంబు పురుషవేషమున మఱియు ముద్దుమూటగట్టుచుండెను. దానింజూచి జయంతుఁడో, వసంతుఁడో, వసంతుఁడో యని జనులచ్చెరుపడక మానరు.

ఆ చిన్నది దేశవిశేషములు [illegible] చూచి [illegible] బున నడచి దాటి చెరపివేసినంత [illegible] గనంబడెను [illegible] నాయూరే [illegible] గ్రామ

విశేషాదుల నడుగుచు వింతలం దెలిసికొనుచుఁ బోవుచుండెను. ఒకనాఁడు దారిప్రక్క ననతిదూరములో సమున్నత శిఖరగోపుర ప్రాసాద సౌధ ప్రకాశమానమగు శ్యామలా నగరమునుజూచి యప్పటికి బాగు ప్రొద్దెక్కుటచే నాపూట యందు వసింపఁదలఁచి తన ఘోటకము నావీటిమార్గమున నడిపించెను.

అను లతసియాకారము జూచి వెఱఁగుపాటుతో మఱఁగి వెంటరాఁదొడంగిరి. రాజకుమారుఁడువలె పిల్లమ్మలుదాల్చి మహావీరపురుష వేషముతో బోవుచుండెను. పట్టణంబునఁ గొన్ని వీధులు మాత్రము చుట్టుతిరిగి వారలెల్ల వసించు సత్రమునకుం బోయి యందు గుఱ్ఱమునదిగి దానిఁ గట్టి కొంతెనుసే పందొక చావడిలో విశ్రమించినది.

అంతలో సత్రాధికారి వచ్చి తదాకారవిశేషముల కచ్చెరుపడుచు నెవ్వఁడో మహారాజకుమారుండని నిశ్చయించి వినయముతో నొంతరు వచ్చి దేవా! మీ రీ వీట వసింప నేల? లోపలకు రండు. చిత్రశాలలో విశ్రమింపుఁడు. మీ గుఱ్ఱమునకు మేత వేయించెద. వంటయైనది. భుజింపవచ్చునని పలికిన విని సంతసించుచు నమ్రించుచు బోఁడి యాఁకలిఁ గొని యున్నది. కావున నక్కడకుంటఁ బోయి స్నానాదికముఁజేయక యాదుస్తులతోనే భుజించినది.

భోజనానంతరము వెండియుఁ జావడిలోఁ గూర్చుండి తాంబూలము వేసి కొనుచు యందలివింతలం జూచుచుండెను. సత్రాధికారి దాపున వసించి పరిజనులచే విసరింపుచు నామె యడిగినమాటలకు సమాధానముఁ జెప్పుచుండెను.

ఆ చావడిలో నెదురుగాఁ జిత్రయవ్వనములో నగరరమణీమణిపట లక్షణమగా నొక్కపటము చేర్చఁబడి యున్నది. దానిం జూచి శ్రమణి వెఱఁగందుచు స్వామీ! ఈ చిత్రఫలక మెవ్వరు వ్రాసిరి? ఎవ్వరిది? అని యడిగిన విని యతం డిట్లనియె.

సౌమ్యా! ఈ మహానుభావుని కులశీలనామము లేమియుఁ దెలియవు. ఇతండు మాదేశమునకు, మా పట్టణమునకు, మా ప్రజలకు, మా రాజునకుఁ గావించిన యుపకార మిట్టిదని చెప్పఁజాలను. ఈతండిక్కడకున్న మానగర మిప్పటికి సుస్థిరమై యుండును. వినుండు. మా రాజునకు శ్యామల యను కూఁతురొక్కర్తయే కలదు. భూమండలమంతయు నామె యొక్క రాజ్యమునం దెచ్చి వివాహము గావించి మహావైభవముతో నాలుగవనాఁ డూరేగింపుటొక్కరును సేయుచుండెను. కొంతదూరము పోవునప్పటికి యా పట్టణపు టివ్వలనుండి రాక్షసుఁడు వచ్చి చేతుల నెల్లఁ బట్టికొని చంపఁ దొడంగినది. పెద్దకాలము గడచియుఁ బట్టి లోపలికిపోయి మఱియుఁ జేసెడి. దాని మీఁద నున్న పెండ్లికొడుకు పెండ్లికూఁతురుం జేగలించుకొని యంత్యకాల భగవన్నామస్మరణఁ జేయుచుండెను. ఆ వేడుకను జూడవచ్చినవారు వీధులందిరుగుచుఁ బ్రాణభయముచేఁ బరువులిడిరి.

మఱిరెండుగడియ లాపాలం జావు సమీపించినతోఁ బట్టణమును

శూన్యము జేసిపోవును. అంతలో దైవ మీ స్వరూపమున నరుగుదెంచి యా దంతావళము దంతములు పట్టుకొని నిలువంబడి మచ్చికఁజేసి పండుకొనఁ బెట్టెను. ఆ వివాహదంపతులు దిగి యా పురుషునకు నమస్కరించి మరల నది లేచునను వెఱపుతో నొక యింటిలోనికిం బోయిరి. వచ్చిన పామునుం జంపుట కందరు శూరులేకదా! అది పండుకొనియుండ తుపాకులుకాల్చి రాజభటులు దానిం జంపిరి.

ఆ మరునాఁ డాపురుషుని నిమిత్త మాపుర మెల్ల వెతకించిరి. ఎందును గనంబడలేదు. భగవంతుఁ డట్లు వచ్చెనని నిశ్చయించిరి. రాజపుత్రిక వానియాకారము కన్నులార జూచియున్నది. కావునఁ జిత్రపటంబున నీరూపము వ్రాసి యిచ్చినది. దానిఁబట్టి యంత్రమున ననేక చిత్రప్రతిమలు తీసి గ్రామమంతయు వ్యాపింపఁజేసిరి. ప్రతి గృహమునందును దాని దేవతఁగా నునిచి ప్రజలు పూజించుచుండిరి.

రాజపుత్రిక సహస్రదళపద్మములచే నిత్య మాపురుషరత్నము ప్రతిమను బూజించుచున్నదఁట. మఱియు సత్రములయందు, దేవాలయములయందు, మఠముల యందుఁ బెద్దరత్నఫలకములలోఁ జేర్చి యిట్లు వ్రేలఁ గట్టించిరి. ఇదియే దీనివృత్తాంత మని యెఱింగించిన విని యబ్బాలారత్నము గన్నుల నానందబాష్పములు గ్రమ్మ నట్టి పని తన సోదరుఁడే కావించినవాఁడని నిశ్చయించి కన్నులు మూసికొని యించుక ధ్యానించినది.

అప్పు డాసత్రాధికారి దానిపోలిక పరీక్షించి యొక్కటిగా నుండుటఁ దెలిసికొని రహస్యముగా నాఁడు మదనికం బట్టిన బెట్టి వచ్చి యున్నవాఁడని రాజపురుషులకు వర్తమానము పంపెను. ఈ లోపల బ్రజలకు దెలియుటచే నాటిమహాత్ముఁడు సత్రంబునకు వచ్చి యున్నవాఁడట. చూతము రండు రండనుచు గుంపులుగా వచ్చి చుట్టుకొని నమస్కరించువారును, మీఁదఁ బూవులు జల్లువారును. ఫలము లర్పించువారును, హారతులిచ్చువారునై సేవింపుచుండఁ గాంచి శ్రీమణి సత్రాధికారితో [illegible] ఇదియేమి? ప్రజ లిట్లు వచ్చుచున్నారని యడిగిన నతం డిట్లనియె.

[illegible]: నీవు నాఁడు గోప్యము చేసినను నా చిత్రఫలకము లాతఁడే నీవని చాటి చెప్పుచున్నది. మాణిక్యమును [illegible] బయలుపడకుండునా? మీయందుఁగల విశ్వాసముతోఁ బ్రాణదాత వని నిన్నిట్లు పూజించుచున్నారని పలుకు చుండఁగనే యతనికై వెదకి తిరుగుచున్న రాజపురుషు లా వార్త విని [illegible] బట్టించుకొని మేళతాళములతో నచ్చటికి వచ్చి ప్రజలం దప్పించుకొనుచు లోపలఁ బ్రవేశించి నమస్కరింపుచు మహాత్మా! నేఁటికి మాయం దనుగ్రహము గలిగినదియా? నీ నిమిత్త మెన్ని దేశములు వెదకుచుంటిమి. [illegible] రండు. రండు. పల్లకి యెక్కుఁడు. మహారాజు [illegible] [illegible] లేచి [illegible] చేతులు పట్టుకొనఁ [illegible] అని [illegible] చుచుఁ దానే లేచి తిన్నఁగాఁబోయి [illegible] గుమ్మందెను. [illegible]

భూనభోంతరాళమునిండ శ్రమణి నా పట్టణపురవీధుల నూరేగింపుచుండిరి. క్రమంబున నయ్యూరేగింపునాఁటిరాత్రి యుత్సవముకన్నఁ బెద్దదైనది. వీధులన్నియు జనులచే నిండింపఁ బడినవి. దేవునికివలె హారతులిచ్చుచు, పుష్పములం జల్లుచు ఫలము లర్పించుచు నానావిధోపచారములచేఁ బ్రతిగృహస్థుఁడు నతని నారాధించుచుండెను.

అట్లూరేగింపుచుఁ గమంబునఁ గోటలోనికిఁ జేరినంత రాజుగారు, నల్లుఁడు గొంతదూర మెదురువచ్చి చెరియొకప్రక్కను నిలిచి పల్లకీదండ పట్టికొని వింజామరల వీచుచు సభాంతరాళమునకుఁ దీసికొనిపోయిరి.

పల్లకి దింపినతోడనే నృపతి యతనికిఁ జైదండ నందిచ్చి లేవదీయఁబోవుటయు నారించుచు శ్రమణి తానే తటాలున లేచి వారివెంటఁబోయి తన్నిర్దిష్టమగు రత్నపీఠంబునం గూర్చుండెను. అప్పుడు నృపతియు నల్లుడును బ్రక్కల నిలువంబడి వీవఁపులు విసరుచుండ వారించుచు బలవంతమున వారిని గూర్చుండఁ బెట్టినది.

ప్రజలసమ్మర్ద ముడిగినపిమ్మట శ్యామల సఖీసతపరివృతయై వచ్చి తత్పాదంబులంబడి నమస్కరింపుచు మహాత్మా ? నీవు భగవంతుఁడవై వచ్చి మాయాపద దాటించితివి. నాఁడే నీకొఱకు వెదకించితిమి అదృశ్యుండ వైతివి. నేఁడు మద్భాగ్యవశంబున దర్శన మిచ్చితివి. మీ కులశీలనామంబు లెట్టివో యెఱింగించి శ్రోత్రానందము గావింపుఁడు. ప్రాణదాతవైన మీవృత్తాంత మెఱుంగుటకు మిగులఁ గుతుకముగా నున్నది. అని యనేకప్రకారముల నుతియింపుచుఁ బూసురటితో విసరుచున్న యది నదాని కృతజ్ఞత్వమునకు మెచ్చుకొనుచు శ్రమణి వారినెల్లఁ గూర్చుండ నియమించి యిట్లనియె.

మహారాజా ! సత్పురుషులు కొంచెముపాటి యుపకృతియుఁ గొప్పగాఁజెప్పికొందురు ? మీయం దట్టిధర్మము గనంబడుచున్నది ఈమె రాణివాసము విడిచి ప్రాణదాత నను తలంపుతోఁ బరుండ నని శంకింపక నాకడకు వచ్చి తన కృతజ్ఞత్వమును వెల్లడించుచున్నది మీరు గూడ నన్ను గొప్పఁ జేసి యతీతము లగు నుపకారములు చేయుచున్నారు. ఇది యంతయు మీ సాధుశీలత్వము కాక వేరొకటికాదు వినుండు.

నేను దుందుభియను పుళిందచక్రవర్తి కుమారుండ నన్ను మహీశాంగసుండండ్రు. మాయన్న రాజవాహనుఁడనువాఁడు. మా యిరువురపోలికయు నొక్కటిగా నుండుటచే నేనే యాతండని మీరు భ్రమపడి యీ యుపచారములఁ జేయుచున్నారు. అతండు కొలఁది కాలము క్రిందట మహేంద్రనగర మరుగుచు నీయూరు వచ్చి మీ యాపదఁ దప్పించియుండును. అతనిని జయపురంబున నన్యాయముగా మధువర్మ యనురాజు చెఱసాలం బెట్టించెనని విని నే నందరుగుచు మార్గవశంబున నీవీఁడు జేరితిని. నా మాట వినిపించుకొనక మీ రందఱు నా కపూర్వగౌరవముగావించితిరి.

కానిండు మా యన్న పొందవలసిన సత్కారముల నే నందితిని. మీ కెల్లరకు నింత గౌరవము గలుగుట మా పూర్వపుణ్యసుకృతముగాక మఱియొండు గాదు.

ఇప్పుడు నే నతనికడకుఁ బోయి తద్వృత్తాంతప్రకార మెఱింగి శక్యమైనచో విడిపించెద లేనిచో మీ కొరకుఁ బ్రాసెదఁ దగిన సైన్యముల సహాయ మీయుఁడు. ఇదియే మీరు వానికిఁ జేయు ప్రత్యుపకారమని పలికిన విని యమ్మహారాజిట్లనియె.

ఓహోహో! ఎంతమాట వింటిమి. మాకుపకారముఁ జేసినవాఁడు మీ యన్నయా! అతని పేరు రాజవాహనుఁడా! ఎట్లయిన మీ కుటుంబమున మాకు విశ్వాస ముంచక తీరదు. అయ్యసహాయశూరుఁడు నెట్లు పట్టికొనిరో యది యసంభవము. కానిండు. ఎప్పుడో యననేల? వలసిన దళములఁ దీసికొనిపోయి వాని విడిపింపుడు. అవసరమైన నేనుగూడ వత్తునని పలికిన శ్రమణి యిట్లనియె.

దేవా! ఇప్పు డెవ్వరు నిచ్చక్కరలేదు నే నొక్కరుండనఁ బోయి కార్యము సాధించెద. కాని నాయందుఁ బ్రేమ నుంపుడుగాక. మీ సహాయ మెప్పుడుం గావలసినదే యని పొగడినది. ఆ దివసంబెల్ల నొండొరుల చరిత్రములు చెప్పికొనుచుఁ దృప్తిగా వెళ్ళించిరి. కోటలో నా రాత్రి యతనికి గొప్ప విందుఁ గావించిరి. అని యెఱింగించి తరువాయికథ పై మజిలీయందుఁ జెప్పఁ దొడంగెను.

181 వ మజిలీ

సునందుని కథ

శ్రమణి మరునాఁ డరుణోదయంబున లేచి రాజు ననుమతి వడసి యెవ్వరిని వెంటఁ బెట్టుకొనక యశ్వారూఢయై జయపురంబున కరుగుచుండెను. మజిలీ యొకనాఁ డొకచోట నీ ప్రాంతమందలి పల్లెలోఁ గొందఱ కరుణము చెప్పునని యెవ్వరో చెప్పినంత విని యా పల్లెకుం బోయి యొకచోట బసఁజేసి యందలి నిబంధన లన్నియుం దెలిసికొని మా యన్న రాజవాహనుఁడు వెంటనే విడువఁబడునా? అని ప్రశ్న మడిగి కులశీలనామాదులు వ్రాసి సొమ్ముతో గూడ సందర్పించినది. ఆ ప్రశ్నమున కుత్తరము చెప్పుటకు నాలుగుదినములు గడవుఁ జెప్పిరి.

శ్రమణి యన్నయుంటోటెఁ దానుగూడ నేమియుం దోచక యశ్వ మెక్కి సాయంకాలమున నుద్యానవనప్రాంత భాగముల విహరింపుచుండెను. అప్పు డొక రాజకుమారుఁ డొకతోటలో గుఱ్ఱమెక్కి వచ్చుచు నెదురుపడియెను. ఒండొరులఁ జూచుకొనినప్పుడు రాజకుమారుఁడు శ్రమణి నెఱింగినట్లుగా నవ్వుచు నా గుఱ్ఱమును నడిపించెను. రెండు గుఱ్ఱముల నొకచోట నాపి దిగినప్పుడు రాజపుత్రుఁ డోహోహో! నా మిత్రుఁడు రాజవాహనుఁడా! ఎవ్వరో యనుకొనుచున్నానని పలుకుచు దాపునకు వచ్చి గట్టిగా గౌఁగలించుకొనియెను.

శ్రమణి మేను ఝల్లుమన చేతులతోఁ ద్రోసి యా పట్టు తప్పించుకొని దూరముగాఁ దొలఁగి నేను రాజవాహనుఁడగాను అతని తమ్ముఁడ. నా పేరు మహీ శాంగుఁడు. అతని నిమిత్తమే వచ్చితినని చెప్పుటయు నతం డాహా? మీ యిద్దరికిని నించుకయు భేదములేదు గదా! నేఁడు సుదినము. మీ యన్నకు నాకుఁ బ్రాణస్నేహ మిక్కుటమనే కలిగినది. అతఁ డెందున్నవాఁడు. నే నాతనియొద్ద నశ్వగతి విశేషముల నేర్చుకొంటి. నాకు గురువు గూడనని చెప్పుచుండ నా శ్రమణి యిట్లనియె.

మధువర్మయనురాజు జయపురంబున మా యన్నను చెఱసాల బెట్టించెనట ఆ వార్త తెలిసి యందుఁ బోవుచున్న వాఁడ. అవసరమైన మీరుగూడ రావలసినదే. మీ రిందేమిటికి వసించితిరి? మీ దేశమేమి? మీ చరిత్ర మెట్టిదో చెప్పుడని యడిగిన నతం డిట్లనియె.

వయస్యా! నేను దుర్గనగరాధీశ్వరుని కుమారుఁడ. నా పేరు సుసందుఁ డందురు. నేను సమస్తవిద్యలఁ జదివితిని. మా తండ్రి నే నొక్కరుండ కుమారుండ నగుట నన్ను గారాబముగాఁ జూచుచుండెను. చండకేతుఁడను నృపాలుండు నాకు మేనమామ. అతని కూఁతురు పద్మలతిక యనునది చక్కనిదే కావచ్చును. నాకిష్టములేదు. దాని నాకు బెండ్లిచేయ నిశ్చయించిరి. అది తప్పునా తప్పదా! యని చిలుకను బ్రశ్న మడుగ వచ్చితిని. తప్పునని చెప్పినది. అది తప్పిన మఱియెక్కడ నగునని యడిగితిని. ఆ మాట చెప్పుటకుఁ దిరుగ రమ్మన్నది. నిన్ననే వచ్చితిని. రేపు చెప్పగలదు. ఇదియే నా యాగమన కారణము. మీ యన్నను బందెఁ బెట్టిన మధువర్మ నా మేనమామకు జుట్టము. నేను వచ్చి వానిఁ దృటిలో విడిపింపగలను. ఈ కార్యము నా హస్తగత ప్రాయమని తలంపుము. రేపు నా ప్రశ్నమునకు బ్రత్యుత్తరము విని పోవుద మనుటయు సంతసించుచు నా జవరాలు తత్కాలోచితమైన మాటలచే నతనికి సమాధానము చెప్పినది. అంతలోఁ బ్రొద్దుగ్రుంకుటయు వారు తమ నెలవులకుం బోయిరి

రాత్రి శ్రమణి యాత్మగతంబున నిట్లు వితర్కించెను. ఆహా! సుసందుడు నన్ను మాయన్న యనుకొని గాఢాశ్లేషము గావించెను. తదంగ సమ్మేళనమున నా మేనం బులకలు జనించినవి. నేను వెనుకకు నొదిగినప్పు డతండు నేను స్త్రీ నని గ్రహించినట్లు తెల్లమగుచున్నది. మఱియు వీని మేని సంపర్కము నాకు హాయి గావించి మనసు వికార పరచుచున్నది. వీని నంటిన దేహముతో మఱియొకరి నంటుట యుచితముగాదు. వీని భర్తగాఁ గోరుటవలన నా సంకల్పమును నిందించుకొనరాదు. కాని యితం డల్పకుల సంజాత నగు నన్నంగీకరించనప్పుడు కర్తవ్యమేమి యున్నది? నా వలపు తెఱం గిదివరకు మా యన్నవలన వినియే యుండును. రేపు వీని వెను వెంటఁ దిరిగి శృంగారచేష్టలఁ గొన్ని వీనియందరఁ బ్రకటించెద నెట్టి యభిప్రాయ మగునో చూచెదం గాకయని తలంచుచు నా రాత్రి నిద్రబోవ దయ్యెను.

సునందుడును రాత్రి పండుకొని యోహో! మహిళాంగుని నేను గౌగలించుకొనినప్పుడు తద్వక్షము మృదువుగను, గఠినముగను సోకినది. మహిళాంగమువలెఁ బురుషాంగ ముండుట వింతగదా? దాని చెల్లె లిట్టివేషము వైచికొని వచ్చినదేమో! నా కౌఁగిలింతకు జంకి వెనుక కొదిగినది. పురుషుఁ డట్లు చేయునా! ఆహా! ఇది ముదితయేయైనచో ముదితహృదయుండ నగుదుం గాక యని తలంచుచు ననేక సంకల్పములతో నిద్రఁబొంద దలఁచెను.

తెల్లవారినతోడనే యిరువురును లేచి యుద్యానవనమునకుఁ బోయిరి. సునందుఁడు సాహసముతో శ్రమణి హస్తంబు గ్రహించి వయస్యా! నేఁడే నా ప్రశ్నమున కుత్తరము వచ్చు, నేమని చెప్పెదవో? నా కనుగుణయగు రమణి యెందున్నదో యని పలుకుచుఁ జటికెన పిరిచెను.

శ్రమ— (చిరునగవుతో) అనుగుణయన నెట్లుండవలయును?

సునం— నా సంకల్పానుగుణ్యముగా నుండవలయును.

శ్రమ— సంకల్పమన?

సునం— సంకల్పమే.

శ్రమ— సరి సరి. నీ సంకల్ప మెవ్వరికిఁ దెలియును? నిన్నటి నా యుంగ పొది వుండినం జాలునా?

సునం— ఏదీ నీవెంత పొదవుంచితివో, అని కుడిచేతిలో గౌఁగిట జేర్చుకొని, చాలు నింతియే యుండవలయును.

శ్రమ— (గగుర్పాటుతో) నీ సంకల్పము రీతిగఁ బెండ్లియాతుసందు ననుకొనుము. కులము వెలితిదైన నంగీకరింతురా?

సునం— అన్నిటికిఁ దగిన కన్యక యల్పకులంబునఁ బుట్టనే పుట్టదు. పుట్టినచో నాకంగీకారమే. క్షత్రియు లుత్తమ కులకన్యం బెండ్లియాడఁగూడదు కాని యవరజకులం బెండ్లియాడవచ్చును.

శ్రమ— ఈ మాట సంతోషమయినది.

సునం— అట్టి కన్నె నీ యెరుకలో నెందైన నున్నదా యేమి?

శ్రమ— ఉండఁబట్టియే యిన్ని ప్రశ్నలు.

సునం— వేగఁ జెప్పితివేని నీ బుగ్గలు మరియొకసారి ముద్దుపెట్టుకొని యొదను.

శ్రమ— చిలుక నా ప్రశ్నమున కుత్తర మిచ్చిన తరువాత జెప్పెదను.

సునం— కానిమ్ము. అది నేఁటి మధ్యాహ్నమే కదా! వినిన తరువాతనే చెప్పుము.

అని వారు వినోదముగా మాటలాడుకొనుచు నొండొరుల బుజములపైఁదం [illegible] లిడికొని యిటునటు తిరుగుచుఁ గొంతసేపందు విహరించి బసకుఁ బోయిరి.

నాఁటి మధ్యాహ్నమే చిలుక సునందున కుత్తరము వ్రాయించినది. నీ భార్య యిక్కడనే యున్నది.

ఆ యుత్తరముఁ జూచుకొని వడివడి పరుగునఁ బోయి యతండు భ్రమణి కా వ్రాత చూపించెను. అ తరుణి చిరునగవుతో బరికించి ఇఁకనేమి? మీ యస్వప్నము ఫలించినదిగా ! ఇక్కడనే యున్నదఁట ఎవ్వరు జెప్పనక్కరలేదు. నే నేవియో చెప్పవలయునని తలంచుచుంటిఁ జిలుకయే చెప్పినదని పరిహాసగర్భితముగా బలికిన నతం డిట్లనియె

ఈ రామచిలుక యథార్థవేత్తయని భ్రమసి రెండుసారులు దీనికథ వినుచుంటిని. దీని మాట నాకుఁ బ్రామాణముగాఁ గనంబడలేదు. ఇక్కడనే యున్నదని చెప్పినమాట యెంత సత్యమో విచారింపుము. ఇం దెవ్వరున్నారు? రేపు మీ మాటకు వచ్చిన ప్రత్యుత్తరముఁ జూచుకొని మనము పోవుదముగాక. ఇది నన్నెఁడు నిక్కడకు రాఁగూడదని పలికిన విని యా కలికి గూఢ లతనిపై వ్యాపింపఁ జేయుచు నిట్లనియె.

సునందా ! దాని నిప్పుడే నిందింపరాదు. అఘటిత ఘటనాలంపటుఁడగు భగవంతుని సంకల్పము లెవ్వరికిఁ దెలియును ? మీ నిమిత్తమయి యేమద్భుతకంటియైన నిచ్చటికి వచ్చియున్నదేమో యెవ్వఁడెఱుంగునని పలుకుటయు సరే చూతముగా ! అని యతండు తలయూచెను. కవఁగూడి తినుచుచు వారు నాఁ డెల్ల బరిహాసగర్భితములైన మాటలచేఁ గడిపిరి.

మఱునాఁడు భ్రమణి యడిగిన ప్రశ్నమున కిట్లుత్తరము వచ్చినది. కిరాత పలాసు పురుషుఁడు. అను నాసికీఁడు గీటులు గీయబడి యున్నవి. నీ వడిగిన పురుషుఁడు చెఱసాలనుండి నిన్ననే విముక్తుడయ్యెను.

అని యున్న యుత్తరముఁ జూసుకొని భ్రమణి అహో! ఈ చిలుక నిజము గ్రహించు ననుమాట కొంతసత్యమున్నది. నేను బురుషుఁడగానను గీటు గీచినది లెస్సయే. పలముగూడ గీటుపెట్టుచున్న దేమి ? మొన్న మా యన్నకు విట్లే వ్రాసిన దఁట. ఇందేదియేని రహస్యమున్న దేమో విచారింపవలసి యున్నది. బుద్ధిః కర్మానుసారిణీ అను నార్యోక్తి ననుసరించి నాడెందము సునందునందుఁ దగులమెసది. చిలుక చెప్పిన మాటలంబట్టి చూడ నిది దైవసంకల్పితమనియే తోచుచున్నది. కానిచో నోచరుఁ డందు జిక్కువడి యున్నవాఁడని వినియు నాకీ శృంగారకేళిల లేమిటికి రుచింపవలయును ? కానిమ్ము. ఇతం డొక దేశమున కధికారి. సమధిక విద్యారూప శీల సంపన్నుఁడు. అల్పకుల సంజాతనగు నాకిట్టి భూపతిపట్టి వరిగా లభింపఁడు

అని నాలోచించుచున్న సమయంబున సునందుఁడు వాకిటకు వచ్చి మహాళాంగి ! మహాళాంగి ! అని కేకపెట్టి అమ్మా ! పొరపాటున నట్లు పిలిచితిని. మహాళాంగీ ! యేమి చేయుచున్నావు ? చిలుక నీ ప్రశ్నమున కుత్తర మిచ్చినదఁట

యేమి చెప్పినది? అని పలుకుచుండ శ్రమణి సంతసముతో నారికడకు వచ్చి యిట్లనియె.

మీకు సంతతము మహా[illegible]వ బుద్ధి యుండుటచే నా మాటయే వచ్చినది. రండు రండు. ఇదిగో చిలుక యిచ్చిన యుత్తరము. మీ కనుపట్టు జ్ఞానమీన మగు పక్షికి సత్యమేమి తెలియును? అని పలుకుచుఁ దన పత్రిక చూపినది.

అతం డది చదివికొని యోహో! అన్నింటికంటె నిన్నుఁ బురుషుఁడు కాఁడనుచున్నది. ఇంతకన్న నవీన మేమియున్నది? మీ యన్నకు వ్రాసినట్లే కులముపై గీటు పెట్టినది. దాని కేమి? కలలోనైన దీనిమాటను నమ్మ గూడదు. మగవారి నాఁడువారిగా జెప్పిన నెవ్వరు నమ్ముదురు? నీవు కోపము సేయకుంటివి యొక్క మాట సెప్పెద వినియెదవా?

శ్రమ — అడుగవలసినమాట యేదియో అడుగుడు. నాకేల కోపము?

సునం — నిన్నుఁ బరీక్షించినచోఁ జిలుకమాటలయందుఁ గల సందేహంబు లిప్పుడే తేలగలవు.

శ్రమ — నన్నేమి పరీక్షింతురు?

సునం — చిలుక నిన్నుఁ గలికి యన్నదిగదా! ఆ విషయము.

శ్రమ — అదియుఁ! గనుసువారలే! స్త్రీనైన నేమిచేయుదురు?

సునం — చిలుక యేమన్నదో, అదియే

శ్రమ — ఏమన్నది నన్నుఁ బురుషుఁడు కాడన్నది యేనా?

సునం — అదికాదు. నన్ను గురించి యిచ్చిన ప్రశ్నములలో.

శ్రమ — నీ భార్య యిక్కడనే యున్నదన్నది. అదియేనాఁ?

సునం — అగు నగు.

శ్రమ — నేను స్త్రీనైనచో నన్ను భార్యగా చేసికొందువా?

సునం — ఆ మాటయు నీమాటవలనఁ దెలియుచునే యున్నదిగదా!

అని పలుకుచు [illegible] సుందరీ! [illegible], మానవతో [illegible] చెప్పుచున్నది [illegible]? చూడుమని [illegible] యంగీలఁ [illegible] విప్పి [illegible] నప్పుడు —

చ. కులుకు మిటారి [illegible] పొంగు బయల్పడఁ [illegible]
[illegible] యనుచుం [illegible] చేతులఁ గప్పికప్ప [illegible]
క్కలికి సునందుఁ [illegible] బిగియఁ [illegible] వహాటి తక్కు [illegible]
[illegible] పెట్టి [illegible] గౌంటక సిగ్గు [illegible].

అప్పు [illegible]
హా! నీవు నా భర్తవు నీకు నే భార్యను. ఇది [illegible] ఇప్పుడు [illegible]

పడరాదు. పెద్దలున్నారు. యథావిధి వివాహ మహోత్సవము జరుగవలసి యున్నది. మా యన్న బంధవిముక్తుఁ డయ్యెనని చిలుక చెప్పినమాట సత్యము కావచ్చును. ముందుగా మన మక్కడకుఁ బోవుదము. అప్పటి స్థితిగతులు విచారించి కర్తవ్యాంశముల నాలోచింతమని పలికిన విని యతం డంగీకరించెను.

వారు మరునాఁడు ప్రయాణ మగుచున్న సమయంబున నాదిత్యవర్మయు యశోవతియు నచ్చటికి వచ్చిరి. యశోవతి శ్రమణిం జూచి యోహో! రాజవాహనుఁ డిందే యుండెనే. బద్ధుండయ్యెనని చెప్పినమాట యసత్యమా యేమి? విడిపించుకొని వచ్చెనా? అని యాలోచించుచుఁ దాపునకుఁ బోయి రాజవాహనా! అని పిలిచినది. శ్రమణి తల్లి పోయి పురుషవేషంబుతో నుండుటంబట్టి యశోవతిం గురుతుపట్టక చూచుచుండెను.

అప్పుడు సునందుఁ డితఁడు రాజవాహనుఁడు కాఁడు. అతని తమ్ముఁడని చెప్పెను. ఓహో! వానికిఁ దమ్ముఁ డెక్కడ నున్నాఁడు? నేనెఱుఁగనా? నిజము చెప్పుడనుటయు శ్రమణి మీ రెవ్వరు? వారి నెట్లెఱుఁగుదురు? అని యడుగుటయు నాదిత్యవర్మ వారి సంవాదమంతయు నాలించి వీరిద్దరు వేషంబుల మార్చుకొనుటఁ జేసి యొండొరుల గురుతెఱుఁగ కుండిరి అప్పలికిఁ బోయి రహస్యముగా సంభాషించుకొనుఁడు. అంతయుం దెల్లము గాఁగలదని పలికెను. ఆ మాట గ్రహించి యశోవతి శ్రమణి చేయిపట్టుకొని చాటునకుం దీసికొనిపోయి నే యశోవతిని, నీవు శ్రమణివని తలంచితిని. నా వలెనే నీవు పురుషవేషము వైచితివి. రాజవాహనునివలె నుంటివి. నేను జ్ఞాపకముంటినా? యని యడిగిన శ్రమణి యెలుఁగు నాటుతో నిట్లనియె.

ఆహా! ఏమి ఈ చిత్రము! నీ యశోవతివా? తల్లీ! పురుషవేషము వైచితి వేమిటికి? మాయన్నం దీసికొనిపోయి చెఱసాలం బెట్టించితివా! చాలు మాకు మంచి యుపకారమే చేసితివి. అని యాక్షేపించుచుండ యశోవతి సిగ్గుపడుచు నిట్లనియె.

అమ్మాణీ! నా చెప్పినమాటలు విని పిమ్మట నాక్షేపింపుము. మీ యన్నగారీ చిలుకను బ్రశ్నముల నడిగి యుత్తరము వడయుటకై బదిదినములు నిలుపవలసి వచ్చినది. నేను వెనుక రమ్మని పరిజనుల నియమించి యరిగితిని. మా రాజపుత్రిక యాతనిం జూచుటకై యాతురతతో వేచియుండ నితండు రాడయ్యె. నన్ను మరలఁ బంపినది. అతండు దారి తప్పి జయపురంబున కరిగి గుఱ్ఱము దిగని కారణంబునఁ జెఱసాలం బెట్టఁబడియెనఁట. అందుంకే విశ్వప్రయత్నముఁ జేయుచున్నాను. ఆదిత్యవర్మయను నీ బ్రాహ్మణుఁడు మహాబలశాలి. వానివిడిపించుటకై యితని నాశ్రయించి యుంటిని. ఇతండు మహారాష్ట్ర దేశాధిపతి పంపున మృగంబులకై మీ యింటికి వచ్చుటఁ గలిసికొంటిని. మేము మీ యింటికిం బోయితిమి. మీ యింట నెవ్వరును లేరు. పరిజనుల నడుగ నిట్లు చెప్పిరి. [illegible] వెదకుటకై [illegible] పోయెను. అతనిజాడఁ దెలిసికొన సునందుఁ డరణ్యంబున కరిగెను. అతఁ

డెన్నిదినములకు రాకున్నం గాంతుచు శ్రమణి యరిగినది. తద్వియోగదుఃఖంబు భరింపం జాలక తల్లి పరిజనులం దీసికొని మొన్ననే యీ ప్రాంతకాంతారములకుం జనినది. వారు వచ్చువరకు మృగముల నమ్మువారు లేరు.

అని చెప్పుటయు మేమా మాటలు విని రాజవాహనుండు జయపురంబున శత్రువులచేం బట్టుబడియెను. దుందుభి వచ్చి తరువాత నీ వార్తం జెప్పెడు. అని చీటి వ్రాసి యిచ్చి పై పిద్దరము బయలుదేరి వచ్చుచుం జిలుకనేతృత్వముం దెలిసికొనుటకై యీతండు కోరిన నిట్లు వచ్చితిమి. నీవు గనంబడితివి. అతం డెవ్వండు? నీవింటేమి టికి వచ్చితివని యడిగిన శ్రమణి యిట్లనియె.

నేను నీ మెంబడినా ర్తవిని మా తల్లికిం జెప్పనంతం బురుషవేషము వైచికొని వచ్చుచు దారిలో శ్యామలాపురంబున కరిగితిని. నన్ను రాజవాహనుం డనుకొని తత్పట్టణ ప్రజలు, రాజు, రాజపుత్రిక చాలగౌరవించి యూరేగించిరి. వారికి నేను తడనుఱుంగదవని చెప్పితిని. కాని చెఱసాల వృత్తాంతము విని పరితపించుచు సందయుం గలసివచ్చి సహాయముచేయుదు మని చెప్పిరి. ముందు కార్యావసర మెంచి వర్తమానముం జేయుదునని యటం గదలి యీ చిలుకయొద్దకు వచ్చి శరుస మతిగితిని. మీ యన్న నిన్ననే విముక్తుండయ్యెనని వ్రాసినది. అది యెంత సత్యమో తెలియదు. ఈతండు దుర్గానగరాధీశ్వరుని కుమారుండు సునందు డనువాండు. మా యన్నకు మిత్రుండు. ఇందే కలసికొంటిమి. మా యన్న బెంవిడిపించుటకై నాతో బయలుదేరి వచ్చుచున్నాండు. ఇంతలో మీరు వచ్చితిరి. ఇదియే నా వృత్తాంతము. ఆ బ్రాహ్మణుండు మహా బలశాలి యంటివి. ఎట్టి బలముగలవాండు చెప్పుమనవుడు అశోకవతి యిట్లనియె.

అతం డసహాయ శూరుండు. ఉపలాంశ సంభూతుండు. ఇతండు పూర్వం జయపురి భర్తయగు విజయపాలుండను నృపాలునొద్ద మంత్రిగాం బ్రవర్తించి యతని గాపాడుచుండెను. ఆ రా[illegible] సుమతియను [illegible] [illegible] తుండినప్పు [illegible] [illegible] త్నము [illegible] [illegible] భార్య [illegible] [illegible] నేరములు చెప్పి [illegible] నృపాలుని సహాయ[illegible] [illegible] దంపతులం గనవచ్చెను. అని [illegible] పోటుతో శ్రమణి యిట్లనియె.

ఏమీ! [illegible] [illegible] చెంత [illegible]వతి [illegible] సుమతియను నీ సుమతి?

నీ వెట్లెఱుంగుదువు? అనవుడు సరిసరి ఇప్పుడు నీవు చెప్పిన చరిత్ర

మంతయు మాకు మా పతంగము జెప్పినది మధువర్మ జయపురమున నేఁడియో యనుకొనుచుంటిమి. ఆహా ! ఈ సుమతి మహానుభావుండు. జితేంద్రియుండు ఈ కథ సగముఁ జెప్పి మాగువ్వ యువ్వల తనకు రాదన్నది. తరువాయి చరిత్రము చాల భాగము నీవు చెప్పితివి. ఈ సుమతియే శత్రువులంగూడి విజయపాలుని మట్టుపరచెనని నే నంటిని. అతఁడు మహాగుణవంతుఁ డట్లు చేయఁడని మా యన్న వాదించెను. మా యన్న మాటయే గెలిచినది. ఇట్టి యుత్తముఁడు మన కాశ్రయుఁడై యుండ మన కార్యము నెరవేరుట కేమియు సందియము లేదని చెప్పుచు దిన్నఁగఁబోయి యతని పాదములకు నమస్కరించినది.

అభీష్టవరలాభసిద్ధిరస్తు అని యాశీర్వదించెను. ముసి ముసి నగవుతో శ్రమణి మహాత్మా ! నీ చరిత్ర మంతయు విని యుంటిమి. నీవు సర్వజ్ఞుఁడవు. హృదయాశయముల గ్రహింపఁ జాలుదువు. నీ యాశీర్వచన మమోఘమగు పరంబగు గాక. ఈ చిలుక మా యన్న విముక్తుఁ డయ్యెనని చెప్పినది. తద్విముక్తికి మీ రభయహస్త మిచ్చితిరఁట. ఇప్పుడు మన మందుఁ బోవుదుమా ! అని యడుగుటయు నతండు చిలుక పలుకుల కన్యథాత్వ ముండదు. ఈ సునందుఁ డంతలి తత్వము దెలిసి కొంటినని చెప్పెను. మీ యన్నకు నీకుఁ గూడ గుణముమీఁద గీటుపెట్టినదట. ఆ విషయము ముందు విచారింతముగాక. ఇప్పుడు మనమందరముఁగలసి జయపురంబున కరుగుటయే యుచితమని పలుకుచు నాదివసం బం దుండి తానుగూడ చిలుక నొక ప్రశ్న మడిగెను. అప్పుడు పృచ్ఛకు లంతవిశేషముగా లేఖింజేసి యతని ప్రశ్నమున కాదివసమే యుత్తరము చెప్పినది

నీవడిగిన పురుషుఁడు సజీవుఁడై కుటుంబవృద్ధి గలిగియున్నవాఁడు.

ఆదిత్యవర్మ యా యుత్తరము విని సంతోషాయత్తచిత్తుఁడై యేదో తన డెందమున వింతకథఁ గల్పించుకొని యిట్లు జరుగునని యాలోచించుకొనియెను.

మీ ప్రశ్నమునకుఁ దగిన యుత్తరము వచ్చినదాయని యడిగిన శ్రమణితో నీ వరము దైవమువంటిది. దీనిమాటలయం దొక్కటియు నసత్యముండదు. మీయన్న యీ పాటికి విముక్తుఁడై యుండు నందుఁబోవుదమని పలుకుచు వారితోఁగూడ బయలుదేరి జయపురంబున కరిగెను.

182 వ మజిలీ

కనకలతికకథ

దేవీ ! కనకలతికా ! పుడమిలో సౌందర్యవంతులగు పురుషులు లేరని నిరసించుచుందువు. మన చెఱసాలలోనున్న యువకునిం జూచిన భూలోకమును నిందింపవుగదా ?

కన — వసుమతీ! అట్టి సుందరుఁడు మన బందీగృహంబున కెట్లువచ్చెను? నీ వెట్లు చూచితివి ?

వసు — నా చెల్లెలి మగనికిఁ జెఱసాలలోఁ బని. మా మజది నిత్యము భార్యయొద్ద నతని చక్కఁదనముఁ బొగడుచుండ నది నాతో జెప్పినది. మే మిద్దరము నిన్నఁబోయి చూచితిమి. అహా! అట్టి మోహనాంగుఁడు పుడమియందేకాక నాకసము నందుఁ గూడ మరియొకఁడు లేడని చెప్పగలను.

కన — చాలు. యువకు లందరు నీకుఁ జక్కనివారుగానే కనంబడు చుందురు. సౌందర్యమన నెట్టిదో నీ వెఱుంగుదువా !

వసు — తల్లీ! నీకుఁ బరిచారికనై యా మాత్ర మెఱుఁగకుందునా? పెక్కేల? వాని నీవు చూచిన మూర్ఛనోవుదువు.

కన — (నవ్వుచు) భయపడితివా యేమి ?

వసు — భయపడితిని. మోహపడితిని.

కన — వాఁడు దొంగయై బద్ధుం డయ్యెనా ?

వసు — వాఁడు మానినీహృదయ చోరుఁడు.

కన — మరియేమిటికి వానిం బట్టుకొనిరో ?

వసు — మధువర్ణ్ణ పీతంబ్రియగు మందపాలునివంటివాఁడు కాఁడు. కడు క్రూరుఁడు. పాపము వాఁడు గుఱ్ఱమెక్కి వీథిం బడిపోవుచుండ నది యపరాధమని బట్టించి చెఱసాలం బెట్టించెనఁట.

కన — వాఁడు చూరుం డంటివి? యెట్లు పట్టువడెను ?

వసు — అది దైవికము. వేయుమందినిఁ గదలేర్చి చేతిసుంగి విల్లుగారి పసఁటచే దొరకెనఁట. కానిచోఁ బరమేశ్వరుఁడు వానింబట్టుకొనఁ గలఁడా ?

కన — వాఁ డేకులమువాఁడు ?

వసు — అద్భుతతేజము వాని మొగంబునఁ బ్రవహించుచున్నది. క్షత్రియుడే కావచ్చును.

కన — వానిబంధువు లెవ్వరును లేరా ?

వసు — ఆ వా ర్తలేమియు నాకుఁ దెలియవు. మా మజది చెప్పిన నిన్నఁ బోయి చూచితిమి. పాపము వానిచేఁ బని చేయుచుండఁ జాలి పోదమినది.

కన — కడు పొగడుచుంటివి. నేను చూచుటకు వీలగునా ?

వసు — మా మజది నడిగి చెప్పెదను.

కన — వీరిదేశవిభజనము మాట యేమైనది ?

వసు — ఈదేశములో నుత్తరదేశము సారవంతమైనదట. దక్షిణదేశము నిస్సారమఁట. ఇరువురు నుత్తరదేశమే కావలయునని తగవు లాడుచున్నారఁట. ఈ

నడుమ మధువర్మకొడుకు దన కేదేశము వచ్చునని రామచిలుకను బ్రశ్న మడిగెనఁట. ఏదియు రాదు. నీవు రాజ్యభ్రష్టుండ వగుదువని చెప్పినదఁట చిత్రము వింటివా ?

కన — మేలు మేలు. లెస్సగాఁ జెప్పినది. అన్యాయముగా నీదేశ మాక్ర మించినందుల కట్లు కావలసినదే. అని పలుకుచు నప్పుడే యా పరిచారికను మఱఁది యొద్ద కనిపినది.

అది పోయి వచ్చి దేవీ! కారాగృహంబు కడు పరీక్షలతో నొప్పునఁట. మేము పోటివారు వచ్చిన శంకింపక మానరు. తదధికారి సెలవు లేనిదే క్రొత్తవారు లోపలకుఁ బోవఁగూడదఁట. మేము కూలివాండ్రవలెఁ బోయితిమి. నీవుగూడ రూపము మార్చి వచ్చిన రావచ్చునని నామఱఁది చెప్పెను. ఇందుల కేమనియెదవని యడిగిన నయ్యేల నాగ యిట్లనియె.

రూపము మార్చుటకు నాకేమియు సందియములేదు. నీదుసుల నాకిమ్ము. గట్టుకొని వచ్చెద. నెప్పుడు రమ్మని చెప్పెను ? అనుటయు నవ్వనుమతి అమ్మా! బందీగృహాధికారి నాలుగుగంటలు కొట్టువఱకు నందుండును పిమ్మట నుప్పరిగకుఁ బోవునప్పుడు రమ్మని చెప్పెనని యెఱింగించినాఁడు. కనకలతికకుఁ బరిచారికావేషము వైచి తన వెంటఁబెట్టుకొని యతం డెఱింగించిన వేళకు నబ్బందీగృహాంతరమునకుఁ దీసికొనిపోయినది.

సీ. మెడలఁ గాడి వహించి గడుభార మిడిన బం
        డాతిబండ్లను బట్టి లాగువారు
    పెనురాతి తిరుగళ్ళ కొన గూర్చునినుప గు
        దుసుఁ బట్టికొని పిండి విసరువారు
    సున్నమానఁబూస్పు గానుగఁ బూనుచును గిర
        గిర నూనెగక్కంగఁ దిరుగువారు
    ఇనుపసుత్తులఁ బూని పెనునాలు పగుల గం
        డర గొట్టి గుట్టలఁ గట్టువారు

గీ. తరులఁ గేదారములకు నీరాము లెత్తి
    తోయమును గాలువలు వారఁ దోలువారు
    నేర్పుమీరంగఁ బట్టలనేయువారు
    కార బంధింపఁ బడినట్టివార లెల్ల.

అట్టి వారినెల్ల నాలోకించుచు నాలోలలోచన క్రమంబునఁబోయి పోయి యొక వసారాగదిలోఁ గూర్చుండి యేదియో ధ్యానించుచున్న రాజవాహనునింజూచి—

క. చూచి తలఁచూచి మే లా
    హా! చతురాననుని సృష్టిచాతుర్యం బా

లోచింపఁగ నిర్మాణపు
వైచిత్ర్యంబునగు నిదియె పారంబౌరా.

శా. ఔరా! చొక్కపుఁజెక్కుటద్దముల తళ్కా హా! లలాటంబు సిం
గారం బద్దిర! లోచనాంచలత్కాంతుల్ బలే! వక్ష మ
య్యారె! బాహావిలాసముల్ బిరర! దేహచ్ఛాయమేల్ కొనహో
తారుణ్యంబు సెబాసు! పాదయుగసౌందర్యంబు మజ్జారె! హా!

అని పొగడుచు వసుమతి! నీ వనిన నేమో యనుకొంటిని. ఇట్టి స్త్రీలో కావిరాము మనోహరుఁగాఁ బడయురా మది గదా భాగ్యము! వీని విడిపింతుము మన కేమి పారితోషిక మిచ్చునో మెల్లగా నడుగుము. అని పలుకుచు వానిచెంతకుఁ బోయి వసుమతి మాటుగాఁ జేసికొని యోరచూపుల నతని సోయగముఁ జూచుచుండెను. అప్పుడు వసుమతి సౌమ్యా! మీ దేదేశము? తలిదండ్రు లెవ్వరు? దగ్గరచుట్టము లెవ్వరున్నారు? ఈమె మా రాజపుత్రిక మీ బంధనవృత్తాంతము విని జాలిపడి చూడ వచ్చినది. ఈమె తలఁచిన మిమ్ము విడిపింపఁగలదు. మీ వృత్తాంత మెఱిగింపుఁడని యడిగిన నతండు కనులెత్తి చూచి యిట్లనియె.

నేను పులిందచక్రవర్తి కుమారుఁడ. నాపేరు రాజవాహనుఁ డందురు. కల్పలతయుద్యానున్న శారద పతంగనామిత్రము మహేంద్రనగరంబున కరుగుచు దారి తప్పి యీ యూరు వచ్చితిని. గుఱ్ఱ మెక్కితినని యపరాధము నిరూపించి వీరు నన్నుఁ బట్టికొనిరి. నాచేతి విల్లుజారకున్న వీరిబల మెట్టిదో చూచి యుందును. మీ రాఁడువారు జాలిపడిన లాభమేమి? న న్నెట్లు విడిపింపగలరు? మీవాక్సాహాయ్యమునకే సంతసించితిని. నాకుఁ గాలమంది బంధువులు గలరు. ఈ వార్త తెలిసిన వచ్చి యీ రాజు పీచమడంతురు. కాలమున కెదురుచూచుచున్నానని పలికిన విని వసుమతి యిట్లనియె.

రాజవాహనా! ఈమె నిన్నెట్లో కష్టపడి విడిపించును. ప్రత్యుపకార మేమి గావింతువు? నప్పు డతండు నా ప్రాణదానమునకు కృతజ్ఞుండనై యుండుటఁ జాలదా?

వసుమతి — అట్లు కాదు. ఈమె [illegible] నీవు పెండ్లియాడవలయును. ఇందుల కేమందువు.

రాజ — సరిసరి. ఆమె పాలకుండ నగుదును?

వసుమతి — తొల్లి రుక్మిణీదేవి తండ్రితో విరోధపడి శ్రీకృష్ణుని భజింప లేదా? అట్లేయని యామె యభిలాషపడుచున్నది.

రాజ — అట్లయిన లెస్సయే. అంగీకారము కాకేమి?

అనుటయు సంతోషింపుచుఁ గనకలతిక తన మేని యాభరణములన్నియుం దీసి సుమతికిచ్చి వీని నీమరుఁదికిమ్ము. ఎట్లయిన వీని నీరాత్రి విడిపించునట్లు చేయుమని పలుకుచుఁ దాసింటికిఁ బోయినది ద్రవ్యమునకు సాధ్యముగాని పని యుండదు

గదా ! లక్ష్మీనారయుల వెలఁగలయా సగ అన్నియు సందలి యధికారు లందరు పంచి కొని యర్ధాత్రి వాని విడిచిపెట్టి వానిపేరున మఱియొక పురుషుని నాగదిలోఁ గూర్చుం డఁజేసి యాలోపముఁ దెలియకుండఁ జేసిరి.

రాజవాహనుఁడు వసుమతివెంట మెల్లగా నా చెఱసాలనుండి యీవలకు వచ్చెను. అప్పుడే కనకలతిక యంతఃపురమునకు రమ్మని కోరికొనినదికాని యతం డంగీకరింపక మఱియొకప్పుడు వత్తునని చెప్పి యర్ధాత్రియే యాపట్టణము దాఁటి మఱి కొన్ని దినంబులకు మహేంద్రనగరంబున కరిగెను.

రాజవాహనుఁడు కాపుప్రొద్దువేళకు మహేంద్రనగరము జేరెను. ఒక పీధిం బడిపోవుచు రాజపుత్రిక సఖురాలు అశోకవతి యిల్లెక్కడ నున్నదియో నీవెఱుం గుదువా ? అని వీధి బోవుచున్న యొక దాసి నడిగెను. అదాది దాసి నెఱిఁగిన దగుటఁ గొటకు బ్రహ్మమముగానున్న వీధిలో సూటపడకొండవ నెంబరుగల మేడ దాని యిల్లని గురుతు తెలియించి యాదాది యేగినది.

అతం డది చెప్పిన గురుతులు చూచుకొనుచు నడుగుచు బోయి పోయి ప్రొద్దు గ్రుంకునప్పటికి దానియిల్లు పట్టుకొనియెను. వీధి నలుచుంబడి అశోకవతీ ! అశోకవతీ ! యని పెద్దయెలుంగునఁ బిలుచుటయు దానిగురుతు రీసలకు వచ్చి అశోక వతి యీతనికేగినది. మీరెవ్వరు ? దానితో మీకేమి పనియున్నది యని యడిగినఁబనియే యున్నది. అది నీ కేమగును ?

అది మాతల్లి ! ఏమి పనియో చెప్పరాదా ?

రాజ — ఎందు బోయినదియో నీవల చెప్పవు ?

చెప్పకేమి ? రాజవాహనుఁడను వానిఁ దీసికొనివచ్చుటకై పోయినది.

రాజ — అతఁ డెందున్నవాఁడు ?

ఓహో ! నాకు పనియున్నది. మీ సంకల ప్రశ్నరము జెప్పఁ దీరలేదు. కల్పలత పెదియుంతు సంకఃపురమునకుఁ బోవలయును మీరెవ్వరో చెప్పినం జెప్పెదను.

రాజ — నీ విప్పుడు కల్పలత యంతఃపురమున కరుగుచున్నావా ?

అవును. కల్పలత పేరు నీకెవ్వరు సెప్పిరి ?

రాజ — మీయమ్మయే చెప్పినది. నేనే యా రాజవాహనుఁడ. కల్పలత యున్నదున్న శారదపతంగంబు సిప్పింతునని నన్నుఁ దీసికొని వచ్చినది.

ఓహో ! నీవు రాజవాహనుఁడవా ! బద్ధుండవైతివట. ఎట్లు విడిపించుకొని వచ్చితివి ?

రాజ — ఒక పుణ్యాత్మురాలి మూలమునఁ దప్పించుకొని వచ్చితిని. పరోప కారులు లందటను గలిగియున్నారు. నీవు గూడ నాకొక యుపకారముఁ జేయ నెంచవే ?

అవలనఁ గాదగిన పనియేదియో చెప్పుఁడు. తప్పక గావింతునాక లోప

లకు దయచేయుండు. అని పలికి సపరయముగాఁ దీసికొని సాధ్యమిచ్చి యుచితాసన మొసంగి గౌరవించినది. అతండు దాని నభినందించుచు మఱేమియును లేదు. నాకా రాజపుత్రికను తెలియఁగించి యాపని నిర్వర్తింపుమని నిన్నుఁ గోరుచుంటిని. ఇదియే నిక్కము. చెప్పినవో వెంటనే మాయింటికిఁ బోయెద. ఇదియే నీవు నాకుఁ గావింపఁగల యుపకారమని పలికిన విని యక్కలికి యిట్లనియె.

మాతల్లి ఱేపో నేఁడో రాఁగలదు. వచ్చువఱకు మీ రిందుండుఁడు. ఆమె సవరణలు చేయఁగలదు. అయినను మీరు గోరిన కార్యము నీవ్రాతి రాజపుత్రికతో మీ మాట ప్రస్తావించి చూచెదను. కార్యసాఫల్యమగునని తోచినచో రేపు మిమ్ముఁ దీసికొని పోయెద. లేనిచో మా తల్లి వచ్చువఱకు నుండవలసినదే యని చెప్పినది. అతఁ డంగీకరించి మఱునాఁడు సాయంకాలమునకుఁ దప్పక వత్తునని చెప్పి యంత దేవళం బోయెను.

రాగవతియు వెంటనే కల్పలత యంతఃపురమున కరిగినది. దానిం జూచి కల్పలత రాగవతీ! మీ యమ్మ వర్తమాన మేమైన దెలిసినదియా? ఎందున్నదియో? వ్రాసినదియా? అని యడిగిన నది అమ్మా! ఆమె వార్త లేమియుం దెలియలేదు. ఎందున్నదో జాబులేదు. మఱియు రాజనందనుఁడు చెఱసాలనుండి తప్పించుకొని సాయంకాలమున మాయింటికి వచ్చి మాయమ్మను జీరెను. నే నామె యూరలేదని చెప్పినంతఁ దనరాక మీకుఁ దెలుపుమనియుఁ బరంగమున నిత్తురేమో యడుగుమనియు నన్ను వినయముతో వేడుకొనియెను. నే నంగీకరించి వచ్చితిని. అని యెఱింగించెను.

ఆ! ఏమీ! రాజనందనుఁడు చెఱసాలనుండి తప్పించుకొని వచ్చెనా? వానిని నీవు జూచితివా? ఎట్లున్నవాఁడు? అని యడిగిన నది అమ్మా! [illegible] నే నతని రూపమును జూడలేదు. తాను రాజనందనుఁడని చెప్పెను. [illegible] మాయింటికి రాఁగలఁడు. [illegible] వానిని మీ యింటియొద్ద [illegible] మనసు [illegible] బో [illegible]? [illegible] రాఁడో కానిమ్ము, నీవిప్పుడే యింటికిఁ బొమ్ము. [illegible] నేమా! వెదకింపుము. స్త్రీ [illegible] వైని తీసికొని రమ్ము. అని [illegible] రాగవతి సంపినది. కల్పలత [illegible] [illegible]

కల్పలత [illegible] అలంకరించి [illegible] చెండుమాదిరుల దుస్తుల నలంకారముల [illegible] మార్చి [illegible] దినసుమేని మంగీకరించి నిలువుటద్దమునఁ జూచుకొనుచు లోపముల నవరించుకొ [illegible] నిక్కటమునందలి విలాస భవనం బలంకరింపఁజేసి యంతరంగిక సఖులతో నందుఁ బ్రవేశించి యందుఁ సఖులఁ గావలి యుంచి ప్రొద్దుపోవుచుండఁ [illegible] కెరటము [illegible].

అంతలో రాగవతి [illegible] తీసికొని వచ్చి [illegible] మార్గంబునఁ విలాసభవనంబునఁ బ్రవేశపెట్టినది. రాజపుత్రిక సఖులచే [illegible] కర్పూ

పాద్యాదులతో నివాళి యిప్పించి యుచితాసనాసీనుం గావింపఁ జేసినది. రాజవాహనుఁడు కల్పలతకు నమస్కారముఁ గావించెను.

ఆమె తదీయ రూపరేఖావిలాసముల విలోకనములఁ గ్రోలుదానివలె నాలోకింపుచుఁ దారుణ్యము నభినందించుచు లావణ్యమును గొనియాడుచు నవయవసౌష్ఠవమును గ్రస్తుతింపుచుఁ దేజోవిశేషమును బొగడుచు విస్మయావిష్ట హృదయముతో నొడ లెఱుంగక నిలువంబడి చూచుచుండెను.

అప్పు డతండు లేచి దేవీ ! నీ యాదరమునకు మోదము వహించితిని. నీ యౌదార్యమును గుఱించి అశోకవతి చెప్పినదానికన్న నిబ్బడిగా గనంబడుచున్నది ? నా కిం దుండరాదు. నగ వింటికిఁ బోవలయును. నీ యొద్దనున్న పక్షి నిప్పింతు నని యశోకవతి నన్నుఁ దీసికొనవచ్చినది ఆమెతో రాలేకపోయితిని. దారిలోఁ జిక్కు చిక్కులంబడితిని దైవకృపచే విముక్తుండ నైతిని. మధువర్మ పైఁగని తీసుకొనవలసి యున్నది. వేగఁబంపుడువేయని పలికిన విని యక్కలికి చూపు లతనిపై వ్యాపింపఁ జేయుచు నెఱింగినదైనను నతని నోటిమాటలు విను తలంపుతో నిట్లనియె.

సుకుమారా ! అశోకవతి నీతో నేమిచెప్పినది ? ఎప్పుడు బయలు దేరితిరి ? ఎం దెందుఁ దిరిగితిరి ? ఎట్లు బద్ధుండవైతివి ? ఎట్లు విముక్తుండ వైతివి ? సవిస్తరముగాఁ జెప్పుమని యడిగిన నతండు పూసగ్రుచ్చినట్లు తాను బయలుదేరినది మొద లప్పటివఱకు జరిగిన కథ యంతయుం జెప్పెను. కల్పలత వ్యామోహపూరంబు నమదపు దీసుఁగను పలంకారము సేసి యావితిరఁట. ఆ వార్త దేశము లెల్ల దసక్కజముగాఁ జెప్పుకొనుచున్నారు. మీరేల చెప్పితిరి గారు ?

రాజవాహనుడు — అదియునొక ప్రస్తావనా లేమిటి ? ఒరులచే బద్ధుండనగు నా పరాక్రమము సిగ్గు. సిగ్గు.

కల్పలత — రామచిలుక మీ కులముపై నేమిటికి గీటు పెట్టినది?

రాజ — దానికిం దెలియదు.

కల్ప — పోనిండు. కనకలతిక మంచి యుపకారము గావించినది ? దా ! దానింటికిబోయి యభినందింపఁజేయనంత నిక్కడకు వచ్చుట కృతజ్ఞతాధర్మము.

రాజ — తల యూచుచు నేమియు మాటాడఁ డయ్యెను.

కల్ప — ఇప్పుడు మీ యభిలాష యేమి ?

రాజ — పతంగప్రదానము చేయుమని.

కల్ప — వీర పురుషులు బ్రాహ్మణులవలె దానము లడుగుదురా ?

రాజ — దానము గాదు. ప్రతిఫలం బేదని యిచ్చికొనవచ్చును.

కల్ప — దీనికి నాకేమి ప్రతిఫల మిత్తురు ?

రాజ — నీవు గోరిన నది.

కల్ప — ఆ మాట నిశ్చయమేనా ? జ్ఞాపక ముంచుకొనుడు.

రాజ — అశోకవతి మీతో నేమని చెప్పినది ?

కల్ప — అది వచ్చిన తరువాత నే మన్నదో మీ యెదుటనే యడిగెదను గదా !

రాజ — అంతవఱకు న న్నాగమనియెదవా యేమి ?

కల్ప — ఆగకున్న మీ చెల్లెలి నేర్పరితన మెట్లు తెలియగలదు. అది తప్పక చేసి వచ్చును.

అని పరిహాసవచనము లాడుచు వారల చూపుల నతని రూప విలాసము లరయుచు నప్పు డాపతంగమును దెప్పించి యిదిగో ! మీ శకుంతపత్ని ఉబుసుపోకున్న దీనితో ముచ్చటింపుచుండుడు. అని పలికెను.

అప్పు డతం డాపతంగమునుఁ జేతఁబట్టుకొని దువ్వుచు ముద్దుపెట్టుకొనుచుఁ బతంగమా ! నీ పతి మాయొద్ద నున్నవాఁడు. నిన్నక్కడకు దీసికొని పోవుటకుఁ గల్పలత యాజ్ఞ వచ్చినది వత్తువా ? అని యడిగిన నది యేమియు మాటాడినది కాదు. అప్పు డతండు నీరజమా ? మీ జోడు విడఁ దీసితిమని కోపమా ? పశ్చాత్తాపముఁ జెందుచుంటిమిగా ? మీ జోడులు గలుపుటకే ప్రయత్నించుచుంటిమి. నీ భర్త విజయపాలుని కథ సగముఁ జెప్పి తక్కినది నీవుఁగాని తనకు రాదని చెప్పెను. తత్కథా విశేషము వినుటకు మా కుత్సాహముగా నున్నది. ఎఱింగింపుమని కోరుటయుఁ గల్పలత మీరు విన్న విజయపాలుని గథ ముందు నా కెఱింగింపుడు. తరువాతి కథ మా పక్షికథ యెఱింగించునని పలికినది. రాజవాహనుఁ డాకథ సంక్షేపముగా రాజపుత్రిక కెఱింగించెను.

అయ్యుదంతము విని కల్పలత లజ్జాసంభ్రమాశ్చర్యములతోఁ గూడికొని నవ్వుచు సుద్దులమారీ ! నా మాట మన్నించి యా కథావిశేష మెఱింగింపుము. నాకును విన వేడుక యగుచున్నదని యడిగిన నావిహంగవరం బిట్లనియె. దేవీ ! ఈ పిదప యుండు నా కథావిశేష మెఱింగింప. నీ వొక్కరితవు గూర్చుండుము. చెప్పెద ననవుఁడు రాజవాహనుండు రాజపుత్రీ ! మా పత్రము నీ చెవులలో నేదియో చెప్పుచున్నది. మేము వినరాని మాటయా ? అని యడిగిన నప్పడతి మావరాల పేటి మీ ముందర నా కథ జెప్పుటకు మోమోటపడుచున్నది. దాని వలన నే విని మీ కెఱింగింతు నా తోఁటలో విశ్రమింపుఁడని పలుకుచు నతం డట్లు గావించెను. అప్పతంగము నా యంగనామణి కా కథావిశేష మిట్లు చెప్పం దొడంగెను.

183 వ మజిలీ

పుళిందుని కథ

శ్లో॥ సాధిమధ్యే నగరీ మహా ప్రస్ఫురతి స్వామంత చరింపరత
పార్శ్వే తస్యాది సా విసర్గ పరిషత్ తా గ్రంథరింజాదనా॥

ఉద్వృత్త స్సద రాజపుత్ర నినహస్తే సిందిన స్త్రా కథా
సర్వం యస్య వశా దగాత్ స్మృతిపథంకాలాయ స్మైనమః.

దేవీ ! విను మా విజయపాలుండు కటారిచే ఖార్యం బొడిచి యాత్మహత్యఁ జేసికొనవలయునని తానుగూడఁ బొడిచికొనెను. కాని య్రా వేటు తప్పుటచే సంతలో నతనికి జీవితాశ జనించినది. తటాలునలేచి ప్రచ్ఛన్న మార్గంబున ? గోటఁ దాటి యవ్వలఁబడి యొక యరణ్యమార్గంబునం బోవుచు సుమతిం దలంచికొని ఆహా ! సర్వ సుగుణ సాగరుండవు, ప్రాణదాతవగు నిన్ను నాఁడుదానిమాట నమ్మి యవమాన పఱ చిన మహాపాపాత్ముఁనకు గృతఘ్నునకు రాజ్యసుఖంబులేల దక్కెడిని ? నేను మహా నరకంబులఁబడి ఘోరయాతన లనుభవింప వలసినవాఁడ నే నప్పుడు కావక యేమి టికి బ్రతికితిని ? ఎందు బోవుచుంటిని ? నాకు గమ్యస్థానమేది? అని యనేక ప్రకా రములఁ దలపోయుచుఁ బరితపించుచుండెను.

మఱియుఁ గనంబడిన చెట్లుపండ్ల భుజించుచున వారిజలంబులం గ్రోలుచు క్షుత్పిపాసల నడంచుకొని యొకవనమునుండి మఱియొక వనంబునకుం బోయి పోయి క్రమంబున నుత్తరదేశారణ్యంబులం బ్రవేశించెను. మఱియు,

సీ. ఒకమాటు బాహుబలోద్ధతి వైరులఁ
 జెండాడి రాజ్యంబు సేయఁదలఁచు
నొకసారి మునివృత్తి బూని కానలలోన
 నకలంక తపము సేయంగఁ దలఁచు
నొకతేప భక్తిసంయుక్తిధాత్రిఁ దనర్చు
 తీర్థంబు లెల్ల ను దిరుగఁ దలఁచు
నొకపరి పశ్చిబలసమున్మత్త వృత్తియై
 మృగములవలెఁ గాన మెలఁగఁ దలఁచు

గీ. సుమతి కడకేగి యతని పాదముల వ్రాలి
తప్పు సైరింపుమనుచుఁ బ్రార్థన మొనర్చ
నెంచు నొకసారి మఱియిన్ని యేల యకట !
చచ్చుటయే మే లటం నొకసారి యెంచు.

గీ. భూరిసామ్రాజ్య వైభవస్ఫూర్తు లెల్లఁ
బోయె బంధుపు లాప్తులు బోయి రకట !
యిట్టు లేకాకినై పోవు టెటకొ యహహ !
బ్రతుకఁ దలచుట తలఁప నద్భుతముగాదె.

ఛీ ! నా జీవితము కన్నఁ దుచ్ఛమైనది పుడమి మఱియొకటిలేదు. కృత ఘ్నత్వకల్మషము నాయ భృగుపాతంబున శరీరంబు విడిచెదనని నిశ్చయించియొకనాఁ డొకపర్వతశృంగంబున నిలువంబడి భగవంతుని ధ్యానించుచు విశాల శిలాతలంబు గుటి

చూచుచున్న సమయంబున నందుఁ దపంబుసేసికొనుచున్న యొకసిద్ధుం డతనియుద్యమంబు గ్రహించి.

క. వలదు వల దుడుగుమీ నృప !
బలవన్మరణంబు మిగుల పాతక మని పె
ద్దలు సెప్పఁగ వినవో య
వ్వలి పుట్టుక బ్రహ్మ దానవత్వము గలుగున్.

గీ. ఏమి వచ్చె నీకు నిట్టు లూరక మేను
విడువ నిన్నుఁ జూడక విభుఁడవట్లు
కానుపింతు కొంత కాలంబునకు నైన
బ్రతికి యున్న సుఖము బడయరాదొ.

అట్టి మాటలు విని యా నృపాలుండు నలుమూలలు చూచియెవ్వరింగానక యది యాకాశోక్తిగాఁ దలఁచి యా యుద్యమంబు మాని పర్వతము దిగినడచుచుండెను. ము. దట.

క. గురుతర కంటకవల్లీ
పరివృతమై సింహ శరభ భల్లుక హరి సూ
కర శార్దూలాది భయం
కర మృగతతి వితతమైన కానన మెదుటన్.

కనుంగొని యింతటయైన మనంబున వెఱపక యొక తెరవునం బడి నడచుచుఁ గ్రూరసత్వంబుల యార్పులు విని భయపడక యెదురైన శార్దూలాది క్రూర సత్వంబుల నదలించుచుఁ బోయి మధ్యాహ్నం బగుడు తీవ్రాతప సంతాపక్లేశంబు సహింపనేరక మేనఁ జెమ్మటలు గ్రమ్మ నలయికదీర నొక చెట్టుక్రిందఁ బండుకొని గాఢముగా నిద్రఁబోయెను.

సీ. పలురంగు లమరు పిట్టల పక్షపింఛము
లం బతంగ కుసుమంబులందుఁ జేర్చి
కరి కుంభ లబ్ధ [illegible]ఫల[illegible]తోడ
[illegible] [illegible]రయఁబూని
లలిత పల్లవకోమలములైన వల్కలాం
బరములంగీలు దుస్తులు ధరించి
నవరత్నమయ కంకణలలాటికాంగద
రశనోర్మికాద్యాభరణము లూని
గీ. యుత్తమతురంగమం బెక్కి యొక నిషాద
కన్య యాదారి శరకార్ముకములఁ గాల్చి

వచ్చె మృగయావినోద లంపట మనీష
శబరకులవీరు లుభయపార్శ్వమ్ముల నడువ.

శృంగార వీరరసంబులు మూర్తీభవించినట్లు మెఱయుచు నప్పుళింద కన్య యాదారిం బోవుచు నా చెట్టు నీడ గాఢ నిద్రావశంవదుండై యున్న యన్న రేంద్ర పుంగవుం గనుంగొని వెఱఁగుపాటుతోఁ దన గుఱ్ఱమును నిలిపి తదీయ రూపరేఖా విలాసము లాసక్తిం బరీక్షించి యతండొక చక్రవర్తియని నిశ్చయించి యట్టె నిలువం బడి చూచుచుఁ దన పరిజనులచే నతని మేని చెమ్మటలు వాయఁ గొంతసేపు విసరించినది. చల్లనినీరు మోముపైఁ జల్లించినది.

అప్పు డతండు మేను జల్లఁబడ హాయి హాయి యని పలుకుచు మెల్లన లేచి నలుమూలలు చూచి తన కుపచారము సేయుచున్న కిరాతభటుల పరికించి మీ రెవ్వరు? ఇందేల వచ్చితిరని యడుగుటయు వాండ్రు సామీ! మీ మాయమ్మ పరిజనులము. ఆమెతో వేటకై యీ యడవికి వచ్చితిమని చెప్పుమంత నొకదెస ననద్భుత రూపయౌవనవిలాసములచేఁ బ్రకాశింపుచుఁ దురగారూఢయై యున్న యాయమ్మ మిన్న గనంబడుటయు నతం డాశ్చర్యవిస్ఫారితేక్షణుండై యట్టెలేచి యా చకోరాక్షి సమక్షమునకుం బోయి,

క. పరనాథకన్యకవో కి
న్నర విద్యాధర సుపర్వ నాగాది వియ
చ్చర కన్యకవో నీవో
తరుణీ వివరింపు మది ముదంబు వహింతున్.

నీరూపంబు త్రిభువనమోహజనకంబై యున్నది. నీవేషంబు ఆటవికంబు నాగరకంబు సూచించుచున్నది నీ నివాసదేశం బేది? నీ తలిదండ్రు లెవ్వరు ? నీ వృత్తాంత మెఱింగింపుమని యడిగిన నగరిత దిగున గుఱ్ఱంబు దిగ్గ నుఱికి వారువమును జేరఁబడియె. లజ్జావనత వదనయై తత్తళీసముజేతం బట్టికొని కదుపుచుఁ బురుషోత్తమా! నన్ను పెద్దగాఁ బొగడుచుంటివి. నేనొక వనచరకుమారికను, నన్నుఁ ధేనుకియండ్రు. మాతండ్రికి మన్నెప్రదేశమునఁ గొన్ని గ్రామములు గలవు. ఆ ఖేటనమే మాకు జీవనము. మాగ్రామ మిక్కడికిఁ బదియోజనముల దూరములో నున్నది. చిన్నతనము నుండియు నాకీ వేట యలవాటుఁ జేసియున్నారు. దానంజేసి యడవులం దిరుగుచుందును. నేఁటి రాకవలన మీ దర్శనమైనది. కన్నులకలిమి సార్థకమైనది. మీయాకారము ప్రభుత్వ చిహ్నముల సూచించుచున్నది. ఈ మహారణ్య మధ్యంబునకుం బాదచారులై యేమిటికి వచ్చితిరి ? మీ కులశీలనామంబు లెట్టివో వివరించి నాకు శ్రోత్రానందము గావింపుఁడని యడిగిన నమ్మహారాజు నానందముగా నిట్లనియె.

తరుణీ! అరణ్యకత్వము నీమాటలయం దెక్కడను గాన్పింపదు. నీ వాగ్నైపుణ్యము నీ విద్యాపాటవమును దెలుపుచున్నది. నిన్నుఁ జూచి భవదీయ మధుర

వచన సుధారసధారలు శ్రవణములం గ్రోలుటచే మదీయ హృదయసంతాపము కొంతసేపు మరచితిని. నా వృత్తాంతము విన్నను నీకును జింత గలుగక మానదు. అయినను జెప్పెద వినుము.

నేను విజయపుర నగరాధీశ్వరుఁడ. నాపేరు విజయపాలుఁడందురు. నేను న్యాయంబుగనే ప్రజలం బాలింపుచుంటిని. సుమతి యను మంత్రిపుంగవు నన్యాయముగఁ బరాభవించితిని. ఆ దోష మున రాజ్యభ్రష్టుండనై యడవులంబడి తిరుగుచుంటి. నేను మహాపాపాత్ముండ. నాకు మరణమే శరణమని తనయుదంత మంతయుం జెప్పి పరితపించెను.

అప్పు డాసుందరి యశ్రుబిందువులు కన్నులు రాల విచారించుచు మహారాజా! గొప్పవారలకే యాపదలు. నల హరిశ్చంద్రాదులు పడిన యిడుములు విని యుండలేదా? ఆపదలు శాశ్వతములు సేయవని యాకాశవాణియే మి మ్మోదార్చినది గదా! మీరు మా గ్రామంబునకు రండు. మా తలిదండ్రులు వృద్ధులై యున్నారు. వారికి నేనొక్కరితనే కూఁతురను. మీరందుండి సుఖముగాఁ గాలక్షేపము సేయవచ్చును. అని యేమేమో చెప్పినది.

ఆ చిన్నది మాట్లాడుచుండ తనవృత్తాంతమంతయు మరచి యతండు ప్రహర్షముతో నాలించెను. మోహాంకురము హృదయంబునం బొడసూప నా చపల నేత్రను సవిలాసముగా జూచుచుండెను. మఱియు బాలా! నీవు కిరాతకుల సంజాతనని చెప్పుచుంటివి. నా కేమియు నమ్మకము తోచదు. చిలుకయుం గోకిలయుంగాక కాకి సరసముగా బలుకఁగలదా! నీ మాటలు విన విద్వాంసురాలివలెఁ గనంబడుచుంటివి. ఈ యడవిలో నీకు విద్య లెవ్వరు నేర్పిరి? ఏమి జదివితివి? అని యడిగిన నయ్యువతి మహారాజా! మీరు మిగుల బడలికఁ జెందియుంటిరి. మాయింటికి వచ్చినతరువాత నన్నియుం జెప్పెద. మీతోవ తురగమును దెప్పించెద రండు. అని పలుకుచుఁ బరిచారకు నొకనిఁ బంపి యొకగిరి కూటమునందలి ఘోటకమును తెప్పించినది. ఆ రుచిర తురగము లెక్కి యిరువురు పరి[illegible]క్షించి రా [illegible] యరిగిరి. [illegible] నేనుక తన గుఱ్ఱము నతఁడు గుఱ్ఱమున నెనము పక్క నడిపించుచుండఁ [illegible] తదాశయము గ్రహించి పంచశరప్రేరితస్వాంతుండై సరసప్రస్తావము [illegible]చుండెను.

అతండు గుఱ్ఱ మెట్లు నడిపింప నాయువతియు నట్లు నడిపించును. విచిత్ర గమనంబులఁ దమతమ తురంగారోహణపాటవ మొండొరుల కెఱింగించుచుఁ గ్రమంబున నం బోయి నాఁటిసాయంకాలమున నా పుళిందపురిఁ జేరిరి.

పుత్రికచే విజయపాలుని చారిత్రము విని కిరాతపతి యతిసంతోషముతో నతని నతిథిసత్కారములు గావించి యెక్కుడుగా గౌరవించెను. మఱియు గజదంత వినిర్మిత ద్వార కవాటయుక్తంబై, విచిత్రమృదుమృగచర్మ నిర్మిత సమచ్ఛాదనంబై, మృగమదామోదమేదురంబై యొప్పు నొకమందిరం బతనికి విడిదిగా నిచ్చి యందుఁ

ప్రవేశపెట్టెను. అతం డంతఃప్రవేశించి తదీయ రామణీయకమున కచ్చెరువందుచు [illegible] కిరాతపతి యైశ్వర్యము మహారాజు మించియున్నది. వీని మాటలయందు వనేచరత్వ మేమియు గనంబడదు. శుద్ధ శ్రోత్రియుండువలె, మహావిద్వాంసుఁడువలె సంభాషించుచున్నాఁడు. వీని చరిత్ర మెట్టిదో తెలిసికొనవలసియున్నదని యాలో చింపుచుండ నాపల్లిపతి యతని నికటమునకరుదెంచుటయు సముచిత సత్కారములు గావింప రాజపాలుం డిట్లనియె.

కిరాతేంద్రా! నాకు నిన్నుఁ జూచినది గోలెఁ గడుసంతసము విస్మయము గలుగుచున్నది. మృగప్రాయులగు వనచరులయందుఁ బెద్దపులులకువోలెఁ బౌరుష ముండిన నుండవచ్చును. కాని యిట్టి వినయసంపత్తి, విద్యాగౌరవము, సంభాషణ చాతుర్యము మొదలగు నుత్తమగుణంబులు మీకెట్లు కలిగినవియో తలంప విచిత్రమగా నున్నది. నేను రాజ్యభ్రష్టుండనై యడవుల పాల్పడి మతిచెడి తిరుగుచుండ భగవంతుఁడు నీ పుత్రికారూపంబున వచ్చి నీయంత జూపించె. నీ వాపద్బంధుండవై నన్ను మన్నింపుచుంటివి. ఇట్టి సుగుణసంపత్తిగల నీ చరిత్రము వినఁ దాతుండనై యెఱింగించి శ్రోత్రానందము నాపాదింపుము. మీయందు వనచర ధర్మములేమియుఁ గనంబడవు.

అని యడిగిన నన్నిషాదాధిపతి సాదరముగా నిట్లనియె. మహారాజా! నాయుదంత మింతవఱకు గోప్యముగానే యుంచితిని. నిన్నుఁ జూచఁ జెప్పవలయునని బుద్ధిపుట్టుచున్నది. యాకర్ణింపుము.

చంద్రవర్మ కథ

నేను దక్షిణదేశమున మధురాపురంబున క్షీరస్వామి యను బ్రాహ్మణునకుఁ బుత్రుఁడనై పుట్టితిని. నాపేరు చంద్రవర్మ యండ్రు. మాతండ్రి నన్ను యుక్తకాలంబున నుపనీతుం జేసి బ్రాహ్మణ కులోచితములైన విద్యలం గఱపుచుండెను. నాకుఁ గులవిద్యలకన్న విలువిద్యయం దభినివేశ మెక్కుడుగాఁ గలిగెనది. మల్లయుద్ధములో నన్ను మించువాఁడు లేకపోయెను. గుఱ్ఱపుపందెములలో నేను మొదటివాఁడనై పతకములు సంపాదించుకొంటి. నా వృత్తాంతము విని పాండ్యమహారాజు నన్నుఁ బిలిపించి నెలకు నూరుమాడలు వేతనమిచ్చి తన కొలువు సేయించుకొనుచుండెను. నేను యౌవనమున మిక్కిలి రూపవంతుఁడనని చెప్పుట స్వాతిశయోక్తిగా నుండును.

మా సంస్థానమున కెక్కడనుండియో భీమునివంటి మల్లుఁ డొకఁడు వచ్చి [illegible] గంధపెండేర మిమ్మని కోరెను. [illegible] కియ్యకొనక నన్ను వానితోఁ బోరుటకు నియమించెను. మామల్లయుద్ధము నగరిలో నుద్దాంత ప్రాంతోద్యాన వనంబున జరిగెనది. నేను వాని నవలీల

నెత్తివేసి వాని విరుపములన్నియు లాగికొని యంపివేసితివి అప్పుడు రాజు నన్నుఁ బెద్దగా గౌరవించి వస్త్రముల పతక మొకండు నాకు గానుక నిచ్చెను.

ఆ రాజునకు వసంతమాలయను కూఁతురు గలదు. ఆ చిన్నది యంతః పురమునుండి మా మల్లయుద్ధ మంతయుం జూచినది. పుష్పనారాచుని బారింబడిన బెండముతో మరునాఁ డొకయుత్తరము వ్రాసి పరిచారిక చేతికిచ్చి యనిపినది. అందు——

అభినవప్రద్యుమ్నా! కందర్పుండు సౌందర్యంబున నిన్నుఁ బోలనేమో కాని నిర్వక్రవిక్రమంబున నీకు సాటిరాడు. మొన్నటి మల్లయుద్ధంబున నీరూపము నీపరాక్రమము చూచితిని. అప్పటినుండియు నాడెందము నీయందు లగ్నమయినది. నీవే నాకు భర్తవు. నాకోరిక దెలిపినను నన్ను మా తలిదండ్రులు నీకిచ్చుట నంగీకరింపరు. ఎల్లుండి యర్ధరాత్రంబున నీవు నగరాంతమున నున్న కాళికాలయము దాపున దాపున నుండవలయు. అశ్వంబెక్కి నేనచటికి వచ్చెదను. కలసి విదేశమేగి సుఖింతముగాక! అందులకు నీ వంగీకరింపవేని రజ్జుపాషాణవిషాదులచే మేను విడచుదాన.

ఇట్లు మీ పాదసేవకురాలు.
వసంతమాల.

ఆ పత్రికఁజదివికొని నేనొక్కింతసేపు స్త్రీ సాహసమును గురించి వితర్కించుచు యౌవనమదావేశంబున నది నిషేధమని తలంపక యంగీకారసూచనముగాఁ బ్రత్యుత్తరము వ్రాసి యంపితిని. ఇంతకును భవితవ్యత యిట్లుండ నెవ్వరు దప్పింపగలరు? నేనును దలిదండ్రులకుఁ దెలియకుండ వస్తువాహనముల సవరించుకొని నాఁటి యర్ధరాత్రమున కాయమ్మవారి గుడియొద్ద గుఱ్ఱమెక్కి పోయి యాయింతికొఱకు నరయుచుంటిని. అంతలో నాకాంతారత్నంబు నీలపటావకుంఠనముతో నశ్వారూఢయై నేనున్న తావునకు వచ్చినది. గుఱ్ఱముడెక్కల చప్పుడు విని నే[illegible] దాపునను [illegible] గుఱ్ఱమును బోనిచ్చితిని.

ఆమె యేదియో గీటినంత నొక ప్రథ తటస్క్రిన [illegible] గున నా మొగము జూచి యాచికోరనయన సంతసము[illegible] [illegible] మును ముందు నడిపింపుఁడని పలికినది. అప్పుడు నేనొక [illegible] బోనిచ్చుటయు న్నావిన్క్రి నన్నుఁ [illegible] నడిపించుచుంటిని. [illegible] నే నెఱిగిన దగుట [illegible] నడిపించితిని. [illegible] నాలవయు నంత[illegible] నడిపించుచుంటిని.

[illegible]

[illegible] వచ్చు నంతలో [illegible] సిలువంబడి యొక్కఁడకో

రమ్మనమని సూచించినది. దానిసంజ్ఞ గ్రహించి నేను దానివెంటఁ గొంచెము దూరము పోయితిని.

అందొక లతాకుడుంగములో ప్రతతిలోనమున్నచే జుట్టుకొనఁబడియున్న యాఁడుకోఁతిని నాకు జూపినది. నే నాసన్న గ్రహించి తటాలునఁ బోయి కటారికొస నా లతాపాశంబులం గోసి యావానరిని విడిపించితిని. అప్పుడు మగకోఁతి యాఁడుకోఁతిని నాపాదములఁబడవేసి నన్నుఁ గదలనీయక యప్రాంతమున నెక్కడికోపోయి గడియలో నొక ఫలముఁ దీసికొని వచ్చి నాకర్పించినది.

దాని కృతజ్ఞత్వమునకు మేము మిక్కిలి యచ్చెరువందుచు నాఫల మిద్దఱము భుజించితిమి. క్షుత్పిపాసలు శమించినవి. అధ్వాఘలబాధ తొలఁగినది. ప్రహర్షముతో నెండియు గుల్మము లెక్కి యుత్తరాభిముఖముగా నరిగితిమి. తెలుపిదేశము లఁ [illegible] నా భూపాలుఁడు వెదకి పట్టికొని శిక్షించునని భయముతో నరణ్యమార్గమునే పోయి పోయి కొంతకాలమునకు కిరాంతారము చేరితిమి.

అందొక [illegible] భిల్లపతి [illegible] తప్పించుకొని పారిపోవుచుండ నే నడ్డము [illegible] దానిం [illegible]. అక్కిరాతపతి మదీయశౌర్య లాఘవమున కచ్చెరువందుచు సగౌరవముగా నన్నుఁ దన పల్లెకుం దీసికొనిపోయి సేనాధిపతిగాఁ జేసికొని తనయొద్ద నుంచుకొనియెను. నే నయ్యుండునపుడనతో గంధర్వ క్రీడల నానందించుచు భిల్లపతి [illegible] సకల విశ్వాసముతోఁ [illegible] గొలువఁ జేసితిని. అతండు నృగవాక్యవధి తంత్రములు మంత్రములు [illegible] నాకుఁ [illegible]. ఆ నిషాదాధిపతి యపుత్రకుఁ డగుటఁ జివరకు మరణకాలమున నన్నే భిల్లరాజ్యమునకుఁ బట్టభద్రుంజేసి స్వర్గమునకు నిర్గమించెను.

నాకు మూఁడువేల సంవత్సరముల వయస్సున్నది. తత్ఫలభక్షణంబునం జేసి యింతకాలము బ్రతుకఁ గంటిమి. మాకు పెక్కురుకొమాళ్ళు పుట్టిరి. కాని విశ్వాస ఘాతుక పాతకంబునం జేసి వంశము నిలిచినదికాదు. చివరకు మేమిద్దరమే మిగిలితిమి. ఈ వసంతమాస [illegible] నేను [illegible] దటవికి వెడలఁబోయి గ్రామమునుండి మదమెక్కి యొక యేనుఁగు యడవులలో సంచరించుచున్నదని విని దాని నిమిత్తము కొండలోయలన్నియు వెదకించితిని.

చివరకొక కోనలోఁ దిరుగుచున్న యమ్మాతంగమును గనుఁగొంటిమి. దానిమీఁద నంబారీ యున్నది. అందొక తొట్టెలోఁ బండుకొని యీ బాల తిత్తిలోని పాలు గ్రోలుచుండెను. వశ్యతంత్రములచే నా యేనుఁగును బట్టుకొని కట్టించి యంబారీ [illegible] ముద్దుపెట్టుకొనుచు నింటికిం గొనిపోయి నా భార్య కిచ్చితిని [illegible] ముంగుదేమి? [illegible] నా భార్య [illegible] నాయొద్ద [illegible]. ప్రేమంబున నా బాలికను సం[illegible]

సాహిత్యము ధనుర్విద్య అశ్వగజారోహణ నైపుణ్యములోనగు విద్యలన్నియు మేమే నేర్పుచుంటిమి.

దానినిఁ దల్లి పులిందిని యనియు నేను కలభ యనియు పిలుచుచుంటిమి. ఆ బాల తలిదండ్రులము మేమే యని తలంచుచు కాని యెక్కడనుండియో వచ్చితినని యెఱుంగదు. ఎవ్వరును దానికీకథఁ జెప్పలేదు. మేము పుట్టిన బిడ్డకంటె నెక్కువ ప్రేమతో పెంచుచున్నారము. మఱియొక రహస్యము. వినుము ఈ శిశువును మా యింటికిఁ దెచ్చిన కొన్ని నెలలకు మహారాష్ట్రాధిపతియగు శ్రీమంతుని దూతలు కొందఱు మా యడవికి వచ్చి యందవాలీతోనున్న యేనుఁగ యొకటి పారిపోయి వచ్చినది. ఈకాన నెందైనఁ గనంబడలేదుగదా అని యడిగిరి. వారివలన నా గజవృత్తాంతము దెలిసికొంటిని. ఈ బాల శ్రీమంతుని మనుమరాలు. దీని జన్మదినోత్సవమునఁ దల్లితోఁగూడ నీబాల నేనుఁగ నెక్కించి యూరేగింపుచుండిరఁట.

నడుమ మద మెక్కి యా యేనుఁగు మావటీనిం జంపి మీఁదనున్న రాజపుత్రిరం బరిమార్చి పెచ్చుపెరిగి యెవ్వరికిం దొరకక కాలికొలఁది పారి పారి క్రమంబున మహారణ్యంబులం బడినది. "ఆయుర్మర్మాణి రక్షతి" అను నార్యోక్తి ననుసరించి యా బాలిక కాయక్లేశముంతఁబట్టి యెట్లో బ్రతికి మాకు దొరికినది. మా బాల కిరాత పుత్రికకాదు. మహారాజ వంశప్రసూత. రాజదూతలకు నిజము జెప్పినఁ దీసికొని పోవుదురను భయంబున మా కేదియుఁ గనంబడలేదని బొంకి పంపితిని. మహారాజా! ఇంతవరకు నీ రహస్యము లెవ్వరికిం జెప్పక గుట్టుగా నుంచితిని. మిమ్మిప్పటికి జరాభారము పీడింపుచున్నది. కొలఁదికాలములో దేహములు విడుతము. నీవు సమర్థుండవని నీకుఁ దెలియఁ జేసితిని. సత్కుల ప్రసూతయగు మాకలభను నీవు భార్యగా స్వీకరించి యీ రాజ్యము పాలింపుము. భిల్ల సేనలం గూర్చుకొని మీ రాజ్య మాక్రమించుకొనుము. ఇదియే మదీయ వృత్తాంతమని యెఱింగించిన విని విజయపాలుం డపార విస్మయపారావార వీచికలఁ దేలియాడుచు నతండు చెప్పినయట్లు చేయుట కంగీకరించెను.

శుభముహూర్తంబునఁ జంద్రవర్మ భిల్ల రాజ్యముతో గూడఁ విజయపాలునకు గలభ నిచ్చి వివాహము గావించెను. మఱియు దా నెఱింగిన మంత్ర తంత్రములన్ని నల్లునకిం జెప్పెను. మఱికొంత కాలమున కా దంపతులు నాక మలంకరించిరి.

విజయపాలుండు భిల్లపతియై దుందుభియని పేరుపెట్టుకొని భార్యతోఁగూడ ననంగకేళీలనుండై సంసారసుఖం బనుభవింపుచుండెను. నానావిధ పశుపక్షి మృగంబులం బట్టితెచ్చి యాట పాటలు నేర్పి మహారాజుల కమ్ముచుఁ జాల ధనము సంపాదించెను. సుమతిం బరిభవించిన కృతఘ్నత్వ దోషంబునంజేసి యతని పెన్నఁడును భిల్ల సేనలం గూర్చుకొని జయపుర రాజ్యంబు సంపాదింపవలయునను బుద్ధిపుట్టినది

కాదు. అమ్మహారాజున కొక కుమారుఁడును కూఁతురుం బుట్టిరి. సుఖంబుననున్న వారు. కథ కంచికిబోయె నేనింటికి వచ్చితిని.

అని యా పతంగ మా కథాశేష మెఱింగించినది. కల్పలత ఆ వృత్తాంత మంతయును విని యద్భుతా విష్టమతియై యోహోహో! ఈ విహంగమంబులు చరిత్ర విషయంబులఁ సఫలఁగా జెప్పుచున్నవి. రాచచిలుక యెంత దెలిసినదో! కిరాతకుల మన్న చోట నటుపెట్టినది. దుందుభియే విజయపాలుఁడట. ఎంత వింత! ఎంత చోద్యము! రాజ నందనుఁడు రాజసిద్ధుఁడు. కానిచో నీ సౌందర్యము, యీ చాతుర్యము, ఈ పరాక్రమ మెట్లు కలిగెడిని ఇప్పటికి నామదిం గల కళంకము వాసినది. ప్రత్యక్షముగా మా తండ్రితోఁ జెప్పి వీనిం బెండ్లియాడవచ్చును. నా నోము లిప్పటికి ఫలించినవి నా పూనిక నెరవేరఁగలదు. అని తలంచుచు సంతోషాతిశయమునం జేసి యొక్కింతసేపు వివశయై పండుకొన్నది.

183 వ మజిలీ.

జయంతుని కథ

అమ్మా! పండుకొంటివేల? భిల్లపల్లెనుండి కిరాతస్త్రీ యొక్కతె పంజరముతో నొక విహంగమును దీసికొనివచ్చి ద్వారమున వేచియున్నది. ఆ పక్షి మన శారదవలె నున్నది లోపలికిఁ దీసికొని రానా? అని రాగవతి యడుగుటయు నులికిపడి లేచి యా కలికి పక్షులం దెచ్చువారి నాకంట పెట్టవలదని యిదివరకఁ జెప్పియుండ లేదా! వేగముపోయి తీసుకొనిరమ్మని యాజ్ఞాపించినది. రాగవతిపోయి దానితోనున్న వృద్ధకిరాతు నందుండమని పంజరముతోఁగూడ నా చేడియను లోపలికిం దీసికొనిపోయినది

కల్పలత యాకిరాతవధూటిం జూచి యుచ్చైరుపందుచు సుందరీ! నీవెందలి దానవు? ఈ శకుంతమ నెక్కడ పట్టితివి? ఎంతవెల కిచ్చెదవు? అని యడుగుటయు నది తల్లీ! దీని నే నమ్ముటకుఁ దెచ్చినదానను గాను, మా యేలిక దుందుభి పంపఁగా వచ్చితిని. దీని జోడుపక్షి మీ యొద్దనున్నదఁట. ఆ జోడు విడఁదీయుటచే నా పాతకంబునఁ దనకొడుకుతోఁ గూఁతుఁతో వియోగము కలిగినదనియు నాపదలు తటస్థించినవనియుఁ దలపోసి దీని మీ కిచ్చి యా పక్షితో గలుపుమని నన్నం పెను. ఇది మట్టిసట్టు ప్రతిక్రియాని యిప్పింపుఁడు. అని చెప్పిన త ముప్పిరిగొను సంతసముతో నేమేమీ! ఈ ఖగము మా శారద భర్తయా? యోహో! నేడెంత సుదినము. అదఁటోయిన తీర్థ మెదురువచ్చినట్లు దీనికొఱకు నేను బ్రయత్నించుచుండ నిందే తెచ్చితివా? సంతోషము. అని దాని నభినయించుచు నా పంజరముతో నా పత్రరథమును తీసుకొని ముచ్చటించుచు నిట్లనియె.

ఓసీ! మీ యేలిక దుందుభి క్షేమముగా నుండెనా? కొడుకు, కూఁతురు నెందుఁబోయిరి? ఇప్పుడాయన యేమిచేయుచున్నాఁడు అని యడిగిన నచ్చిలుక యిట్లనియె. తల్లీ! అయన అడవినుండి మొన్ననే వచ్చిరి. కొడుకు నెవ్వరో కట్టిపెట్టిరఁట. వానిపైఁ గత్తికట్టి మూఁకలతో బోవుచున్నారు. కూఁతురు జాడ తెలియలేదు. గుఱ్ఱములెక్కి పోవుచు నొకపెద్దబిల్లుని సహాయమిచ్చి నన్నిందుఁ బంపిరని చెప్పినది. దానికి నూత్నాంబరమాల్యానులేపనాదు లొసంగి సత్కరించుచు నీ వీదిన నుండుము. మీ దుందుభి కుమారుఁ డిందే యున్నాఁడు నీకు జూపింతుమని పలుకుచు భోజనాది సత్క్రియలు దీర్పఁ బరిచారికల నియమించి తానాచిలుకను పంజరమునుండి పైకిందీసి చేతిపై నెక్కించుకొని ముద్దాడుచు విహంగమ లలామా! నీ యంగనం జూడవచ్చితివా? పాపమిన్ని నాళ్ళీ వియోగమెట్లు సహించితివో కదా! నేఁడు మంచి లగ్నముగాదు. రేపే నీ పత్నితోఁ గూర్చెద నీలోపల నాకు వింతకథఁ జెప్పుము నీ భార్య కొంతకథఁ జెప్పి తరువాయికథ నీవు చెప్పునని చెప్పినది. తత్కథాశేషము వినుటకుఁ జాల నుత్సాహముగా నున్నది. మంచి గానమువలె వీనులకుఁ గలుగఁ జేయుమని యడిగిన నచ్చిలుకయుఁ మధురస్వరంబున దల్లీ! మూఁడు దినములు కథలువచ్చును. నా భార్య నీకే కథచెప్పెనో తెలుపుము. ఎఱింగించెదనని పలికిన రాజపుత్రిక యిట్లనియె.

దేవలోకములో నప్సర లొకప్పుడు శృంగార కళారహస్య నేర్పరతనంబున నలకూబరుఁ డధికుండని కొందఱు జయంతుఁ డధికుండని కొందఱు వాదించి తగవులాడి కల్పవృక్షకోటరమున వసించు పారావత దంపతుల మధ్యవర్తులుఁగా గోరికొనిరి. దాని నడిగిన మూఁడు మాసములు గడువుకోరెను ఇంతవఱకు వింటిమి. తదనంతర వృత్తాంత మెఱింగింపుమని యడుగుటయు నవ్విహంగమం బోహో! ఆ కథయా? వినుము.

శ్లో. పరిమళభృతో వాతా శాఖా నవాంకుర కోటయః
మధురవిరుతోత్కంఠా వాచః ప్రియాః పికపక్షిణాం
విరళ విరళస్వేదోద్గారా వధూవదనేందవః
ప్రసరతి మధౌ ధాత్ర్యాం జాతో న కస్య గుణోదయః.

మలయ మారుతంబులు పరిమళమిళితంబులై శాఖోపశాఖలు నూత్నపల్లవాంకుర శోభితములై వధూవదనంబులు విరళశ్రమజలబిందు సుందరంబులై పికవధూ కంఠంబులు మధురస్వరోపేతములై యొప్పుచుండ సకలజగదానందకందళంబగు నొక వసంతకాలంబున నలకూబరుండు రంభాసహితుండై నందన వనంబున కరుదెంచి యందందు విహరించుచు నొకలతామండపంబున వసంతశ్రీ కాపరతంత్రుండై నర్మలాపంబు లాడుచు శృంగారలీలా వైదగ్ధ్యంబు వెల్లడింపఁగ —

సీ. వలిదీ సిదగు వామగండమం దలనారె
లలితారుణ ప్రవాళ మణిరుచులు
తరుణి నీదగుపయోధర మందుఁ గడువింత
గనుపించె ఇంద్రాభకము లుకొన్ని
బల [illegible] నీదగు గళమునం బొలుపొందు
మణిమాల యొక్కెడి మందసంబు
[illegible]లంబునం నిండుమాల గానెడు దీని
తెరవ యొక్కెడినుంచి తెచ్చికొంటి.

గీ. మగువ నీసద ముఖమునందగు మయూర
పదక మేరీతివచ్చెఁ జెప్పఁగదెనాకుఁ
[illegible] గూఢ వంచిది నిగూఢ
మా విభుమణి యంచు నర్మంబులాడి.

మిన్మథశాస్త్ర పాండిత్యంబు లేటపడఁ దత్తత్క్రియాకలా పానుపూర్వక ముగా నారంభంగలయుటయు సప్రారాతవసకుంతము లావిశేషంబులన్నియుఁ బరీక్షించి యందించుకయు స్ఖాలిత్యంబుగానక యతని నభినందించినవి.

మఱియొకప్పుడు జయంతుఁ డాయారామమునసే పృత్తాదియను నచ్చరతోఁ [illegible]ంచుటయు నాపక్షులందరి విశేషములన్నియు గ్రహించి స్ఖాలిత్యములఁ దెలిసి కొనినవి.

తరువాతఁ జెప్పిన గడువుదాటిన పిమ్మట నియమిత వాసరంబునను సుభయ పక్షముల యప్సరసలు నందనవనమునకువచ్చి విహంగ పుంగవులారా! మేము మీ చెప్పిన చొప్పున నడచెంచితిమి. పక్షపాత ముడిగి వారిద్దరకుంగల హెచ్చుకుంగుల నాకుఁజెప్పుఁడని యడిగిన నాపక్షులిట్లుపన్యసించినవి.

కాంతలారా! మాకుఁ బక్షపాతము సహజమేకాని యిందుఁ బక్షపాతము వహింపము. వినుండు. మే ముభయుల రతిచాతుర్యంబులు

శ్లో. రాగైకలింగ మధరేకిల గూఢకం స్యాం
దుచ్చూనకం దశన వాససి నాపుగండే
స్యాత్పీడనా తదధరోష్ఠ విశేషయోగ
స్తత్ప్రవాళమణికశ్యసనేన సార్ధం.

దంతాంకములలోఁ గొన్నిటి శాస్త్రపాఠంబునఁ దెలిసికొన వచ్చుంగాని ప్రవాళమ [illegible]యుసునది యభ్యాససాధ్యంబు. దానిఁ జయంతుండు వినియమముగా నుపయో గించెను మఱియు,

శ్లో. అంతర్ముఖోత్తర రదచ్ఛద నేత్రవర్జం
స్థానేషే చుంబనవిధిః కథితేషు యోజ్యాః.

ముఖమధ్యమున నుత్తరోష్టమున నేత్రములందు దంతాంకము లుంపఁగూడ దని నిషేధమునఁ గనంబడుచుండ నతం డాచోటులఁ గూడ రదనాంకములుంచెను. ఇంతియకాక యొకచోటనుంచు నంకములు వేరొకచోటఁ జూపుచు శాస్త్రము విడిచి యథేష్టముగాఁ గ్రీడావిన్యాసముఁ గావించెను. జయంతునికన్న నలకూబరుఁడే శృంగారకళావిదగ్ధుండని మాకుఁదోఁచినదని తీరుపు చెప్పినవి.

అప్పుడు రంభాపక్షమువారు జయ్ నలకూబరా ! యని పెద్ద యెలుంగున నుచ్చరింపుచు నృత్యములు సేసిరి.

అప్పుడు జయంతపక్షమువారు తెల్లఁబోయి విచారములతో నా పక్షుల నిందింపుచు దాము వారికీయవలసిన పణద్రవ్యమిచ్చివేసి మొగంబుల దైన్యంబుదోప నూత్నపరాభవంబునకు వగచుచు జయంతునొద్దకుఁబోయి సమస్కరింపుచు నిట్లు విన్న వించిరి.

మహేంద్రనందనా ! మే మీనడుమ నొక చిన్నతనమునఁజేసి యోడి పోయితిమి. మాకేకాక యయ్యవమానము మీకుఁగూడ సంక్రమించుచున్నది. పదునా రేడువాం డ్రొకచోటఁ జేరినఁ దగవులాడక మానరుగదా ! మన నందనవనములో నచ్చరలు గుమిగూడి ముచ్చటింపుచు శృంగారలీలా చాతుర్యంబున మీకంటె నలకూబ రుం డధికుండని పొగడిన మేమా మాటకు సమ్మతింపక మీరే యధికులని వాదించి పణము పెట్టితిమి. నారదవాక్యంబునఁజేసి నందనవనంబున నుండెడి పారావతశుకంబుల మధ్యవర్తులుగాఁ గోరుకొంటిమి. అవి మీ యుభయుల క్రీడావిశేషములఁ బరీక్షించిన వఁట. మీరు బాహ్యక్రీడలలో శాస్త్రమును వదలి యథేష్టముగా నడిచిరట. అందు మూలమున మీకుఁ గళావైదగ్ధ్యములేదని యా మూఢపక్షులు తీరుపుఁ జెప్పినవి. వింటిరా ? మేమోడినందులకు విచారములేదుగాని త్రిభువన ప్రభువగు మహేంద్రుని కుమారుండవు. నీవు కళామూఢుఁడవని చెప్పినందులకుఁ జింతగా నున్నది. నలకూబర పక్షమువారు గంతులువైచుచున్నారు. మన నందనవనంబునఁ జిరకాలమునుండి వసిం చిన పక్షులు విశ్వాస మించుకంతయుఁ బూనక ప్రతిపక్షులఁ గెలిపించినవి. వాని కావరమడంపలేరా ? యని యావృత్తాంతమంతయు నెఱింగించిరి.

అప్పు డతం డోహోహో ! మదీయకళావైదగ్ధ్య మెఱింగించుట కాపక్షులా కళాసమర్థములు ! పులుగుల మధ్యవర్తులుగాఁ గోరుట మీకు బుద్ధిలేదా ? బృహస్పతి యుండె శుక్రుండుండె మద్విద్యాపాటవము దెలిసికొన సమర్థుం డొకఁడెవండు ? యుక్తాయుక్త వివేకశూన్యములగు పక్షులమాట లెక్కసేయనేల ? పో పొండు. అని కసరిన విని యప్సరసహాయులు స్వామీ ? వాని పక్షులని సిరసింపరాదు. నారద వాక్యంబునం జేసి మేము వానినడిగితిమి. ఇప్పుడు మీరు మీపక్షము నిలువఁబెట్టక

యుపేక్షించితి పి . . యపఖ్యాతి స్థిరంబై యుండఁగ దు. ఈ వార్త దేవలోకము లోన్నయు వ్యాపింపియున్నది ఇప్పుడు మీరా పక్షులకడకువచ్చి మచ్చటించి యెట్లో యాతీరును మాపుజేయుచుకొనవలయునని గట్టి పట్టుపట్టిరి.

జయంతుఁ డాకింక విరాళించి కానిండు అయపండజము లేపాటి పాండిత్యము గలవి . . మంగారి. నన్నుఁ దప్పుపట్టుట కెట్టి సామర్థ్యమున్నదియో పరీక్షించెదం గాక మను పడుదు. దాని నాపుఁడని కోపోద్దీపిత మానసుఁడై యింద్రసూనుండు . . . నివసించుచున్న చెట్టుకడకుం బోయి నిలువంబడుటయు నచ్చర లుచ్చస్వరం బున . . కవి సంతములారా ! యిటురండు మహారాజకుమారుం డిదు వచ్చియున్న . . కేక పెట్టిరి.

అప్పులుగు లప్పులుకలు విని బెదరుగదుర గల్పతరుకోటరము నుండి వెచ్చెర నచ్చటికింజని జయంతునకి నమస్కరింపుదు దేవా ? సెలవేమి ? మీ దాసు లము. కంపరంపిన మే మేలిక పాదమూలమునకు రామా ; మీరిండే లరావలయునని యడిగిన నతండు కన్ను లెఱ్ఱజేయుచు మీరిందఁ బెద్దలై మాకుఁ దప్పులు దిద్దుచుండ మా యాజకు బద్ధులై వతురా ? కానిండు కుంకలు మీతగవరితన మేమియో చూచెదం గాక. నన్నుఁ గళామూఢుండని చెప్పితిరఁట యెట్లు ? నాతప్పెందుఁ బరీక్షించితిరి ? చెప్పుఁడని యడిగిన గడగడబాడుచు నా నీదణములు స్వామీ ! రక్షింపవలయును.

గీ. తప్పుఁ దగవరిగాఁ గోరి ధర్మ మడుగ
నొదిగి మోమాటమున వహించియున్న నిక్క
మెఱుఁగఁజెప్పక యొకపక్ష మెఱిఁగి పలుకు
నతండు నరకకుండ మందెడు నంద్రదుయుదులు.

దేవా ! పాపంబునకు వెఱచి మాకుఁ దోచిన ధర్మంబు చెప్పితిమి మాతప్పు మన్నింపుఁడు.

జయంతుడు — కుంకలారా ! మీరెఱింగిన ధర్మమేదియో చెప్పుఁడని యడుగుచుండ నక్కవినయములు చూపెద రేల ?

పక్షులు — మహారాజకుమారా ! మీకును సంభాషణమును శృంగారకళా వైదగ్ధ్యమందుఁ దారతమ్యం బెఱింగింపుమని యచ్చరలు మమ్ముఁ గోరిరి.

జయం — మీరు మహావిద్వాంసులని మిమ్ముఁ గోరినారు ; సరే మీరు నాయందుఁ జూచిన లోపమేది ?

పక్షు — దేవా ! మీ రచ్చరలకుఁ జూపిన మాకేపలుకును రాకున్నది. కారణము పరింపవలయును.

అప్పులు — దగనుచెప్పినట్లే యాసననగొని . . ! ఈతండెవ్వఁడో . . . త్రిలోకాధిపతియైన మహేంద్రుడునిజబ్బి ముందువెనుక విచారింపవలదా? ఇప్పు . . . యడిగెను. నువవులకు సమాధానము చెప్పుఁడు

వసు — మాకు నిజమని తోచిన ధర్మము చెప్పితిమి. తప్పేమి యున్నది ?

జయంతుఁడు — ఓహో ! మీ కథ నెంతతడవు నిలువఁబడియును ? నా మాట కుత్తరమిండు. లేకున్న మిమ్మిప్పుడే యిందుండి గెంటింతు.

వసు — దేవా ! మేము మీ యిద్దరి శృంగార కేళీవిలాసములను జూచితిమి.

జయం — ఏమీ ! దేవతామిథునములు గావించు క్రీడలు పొంచి చూచుచుందురా ? మీరిం దెవ్వరి యాజ్ఞానుసారము వసించితిరి ? మీరు చేసిన పని ధర్మమని యే శాస్త్రములోఁ జెప్పఁబడియున్నది ? తొల్లి రతిరహస్య దర్శకుండగు బార్వతి శపించినది యెఱుఁగుదురా ?

వసు — దేవా ! మేము కామ్యవృత్తిఁ దత్ప్రకారమునఁ జూచి యుండలేదు. తత్వవేత్తృత్వమునకై యరసితిమి. అదియునుంగాక మేము విజ్ఞాతులము.

జయం — ఇప్పుడు మేము విజ్ఞాతుల వలననే నీతులు వినవలసి వచ్చినది. కానిండు. ఆ తప్పు పిమ్మట విచారింతము గాక ! నా యందేమి లోపము జూచితిరి ?

వసు — దేవా ! వినుండు.

సూ. సంప్రయోగపరాధీనత్వాత్ స్త్రీపుంసయో రుపాయమపేక్షత ఇతి వాత్స్యాయన మహర్షియు.

శ్లో॥ రతిశాస్త్ర పరిజ్ఞాన విహీనాయే నరాధమాః
తేషాంరతి శ్వానవత్స్యాత్ నరతే స్సుఖమశ్నుతే
రతేః సుఖస్య జ్ఞానార్థం కామశాస్త్రం సమభ్యసేత్
జ్ఞాత్వాకర్మాణికుర్వీత తత్రానందోభవే ద్ధ్రువం
తన్న కుర్వంతియే మూఢాః నరాః పశవః స్మృతాః

శ్లో॥ జాతిస్వభావ గుణదేశ ధర్మచేష్టా
భావేంగితేషు వికలో రతితంత్రమూఢః
లజ్జాపిహిస్స్వలతి యౌవన మంగనానాం
కిం నారికేళ ఫలమాప్య కపిః కరోతి

అని యితర పండితులు ఉభయులకుఁ గూడ శాస్త్ర మావశ్యకముగాఁ దెలిసికొనవలసినదని చెప్పియున్నారు గదా ?

జయం — అట్లు వారు చెప్పుచున్నారు ?

వసు — దేవా ! మీరట్టి శాస్త్రము నతిక్రమించి యథేష్టగతిఁ బ్రవృత్తులరై నొప్పితిరి. ఫలితాంశము [illegible] సంభవించినది [illegible] మాకుఁ [illegible] వచ్చినది.

జయం — నే నెందుఁ దప్పితినో చెప్పుమని యడుగుచుండ నేమిమో ప్రేలెదరేల ?

పక్షు — చెపెద వినుండు

శ్లో॥ సతే మనసి తన్వంగి సఖి ప్రాగపివర్తతే
స్తనపక్తిం విశాలాక్షి యత్రైతే శిఖిపదాంకితం

దంతనఖాంకాదుల కాయస్థానంబులు శాస్త్రంబున నిరూపింపబడి యున్నవిగదా ! దాని నతిక్రమించి మీరు వర్తించితి రింతకన్న నేమి చెప్పఁగలము గన్నులారఁ జూచితిమి.

జయం కుంకలారా ! ఇదియా మీరు పెట్టినవంక చాలు చాలు. మీరెన్ని శాస్త్రములు జూచితిరి.

సూ. ప్రవృత్త రతిచక్రాణాం నస్థాన మస్థా
నంవా విద్యత ఇతి సువర్ణనాభః

అని యున్న సూత్రమును జదివిన నిట్లాక్షేపింపక పోవుదురే ! బుద్ధి మాలిన యచ్చరలు వచ్చి మిమ్మడిగిన నతనే మా క్షేమియుం దెలియవనక మహా పండితులవలె న్యూనాధిక్యవివక్ష దెలియం జేయుట మీది తప్పు నందనవనవాసము వలన నాలుగు శ్లోకము లెట్లో చదువఁ గలిగితిరి. అంత మాత్రముననే సర్వజ్ఞత్వము ప్రకటించుకొన వలయునా ? మీ యందు రెండు తప్పులు గనంబడుచున్నవి. పొంచి యుండి దంపతిక్రీడలఁ జూచుట యొకటి చెప్పఁగాఁ దెలియక తగవు చెప్పుట యొకటి యీ యపరాధ ద్వయమునకై మిమ్ము శపించుచుంటి మీరీ కల్పకోటర వాసమున కర్హులుకారు. పో. పొండు. పరకామప్రేక్షణంబునఁ జేసి చిరకాల వియోగమును వహింతురుగాక. అధర్మకథనంబున భూలోకకాంతారముల భ్రష్టులై సంచరింపుదురుగాక.

అని శపించిన విని యా పక్షులు రక్షింపుము రక్షింపుము మేము ఎఱింగి పక్షపాతము చెప్పలేదు. నారదమహర్షి మాటదలంచి యీ తగవరి తనములకుఁ బూని కొంటిమని యెంత బ్రతిమాలుకొనినను జయంతుని యలుక శిథిలికాదు. ఆ ప్రాంత పాదపము క్రిందఁ దపము జేయుచు నా సంవాదమంతయు నాలించుచున్న యొక సిద్ధుండు క్రుద్ధుండై యోరీ ! యింద్రపుత్రా ! మహైశ్వర్య గర్వంబునం జేసి నిర వద్య విద్యా పాత్రములగు పారావతపత్త్రముల నిష్కారణము దారుణ శాపపాత్ర ములఁ జేసితివే ? అప్పలుగులు పలుకులయం దేమి దోషమున్నది ? నీ వింద్ర నందనుండవని పక్షపాతము చెప్పవలసినదియా ! మీ యుర్వశి శిలాపై దుర్గములనుఁదొర [illegible] [illegible]ంపుమని యడిగినప్పుడు క్రీడారతాసక్తుండవై నరయుట తప్పా ? తప్పం [illegible] [illegible] [illegible]ంచుచున్నది. వ్యాఘ్రుండవలె దయమాలి పక్షి హింసకుండ

వైతివి కావున నీవు పుడమిఁ గిరాతకుండవై యుదయింపఁగలవని జయంతుని శపించెను.

ఆ శాపాక్షరములు విని యచ్చరలెల్ల హా హా కారములు కావింపుచు నక్కటా ! ప్రణయ కలహములు ప్రళయ కలహములై ప్రభుపట్టి నా పాద పాలు సేసినవే ? అయ్యయ్యో ! ఇప్పుడేలు సేయఁదగినదని పరితపించుచుఁ గొందఱు సిద్ధునిఁ బ్రార్థించుచుండిరి కొందఱు మహేంద్రునొద్దకుఁ బోయి యార్తనాదములతో నా వృత్తాంత మెఱింగించిరి.

అప్పు డాఖండలుండు గుండెలు బాదుకొనుచుఁ బాదచారియై నందనవనంబున కరిగి తలవాల్చికొని చింతాక్రాంతస్వాంతుండైయున్న జయంతకుమారుం గాంచి పట్టీ ! ఆ పిట్టలకోలి కేమిటికి పోయితివి? అసువాంఛిత తగవునకుఁ బూచికొని రానేల? శృంగార లీలలలోఁ బాండిత్యము లేకున్న వచ్చిన కొదువయేమి ? ధైర్యమా సాహసమా ! వితరణమా ! ఏదో బుద్ధిమాలిన పనులొనరింపుచునుని వానిం దిట్టనేల ? తప్పు చేసితివని పుత్రు నిందింపుచుఁ జేయిపట్టుకొని లాగికొనిపోయి యాసిద్ధు నడుగులం బడవైచి యిట్లనిరి.

సీ. మూఁడులోకములకు నేలికైతగు వాడు
ఘనతపంబునఁ గలిగిన సుతుండు
శచికన్నకడ్డ యాసక్తి దిక్పాలుర
చేతులఁ బెరిగిన చిన్న కుఱ్ఱ
బహురత్న కిరణ భాస్వత్సౌధవీధుల
విహరించు సుకుమార విగ్రహుండు
పారిజాతాది కల్పద్రుమోజ్జ్వల నంద
నారామమునఁ గ్రీడలాడు పట్టి

గీ. పుడమి నెట్లు కిరాతుఁడై పుట్టి ఘోర
కాననములందు మృగ ఘాతుకత్వకలన
జీవనము సేయువాఁడౌనో చెప్పుమయ్య
యఘన ? పూవులరాశిపై నగ్ని నిడుదె ?

వ. కరుణవహించి వీని నిటఁ గావుము సిద్ధవరేణ్యా ! నాదు పె
ద్దరికముఁ జూచియైనఁ గడుఁతప్పొనరించెనితండు నందనాం
తరముల నుండు పక్షులను ధాత్రిజనింపఁగఁ దిట్టెనే కృపన్
వరముని ! తప్పు వానికి శుభంబులు గ్రమ్మరఁ జెందునట్లుగాన్.

మీ శాపంబు గ్రమ్మరించి నాకు పుత్రదానంబు గావింపుమని వేడుకొనుటయు నా సిద్ధుండు మహేంద్రా ! నా శాపంబమోఘము. నీకొడుకు పుడమిఁ బుట్టక తప్పదు. మఱియు నిన్నుఁజూచి యా శాపంబునఁ గొన్ని మార్పులు గావింతు

వినుము. మహారాజవంశప్రసూతుండై కిరాతకులజుండని కొంతకాలము వాడుక వొంది యుండును. మహారణ్యమధ్యంబున వసించియు నీజయంతమునకన్న శోభావంతము లగు సౌధాంతరముల వెలుంగఁగలఁడు. స్వల్పకాలంబునఁ జెఱసాల నుండఁబడియు బాహుబలంబున ననన్యసామాన్యుఁడని ప్రఖ్యాతి వహింపఁగలఁడు. స్వర్గభ్రష్టుండయ్యె నను మాటయేకాని యింతకన్న నెక్కువ భోగముల ననుభవింపఁగలఁడు. దివ్యకాంతా వియోగంబు వహించెనను మాటయేకాని యింతకన్న మిక్కిలి చక్కఁదనముగల రాజపుత్రికలం గూడఁ గలఁడు. మఱియు నీఖగంబులు వియోగకాలంబున వీనికి వినోదములు గలుగఁజేయుచుండును. వీని సంయోగకాలమే యితని సుఖానుభవకాలము. అని వరంబొసంగి యా సిద్ధుండు మహేంద్రుని సంతోషపెట్టెను.

కథ కంచికిబోయెను, నే నింటికివచ్చితిని. ఇంతియే నాకు వచ్చునని యా పక్షి యెఱింగించినంత నాలించి యాయించుబోఁడి తత్పూర్వోత్తర సందర్భము లన్నియు హృదయంబున ననువదించుకొని విస్మయ సంతోష పరాధీనమానసయై యోహో! ఈ శకుంతములు వింతల వెవింతలు దెలిపినవి. యేమి! నా భాగ్యము! తరువాయి కథావృత్తాంతము చెప్పకయే స్ఫురింపుచున్నది. ఆ పారావత శకుంతములే యీ పక్షులు. ఆ జయంతుఁడే రాజవాహనుఁడు. అని యాలోచించుచు సంతోషాతిశయంబున నాట్యముజేయఁ దొడంగినది.

రాజవాహనుండు కిరాతకుమారుండు కాఁడు. రాజపుత్రుఁడని యెఱింగినప్పుడు వివశయైపోయిన జవరాలు జయంతుని యవతారమని వినినప్పుడెట్టి ప్రహర్షము వహించునో యూహించుకొనవలసినది.

అంతలో రాగవతివచ్చి అమ్మా! అదేమి? వెఱ్ఱిదానివలెనట్లు చిందులు ద్రొక్కుచుంటివేల! రాజవాహనుఁడు ఈపక్షిం దెచ్చిన పుళిందవృద్ధునితో మాట్లాడి తన యింటియొద్ద వార్తలువిని జయపురంబున కరుగఁ దొందరపడుచున్నాఁడు. నీతోఁ జెప్పుమని నన్ను పంపెనని చెప్పినది. అదిపోయి యాతని వెంటఁబెట్టుకొని వచ్చినది.

కల్పలత యతని నుచితాసనాసీనుం గావించి మహారాజకుమారా! మీయింటి వార్త లేమివింటిరి? ఎఱింగింపు డనుటయు నతండు మాతండ్రి మద్వియోగమునకు వగచుచుఁ బులుగుజంటవిడఁ దీసినందులకై తనకీ యఘమంటినదని నిశ్చయించి మా విహంగమంబు నీకడకంపిరటకాదా? మీ యభీష్టమే నెరవేరినదిగదా. అది యట్లుండె నేను మధువర్మచేఁ జెరపెట్టఁబడితినని విని యాగ్రహగ్రస్తచేతస్కుండై శబరసేనలం గూర్చుకొని జయపురంబు ముట్టడింపనరుగుచున్నాఁడట. నేనుబోయి వారికి, దోడ్పడ వలయును. అనుజ్ఞ యిమ్ము. మా పతంగ మెందున్నదియో చూపుము. ముద్దుపెట్టుకొని పోయెదనని పలికిన విని రాజపుత్రి యిట్లనియె.

మనోహరా! మీ పెంపుడుఖగమును భార్యతోఁగూర్చక యెట్లుపోయెదరు?

అందులకు నేఁడు మంచిదైనదికాదు. రేపు సుముహూర్తముంచితిమి ఆ కథము జూచిపోవుదురుగాక. మీరరుగకున్న సున్నవారు వైరులఁ బరిమార్పఁజాలరా? మీ తండ్రిగారి పరాక్రమము సామాన్యముగాదు. మీరిందువచ్చినందులకు సత్కార మైనఁ జేయలేదు ఈ రెండుదినంబులు వసించిపోవుదురుగాక అని శృంగార లీలా విలాసములు ప్రకటించుచుఁ బ్రార్థించుటయు నతం డేమాటయు బలుకనేరక యూర కుండెను.

అని యెఱింగించి యవ్వలికథ దరువాతి మజిలీయందుఁ జెప్పందొడంగెను.

185 వ మజిలీ.

రాగవతి —— అమ్మా! నీవింత యాలసించితి వేల? యెక్కడికిఁ బోయి తివి.

అశోకవతి —— పుత్రీ! నే నిప్పుడు బయలు వెడలితినో రాని యేకార్యము కొనసాగినది కాదు. వినుము. ఆదిత్య వర్మయును మంత్రికుమారుని సహాయమున దొలుత దుందుభియొద్దకుఁ బోయితిని. అంతేప్పటుఁ గనంబడలేదు. వాని చెల్లెలు శ్రమణి దానిలో రామచిలుక యొద్ద కసనము లపుసచుండఁ గనంబడినది ... మంథరము గలసి జయపురంబున కలిగితిమి. అంతకు ముందే రాజవాహనుఁడు కారాగారమునుండి పాఱిపోయెనఁట. శ్రమణి పురుషవేషము వైచికొని సప్పుడు అచ్చముగా రాజవాహ నునివలె నుండెను. గుఱ్ఱమెక్కి వీధి నరుగుచుండ నామె రాజవాహనుఁడని రాజభటు లాటకంపరచి పట్టుకొనఁబోయిరి వారితో యుద్ధము జేసినది. ఆదిత్యవర్మయు, శ్రమణిని వరించి వెనువెంట వచ్చిన సునందుఁడను రాజపుత్రుఁడును ఆమెకుఁ దోడు పడి రాజభటుల నెల్లఁ గాందిశీకుల గావించిరి.

అప్పుడు పట్టణ మంతయు నల్లకల్లోలమై శత్రువులు ముట్టడించిరని భయ పడుచు నలుదెసలకుఁ బారఁ దొడంగెను. మధువర్మయు మంత్రులును అసంఖ్యా కములైన తమ సైన్యముల నానగరము జేర్చియుంచిన కతంబున నేల యీనినట్లు రాజ భటులు నగరమంతయు వ్యాపించి మనవారితో ఘోరముగఁ బోరుగావింపుచుండిరి. కోటాన కోటులుగానుండు రాజభటులనెల్ల సాగరమును మంథరమువలె నీ మువ్వురు సంక్షోభము నొంద జేసిరి. ఆదిత్యవర్మకును సునందునకును వాహనములులేవు తగిన యాయుధ ములు లేవు. శ్రమణి మాత్రమే యశ్వారూఢయై పోరుచుండెను. మూఁడుదినము లేక రీతి సాంపరాయము జరిగినది. శత్రుబాహుళ్యము వలన నిలువఁజాలక యాదిత్యవర్మ యెట్లో తప్పించుకొని దాటిపోయెను. శ్రమణియు నలసి యే మూలకో పాఱిపోయిన దని విన్నాను సునందుఁడు శత్రువులచేఁ బట్టువడియె. ఇంతవట్టు చూచి యిందుంటిన నన్నుఁగూడఁ బట్టికొందురని భయపడి పుత్రుండునను మఱియొక వర్తమానము బంపి నేనిందు వచ్చితిని. శత్రువుల బలాబలములఁ దెలిసికొనకుండ నా యూరుపోవుటతప్పు

ఇప్పుడు పోవవదని యాదిత్యవర్మ జెప్పుచునే యున్నవాఁడు రాజవాహనుఁ డెందు బోయెనో తెలియదు. ఇప్పుడు మన రాజుగారితోఁ జెప్పి కొన్ని సేనల నందుఁ బంప వలయునని తలంచి వచ్చితిని. రాజపుత్రిక యెట్లున్నది ? నన్ను గుఱించి యేమను చున్నది. చెప్పుమని యడిగిన నవ్వుచు రాగవతి యిట్లనియె.

అమ్మా ! ఆమె పని యానెక్కి నది. నిత్యమునిన్నుస్మరించుచునేయున్నది. వినుము రాజవాహనుఁడా చెఱసాలనుండి తప్పించుకొని వెదకికొనుచుఁ దిన్నఁగా మన యింటికి వచ్చి నిన్నుఁ బిలిచెను. నేను బోయి లేదని చెప్పి యతని కథ విని యంతఃపురమునకుఁ దీసికొనిపోయితిని. రాజపుత్రిక వానిం జూచి మోహవివశయై సిగ్గు వదలినది. గౌరవము మరచినది. కులపెంపాటి విడిచినది. సఖులనెల్ల దూరముగా బోఁ బనిచినది. నన్ను మాత్రమే చెంతచెంతలకు రానిచ్చుచు బనులఁ దెలుపుచున్నది. ఆ పులిందుడు రెండవ పిట్టనుగూడ నిక్కడికి బంపివేసెను. దాని వలన గొన్ని కథల వినినది. వానికి లోపలి యుద్యానవనము నందలి కేళీసౌధంబున బస యిచ్చినది. తండ్రి పరబసేనలతో జయపురము. మీఁదికి దండెత్తి పోయెనని తానందు బోవుటకు నాముఖముగా నడిగిన నంగీకరింపక మొన్నరాత్రి వాని దనవశము జేసికొన్నది. నన్ను మొగసాల గాచియుండుమని నియమించినది. అమ్మా ! నీతో నేమని చెప్పుదును. ఈ మూడు దినములు వారికొక గడియవలెనైన నెఱ్ఱలేదు.

చ. ఒకతరి పల్లకీనినద మొక్కతరి స్ఫురదు వేణునాదమిం
కొకపరి కిన్నరస్వరము లొప్పగ బాడుచు పెద్దుకాగదీ
పరముగ రాత్రియుం బగలు బాయక నీ సఖురాలు పుష్పసా
యక విహితక్రియానిరతయై యతనిం గరగించె బాణయై.

తత్కేళీలాలసుండై రాజవాహనుండు తనదేశము తనవారి దన్నుగూడ మరచియున్నవాఁడు. అమ్మా ! నీవు లేకున్నను నీవు తలంచిన కార్యము నెరవేరినది. నే నిప్పుడే యందుండి వచ్చితినని చెప్పిన విని యశోకవతి నెఱుగుపాటుతో నెట్లెట్లూ? రాజవాహను డిందు వచ్చి రాజపుత్రికం గలిసికొనియెనా? అతండు కిరాతకులజుండని సంశయింపక యా చేడియ వానిం గూడినదా ? మేలు మేలు. భేషు భేషు. వినదగిన మాట వింటినని సంతసించుచు నిప్పుడే యామె కడ్డాంతమునకు బోవలయునని తలంచినదిగాని రాగవతి వారించుచు నమ్మా ! ఈ రేయిగూడ వారువేడుకలంగూడుచు మనతో మాటాడరు నేడితో ద్విరాత్రదీక్ష పూర్తియగును. ఉదయమునం బోవుదమని చెడ్డు చెప్పి యప్పటి కాపినది.

నాఁటి వేకువ జామునే లేచి యశోకవతి రాగవతితో గూడ గల్పలత నివసనం బోయినది. ద్వారదేశంబున నిలువంబడి యాకర్ణింప గల్పలత భర్తతోఁ బరిహాస మాడుచు—

క. వనచరులై తగు మీకీ
మనసిజ మహనీయ శాస్త్రమర్మక్రియ లె
ట్లను వడియె ననుచు సఖి దం
తనఖాంకంబులను బ్రకటితము జేసి నగన్.

శా. సూనాస్త్రక్రియ లెట్టివో యెఱుగనేచోద్యంబునుంగాన మిం
తీ ! నీ చెంతకు రాకమున్న భవదం తేవాసినై సత్కళా
స్థానాస్థానవివేక కౌశల మనీషాప్రౌఢిమ న్నేర్చితి
న్గానంగారణమీవె యిందులకు గాంతారస్థు లింపొందగన్.

అని యతండు సమాధానము జెప్పుచుండెను.

క. తెల తెల వారె బలాలీ !
కిల కిల మిత్రితుల నర్మ కేళీలోల
స్థలదుకుల నాదకోనం
జెలులితరులు వినిని గేలిసేయరె తరుణీ :

అని పలుకుచు సకోశపతి తలుపు గొట్టుటయు తత్సంగ ధ్వని
తెలిసికొని కల్పలత యత్యంతోత్కంఠతో ——

సీ. తాంబూలరాగారుణంబోష్ఠమున బొల్పు
రదనాంకములు రతిప్రౌఢి దెలుప
ఫాలకంఠ కపోలభాగస్థ మణిబిందు
మాలలు పతికళామహిమ బొగడ
తెలసోగకన్నుల వెలయుకెంపు ప్రతిరాత్ర
జాగరణత్వ దీక్షను వచింప
నలిగిన మేని భూషల విలాసములంగ
పకిప రత్నక్రియా పటిమజాట

గీ. విడిన నెఱికురులు లోకచేత ముడిచికొనుచు
జిక్కువడినట్టి పేరుల జేర్చికొనుచు
ప్రిదురు కుచ్చెళలను సవరించుకొనుచు
దలుపుతీసె లతాంగి యువలకు వచ్చి.

ఎదుర సకోశపతింగాంచి కల్పలత దగ్గర గౌగలించుకొని సఖీ ! ఎన్ని
దినంబులకు గనంబడితివి ? ఎందెందు దిరిగితివి ? ఎప్పుడు వచ్చితివి ? రాజవాహ
నుని నేమిజేసితివని యడిగిన నవ్వుచు నా జవరాలు చాలు చాలు. నీ టక్కులు నే
నెఱుంగ ననుకొంటివా ? రాజవాహను డెందుండెనో నీ కపోలంబునం గల గంటుల
నడుగుము. నాల్గంటి! నిషాదకుల సంజాతుడని పరిహసించితివిగదా? ఎట్లంగీకరించితివి?

అని పరిహాస మాడుచుండ రెండుచేతులు జోడించి యిట్లనియె. ప్రియసఖీ! నీ వేమి యాక్షేపించినను నేను ప్రత్యుత్తర మీయను. నీ సంకల్పము భగవత్సంకల్పమైనది. అతని చరిత్రము విన్న నీవు మిక్కిలి వెఱగుపడుదువు. పక్షులు రెండును గలసికొనినవి. వాని యుదంత మంతయు నెఱింగించినవి. అని దానిచేయి పట్టుకొని యుద్యానవనములోనున్న గున్నమామిడిక్రిందనున్న రత్నవేదికయొద్దకు దీసికొనిపోయి యందు గూర్చుండబెట్టి పక్షులవలన దాను విన్న వృత్తాంతమంతయు నెఱుంగ జెప్పినది.

ఆ కథ విని యశోకవతి యోహోహో! ఏమి నీ యదృష్టము? భూలోక వనితా దుర్లభుండైన మనోహరుం బడసితివి. సాధు! సాధు! ఇక భూధవున కెఱింగింపవచ్చునని మెచ్చుకొనుచు మఱియు నిట్లనియె తరుణీ! మఱియొక్కటి వినుము. వీనివార లక్కడ జిక్కుపడి యున్నారు. జననీ ముఖంబుగా నీ సంబంధము మీ తండ్రి కెఱింగించి తగు బలంబుల సహాయ మిచ్చి వీని నిప్పుడె జయపురంబున కనుపవలయును. ఇతం డక్రమంబున శత్రువుల బరాభవింపగలవని యక్కడి కథలెల్ల దెల్పినది.

నీవే పోయి మా తల్లితో జెప్పి యా సంఘటనమంతయు గావింపుమని కల్పలత అశోకవతినే నియమించినది. అశోకవతి యప్పుడే రాజపత్నియొద్ద కరుగుటయు నామె అశోకవతితో నీవుగూడ [illegible]త్తుగ నిందు వచ్చుట మానివేసితివేమి? నీ సుందరా లట్లు పిట్టలం బెట్టుకొని ముచ్చటించుచు నెంత కాలము పెండ్లియాడకుండ గాలక్షేపము జేయును? పెండ్లిమాట యెప్పుడైన దలపెట్టునా? అని యడిగిన నశోకవతి అమ్మా! తగిన వరుని నిమిత్త మింతకాల ముపేక్ష జేసినది. పెండ్లియాడ కేమిచేయును? కారణము నీ యుపదేశమే కాబోలు తగినవరుడన నెట్టివాడు. స్వర్గము నుండి మహేంద్రుని కుమారుడు జయంతుడు దీనికొరకు వచ్చునాయేమి? ఉన్నవారిలో మంచివాని నేరుకొనవలయునని పలికిన విని యక్కలికి అమ్మా! నీవు సత్యవచనవు. అకారణముగా నీ నోటినుండి నిజము బయలువెడలినది. నీ వనినట్లు జయంతుడే యామెను వరింపవచ్చెను. అతనినే యామెను వరించినది. ఇక నిక్కము దాపనేల? గాంధర్వ విధానంబున వారు గలసికొనిరి.

అని యెఱింగించినంత నక్కాంతారత్నంబు ఏమంటివి? మఱలజెప్పుము. నీవన్న మాట పరిహాస కల్పితమా? సత్యమా? అని వెఱగుపాటుతో నడిగిన నిజమే యని యది సమాధానము జెప్పినది.

ఛీ. ఛీ. అపాత్రురాలవు. నీ సహవాసంబున నది చెడిపోవుచున్నది. [illegible] చెప్పుము. స్త్రీలకు బుద్ధిస్థైర్య ముండదు. ఉంకయుండి చివర [illegible] స్వీకరింతురు. వాడు నాయకుడాగ [illegible] యప్పా[illegible] [illegible]. నీకే తెలియగలదు. అని యామెతో [illegible]గా వాదించినది.

రాజపత్ని పెద్దవారలకు దెలియకుండ ఏ రీతి యపఖ్యాతి పనులం గావిం

తువా ? వద వద వా డెక్కడ నున్నవాఁడో చూపుమని కసరుచు నశోకవతితోఁ గూడ నాఁతు డంతఃపురమున కరిగినది.

అంతకుమున్న రాజవాహనుఁడు కల్పలత వలన జయపుర వృత్తాంత మంతయు వినియున్న కతంబున నందుఁబోవుటకై తొందరపడుచు వీర వేషము ధరించి పయనమగ నెదురుచూచుచుండ మీరొక్కరుఁ బోవలదు. చతురంగ బలంబులు సహాయ మిప్పింతు. సేనాధిపతులై యరుగుదని ప్రతిమాలుకొనుచుఁ గల్పలత నిలువఁ బెట్టినది.

అంతలో రాజపత్ని యక్కడకుఁ బోయి వానిం జూచినది. రెప్పపాటులేక వాని సోయగము విమర్శించినది. తదీయ తేజోవిశేషమున కాశ్చర్యమందుచు నశోకవతీ ! ఈతఁడే రాజకుమారుండు ? వీని నెక్కడ తెచ్చితివి ? అని యడిగిన నది అమ్మా ! యీతఁడు నిజముగా జయంతుడే అని యతని వృత్తాంతము సంక్షేపముగాఁ గొంత కొంత వివరించి యిప్పు డితఁ డొంటిగాఁ శత్రువులతోఁ బోర జయపురంబున కరుగుచుండ సహాయ మిప్పింతు నాగుమని నీ కూఁతురు పట్టుపట్టుచున్నది తరువాయి కృత్యము నీవే యాలోచింపుమని చెప్పినది.

ఆమె వెనుకటిమాటలన్నియు మరచినది. సరి సరి. అతం డొక్కఁడు బోవ నేల ? జేనితోఁ జెప్పి చతురంగబలముల సహాయ మిప్పించెద. సంబంధము గలియనే కలసినది. ఉండు మనుచు అని పలుకుచు నప్పుడే పతియొద్దకుఁబోయి యాయనతో రెండుగడియలు ముచ్చటించి యప్పుడే యతనిచేతఁ జతురంగబలముల ముహూర్త కాలములోఁ గోట ముంగిటకు రప్పించునట్లు సైన్యాధిపతి కాజ్ఞాపత్రిక యంపించినది.

ఆ వార్తఁ దెలుపుటకై యామె పుత్రిక యంతఃపురమునకు వచ్చునప్పటికి ముంగిసాల రణభేరి మ్రోగుచుండెను. అల్లుని మామగారికి గసంబడి యరుగునట్లు రాజపత్ని పుత్రికా ముఖంబున రాజవాహనునికిఁ దెలియఁజేసినది. అప్పుడు పైతము తనకుల మెట్టిదో యతం డెఱింగఁడు. పత్నీప్రబోధితుండై వీరపురుషవేషముతో రాజవాహనుండు పరిజనులు మార్గమెఱింగింప వసుపాలునొద్ద కరిగెను.

రాజు అల్లునికిఁ బదియడుగు లెదురువచ్చి తదీయ తేజోవిశేషమున కచ్చెరు వందుచు నమస్కరింపుచున్న యతనితో మఱేమియు ముచ్చటింపక దీవించుచు జాగరూకుండవై సంగరము గావింపుము. విజయ మందుదువుగాక. కోటవాకిటఁ జతురంగబలంబులు నిలిచియున్నవి. సర్వసేనాధిపత్యము వహించిపొమ్ము. అని పలుకుచు ముంగిసాలవరకుఁ దానుగూడ వచ్చి సమూహములెల్ల అతని యధీనము గావించెను. భేరీభాంకారాది మహారావంబులు భూనభోంతరాళంబులనిండ రాజవాహనుం డొకయాజానేయమైన హయంబెక్కి పెక్కండ్రు వీరభటులు చుట్టును తరుఁగా సంధిలై సేవింప జయపురంబు మీఁదికి దండును నడిపించెను.

అని యెఱింగించువఱకుఁ గాలాతీతమైనది. తరువాయికథ పై మజిలీయం దిట్లు చెప్పఁదొడంగెను.

186 వ మజిలీ

శ్రమణి కథ

వత్సా ! వినుము శ్రమణి పురుషవేషముతో జయపురంబున శత్రువులతోఁ బోరుచు రిపుబలాధిక్యంబునఁ గాంచి యొకవంక దన గుఱ్ఱము నొరయుండి ప్రహరి దాటించి యా పెరటిలోనికిం బోయినది. ఆ యింటిలోనుండి యొక వాల్గంటి వచ్చి యెవ్వరెవ్వరని కేకలుపెట్టుచు నిదానించి చూచి లోపలకుబోయి అమ్మా ! మనము చెఱసాలనుండి దాటించిన వీరుఁడువోలె నున్నాఁడు. చూడుమనుటయు నొక యువతి యావలకువచ్చి పెరటిలో గుఱ్ఱముసుదిగి యేమిచేయుటకుం దోచక యిటునటు చూచుచున్న శ్రమణిం గాంచి దాపునకుఁ బోయి యోహోహో ! కుమారశేఖరా ! యెప్పుడు వచ్చితివి ? నీ కతంబున మా రాజపుత్రికచే నేను జాల జీవాట్లుతినుచుంటిని. నిన్ను బంధవిముక్తుం జేసినందులకు ఫలమేమి చూపితివా ? రాజపుత్రిక నీకొఱకుఁ బరితపించుచున్నది. లోపలికిరమ్ము, నే నామె పరిచారికను. వసుమతియనుదాన. మీ వార్త దెలియఁజేసి యామె నీరాత్రి నిందు రప్పించెద. నీవుచేసిన వాగ్దత్తము చెల్లించుకొనుమని పలికినది.

శ్రమణి యా మాటలన్నియు విని యవి తన యన్నగారి చర్యలనియు నతండు వినుతుఁడయ్యెననియు నిశ్చయించి తల దాచుకొనుటకు మంచి తెరవు దొరికినందులకు సంతసించుచు దానివెంట లోపలికిఁబోయి తన్నదృష్టమున విష్టరంబునఁ గూర్చుండి మెల్లన దాని కిట్లనియె.

కాంతా ! మీ నగరాంతమున జరుగుచున్న యుద్ధవృత్తాంతము నీవు వినియే యుందువు. నాకు వెనుక సహాయము లేనిపోవుటచే శత్రు బల ప్రాబల్యంబునకు నొదిగి యుండవలసి వచ్చినది. కొన్నిదినములు మీ యింట నుండెదను. రహస్యభేదము సేయక నగరవిశేషంబులఁ దెలుపుచుండవలయును. మీ రాజపుత్రిక నీ యాజ్ఞకు బద్ధురాలై చెప్పినట్లు నడచునఁటనని పలికిన విని పరిచారిక మిగుల సంతసించుచుఁ గుమారా ! మేమెల్ల నీ యాజ్ఞాబద్ధులమై యుండెదము. మా యింటనుండ నిన్నుఁ బరమేశ్వరుఁడు దెలిసికొనఁజాలఁడు. శత్రురహస్యములఁ దెలిసికొనివచ్చి చెప్పుచుండెద. రాజపుత్రిక నీరాత్రి యిందుఁ దీసికొనివచ్చెదనని ముచ్చటింపుచు సకలోపచారములు గావించినది.

నాఁటి పడిసతోడనే రాజపుత్రిక వెంట వచ్చినది. దాని జూచి కనకలతిక [illegible] ? పురవిశేషము లేమైనం దెలిసినవియా ? నిన్న మనచే విడుదలంబొందిన చిన్న [illegible] మరల [illegible] వచ్చి మన [illegible] [illegible] [illegible] ? అని చెప్పిన విని నవ్వుతూ [illegible]. వినటయేవాని చూచితిని, మాట్లా

చితిని. అతండు దైవికముగా మనయింటికే వచ్చెనని యా కథనంతయు నెఱింగించినది.

అప్పుడుబ్బుచు నబ్బిబ్బోకవతి పొలంతీ! బండిలో నీవెంట నేనందువచ్చెదనన్నందుఁ దీసికొనిపొమ్ము. నాఁడు వాని సోయగము తొందరగాఁ జూచితిని. ఇప్పుడు సావకాశముగా మాట్లాడుకొనవచ్చునని చెప్పుటయు నది యందులకే నేనిందు వచ్చితినని పలుకుచు మారువేషమువైచి బండిలోఁ దన యింటికిఁ దీసుకొనిపోయినది.

ఆ పరిచారిక బండిదిగి ముందుగాఁ దాను లోపలికిఁ బోయినది. శ్రమణి దానింజూచి యువతీ! వీథిలోని విశేషములు దెలిసికొంటివా? అని యడిగినది. తెలిసికొంటి ఆ నృపతులలో మందపాలుని కూఁతురు మీ దర్శనమునకై వచ్చినది. మీరు సంధిఁ జేయునట. అని పలికిన శ్రమణి ఏమియు మాటాడక యూరకుండెను.

అప్పుడు రాజపుత్రిక వచ్చి శ్రమణికి నమస్కరించుచు దాను దెచ్చిన పుష్పమాలిక యాకలికి మెడలో వైచినది. జ్ఞాపకముంటినా? నేనెవ్వరో చెప్పుకొనుడు. అనుటయుఁ జిరునగవుతో నేను మీయుపకారము మరచిపోవుదునా? నన్నుఁ గృతఘ్నునిగా దలంపకుడు. నాకార్యము దీరిన వెనుక మీయిష్టము వచ్చినట్లు నడిచెదనంత దనుక తొందర పెట్టవలదని తత్సమయోచితముగా మాట్లాడెను.

రాజపుత్రిక శ్రమణితో ముచ్చటించుటయే గ్రీడించినట్లు సంతోషించుచు నెవము వచ్చి వల్కరించుచు శత్రుమర్మముల నెఱింగించు కారణంబున సంభాషించుచు శంకించి యుత్తరములు వడయుచు మూఁడు దినము లందేయుండి యానందించుచుండెను.

పరిచారిక యెప్పటికప్పుడు వీథిలోనికిఁబోయి శత్రురహస్యములఁ దెలిసికొని వచ్చి చెప్పుచుండునది. ఒకనాఁడు సాయంకాలమున వసుమతి గుండెలు బాదుకొనుచు వచ్చి కనకలతికతో రాజపుత్రీ! అమ్మయ్యో! కిరాతసైన్యములు కోటాను కోటులువచ్చి మనపట్టణ ముత్తరదెస ముట్టడించినవని, [illegible] వచ్చి యావరించెనట. మనరాజు లిద్దరు తమ సేనలతో బోరించుచు [illegible] ప్రయత్నించుచున్నారట. ఏ వీథిఁజూచినను పిల్లపీచులే [illegible]చున్నారు. [illegible] తలుపులు మూసికొని వీథిలోనికి వచ్చుటకు వెరచుచున్నారు. నీవు [illegible] పోవలయు నేమియుపద్రవము జరుగునో తెలియదని [illegible] చెప్పుచుండగ విని శ్రమణి పరమసంతోషముతో నిట్లనియె.

మీరు [illegible] జనిలేదు [illegible] దక్కించి [illegible] నేను గాపాడెదను. మీరు నాకు గావించిన మేలు మరచిపోవుదునా? అని పలికిన వసుమతి యిట్లనియె.

రాజవాహనా ! నీమాటలు వేరొకరీతి సూచించుచున్న వేమి? మా రాజపుత్రిక నిన్ను ప్రాణబంధువునిగా నిశ్చయించుకొని తండ్రి పరాభవమునకు గూడా ననుమతించినది. ఈమె యభిలాషదీర్చక దప్పదని పలికిన విని శ్రమణి నవ్వుచు నేమియు మాటాడినదికాదు. ఆ రాత్రియెల్ల సరససల్లాపములతో గాలక్షేపము జేసిరి.

మఱునా డుదయము గాకమున్న శ్రమణి యశ్వారూఢయై పోవుటకు ప్రయత్నించుచుండ గనకలతిక పుష్పదామంబు మెడలోవైచి లాగుచు మనోహరా ! నిన్ను నేను బోవనీయను నాకిచ్చినవరము చెల్లింపుడు మిమ్మే భర్తగానెంచి తలిదండ్రుల విడిచి మీకడ కరుదెంచితిని. ఇక దాచనేల ? నా యభీష్టము తీర్చకున్న గదల నీయనని నిర్బంధింపగా శ్రమణి తిరుగావచ్చి నీయభీష్టము తీర్చెదనని చేతిలో చేయివైచి యుద్ధరంగమునకు బోయెను. అందు గొప్పయుద్ధము జరుగుచుండెను.

ఎదుట వసుపాలుని సేనల శత్రుబలమనుకొని భిల్లవరులు వారితో బోరిరి. కొంతసేపటికి రాజవాహనుడు వారు తమవారని తెలిసికొని యుభయసైనికులకు మైత్రి గలిపి శత్రువీరుల మర్దింపజేసెను.

రాజవాహనుడు సర్వసేనాధిపత్యము వహించి తురగారూఢుండై యెక్కడ జూచిన తానయై శత్రుబలసంహారము గావింపుచుండెను. ఇంతలో శ్రమణి యన్నగారిం గలిసికొని సంజ్ఞాపూర్వకముగా దనవార్త దెలిపి సంతోషము గలుగజేసినది. ఇరువురు రెండుయామములలో శత్రుబలముల పీనుగుపెంటల గావించిరి. ఇంతలో దుందుభి విద్దలగలిసికొని సంక్షేపముగా వారి వృత్తాంతమువిని యానందించుచు సమరోత్సాహముతో శత్రువీరులపైబడి మారిమసంగినట్లు నాశనము జేయుచుండెను. వారి సమాగమము దెలిసికొని ప్రచ్ఛన్నుడైయున్న యాదిత్యవర్మయు వారిం గలిసికొనియెను.

ఆ నలువురు వీరులు అసంఖ్యాకములైన మూలకముతోగూడికొని శత్రుబలంబుల దరిమికొనిపోయి కోటముట్టడించిరి. జయ, విజయపాలా ! అను కేకలు నింగిముట్ట గోటలో బ్రవేశించి శత్రునృపతుల నిరువుర బారిపోవ బ్రయత్నించుచుండ బట్టుకొని బంధించిరి. ఆహా ! కాల మేకరీతిగా నెవ్వరికిం జరుగదు. సుఖదుఃఖములు చక్రములవంటివి. వెనుక విజయపాలునికిబట్టిన యవస్థ శత్రురాజుల కిప్పుడు పట్టినది.

ఆకోట స్వాధీనమైన తరువాత సందోకసభజేసి పౌరులనెల్ల రప్పించి శత్రురాజుల నిరువుర తెక్కలు విరిచికట్టించి యెదుర నిలువబెట్టించి దుందుభిని సింహాసనమున గూర్చుండబెట్టి యాదిత్యవర్మ యిట్లుపన్యసించెను.

సీ. వినుడీ మహారాజు విజయభూపాలు డీ
తనబిడ్డ లీ ధనుర్ధరు లిరువురు

సచివుండ సుమతినా జనులాడ నేను నీ
మధువర్మ కపట దుర్మంత్రతతుడు
మందపాలుడు చాల మంచివాడేకాని
బెడిదమే నీతనిమ్మైత్రిజేసి వీడు
కడు నధర్మంబున నైకొని రితని రా
జ్యంబు కుటుంబ నాశనముజేసి

గీ. దైవకృప నీతడు కిరాత ప్రభుత్వ
పదవి వర్తిల్లి యట గుటుంబస్థు దగుచు
నొప్పు నాతని సుతు వీర లూరకిందు
బద్ధుజేసిరి నిప్పాడి బడినట్లు.

దానంజేసి యీ సంగరంబు ప్రవర్తిల్లినది. ఈ నృపతు లిద్దరు తాము గావించిన పాపమునకు ఫలం బనుభవింపగలరు.

క. ఒరుల సిరికాస పడి యె
వ్వరు పాపపు నీతిలెర పరహింసా త
త్పరు లగుదురొ చెడుదురు త
న్నరు లిందులకీల నిదర్శనము వీరెరదా ।

అని యుపన్యసించిన విని పౌరులు జయవిజయపాల మహీపాలా ! అని కేకలువెయుచు నతండు తిరుగా సింహాసన మలంకరించినందులకు దమసంతోషము వెల్లడించిరి. క్రమంబున నావార్త విని యదివరకెందుండిరో కానిపించని రాజబంధువు లందరు రా దొడంగిరి. విజయపాలుం డాదిత్యవర్మను వెండియు మంత్రిగా జేసికొని శత్రురాజుల రాజ్యములు రెండును వశముజేసికొని పాలించుచుండెను.

క్రమణి రాజవాహనునితో నగరలక్ష్మి తనకు గావించిన యుపకారము లోనగు వృత్తాంత మెఱింగించుటయు నతండు సంతసించుచు నాదిత్యవర్మకుం జెప్పి చంద్రగిరి యనుమతిపై దొలుత గల్పలతం బెండ్లియాడి తరువాత గనకలతికం బరిణయమై యిరువురు భార్యలతో నానందసాగర కల్లోలముల దేలియాడుచుండెను.

విజయపాలుడు ఆదిత్యవర్మవలన క్రమణి యాశయము దెలిసికొని దుర్గా నగరాధీశ్వరుని కుమారుడు సునందునకు క్రమణినిచ్చి వివాహము గావించెను. కనక లతిక చుట్టరికంబునుంబట్టి మందపాలుని చెఱ దప్పించి యతని రాజ్యమిచ్చివేసిరి. మిక్కిలి దుర్మార్గుడగు మధువర్మను యావజ్జీవము చెఱసాల నుండజేసి యతనిరాజ్యము లాగికొని పాలించుచుండిరి.

గోపా ! జయంతుడే రాజవాహనుడు. కాపాంతమునుదనుక దివిజసుందరులం గేలిసేయు నిరువురు భార్యలతో గూడికొని పాన్వత శకుంతముల నుపలాలించుచు స్వర్గసౌఖ్యంబుల నపహసించు భూలోక రాజ్యసుఖంబుల ననుభవించుచుండెను.

నీవుజూచిన పక్షి యాపారావత శకుంతము జాతిది. అది యేజాతి విహంగమో యెవ్వరు పోల్పలేకపోయిరి. భూలోకములో నాపక్షిజాతి యుదయించుట కదియే మొదలు. ఇది నాకలోక పతగ సంతతి యగుట నీకు దానిరూపము, పలుకు, మిక్కిలి విస్మయము గలుగజేయుట నిట్టివింత యెన్నడును జూడలేదని యడిగితివి. నీవడిగిన ప్రశ్న పూరకపోవదు. మంచికథ పొడచూపినది వింటివా ! అని చెప్పిన గోపకుమారుండు అయ్యగారూ ! మీయనుగ్రహ మిందులకు గారణము. ఈకథ నాహృదయమున కధికానందము గలుగజేసెనని స్తుతియించెను. వారు మఱునాడులేచి తదనంతర నివాసమున కరిగిరి.

17 వ మజిలీ

జగన్మోహనుని కథ

మ. సురలోకంబున నాకలోకమున రక్షోలోకమందైన సా
గర మందైనను భీకరాటవుల దుర్గస్ఫార విశ్వంభరా
ధరవర్గంబులనైన దుష్కర దురంతవ్యాప్తి నొప్పారెడిన్
స్థిరసంకల్పుల కార్యముల్ జగతి సిద్ధించుం బ్రయత్నంబునన్.

వ. వత్సా ! ఆనందకాననంబు, అవిముక్తంబు, మహాశ్మశానంబునను పేరులం బ్రసిద్ధిఁగాంచిన శ్రీకాశీనగరంబునకు మన మఱుగుచుంటిమి. నేఁడీప్రదేశంబున నీ మ్మడుగఁ దగిన విశేష మేదియుఁ గనంబడలేదు. వారణాశీపురప్రభావద్యోతకంబగు వింతకథ యేదేని యానతీయుఁడని యడిగితివి. సంతసం బయ్యె. మణిప్రభావంబున నంతఃకరణమునకు నొకవక్కాని కథ గోచరముఁ జేసికొంటిని. అది మున్ను నీవు విన్నవానికన్నఁ జాల చమత్కృతిగా నుండు నవహితుండవై యాలింపుము.

క. కావేరీ తటమున శో
భావిలసితమగుచు నొక్కపట్టణము మిం
ద్రావతి యనఁదగు భూసుర
భూవరవిట్ఛూద్రలలిత భూశోభితమై.

అప్పట్టణంబున కధినాయకుండై యింద్రదమిత్రుండను రాజు మహేంద్రవైభవంబున రాజ్యము చేయుచు రూపరేఖకలితయగు మలయవతి యను సతియందు నుచితకాలమునఁ ద్రిభువనాశ్చర్యకర సౌందర్యంబునం బొలుపొందు నందనుంగని యప్పటికి జగన్మోహనుండను పేరుపెట్టి యిట్టటనరాని వేడుకలతోఁ బెనుచుచుండ నా బాలుండు శుక్లపక్ష శర్వరీపాలుండు వోలె దినదినాభివృద్ధి వడయుచుండెను. పూర్వము సంచితము సుకృతమునను ధాత్రీసుతులే మిత్రులయి మంత్రులయి యొప్పుట నాడుక

యున్నది. ఉత్తమ మంత్రిపుత్రునికన్న రాజపుత్రునితో సహవాసిగను సహాధ్యాయుని గనుజేయుటకు గౌరవనీయుండగు మరియొక బాలుండు దొరకుట దుర్లభము. శిశుక్రీడల సహవాసము నాఁటినుండియుఁ గలిసినమైత్రియుఁ బ్రేమయు ననురాగము నిర్వ్యాజముగ నవిచ్ఛిన్నముగ నుండకపోవదు. ఇంద్రమిత్రుని ప్రధానమంత్రి గుణనిధియను బ్రాహ్మణుడు. అతని పుత్రుడు సిద్ధార్థుఁడు. సిద్ధార్థుఁడు రాజపుత్రు నంతటి చక్కనివాఁడు కాకపోయినను సామాన్య రూపవంతులలో నుత్తముఁడని చెప్పదగినది. ప్రాయము చేతనే కాక బుద్ధివిశేషముచేత నిరువురు సమానులని పేర్చొందిరి. పెక్కేల పాంసు క్రీడలు మొదలు విద్యాభ్యాసాంతము వఱకు వారిద్దరికి నొక్కచోటనే భోజనము, ఒక్కచోటనే శయనము, ఒక్కవిధమే యలంకారము, ఒక్కవిధమే గౌరవము, వారిద్దరికి నొక్కటియే ప్రాణము. విద్యాభ్యాసము సమానముగా జరిగినది. సిద్ధార్థుని బుద్ధిబలము, రాజపుత్రుని భుజబలము విశేషించి జను లద్భుతముగాఁ జెప్పుకొనుచుండిరి. గురువుల నడిగిన శంకలకు వారు సమాధానము చెప్పలేనప్పుడు తమరే వితర్కించి సదుత్తరము లిచ్చి మెప్పించుచుండురు.

ఒక వసంతకాలమునఁ బ్రొద్దు గ్రుంకిన రెండు ఘడియలకు వారిద్దరు నొక యుప్పరిగపై వసించి మలయ మారుత పోతములు మేనికి హాయిసేయఁ బండు వెన్నెల సేవింపుచుండి రందు రాజపుత్రుఁ డాకసము వంకఁ జూచుచు మంత్రి పుత్రున కిట్లనియె.

వయస్యా! నీలంపు పట్టుపుట్టంబునం గట్టఁబడిన వితానంబును బోలెడంబు పేరియున్న మున్నునం గూర్చిన వజ్రంపు రవ్వలవలెఁ జుక్క లక్కజమగు తేజంబున బ్రకాశింపుచున్నవి. చూచితివా? ఆహా! సూర్యచంద్ర నక్షత్రాదుల ప్రచారములే భగవంతుని ప్రభావమును జాటుచున్నవి. అయ్యారే! సూర్యుఁడెందు నిలిచి యెందుండి యెందు బోవుచున్నాఁడో చంద్రునిగతి యెట్టిదో, నక్షత్రప్రచారములెట్టివో, చూచిన వాఁడెవ్వఁడును లేఁడు. సూర్యకాంతియే చంద్రునియందును నక్షత్రముల యందునుఁ బ్రకాశింపఁ జేయునని చెప్పుదురు. సిద్ధాంతశాస్త్రకర్తలు చిరకాల మాకసము వంక బరీక్షించి గ్రహ నక్షత్రాదుల గతులు చూచి చూచి గ్రంథములు వ్రాసిరి కాని యక్కడికిఁ బోయి చూచి వ్రాసిన విషయములు కావు. ఔరా! అన్నియు గనంబడుచున్నవి, నడుచుచున్నవి. అవి యేవియో తెలియవు. అవి లేకున్న మనము క్షణము జీవింపకాలము. అని చెప్పుకొనుచుండఁగనే వారియొద్దకు సిద్ధాంత దేశికుం డరుదెంచెను. వారిద్దరు దిగ్గునలేచి నమస్కరింపుచు సుఖాసీనుం గావించి వారును పీఠము లలంకరించిరి. అప్పుడు వారికి గురుఁడు గ్రహనక్షత్రాదులకుఁ గల సంబంధములు గమనములు స్వరూపములు లోనగు విశేషములన్నియు నెఱింగించెను. అప్పుడు రాజకుమారుం డా యాచార్యున కిట్లనియె.

రాజ — ఆర్యా! సూర్యుఁడు చంద్రుఁడు నక్షత్రము లనఁగ నెట్లుండును.

తేజోరాసులా ? అగ్నిజ్వాలలా ? యంత్రములా? అవి యన్నియు నొక్కచోట నున్నవియా ? దూరదూరముగా నున్నవియా ?

గురు — రాజపుత్రా ! వినుమవి యన్నియు గోళములు. పరస్పర సంబంధము గలిగియున్నవి. అన్యోన్యాశ్రయత్వము వలనఁ దిరుగుచున్నవి.

రాజ — ఎక్కడ దిరుగుచున్నవి ?

గురు — భూమిచుట్టును, మేరువుచుట్టును.

రాజ — గోళములన నేమి ?

గురు — గుండ్రముగా నుండునవి గోళములనంబడును గదా ?

రాజ — భూమివలె నవియు గుండ్రముగా నుండునని చెప్పుచున్నారు. సరియే. అందు మనుష్యులుగాని, జంతువులుగాని యుందురా.

గురు — అవి యన్నియుఁ బుణ్యలోకములని పురాణగాథలు సెప్పుచున్నవి.

రాజ — పురాణకథలకును సత్యమునకును జాల దూరమున్నది. సాయంకాలమున సూర్యరథమునకు మందేహాసురులడ్డము వత్తురనియు నప్పుడు విప్రులిచ్చు నర్ఘ్యప్రదానతోయము వజ్రాయుధమయి వారిని దూరముగాఁ ద్రోసివేయుననియుఁ బురాణములలో నొక వేదమందుఁ గూడఁగలదు. ఆమాట సత్యమా ?

గురు — సత్యము కాదందురా, యేమి ?

రాజ — వయస్యా ! నీవు చెప్పుము.

సిద్ధా — అయ్యా ! అస్తమయము, సూర్యున కున్నదా ? సర్వదా యుదయించుచు సర్వదా యస్తమించునట్లు మనకుఁ గనంబడునుగాని సూర్యున కుదయాస్తమయము లున్నవియా ? మరి మందేహాసురు లెప్పుడువత్తురు. సంతతము వచ్చుచుండవలయు నిది ప్రత్యక్షమునకు విరుద్ధముకాదా ?

గురు — ఓహో ! అదియా ? మీరు చేసినశంక. పోనిండు, పురాణములలో గొంత యసత్యముంచవచ్చును. దీని విషయమయి మీ రేమందురు ?

రాజ — ఆచార్యా ! ఈ కుశ్మాండలకేమి కాని నానానక్షత్రముల కరుగబోయి యచ్చటి విషయములు కన్నులార చూడవలయునని యున్నది. నామనోరథ మెట్లుతీరును ?

గురు — ఈ మనుష్యదేహముతో బోవుట శక్యముకాదు.

రాజ — భూలోకమే ప్రధానలోకమనుచు సూర్యచంద్రాదులు భూలోక నివాసుల కొఱకే సృజింపబడినట్లు కనంబడుచున్నది చూచితిరా ?

గురు — అవును. అట్లే కనంబడును.

రాజ — ఆ లోకములన్నియు మనుష్యుల కొఱకే నిర్మింపఁబడినవియా ?

సిద్ధా — అవి స్వతంత్రలోకములై భూలోకమునుగూడ గాపాడుచున్న వనియె నా యభిప్రాయము.

రాజ — అవియు భూలోకమువంటివే యనియు నందుగూడ జను లుందు రని యొప్పుకొనియెదరా ?

సిద్ధా — సందియమేలా ? అవియన్నియు లోకములని స్పష్టముగ జెప్పబడియున్నది. సూర్యలోకమున వైకుంఠము, చంద్రలోకమున స్వర్గాదిలోకములు గలిగియున్నవని పురాణగాథ లున్నవి.

గురు — ఆమాట సత్యమే, సూర్యలోకము భూలోకముకన్న పెద్దది. చంద్రలోకము భూమియంతయేయున్నది అని జ్యోతిశ్శాస్త్రము చెప్పుచున్నది.

రాజ — వయస్యా ! నాలోకవిశేషము లెట్టివో చూడవలయునని యభిలాష గలుగుచున్నది. సాధనమేదియో యూహింపుము.

సిద్ధా — మణిమంత్రౌషధీశక్తులవలన బోవచ్చును. అవి తపస్సాధ్యములు.

గురు — మీరు వైరిపోకలం బోక విద్యలన్నియు బూర్తిజేయుడు. పట్టాభిషిక్తులై భూమిం బాలింపుడు. సూర్యచంద్రాదు లేవి యెట్లయిన మనకేమి ?

రాజ — భూలోకవిశేషము లన్నియుం జూడవచ్చును. చూచినవారు పలుమురే ఛిత్రించియున్నారు. అందొక విశేషములేదు. ఆకసంబున నక్షత్రములను గొన్నిటికి మాత్రమే పేరులు వ్రాసియున్నారు కోట్లకొలది యున్నవన్నియు నేమియో వ్రాయలేదు. చూచినవారిలో నొకదానినైన జూడవలయును. లేకున్న మనుగులోనిడి దాచవలయును. ఇంబులకు సాధనము నాలోచింపుడు. ఈ చదివిన చదువు [illegible] ఎంతచదివినను జ్యోతిశ్చర్వణమే కాదా !

సిద్ధా — వయస్యా ! [illegible] చదివినందియు [illegible] [illegible] విశేషములు [illegible] [illegible] పడుచున్నవు. [illegible] [illegible] తపస్సాధ్యము. తపస్వులు [illegible] [illegible] [illegible] తముగాక ఇప్పు డీగురుం డెజింగించు సిద్ధాంత [illegible] [illegible] [illegible] చించిన విని రాజపుత్రుండు చెవియొగ్గి [illegible] [illegible] ఖగోళ విశేషములన్నియు నభ్యసించెను. రాజపుత్రుడు [illegible] [illegible] [illegible] గ్రహణమందే సక్తమయి యుండెను. అంతటి [illegible] [illegible]

అని యెఱింగించు [illegible] [illegible] [illegible] [illegible] వృత్తాంతము పైమజిలీయందు జెప్పందొడంగెను.

188 వ మజిలీ

సిద్ధవ్రతుని కథ

రాజపుత్రుని చిత్తము నక్షత్రలోకవాదార్థ్యము నెఱుగుచున్నది సంతతము ఆ విషయమే ధ్యానించుచుండును. ఇతరులెవ్వరైన దేశమువచ్చి యుపన్యసింప బోలిన నది నక్షత్రవృత్తాంతమే యనుకొనుచుండు. ప్రపంచ మోషధీరస విశేషంబున హిమగిరి కరిగిన చరితము సత్యమే ? అని పండితుల శంకించుచుండును. నిద్రలో నక్షత్రలోకమున కరిగినట్లు కలలు గనుచుండును. ఇట్లున్మత్తునిక్రియ దిదే ధ్యానమున వర్తింపుచు నొకనాడు సిద్ధార్థున కిట్లనియె.

మిత్రుడా ? ఇక నాకు విద్యాగ్రహణమునం దుత్సుకములేదు రాజ్యతంత్రమునం దభీష్టము పుట్టదు. భూలోక విషయములన్నియు మన మెఱింగినవియే లోకాంతర విషయములు కన్నులార జూడవలయును. మనము తపంబు సేయజాలము. తపోధనుల శుశ్రూషవలన నట్టిశక్తి సంపాదింపవలయును. మన సత్రము ప్రక్కనున్న మఠమునకు నిత్యము వచ్చుచుండెడి సన్యాసుల బైరాగుల నవధూతల బరివ్రాజకుల నాశ్రయింపుచుండవలయును. అందఱు గపటాత్ములుగారు. నూటికొక్కడైన మహానుభావు డుండకపోడు. మహర్షులు లోకరక్షణార్థమై వేషాంతరము సేయుచుందురు. మఠమునకువచ్చు విరక్తులకు విశేషముగా ధనమిచ్చుచుండవలయును. మాతండ్రిగారి సిరిసంపద కొఱయనీయకుండునని చెప్పిన విని సిద్ధార్థుండు నవ్వుచు వయస్యా ! నీ కిట్టి పట్టే పట్టితివి. అందరానిపండ్లు కోయుచుంటివి. నా సహాయ మీసం దప్పేమియున్నది ప్రయత్నింతముగాక అని యతండు చెప్పినట్లు కావింపుచుండెను.

రాజపుత్రుడు సిద్ధార్థునితోగూడ నిత్యము మఠమునకుబోయి మహాత్ములని తోచిన బైరాగులతో ముచ్చటింపుచు వారు వారు దిరిగిన దేశవిశేషము లడుగుచు క్షేత్ర మాహాత్మ్యము దెలిసికొనుచు విశేషముగా గానుకలు పంచిపెట్టుచుండెను. దానంజేసి పునిమిగల విరక్తులందఱు వేలకొలది యచ్చటికి వచ్చుచుండిరి.

సీ. మెడవలు వారి కొమ్ముల ధాతికొప్పార
గోళ్ళుపెంచిన యతుల్ గొందఱుండి
పొడవుగా వెనువెన్క మునుముల జీరాడు
జడలు గల్గిన యతీశ్వరులు కొంద
ఱఖిలాంగములు రుద్రాక్ష మాలికలొప్ప
భవుపోల్కె నొప్పుతాపసులు కొంద
ఱుపయుపంగుల ఘాతికలచి యున్నగ్రగు
పములు గమ్మున దిగంబరులు కొంద

గీ. అజినములు గుండికలును నక్షాక్షమాలి
కలును చందము లూను భిక్షులను గొంద
అరుగుదెంతురు నిత్యమన్నార్థులగుచు
నమ్మతంబున కమరు ప్రఖ్యాతి నెఱిఁగి.

మరియు నిత్యము —

క. చెంబులు లోటా లంగి
లంబరములు శాలువలు గటాసనములు ఛ
త్రంబులు పాదుకలును నను
కంబళులును నిత్తువుడుగక విరక్తులకున్.

చ. మారసమాన ! యో నృపకుమార ! సువస్త్రములిమ్ము, నాకు సం
భారములిమ్ము, నాకు మనువచ్ఛదము ల్వేసదమ్ము నాకు జ
ల్తారు పంచెలంచు జడదారులు మూఁగికొనంగ లో సహం
కారము జెంద కించుకయు కామ్యములిచ్చు నతండు నవ్వుచున్.

అట్లు కొన్నిదినంబులు గడచినంత నొక్కనాఁడు రాజపుత్రుఁడు మిత్రునితోఁ గూడ భిక్షువులకు వస్త్రాదిదానము లిచ్చుచున్న సమయంబునఁ దన్మధ్యంబున దివ్యతేజస్సంపన్నుఁడును జటామకుట మండితుండును వ్యాఘ్రచర్మోత్తరీయుండును విభూతి రుద్రాక్షమాలికా విరాజిత గాత్రుండునై రెండవ శంకరుండువలె నొప్పుచు వీక్షణంబులు దుర్నిరీక్ష్యంబగు తేజంబు గ్రక్కుచుండఁ జూచినంతనే మహానుభావుండని తెలియఁబడు నొక్క సన్యాసిం జేరఁగాంచి సంతసించుచు నతం దేమియు నడుగకున్నను, మిక్కిలి వెలగల మెఱుఁగులీను జల్తారుశాలువ యొక్కటి యతనిపైఁ గప్పి నమస్కరించెను. అవ్విరక్తుండు ఆ శాలువఁదీసి చేతులఁబట్టుకొని మోహమున మోముపైఁ జూట్కులనెరయఁ జేయుచు రాజపుత్రా ! నీదాతృత్వము విచిత్రముగా నున్నదిగదా ! విరక్తుల రక్తులఁ జేయుచుంటివి. నీ యీవివలన గృహస్థులుగూడ భిక్షుకులగుచున్నారు. పరివ్రాజకులకీ యమూల్యామాల్యాంబరాభరణాదు లేమిటికి ? నాకీ శాలువతోఁ బనిలేదు. రామేశ్వరమునుండి వచ్చుచు నీ దాతృత్వ మెల్లరుఁ జెప్పికొనఁగా వినుచువచ్చితిని. కాని యీ వస్త్రంబునకై వచ్చినవాఁడగాను. దీని మంచియుకని కిమ్మని పలుకుచు మరలఁబెట్టి యాశాలువ నాతనిముందరఁ బెట్టెను.

అప్పుడు వారాచపట్టి యాభిక్షుని పాదంబులఁబట్టుకొని మహాత్మా ! రక్షింపుము. మీ కొక ప్రయోజనము లేకున్నను మద్భక్తినివేదితంబగు వస్త్రంబనుకొని దీనిం బరిగ్రహింపుము. ఎప్పటికైన మీ యట్టి మహాత్ముని దర్శనం బగునని యిట్టి యుద్యమము సేయుచుంటి. నేఁటికి కృతార్థుండనైతి. మీ పాదసేవఁజేసి కృతకృత్యుండ నయ్యెదను. పలికిన విని యతండు చిఱునగవుతో నోహో ! మంచియుక్తి పన్నితివి ! సంతోషమయినది. గ్రాహ్యంబగును. అతండు నీకేమి కావలయునని యడి

గిన మోహనుఁడు స్వామీ ! ఈతడు నా ప్రాణమిత్రుఁడు. మంత్రిపుత్రుఁడు. మా కిద్దరకుఁ గ్షేత్రదేశవిశేషములం జూడవలయునని యభిలాష గలిగియున్నది. మిముఁ బోటి తపోధనుల యనుగ్రహంబునం గాక మా కామితము దీరనేరదు. అని తనయభిప్రాయమెఱుఁగఁ బలికిన విని యా బైరాగి యిట్లనియె.

రాజపుత్రా ! మేమును మీ వంటి వారమే. మీరు సుఖప్రారబ్ధము, మేము దుఃఖప్రారబ్ధము ననుభవించుచుంటిమి. అణిమాదిసిద్ధులుగలసిద్ధు లెక్కడో గాని లేరు. అట్టి వారి వలనం గాని నీ యభిలాషదీరదు. అని యేమేమో చెప్పినవిని సిద్ధార్థుండు స్వామీ ! సుఖము గూడఁ బ్రారబ్ధమేనా ? దుఃఖమే ప్రారబ్ధమనుకొనుచుంటిమనవుఁడు సుఖప్రారబ్ధము దుఃఖప్రారబ్ధ మింతయే భేద మీ యర్థంబు దేటపడ నొక కథఁజెప్పెద నాకర్ణింపుఁడు.

విజయదాసుని కథ

ఢిల్లీ చక్రవర్తి యొద్ద విజయదాసను మంత్రిపుంగవుఁడు గలఁడు. అతండు రాజతంత్రములన్నియు ననుపుచున్నను జనకుండు వోలె నిష్కాముండై కామక్రోధాది దుర్గుణంబుల హృదయంబంట నీయక సుచిరకీర్తితో నొప్పుచుండెను. అతండు గానప్రియుండగుట సంతతము వేదాంతకీర్తనలఁ బాడించి యానందింపుచుండును. తాను గూడ గొన్ని తత్త్వముల రచించి విపంచి మీఁదఁబాడుచుండును. అతండు రచించిన తత్త్వకీర్తనలు ప్రస్థానత్రయోక్త సూక్తుల సవివ్యక్తము సేయుచున్నవి.

ఆ కీర్తనలు తరుచు సన్న్యాసులు బైరాగులు బాడుచుందురు. కొన్ని దినంబులకు దేశమంత వ్యాపించినవి విజయదాసుగారి తత్త్వము లనిన వేదాంతులు చెవి చేసుకొందురు. ఆ గీతములు విరక్తులకే కాక రక్తులకుఁ గూడ గర్ణామృతములై యొప్పుచుండును.

ఒకానొక హరివాసరమున హరిద్వారంబున బైరాగులు కొందఱుకిన్నరలు మీటుచు విజయదాసు చెప్పిన కీర్తనలం బాడుటయు విజ్ఞానచంద్రుఁడను సన్న్యాసి యా తత్త్వముల నాలించి యుప్పొంగుచు నౌనౌ నహో ! యీ గీతములను రచించిన మహానుభావుండెవ్వఁడో ? ఎట్టి తత్త్వవేత్తయో ! ఎట్టి విరాగియో ! అతం డాధునికుఁడో పూర్వుఁడో వాఁ డిప్పుఁడుండినఁ దద్దర్శనముఁజేసి కృతార్థుఁడనగుదుంగదా? అని యాలోచించుచు నతండు ఢిల్లీ పురవాస్తవ్యుఁడు మంత్రియై యున్నవాఁడను వార్త విని సంతోషించుచు నటఁ గదలి కొన్ని దినంబులకు ఢిల్లీ నగరముఁ జేరెను.

అంకితము వలన విజయదాసని పేరు తెలిసికొని యున్నవాఁడగుట నిందు విజయదాసను తత్త్వవేత్త యెందున్నవాఁడని కనంబడిన వారినెల్ల నడుగుచుండెను. మాకుఁ దెలియదని సమాధానము జెప్పుచుండెదివారు. ఆరు మాసములందుండి విమ

ల్కించియు నా పేరుగల వానిం దెలిసికొనలేకపోయెను. అతండు గతించెనని నిశ్చయించి వెండియు హరిద్వారంబునకుం బోవం దలంచెను. నాఁటిసాయంకాలమున వీణమీఁద నా విజయదాసు చెప్పిన తత్త్వములం బాడుచున్న యొక గాయకుంజూచి పాట ముగించునంతవరకు నందుండి యతండు వీణం గట్టిపెట్టి వెళ్ళఁబోవునప్పుడు అయ్యా! మీరు పాడిన తత్త్వములు చేసిన విజయదాసెవ్వఁడో యెఱుంగుదురా? అంకితము వలన నీ గ్రామమేయని తేలుచున్నది. అతం డిప్పుడు బ్రతికియున్నవాఁడా? అని యడిగిన నా గాయకుఁడు అయ్యో! బ్రతికియే యున్నవాఁడు అతండు

క. చతురంభోధి పరీత
క్షితినాయక నికరమకుట కీలిత రత్న
ద్యుతి నీరాజిత చరణుఁడు
మతిమంతుఁడు చక్రవర్తి మంత్రి మహాత్మా!

అనుటయు సన్న్యాసి అయ్యా! అట్టి ప్రసిద్ధపురుషుని పేరెవ్వరి నడిగినను చెప్పలేక పోయిరేమి? ఆప మూసమలనుండి వృథగ శ్రమ పడుచుంటిని. ఈ మాట యప్పుడే తెలిసినచో నింటికిఁ బోవుదుం గదా? అని పలికిన నా గాయకుఁడు అగు నగు సంకేతములో విజయదాసని చిన్న పేరున్నది. కాని, అతని యభిఖ్య పెక్కు బిరుదములతో నొప్పుచున్నది. విజయప్రతాపన్నప వేదాంతకంఠీరవుఁడు. సామాన్యముగా నీవన్న పేరాయనదని యెవ్వరికిం దెలియదు అని సమాధానము చెప్పెను.

ఛీ, ఛీ మహావిరక్తుండువలె నిట్టితత్త్వములం రచించి తుచ్ఛములగు సంసార భోగము లనుభవించుచున్నవాఁడా? చాలుం జాలు. ఇది లోకులను వంచించుటగాఁదా యని పలికిన నతం డేమియు మాటాడలేదు. ఇంచుకసేపాలోచించి యా సన్న్యాసి అయ్యా! ఆయన మా బోటివారితో మాటాడునా? దర్శనమిచ్చునా? అని యడిగిన సరి సరి మీకా దర్శనము! మహామహారాజాధిపతులు వచ్చి ద్వారమున వేచియుండ. నెన్నినాళ్ళకో కాని దర్శనావకాశము గలుగ నేరదు. అని యా గాయకుఁడు చెప్పెను. వైరాగి మఱియు నాలోచించి, అట్టి భోగసంపన్నునకై ప్రయత్నము సేయనేల పోవుటయే లెస్స. అని యాలోచించి యచటఁ గనలి కొంతదూరము పోయి నిలువంబడి యంతడు రచించిన కీర్తనం దలంచుకొనిన నన ముగ్ధము వన అయ్యా! వాని కొఱకు శ్రమపడి యింతదూరము వచ్చి చూడకుండఁ బోవుట మంచి పని కాదు. చూచి మాట్లాడి యెట్టివాఁడో తెలిసికొని పోవుట యుచితము. పదిదినము లాశ్రయించిన దర్శనము కాకపోవునా? అని మఱలఁ దలంచి మంత్రిగారిగృహమెందున్నదని యడుగుచు మఱునాఁ డుదయమునకు వారి సదనాంగణముఁ జేరెను.

తత్ప్రదేశంబు మత్తమాతంగ తురంగమాది మంగళ జంతు సంతత్యలంకృతంబై స్ఫటిక శిలా ఘటిత కుట్టిమంబై యొప్పుచున్నది. సముచ్ఛ్రితఫాల విరాజమానంబగు ముఖ్యప్రాసాదంబు సంపది సింహద్వారంబు కార్తస్వర భాస్వర ఘృణీకలిత

లలితమణి నిర్మితంబగుటఁ గన్నులకు మిరిమిట్లు గొల్పుచున్నది. అంతకుమున్ను స్యందనారూఢులై పెక్కండ్రు మహారాజులు వచ్చి యయ్యమాత్యప్రవరుని దర్శన మునకై వేచియున్నారు. ప్రతిహారి వారి వారి పేరులం దెలిసికొని యవసరము గని పెట్టి నివేదింప దర్శనమిచ్చి క్లుప్తముగా మాట్లాడి యంపుచుండెను.

ఆ వైభవమంతయు గన్నులార జూచి యా బైరాగి యోహో వీఁడెక్కడి నిరసుండు. పలువు వేల వేల వేలుగా గనఁబడుచున్నది పొరపాటు వలన నేనింత దూరము వచ్చితిని. ఈ యవివేకి దర్శనముతో నా కేమి పని ? పోవుదునా ? అని యాలోచించి యంతలో గానిమ్ము రానే వచ్చితిని గదా ? ఎట్లో కష్టపడి మాటాడియే పోవుదం గాక ! యని తలంచి యా ప్రభువుల సందడి యంతయునుడుగు పర్యం తము నిలిచి యవకాశము కనిపెట్టి ద్వారపాలుని యొద్దకుఁ బోయి నాకు మీవిజయ దాసుగారి దర్శనము సేయింపఁగలరా ? అని యడిగిన నవ్వుచు వాఁ డిట్లనియె.

ఓహో ! బైరాగీ ! విజయదాసుగారని సులభముగాఁ బలుకుచుంటివి. ఇది వర కాపేరున నెవ్వరుఁ బిలువలేదే ! నీ వెవ్వఁడవు ? వారి దర్శనముతో నీ కేమిపని ? నీ బోటివారికి వారు దర్శనమియ్యరు. దూర దేశములనుండి వచ్చిన నృపతులకే చూడ నవకాశము గలిగినది కాదు. వారి సన్నిధి మహా వీథి నున్నది. పొమ్ము నీకు గావలసిన వస్తువుల నిత్తురని పలికిన విని బైరాగి నాకే కోరికయునులేదు. వారితోనొక్కమాటాడి పోవలయునని వచ్చితిని. ఇంచుక యవకాశముఁజూచి నా మాటవారితోఁ జెప్పుమని యడిగిన వాఁడు పది దినముల వఱకు మహారాజులకే సమయములేదు. నీ కెట్లు గలు గును. తరువాతఁ జూతును. అని చెప్పిన సంతసించుచు నట్లే యుండెదఁ బదిదిన ములకే తెలుపుమని యా ప్రాంగణ ప్రతోళికయందుఁ గూర్చుండెను. ఎవ్వరో కరతల భిక్ష వలన నాఁకలి యడంచుకొనుచు సంతతము నా ద్వారదేశమునందే కూర్చుండును

పదిదినములు గడచినంత నతండు ప్రతిహారి యొద్దకుఁబోయి నీవన్న మితి గడచినది నా రాక చెప్పెదవా ? అని యడిగిన సరిసరి. రాజుల సమ్మర్దమెక్కువ యగుచున్నది ఇంకొక పదిదినములు పోయినం గాని మాట్లాడుట కవకాశము దొర కదు. అని యీ రీతి మూఁడు నెలలు జరిపెను.

చివరకు సన్యాసికి విసుగు వచ్చినది. కడపట ద్వారపాలునొద్దకు బోయి నేనీగ్రామము వచ్చి తొమ్మిదినెలలైనది మీ ప్రభు దర్శనమైనది గాదు. ఆయనతో నా కొక ప్రయోజనము లేదు. ఒక్క మాటాడిపోవుదును. ఇంత మాత్రపు పనికి మూఁడునెలలనుండి జరుపుచుంటివి ? గృహస్థుఁడ వీమాత్ర ముపకారము సేయఁ జాలవా ? పోనిమ్ము రావని చెప్పుము. పోయెదంగాక అని పలికిన నులికిపడి వాఁడు నేనేమి చేయుదును ? నీవ్వు నుడివిచున్న మాట వాస్తవము. అవకాశము చిక్క కున్నది పోనిమ్ము. నేఁడుపోయి చెప్పెద నిందుండుము, అని పలికి యవకాశము గనిపెట్టి లోపలికిఁబోయి నమస్కరించి దేవా ! ఒక సన్యాసి హరిద్వారమునుండివచ్చి

తొమ్మిదినెలల నుండి మీ దర్శనమునకై యాయూరవేచియున్నాఁడఁట. ఏమిచ్చినను పుచ్చుకొనఁడు. పని యేదియో చెప్పఁడు. మీతోనొక్కమాటాడి పోవునఁట. మూఁడు నెలలనుండి వీధి గుమ్మము విడువకున్నవాఁడు. ఈ మాట తమతో నివేదించుట కవకాశము దొరికినదికాదని పలికెనో లేదో తలయెత్తి చూచి యేమీ! నిష్కాముఁడైన యొక విరక్తుఁడు మూఁడు మాసముల నుండి ద్వారమునఁ వేచియుండఁ జెప్పకుంటివా? ఛీ, ఛీ, నిర్భాగ్యుఁడా! వానికన్న మహారాజు లెక్కువవారురా! బాధ కానుక లిత్తురని వారి రాకఁ దెలియఁజేయుదు నీ వచ్చగాని మాట చెప్పక వెనుక ద్రోయుదువా? ఇట్టి యవివేకిని ప్రతీహారిగాఁ జేయుట మాదియే తప్పు. పోపొమ్ము. నిన్నీపనినుండి తొలగించితినని నిందించుచు మఱియొక దూతం జీరి నీవు సత్వరముఁబోయి యా వైరాగిం దీసికొనిరమ్మని యాజ్ఞాపించెను.

వాఁడు భయపడుచు వాకిటకుంబోయి సన్యాసిగారూ! రండి మీ మూలమున ద్వారపాలుని నోటిలో మన్నుపడినది. ఆ బుద్ధివిహీనుఁడు మీ మాటయేమఁడుఁ జెప్పిన దీరిపోవునుగదా! రండు, రండు. అని తొందరపెట్టిన విని యతండు ద్వారపాలకుని కేమి మోసము వచ్చినది. నేనేమియు ననలేదే! అనవుఁడు జరిగినకథఁజెప్పి సగౌరవముగా లోపలికిఁ దీసికొనిపోయెను. బంగారు గొలుసులచే వ్రేలాడుచున్న తూగుటుయ్యాలలో హంసతూలికాతల్పంబునం గూర్చుండి సుందరు లిరుగడ వీవన లిడుచుండ మహేంద్రవైభవంబున నృపప్రేషితములగు పత్రికల విమర్శించుచున్న యమ్మంత్రిపుంగవుం గాంచి యా వైరాగి రెండుచేతుల న్నాద్వారశాఖల నాని నిలువంబడి తత్వకీర్తనల రచించిన విజయదాసువు నీవేనా? నీవేనా? అని ముమ్మా రడిగెను.

అప్పుడా సచివోత్తముఁడు తటాలున లేచి నమస్కరించుచు నా[illegible] పీఠమున వసింపుఁడు. విజయదాసను లౌకిక నామము గలవాఁడను నేనే. మీ రాక దెలియక శ్రమపెట్టినందులకు క్షమింపుఁడు.

సన్యా - లోపలను దత్వోపదేశము సేయుచుఁ దుచ్ఛభోగములను భుజించెడు మీవంటి బోటులకుఁ దీవనములు గాని మాకు వానితోఁ బనిలేదు. ఈ తత్వములు రచించినవాఁడవు నీవేనా?

విజ — స్వామీ! క్షమింపుఁడు. పీఠమలంకరింపుఁడు. దైవప్రేరితమగు బుద్ధిచే వీని రచించినవాఁడను నేనే.

సన్యా - అక్కటా! నీవు పలుకొక్కటియు సేత యొక్కటియుఁ గావింతువా?

మంత్రి - మహాత్మా! నేనట్లు సేయలేదే.

సన్యా — ఓహో! నీ మోహమింకనుం దెలియకున్నావుగదా! సర్వసంగ పరిత్యక్తులు గమ్మని లోకులకు బోధించుచుఁ బామరుండువోలె సక్తుండవై నీ వీ తుచ్ఛ

భోగము లనుభవింపుచుంటివే ? ఇంతకన్న యవివేక మేమియున్నది ? ఇంతకన్న బేవకూర్ఫ్ ఏమియున్నది ? నీవు భాగవతము చదువలేదా.

సీ. కమనీయభూమి భాగములు లేకున్నవే
    పడియుండుటకు దూదిపఱుపులేలఁ
గొనకొని వసియింప గుహలు లేకున్నవే
    ప్రాసాద సౌధాది పటలమేల ?
సహజంబులగు కరాంజలులు లేకున్నవే
    భోజన భాజన పుంజమేల ?
వల్కలాజిన కుశావళులు లేకున్నవే
    కట్ట దుకూల సంఘంబులేల ?

గీ. ఫలరసాదుల గురియవే పాదపములు
స్వాదుజలముల నొప్పవే సకల నదులు
పొసఁగ భిక్షలఁ బెట్టరే పుణ్యసతులు
ధనమదాంధుల కొలువేల తాపసులకు.

మంత్రి — స్వామీ ! క్షమింపుడు. ఇది సుఖప్రారబ్ధముకాదా ! అనుభవింపక విడుచునా ?

సన్యా — ఆహా! సుఖమును గూడఁ బ్రారబ్ధమని చెప్పుచుంటివే చాలుఁ జాలు. నీ వైదుష్యము తెల్లమైనది.

మంత్రి — స్వామీ ! మరీసుఖము నేమందురు ?

సన్యా — ఏమందునా ! మదాంధుండవై యవివేకివై మూర్ఖుండవై జడుండవయి దీని ననుభవింపుచుంటి వనుచున్నాను.

మంత్రి — స్వామీ ! క్షమింపుఁడు. నేను దీని సుఖప్రారబ్ధమని యనుభవింపు చుంటిని. కాని సక్తుండనయి కాదు.

సన్యా — ఓరీ ! నీ సుఖప్రారబ్ధమును గడియలో వదలించెద నా చెప్పినట్లు చేయుదువా ?

మంత్రి — సుఖమునంత దుఃఖమువలె ననుభవింపక వదలదు స్వామీ ?

సన్యా — నేను వదలించెద. నా చెప్పినట్లు చేయుదువా ?

మంత్రి — సందియమేలా ? అట్లే చేయువాఁడ నవహితుండ నాజ్ఞాపింపుఁడు.

సన్యా — ఈ భోగములన్నియు నెట్లు [illegible] ద్వారమునకుఁ బోవుదము. ఇప్పుడు బయలుదేరి నాతో రమ్ము.

మంత్రి — చిత్తమట్లే వచ్చెద సాయంకాలమువఱకుఁ దాళుఁడు.

అని పలికిన యా సచివోత్తముఁ డాదివసంబెల్ల వ్యవహార పత్రముల సవరించుకొని కాషాయాంబరములు ధరించి యా రాత్రి వేకువజామున నెవ్వరికిఁ జెప్పకుండ నాయిల్లు విడిచి యా సన్యాసివెంట హరిద్వారమునకుఁ బోవుచుండెను. ఇరువురు నొక మహారణ్య మార్గంబున జాము ప్రొద్దెక్కువఱకు నడచిరి. సుకుమార దేహుండగు విజయదాసునకు నెండ వేడిమికి మేనెల్ల బొబ్బలు గ్రమ్మినవి. కాళ్ళు పొక్కులెక్కినవి. అడుగులు తడఁబడ నడుచుచున్న మంత్రిపుంగవు గాంచి యా సన్యాసి యోయీ! పాపము నీవు సంతతము సూర్యకిరణ ప్రసారమే సోకని గృహాంతరముల వసించువాఁడవు. ఈ పయనమువలన కాల దస్సితివి. ఈ మఱ్ఱిచెట్టుక్రింద గొంచెము సేపు విశ్రమింపుము. నే నీ ప్రాంతమందలి గ్రామంబునకుఁబోయి యన్నము యాచించి తెచ్చెద. మన మిద్దరము భుజింతమని పలికిన విని యతండు నీరసముచే మాటాడలేక యట్లే చేయుమని సంజ్ఞచేసి యా వటవిటపి మూలముల హస్తోపధానముగా నేల గొరిగి నిద్రించెను. సన్యాసి కొబ్బరిచిప్పఁ దీసికొని యా దాపుననున్న పల్లెకుం బోయెను.

అంతలో ఘూర్లచక్రవర్తి యొద్దఁ బనిచేసిన యొక మహారాజు చతురంగ పరివారముతోఁ గూడికొని యమ్మార్గంబున బోవుచు నాఁటికి ప్రొద్దెక్కినది కావున నమ్మఱ్ఱిచెట్టుక్రిందనే బసఁజేయఁదలంచి పరిశీలింపుచు నొక వెలుంగకు యెండ తస్సి పండుకొనియున్న యమాత్యశేఖరుం గాంచి యా రాజు గురుతుపట్టి యోహో! ఈతండు నా మిత్రుఁడు ఘూర్లేశ్వరుని మంత్రి విజయప్రతాపరాజవేదంత కంఠీరవుఁడు. ఇక్కడ నేమిటికి పడియుండెనో! కాషాయాంబరములుధరించి యున్నాడేమి! ఈతని సహాయము కోరియేకదా నేనుఁ బోవుచుంటిని? కానిమ్ము. వీని రాకగురించి తరువాత విమర్శింపవచ్చును. ఎండతాకున మృదువగు వీని శరీరము వాడియున్నది. శైత్యోపచారములు సేయుట లెస్సయని తలంచుచు నాతని లేపకయే పైన మృదువగు పట్టు దేరా వేయించి పన్నీరు జల్లుచు వింజామరలని వీపించుచు మీఁదఁ బూవులు జల్లించుచుండెను. అయ్యుపచారములవలన సలయిక తీరి నతనికి మెలకువ వచ్చినది. లేచి చూచి వెఱఁగుపాటుతో మీ రెవ్వరని యడిగెను. ఆ నృపతియు మోసుచేతులతో దేవా! నేను నేపాళదేశ ప్రభుఁడ వీరవర్మయనువాఁడ దేవదర్శనార్థమై వచ్చుచుంటి దేవర యొంటిగా నిందేమిటికి వచ్చితిరి? కాషాయాంబరధారణమేల ఎద్దియేని వ్రతము గైకొంటిరా? అయ్యయ్యో! ఎంత కన్నెఱుఁగని మిఱ్ఱిచెట్టుక్రింద విజనారణ్యములోఁ బండుకొనియుండ మిక్కిలి యక్కజముగా నున్నది. మీ నిమిత్తము ప్రత్యేకము వంటచేయించితిని. స్నానముఁజేసి భుజింపుడు. తరువాత నంతయుఁ జెప్పుకొనవచ్చునని పలికిన నతండు శిరఃకంపపూర్వకముగా నంగీకారము సూచించెను.

పిమ్మట పరిచారకులువచ్చి యతనికి జలకమార్చి సూక్ష్మాంబరంబులు గట్టించి నలంకరింపఁజేసిరి. మృష్టాన్నములచే తృప్తినొందిన పిమ్మట వా నాపట

కుటీరమున సమున్నత పీఠంబునం గూర్చుండఁజేసి వింజామరలచే వీచుచు రాజోప
చారములు గావించుచుండిరి.

అంతలో నా సన్యాసి దివ్యమూర్తి కొల్వుఁదీర్పసింత నన్నుముదెప్పి
యప్పటికి వచ్చెను. వీధులఁగాఁ దీర్చిన పటకుటీరములచేత నొప్పుచు నేనుఁగుల
ఘీంకారములు, గుఱ్ఱముల హేషారవములు, కాల్బలముల కోలాహలధ్వనులు నింగిముట్ట
నా ప్రదేశమొక పట్టణమువలెఁ బ్రకాశించుచుండెను. వైరాగి యాసదుమ నడచుచు
నయ్యో! ఈ బలము లింతలో నెక్కడనుండి వచ్చినవి? ఇంత మా మనుష్యు
డుండవలె నేమయ్యెనని యనుగుచుంత నాసిమాట సెప్పవినిపించుకొనరైరి. అతండు
తిరిగి తిరిగి వెట్టగుడులఁ జూచుకొని యా ప్రాంతమునకుఁబోయి యందు వెయఁ
బడిన పెద్దకుటీరము ప్రాల నిలుచుండి విజయదాసా! విజయదాసా! అని కేకలు
పెట్టఁగా సంతసముండు వాని సమిత్రము పిలిచియుండుమని నియమించిన దూత బైరాగిం
జూచి యరవనము. ప్రభువు లిందున్నవారు. నీ వెవ్వఁడవని యడిగిన నతఁడీ చెట్టు
క్రింద నా మిత్రుఁడొకండు పండుకొని యుండవలె నతం డేమయ్యెనో యెఱుంగ
దువా? అని మఱల నడిగిన నా దూత, ఎఱుంగుదును. రమ్ము. ఆ సన్యాసివి
నేవేనా! నీ నిమిత్తమే నన్ను బంపించిరి. అని పలుకుచు నా బైరాగిని వెంటబెట్టు
కొని లోపలకుఁ దీసికొనిపోయెను. ఆ సభాపటకుటీరము కొన్ని తరంగులచే మెఱయుచుఁ
జిత్రపటంబులచే దీపించుచు నింద్రభవనమువలె విరాజిల్లుచుండెను.

అందు సమున్నతరత్నపీఠంబున నిరుగెలంకులఁ బంకజముఖులు వింజా
మరలు విసరుచుండ రాజోపచారములందుచున్న విజయదాసుం జూచి విస్మయ
మందుచు విజయదాసా! ఈ వైభవమంతయు నెక్కడనుండి వచ్చినది? వెనుక
రప్పించుకొంటివా? ఏమి అని యడిగిన నతఁడు నవ్వుచు స్వామీ! ఇదియేకదా,
సుఖప్రారబ్ధము వినుమని చెప్పలేదా? నేనేమియు నెఱుఁగ. జరిగినకథ మీరె నడిగి
తెలిసికొనుఁడు. అని చెప్పిన విని యతండు ఆ! నీ వేమియు నెఱుఁగవా? ఈ
బల మెక్కడినుండి వచ్చెను. అని వితర్కించుకొనుచు నా నృపతి వలనఁ జరిగినవర్త
మంతయు దెలిసికొని ప్రేమ గుదుర్కొనుచు విజయదాసా! నీ వన్నమాట సత్యము.
సత్యము. నేనే ప్రమాదమునఁ బొందితిని. అనుభవసుఖదుఃఖముల ప్రారబ్ధమే. అనుభ
వించినం గాని తరుగదు. నీవు నాకు గురువైతివి. నీ సంతసమ్ము [illegible]. నిష్కార
ణము నిన్ను బాధపెట్టిన నా తప్పు మన్నింపుము. నీవు పోయి రాజ్యమేలుకొనుము.
నా దారి నేను పోయెద. జనకుండు [illegible] యుపన్యసించి
తనదారిం బోయెను. విజయదాసుం డా నృపాలునితో జరిగిన
[illegible] తంత్రములఁ
[illegible]. [illegible] ప్రారబ్ధమునకే. [illegible]

తరుగనవికావు. మిమ్ము సుఖము విడువదు. మమ్ము దుఃఖము విడువదు. అని యెఱింగించిన విని రాజపుత్రుం డిట్లనియె

మహాత్మా ! మా యైశ్వర్యములు మా సుఖములు మా భోగములు మీ పాదరేణువునకు సరికావు. మీరు తలంచుకొనిన మేరువును రేణువునుగాను, రేణువు మేరువుగాను జేయఁగలరు. నా యభీష్టము మీ కెఱింగించితినికదా ! నా యభిలాషఁ దీర్ప మీరు సమర్థులుకాకపోరు, నేను మీ యనుగ్రహ పాత్రుండఁ గావలయునుం గదా ? అని వినయముతో వేడుకొనిన నత డిట్లనియె.

రాజపుత్రా ! నేను కపటముగా మాట్లాడువాఁడనుకాను. నీ కోరిక యణిమాది సిద్ధులుకలవాఁడుగాని తీర్పఁజాలఁడు. అట్టి యోగి కాశీపురంబున మణికర్ణికా తీర్థప్రాంతమున గంగలో జలస్తంభనఁజేసి జపముజేసికొనుచున్నాఁడని చెప్పుదురు. కాని వానిం జూచినవారులేరు. మఱియు హరిద్వారాది పుణ్యస్థలంబుల నుందురు. వారు సామాన్యులకుఁ గనంబడరు. కనంబడినను మాటాడరు. లజ్జ మూకజడోన్మత్తులవలెఁ దోచుచుందురు నాకట్టి శక్తిలేదు. ముముక్షుండనై తీర్థాటనము సేయుచున్నవాఁడ నిప్పుడు రామేశ్వరమునుండి కాశి కరుగుచు మీ వాడుకవిని యిందు వచ్చితిని. మీరు చిన్నవారలైనను బుద్ధిమంతులు. ధర్మశీలురు. మీ గుణముల నేను మెచ్చుకొంటిఁ బోయివచ్చెద ననుమతి యిండని పలికిన విని రాజపుత్రుఁ డిట్లనియె.

మహాత్మా ! నా కోరిక యసాధ్యమైనదని తెలిసికొనియు నా బుద్ధి మరలకున్నది. యశమో మృత్యువో నాకు దీనివలన రానున్నది. మీకు శుశ్రూషఁజేయుచు మీ వెంట వచ్చెద. నన్ను గాశీపురమునకుం దీసికొనిపొండు. ఆ మహాత్ముడుండు తావు చూపుఁడు. అందు మునింగి వాని పాదంబులం బట్టుకొందునని కోరిన నవ్వుచు నాయోగి యిట్లనియె.

రాజపుత్రా ! మేము కాలినడకతో దేశములు తిరుగుదుము భిక్షాన్నము వలన నాఁకలి నడంచుకొందుము. నీవు సుకుమార దేహుండవు. మాతో రా నీకు సరిపడదు. పరదేశవాసము క్లేశబహుళమగుట నీ సంకల్పము త్రిప్పుకొనుము పుడమి సుకృతకార్యములుసేసి దేహాంతమున లోకాంతర విశేషములఁ జూడవచ్చునని యుపదేశించిన నా మోహనుండు స్వామీ ! నాకు నక్షత్రముల నెట్టివో కన్నులార చూడవలయునని గట్టియభిలాష పుట్టినది. నా కోరిక తీరువఱకు నా సంకల్పము మరలించుకొనను. దీన దేహపాతమైన నగుంగాక. నన్ను మీ వెంటఁదీసికొనిపోవక తప్పదని పాదంబులంబడి వేడుకొనియెను. అతండెట్టకేని యంగీకరించెను.

అప్పుడు సిద్ధారూఢుం డా యుదంతము నెఱింగి వయస్యా ! నీ సంకల్పము సమంజసము కాదు. ఇది చేసియుం దెలియదని [illegible] యోగి చెప్పుచుండ నేను నెంతఁ బోయినను వినియెదవేల ? పాదచారివై భిక్షాన్నముఁ దినుచును నెట్లు పోఁగలవు ? [illegible] సిద్ధుం జూడవలయునను యభిలాషయున్నచో నక్షత్రాభిముఖులమై మనము పోలోకప్పుడు

ప్రత్యేకము పోవుదుముగాక. ఇప్పుడీ పయనము మానుమని పలికిన విని రాజపుత్రుం డిట్లనియె.

మిత్రమా ! మహాయోగు లెప్పుడు నాత్మీయమగు సామర్థ్యమును జెప్ప కొనరు. మనబోటులతో హృదయమిచ్చి మాటాడరు. ఈతం డద్భుతప్రభావసంప న్నుండగుట నిక్కువము. మంచియండ దొరకినప్పుడు విడువరాదు. ఈ యోగివరుని చరణసేవ సేయుచు బోయి వీనివలననే నాకామితము బడయుదును కానిచో వీని యాశ్రయబలంబున నాసిద్ధుని యనుగ్రహము సంపాదించెదను. ఇప్పుడు నా పయనమున కంతరాయము గలుగఁజేయకుము. కొలఁదికాలములో నభీష్టసిద్ధివడసి యింటికి వచ్చెద. మద్వియోగదుఃఖముఁ బొందకుండ నా తలిదండ్రులఁ గాపాడుమని బోధించినఁ గన్నీరుఁ గార్చుచు డగ్గుత్తికతో సిద్ధార్థుఁ డిట్లనియె.

వయస్యా ! నీవు సన్యాసివై సన్యాసివెంట నరుగుచుండఁ జూచి చూచి యింటికడ నెట్లుందును. నీ తలిదండ్రులమాట యట్లుండనిమ్ము. నీ వియోగము నేను సహింపఁగలనా ? వదవద. నేనుగూడ మీవెంట వచ్చెదనని పలికిన విని రాజపుత్రుండు తమ్ముడా ! నామాట వినుము. మనమిద్దర మెక్కసారియే పోయినచో గగ్గోలుపడి మనవారు దేశముల వెదకించి పట్టుకొని తీసికొనిపోవుదురు. నీ విందుండిన నాపోక కొన్నిదినములవఱకు నెవ్వరికిం దెలియదు. నీవు గొన్నిదినంబు లిందుండి మనవారి నెల్లఁ జోకువెట్టి పిమ్మటఁ గాశీపురంబునకు రమ్ము. అందు నీకొఱకు వేచియుండెద. శ్రీవిశ్వేశ్వరుని యాలయముమీఁద నాయునికి వ్రాసెద. వచ్చి ముందుగాఁ జూచు కొమ్మని పలికి బలవంతమున వాని నొప్పించి నాఁటి వేకువజాముననే యా యోగివెంట మోహనుండు కాశీపురంబునకుఁ బయనంబై పోయెను.

అని యెఱింగించి యవ్వలికథ పైమజిలీయం దిట్లు చెప్పఁ దొడంగెను.

189 వ మజిలీ

కపిల కథ

మోహనుం డట్లు సిద్ధవ్రతుండను యోగీశ్వరునితోఁ గాశీపురంబునకుఁ బోవుచు నొకనాఁడు మల్లెప్రోలను పల్లెఁ జెరువుగట్టున నున్న రావిచెట్టుక్రిందఁ బస జేయుటయు వారిని భిక్ష సేయనీయక తానందలి యంగడికిఁబోయి భోజనసామగ్రి తీసి కొనివచ్చి యర్పించెను. ఆ యోగి శిష్యుఁడొకఁడు వంటఁ జేయుటయు నందఱు భుజించిరి.

నాఁడు దూరము నడచి వచ్చుటచే మోహనుని కాళ్ళలోఁ బొక్కు లెక్కినవి. దానంజేసి రెండుదినంబు లందుండక తీరినదికాదు. ఆ తటాకమునకు నీళ్ళకు

వచ్చు స్త్రీలు మోహనుంజూచి వెఱఁగుపడుచు నిలువంబడి తద్రూపాతిశయము వింతగాఁ జూచుచు నొకళ్లొకళ్ళు చెప్పుకొనుచు గుజగుజలాడుచు నందే కాపురము చేయుచుండిరి.

వారిలో నొక మోహనాంగి సాహసించి వానిదాపునకుఁబోయి నమస్కరించుచు మహాత్మా! నాకుఁ జేతిరేఖలుజూచి సాముద్రికము జెప్పెదరా? అని చిరునగవుతో నడిగిన సిద్ధవ్రతుండు కాదనలేక చేయిసాచుమని సమర్థించి దానిరహస్యచర్యలు స్థితిగతులు పూసగ్రుచ్చినట్లు నిరూపించి తెలియఁజేసెను.

అప్పుడందున్న యాఁడువాండ్రందఱు సిగ్గువిడిచి క్రమంబున నతని యొద్దకుఁబోయి చేతులు చూపించుకొనుచుండ నయ్యోగియు విసిగికొనక వారి వారికిఁ దగినఫలములు నిష్కర్షముగాఁ జెప్పుచుండును.

ఆవార్త గ్రామమంతయు వ్యాపించినది స్త్రీలు గుంపులుగా వచ్చి ఫలముల దెలిసికొనిపోవుచుండిరి. అందలి సుందరులు చాలమంది సాముద్రికము నెపంబున నందువచ్చి మోహనుని సౌందర్యముజూచి మోహసముద్రములో మునిఁగి విభ్రాంతలై బలవంతమున నేగుచుండును.

అ సందడిజూచి మోహనుఁడు యోగితో మహాత్మా! మీకీ జంజాటమేమిటికి? స్త్రీ సంపర్కంబున నిం దియచాంచల్యంబు గలుగదా? ప్రవృత్తి లేనప్పుడు నాకేమియుం దెలియదనన్న నిప్పుడా వ్యాసంగముతోఁ బనియేమి. మీ నభావనాసంకటముగా నున్నదని పలికిన విని నవ్వుచు నతండు రాజపుత్రా! నీ బుద్ధినైర్మల్యము దెలియుటకే వీరినిట్లు రప్పించుచుంటిని. మీం తెందఱు సాముద్రికఫలంబు నెపముఁజేసి కొని నన్నుఁ జూడవచ్చుచున్నారు. గాలి వీచినప్పుడేకదా మంచికిని చెడుకును భేదము దెలియును. దృఢచిత్తుండవగుదువని యేమేమియో పలికి వాని హృదయగ్రంథి విరియఁ జేసెను.

ఆయూర భద్రుఁడను రెడ్డిగలఁడు వాఁడు మిక్కిలి భాగ్యవంతుఁడు. పరమలోభి. క్రూరకృత్యుఁడు. వానికి లేక లేక యొక కుమారుం డుదయించెను. వాఁడు వట్టిమంద. వానికన్న గంగిరెద్దయిన దెలివి గలదని చెప్పవచ్చును. పొలమేగి నాఁగలి దున్నుట తప్ప వానికేమియుం దెలియదు. వానికి గపిలయను భార్య గలదు. దివ్యస్త్రీలకైన నట్టి సోయగము లేదని చెప్పవచ్చును. చెప్పగాఁ జదివినది. సంగీతమున మిక్కిలి పరిశ్రమఁ జేసినది.

ఆ చిన్నది కర్ణాకర్ణిగాఁ జెరువుగట్టున నున్న యోగీంద్రుని ప్రభావము విన్నది. తనకేమైన నతండు మంచియుపాయముఁ జెప్పునేమోయని యాలోచించి పీతాంబరము ధరించి యుపహారములఁ గైకొని యొరు చూడకుండఁ జెరదివారి నా చెరువుగట్టునకుఁ బోయినది. తొలుత మోహనునిం జూచినది. మోహసముద్రములో మునిఁగిపోయినది దేహము పరవశమైపోయినది. మేను పులకింపఁ గన్నులు మూసి కొని యొక్కింతసేపు ధ్యానించినది. తాను వచ్చినపని యేదియో మరచి తన్నిట్టు

పడుచు నెట్టకేల కాయోగి కట్టెదుటకుఁ బోయి ఫలముల మ్రోల నునిచి యతనిపాదంబు లంటి నమస్కరింపుచు రక్షింపుమని ప్రార్థించినది. దయాళుండగు నాయోగి బాలా ! నీ వెవ్వతెవు ? ఏమి కోరి వచ్చితివి ? యెఱింగింపుమని యడిగిన నమ్మగువ యిట్లనియె.

స్వామీ ! నేను శూద్రుఁడను రెడ్డికోడలను. నాపేరు కపిల యండ్రు. నా భర్తకు లోకజ్ఞాన మేమియును లేదు. వట్టి మూర్ఖుఁడు. భాగ్యమున కాసపడి నన్నా పురుషపశువునకుఁ గట్టిపెట్టిరి. నాభర్త నామొగ మెన్నఁడును జూచి యెఱుంగఁడు. బ్రహ్మచర్యవ్రతమే చేయుచుంటిని. అత్తమామలు కత్తులబోనులోఁ బెట్టి నన్ను బాధించుచున్నారు. నాకీసంసారమం దాసక్తి పోయినది. మహానుభావులు మీరిందు వచ్చితిరని మీపాదంబులం బట్ట వచ్చితిని. శిష్యురాలిఁగాఁ జేసికొని నన్ను మీవెంటఁ దీసికొనిపొండు. శుశ్రూషఁ జేయుచుండెద నన్ననుగ్రహింపుఁడని కోరిన నతం డిట్లనియె.

తరుణీ ! యువతులకుఁ బతిశుశ్రూషకన్నఁ దరణోపాయము వేఱొకటి లేదు. అతం డెట్టివాఁడైనను విడువరాదు. అధర్మకార్యములకు నే మంగీకరింపను. పొమ్మింటికిఁ బొమ్మని మందలించుటయు నా చపలాక్షి యక్షుల నశ్రువులు గ్రమ్మఁ గ్రమ్మర నమ్మహాత్మున కిట్లనియె.

స్వామీ ! నాకు భర్తృశుశ్రూషఁ జేయు భాగ్యము పట్టినదికాదు నేను వెనుకటి జన్మమున గట్టిపాతకము గావించితిని. నా మగఁడు వెఱ్ఱివాఁడు. నా దాపున కెన్నఁడును రాఁడు. నేను బోయినఁ బారిపోవును. ఇంతకన్న మీకడ నే నేమి జెప్పుదును ? నేను మిమ్మధర్మ కార్యములఁ జేయమందునా. ఈ జన్మమున నింతియ నోచి పుట్టితిని. మీవెంట వచ్చి మీకు శుశ్రూషఁ జేయుచుండెద నుత్తరజన్మమునందై నాకు సుఖము గలుగఁ గలదు నారాక కనుమతింపుఁడని ప్రార్థించుటయు నతం డిట్లనియె.

సుందరీ ! త్రిభువనాతిశయ సౌందర్యంబునఁ బొలుపొందు నీవు మావెంట వచ్చిన లోకులు మమ్ము విరక్తులని నమ్ముదురా ? పొమ్ము పొమ్ము నీరాక సమ్మతము కాదనవుఁడు నా జవరాలు కన్నుల జలమ్ము గ్రమ్మ మహాత్మా ! నేను తెగించియే యిల్లు కదలి వచ్చితిని. మా మామను నే నిక్కడికి వచ్చితినని తెలియక మానదు, తెలిసిన నన్ను బ్రదుకనీయఁడు ఆ క్రూరుని చేతిలోఁ జావనేల ? మీరు నారాక కనుమతింపనిచో నిప్పుడే యీ చెరువులోఁబడి ప్రాణములు విడిచెద నిక నింటికింబోవఁజాల. రక్షించిన రక్షింపుఁడు. అని మిక్కిలి దైన్యముగాఁ బ్రార్థించుటయు నాసిద్ధవ్రతుండు తదీయ గంభీరోపన్యాసము విని యించుక యాలోచించుచు మోహనుని మొగము జూచెను.

మోహనునికిఁ గపిలం జూచినతోడనే స్మరవికార మించుక జనించినది. దృగంచలంబుల నసకృత్తుగను నా చంచలాక్షి నీక్షించుచుండెను. ప్రగల్భములైనమాట

లెన్ని జెప్పినను గపిల తన్ను జూచిన చూపులవలన సక్తమయ్యెనని నిశ్చయించెను. అది మగనాలియని పాపభీతిఁ జెందుచుఁ దన యభిప్రాయము దెలిసికొన జూచిన నా యోగి కేమాటఁ జెప్పిన నేమనుకొనునో యని యేమియు సమాధానముఁ జెప్పకయూరకుండెను.

అప్పు డయ్యోగి తరుణీ! మేము విరాగులము. భోగముల నిరసించితిరుగుచుంటిమి. నీవు జవరాలవు. నిక్కముగాఁ గామాసక్తవుగాక పరం బపేక్షించి మా వెంట వత్తువేని రమ్ము. లేకున్నఁ బొమ్ము. రెంటికిం జెడకుమని పలికిన నక్కలికి మహాత్మా! నాకైహికసుఖంబు లిదివఱకేగగన కుసుమములైనవి. వాని మును పేవదలకొంటిని ఉత్తర జన్మమునందైన యభీష్టకామంబులఁ బడయుదునేమోయని మీవెంటరాఁదలచితిని. మీరు విరక్తులని నే నెఱుంగనా? మహాత్ముల శుశ్రూషకన్నఁ దరింపఁజేయ వేఱొక సాధనము లేదు. నన్ను రక్షించి శిష్యురాలిగాఁ జేసికొనుఁడని ప్రార్థించినది. అతం డంగీకరించెను.

ఆ చిన్నది యమూల్యభూషాంబరాదు లదివఱకే విడిచివచ్చినది. ఆ పీతాంబరమే వల్కలముగాఁ జేసికొని యా యోగిపాదంబుఁ బట్టినది. అతం డేదియో మంత్ర మువదేశించి జపము జేసికొనుచుండుమని నియమించెను.

రెడ్డిభయంబున వారందుండక యప్పుడే బయలుదేరి యుత్తరాభిముఖముగా హుటాహుటి నడకలంబోయి మఱునాఁడు మధ్యాహ్నమునకు మఱియొక గ్రామముఁ జేరిరి. కపిల మోహనుని సౌందర్యము కన్నులారఁ గ్రోలి యానందించుచుండును. మోహనుండును ద్రామణీయమునకు మది చలించినను యోగి చెప్పిన మాటలం దలంచుకొని వికార మడంచుకొనుచుండును కపిల చూపులచేతనే సంతసించుచుండెను. ఆకారదర్శనముచేతనే తృప్తిఁ బొందుచుండెను.

కపిలమామయగు భద్రుఁడు తనకోడలు సన్యాసులం దగిలిపోయినదని విని రౌద్రావేశముతో దండధరులఁ బెక్కండ్ర గాపులవెంటఁ బెట్టికొని జాడలం దీసి వేఱొక చెరువుగట్టున వారిం గలిసికొనియెను. కపిల దూరమునందే వారిం గురుతుపట్టి బాబో! అదిగో. మామామ పరివారతో వచ్చుచున్నాఁడు. మనలం గొట్టఁగలఁడు. ఎట్లు కాచెదరో యని మొఱపెట్టుచు సిద్ధవ్రతుని యొడిలో దూరినది.

అప్పుడు రాజపుత్రుఁడు ఓహో! నే నుండ వెఱవనేల? పిండ్రం బరిభవించి యనిపెదం జూడుఁడని పలుకుచు యోగపంచముల కిట్టలో దాచియుంచిన కరవాలముఁ దీసికొని కాచికొనియుండ నింతలో నాకాఁపులు మూఁగికొని జోగులారా! కపటవేషములు వైచికొని మాపడుచుం దీసకొనిపోవుచున్నారా? ఎక్కడికిఁ బోయెదరు. నిలునిలుండని యదలించుచుండ మోహనుం డద్దుష్టు యవక్రవిక్రమంబునఁ బరిభ్రమించుచు వారిం దూరముగాఁ బారఁద్రోలి లఘుప్రహారణంబుల నాసాకర్ణచ్ఛేదనంబు గావించి పరిభవించెను.

రెక్క సిగ్గుపడుచు సీ సీ. లేచిపోయిన కోడలిని రప్పించుకొనుటకంటె రప్పింపనున్నదా ? తెలియక వచ్చితిమి. దానినోట మన్నుఁగొట్టికొని యదియే పోయి నది. నా కొడుకునకు వేయికన్యకలం బెండ్లిఁ జేయలేనా ? రండు. రండు. పోవుద మని పలుకుచు నింటికిం బోయెను.

అని యెఱింగించి మణిసిద్ధుం డవ్వలికథ పైమజిలీయం దిట్లు చెప్పఁదొడం గెను.

190 వ మజిలీ.

చంద్రిక కథ

భీమదుర్గమను నగరమున భీమవర్మయను రాజు గలఁడు ఆతండు మిగుల ధర్మాత్ముఁడు వితరణశాలి. కేవలము సన్యాసుల నిమిత్తమై పెద్ద మఠ మొకటి గట్టించెను. దాని ధర్మామఠమని పిలుచుచుందురు. అందు విరక్తులకు సకల సదుపాయములు చేయుచుందురు. వైరాగు లెన్నిదినము లుండినం బొమ్మనక భోజనము పెట్టుచుందురు. అందెప్పుడు జూచినను వేయిమంది సన్యాసులకుఁ దక్కువ యుండరు.

పూర్వకాలంబున సిద్ధవ్రతుండు శిష్యులతోఁ గూడ నొకనాఁడు సాయంకాలమునకు నా మఠంబునఁ బ్రవేశించెను. రాజపుత్రుండు మఠవిశేషము లన్నియుం జూచి వచ్చి యోగీంద్రా ! ఇందున్న వైరాగులు మహేంద్రవైభవం బనుభవింపుచున్నారు వింటిరా ?

సీ. చనుచు నెల్లర వారి జడలు విప్పుచు దల
  లొప్పార నంటుదు రొక్కచోట
మేనఁ బూసిన భూతి బోనంగ రాగముల్
  జిక్కనీరాడింతు రొక్కచోట
నకలిన పెంబ్రోవ బదలికల్ దీరంగ
  నొదలల్లఁ బట్టుదు రొక్కచోట
మృదుతల్పములను నెప్పుడి బరుండగఁ బెట్టి
  యోపిక విసరుదు రొక్కచోట

గీ. వంటకంబులతోడఁ గావలసినట్టి
భోజనము గూర్తురిటఁ బరివ్రాజకులకు
నొక్కచోఁ బెండ్లికొడుకులట్లె యనంగ
నహహా ! ఇది గట్టినట్టి పుణ్యాత్ముఁ డెవ్వఁడొ.

సీ. ఒకచోఁ [illegible] నుమహిమ [illegible] ర్పసం
[illegible], యోగవిధాన చర్చలొకచోఁ, గాత్రపయోగాది సు

ప్రకటస్థిత ఫల్గుప్రసంగ మొకచో, బ్రహ్మత్వసంప్రాప్తి హే
తుక విద్యాభినాద మొక్కయెడ, సాధుల్ గోష్ఠిఁ గావింపఁగన్.

శ్రోత్రానందముగా నాకర్ణించి వచ్చితినని తద్వృత్తాంత మెఱింగించిన సిద్ధ
వ్రతుండు నవ్వుచు రాజపుత్రా ! నీవు వోరె నీ పురుషుం డెవ్వఁడో వైరాగులకోసలం
జేయుచున్నాఁడు ఇప్పని యతనికిఁ బుణ్యప్రదంబే కాని యీ యోగులకు మోహ
ప్రదం బగుచున్నది. కానిమ్ము, ఆ గొడవ మనకేలని మాట్లాడుకొనుచుండ మరి
యొక్క యోగస్థుఁడు వచ్చి మహాత్ములారా ! మీ కేమి కావలయును ? దూరము నడిచి వచ్చితి
రేమో ? ఆ తల్పంబుల విశ్రమింపుఁడు. ఈ పరిచారకులు మీ కుపచారములు సేయు
దురు గాక ! వంటశాలకుఁ బోయి వలసిన పదార్థములు భుజింపుఁడు. అందు భుజింప
లేని స్వయంపాకము చేసికొనుఁడు. సామాగ్రి యిప్పింతుమని యాదరంబునం బలుక
సిద్ధవ్రతుండు మా కేమియు నక్కరలేదు. మీ సత్కారముల కానందించితిమని
ప్రత్యుత్తర మిచ్చెను.

ఆ రామతపిశేషంబులఁ జూచుచు నాదివసంబు వయసంబు మానివేసిరి.
సాయంకాలమునఁ గొందఱు రక్షకభటులు వచ్చి యందున్న వైరాగుల నెల్ల బరీక్షిం
చుచు విరక్తులుగాక యందెవ్వరు నుండఁగూడదు. మా రాజపుత్రిక యోగుల సేవింప
వచ్చుచున్నదని పలుకుచు నితరుల దూరముగాఁ దోలివేసిరి.

అంతలో నాందోళిక యెక్కి తలుపులు మూయించి రెండు దెసలఁ బరి
చారికలు పల్లకి నంటి పట్టుకొని వచ్చుచుండ రాజపుత్రిక యా మఠాంతరమునకు వచ్చి
నది. గవాక్ష వివరములనుండి యందున్న యోగుల నెల్లఁ బరిశీలించి చూచుచు నొక
చోటఁ దనపల్లకి దెసఁ జూచుచున్న సిద్ధవ్రతుని మోహనునిం గపిలం గాంచినది.
హృదయంగమంబైన మోహనుని సౌందర్యము జూచి విస్మయము నొందుచు నందాం
దోళికము నిలుపుఁడని పరిచారికలకు సంజ్ఞ చేసినది.

తలుపు లోరఁగాఁ దెరచి తదీయ తేజోవిశేష మంతయుఁ బరికించి మేను
పులకింపఁ జూచి చూచి తలయూచుచు —

మ. ఘనునిం గల్వ మయుంకిలం దపము సేయుస్వచ్చెనా ! లేక య
య్యరవిందారి సమస్తమండల విభుత్వారాంక్షమైనష్టకుం
ధరకేతెంచెన ! కాక యింద్రుఁడుఁ దనంతత్వంబు పేక్షించి దు
ష్కర యోగవ్రతనూన నిట్లు మునివేషం బూనెనా ! బాపురే ?

సామాన్య యతికుమారులకిట్టి సౌందర్యం బుండునా ? వీనివదన కారలక్ష
ణంబులు పరీక్షింప భూమండలాఖండలుండుగా నుండవలసినది. ఇట్లు వైరాగి తిరు
గుటకుఁ గారణము తెలియకున్నది. ఆ చిన్నది వీని భార్య గాఁబోలు ! ఆ యువతి
రూపవతియే కాని వీని జాతికిని సమమని... అందులకే యింతవెల్లు వైరాగియై
తిరుగుచున్నాడు. సన్యాసులకు భార్యలుందురా ? ఎట్టిన నేమి నా కన్నులకింపు

సార్థకముగాఁగనేఁడిందుఁజూడఁదగిన వస్తువుంజూచితిని. స్వభావసుందరులకు వికృతులు గూడ శోభఁ జేయునను మాట వాస్తవము. వీని మేనిఁ జూసిన కుసుమంబు రుద్రాక్ష మాలికలు అపూర్వలావణ్యము ఘంటయించుచుఁ జెప్పుచున్నవి.

అక్కటా! వీఁడు సన్యాసియని యెఱింగియు నిర్దుష్టము నా చిత్తము వీని యందు వ్యాపించుచున్న దేమి పాపము! నా స్వప్నమునకు ఫలించినదియా యేమి? ఇప్పుడేమి చేయవలయునో నాకుఁ దెలియకున్నది. ఈ తగుల మెవ్వరు విన్నను నవ్వక మానరు. భూమండలమునఁ బేరు పొందిన రాజపుత్రుల నెల్ల నాక్షేపించిన నా హృదయము వీనిపై వాలుట నాకే వింతగా నున్నది. సీ! స్త్రీహృదయమునకన్నఁ జంచలమైనది మఱియొకటి లేదు. అయ్యో! పల్లమునకు బోవు జలమువలె నా మనము ఎంత మరలించుకొనుచున్నను మరల వానిపై వ్యాపించుచున్నదిగదా! అని వితర్కించుకొనుచు వారితో సంభాషించి పోవలయునని నిశ్చయించి పల్లకి దింపుమని యాజ్ఞాపించి తటాలున లేచి శిబికాకవాటముఁ దెరచుకొని చెలులు తన్ననుసరింపఁ జిన్నగా సిద్ధవరుని యొద్దకుఁ బోయి పాదంబులకు సాష్టాంగ నమస్కారముఁ గావించినది

అనుకూలవల్లభ సమాగమోస్తు. అని యా యోగి దీవించెను. పిమ్మట మోహనునకు ప్రణమిల్లుటయు నతండుగూడ నట్లే యాశీర్వదించెను.

అప్పుడా చిన్నది వినయముతో మహాత్ముఁడా! మీ యాశీర్వచనములు వరంబులుగా స్వీకరించితిని. మీరు సత్యవచనులుగదా! మఱియు నేనభీష్టప్రాప్తి ప్రశ్నమునకై యిప్పు డీమఠంబున కరుదెంచితిని. మిమ్మిందుఁ గాంచి కృతార్థురాల నైతిని. మీ రెందుండి వచ్చితిరి? ఈ బాలయోగి మీ కింతేమగును? కావచ్చు నింత లేఁబ్రాయంబున వైరాగ్యంబు వహింప నేమి వచ్చెను? ఈ మచ్చకంటి వీరి కేమి కావలయు? మీ యుదంత మెఱింగించి నాకు శ్రోత్రానంద మాపాదింపుఁడు.

నేనీ దేశప్రభుండగు ధీమవర్మ పుత్రికను. నా పేరు చంద్రికయండ్రు. మీకడ దాచనేల? రాత్రి స్వప్నములో నా యభీష్టదేవత గనంబడి రేపు మఠంబునకుఁ బొమ్ము. నీకు శుభంబగునని యానతిచ్చినది. ఆ మాటలయందుఁ గల విశ్వాసమున నిందు వచ్చితిని. మీకన్న నాకిందుఁ జూడఁదగినవారు లేరని పలికి యా యోగి యిట్లనియె.

పుణ్యవతీ! నీవాక్యపుణ్యము నీ పాండిత్యమును వెల్లడించుచున్నది. ఈ మఠమే మీ తండ్రిగారి యౌదార్యమును వేనోళ్లఁ జాటుచున్నది. సత్కుల ప్రసూతవగుట నన్నభినందింపఁదగినది. వైరాగులకు నొక దేశము నొక నామము గలిగి యుండునటుగదా! లలితాంగీ! ఈతం డొక్క గొప్ప కులస్థుఁడు. ఒక కార్యదీక్షతో వ్రతస్థుఁడై [illegible] తిరుగుచున్నాఁడు. ఈ సుదతి మాకేమియు సంబంధించినది లేదు. అది [illegible] వచ్చుచున్నది. [illegible] స్వప్నం

మునకు ఫలస్థులము మేము కాము ఇందు మఱెవ్వరేని యుంతిరేమో యరసికొనుము. అనుటయు రాజపుత్రిక యిట్లనియె.

స్వామీ : నే నీమఠం బంతయుఁ జూచి వచ్చితిని. నాకు వచ్చినవారెవ్వరును గనంబడలేదు. మీ దర్శనమే నన్నుఁ గృతార్థురాలిఁగా జేయునని తలంచుకొంటిని. నాకు స్వప్నమందు గట్టినమ్మకము గలదు. దర్శనాదేవసాధవః అను నార్యోక్తి యేల తప్పును ? మీ వలననే నా యభీష్టము దీరు నిది నిశ్చయము. మంచిదారిఁ జూపుఁడు. అనిన నా యోగి యిట్లనియె.

సుందరీ : నీవట్లనిన మే మేమందుము ? మమ్మేమి చేయుమందువు ? నీ యభిలాష యేమి ? యెఱింగింపు మనుటయు నా యవలాలు స్వామీ : సర్వజ్ఞులు మీ రెఱుంగనిది కలదా : మీ రేమని యాశీర్వదించితిరో మరచితిరా ? నాకా వరమే దయజేయుఁడని కోరినఁ సతం దోహో ! సందిగ్ధముగాఁ బలుకకుము. నన్నేమి చేయ మందువో నిరూపించి చెప్పుము. నీ యిచ్చవచ్చినట్లు చేయుదుమని పలికిన ముఱియుచు నా తరుణి యిట్లనియె.

మహాత్మా : ఇఁక మీరింత దాచనేల ? నాయందుము మీ శిష్యునందు లగ్న మైనది. అందులకే నే నిందు వచ్చితిని. నింతదనుక దస్మద్గృహ నీ మనఃప్రవృత్తి చూచితినేమో యడుగుఁడు. నా యభీష్టదేవతయే నాకీ యుపదేశము జేసినది. అందు లకుఁ దార్కాణముగా నీ సుందరుని దర్శనమైనది. ఈతఁడే నా పతి. వీనినే వరించితి. అనుగ్రహించి వీని నిందు విడువుఁడు. పెండ్లి సేయింపుఁడని పలికినఁ పకాలున నవ్వి యవ్వీరాగి యిట్లనియె.

విదుషీమణీ : నీవు మిగులఁ జదివినదాన విట్లు తొందరపడవచ్చునా ! స్త్రీలు రూపమునవే ప్రధానముగాఁ జూచి వరింతురు. ఇతర విషయముల నేమియు నాలో చింపరు. ఇతండు ప్రవ్రజితుండు. నిన్నెట్లు పెండ్లియాడును ? దీక్షాంతమైన పిమ్మట పెండిలియు నిందువచ్చి నీ యభీష్టముఁ దీర్పగలడు. అంతదనుక నాఁగిన నాఁగు మనవుఁ దాపెడఁతి స్వామీ : ప్రతికరణంబులచే నితనిఁ బతిగా వరించితినిగదా : ఇఁక నాకు వేఱొకనితోఁ బనిలేదు. నన్నుగూడ మీ వెంటఁ దీసికొనిపొండు. శుశ్రూషఁ గావింపుచుండెద నెప్పటికైన నభీష్టము దీరినం దీరఁగలదు. లేకున్న నంతరజన్మమందైన వీనిఁ బతిగాఁ బడసెద నిదియే మదీయ హృదయ నిశ్చయము, దీని కడ్డు చెప్పవలదు. ఇప్పితివేని నాయాన యని పట్టుపట్టుటయు నతం డే మాటయుఁ బలుకక నతే నీ శిష్యునిఁ గాషాయాంబరాదులు ధరించి మా వెంట రమ్ము. పోము. నీ నవ లనము నేపుగూడ నం దాగెదము. మీ వారికిం జెప్పి యెల్లుండి యుదయంబున రమ్ము యనుజ్ఞయిచ్చుటయు నా యువతి సంతసముతో ఇంటికిఁ బ్రయాణమై పవిత్రంబున నాంటిరేయి పచ్చిక యింటికిం బోయినది.

ఆప్పైదలిదాదు రా సంవాదము వినియుంట వెంటనే యామె తల్లికిం జెప్పెను.

రాజపత్ని కూఁతునొద్దకు వచ్చి పుత్రీ! నీవు సన్యాసి మఠంబునకుఁ బోయితివఁట. ఎవ్వరితో జెప్పితివి? అని యడిగిన నేమియు మాటాడినది కాదు.

అప్పుడామె మోము జేవురింప మాటాడవేమి? నీ యుద్యమముఁ దెలిసికొంటి. సన్యాసులవెంటఁ బోవుటకు నిశ్చయించుకొంటివఁట. ఇది యేమికర్మము. చక్రవర్తుల కుమారులకు వంకలుబెట్టి చివరకు సన్యాసిని వరించితివా? ఆహా యేమి నీ భాగ్యము! ఆహా ఏమి నీ సంకల్పము! సన్యాసులు స్త్రీ యంత్రవేత్త బద్ధలం జేసి స్త్రీల వశముఁ జేసికొందురు. నీవు వారి యంత్రములోఁ బడితివికాఁబోలు చాలు. చాలు. నీ సంకల్పము మరలించుకొనుమని చెప్పిన విని కన్నులప్పళించుచు నా ముద్దులకుప్ప యిట్లనియె.

అమ్మా! నీతో నిజము చెప్పుచున్నాను. వినుము. నాకు నిన్నరాత్రి నొక కలవచ్చినది. అందు నాయభీష్టదేవత గనంబడి రేపు నీవు సన్యాసి మఠంబునకుఁ బొమ్ము. ఉత్తమభర్తృలాభంబు గలుగఁ గలదు అని చెప్పినది. అవ్వచనమునందలి విశ్వాసమున మీ కెవ్వరికిం జెప్పకుండఁ బోయితిని. చెప్పినట్లే త్రిలోకాభిరామ సౌందర్య విభ్రాజితుండు నాకు నేత్రపర్వము గావించెను. వాఁడు త్తమకులజుండెకాని కారణాంతరమున దీక్షఁ బూని సన్యాసియై తిరుగుచున్నవాఁడు. పూజ్యమగు నా చిత్తము వానియందు లగ్నమైనది. నేనేమి చేయుదును? దైవముమ మీరువారుందురా? అతఁడే నా భర్తయని నిశ్చయించుకొని పెద్దవానితో నా కోరికఁ దెలిపితిని. దీక్షాంతమున స్వీకరింతునని చెప్పెను. ఆ దీక్ష కంతమెప్పుడో తెలియదు. మఠల వత్తుమని చెప్పిరి. కాని నేనింతుంది యేమి చేయుదును? వాని వరించి వేఱొకని పెండ్లియాడిన వ్యభిచారినగుదుంగదా? శుశ్రూషఁ జేయుచు వారివెంటఁ బోవుటకు నిశ్చయించుకొన్న మాట వాస్తవము. నా యుద్యమమునకు మీ రెవ్వ రడ్డుచెప్పవలదు. నా ప్రారబ్ధమట్లున్నదని పలికిన విని రాజపత్ని ముక్కుపై వ్రేలిడుకొని యిట్లనియె.

సెబాసు చంద్రికా! నీ సంకల్పము చక్కగానున్నది. స్త్రీ యంత్రవేదులు స్త్రీలకు మన్మథులవలెఁ గనంబడుదురఁట. ఆ మాట సత్యమైనది. ఓహోహో! సన్యాసియట. రూపవంతుఁడట. దీక్షాంతమున స్వీకరించునఁట. ఎంత యుక్తముగానున్నది. నిన్ను వాండ్రు యంత్రబద్ధం జేసి లాగికొనఁ బోవఁదలంచుచున్నారు. కానిమ్ము. వారి నిప్పుడే పట్టించి శిక్షింపఁజేసెద జూడుమని పలుకుచు నవ్వలికింబోయి భర్తకు వర్తమానముఁ బంపి రప్పించి యిట్లనియె.

నాథా! మీరు సన్యాసులకు మఠము గట్టించి సకల సదుపాయములు గల్పించినందులకు ఫల మిప్పటికిఁ గనంబడినది. పాములకుఁ బాలుపోసిన విషము గాకపోవునా? బూడిద బూసికొనినవాఁ డెల్ల విరక్తుఁడేనా నిజమైన విరక్తుఁడు మఠమునకు రానే రాఁడు. వచ్చినను నిలువఁడు, దొంగసన్యాసు లెల్లవచ్చి పెండ్లి

కొడుకులవలె తిని మత్తిల్లి యందుఁ గదలక స్త్రీలఁ జెఱబట్టుచున్నారు. ఇప్పుడు మీ కొంప కేఁదికే వచ్చినది. కాచుకొనుఁడని జరిగిన కథ యంతయుం జెప్పినది.

ఆ వార్త విని భూభర్త క్రోధమూర్ఛితుండై ఏమీ! ఆ కృతఘ్నులు చంద్రికనే యంత్రబద్ధం జేసిరా? తామున్న యింటికే నిప్పంటించుకొనిరా? కానిమ్ము. నేఁటితో వీరి సుఖములు పటాపంచలైనవి. వీరి దేహములు కాకగృధ్రముల పాలు చేయించెద జూడుమని పలుకుచు నప్పుడే యాస్థానమునకుఁ బోయి మఠంబునందుగల సన్యాసులనెల్ల నా బాలవృద్ధముగాఁ బట్టికొని వెంటనే బందీగృహంబునం బడవేయుడు. తరువాత విచారించెదనని కింకరుల కాజ్ఞాపించుటయు వాండ్రు గాండ్రు మని యరచుచుం బోయి తెలతెలవారుచున్న సమయంబున నా మఠంబుననున్న బైరాగుల నవధూతల, పరివ్రాజకుల భిక్షుకుల నా బాలవృద్ధముగా వెదకి వెదకి తీసికొనిపోయి మొఱపెట్టుచుండఁ జెఱసాల బడవైచి యా మఠమునకు శూన్యముఁ గావించిరి.

మఱునాఁ డా రేఁడు భార్యలతోఁగూడ గూఁతునొద్దకు వచ్చి చంద్రికా! నీవు స్వతంత్రురాలవైతివఁటే. అంత చదివితి వింత మూఢురాలవైతివేమి! పెద్దలకుఁ దెలియకుండ మఠమునకుఁ బోవచ్చునా? పోయితివి పో చూచినాఁడ సన్యాసిని భర్తగా వరించి వాని వెంటఁ బోవుట సమ్మతించితివఁట. ఇది యేమి దుర్మార్గము. భూమండలాఖండలుల కుమారులకుఁ దప్పులు పట్టితివే? బిచ్చగాఁ డెట్లు నచ్చెను? అది స్త్రీ యంత్రప్రభావమని యిప్పటికైనం దెలిసికొంటివా? ఆ ద్రోహులు నిన్ను యంత్రవివశం జేసినందులకు ఫలం బనుభవించుచున్నారు. రేపు వారినందఱం బలవంతమున జంపించెదఁ జూడుము. అని యత్యంతాగ్రహంబునం బలికిన విని చంద్రిక మెల్లన నిట్లనియె.

తండ్రీ! నీవు కోపించిన నేమియుం జెప్పఁజాలను. ఎవ్వరును నన్ను మంత్రబద్ధం జేయలేదు. సన్యాసులయం దిసుమంతయు దోసములేదు. ఎఱింగియో యెఱుంగకయో స్వప్నఫలాశంజేసి స్వతంత్రించి నేనే యా మఠంబునకుం బోయితిని. అందొక బాలయోగి నా హృదయ మాకర్షించెను. చూచినతోడనే యతండు కారణజన్ముఁడని నిశ్చయించి యతఁడే నా భర్తయని త్రికరణంబుల వరించితిని. దైవికముగా నా కట్టిబుద్ధి పుట్టినది. ఇప్పుడేమి చేయుమందువు? శాస్త్రము లెఱింగిన వేత్తలు మీరే చెప్పుఁడు. సతికిఁ బతితోడిదయ గతిగదా! సావిత్రి యేమిచేసినదో తెలియదా? నేను వారివెంటఁ బోవ దలఁచుట తప్పుగాదని నా యాశయము. మీరు వారిం జంపుదురా? సహగమనము జేసెదఁ గట్టింతురా నన్నుఁగూడ గట్టుఁడు. వేఱొక తెఱవు నాకాచరణీయము కాదని నిర్భయముగాఁ బలికినది.

రాజు — ఛీ! ఛీ! కులపాంసనురాలా! అవాచ్యము లాడెదవు! పుంశ్చలివై నీ తప్పు నీకుఁ దెలియకున్నది. సిగ్గువిడిచి నా యెదుట నేమేమో ప్రేలెదవు? అని

కటము లదరఁ బండ్లుగీటుచు నట నిలువక కొల్వుకూటంబునకుంబోయి యా బైరాగుల నెల్ల రప్పించి పరీక్షించి చూచెను.

సీ. కటిసూత్రములఁ గావి కౌపీనము బిగించి
తోలు గప్పిన యవధూత యొకఁడు
పొడుగుగడ్డము గిట్టపొట్ట బ్రేలాడ
నవ్వించు బడుగు సన్యాసి యొకఁడు
టొక్కలంటుకొని పో బక్కచిక్కి శవంబు
పగిదిఁ గాన్పించు తపస్వియొకఁడు
మేనెల్ల బసుమంబు మెత్తి నెత్తిని జటా
జూటంబుఁ జుట్టిన జోగి యొకఁడు

గీ. రోగియై మూల్గుచున్న బైరాగి యొకఁడు
భిక్షకై చిప్పఁ గై దాల్చుదాల్చు భిక్షుఁడొకఁడు
కాని పరికింప మచ్చుకైనఁగాని
వారిలో నొక్క చిక్కనివాఁడు లేఁడు.

వారినెల్లఁ గలయం గనుంగొని యా నృపాలుం డలుక దీపింప మేకవన్నె పులులు, తృణచ్ఛన్న కూపములు, తేనెఁ బూసిన కత్తులవలెఁ దపస్వివేషమువైచికొని లోకుల వంచించుచున్న మీకు వేయఁదగిన శిక్ష యేదియో తోచకున్నది. పాములకుఁ బాలు పోసినట్లు మీ కుపకారము జేసినందులకు నా పనియే పట్టితిరి. కృతఘ్నులారా! మీ దేహము తునకతునకలుగాఁ గోయించి కాకగృధ్రముల పాలుసేసిన దోసము లేదు. కానిండు. కానిండు జవ్వనములోనున్న యన్ను మిన్న యొకతె మీలో నున్నదఁట! అది కాన్పింపదేమి? దాని నెందు దాచితిరి? అలాటి బోటుల నెందరఁ దెచ్చితిరి? అక్కటా? తెలియక నిట్టి తుచ్ఛుల మఠంబునం గుదువ బెట్టుచుంటినే! ఆబాల యోగి యెందున్నవాఁడు? ఈ బడుగు లిట్లుండిరేమి! అని యడిగిన నందొక వక్త యగు సన్యాసి [illegible] పలకు వచ్చి మ్రొక్కుచు నిట్లనియె.

మహారాజ! మున్నొక్క పామువలనఁ దన దండ్రి మృతి నొందెనని జనమేజయుఁడు సర్పయాగముఁ జేసినట్లు ఒక దుష్టుండు మిమ్ము మోసముజేయ నిరపరాధుల మమ్మెల్ల శిక్షింపఁ బూనితిరి. పడుచుతో వచ్చిన సన్యాసులారాత్రియే పారిపోయిరి, మేమేమియు నెఱుఁగనివారము. భోజనంబున కాసపడి మీమఠంబున వసించితిమి. ఇంతవఱకు మమ్ము బిడ్డలవలెఁ బోషించితిరి. నిజము విమర్శింపక యిప్పుడు మమ్ము శిక్షించితిరేని యపఖ్యాతి వహింతువు. అని యుక్తియుక్తముగా నెఱింగించి యానృపతి మతిఁ గరిగించెను.

అప్పుడా నృపతి యించుక సేపాలోచించి నాఁడు చంద్రికతో మఠంబునకుఁబోయిన దాదుల రప్పించి వీరిలో జంద్రికతో మాట్లాడిన యోగు లెవ్వరో చెప్పఁ

డని యడిగిన వాండ్రు విమర్శించి దేవా ! ఆ బాలయోగి మిగుల అక్కసివాఁడు. వారి వెంటనున్న వాల్లంటి మంచి యంవగత్తె. వా రిందెవ్వరును గారని చెప్పిరి. రాజువారి నెల్ల బంధవిముక్తులఁ గావించి పోపొండు. మా దేశము విడిచి పొండు. సన్యాసి పురుగు మా విషయమున నుండఁగూడదు. అని యాజ్ఞాపించి వారినెల్ల విడిపించి యంతఃపురమునకు వచ్చి భార్య వృత్తాంతం గెఱింగించెను.

ఆమె నాథా ! చంద్రిక బుద్ధి యెంత చెప్పినను దిరుగకున్నది. తనమూలమున నా సన్యాసులఁ బట్టించితిరని విని యురిఁ బోసికొనుటకు బ్రయత్నించుచున్నది. వారి విడిపింతునని బ్రతిమాలికొని వచ్చితిని. నగ లన్నియు దీసి పారవేసినది. జలతారు చీర లన్నియుఁ బంచిపెట్టుచుండ వారించినఁ జించిపారవేసినది. కాషాయాంబరధారిణియై యోగినీ వేషము ధరించినది. నిద్రలో సన్యాసులఁబలవరించుచున్నది. వాండ్రు దీని మంత్రబద్ధం జేసిపోయిరి కాబోలు ! ఇందులకుఁ బ్రతితంత్రవేత్త లెవ్వరయిన నుండిరేమో రప్పింపుఁడు వాండ్రు నిన్ను మోసముఁ జేసి తీసికొని పోవుచున్నారని యెంతఁ జెప్పిన నొప్పుకొనదు. వారు మహానుభావులనియు నేయంత్రము వేయలేదనియు నాతని రూపమే తనకు మోహన యంత్రమైనదనియు నాతండే భర్తగ బ్రహ్మ లిఖించెననియు వాదించుచున్నది. అయ్యయ్యో ! ఇప్పుడేమి చేయుదము ! అది మన మాట వినదు. అన్నింటికిం దెగించి యున్నది. మనము నిర్బంధించిన బలవంతమునఁ జావఁగలదు. పోనిండు. ఆ బాల యోగి నిందు రప్పింపుఁడు. ఇందేయుండఁ గలఁడని పలికినంత నతండు ప్రళయకాల మేఘమువలె బొబ్బపెట్టి ఎట్టిమాట పలికితివి ? నీ స్త్రీ చాపల్యమూరక పోయినదికాదు. అది చచ్చినం జచ్చుఁగాక. గట్టిగా రట్టుజేసిన దానిం గూడఁ గట్టి పారవేయించెదఁ గులము చెడఁబుట్టినది. ఈ విషయమయి దయఁదలచవలని చెప్పుమని పలుకుచు నతండు తన మందిరంబునకుం బోయెను. రాజపత్నియు దుఃఖించుచుఁ గూఁతునొద్దకుఁ బోయినది.

191 వ మజిలీ.

కాశీప్రభావము

దైవజ్ఞుండగు సిద్ధవ్రతుండు నాఁటి వేకువజామున మఠమునుండి బయలు దేరి శిష్యులతోఁ గూడ నుత్తరాభిముఖుండై యరుగునప్పుడు మోహనుండు మహాత్మా ! నీ వసత్య మాడని వాఁడవుగదా. ఆ రాజపుత్రికతో నెల్లుండి వత్తు నిందుండెదనని చెప్పి యప్పుడే బయలు దేరితిరేల ? కపిల రాక కనుమోదించి యామె నట్లు వంచించితిరేమి ? అని యడిగిన నయ్యోగి యిట్లనియె.

మోహనా ! కపిలమూలమున మన కపఖ్యాతి బాల గలుగుచున్నది. బలశాలివి నీ వడుపడఁబట్టి మేము బ్రతికితిమిగాని లేనిచో నాఁడు రెడ్డిచేతనున్న దుడ్డు కఱ్ఱచేఁ జావక పోవుదుమా ? ఆ యాపద యెట్లో దాటినది. అగ్గి నొడి గట్టినట్లు

మఱలఁ జంద్రికను వెంటఁబెట్టుకొని వచ్చితిమేని యాతఁడు మనలం బొలిమేర దాట నిచ్చునా ? అందులకై కపటముగా దాని సాగనంపి లేచి వచ్చితిని. నీవు నా కన్య యం బెండ్లి యాడవలయునని యున్నచో వెనుకకుఁ బొమ్ము. అని పలికిన నతం డిట్లనియె.

స్వామీ ! మాట వరుస కట్లంటిని. ఆ వాల్గంటి మన వెంట వచ్చిన నా సుందరి కార్యమున కంతరాయము గలుగఁ గలదు. మొదట నాకుఁ గపిల రాకయే యిష్టములేదు. చంద్రిక నెట్లంగీకరింతునని పలుకుచు నడుచుచుండెను. వారు వినోద ముగాఁ జంద్రికా వృత్తాంతమే చెప్పుకొనుచు మఱి నాలుగు పయనములు జరిపినంత నొకనాడు చంద్రిక చంద్రికారుచులు గేలిసేయు వాహనము నెక్కి వాయు వేగంబున వారిం గలిసికొనినది.

గుఱ్ఱము డెక్కలచప్పుడు విని వారెవ్వరో యని యాదెసఁ జూచుచుండఁ జెంతకు వచ్చి గుఱ్ఱము దిగి మహాత్మా ! నేను మీ శిష్యురాలను చంద్రికను. మీసెలవు ప్రకారము యోగినీ వేషము వైచికొని వచ్చితినని పలుకుచు నా యోగికి నమస్కరించి నది. మోహనునికి మ్రొక్కినది. కపిలం గౌఁగలించినది. అందరు విస్మయముతోఁ జూచుచుండ సిద్ధవ్రతుండౌరా ! చంద్రికా ! నీ సాహసము, మీ వారికిఁ జెప్పివచ్చి తివా ? చెప్పకుండా వచ్చితివా చెప్పు మనవుఁడు నా జవరా లిట్లనియె.

స్వామీ ! మీరు నన్ను మోసముఁ జేసి నాఁడే వచ్చితిరి గదా ! అదియే మేలయినది. త్రికాలవేదులగు మీకుఁ దెలియని విషయము లుండునా ? పాప మందుఁ గల సన్యాసుల నెల్లఁ జెఱసాలం బెట్టించి రెండు దినములు బాధించి పిమ్మట వారని విడిచివేసిరి. మా తండ్రి నన్నుఁ బెద్దగా నిర్బంధించెను. నేను జచ్చుటకు నిశ్చయించి కొనియుండఁ దెలిసికొని మా తల్లి రహస్యముగా గుఱ్ఱ మెక్కించి పంపివేసినది ఎట్లయినఁ దల్లికున్న ప్రేమ తండ్రికి నుండదు. ఎందైన నం బ్రతికియుండినం జాలునని యామె పుచ్చి పోయెను. మీ జాడలు తెలిసికొనుచు గుఱ్ఱమెక్కి వాయువేగంబున వచ్చి మిమ్ముఁ గలిసికొంటినని తన వృత్తాంతమంతయుఁ నెఱింగించెను.

అప్పుడా యోగి కపిలకువలెనే యామెకుఁగూడ నొక మంత్ర ముపదేశించి వెంటఁ బెట్టుకొని పోవుచుండెను. వారట్లు పోయిపోయి కొన్ని దివసంబులకుఁ గంగా నదీ తీరంబుఁ జేరిరి. అప్పుడే సూర్యోదయ మగుచుండెను. అది వర్షకాలమగుట గంగానది నిండి పొరవునఁ బొంగి ప్రవహించుచున్నది. వారు కాల్యకరణీయంబులు తీర్చుకొని రేవుదాట నోడకొఱ కెదురు చూచుచుండిరి. అక్కడికిఁ గాశీపురంబంతయుఁ బ్రత్యక్షముగాఁ గనబడుచుండ నమస్కరింపుచు విశ్వేశ్వరు నభినుతించుచు భక్తిపరవశుండై మోహనుం డిట్లనియె.

మహాత్మా ! మీరు కాశీపురంబున కెన్నడైన వసించితిమని చెప్పితిరి. అందు మీకుఁ దెలియని విశేషము లుండవు. ఆ కనంబడు నాలయ ప్రాకారమంత

పాదు లెవ్వరివో యెఱింగింపుఁడని ప్రార్థించుటయు నా యోగీంద్రు డిట్లు చెప్పం దొడంగెను.

సీ. పసిఁడికుండలచేతఁ బ్రఖ్యఁగాంచి యలరారు
  నదియె విశ్వేశుని యాలయంబు
అభ్రంకష గోపురోద్దీపితం బగునది
  యన్నపూర్ణాదేవి యున్నతావు
పొడవైన కంబముల్కడఁ జూడఁబడునది
  బిందుమాధవదేవు మందిరంబు
రమణీయ మణిశేఖరములచే నొప్పారు
  నదియె ఢుంఢీశుని సదనరత్న

గీ. మల్లదియె చూడఁ దండు రాజిల్లునదియె
దండపాణి వసించు సుందరగృహంబు
కాశినగరి తలారి యర్కాలభైర
వుని నికేతన మదియె చేతనము గలఁచి.

సీ. మణికర్ణి కాతీర్థ మణియల్ల దే చూఁడు
  దధికపుణ్య ప్రదం బదియొ కాశి
సత్యంబునకు హరిశ్చంద్రుండు మును వల్ల
  కాడు గాచినయట్టి ఘట్టమదిగో
పరమేష్ఠి యతినిష్ఠఁ బదియశ్వమేధమ్ము
  లాచరించిన ఘట్టమదె కనుండు
కేదారఘట్ట మామీఁద నున్నదియె శే
  మెండ్రి ఘట్టం[illegible] సే పవిత్రి

గీ. మదియె హనుమంత ఘట్ట మయ్యదియె చక్రి
పుష్కరిణి[illegible]నవాసి [illegible]ములనొప్పు
నది తదద్భుత మహిమ నెల్లపుడు సురలు
పొగడుచుండు ము క్తి[illegible] వసించి

అమ్మణికర్ణికాతీర్థంబునం గావించిన స్నానదాన జపహోమ తర్పణాదు లక్షయమోక్షఫలంబు లొసంగుఁ. సాంఖ్యయోగాది నియమంబులు తత్తీర్థస్నానంబునకుం బోలనేరవు. కాశిం దర్శించినంతనె తులాపురుష ప్రదాన ఫలంబు గలుగును. భగీరథానీతం బగు మందాకినీనది మణికర్ణికకు క్రిందుగాను తరవాహినియై ఉష్ణరోమకంబంబునం బ్రవహించుచున్నది. తన్మాహాత్మ్యం బెన్నంప సురాసురులకైన శక్యంబుగాదు. వినుండు.

సీ. బ్రహ్మకన్యాస్నాన సంకల్పమును బోల
　　దఖిల శాస్త్రాగమాధ్యయనపుణ్య
మమరస్రవంతి లోకనము మనో
　　వాక్కాయ కృతపాప ఖండనంబు
గంగామహా నిమ్నగా తీర వాసంబు
　　గలుగ దీశ్వర కృపా కలనఁగాని
భాగీరథీ కణాప్లావ మాత్ర లభించు
　　బ్రహ్మ విజ్ఞాన సంభవ ఫలంబు
గీ. నిరతిశయ దుష్కృత క్రియానిరత నరత
తులకు నీ కలియుగంబునఁ గలుష దమన
మునకు సాధనమనిమిషధుని జలంబు
దక్క వేఱొక్కటెక్క వెదకినలేదు.
క. మది నిప్పులేక ముట్టిన
పదలక దహించునట్టి వహ్నిక్రియనీ
నది యిచ్చలేక మునిఁగిన
విదళించున్ ఘోరకలుష పితతుల నెల్లన్.
క. సరిరావు వారణాసీ
పురిమంటపము నొంటపట్టు పుణ్యముతో దు
ష్కరదాన తపోధ్యయనా
ధ్వర విజ్ఞానార్చనాది ధర్మము లెల్లన్.

అని మఱియు ననేక ప్రకారంబులఁ గాశీగంగా ప్రభావం బభివర్ణించు చుండ నాలించి పులకిత శరీరుండై మోహనుండు స్వామీ! యోదవచ్చు దాక నింక నుం గనబడదు ఈ లోపల గాశీప్రభావ ప్రఖ్యాపకంబగు నుపాఖ్యానం బేదేని వక్కా ణింపుఁడని ప్రార్థించుటయు నా యోగి సత్తముండు సంతసించుచు నిట్లనియె. రాజ పుత్రా! కాశీనగర ప్రభావం బెన్నిదినములు వర్ణించినను వర్ణింపవచ్చు నందొక్క కథ మార్గదర్శకముగా నెఱింగింతు నాకర్ణింపుము.

యజ్ఞదత్తుని కథ

కాంపిల్యమను నగరంబున నగ్నిపర్యుఁడను బ్రాహ్మణుఁడు వేదవేదాంగ పారంగతుండై సుశీలయను భార్యతో ననేక యాగములుసేసి దీక్షితుండని యన్వర్థ నామము వహించి రాజసన్మానితుండై యొప్పుచుండెను. ఆ పాలుపునకు [illegible] [illegible] నుపుత్రుండు నుదయించుటయు నాతని యజ్ఞదత్తుఁడని పేరుపెట్టి గారాముగాఁ బెంచుచు వాఁడుచిర కాలమున నుపనయనము జేసి గ్రంథముల నొజ్జఁ జదువ నేసెను.

యజ్ఞదత్తుం డాటపాటల మరగి చదువక క్రమంబున ద్యూతక్రీడారతుండై కితవులం గూడి తిరుగుచుండును. మఱియు

సీ. బ్రాహ్మణాచారము ల్పరిహసిం మొనరించు
          నగ్నిహోత్ర విధానమన్న నవ్వు
సంధ్యాభివందనార్చనలు హేళనసేయు
          వేదార్థవేత్తల వెక్కిరించు
పాషండ షండ దుర్భాషల నుతియించు
          గీత వాద్య వినోదకేళి మెచ్చు
ధాతువాదులనె యుత్తములని కొనియాడు
          ద్యూతకారులను నార్యులని పొగడు

గీ. నటులమన్నించు వర్ణించు నాస్తికులను
పీఠమర్దుల నగ్గించి పెద్దఁజేయు
విటులఁ గ్రొవారె మొనరించు విధగతుల
దీక్షితునిపట్టి చెడుగుల తెలుపుబట్టి.

అగ్నివర్మయు నితరవ్యాసంగ పరుఁడగుటఁ గుమారునిదుశ్చేష్టితముల నేమియుఁ బరిశీలింపక యప్పుడప్పుడు భార్య నడుగుచుండ నామెయుఁ బుత్రునందలి ప్రేమచే వాని దుర్వ్యాపారము లన్నియు గప్పిపుచ్చి చదువుచున్నాఁడనియు వ్రల్లు చున్నాఁడనియు వాడ్చుచున్నాఁడనియు చెప్పుచుండునది. మఱియు నెడపదడప భోజనమునకు వచ్చినప్పు డామె దుర్వ్యాపారములు విడువుమని పెద్దగాఁ బుత్రునకు బోధించును. అందులకు వాఁడేమియుఁ బ్రత్యుత్తర మీయక యట్లేయని తల యూచుచు నవ్వలికిఁ బోయి యథాప్రకారము సంచరించును.

మృగయామద్య పైశున్య వేశ్యా చౌర్య దురోదరపరదారాభి లాషంబులు నవయౌవనారంభమున సంభవించెనేని వాని మరలింప సృష్టించిన విరించికిని శక్యము కాదుగదా.

ఒకనాఁడు అగ్నివర్మ రాజసభనుండి యింటికివచ్చుచు దారిలో నొక జూదరిచేతి నవరత్నస్థగితమగు దివ్యయుంగరము మంజుల గురుతుపట్టి వానిచేయి పట్టుకొని యోరీ! యిది నా యుంగరము. నీ కెట్లువచ్చినదని యడిగిన వాఁడు వెఱచి అయ్యా! దీని మీ కుమారుండు జూదములో నాకోడిపోయెను. నతనివ్యాపారములు మీ కిఱుంగవుగాఁబోలు. నిదియొకఁటనేల మీ యింటనున్న వస్తువులన్నియుఁ జూదరుల యధీనమునని చూచుకొండని పలికిన సిగ్గుపడి యామాటవలనఁ గ్రోధా వేశముతో నింటికిం జని సోమిదేవీ! యేమిజేయుచున్నా విటురా? అని పిలువఁ బడఁ గడగడలాడుచు నీవలకు వచ్చి పనియేమి? అని యడిగిన నీవల నాతఁడలయంటుచు

పరిహాసముగా నా వ్రేలి యుంగరము లాగికొంటివి. జ్ఞాపక మున్నదా ? దాని నిటు దెమ్ము. పనియున్నదని యడిగిన నా సోమిదేవి యిట్లనియె

నాథా! మీ యుంగర మెక్కడికిం బోలేదు. పెట్టెలోఁబెట్టి దాచియుంచితిని. మఱిఁ గట్టికొంటి. సగము వంటయైనది. అన్నార్తులై యతిథులు వేచియున్నారు. ఇప్పు డింత తొందరయేల ? అనక తీసియిచ్చెద స్నానంబు గావింపుఁడని పలికిన విని యతండు కటకటంబడి యోహోహో! ఎంత సత్యసంధురాలవు, ఎట్టి సత్పుత్ర జనయిత్రివి ? అని యాక్షేపించుచు —

సీ. స్వాధ్యాయమెన్నంగు జదువకుండిన బొంకి
చదువుచున్నాఁడని జరిపినావు
స్నానంబు నొకనాఁడు సల్పకుండఁగ బొంకి
తీర్థమాడునటంచుఁ దెలిపినావు
సంధ్యాభివందనార్చనలు సేయకయుండ
చేయునటంచు వచించినావు
వ్రేల్వకుండిన నగ్ని వేళకు నిత్యంబు
నర్పించునని బొంకులాడినావు

గీ. ఇటుల దబ్బరలాడంగ నేమివచ్చె
నీకు నీమాటలేచు మన్నించి యకట!
కొడుకు సాధుగ రక్షించు కొనఁగలేక
పాడుజేసితి పరమ నిర్భాగ్యురాల!

అని నిందించుచు మందసంబు లన్నియుం దీసి పరీక్షించి యే వస్తువుం గానక పరితపించుచు భ్రుకుటివికటముఖుండై ఛీ! ఛీ! కుపుత్రత్వంబుకంటె నపుత్రత్వంబె మేలు తిల లిటు తెమ్ము. నీ కొడుకు నీకు నివాపాంజలుల నిత్తునని పలుకుచు స్నానంబు జేయక భుజింపక భార్యతోఁ గలహింపుచుండ నపరాహ్ణమైనది.

అంతలోఁ దనకు వేళయగుటయు యజ్ఞదత్తుండు ద్యూతశాలనుండి యింటికి వచ్చి వీధి నిలువంబడి లోపలి యల్లరి యంతయు దాదులవలన విని యట నిలువక యా యూరు విడిచి యొక మహారణ్యంబునంబడి పోవుచుండఁ బాటచ్చరు లెదురుపడి వానిం ధనికుఁ డనుకొని బావగొట్టి వానియొద్ద నేమియు లేకునికి వగచుచు బ్రాణావశిష్టుండై పడియున్న యాతని మోచుకొనిపోయి యొక రెడ్డిపల్లెలోఁ బడవేసి పోయిరి.

అందొక కాఁపు వానియాపద దెలిసికొని యక్కటికంబుతోఁ దనయింటికి దీసికొనిపోయి కట్టులు కట్టించి పట్టులు వయిచి గాయములు వాపి కొన్ని దినంబులు తనయింటఁ నెట్టుకొని కాపాడెను. పాడిపంటలుగల యా రెడ్డియింట గుడిచి యజ్ఞదత్తుండు ఆఁబోతువలె బలిసి యొల్ప్రాయములో నున్న యా కాఁపు పట్టికి వలపు

పట్టుఁబుట్టకంబులు వెలయించుచు నెట్లో దానిం గలిసికొని వెలివవుల సభియుచి పుట్టించి యిల్లు కదిలించి దేశాంతరమునకు దీసికొనిపోయెను.

వాఁడట్లు కులభ్రష్టుండై చాపకూఁతురుతో గాపురముజేయుచు నొక మాల పల్లెయందు గొన్ని దినంబులుండి జీవనము జరుగనందున నా పల్లె విడిచి మఱియొక పట్టణముజేరి యందుఁ గల కళవులతోఁ గూడికొని చౌర్యక్రియాపరతుండై దారులు గొట్టుచు గొన్నిదినంబులందు గాలక్షేపముజేసి క్రముచ్చులతో బోట్లాడి యందుండక మఱియొక గ్రామము చేరి యందు గొన్ని దినములు నివసించెను.

ఈ రీతి దేశములన్నియుఁ దిరిగితిరిగి పూర్వభవ సుకృతవిశేషంబునం జేసి తుదకి కాశీపురంబుజేరి యుండును ——

సీ. గంగలో మున్గి మున్గంగ వచ్చిన తైర్థి
  కుల పాదరక్షణంబులు హరించు
విశ్వేశు గుడిచెంత వెలయుగుంపున దూరి
  కంఠభూషణములఁ గత్తిరించు
సంగళ్ళఁ దిరిగి యొయ్యనవారు గనుండు
  వారిమూటలనెత్తి పారిపోవు
తీర్థవాసుల పసుల్ దీర్చి పెత్తనగా
  దొరికిన వస్తువుల్ దొంగిలించుఁ

గీ. గ్రామతైర్థికులకు నిల్లు గురుతుఁజూపి
భద్రమనిపల్కి రాతిరి పడినయంత
దోచికొని పోవు వారివస్తువులనెల్ల
యజ్ఞదత్తుఁడు చౌర్య క్రియానురక్తి

ఇట్లు కైవల్య లక్ష్మీమంటపపథంబయిన కాశీపురంబు జేరియు వాఁడు సన్మార్గ ప్రవర్తనుడుగాక తస్కరుండై తిరుగుచు నొక్క మహాశివరాత్రినాడు వేకువజామున లేచి గంగలో మునిఁగి తీర్థవాసుల పాదభూషణముల హరింప దలంచియు రక్షకపురుషుల కాపుదలం జేసి తత్ప్రయత్నంబు కొనసాగినదికాదు. అందుండి లేచివచ్చి సాయంకాలమునకు విశ్వేశ్వరుని దేవాలయము చుట్టును దైర్థికులంవెంట వెర్రివానివోలె దిరిగియు నేమియుం దొరకమింజేసి పరితపించుచు బుభుక్షా వాస ముస చేస్తు కార్చిచ్చువలెఁ గడుపున పేరాలి బాధింప భోజనంబెక్కడ దొరకునో యని యాలోచించుచు దిరిగి దిరిగి యొక్క శివలింగంబు ప్రక్కనైయుండొకండు శివ పూజ జేయుచు రాత్రి నాలుగుజాములు నమ్మహాలింగమునకు బూజానైవేద్యములు సేయదలంచి చిత్రాన్నంబులు గొనివచ్చి యందుంచి క్రమంబున నయ్యాగిరములు స్వామికి నైవేద్యము సేయుచుండెను.

అవ్విధం బంతయు యజ్ఞదత్తుండు చూచి యువ్విళ్ళూరుచు శివ పూజా

దర్శనలాలసుండువోలె నా ప్రాంతమున వసించి శైవుడుగావించు శివపూజ జూచుచు నమస్కారములు గావించుచు నతండెప్పుడు నిద్రించునో యని యవకాశ మరయుచు నిద్రవోవక కాచియుండ నాలుగవ జామున శైవుడు నిద్రకు దాళలేక కునికిపాట్లు పడజొచ్చెను.

అప్పు డతఁడు మెల్లన గుడిలోనికిం బోయి సన్నగిల్లుచున్న దీపము నెగద్రోసి యవ్వెలుంగున పక్వాన్నము లుపలక్షించి భక్ష్యములతోడి యన్నపాత్ర నెత్తి మెల్లగా నవ్వలకుఁబోవు సమయంబున దైవవశంబున వానిపాద మాశైవునికి దగిలినది అతండులికిపడి కన్నులం దెరచి వానిం జూచి దొంగ దొంగ యని యరచెను. అయ్యరపులు విని చేరువనున్న తలారులు అన్నపాత్రము విడువక పారి పోవుచున్న యజ్ఞదత్తుం దరిమికొని పోయిరి. అతండాయాలయము చుట్టును పదిమారు దిరుగుచు వారికి దొరకదయ్యెను.

అప్పుడు వాండ్రు కోపించి యూచల నేసి వానిం గడతేర్చిరి. భయంకరాకారములతో యమకింకరు లరుదెంచి వాని బాశంబులంగట్టి యమలోకమున కీడ్చుకొని పోవుచుండిరి. అంతలో మనోహరాకారములతో శివ కింకరు లరుదెంచి యమకింకరుల నదలించుచు వాని కట్టుల విప్పించి దివ్యమాల్యాంబరాభరణాలంకృతుం గావించి విమానముపై గూర్చుండబెట్టి శివలోకంబున కరుగనున్న సమయంబున యమకింకరులు చేతులు జోడించి యిట్లనిరి.

ఉ. ఓమహితాత్ములార! యిపు డుర్వినధర్మము ధర్మమయ్యెనా
సేమములన్ ఘటింపఁగ వచింపుఁడు సమ సకల్బి ష
సోమగత క్రియా చరణ దుష్టచరిత్రకుఁ డిట్టివాని మీ
రేమి గుణంబు జూచి పొనరించితి రార్యవిమాన సంస్థుగా.

వీడు కులాచార విహీనుండు. పితృవాక్య పరాఙ్ముఖుండు. మిత్ర ద్రోహుండు. కులభ్రష్టుడు విప్రసర్వస్వహర్త. శివద్రవ్యాపహారియై మరణించె. పుణ్యము లేశమైన వీనియందు గనంబడదు వీని నెట్లు విమాన మెక్కించితిరో చెప్పుడని యడిగిన నప్పుడు శివకింకరు లిట్లనిరి.

సీ. తిండి యేమి లభింపకుండిన నైనను
శివరాత్రి నుపవాస సిద్ధిగాంచె
నన్నంబు నందలి యాసక్తినైనను
సలిపె నప్పటిదాక జాగరంబు
వస్తువుల్ జూచు తాత్పర్యంబునను నైన
నెగద్రోసె దీపంబు నిగవెలుంగ
నిచ్చలేకున్న దానీక్షించె నితడు లీ
శ్వర మహాశేయు పుష్పముల పూజ

గీ. తిరిగెఁ బలుమారు గుడిచుట్టు వెఱ్ఱియైన
జచ్చెఁ గాశీపురంబున శర్వు మ్రోల
సూక్ష్మదృష్టి విచారించి చూడ నింత
కన్న నుత్తమమగు పుణ్యకర్మ మేది ?

చౌర్యమునకై నను వీఁడు నిత్యము గంగాస్నానంబు చేయుచుండు. వీని పాపంబులు పటాపంచలు గాక నిలిచియున్నవా ? సామాన్యులకు మహాశివరాత్రి దివసంబునఁ గాశీపురంబున మరణంబు లభించునా ? కాశీప్రభావం బెఱుంగక మీరిట్లు వచ్చితిరి. తెలిసికొను డిదిమొద లెన్నఁడును బంచక్రోశ మధ్యంబున మృత్యు వందువాఁ డెట్టివాఁడైన వానికొఱకు మీరు రాకుఁడు. కాలభైరవునికిఁ దెలిసిన మమ్మిప్పాటికే గెంటి వైచు పో, పొండు. శివధర్మ మతిగూఢమని పలుకుచు శివకింకరులు యజదత్తు నుత్తమలోకంబునకుఁ దీసికొనిపోయిరి. వింటిరా. కాశీపుర ప్రభావంబని సిద్ధవ్రతుఁడు చెప్పుచుండఁగనే యోడ రేవు చేరినది. అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించినది.

193 వ మజిలీ

మోహనుని మరణవార్త కథ

మఱికొన్ని దివసంబుల క్రిందమిత్రుండు పుత్రుండు సన్యాసులవెంట దేశాంతర మరిగెనని తెలిసికొని పరితపించుచు వానిని వెదకుటకై ప్రయాణోన్ముఖుం డగుటయు వారించుచు సిద్ధార్థుం డారహస్యముం దెలయనీయక తాను బోయి వెదకి తీసికొని వచ్చెదనని చెప్పి తురఁగారూఢుండై బయలుదేరి యుత్తరాభిముఖముగాఁ బోయి జాడలు దీసికొని వారు వోయిన తెఱవునుబట్టి కొన్నాళ్ళకుఁ గాశీపురంబున కరిగెను. అందు వ్యాసమఠంబున నున్న యోగులనెల్ల విమర్శింప సిద్ధవ్రతునితో వచ్చిన శిష్యుఁ డొకండు గనంబడియెను.

వానిం గురుతుపట్టి పల్కరించి తనపేరు సెప్పి మీగురుం డెం దున్నవాఁడని యడుగుటయు నతండు కన్నీరు నించుచు వారందరు పురందరపుర మలంకరించిరని దద్గదస్వరముతోఁ దెలియపరిచెను.

ఆ ! ఏమీ ! ఏమీ ! అని సిద్ధార్థుఁడు శోకవేగంబున నొక్కింత తడ వొడ లెఱుంగక యెట్టకేఁ దెప్పిరిల్లి యుల్లము పగుల దుఃఖించుచు వారెట్లు చచ్చిరో తెలుపుమని యడిగిన నాయోగి శిష్యుం డిట్లనియె.

అయ్యా ! మేము మీనగరము విడిచి యుత్తరాభిముఖులమై పోయి పోయి యనేక జనపదంబులం గడచి కొన్ని నెలలకు గంగాతటంబుఁ జేరితిమి. దారిలోఁ గపిలయుఁ జంద్రికయు నను నిద్దఱు తరుణులు మా గురువునకు శిష్యురాండ్రై వెంటఁబడి వచ్చిరి. మే మోడకై రేవుకాచికొని యుంటిమి. అప్పుడు గంగానది

కోలాంకషంబుగాఁ బొంగి ప్రవహించుచున్నది. మా గురువు కాశీపురప్రభావము వర్ణింపుచుండ నాలించుచు నోర రాక చేరియుంటిమి.

అంతలో నాకు దేహబాధకుఁ బోవలసిన యవసరము గలుగుటయు వారికిఁ జెప్పకయే నేనవ్వలికిఁ బోయితిని. నేను మరల వచ్చునప్పటికి వారోడ నెక్కి యవ్వలికిఁ బోవుచున్నట్లు కనంబడినది. అంతలోఁ బెద్దగాలివాన వచ్చుటచే నాకందు నిలువ వీలుగలిగినదికాదు. దాపున నున్న పల్లెకుఁ బోయి నాఁడు గడిపితిని. అందున్న పల్లెవాండ్రు నాఁటి రేపువడవ గాలి విసరుచు గంగలో మునిఁగినదనియు నందలి జనులందరు గంగలోఁ బడి మృతినొందిరనియు జెప్పికొనఁ దొడంగిరి. ఆవార్త విని నేను మిక్కిలి పరితపించుచు మఱునాఁ డుదయంబున గంగయొద్దునకుఁ బోయితిని. నేవిన్న వార్తయే రూఢియైనది. నాఁడు మఱియొక యోడవచ్చినది. అందెక్కిన నావికుల నడిగితిని. వాండ్రు సామీ! ఇట్టి యుపద్రవ మెన్నఁడును జరుగలేదు. తీరమురెండు బారలలో నున్నది. తెరదాపదించుట కవకాశము గలుగలేదు. ఓడ తల్లక్రిందులయినది. పాపము బాటసారులు స్త్రీలు పురుషులు వృద్ధులు బాలురు చాలమంది గలరు. అందరు మృతినొందిరి. కాశీరాజుగారు వారి శవములఁ బట్టించి చిత్తరువు చెక్కించి దహనాది సంస్కారములు గావింప జేసిరి. నావికులుగూడ సమసిరని యా వృత్తాంతమంతయు నెఱింగించిరి.

ఆయుశ్శేషముంతఁ బట్టి నేను నిన్న నోడయెక్కలేదని తలంచి వారి కొఱకుఁ జింతించుచుఁ జేయునది యేమియును లేక యీ వ్యాసమఠంబునకు వచ్చి కాల క్షేపముఁ జేయుచుంటి. నాఁకిక నట్టి గురుండు దొరకఁడు. పాపము రాజపుత్రుఁడింటి వద్ద సుఖంబుండక వైరితలంపు పెట్టికొని వచ్చి దిక్కుమాలిన శవమై యిట్లు లాగఁ బడెను. భీమవర్మ కూఁతురు చంద్రిక సర్వభోగముల వీడి నిమిత్తుని వరించి వెంటఁ బడి వచ్చినది. అందరికి నిక్కడ మరణము వ్రాసియుండ నెట్లు తప్పును? అని యా వృత్తాంతమంతయు నెఱింగించెను.

ఆవృత్తాంతము విని సిద్ధార్థుండు దుఃఖించుచు నప్పుడు కాశీరాజు కొల్వునకుం బోయి తన కులశీలనామంబులు చెప్పి నాఁడు గంగలో మృతినొందిన వారి చిత్రఫలకములఁ జూపుఁడని యడుగుటయు వానిఁ గనుపరచుమని యొక యుద్యోగస్థున కాజ్ఞాపించెను. ఆ యుద్యోగి వారినెల్ల సిద్ధార్థునకుఁ జూపెను. సిద్ధవ్రతుఁడు, చంద్రిక, కపిల, వీరి చిత్రఫలకముల గురుతుపట్టి విమర్శించి చూచెను. కపిలా చంద్రికలఁ దానెఱుఁగకున్నను యోగశిష్యుండు చెప్పిన గురుతులంబట్టి వారేయని నిశ్చయించెను. మఱియు బాటసారుల చిత్రఫలకములు చాల నున్నవి. మోహనుని చిత్రఫలకముండఁ గనంబడలేదు.

నాఁడు పడవలో మునింగిన వారందరు దొరకిరా అని యడిగిన నా యుద్యోగి చాలమంది దొరికిరి. దొరకనివారు సముద్రముపాలై యుందురని చెప్పెను.

అప్పు డతండు తనస్నేహితుఁడు సాగరము పాలయ్యెనని వగచుచుఁ దానింటికి బోలేక యా విషయములన్నియు నింద్రమిత్రునకుఁ బత్రిక వ్రాసి యంపెను. మఱియు నున్మత్తుఁడువలె నాయూరఁ దిరుగుచుండెను.

ఒకనాఁడు సిద్ధార్థుండు తనకు నింటికడ మోహనుఁడు జెప్పినమాట జ్ఞాపకము వచ్చుటయుఁ దిన్నఁగా విశ్వేశ్వరుని యాలయంబునకుం జని యందలి కుడ్యభాగంబులన్నియు విమర్శించి చూడ నొక భైరవ విగ్రహము క్రింద నీక్రింది పద్యము వ్రాయఁబడి యున్నది.

క. ఓపికతోఁ బూనిన పని
యాపదలైనం బొనర్చుటది యుచితంబా
యాపదలె మేలు సేయు మ
హోపకృతుల్గాఁ దనర్చు నొక్కొక వేళన్.

ఆ పద్యము మోహనుఁడు వ్రాసినదిగాఁ దెలిసికొని సిద్ధార్థుండు దాని భావము వితర్కించుచు, వీఁడీ పద్యము నెప్పుడు వ్రాసియుండును? ఆపద గొప్ప యుపకారమైనట్లు నదియె తన కుపకారముఁ జేసినదనియు సూచించుచు నీ పద్యము వ్రాసినాఁడు. ఓడలో మునింగినవారు తీరముఁ జేరలేరని చెప్పుచున్నారు. కాశీనగరము జేరకుండ నీపద్యము నెట్లు వ్రాయఁగలఁడు? ఇది మిక్కిలి చోద్యముగా నున్నది. ఈ లిపి వానిదగుట నిక్కువము. దీనిం బట్టిచూడ వాఁడు జీవించియున్నట్లు కనంబడుచున్నది. అని పెక్కు తెఱంగుల విమర్శించుచు గొన్ని దినములా కాశీపురంబున వసించి యతనిజాడ నరయుచుండెను.

దేవకన్యకల కథ

ఒకనాఁడు సిద్ధార్థుఁడు కాశీపుర వీధులం దిరుగుచుండ నొక బండివెంట జనులు గుంపులుగా మూఁగిపోవుచు దేవకన్యకలు దేవకన్యకలని యఱచుచుండిరి. ఆ కేకలు విని సిద్ధార్థుఁడు గూడ నా గుంపులోఁ జేరి యానారీమణులఁ జూడఁదొడంగెను. ఒకబండిలో నిరువురు తరుణులు గూర్చుండి తెరవైచికొని పోవుచుండిరి. ఆ తెర సందులనుండి యా తెరవల వింతగాఁ జూచుచుండిరి.

ఆ ముద్దుగుమ్మలు ప్రొద్దున్న గంగాస్నానముఁజేసి విశ్వేశ్వరుని దర్శింప బసలోనికిం బోవుచున్నారు. స్నానము చేయునప్పుడు వారిం జూచినవారు దేవకన్యలని పేరుపెట్టిరి. ఆ మాటలే పలుకుచు జనులు వారి బండి వెంటఁ బోవుచుండిరి. బండిలో నున్నప్పుడు వారిరూపము అంతగాఁ దెల్లము కాకున్నది. వీరు విదేశ రాజపుత్రికలు ఒక్కవారగుట దేవకన్యలనుచున్నారని తలంచియు మానక యా బండివెంటఁ బోయు వారు బండి దిగి బసలోనికిఁ బోవుసమయంబున [illegible] దగ్గఱకుఁబోయి యరసిన వారిసోయగముఁ జూచి ఆహా! వీరు నిజముగా దేవకాంతలవలె నున్నారు.

శ్రీవిశ్వేశ్వరమహాదేవుని దర్శించుటకు దేవతలుగూడ వత్తురని వాడుక యున్నది. వీరక్షే వచ్చిన వారగుదురు. కానిమ్ము. వీరి చక్కదనము మరియొకసారి చూచి నేత్రానందముఁ గావించి కొనియెదనని తలంచి యా బండివాని వెంటఁ గొంతదూరము పోయి సానునయముగా నిట్లనియె.

ఓరీ! ఈకాంత లెవ్వరు? ఎందుండి వచ్చిరో యెఱుంగుదువా? అని యడిగిన వాఁడు స్వామీ! వీరెవ్వరో నేనెఱుఁగ నిన్నటి సాయంకాలమే నాబండి కుదిర్చి కొనిరి. ఈ యిద్దరికి నాయన భర్త గాఁబోలు. ఆయనయు మంచి సొగసుకాఁడు. సాయంకాలము తిరుగా విశ్వనాథు నాలయమున కేగుదురఁట. మూఁడుగంటలకు బండి తీసికొని రమ్మనిరని చెప్పి వాఁడవ్వలకుఁబోయెను.

సిద్ధార్థుఁ డామాటలు విని యౌనమ్మ. సాయంకాలము వారు తిరుగా దేవళమునకుఁ బోవుదురుగదా! అప్పు డవశ్య మరల పరిశీలించెదంగాక యని తలంచి యావేళకు వచ్చి యాయింటి ప్రక్కఁ గూర్చుండెను.

ఆవార్త యెట్లు తెలిసికొనిరో వారలు గుంపులుగా వచ్చి నాలుగుగంటలవేళ కాపీనిని మూఁగికొనిరి. బండివాఁడు మఱియొక పెట్టెబండి తీసికొని వచ్చెను. ఇద్దరి స్త్రీలలో నొకపురుషుఁ డాబండిలో నెక్కెను. చోదకుఁడు విశ్వేశ్వరుని యాలయము దెసకు బండిని తోలుచుండెను. జనులు తోసికొని బండి వెంబడి నడచుచుండిరి. బండిదాపునకుఁ బోవుటకే యవకాశము గలిగినది గాదు. అప్పుడు సిద్ధార్థుఁ డాలోచించి,

సీ.　గాంధర్వమిత్రుఁడు నామనీషమిత్రుఁడును పుత్రు
　　　మిత్రుఁడఁ దమ్మంత్రి పుత్రకుండ
సిద్ధార్థుఁ డనువాఁడ బెటిరాఁడు మోహనుం
　　　డనువాఁడు కాశియాత్ర వచ్చి
గంగ దాటుచోఁ బెనుగాలి వీచ మునుంగ
　　　మునిఁగి రాసం నౌకమునకుఁ బోయె
విహితులతో వానివెదకుచు నిటవచ్చి
　　　యావార్త విని స్మృతిసందలేక

గీ.　మొంచినై యిమ్మహాపురంబునఁ జరింతు
　　నేమియును గామితము లేదదేమొ కాని
　　మిమ్ముఁ జూడఁగ నాకభీష్టమ్ము గలిగె
　　దర్శన మొసంగ డొకసారి ధన్యుఁడగుదు.

క.　నన్నిట సౌహార్దమునతో
　　మన్నించి ప్రియంబుమీర మాటాడ హితుం
　　గన్నట్లు సంతసింతుఁగ
　　ఉన్నా! [illegible] సత్పద్మాంబకీ.

అని పత్రికలో వ్రాసి యాపత్రిక మడచి కిటికీ గవాక్ష వివరమునుండి

లోపలకుఁ ద్రోసెను. పదినిమిషములలో నాబండిలో నున్న పురుషుఁడు బండి యాపించి తలుపు తెరచి యుత్తమాంగ మీవలఁబెట్టి సిద్ధార్థుండను వాఁడెక్కడ ? ఇటు రావలయునని కేకపెట్టెను. ఆ ప్రాంతమందే యున్న సిద్ధార్థుఁడు దాపునకుఁబోయి నేనే సిద్ధార్థుఁడనని పలుకుటయు లోపలికి రండు, రండు అని పిలుచుచుఁ జేయిపట్టు కొని యెక్కించి తలుపువైచి తనప్రక్కఁ గూర్చుండఁ బెట్టుకొనియెను. ఎదురు బల్లపైఁ దన కభిముఖముగాఁ గూర్చుండియున్న యాయన్ను మిన్నల నివ్వెరం జూచి విభ్రాంతిఁ జెందుచు నేమనుటకును నోరు రాక యాహా ! యీత డెవ్వఁడో చాల మంచివాఁడు. సంశయింపక యిట్లు నన్నుఁ దన యాఁడువాండ్ర యెదురఁ గూర్చుండఁ బెట్టెనే ! కన్నెత్తి వీరి సౌందర్యము చూతమన్న బాగుండదు. అని తలంచుచు సిద్ధార్థుం డోరచూపుల నతని మొగముపై వెలయింపఁజేసెను అతండేమియు మాటాడ లేదు. ఆ పొన్నకొమ్మలు నసం జెమ్మటలు గ్రమ్మ నేమనుటకుఁ దోచక తొట్రుపడు చున్న సిద్ధార్థుని నగుమొగముతోఁ జూచుచుండిరి.

అప్పు డెట్టకే నెలుంగు దెచ్చుకొని మహాపురుషా ! నీవు నా ప్రాణ మిత్రుండు జగన్మోహనునివలె నుంటివి. మందాకినీగర్భమరణ సుకృతంబునం జేసి నాకంబున కేగి యందు దేవతాకన్యకలఁ బరిగ్రహించి వారితోఁగూడ నీపుణ్యభూమి చూడవచ్చిన వాఁడవని యుత్ప్రేక్షింప వచ్చును. ఈ పూవుఁబోండ్లు మనుష్యస్త్రీలు కారని తెల్లమగు చున్నది. దానంజేసి నీవు కంతుజయంత వసంతాదులలో నొక్కండవు కావలయు మిమ్ముఁ జూచుట చేతనే నేను కృతకృత్యుండనైతిని. మిత్రవియోగ సంతాపం బంత రించినది. మీయుదంత మెఱింగించి శ్రోత్రానంద మాపాదింపుఁడని ప్రార్థించెను. ఆ పురుషుండేమియు మాటాడక యూరక చూచుచుండెను. అప్పు డందొక యొప్పుల కుప్ప చిరునగవుతో మనోహరా ! వీరేదియో యడుగుచుండ మాటాడరేమి ? వారి యభిలాష తీర్పుఁడని పలికినది. అప్పుడాపురుషుండు మోమువికసింపఁ జెప్పుట కేమ న్నదిఁ తానసుకొనిన యుత్ప్రేక్ష స్వభావోక్తి యని తలంపవచ్చునని మెల్లఁగఁ బలుకు టయు నతండు స్వరము గ్రహించి అః అః ఏమీ ! అః అః నా ప్రాణమిత్రుఁడు మోహ నుఁడే ! మోహనుఁడే ! అని పలుకుచు సంతోషము పట్టజాలక వివశుండై కన్నులు మూతఁబడ వెనుకకుఁ జేరఁబడియెను.

అప్పు డాపురుషుఁడు వాని నానిపట్టుకొని యుత్తరీయము చెఱఁగున విస రుచు సిద్ధార్థా ! అని పిలుచుచు సేద తీర్చెను. సంతోషము దుఃఖము గూడ నెక్కు వగాఁ గలిగినప్పుడు పరవశత్వము వహించి యొక్కొకప్పుడు ప్రాణములు గూడ నశించునందురు. ఆ పురుషుం డతండు పలుకమిచే నొంతరపడి పిలుచుచు దాని విసరుచు భార్యలచేత విసరించుచుండఁ గొంతసేపునకు కలంచు కన్నులం దెరచెను.

మహాత్మా ! లెమ్ము. లెమ్ము. నేను నీ ప్రియమిత్రుఁడ జగన్మోహనుఁడ. నీవనినట్లు నాకమున కేగియే వచ్చితిని. నా యభీష్టము తీరినది. లెమ్మని పలికినంత

నతండు లేచి యోహోహో ! నేడెంత సుదినము ! తొలుత నెవ్వరి మొగముఁ జూచి తినో ? ఎంత ధన్యుండ నెంత ధన్యుండనని యూరక వెఱఁగుపాటుతోఁ బలుకుచు నతనిం గౌఁగిలించుకొని సౌహార్దముతో నీ వృత్తాంతము వినుదనుక నాకుఁ దొందరగా నున్నది. ఎట్లు బ్రతికితివి ? ఈకాంత లెవ్వరి పుత్రికలు ? ఎక్కడివారలు ? నీయుదంతము సవిస్తరముగాఁ జెప్పుము. అని అడిగిన నతండు నాకథ చాల పెద్దది ఇంతిలో తేలునా ? మనము గుడికిఁబోయి విశ్వేశ్వరుని దర్శించి యింటికి బోయిన తరువాత నంతయుఁ జెప్పెదనని చెప్పుచుండగనే బండివాఁడు బండి నిలిపి అయ్యా ! బండి యిఁక ముందు రాదు. మీరు దిగి నడచిపోయి స్వామిని సేవించిరండు. నేనిందే యుండెదనని చెప్పఁగా వారట్లు జేసిరి. ఆస్త్రీల వింతగాఁ జూచుచున్న జనుల నవలించుచు వీరొక రాజకన్యకలు. పరివారము దూరముగాఁ నుండుట మీరట్లు మీఁది మీఁదికి వచ్చుచున్నారు. సంసారస్త్రీల విషయమై మీరట్లు మూగుట తప్పు. పొండు పొండని సిద్ధార్థుండు పలుకుటయు వారు దూరముగాఁబోయిరి.

అప్పుడు వారిని దేవాలయము లోనికిఁ దీసికొనిపోయి స్వామిదర్శనముఁ జేయించి స్తుతియింపుచు వెండియు బండి యెక్కి వెనుకటి బసలోఁ బ్రవేశించెను. సిద్ధార్థుఁడు మోహనుని నిజవృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నతం డొకచోటఁ గూర్చుండి వినోదముగా నాకథ యిట్లు జెప్పఁదొడంగెను. అని యెఱింగించువఱకుఁ గాలాతీతమైనది తరువాతకథ పైమజిలీ యందుఁ జెప్పందొడంగెను.

192 వ మజిలీ.

తేజోలోకము కథ

మిత్రమా ! యోధ ముసుఁగువఱకు జరిగినకథ నీవు వినియే యుంటివి కదా ! తరువాత నాకర్ణింపుము. విసిమయవాతంబున నాపోతం బోరగిల్ల మా యుల్లములు భేదిల్ల నీరుఁ ద్రోసుకొనుచు బుడుంగున మునింగినది. నే నొకమూల గంగలోఁ బడి మునిఁగి కొట్టుకొని పోవుచుంటిని. అది నాకుఁ జరమావస్థ యని నిశ్చయించి కాశీవిశ్వనాథుని హృదయంబున సన్నిహితుం గావించుకొని మహేశా ! నీ నగరదర్శనముఁ జేసినను నాకీ దుర్మరణము దప్పినదికాదు నా యభిలాషయుఁ దీరినదికాదు. ముందిరిజన్మమునందైన నా యభీష్టము దీర్పుమని నిన్నుఁ బ్రార్థించుచుంటిని మఱియు నా నిమిత్తమై యీ మత్తకాశినులు నీసన్న్యాసియు బలవన్మరణము నొందుచున్నారు. వీరి కుత్తమగతులు గలుగునట్లు చేయుము స్వామీ ! ఇదియే నా కడపటి కోరిక. అని విశ్వపతిని ధ్యానించుచుఁ గొంచె మీదుటకుఁ బ్రయత్నించితిని. అప్పుడు నా చేతులకు గోడ లాగున నేదియో తగిలినది. అది పట్టుకొనుటకు ననువుగా నుండుటచే వీలుపడినది కాదు. ఆ గోడవారే కొట్టుకొని పోవుచుంటిని. ఏమాత్ర మాఁతదొరికినను బట్టికొని గట్టెక్కవలయునను సంకల్పముతోఁ జేతులతోఁ దడుముచుంటిని. ఈశ్వరవిలాసములు

కడు విచిత్రములుగదా! ఏ పనికిఁ దనకు స్వతంత్రము లేకున్నను నన్నియుఁ దన వలనే జరుగుచున్నట్లు తోచును.

కొంతదూరము నీటిలో మునిఁగి నేను గొట్టికొని పోవుచున్నప్పటి కొకచోట నా యొద్దనంగూడ గనంబడినది. బ్రతుకజీవుఁడా! యని యా గూటిలోనికిఁ గొంచెము దేకి చదిమితిని. మెత్తగా నా చేతులకేదియో తగిలినది, దానిం గట్టిగా బట్టికొని విమర్శించితిని. మనుష్యుని పాదమువలె తోచినది. నేను విడువక చేతులతోఁ బట్టుకొని నా శిరంబు దానికిఁ దగిలించి రక్షింపుమని సూచనఁ జేసితిని. అందొక యోగి జలస్తంభనఁ బట్టి తపము జేసికొనుచు నప్పుడే బాహ్యప్రచారము గలిగి వెలుపలకుఁ బోవలయునని తలంచుకొనుచుండెను. నా శిరంబు తన చరణంబులు సోకినంత కరంబున నాచి బట్టుకొనెనో యంతవఱకు జ్ఞాపకమున్నది.

అంతలోఁ గన్నులం దెరచినంత నేనొక సింహాసనం బందుకొని యుంటిని. తొలుత లేచి తడిగుడ్డలఁ [illegible] ధరించితిని. ఒక్కపక్క వ్యాఘ్ర చర్మోత్తరీయుండు జటాజూటమండితుండునగు నొక మహాయోగి నాకుఁ గన్నులపండువ గావించెను. గంగలో మునింగి కొట్టుకొనిపోవుచు నేనెట్లు గట్టునం బడితినో తెలియదు. గూటిలోనున్న మహాత్మునివలననే యా యాపద దాటితినని నిశ్చయించితిని. కాని నా మనస్సు వికారము నొందియుండుటచే జరిగినదంతయు స్వప్నమని భ్రాంతిపడుచుంటిని. గూటిలోనున్న యోగి యీవలకు వచ్చెనని తలంతమన్నను జటాజినవల్కలాదులు తడసినట్లు కాన్పింపవు. ఏది యెట్లయినను సరేయని యాయోగి పైకిఁబోవుటకు రెండడుగులు వైచినంతనే నా తడిగుడ్డలతోనే యడ్డముపోయి పాదంబులంబడి మహాత్మా! రక్షింపుము. రక్షింపుము నేనిప్పుడు మోహాంధుండనై యేమియుం దెలియక భ్రాంతుండనైతిని. నాకిది స్వప్నమో, యింద్రజాలమో, భ్రమమా యమో, తెలియకున్నది. నా వృత్తాంతము గొంచెము విని నా భ్రాంతి బోఁగొట్టుఁడు. మీయట్టి మహానుభావుల ప్రాపునంగాక నాయట్టి నికృష్టుల కష్టములు దీరునా? నేనొక రాజకుమారుండ, నాపేరు మోహనుఁ డందురు. నాకు మా గురు ఖగోళవిషయం బెఱింగించునప్పుడు నక్షత్రమువలన నేమియో తెలిసికొనవలయునని యభిలాష గలిగినది. అదిమొదలు సన్యాసుల సర్వించుచుంటిని. కొన్నిదినములకు సిద్ధవ్రతుండను వైరాగి ప్రాపు దొరకినది. అతండు కాశీపురంబున గంగలో జలస్తంభనఁ బట్టి తపముఁ జేసికొనుచున్న యోగివలనంగాక నీకామితము మఱియొకనివలనఁ గాదని యుపదేశించెను. ఆమాట నమ్మి రాజ్యభోగముల విడిచి యతనివెంటఁ బడితిని. దారిలో నిద్దరు స్త్రీలు నామూలమున యోగినులై మావెంటఁ బడిరి. అందరము నిన్న గంగదాటుచుండ నోడ మునుంగ గంగలోఁబడితిమి. నాకొక గూటిలోనున్న మహాత్ముని చరణసేవ దొరికినది. ఈగట్టుపైఁ జేరితిని. మహాత్మా! ఇది యంతయు స్వప్నమో దీనిలోఁ గొంత స్వప్నమో తెలియకున్నది. ఇదెంత నిజమో యెంత యసత్యమో వివరంబెఱింగింపఁ

ప్రార్థించుచున్నవాఁడ. సంతతము నీటిలో జలస్తంభనఁ బట్టియున్న యతీశ్వరునిచరణ పద్మములు ధ్యానించుచుంద నిట్టికల వచ్చినదని యనుకొనుచున్నాను. నాకు మతిపోయి నది. నేనిప్పు డే యవస్థలో నుంటినో తెలియదు. మిమ్ముఁ బ్రార్థించుటఁ గూడ స్వప్న మేమో యని తలంతును. స్వప్నములోఁగూడ మీయట్టి తపస్వులు గనంబడుట శ్రేయస్కరమేకదా ? అని ప్రార్థించిన నాయోగి సత్తముండు మందహాసచంద్రికలు నాపై వ్యాపింపఁజేయుచు నిట్లనియె.

ఓరీ ! ప్రపంచకమే స్వప్నముపంటిది. సంసారమే యింద్రజాలము వంటిది. అందొక్కటియు సత్యమైనది లేదు. అంతయు భ్రాంతియే. నిజమువలెఁ దోచుచుఁ దెలిసికొనఁ నబద్ధమగుచుండును. కానిమ్ము. నీవంత్యకాలమ్మున విశ్వనాథు నితోఁ గూడ నాసిద్ధుని ధ్యానించితివి కావున నీకామితమ్ము నెఱవేర్పక తప్పదు. నా వెంట రమ్ము అని పలికి యతం దవ్వల నడుచుచుండెను. అప్పుడు నేనోహో ! నా పూర్వకృత సుకృతము ఫలించినది. అడఁబోయిన తీర్థ మెదురువచ్చినది. వెదుకఁ బోయిన మందు గాలికే తగులుకొనినది. సిద్ధవ్రతుం డెఱింగించిన సిద్ధుండితండే కావచ్చును. తనచరణములు పట్టిన నన్ను గట్టునఁ బారవైచిన యోగి యితఁడే కావ చ్చును. ఆహా ! ఏమి నాభాగ్యము ? ఏమి నా సుకృతము ? కరుణాసనాథుండగు విశ్వనాథుని యనుగ్రహము నాపై బ్రాలినది. కాకున్న నిట్టి యుత్కృష్టుని దర్శన మగునా ? సిద్ధవ్రతుని యుపదేశము నేఁటికి సఫలమైనది ఆ మహాత్ముండును శ్రీలును నాపలెనే యున్నతస్థితి వహింతురుగాక అని తలంచుచు నా యోగివెంటఁ బోయితిని.

ఆసిద్ధుం డెవ్వరివంకఁ జూడక యెవ్వరితో మాటాడక తిన్నగాకాశీపురంబు దాటి యీశాన్యమున క్రోశదూరములోనున్న యొక పాడుపడిన పర్ణశాలకుం బోయెను. నేను వారివెంటఁబడి పోయితిని. నాతో మఱేమియు మాటాడలేదు. అందెందో దాచి యుంచిన యొక చిన్నబరిణదెచ్చి నాకిచ్చి యిదియొక సిద్ధౌషధము. దీనిం బాదము లకుం బూసికొని తలంచిన చోటికిఁ బోవచ్చును. ఇది మూఁడుసారులకే యుపయోగిం చును. నీయిష్టమువచ్చినచోటికిఁ బొమ్ము. పొమ్ము. అని పలికి యాసిద్ధుండు లోప లికిఁ బోయి మఱల నాకుఁ గనంబడలేదు.

అప్పుడు నేను వెన్నిధింగన్న పేదయుంబోలె మిక్కిలి సంతసించుచు నాబరిణ గట్టిగా మూటఁగట్టికొని వెండియు గంగాతీరంబున కరుదెంచి భక్తిపురస్సర ముగా భాగీరథిం గ్రుంకులిడి పూ వెల్లి విశ్వనాథు నభిషేకాద్యుపచారముల నర్చించి కన్నులు మూసికొని చేతులు జోడించి యిట్లు ధ్యానించితిని.

ఉ. ఓపరమేశ ! యోవరద ! యోకరుణాకర ! విశ్వనాథ ! నే
నీపదపద్మముల్ మదిని నిల్పుటఁజేసి వితర్కస్ఫురిత సం
తాపము వాసి దివ్యభువనస్థితివైభవముల్గనుంగొనం
బ్రాపు లభింపఁగంటి నిటుపై నెటు జేసెదొ నీదు భక్తునిన్.

అని భక్తిరసవివశమానసుండనై ధ్యానించి మఱియు నందుఁగల దేవతలనెల్ల నారాధించి సాయంకాలమున దివ్యభూషాంబరాలంకృతుండనై గంగయొద్దునఁగూర్చుండి యాకసమువంకఁ జూచుచుండ సూర్యుం డపరాంబునిధిఁ గ్రుంకువెట్ట సంజకెంపు క్రమంబున నంతరింపఁ జుక్కలొక్కొక్కటిగా నంతరిక్షమునం బ్రత్యక్ష మగుచుండెను. అప్పుడు నేనిట్లు తలంచితిని.

ఇప్పుడు సూర్యలోకంబునకుఁ బోవుటకు దలంచితినేని యందుఁబోయి సంపాతివలె దగ్ధమై పోవుదును. చంద్రలోకంబునకుఁ బోయిన సీత గాయును. మఱియు గ్రహనక్షత్రాదిలోకంబు లెట్లుండునో యెఱుఁగరాదు. ప్రాక్పశ్చిమ దిక్కులకొలికిఁ బోఁగూడదు. ఉత్తరము దెసఁగూడ హిమప్రాచుర్యముగుట దుష్ప్రాపకమై యుండును. అని తలంచి దక్షిణదిక్కునఁ గ్రిందుగానున్న యొక చిన్న చుక్కపై దృక్కు వ్యాపింపఁజేసి యిందుఁ బోయిన నిర్బాధముగా నుండును. అది తేజమో రత్నమో లోకమో యేదియో యొకటి కావలయుంగదా ? దానింజూచిన దక్కినవన్నియు నిట్లే యుండునని నిశ్చయించుకొనవచ్చును. అది యొక్కటిగాక మఱియొక్కటిగూడఁ జూడఁ గురుఁడు నన్ననుగ్రహించి పనిచెనంగదా ? ఇప్పుడా నక్షత్రము దాపునకే పోవుట కర్జము. అని యాలోచించి బరిణెలోని పసరు మూఁడవ వంతు పాదములకు రాచికొని కన్నులు మూసికొని జయ పరమేశ్వరా ! జయ విశ్వనాథ ! జయ యన్నపూర్ణా మనోనాథ ! నేనిప్పుడు గురుప్రసాద లబ్ధౌషధ ప్రభావంబున నానక్షత్రలోకంబునకుఁ బోవలయునని ధ్యానించి యంతలోఁ గన్నులం దెరచి చూచితిని.

తీర్థశుల్క కథ

ఆ. వె. కదుపులేదొకింత కదలినట్టును లేదు
మీఁదికెగిరినట్టులదు నాకు
నెట్లుపోతినొక్కొ యెఱుఁగంగరాదొక్క
కొత్త నగర మెదుర గోచరించె.

నలుమూలలు పరికించి చూచితిని. భూలోకవిలక్షణముగాఁ గనంబడినది క్రిందికిఁ జూచితిని. నే నిలువంబడియున్న తావు స్ఫటిక శిలాఘటితమై స్నిగ్ధమై ప్రతిబింబము గనంబడుచున్నది. మఱియు విమర్శింప నేనున్న దొక పుష్పవనము. అందలి లతావితానమున కాలవాలములు లేవు. చిత్రలిఖితములట్ల స్ఫటికశిలావేదికలపై నాఁటబడి యున్నవి. అవి మనోహర కుసుమ విసర బహుళదళసల్లలిత పల్లవల్లరీ సముల్లసితములై నాసాపర్వముఁగావింపుచున్నవి. ఆహా ! తత్ప్రసూన సౌరభ్యం బనుభవైకవేద్యము. మఱియు నాకల్లంతదవ్వులోఁగనక రత్నప్రభాధగద్ధగితములగు శిఖరములకే పెలయుచున్న ప్రాసాదములు గొన్ని కన్నులపండువు గావించినవి. అది పగలో రాత్రియో చెప్పఁజాలను. వయస్యా ! వెనుకటి వృత్తాంతము మరచిపోయి నే

నది యిది స్వప్నమని తలంచితిని. ఏమి చేయుటకుం దోచక యిటునటునరయుచుండఁ గొండొక దూరములో నొకపురుషుఁడు నా దండకు వచ్చునట్లు కనంబడినది.

నేను వానికించుక యెదురుగాఁ బోయితిని. వాఁడు దివ్యమణి ఘటితకటక కేయూరకుండలాదిమండన పరిష్కృతుండై దివ్యాంబరంబు ధరించి బంగారుబెత్తము చేతనొప్పార నద్భుత తేజంబునఁ బ్రకాశింపుచు భటచిహ్నములతోఁ గానిపించెను. వాఁడు నన్నుఁజూచి యతి వినయముతో నమస్కరించి దేవా! మీరిట్లు పాదచారులై వచ్చితిరేల? విమాన మెందు విడిచితిరి? నేను సీమారక్షకుఁడ. దేవర కొఱకే నిరీక్షించుకొనియుంటిమి; మిమ్ముఁ దీసికొని వచ్చిన దేవదూత లేమైరి? మాకీ వార్తఁ దెలియఁజేయక యెందుఁబోయిరి? మీరిందు నిలువుఁడు పరివారమును దీసికొనివత్తునని చెప్పగాఁ విని నేను వాని మాటలవలన నదియొక పుణ్యలోకమని యూహించి వానికిట్లంటిని.

ఓయీ! ముందుగా నీ లోక వృత్తాంతము నాకెఱింగింపుము. విని యిష్టమున్న నిందుండెద, లేకున్న మఱియొక లోకమునకేగెదనని యడిగిన నతం డిట్లనియె. దేవా! ఇది తేజోలోకము నాఁబడు పుణ్యలోకము. స్వర్గలోకము క్రిందిది. మహేంద్రుఁడే దీని కధికారి. భూలోకములోఁ బుణ్యము జేసికొనిన వారిందువచ్చి భోగము లనుభవింతురు. ఇందు దీర్ఘపల్యంకయను దేవరాంత పుణ్యపురుషునికి మహిషీపదం బభిషిక్తించును. రూపరేఖావిలాసములచే నా చిన్నది యనవద్యయై యున్నది. అమ్మత్తకాశిని క్రొత్తగా మొన్ననే మహేంద్రునిచే నన్నగరంబున కంపఁబడినది. ఆ కన్యారత్న మా పెద్దమేడలో నున్నది. పుణ్యపురుషుని రాక నభిలషించుచున్నది. ఆమెకు నూర్వురు పరిచారికలు గలరు. ఆ చేడియ లూడిగములు సేయ హాయిగా నా యెలనాగతో నిందు నిరంద్రభోగము లనుభవింపుము.

తుంబురు నారదాదుల మించిన గాయకులు గంధర్వులు పలువురున్నవారు పాడుచుందురు. అప్సరస లాడుచుందురు. కిన్నరలు కింపురుషులు వినోదములగు నాటకము లాడుచుందురు. పెక్కులేల పుణ్యపురుషుని కేది యిష్టమో యట్లు జరుగును. పుణ్య మున్నంతకాలమతఁడే సర్వాధికారి. మఱియు మాణిక్యదుఁడనువాఁ డిందుఁ బ్రధాన దండనాయకుఁడు; అతండు మీవద్ద సర్వదా వసించి మీ కోరికల సవరించుచుండును. పుణ్యపురుషుని రాకఁ దెలిసికొని మొన్ననే యాతండు స్వర్గలోకమున కరిగెను. మీ రాక వినిన నీపాటికే వచ్చువాఁడు. అని యా లోకవృత్తాంత మెఱింగించిన నేను నేనించుక యాలోచించి ఓయీ! మేమెంతకాల మిందుండ వచ్చునో నీ వెఱుంగుదువా? అని యడిగితిని. వాఁడిట్లనియె.

సీ. పుష్పాన్నములను సంతుష్టిగాంచఁగ జనులు
మంచి సత్రములఁ గట్టించినారో?

మార్గస్థులు సుఖింపమరుభూములను సమ
ర్థ్యంచిత ప్రపల నిర్మించినారో ?
కాశీగయా ప్రయాగములు పావనగు తీర్థ
వితతిసద్భక్తి సేవించినారో ?
వేదశాస్త్రకళా ప్రవీణులౌ బుధులకు
క్షితిదానముల నేమి చేసినారో ?

గీ. తాపసుల నెందరిని రక్తి దనిపినారో ?
గురువులకు నెట్టి శుశ్రూష జరిపినారో ?
కలుగునే యూరకిట్టి లోకప్రభోగ
కాంత సౌధాంతరాప్తి సౌఖ్యము మహాత్మా.

గీ. మీరు జేసిన పుణ్యంబు తీరుదనుక
ననుభవింతురు సకల సౌఖ్యముల నిందు
దేవతాకామినులతోడఁ దేజమరల
నమరపతితుల్య భోగభాగ్యానురక్తి.

మిమ్ముఁ జూడ మనుష్యదేహముతోనే పుణ్యలోకమునకు వచ్చినట్లు కనం బడుచున్నారు. ఇది చాల యద్భుతము. నే నెఱింగిన తరువాత నిట్లు వచ్చినవారిఁ జూచలేదు. మీ రెట్టి పుణ్యము జేసితిరో మీకే యెఱుక యని చెప్పిన విని నేనిట్లంటి. ఓహో యీ లోకము స్వర్గమున కొక శృంగార భవనమువంటిదని చెప్పితివి. ఈ లాటివి మఱికొన్ని గలవా ఇది యొక్కటియేనా ? అని యడిగిన నాతఁ డిట్లనియె. దేవా వినుండు పుణ్యలోకముల కెల్లఁ బ్రధానపట్టణము అమరావతి. అందు మహేం ద్రుఁడు వసించుం గావున దానికి రాజధానియని పేరు వచ్చినది. ఈలాటి భువన ములు మహేంద్రుని యధికారము క్రిందఁ గోటానకోటులు గలవు. వానినెల్ల మహేంద్రుఁడే పాలించుచుండును. స్వర్గమున పేరు మాత్రమే కాని పుణ్యపురుషులు స్వర్గమున వసింపరు. భూలోకములో వారు చేసికొనిన పుణ్యానుసారముగా దేవదూత లింద్రునియాజ్ఞానుకూలముగాఁ బుణ్యపురుషులఁ దీసికొనివచ్చి యనుగుణముగు లోక మున నివసింపఁజేయుదురు. అది పంటభూమి. ఇవి వంటశాలలు. భూలోకమున నీ పుణ్యలోకములన్నియు నక్షత్రరూపములఁ గనంబడునని చెప్పుదురు. మీకుఁ దెలియు నుండునా ? అని చెప్పిన విని నేను సంతసించుచు నాహా ! నాకుఁ గలిగినసందియము దీఱినది. నక్షత్రములన్నియుఁ బురాణములలోఁ జెప్పినట్లే పుణ్యలోకములని తెల్లము నది. ఇఁక మరల నేను భూలోకమునకుఁ బోవుదునా ? అని యాలోచించి [illegible] [illegible]విశేషంబున సంతసమునకు [illegible] వచ్చితిని. [illegible] [illegible] కొంత [illegible] భుజించియే పోయెదంగాక. విశ్వనాథుని యనుగ్రహమున నింద్రుండు నన్నిట్టి జేయఁ

గలడు. అని తలంచుచు నోయీ ! నీవుపోయి పరివారముల దీసికొనిరమ్ము. పొమ్మని యాజ్ఞాపించితిని.

అనంతరమగిన రెండుగడియలకు భేరీశంఖ కాహళవేణువీణాది వినాదములతో నొక యుత్సవము నా చెంతకు వచ్చుచున్నట్లు కనంబడినది. నవరత్న ఖచితమగు విమానము మహాసౌధమువలె నంతరము గలిగియున్నది. దాని ముందర మంగళ వాద్యములు దాని వెనుక నప్సరోనృత్యములు నొక్కప్రక్క గంధర్వుల సంగీతము వేఱొక ప్రక్కఁ గిన్నరుల వీణాగానములు వెలయ దాసదాసీజనంబులు నవ్విమానమును గమించి వెనుక నడుచుచుండ నది యంతరిక్షమునవలె నా చెంతకు వచ్చుచుండెను. ఆ దివ్యయానము నడుమ రెండురత్న పీఠము లమరింపఁబడి యున్నవి. ఎడమ వైపు పీఠముపై దివ్యాభరణ భూషితయై తీర్థకల్కయను బాలికఁ గూర్చుండియుండెను. ఇరువుర గంధర్వ కన్యకలు వింజామరల బూని యుభయప్రక్కల నిలువంబడి యుండిరి.

ఆ విమానము నా యున్న బడిబారలలో వచ్చి నిలువంబడినది. అప్పుడు దివ్యరూప సంపన్నలగు గంధర్వ కన్యకలు తీర్థకల్కా పరిచారికలు సుందరులో కొందఱు ముందర వచ్చి కిన్నరకంఠములు మంగళహారతులు పాడుచుండ నొకతె పాదములు గడిగినది. ఒకతె చేలాంచలంబున దడియొత్తినది. మఱియొకతె పాదుకలు తొడిగినది. ఇరువురు మంగళహారతు లిచ్చిరి. కొందఱు స్తుతిగీతములఁ బాడిరి. కొందఱు వింజామరల వీచిరి. కొందఱు పీతాంబరములు ధాల్చఁజేసిరి. సూర్యాం బరాభరణాదులచేఁ గొందఱు నలంకరించిరి. కొందఱు గంధము బూసిరి కొందఱు శిఖకు మందారదామములం జుట్టిరి. ఈ రీతిఁ బరియొక యుపచారము జేసినపిమ్మటఁ దీర్థకల్కా యవ్విమానము దిగివచ్చి దాపులు రత్నపుగొడుగు బట్ట నా పాదములకు నమస్కరించుచు నీవే నా భర్తవని వరించి నా మెడలోఁ బుష్పదామంబు వైచినది. అందఱు కరతాళములు వాయించిరి. పిమ్మట నా చిటికెన బట్టికొని యవ్విమానము మీఁదికిఁ దీసికొనిపోయి కుడివైపు పీఠముపైఁ నన్ను గూర్చుండఁ బెట్టినది. రెండవ పీఠముపైఁ దాను గూర్చుండెను. గంధర్వకన్యక లిరుపంకల నిలువంబడి చామరము లు వీచుచుండిరి.

అప్పుడా విమానము గిరుక్కున మరలి పట్టణాభి ముఖముగా నడుచుచు నడుమ నడుమ నాగుచుండెను. ముందర గంధర్వకన్యకాలోక మేళము, కిన్నరులోక మేళము అప్సరస స్త్రీలోక మేళము. మఱియు మేళములు నా విమానము ముంగల నడచుచుండెను. ఒక్కొక్కమాటొక్కొక్క మేళము వంతులుప్రకారమాడుచుండును. అట్టి వైభవము ఎట్టి పుణ్యాత్మునికిఁ గలుగునో ! అహో ! ఆ వైభవము చూచిన దంతయుఁ జెప్పుట గష్టముగా నున్నది. ఆవైభవము జూచినవారికి మన భూలోకము [illegible] నరకమువలెనే యగుపించును. [illegible] మన [illegible] దానికి దాసిగానున్న యువతిని [illegible] నొప్పించెదను. పరిచారిక

లని సామాన్యముగా జెప్పితిని. వారెట్టి యందమైనవారో యెఱుంగుదువా? చూచి నంతనే పురుషుని మోహసముద్రములో ముంపగలరు. అందఱు చీని చీనాంబరములు ధరించినవారే. అనిదరు నవరత్నఘటిత కుందనములు దాల్చిన వారే. అందఱకుభుజ కీర్తులు నందఱకుఁ గిరీటములవంటి శిరోభూషణము లే. ఎవ్వతెం జూచినను గన్నులకు మిరుమిట్లు గొల్పుచుండును. వారు వారు చేయు పనులంబట్టి సేవ్యసేవక తారతమ్యం బులు దెలియఁబడుచున్నవి. కాని యందున్న స్త్రీ లందఱు సౌందర్యవంతులే. నేనట్టి వైభవ మనుభవింపుచు నే నేసుకృతము జేయకున్నను మహాపుణ్యాత్ముల భోగమును భవింపుచుంటి. కానిమ్ము. ఇట్టిభోగ మొక్కదివస మనుభవించినఁ జాలదా? పోనిమ్ము. ఇంద్రుఁడు నన్ను తరువాత శిక్షించిన శిక్షింపనీ? ఇదియే చాలునని సంతసించుచు నా నృత్యగాన వినోదములు చూచుచుంటిని.

ఆ వీణాగాన మాలించినంత మనసు నీరైపోయి యేదియో యపూర్వమగు నుల్లాసము గలుగుచుండును. అట్టి వైభవముతో నన్ను రేగింపుచు నందఱి పెద్ద సౌధము చెంతకుఁ దీసికొని పోయిరి. విమాన మాగినతోడనే పరిచారికలు వచ్చి గొడు గులు పట్టువారును పాదుకలు తొడుగువారును వింజామరలు విసరువారును హారతు లిచ్చువారునై సేవించుచుండ నేనా వసంత గమన చేయి పట్టుకొని పెండ్లి కొడుకువలె నా యింటిలోనికిఁ బోయి యొక సభాభవనంబునం గూర్చుంటిని. ప్రక్క పీఠముపైఁ దీర్ఘకల్ప వసించినది. తత్సభాభవన ప్రభావిశేషంబుల వర్ణింప నూరుసంవత్సరములు చాలవు. నవరత్నములు మలచి నాపరాళ్ళవలే నేలం బరచిరి. గోడల నిటికలవలెఁ గట్టి యద్దములవలె నమరించిరి. మీఁద బల్లవలె స్థాపించిరి. పెక్కేలఁ భూలోకము నందున్న యైశ్వర్యమంతయు దానిలో నొక యద్దముగా నమరించిన వజ్రమునకు సరి కాదు. తద్రత్న ప్రభాకిర్మీర కాంతిపుంజములు సభాంతరాళమునఁ బుష్పమంజరుల వలె మెఱయుచుండును. మేమందు గూర్చుండ గంధర్వులు కొంతసేపు మనోహర వల్లకీగాన విశేషముల వెలయించి మమ్మానందింపఁ జేసిరి. కొంతసేపు అప్సరసలు నాట్యముఁ జేసిరి. పిమ్మటఁ గిన్నరులోక ప్రహసనమాడి కడుపు లుబ్బులాగున మమ్ము నవ్వింపఁజేసిరి.

ఒక వైద్యశాలయందు భిషక్ప్రవరుండు పీఠముపై గూర్చుండియుండఁ బెక్కు విధములగు రోగములు గలవారు వచ్చి మందులు గోరుట, కాళ్ళను జేతు లను విరిగినవారు కట్లులు కట్టించుకొనుట. మూర్ఖులు పిచ్చలు పిశాచవేషము లోనగు వికృతామయగ్రస్తుల యభినయము, మాతాపితృభ్రాతృసుత ప్రముఖులు మృతినొంది నప్పుడు తత్సంబంధులు చుట్టును జేరి విలపించుట, భర్తృవియోగమున స్త్రీలకుగావించు శిరోముండనములు, బంధువుల పరామర్శనము, మొదలగు భూలోక దుఃఖములన్నియు జరుగు చున్నట్లే ప్రదర్శించిరి అవి యన్నియు మనసుకెక్కిన వైనము వారు ప్రద ర్శించునపుడు క్రొత్తవానివలె పుట్టించినవి.

అప్పుడే నే నాహాహో ? ఇవి మీ కౌశ్చర్యములుగాను బరిహాసాస్పదము లుగా నుండునుగాని మాకు వింతలు గావు. అయినను మీరిం జూపి మాకు వేడుక కలిగించితిరి. సంతసించితిమి. మరియు శృంగారరస భూయిష్ఠమగు దేవలోక నాటక మేదియైన బ్రదర్శింపుఁడని యాజ్ఞాపించితిని. వారు మహాప్రసాదమని తెరవైచి యంతలో భూమికల నమరించుకొని మాలినీ జయంతమను నాటకమును బ్రదర్శించిరి. మాలిని యను జవరాలు జయంతుని వరించిన కథ. మిక్కిలి చమత్కారముగా నున్నది. ఆ మాలినీ వేషము జగన్మోహనమై శృంగారరసము మూర్తీభవించినట్లు రాణించినది. ఆహా ! దానియభినయము. వలపు, విరహము, వనవిహారము, పుష్పా పచయము, కందుక క్రీడాసఖీసంభాషణము, దూతికా ప్రేరణము, పత్రికాలేఖనము, అనురాగ నివేదనము లోనగు విశేషములు జూచిన శ్రీశుకునకైన వ్యామోహము గలుగక మానదనినచో మనబోఁటివారల మాటఁ జెప్పనేల ?

అప్పుడు నేను మదనా వేశముతో వారినెల్ల నెలవుల కనిపి పరిచారికలు మార్గము చూప నేన్నావసూనగంధి చెట్టఁబట్టికొని కేళిసౌధంబున కరిగితిని. అందుఁ గలవింత నెన్నిదినంబులు చెప్పినను ముగియవు. గోడలయందు గరుడ గంధర్వ కిన్నర యక్ష సిద్ధ విద్యాధరాది దేవయోని విశేషుల యోషామణుల చిత్రపలకములు గానసాధనములతో వ్రాయఁబడి యున్నవి. మఱియు,

సీ. గోపకాంతలఁ గూడి గోపాలకృష్ణుండు
సలిపిన కేళికా విలసనములు
అమరనాయకుఁ డహల్యా కామినీ మణి
పొంతఁ జూపిన వలపుల విధంబు
తారకాధిపుఁడు బృందారకాచార్యుని
నిల్లాలికై పడిన విరాళి హంయలు
దాశకన్యకు నై పరాశమునినేత
నడివాకపడిన మన్మథ కరార్తి

గీ. గాధినందనుఁడల మేనకావధూటి
వలచి కావించు నర్మ పవిత్రరసములు
దెలియ శృంగారరసము మూర్తీభవించి
నట్లు చిత్రించినారు కుడ్యములయందు.

చతురశీతి బంధములు చిత్రించిన పటములందు వ్రేలగట్టఁ బడియున్నవి. కనకమణి పంజరంబులం గల లటువింకంబులు శుకపిక ప్రముఖపతంగంబులకు వాత్సా యనాది కామసూత్రంబులు పాఠంబులు సెప్పచుండు. మఱియును,

సీ. కీలు ద్రిప్పినంత కృత్రిమాంగన మెట్ల
నెక్కి చక్కఁగఁ బాడు నొక్కచోటఁ

అలంకరించిన(గుహ్యభాగాంత రస్థయై
 యొకతె యుత్తరమిచ్చు నొకచోట
నొక్కతావున పీట(ద్రొక్కిన(దుంపురుల్
 మొగలుగా వ్యాపించి ముసురుపట్టు
నొక్కచోట(జంద్రకాంతోపల ప్రసరత్తు
 తెరవాగ(బవలు వెన్నెలలు గాయు
గీ. నొక్కచో దీపమాలిక లుద్భవిల్లి
మరల ద్రిప్పంగ నంతలో మాయమగును
ఇంద్రజాలము వోలె నా యింటిలోన
గలవ వెన్నో వింతలు దెలుపవశమె !

వయస్యా ! యిమ్మనంతర మేనొక తల్పాంతరమున వసించి తల్పాంత
మున నిలువంబడి లజ్జాక్రాంత స్వాంతయై యోరచూపుల నన్ను జూచుచున్న యా
యన్నుమిన్న నొయ్యన్న దగ్గఱకు నరిగి బాహ్యకేళీలసుంద నగటయు నా
కుటిలకుంతల కరతలంబుల గ్రహించి మనోహరా ! వినుండు.

క. నానోములు పండినవిం
గా నేటికి నేను జేసిన కష్టము వోయెం
బ్రాణేశ ధన్యనైతిం
గో ? నీ యాశ్రయము నేడు పొందిన కతనన్.
అని నుతించుటయు నేను మందహాసము జేసి,

క. ఓహోహో ! నీవేల్నా
వ్యాహారంబులను నమ్ము వాడనొకో ! వరా
రోహా ! యిదివఱకిట్టి మ
నోహరు లెందఱిని దగ(గనుంగొంటివొకో ?

ఇ(క ముందెవఱు గానున్నారో, అందఱిలో నేనొక్కరుండ మీ వలపులు
జలముల వ్రాత యని యాక్షేపించిన నమ్మించు కోడియు నమ్మిక బుట్ట నేనట్టిదానను
గాను. ఇదివఱ కన్యుని ముట్టి యెఱుంగ. మీ పాదములతోడు(మీ కన్న నొక
వాసరము వెనుకనే యీ భవనమున కరుదెంచితిని. మిమ్మే ధ్యానించుచుంటి. నా
యుదంతంబు ముందు మీ కెఱింగించెద నిప్పుడేమియు నడుగవలదు. అని నమ్మిక
పలికిన విని నే నానందపరవశాంతరంగుడనై యప్పు డప్పడ(తితో(గూడ ననంగక్రీడాపారా
వారతరంగముల(దేలియాడుచు మూడు దినము లొక్క గడియవలె వెళ్ళించితిని.

నాలుగవనా(డుదయమునను దేవలోకమునుండి మణిభద్రు(డు వచ్చు
టయు(జూచి సిమారక్షరు(డు ఓహో ! నీవింత యాలసించితివేల ? పుణ్యపురుషుండు
వచ్చి మూడు దినములైనది. తీర్థపల్యంగాని భోగము లనుభవించు చున్నవా(డు.

ఉన్నవారు వినోదములన్నియుఁ జరుపుచున్నారు నీవెఱుంగవా ? అని యడిగిన నతండు వెఱగుపాటుతో నిట్లనియె.

ఏమేమీ ? ఆ పుణ్యపురుషుఁ డింద్రునికిఁ దెలియకుండ నెట్లు వచ్చెను ? వాఁడెవ్వఁడు ? ఎవని యాజ్ఞచొప్పున వచ్చెను ? వింతగా నున్నదే ! వారణాశీ పురంబున నౌర యాత్రికుఁడు రేపు మృతినొందునఁట. వాని విమానంబునం దీసికొని వచ్చి తేజోలోకంబునఁ బ్రవేశపెట్టుమని దేవమాతల కాజ్ఞాపించుచు నన్నుఁజూచి నీవు పొమ్ము. ఆ తీర్థవాసి రేపు మీలోకమునకు రాఁగలఁడు. తీర్థశల్కాతోఁగూడ భోగము లనుభవించుచుఁ బదివత్సరములు మీలోకమున నుండఁగలఁడు. వాని కిష్టమ్ములగు నుపచారమ్ములఁ గావింపుచు సేవించుమని యాజ్ఞాపించుటయు మహాప్రసాదమని యింద్రుని యనుజ్ఞఁ బుచ్చుకొని వచ్చితిని. నడుమ నీఁడెట్లు వచ్చెనో తెలియకున్నది. మహేంద్రుని వచనంబుల కన్యథాత్వమ్ము గలుగునా ? కానిమ్ము. వానినే యడిగి నిజము దెలిసికొనియెదంగాక యని నిశ్చయించి యా మణిభద్రుఁడు నాయున్న ప్రాసాదమ్మునకు వచ్చెను. నేనప్పుడు సభాంతరాళమున వసించి విద్యాధరుల సంగీత మాకర్ణించుచుఁ బెద్దతడవు వానికి మాటాడుట కవసరమే యిచ్చితిని కాను. వాఁడందుఁ బ్రధానదండనాయకుండు గావున హస్తసంజ్ఞచే వారినెల్ల నూరకుండుఁడని వారించుచు నాకు మ్రొక్కి అయ్యా ! మీరెవ్వరు ? ఎవ్వరియాజ్ఞానుసార మీపుణ్యలోకమునకు వచ్చితిరి ? నేనిందురక్షఁ బ్రధాన కుండఁ బుణ్యపురుషుని రాఁక దెలిసికొనుటకై స్వర్గమున కరిగితిని. రేపొక పుణ్యపురుషుండు మీలోకమునకు వచ్చుచున్నాడు. పోయి యుపచారములఁ గావింపుమని యనిమిషపతి యానతీయ వచ్చితిని. ఇరువురు పుణ్యపురుషు లొకలోకమం దెప్పుడును వసింపరే. నతండు వచ్చును. తీర్థశల్కా కాతఁడే భర్త. ఈ లోకము నాతఁడే పాలించు నిందులకు మీరేమి చెప్పెదరు ? అని యడిగిన నేనించుక యాలోచించి యిట్లంటిని.

ఓరీ ! మాణిభద్రా ! నీవు నాకు దాసుండవై యధికారము జూపుచున్నావే ! శ్రీకాశీవిశ్వనాథుని యాజ్ఞచొప్పున నేనిందు వచ్చితిని. అమ్మహాత్ముని యాజ్ఞనతిక్రమింప మహేంద్రుఁ డెంతవాఁడు ! పో పొమ్ము. నీయింద్రునితోఁ జెప్పుకొమ్మని మొండిధైర్యముతో నదలించితిని. వాఁడించుక కొంకుచు దేవా! విశ్వనాథుండు సర్వాధికుఁడగుట నిక్కువమే. తామేర్పరచిన నియమంబులు వారే యతిక్రమించిన నెట్లు సాగును ? తాము మీకట్టివర మిచ్చినప్పుడు మహేంద్రునికిఁ దెలిపిన నడుగులకు మడుగు లొత్తుచు మిమ్ము పురుహూతుఁడే యిందుఁ జేర్చుంగదా! అని పెల్లగాఁ బలికిన విని నేనిట్లంటిని

మాణిభద్రా ! మహేంద్రుఁడు నీతోఁ జెప్పిన పుణ్యపురుషుండ నేనే యగుదును. అతండు మొన్ననఁబోయి రేపని చెప్పెనని తలఁచెదను. ధీమంతులకుఁగూడ ప్రమాదములు వచ్చుచుండును. వెఱవక నీవిందుండుము. ఇంద్రుండు నీపై గోపిం

చిన నేను గాపాడెదనులే యని పలికిన నతండు కానిండు. అట్లైన లెస్సయేసిదా! అడిగివచ్చినం దప్పేమి యున్నది. పోయివచ్చెదనని చెప్పి యప్పుడే వాఁడు స్వర్గమునకు నిర్గమించెను. నేనపుడు మనసులో దిగులుదోప నాపరివార మంతయుం బొమ్మని యంతఃపురమునకుఁబోయి తల్పంబునం బండుకొని యిట్లు ధ్యానించితిని. మహేంద్రుఁడు మూఁడులోకముల కధికారి అతనియాయుధము దంభోళి. కొండలనైన వ్రక్కలు సేయఁగలదు. వానికోపమునకు నేనెంతవాఁడ! నాయొద్ద నేమిశక్తియున్నది! ఆ సిద్ధునకు నాయందనుగ్రహము గలుగుటచే నిట్టియోషధి నిచ్చెను. దానంజేసి యిందు రాఁగలిగితిని. మహాపుణ్యాత్ములకుగాని నీలోకము జేరశక్యమా? నాకపట మింద్రుని కడ సాగునా? అతండు వచ్చులోపలనే పారిపోవుట లెస్సయని యాలోచించుచుండ నాతీర్థశల్కి యచుదెంచి మనోహరా! చిన్నబోయి యున్నారేమి? ఏదియో ధ్యానించుచున్నారు నాకెఱింగింపరాని రహస్యమా? ఏమని యడిగిన నేనిట్లంటిని.

ప్రేయసీ! నీయొద్ద దాచనేల? నాభోగము తీరినది. నేనెం దేనిం బోయెద. నీకుఁ గ్రొత్తమగఁడు వచ్చుచున్నాఁడు. నేనందరిపంటిదానగాను. మీరే నాకు భర్తలు ఆ రహస్యమెప్పుడో చెప్పెద నంటివి. ఇప్పుడు సమయము వచ్చినది. నేను నిన్నుగూడ విడిచి పోవుచున్నాను నాతో వత్తువా? ఇందే యుండెదవా? అని యడిగిన నప్పుడతి యిట్లనియె. ప్రాణేశ్వరా! నేనన్నమాట తప్పుదానను గాను. నాకు మీతోడిదగతి. మీరెక్కడికిఁబోయిన నక్కడికి వత్తు. ఇదుఁడు అందరి కారణంబు వినుండు. నేనెవ్వతె ననుకొంటిరి? అల్లనాఁడు మీరూపములను మోహించి వైరాగి శుశ్రూష నెపంబున మీ వెంటఁబడిన కపిలను. రెడ్డికోడలను. తెలిసినదా? యోర మునిఁగి గంగలోఁబడి నప్పుడు విశ్వనాథుని హృదయంబున నిల్పి మహాత్మా! నాకేకోరికయును లేదు. ఏ జన్మమందైన నెప్పటికైన నా జగన్మోహనునే నాకు భర్తగాఁ జేయుము. ఇదియే నా కడపటి యభిలాష యని ధ్యానించుచుఁ బ్రాణములు విడిచితిని.

ఆహా! గంగా మహాత్మ్య మేమని వర్ణింతును! మఱికొంతసేపటికి కన్నులం దెరచిచూడ నీదివ్య దేహము ధరించియుంటిని ఇరువురు పురుషులు నన్నొక విమానముపై గూర్చుండఁబెట్టి స్వర్గలోకమునకుఁ దీసికొనిపోయి మహేంద్రుని యెదుర నిలువం బెట్టిరి. ఇది యెవ్వతె? ఏమిపుణ్యము జేసినది? అని యడిగిన వారు దేవా! ఇది యొక రెడ్డికోడలు. పరపురుషుని మోహించి భర్తను విడిచి వానివెంటఁబడి కాశీపురంబున కరుగుచు రేవు దాటునప్పుడు గంగలోఁ బడి విశ్వేశ్వరుని ధ్యానించుచుఁ బ్రాణము విడిచినది. తత్సుకృతంబున దీని కప్సరోజన్మము వచ్చినది. ఈమె నేలోకమందుండ మందురో సెలవిమ్మని యడిగిన నా మహేంద్రుఁ డించుక యాలోచించి స్మృతి నభినయించుచు నౌను జ్ఞాపకమువచ్చినది. తేజోలోకమందున్న తీర్థశల్కకుఁ గొన్ని నెలలు సెలవిచ్చితిమి అది వచ్చు దనుక దీని కయ్యధికార మిచ్చితిమి. కాశీనగరోపకంఠమున గంగాగర్భంబున విశ్వనాథుని ధ్యానించుచు మృతినొందుట యనేక జనన సుకృత పరి

పాకంబుసంగాకి లభించునా? అది యెట్టి కోపరైన నేమి? భర్తను విడిచిననేమి? యుత్కృష్టపుణ్యము జేసినది. తీసికొనిపోయి తేజోలోకాధికారిణిం గావింపుడని యాజ్ఞాపించుటయు నప్పుడే యాకింకరు లావిమానము మీఁద నీలోకమునకుఁ దీసికొని వచ్చి విడిచిపోయిరి.

అమ్మరునాఁడే మీ రరుదెంచిరి. దేవకాంతా శిరోమణినని నన్నుఁ బలంచుచు నాయందెక్కుడు ననురాగము జూపుచున్న మీకు నా వెనుకటి వృత్తాంతముఁ జెప్పితి నేని యిప్పటి గౌరవ ముండకపోవచ్చునని యాలోచించితిని కాను మిమ్మప్పుడే గురుతు పట్టితిని. విశ్వనాథుఁడే నాహామిత మీదేర్చెనని సంతసించితిని. మీరిక్కడి కెట్లు వచ్చితిరి? నావలెనే మృతినొంది నా యభీష్టము తీర్చుటకై యిట్టి రూపముతో వచ్చితిరని తలంచుచున్నాను. మీకెట్లు గెలింగింపుఁడని యడిగిన నేనాశ్చర్య సాగరంబున మునుంగుచుఁ గాశీనగర ప్రభావంబింత యొప్పునీయని యగ్గించుచు నుంచుబోఁడీ! నేనెవ్వనిఁ జూడ నిల్లు విడిచి బయలుదేరితినో యా మహానుభావుఁడు గంగలో నా చేతికిఁ దగిలి నా యభీష్టమును దీర్చెను. తద్దత్త మహౌషధి ప్రభావంబున నిందుఁ జేరితిని. నీవలననే నాకీభోగము లభించినది. ఈరహస్య మింద్రునికిఁ దెలిసిన నన్ను శిక్షించుఁ గావున నేనింటికిఁ బోయెద. నీవుకూడ వత్తువా? స్వర్గభోగములందుచు నుండేయుండెదవా? అని యడిగిన నాప్రియురాలు చాలు, చాలు. మిమ్ము విడిచిన నాకీ భోగములతోఁ బనిలేదు. మీతో వత్తునని యుత్తరమిచ్చినది.

అప్పుడు నేనా పూవుఁబోఁడిం గౌఁగలించుకొని యా వసవుపాచములకు నాచెనొసి యింటికిం బోఁదలచియు నంతలోఁ గానిమ్ము మఱియొక చోటికిఁ బోవుట కాధారమున్నదిగదా! ఇంకొక నక్షత్ర లోకవిశేషము జూచి యందుండి యింటికిం బోయెదంగాక. ఊరక మోక్షధీరసము నిష్ప్రయోజనకారిగాఁ జేయనేల యని యాలోచించి యక్కడికిఁ బదమటిదెస దూరముగానున్న మఱియొక చిన్న చుక్కంగురిజూచి యందుఁ బోవలయునని తలంచి కన్నుల మూసికొని తెరచునంతలోఁ దద్భువనసీమాంతము జేరితిమి. అని యెఱింగించి మణిసిద్ధుం దవ్వలికథ పైమజిలీయం దిట్లు చెప్పఁ దొడంగెను.

194 వ మజిలీ

తపోలోకము కథ

ఇంచుమించుగా నదియుఁ దేజోలోకమును బోలియే యున్నది. అందుఁ గల యుద్యానవాటిలో విహరింపుచున్న మమ్ముఁ జూచి నీహారపక్షుఁడు వడివడి వచ్చి మీరెవ్వరు? ఇందేల వచ్చితిరి? మీరెందలి వారలని యడిగిన నేనిట్లంటి. మేము మానవులము. మాచేసిన పుణ్యవిశేషమున లోకములన్నియు జూడ జయాస్తు విరము లందితిమి. ఇదివరకుఁ జాలపుణ్యలోకములు తిరిగివచ్చి

తిమి. ఇది యేలోకము ? ఇందలి పుణ్యపురుషులు వచ్చి యెన్నిదినములైనది ? ఏ సుకృతముఁజేసిన నీలోకవాససౌఖ్యము లభించును ? ఇందధికారి యెవ్వఁడు ? ఇందుఁ బరిచారకులుగా గంధర్వు లెందఱు ? కిన్నరు లెందఱు ? కింపురుషు లెందరు? విద్యాధరు లెందఱు ? విహారసౌధము లెన్నియున్నవి ? ప్రధానదండనాథుని పేరేమి ? అని యాగట్టంతయు నెఱింగినవానివలె నడిగిన వాఁడు తల యూచుచు బాబూ ! నీ వన్నియు నెఱింగినవాఁడ వాదువు. వినుమిది తపోలోకము. ఇందుఁ దపస్సల్క యనుచున్నది పుణ్యపురుషునకు మహిషీపదం బధిష్ఠించి యున్నది. మొన్ననే యొక యోగి కాశీపురోపకంఠంబున గంగలోఁబడి మృతినొంది దివ్యదేహము ధరించి ఈ లోకాధిపత్యము వహించి తపస్సల్కతో భోగము లనుభవించుచున్నాఁడు. అని చెప్పిన విని నేను మఱియు విస్మయము జెందుచు ఆహా ! నాభాగ్యము వింతలపై వింతలు గనంబడుచున్నవి ప్రేయసీ ! వింటివా ? మనసిద్ధపతుఁడే యిందు వచ్చియున్నవాఁడట. ఎంతచిత్రము ! అని యాశ్చర్యమందుచు వానితో నిట్లంటిని.

ఓయీ ! నీవు నాకొక యుపకారము సేయవలయును ఇందున్న పుణ్యపురుషుఁడు నాకు గురువు. తత్పాదసేవలననే నేనిట్టిసుకృతము సంపాదించుకొంటిని. నారాక, ఆయనకుఁ జెప్పితివేని యొక్కమాటాగి పోయెదంగాక. ఈపాటి యుపకారము చేయుమని ప్రార్థించిన నాతడు గడియ నిలువుఁడు. అతఁడే యీ పుష్పవనమునకు భార్యతో రాఁగలఁడు. అప్పుడు మాట్లాడుకొనియెదరుగాక అని సమాధానముఁ జెప్పుచుండఁగనే భేరీనినాదము వినంబడినది.

అదిగో మా ప్రభువు వచ్చుచున్నాఁడు. భేరీధ్వని మ్రోగుచున్నది. అంచు నిలువుఁడు. మాటాడి పోవుదురుగాక యని పలికి వాఁడు వారికిఁ గొంతదూర మెదురుగాఁ బోయెను. ఆ పుణ్యాత్ముఁడు తపస్సల్క చేయి పట్టుకొని సముచిత పరివారముతో మేమున్న పుష్పవనమునకు వచ్చె[illegible] అతండు రెండవ మహేంద్రుఁడువలె దివ్యాంబరాభరణాలంకృతుండై యొప్పుచుండెను. నేనట్టి గురుతు పట్టుదును. నీవా రక్షకు దగనికిఁ బాగుగతులు గానుకగాఁ దీసికొనిపోయి యిచ్చి స్వామీ ! మీ శిష్యుఁడట. జగన్మోహనుఁ డనువాఁడు భార్యతోవచ్చి మీదర్శనము నిమిత్తమందు వేచి యున్నాఁడు. తీసికొని రానా ? అని చెప్పినంత ముప్పిరిగొను సంతోషముతో నతండు ఏఁడీ ! యెందున్నవాఁడు ? వేగము చూపుము. అని పలుకుచు వానివెంట నాకడకు వచ్చెను. నన్ను గురుతు పట్టెను.

ఓహోహో ! ప్రాణబంధూ ! జగన్మోహనా ! నీ విక్కడికెట్లు వచ్చితివి ? మనుష్యరూపముతోనే యుంటివే ! గంగలోఁబడి యేమైతివని యడిగిన నే నిట్లంటి. మహాత్మా ! మీ యుపదేశబల మెట్టిదో చూచితిరా. నేను గంగలోఁబడి మునిఁగి మీరు చెప్పిన సిద్ధునున్న గాటిలోనికి కొట్టుకొనిపోయితిని అతని పాదములు నా చేతిఁ దగిలినవి. అతఁడే సన్నద్ధున కారమైచి నా యభీష్టము తెలిసికొని మంత్రలేప నౌషధ

విచ్చి పొమ్మనెను. తత్ప్రభావమునం జేసి లోకమునఁ జేరితిని, అందే తీర్థశల్కం బత్నిగాఁ బడసితిని. మన కపిలయే తీర్థశల్కగా నాకన్న ముందుగా వచ్చి యా లోకమునఁ బ్రవేశించినది. దీనిం గూడి మూఁడు దినము లింద్రభోగము లనుభవించితిని. మీవలె గంగలో మృతినొందినను బాగుండెడిది. ఇప్పు డింద్రునికి నాపై కోపము రాక మానదు. పారిపోవుచు దైవికముగా నీ లోకమునకు వచ్చి సీమా రక్షకునివలన మీ వృత్తాంతము విని యిందు నిలువంబడితినని జరిగిన వృత్తాంత మంతయు నెఱిం గించి యిప్పు డింద్రునిబారి యెట్లు తప్పించుకొందునో యెఱిఁగింపుమని యడిగిన నతండు నాకిట్లనియె.

మోహనా! నీకు దైవసాహాయ్యము గలిగియున్నది. ఇంద్రుఁడేమియు నిన్నుఁ జేయలేడు. మేము పూర్వదేహము విడిచి స్వర్గమునకు వచ్చితిమి. నీవు దేహముతోనే వచ్చితివి మాకంటె నీవే ధన్యుఁడవు. నీ వాశించిన కార్యమెట్లయిన దీరినదిగదా! నక్షత్రలోకము లనునవియేమియో తెలిసినదిగదా? సంకల్ప సిద్ధుఁడవు. నీ కేమియు భయములేదు. మఱియొక యుపాయము నెఱింగింతు వినుము. దేవతలకు రాక్షసులకు సహజవైరము. అయినను నిరృతి తపముఁ జేసి దిక్పతిత్వము బొందెను. దానంజేసి యింద్రునకుఁ గ్రిందివాఁడైనను దనలోకము స్వతంత్రముగాఁ బాలించుకొనుచున్నాడు. అందు దేవేంద్రుని యధికారములేదు. అందున్న రాక్షసు లందఱు దేవతలవంటి వారఁట. సత్యాహింసావ్రతస్థులై యధ్యయన సంపన్నులై యున్నవారఁట. నిరృతియు బలి, ప్రహ్లాద విభీషణాదులఁ బోలినవాఁడు. దయాశాలి. మీరా లోకమునకుఁ బోయిన నింద్రుని శాసనమునకు వశము గానేరరు. కొన్ని దినము లందు వసించి యీ యపరాధము మాసినపిమ్మట నా నిరృతి నాశ్రయించి యింటికిం బోవుదురుగాక. ఇదియే నాకుఁ దోఁచిన యుపాయమని చెప్పినవిని నేను సంతసించుచు నమ్మహర్షికి మ్రొక్కి యనుజ్ఞ పుచ్చుకొని యం మిగిలిన పసరు పాదములకు రాచి కొని యా చక్కెరబొమ్మ నక్కునఁ జేర్చి కట్టి కన్నులు మూసికొని జయ విశ్వనాథా! యని ధ్యానించుచు నిరృతిలోకమునకు బోవలయునని తలంచితిని. అంతలోఁ దల్లోక సీమాంతరమును జేరి నిలువంబడితిని.

నిరృతిలోకము కథ

వయస్యా! వినుము. నిరృతిలోకము స్వర్గలోకముకంటెఁ జిన్నదియే కాని యితర పుణ్యలోకములకంటెఁ జాల పెద్దది. మనోహరములైన క్రీడాశైలములు పుష్ప వనములు, ఆరామములు మెప్పు గలిగియున్నవఁట. భోగము స్వర్గముతో సమాన [illegible] యున్నవఁట. అందున్న పొలిమేర కావలి వాఁడెంత కరుణించి మీ [illegible] గల [illegible]గాఁ జేసి [illegible] లోక వృత్తాంత మంతయు నిట్లు చెప్పెను.

అయ్యా ! ఇది నిర్‌ృతిలోకము. నాకముకన్నఁ జిన్నదైనను ప్రభావమునకు శోభకును దానికిఁ దీసిపోవదు. ఇది స్వతంత్ర రాజ్యము. సామాన్యముగా నింద్రునిశాసన మిందు సాగదు. ఇందుఁగల రాక్షసులు నీతిమంతులు. రాక్షసకృత్యములు గలవారు కారు. దేవతలకు సహజవిరోధులగుట వీరియందే దేనిలోపము గనంబడినప్పుడు మహేంద్రుఁడు వారి శిక్షింపుమని నిర్‌ృతికిఁ దెలియజేయునుగాని తాను శిక్షింపఁజాలఁడు. ఈ లోకమునకు రాజధాని పుణ్యవతి. అందే నిర్‌ృతి మహారాజు వసించియున్నవాఁడు. మీరు పోయి చూడవచ్చు. నతండు ధర్మాత్ముండని యాలోక వృత్తాంత మంతయుఁ జెప్పెను.

నేను— అయ్యా! ఇక్కడికిఁ బుణ్యవతి యెంతదూరములో నున్నది ?

వాఁడు— పదియామడల నవ్వులో నున్నది.

నేను— దారిలో నేమైన గ్రామములు గలవా ?

వాఁడు— పెద్దరక్కసుల పల్లెలు గలిగియున్నవి. మార్గము నిష్కంటకము. ఇరుప్రక్కల గుసుమఫలవిశేషప్రశోభితమ్మైన వృక్షములవరుసలు నాటఁబడి యున్నవి.

నేను— రక్కసులు మమ్ము బాధింపరుగదా ?

వాఁడు— ఇందలి దానవులు మానుషులవంటివారు. మీ రెవ్వరిని బాధింపరు. అతిథుల నాదరించి సత్కరింతురు. మఱియొక్క విశేషమున్నదిఁ పాతాళలోకములో నున్న రక్కసులకు వీరికిని బంధుత్వము గలిగియున్నది. ఎప్పుడైన నందలివా రిందు దేవేంద్రునికిని నిర్‌ృతికిని తెలియకుండ వచ్చుచుందురు. వాండ్రయొద్ద రాక్షసకృత్యములు గలిగియున్నవి. కాని యీ లోకవాసులయందులేవు. అని యెఱింగించిన సంతసించుచు నే నాతనియనుజ్ఞ పుచ్చుకొని పుణ్యవతీ నగరంబునకుఁ బోవువాడనై బయలుదేరి భార్య నన్ననుసరించి రా నొకదారింబడి నడువసాగితిని. ఒక పెద్దమార్గము వరమరగాఁ బోయినది. స్ఫటికశిలాఘటితమై ప్రతిబింబము గనబడుచుండెను. యాతుధాను లామార్గమునందు గుఱ్ఱములెక్కియు వాహనములెక్కియు యంత్రశకటములెక్కియు విమానము లెక్కియు వచ్చువారును బోవువారును మమ్ముఁజూచి పల్కరించుచుండఁ దగిన సమాధానముఁ జెప్పుచుంటిమి. మేము మెల్లగా నాదారిం బోవుచుంటిమి. కొంతసేపటికి నతిక్రమలాంగి నడువలేక మేన స్వేదబిందుసందోహము ప్రబలింప నడుగులు తడబడ నడుచుచున్న నా ప్రియురాలిం జూచి [illegible] కొంతదూరము దీసికొని పోయితిని.

ఒకచోట [illegible] బడి యుండి [illegible] యుండి [illegible] బలికిన [illegible] నే [illegible] ప్రేయసీ! [illegible] ఎంతకన్నఁ [illegible] నూచ్చుడు పరిచారిక [illegible] జాడిగముల [illegible] హాయిగా సుఖించుచుదానవు. ఈ ప్రయాసము లెట్లుపడగలవు? నే నేమి జేయుదును.

వాహన మేదియుం దొరకదు. పుణ్యవతీ నగరము పదియోజనముల దూరమున్నదట. ఒక క్రోశము దూరము నడిచితివో లేదో కాళ్ళీడిగలఁ బడవైచుచున్నదానవు. పాపము నాకతంబున నీకీ యిడుములు వచ్చినవని యోదార్చిన నవ్వి దుమోప్పి సరి, సరి నా నిమిత్తమై మీరు విచారింపవలదు. మీ ఖేదమునకు విచారించుచున్న దానని పలుకుచు బలము దెచ్చుకొని మఱి పదియడుగులు నడచినది.

మాటలు ధైర్యముగాఁ జెప్పినది కాని యట్లు నడువలేకపోయినది. అప్పు డొక చెట్టుక్రింద గూర్చుండి నేను దానియడుగులొత్తబోయితిని. గాని పుట్టనిచ్చినది కాదు. అంతలో నొకగృహస్థుని బండి యా మార్గమున బోవుచుండెను. దానిలో నిరువురు స్త్రీలు మాత్రము కూర్చుండిరి. ముందొక పురుషుండు బండినడుపుచుండెను. నేను దాని కడ్డముగా నిలువంబడి అయ్యా ! మేము పుణ్యవతీ నగరంబునకుఁ బోవు చుంటిమి. ఇది నా భార్య. నడువలేక మిక్కిలి యలయికఁ జెందియున్నది. ఈ బండి యెక్కించుకొనియెదరా ? మీకు మంచి సుకృతము రాగలదు. ఈ రాత్రి మీయూరిలో నుండి మఱునాఁడు పోయెదమని యడిగిన నందున్న రాక్షసుఁడు అయ్యో ! ఈ మాత్రము పనికే యీ స్తోత్రము ! రండు రండు. మీ యిరువురు గూర్చుండుఁడు అని పలికి నన్నుఁ దనప్రక్కను నా భార్య స్త్రీలప్రక్కను గూర్చుండ బెట్టుకొని యా శకటమును బటురయంబున నడిపించి యోజనద్వయ దూరములోనున్న తమ పల్లెకుఁ దీసికొనిపోయి తమ యింటియొద్ద దింపెను.

రాక్షస స్త్రీలు బండిదిగి నా భార్యను దింపి లోపలికి దమతోఁ దీసికొని పోయిరి. నేనా చోదకునితోఁ బోయి యరుగుమీదఁ గూర్చుంటిని. అప్పటికి గొంచెము చీకటి పడినది. ఆ లోకమందు భూలోకమువలె రాత్రింబగళ్ళు గలవు. సూర్యుఁడు క్రిందిభాగముగా గనంబడును. అందున్న రాక్షసస్త్రీలు చక్కనివారనియే చెప్పదగినది కాని పురుషులేమియుఁ జక్కనివారు కారు.

మేము చేరిన రెండుగడియలకు వారింటికిఁ బాతాళలోకమునుండి నలువురు బంధువులు రహస్యముగా వచ్చిరి. ఆ యింటి యజమానుఁడు వారిని సత్కరించెను. ఇంటి యజమానుడు సద్బ్రాహ్మణోత్తముఁడు. వేదవేదాంగములు చదివిన విద్వాంసుఁడు. ఆ యింటికి వచ్చిన బంధువులు శ్రోత్రియులవలె నుండిరి కాని రాక్షసత్వము గూఢ మొగంబున సూచించుచున్నది. మా కందఱకు నేకపంక్తినే భోజనముపెట్టిరి. చుట్టాలు మాంసభుక్కులైనను యజమాను డట్టివాఁడు కాకపోవుటచే నన్నమే తినిరి.

భుజింపునప్పుడు నన్నుఁజూచి క్రొత్తచక్కనులు మీరెవ్వరు? ఎందుండి వచ్చి తిరి? ఎందుఁ బోవుచున్నారు ? అని యడుగఁగా గొంతసేపు నే నేమియు మాటాడితిని గాను. పదింపదిగ నా మాటలే యడుగుచుండ నే నిట్లంటి. నేను తపంబు జేసి భర్గుతోసగున యుర్వ్యాలోకంబులెల్ల దిరుగునట్లు వరంబుఁ బొంది స్వేచ్ఛావిహారంబుల భర్గుతోసగున నన్నిలోకంబులు చూచితిని తెలియక నేఁడీలోకము వచ్చితిని. వరశక్తి

తగినది కాఁబోలు మేము వచ్చిన దేవయాన మంతర్థానమైపోయినది. పాదచారులమై వచ్చుచుండ నీ పుణ్యాత్ముఁడు మార్గమధ్యమున బండి యెక్కించి యిందు దీసికొని వచ్చెను. నిర్‌ఋతి మహారాజుగారి జూచుటకుఁ బుణ్యవతీ నగరంబునకుం బోవుచున్న వారమని యెఱింగించితిని.

నా మాటలు విని వారేదియో గుజగుజలాడికొనిరి. భోజనానంతరమునఁ జావడిలో గూర్చుండి తాంబూలములు వైచికొనుచున్న తరుణంబున యజమానుఁడు నాతో నయ్యా! పుణ్యవతీ నగరంబునఁ బదిదినములలో గొప్పసభ జరుగనైయున్నది. రాక్షస రాజపుత్రికకు స్వయంవర మహోత్సవము జరుగఁగలదు. ఇఁక నాలుగు దినములు చనినపిమ్మట నీ యూరువారు పెక్కండ్రందుఁ బోవుదురు. అంతదనుక మీరిం దుండుఁడు. అప్పుడు పోవచ్చునని చెప్పుటయు నే నట్లే యంగీకరించితిని. మమ్ముఁ జాల గౌరవము చేసిరి. పాతాళమునుండి వచ్చిన రక్కసులు నా భార్యపైఁ గన్నువైచి యా యింటి... నన్ను చెప్పించిరని నేను గ్రహింపలేకపోయితిని. స్వర్గాది పుణ్యలోకములందు... గాని రాక్షసలోకమందు భూలోకమందు వలెనే భోజనాదికములు... నాలుగు దినములు శిష్టకృత్యముగా భుజించితిమి.

ఆ పిమ్మట... పుణ్యవతీనగరంబునకుం బోవుచున్నారము. మాతో రండి అని మమ్ముఁ బయనము సేసిరి. ... బండియెక్కియే వారివెంట బయలుదేరితిమి. నడుమ నడుమ ... యందు నివసించుటకుఁ దమ బంధువుల యిండ్లకే తీసికొనిపోవువారు. ఇంక నొకపూటప్రయాణమునకుఁ బుణ్యవతీ నగరముఁ జేరుదుమనఁగా నా రాత్రి నేను నిద్రించుచుండ నా భార్య నెత్తికొని నా రెక్కడికో పారిపోయిరి. తెల్లవారి లేచి చూచుకొంటిని. ప్రక్కలో లేదు. నలుదిక్కులు పరికించితిని. ఎవ్వరు గనంబడలేదు. కర్దమా! కర్దమా! అని ... జీరితిని. ప్రతివాక్యము లేదు.

వీరేమైరని మేము పండుకొని యున్న గృహయజమాను నడుగఁగా వాని కేమియుఁ దెలియదు. వారెవ్వరో మేమెఱుంగమని సమాధానముఁ జెప్పెను. అప్పుడు నేను వారు గుజగుజలాడిన విషయము లన్నియు జ్ఞాపకము జేసికొని యా దుర్మార్గులే మోసముఁ జేసి యెత్తికొని పోయిరని నిశ్చయించి పశ్చాత్తాపముఁ జెందుచు నాహా! విశ్వనాథునకు నాయందు దనుగ్రహము తప్పినట్లున్నది. నా ప్రాణబంధువు రాలితో వియోగము గలుగఁజేసెనే! అయ్యో స్వర్గసుఖముల లెక్కింపక నా వెంటఁబడి యిడుమలు గుడుచుచున్న నా ప్రియురాలి వియోగము నే నెట్లు సహింతును? ఎందుఁ బోతును! ఏమి చేయుదును? ఎవ్వరితోఁ జెప్పికొందునని దుఃఖింపుచుండ నా యింటి యజమానుఁడు మొందుల కేడ్చెదవు? నీవు పోయి నిర్‌ఋతిమహారాజుగారితోఁ జెప్పుకొనుము. వారు పాతాళవాసులగు రక్కసులు కావచ్చును. ఇందలి వా రట్లుచేయరని

బోధించిన విని కొంచెము ధైర్యము దెచ్చుకొని యెట్టకేలకటఁ గదలి మధ్యాహ్న మునకు బుణ్యవతీనగరంబునకుం బోయితిని.

అన్నగరంబు వీధులు సౌధంబులు ప్రాసాదంబులు గృహములు వేదికలు అంగళ్ళు అలంకారములు చూచినంత నా హృదయము విస్మయ సముద్రములో మునింగిపోయినది. తేజోలోకము దానికదపటి పీఠికింబోల నేరదు. అప్పుడి సౌభాగ్యంబు పరికింపుచుండఁ గొంటొక సేపు ప్రియావియోగసంతాపము మరచిపోయితిని.

సీ. అఖిలసామ్రాజ్యంబు హరిసమర్పణఁ జేసి
పాతాళమునఁ ద్రొక్కబడియె బలియు
హరిభక్తి నధికవిఖ్యాతిఁ జెందియుసు బ్ర
హ్లాదుండు తుదకు సన్యాసియయ్యె
శ్రీరామచంద్రు న్నాశ్రితుఁడై విభీషణుఁ
డేకమూల లంకలో నొదిగి యుండె
రావణాదులు లోక పాపలీపలఁ జేసి
బద్ధదంబుల భంగి పొంగి యడఁగి

గీ. రహహ ! దృఢభక్తినైన శౌర్యమునసైన
శాశ్వతైశ్వర్య యుత దిగీశ్వరత నిర్బతి
గతి భంజింపఁగ గరిగిరే యితర దనుజు
లెట్టి తప మాచరించెనో యీ సురారి.

అని తత్పట్టణ సౌభాగ్యంబు సూచి నిర్బతితపః ప్రభావం బగ్గింపుకు నొక రాజమార్గంబునంబడి పోవుచుండ పొకగేసు పెనుకటి దివసమునఁ బసుండి నాఁడు బ్రాహ్మణుని కొఱ కెదురుచూచుచు వీధి నిలవఁబడి యవ్వలఁ బోవుచున్న నన్నుఁ జూచి నీవు ద్విజుండవై తివేని బ్రాహ్మణార్థ మరుదెంతువే? అని యడుగుటయు నేను ద్విజుండ నట్లేవత్తునని పలికి వాని వెంట లోపలికిఁ బోయితిని. లోకములన నవియే లోకములు. భవనములన నవియే భవనములు. సీ ! భూలోకము నాక లోకమే ! మనయైశ్వర్యము లొక యైశ్వర్యములే ? నాసపడుఁడు వోలె వింతగా నా యింటలోఁ జూచుచుంటి వంటయెనదని యిల్లాలు చెప్పినంత నన్ను జలయంత్రముల స్నానమాడఁ జేసి నూత్నపీతాంబరముఁ గట్టనిచ్చి కనకరత్నఘటిత కనకేయూర హార పంచలాది విభూషణముల నలంకృతుం జేసి చందనాగరు కస్తూరీచర్చలఁ గావించి మృష్టాన్నసంతుష్టుం గావించి సుఖాసనోపవిష్టుండనై తాంబూలంబు వైచుకొనుచున్న సమయంబున్న నయ్యజమానుఁడు నన్నుఁ గుశల ప్రశ్నఁ జేసి నీ వెవ్వఁడ వెందుఁ బోవుచున్న వాఁడ విందేమిటికి వచ్చితివని యడిగిన నే నిట్లంటిని.

మహాత్మా ! నీ యాదరణము వల్లనే నింతకు ముందుఁ బొందిన దుఃఖము మఱచిపోయితిని. తపంబునఁ బరమేశ్వరు మెప్పించి భార్యయు నేను స్వేచ్ఛా విహా

రంబులఁ బుణ్యలోకంబు లెల్ల దిరిగి యీ లోకము వచ్చినంతఁ దత్సామర్థ్యము సడలిన నడుచుచు నీ నగరంబునకు వచ్చుచుండ దారిలో నలుగురు రక్కసులు నాతోఁ గలసి మొన్నను నా భార్య నెత్తికొనిపోయిరి. ఆ పరిభవము నిర్బతి మహారాజున కెఱింగింప వచ్చితినని నా యుదంతము కొంతమఱుఁగు పెట్ట యప్పటికిఁ దగినరీతి నెఱింగించితిని.

అతండు జాలిపడుచు నయ్యా! నిర్బతి నేఁటియుదయముననే యింద్రుండు వార్తనంప స్వర్గమునకుఁ బోయి వచ్చెను. మూఁడు గంటల కొక సభ జేయునఁట. అప్పు డందరిని రమ్మని పత్రికల నంపినాఁడు, ఎల్లుండి పుత్రికాస్వయంవర మహోత్సవము మఱి మూఁడు దినము లరిగినంగాని యాతఁడు నీతో మాటాడుట కవసర మీయఁడు. అంతదనుక నీవు భద్రముగా మాయింటనుండుము. తరువాతఁ జూతువు గాక యని యాదరించి పలికిన విని నే నహహా! రాక్షసులనవేమో యనుకొంటిని. ఇట్టి యుత్తములు మహర్షులలో నైతముండుట దుర్ఘటము. మీరు సేసిన యుపకార మెన్నటికి మరువనని స్తుతియించుచు మహాత్మా! రాజపుత్రిక కెన్ని యేండ్లున్నవి? ఆ స్వయంవరమున కింద్రుండు దిక్పాలురు సురలు వత్తురా? అని యడిగిన నతం డిట్లనియె.

అందఱకు నాహ్వానపత్రికలు పంపిరి. ఎవ్వరో వత్తురు నిశ్చయము. తెలియదు. ఈ చిన్నది సద్యోగర్భమునం జనియించి వృద్ధి బొందినది. ఏండ్లు లేకున్ననుఁ బదియారేండ్ల ప్రాయము దానివలె నుండును. మా ప్రభువున కిదివఱ కింత చక్కని పుత్రిక పుట్టియుండలేదు, విద్యావతియని పేరు పెట్టెను. ఆమె విద్యలతోనే పుట్టినదఁట. ఎవ్వని భాగ్యము పండినదియో తెలియదు. అని యతం డెఱింగించెను.

మఱియు మూఁడుగంటలకుఁ దానాసభకుఁ బోవుచు నన్ను రమ్మని తన బండిపైఁ నెక్కించుకొని యా యోలగమునకుఁ దీసికొనిపోయెను. ఆ సభ బ్రహ్మ సభవలె మిక్కిలి శోభిల్లినది. బ్రహ్మ తేజముతో నొప్పు రాక్షసులెల్ల నా సభ నలంకరించిరి. ఆహా! ఆ సభామధ్యంబున నమున్నతరత్న సింహాసనమున వసించి యున్న నిర్బతిమహారాజు నారుఁ గన్నులపండువుఁ గావించెను. అతని ముఖంబున కాంతమైన తేజంబు కళల నీనుచుండెను. విశాలములగు నేత్రకోణములనుండి వెల్వడిన చూపులు త్రిభువన ప్రభుత్వ లాంఛనమును సూచించుచున్నవి. సభ నిండినపిమ్మట నతండు లేచి యెల్లరు విన మేఘగంభీర స్వరంబున నిట్లుపన్యసించెను.

సభ్యులారా! అఖండలుం డకాండముగ నన్ను రప్పించిన కారణ మెఱింగించెద నాలింపుఁడు. మహేంద్రుఁడు మూడులోకంబుల కధికారి. దిక్పతులకెల్ల ముఖ్యుఁడు. పుణ్యలోకములఁ బాలించు ప్రభువు. ధారుణీతలంబునఁ బుణ్యములఁ గాంచిన సుకృతాత్ముల మరణావసరమందు విమానములతోఁగూడ దేవదూతల నంపి వారి నాయా పుణ్యలోకముల వసింపఁజేయ నధికార మాసురపతియందే యున్నది.

రాక్షసులకు దేవతలకు సహజవిరోధమైనను మనలోకమునందున్న దానవుల యందుఁ గల సాత్త్వికత్వము ననుసరించి మనకును వారికిని మైత్రియే యొప్పియున్నది. పాతాళతలవాసులగు నసురులు దుష్క్రియాచరణ దక్షులని మన మొప్పికొనక తప్పదు. అట్టి వారితో మన లోకమందున్న దనుజులకు సంబంధ బాంధవ్యంబులు గలిగియున్నవని వారికి దెలియకపోదు. దేశాంతరలఁ గామరూపులగు దానవులు చొరఁబట్టుట యనాది సిద్ధమైన పనియేకదా ? వినుండు.

తొల్లి లోకమునకు నడుమఁ గామరూపుఁడగు దైత్యుఁ డొకఁ డరుదెంచి పుణ్యపురుషుండనని చెప్పి మూఁడుదినంబు లందుఁ దీర్థపల్కాతోఁగూడ దివ్యభోగంబు లనుభవించి ప్రధానదండనాథుఁడగు మాణిభద్రుని ధిక్కరించి యతం డెఱుంగకుండఁ దీర్థపల్కా నెత్తుకొని పోయెనఁట. మఱునాఁడు నిజమైన పుణ్యపురుషం దెచ్చి యందు ప్రవేశపెట్టిరి. తీర్థపల్కా లేదు. మాణిభద్రు డావార్త వ్యక్తారి కెఱింగించుటయు నతండిది దైత్య కృత్యముగా భావించి నాకు వర్తమానము బంపి రప్పించుకొని నాతో నావృత్తాంత మంతయుం జెప్పి తప్పక రసాతలవాసులు నీలోకమునఁగల దానవుల కాపులైయున్నట్లు మాకుఁ దెలియవచ్చినది. మీలోకమందట్టి వా రెందున్నారో తెలిసికొని శిక్షించి యాతీర్థపల్కా నాలోకమునకుఁ బంపివేయుము. దానికి బదులుగా మఱి యొక యచ్చర నచ్చటి కనిపితిమన పలికిన విని విస్మితోత్తమాంగుడనై నే నిట్లంటి.

మహేంద్రా ! నేను నాపరిజనులు మీయాజ్ఞ కెప్పుడు బద్ధులమై యున్నాము. నాలోకమందున్న వారు మహాశ్రోత్రియులవలె దయాసత్య శౌచాదులు గలిగి వర్తింపుచున్నారు మాలోకములో నున్న వా రట్టిపని చేయుదురని నే నమ్మఁజాలను. రసాతలవాసులు చేసినం జేయవచ్చును. వారినిగురించి విమర్శించి దేవరకుఁ దెలియఁజేసెదనని చెప్పి యనుజ్ఞ పుచ్చుకొని వచ్చినాఁడ నొక మూలమునుండి దేవేంద్రునితోపాటు తృప్తి ననుభవించుకొనుచు మర్యాదగ గాలక్షేపముఁ జేయుచున్నాను. వారికి వ్యతిరేకము జేసితినేని నా యుద్యోగము గడియలో మడియఁ గలదు, అసురాంతకుండు పూరాంతకుండు. వారికిఁ బ్రాపుగా నున్నారు. మీరు మాటఁ దక్కించి మా యధికారము నిలిపితిరా నిలుపుఁడు, లేకున్న విడుదల యిచ్చి నాదారి నేను బోయెదను. రసాతలవాసులిందు వచ్చుచున్నారా ? లేరా ? నిజము చెప్పుడని యడిగిన నందొక రాక్షసుండు లేచి మహాప్రభూ ! వచ్చుచున్నారు. కర్దముఁడను దానవుని యింటికి ముగ్గుర వెంటఁబెట్టుకొని దుర్దముఁడను దానవుడు వచ్చెను. వారే యొక బోటసాలిభార్య నెత్తికొని పోయిరఁట. నెత్తి మొత్తుకొనుచు నా తెరువరి నాతోఁ జెప్పెనని చెప్పుటయు [illegible] నిందు వచ్చెనా ? అని వేరవేయించుటయు వాలేదని సభ్యులుత్తరము [illegible] తీసికొని రావలయునని యాజ్ఞయిచ్చి నిర్ఋతి [illegible]. అప్పుడు నేను లేచి నాభార్య నెత్తుకొనిపోయిన వారిఁ [illegible] విచారించినప్పుడు చెప్పవచ్చునని నాతో నున్న

యతం డుపాయము చెప్పుటచే నూరకొంటిని. నాఁటి కందఱము నింటికిం బోయితిమి.

అని యెఱింగించి తరువాయి కథ యవ్వలి మజిలీ యందిట్లు చెప్పఁదొడంగెను.

196 వ మజిలీ.

విద్యావతి కథ

విద్యావతి స్వయంవరసభ మిక్కిలి విశాలముగా నున్నది. శ్రేణులుగా గురుతులు వైచి పీఠము లమర్చించిరి. పద్మవ్యూహము దారివలె మధ్యపీఠము మొదలు సంభ్రమముగా నామార్గము తిరిగి పీఠములన్నిటినిం దగిలి బైటకు వచ్చును. విద్యావతి వరించునని వచ్చువారందఱు తమతమ పేరులు నధికారము జాతి మొదలగు చరిత్రాంశముల ముందుగనే తెలియఁ జేయవలయునంట. గురుతువైచి వారికి పీఠము లుంచుదురంట. ప్రేక్షకులుగా వచ్చువారి కవి యేమియు నవసరములేదు. మూఁడవ నాఁడు పదిగంటలకు సభ కూడినది

దేవలోకములనుండి యక్షులు గంధర్వులు కిన్నరులు కింపురుషులు విద్యాధరులు లోనగు ప్రముఖులందరు వచ్చి సభ నలంకరించిరి. జయంతుఁడు నలకూబరుఁడు దిక్పతిపుత్రులు కావున వారికి వావులు కుదురమి రాలేదు. తక్కుంగల దిక్పతిపుత్రులును గూడ రాలేదు. వేల్పులు జాతివైరము దలంచి యుపేక్షఁ జేసిరి.

మాయింటి యజమానుని బలవంతమున నేనుఁగూడ దివ్యమాల్యాంగరాగాను లేపనములతో నూత్నరత్నభూషాంబరాదుల ధరించి యాసభకుఁ బోయి ప్రేక్షకులు గూర్చుండుచోట నొకపీఠముపైనిఁ గూర్చుంటి.

అప్పు డాయోలగంబున వసించియున్న దేవయోనివిశేషుల వేషములం జూడఁ గన్నులకు మిరిమిట్లు గొలుపుచుండెను. గంట మ్రోగినది. సభాజన కలకల మడిగినది. సభాంతరాళంబున నున్న తెర లాగఁబడినది. మబ్బు వెల్వడిన మెఱుపు తీగవలె మెరసి యాసరసిజగంధి సభ్యులకు నేత్రపర్వము గావించినది.

సఖీహస్తావలంబనియై యొండొరక సఖురాలు వారివారి యుదంతము లెఱింగింపుచు మెల్లఁగా నడచుచుండఁ దాను నావారివారి సోయగముల వారచూపుల నాలోకించుచు నడువసాగెను.

సీ. [illegible]ల గంధర్వవంశ ప్రదీపకుఁడు వి
[illegible]
[illegible]
[illegible]

మాణిభద్రుఁడు వాఁడె మహిత యశాన్వయ
జాతుండు రాజ రాజ ప్రధాని
సఖియ ! విద్యాధర చక్రవర్తి యతండు
ప్రథిత కిన్నర సార్వభౌముఁ డితఁడు

గీ. రమణీ ! రక్షః కులాంబోధిరాజితండు
సిద్ధవిభువట్టి వాఁడె ప్రసిద్ధయశుఁడు
తరుణి సాధ్యపక్షప్రియ తనయుఁడతఁడు
వారె చూడుము వసువు లంభోరుహాక్షి !

అని తత్సఖీరత్నము వారివారి కులశీలనామంబు లెఱింగింపుచుండ నాలించుచు నవ్వాలికఁ బొమ్మని కనుసన్న చేయుచుఁ గ్రమంబున నెవ్వరిని వరింపక యా సభాచక్రంబున—

సీ. మేలిమిబంగారు మిసిమి మించెడు మేని
నిగ్గులఘాషింపల నిగ్గుపరుపఁ
బట్టుపయ్యెద జిమకట్టుపై మెఱయు ము
త్యాలహారముల చాల్దన్ని యెగయఁ
శీనాంబరంబు కుచ్చెళ్లు మీఁగాళ్లపై
జేరి యందంబుగాఁ జిందులాడ
ప్రేల్మిడితో వ్రేలువెంద్రుకల పీపుపై
మొగులు గ్రమ్మినట్లు సొగసుఁజూప

గీ. సంచితమంజీరములు ఘల్లుమనుచు మ్రోయ
జేతఁ గైదండఁ గైకొని చెలియమొత్తు
ముందు నడువంగఁ దిరిగె నమ్మోహనాంగి
యరసి మువ్వూరు తత్సభాంతరమునందు ;

అంతెవ్వరిని వరింపక క్రమంబున నే నున్నదెసకు వచ్చి యెప్పుడో పరిచయము గలదానివలె నావంక యెగాదిగఁ జూచి చూచి జ్యోత్స్నామంజరులు విసరినట్లు నా మొగముపైఁ జక్కని చూపులు వ్యాపింపఁజేసినది. అప్పుడు నాకు మేనఁ గంపము గలిగినది. లజ్జావిభ్రమముల కాయత్తమగు చిత్తముతోఁ దత్తరమందుచున్న సమయంబున నయ్యంబుజాక్షి మున్నికటంబున రచనగంచి మొగంబున మొలకనవ్వులు మొలయించుచుఁ జెలికేలనున్న పుష్పదామం బందిపుచ్చుకొని నామెడలో వైచినది.

స్వప్నమందైన నారట్టిభాగ్యము పట్టునని తలఁపకొనలేము, అప్పుడు సభ్యు [illegible] ములు [illegible]యించిరి. [illegible] ? [illegible] ? గంధర్వుఁడా ? [illegible] [illegible], ఎవ్వఁడైన నేమి? [illegible] గావించి వచ్చినవా[illegible] [illegible] పేరు [illegible] స్త్రీలకు స్వతంత్ర మిచ్చిన

సిద్ధే జరుగుననువారును. తలయెత్తి మాటయుఁ బలుకకఁ జొచ్చిరి. ఆ పాటలగంధి యేమాటయు వినిపించుకొనక మెఱుపుతీఁగె జలదమం దంతర్ధానమైనట్లు నా మెడలో దండవైచిన యాక్షణమె శిబిక యెక్కి యంతఃపురంబున కరిగినది.

ఆ వెంటనే యావాల్గంటి చెలికత్తియలు మొత్తములుగా వచ్చి నా కనేకోపచారములు గావింపుచు నాకాంతామణి శుద్ధాంతమునకుఁ దీసికొనిపోయిరి. వయస్యా! వారం దాసుందరులు గావించిన విందులు ముచ్చటలు వినోదములు కేళీసౌధంబున నేనా నాళీకవదనతోఁ గలసి మెలసి గావించిన క్రీడావిశేషములు క్రమంబునఁ జెప్పినఁ బది దినములు పట్టును. ఇప్పుడు ప్రొద్దు చాలదు. వేఱొకప్పుడు చెప్పెదంగాక తరువాయి వినుము

ఆ దనుజభర్త తనకూఁతురు నన్ను భర్తగా వరించినపని విని నే నెవ్వఁడనో తెలిసికొను తలంపుతో నాయున్న యునికి కరుదెంచి యర్చితుండై యిట్లనియె. సౌమ్యుఁడ! నిన్నుఁ జూచిన వేల్పువు కానట్లు తెల్లమగుచున్నది. నీవు మనుష్యుఁడవు. ఈ దేవలోకంబున కెట్లు వచ్చితివి? తపఃప్రభావమునా? వరప్రభావమునా? నీ యాకార విశేష మాభిజాత్యము సూచింపుచున్నది. నీవు నా కిప్పు డల్లుఁడవైతివి. కావున వెరవుడిగి నిజము దెలుపుమని యడిగిన నేను నమస్కరింపుచు నిట్లంటిని.

దానవోత్తమా! మీకడఁ గూడ యదార్థముఁ జెప్పక మానుదునా? వినుఁడు. నేను భూలోకచక్రవర్తియగు నింద్రమిత్రుని కుమారుండ. జగన్మోహనుఁడనువాఁడ. నాకుఁ జిన్నతనము నుండియు నక్షత్రములన నెట్లుండునో తెలిసికొన నభిలాష గలిగియుండెను. సిద్ధప్రతుడను సన్యాసిమూలమున నిల్లు వదలి కాశీగంగ దాటుచు నీటిలోఁ బడిపోయి నీటిలో జపము జేయుచున్న యొక సిద్ధుని యనుగ్రహమున నట్టిశక్తి సంపాదించి తేజోలోకముఁ జేరి యందు మూఁడుదినములు తీర్థపల్కతోఁ గ్రీడించి యటం గదలి తపోలోకమునకుఁ దీర్థపల్క వెంటరాఁబోయి యందు దివ్యపురుషుఁడై సుఖించుచున్న సిద్ధప్రతుం గలిసికొని మాయిద్దఱ భూలోకమునకుఁ బోవు నుపాయముఁ దెలియని యుండ్రుఁడనికి వెంబడి నీలోకమునకు వచ్చితిని. దారిలో నలువురు రాక్షసులు మిత్రుల వలె వచ్చి నా భార్య నెత్తికొనిపోయిరి. ఆవార్త మీకెఱింగింప వలయునని వచ్చి మీ కుమార్తచే వరింపఁబడితినని నా వృత్తాంత మంతయుఁ [illegible] జెప్పితిని.

నా యుదంత మంతయు విని యాతండు మనుష్యుఁడై [illegible] నాటకమునకు సూత్రధారుఁడవు నీవా? బాబూ? తపోప్రభావమున [illegible] [illegible] పలుకుచుండఁగనే ద్వారపాలురువచ్చి [illegible] [illegible] నలువురు [illegible] దేవదూతలు వారిం బట్టుకొని [illegible] కొనివచ్చిరి. ద్వార

మున నున్న వారని తెలిసినంత నే ననుగమించి వెంటనా, నిర్ఋతి యతిరయంబున నాకారమునకు జని యందున్న రక్కసులను దేవదూతలం జూచి వీరెక్కడ దొరకిరని యడిగిన నా దేవదూత లిట్లనిరి.

నిర్ఋతి మహారాజా! తీర్థకల్కను రక్కసులే యెత్తుకొని పోయిరని నిశ్చయించి మహేంద్రుడు పుణ్యలోకములకెల్ల గాపుపెట్టించి మీలోకము చుట్టును దిరిగి పరిశీలింపుచుడుడని పెక్కండ్ర దేవభటుల నాజ్ఞాపించి యున్నాఁడు.

మేము కొందఱము పాతాళమునకు బోవు మార్గములో గాచికొనియుంటిమి. వీండ్రీ తెలవ మొఱపెట్టుచుండ సీతను రావణుండువోలె నీదుర్గముండు భుజముపై నెక్కించుకొని వీరు మువ్వురు వెంటనాఁ బాతాళలోకమున కేగుచుండఁ బట్టుకొని రెక్కలు విఱిచికట్టి మీ కడకు దీసికొనివచ్చితిమి. వీండ్రను మీరే శిక్షింతురా? మహేంద్రునొద్దకు దీసికొనిపోదుమా? అని యడిగిన నతం డిట్లనియె,

మీరు చేసిన పనికి జాల సంతోషమైనది. వీరిని నేనే శిక్షించెదను. తీర్థకల్కను వెనుకనుండి పంపించెద. మీరిప్పుడు పొండని చెప్పునప్పటికి నాగుండె నిలఁబడినది. తీర్థకల్కను వారివెంట బంపివేయు నేమోయని తటతట లాడుచుంటిని. ఒండొరుల మొగములుజూచికొని కన్నీరు గార్చుచుంటిమి. దేవదూతలు నిర్ఋతి సెలవు పొంది యఱిగిన తరువాత నతఁడామెను దన కూఁతు నంతఃపురమున కనిపి యా రక్కసుల కెక్కుడు శిక్షవిధించి యేకాంతముగా నన్నుఁజేరి యిట్లనియె.

మోహనా! నా కూఁతురు దేవతల విడిచి మనుష్యుఁడవైన నిన్ను వరించినదని రాక్షసు లాక్షేపించుచున్నారు. అందుల కించుకయు నేను జింతింపను. తీర్థకల్కకు నీకు నెట్టిసంబంధము కలదో యదియు నట్టిదేయని తెలిసికొమ్ము. ఇఁక నీ యొద్ద దాచనేల? నా పుత్రికను నిట్టి వాని వరించితివేల యని గట్టిగాఁ నిర్బంధించి యడుగఁగా జిట్టచివఱ కది యున్నగుట్టు జెప్పినది. వినుము. తాను వెనుకటి జన్మమున భీమసేనుడను పురమితేని కూఁతురు జంద్రికయను దాని ననియు గాశీ నికటంబున గంగా గర్భంబున మృతినొందిన పుణ్యవిశేషంబున నీ వట్టినై పుట్టితిననియు మరణ సమయంబున నా జగన్మోహనుడే పతిగావలయునని కోరికొంటిని. కావున విశ్వనాథుండే వాని నిచ్చుటకంపె. నతనినే వరించితినని సమాధానముఁ జెప్పినది. నీవు జెప్పిన వృత్తాంతమా యుదంతమునకు సరిపడినది. ఇది దైవసంకల్పితమ్ము. దైవఘటనములఁ దప్పింప నింద్రాదులకు శక్యముకాదు. తీర్థకల్కయు విద్యావతియు దొల్లిటిజన్మంబున యోగినులై యీ జన్మంబున నిన్ను బతిగా బడసిరి. ఇది కాశీ నీర్థ సంసేవన గలిగిన ఫలము.

భూలోకంబునఁ గాశీపురంబు సేవించిన వారికి గల్పవృక్షము వలెఁ గామితము నీడేర్చుచుండ మనుష్యులకుఁ గొదవయేమి యున్నది? అట్టి పుణ్యస్థలంబు భూమధ్యంబున గలిగియుండ మానవులు యమలోకంబునకేల బోవలయునో

తెలియకున్నది. ఒక్కసారియైనఁ గంగలో మునింగి విశ్వేశ్వరు నర్చింపరాదా ! కానిమ్ము. అది పూర్వపుణ్య విశేషంబునంబట్టి యుండును అని మఱియు నిట్లనియె.

రాజపుత్రా! నీ యిరువుర భార్యలను వెంట బెట్టుకొని భూలోకంబునకుం బోయెదవా! ఇందే యుండెదవా? నీ యభిప్రాయమేమని యడిగిన నేనత్యంత సంతోషము జెందుచు వందనపూర్వకముగా నిట్లంటి.

మహాత్మా! దేవలోకము లెట్టివైనను పుట్టిన దేశమందభిమాన ముండకపోదు. నా నిమిత్తమై జననీ జనకులు పరితపించుచుందురు. మిత్రులు విచారించుచుందురు. మీ లోకమున కప్పుడప్పుడు వచ్చునట్లనుగ్రహింపుఁడు. మీ కూఁతురు విద్యావతి యిందే యుండగలదు. నేను బోయివచ్చెద నానతీయుఁడు అని వేడికొనిన నతం డోహో ! అది యట్లంగీకరించునా? ఆ మాట నేనిదివరకే చెప్పితిని. ఒప్పుకొన్నదికాదు. నీతో భూలోకమునకు వచ్చునఁట. ఈ వాద మంతయు నింతకుమున్దు మా యింట జరిగినది. నే నీవిప్పు డీ యిద్దరి భార్యలతో భూలోకమునకు బొమ్ము. దక్షిణ నాయకుండవై సుఖింపుము. వలయు నప్పుడు వచ్చునట్లు విద్యావతికి చెప్పి పుచ్చెద నట్లు చేయుచుండుము. నీవు నాచే నిప్పు డనుగ్రహింపఁబడు చిరకాలజీవివి యగునట్లు దేవేంద్రు నడిగి యమృతము సంపాదించి యుంచెదను. నీయమిత చిత్తుండవై దానిం ద్రావుము. అని బోధించిన విని మహాప్రసాదంబని యమ్మాటల కంగీకరించితిని. మఱియు వారి యనుమతిఁ గతిపయదినంబులందు విద్యావతితో దివ్యోపభోగసుఖంబు లనుభవించితిని.

మఱియొకనాఁ డా సోమశర్మ కనకరత్న ప్రభాభగద్గగితమై కాంచనకేతు విరాజమానమై కింకిణీసంచారన మనోహరమై యొప్పునొక్క విమానంబు దెప్పించి మమ్ము రప్పించి యందుఁ గూర్పుండఁజేసి యెందు బోదలతురని యడిగిన నే నిట్లంటి.

ఉ. ఏమహనీయ పట్టణ సమిద్ధ మహత్త్వమునన్ లభించె మా
కీముద, నెందు విశ్వపతి యుండు కళామకుటుండు సన్న పూ
ర్ణామదిరాక్షితో బుధజనంబుల కోరికలిచ్చుచుండు, నే
గ్రామము పొంతఁ బారు సురగంగ మహౌఘ విభంగయేపురీ
సీమ నొడల్ త్యజింతురు భజింతురు లోకసుందరా
రామమణీ గృహాంతర విరాజిత సౌరవధూపచోప సౌ
ఖ్యామిత భోగభాగ్యముల నట్టి మహోజ్వలకాశి కాశి సు
శ్రీ మణికర్ణికా తటము చెంత వసింపఁగ జేయవే మమున్.

అని కోరుటయు నద్దనుజకులభూషణుండు మమ్ముం దింపిరమ్మని యమపుర కింకరుల కాజ్ఞాపించుటయు నా విమానము నగ్గగనంబున నిలుపంబడి భూమికి దింపుచున్న సమయంబున —

సీ. **తొలుత** మాకీ ధరాతలమెల్ల నల్లని
    కమలినీదళమట్లు కానుపించె
రానురా నీల సాంద్రచ్ఛాయ నొప్పియా
    కాశమండలమట్లు కానిపించె
నంతలోఁ జూడగ నంబుధుల్ చెరువులు
    నదులు దారముల చందమునఁ దోచె
వీక్షింపఁబడె మహోర్వీధరారణ్యపు
    రస్తోమములు బర్బుములు గాఁగ

గీ. నంతలోఁ గానఁబడియె దివ్యస్రవంతి
చెంత నత్యంత రమణీయ శిఖరగోపు
రాల యోన్నత మంటపంబైన కాశి
కాపురంబంత మణికర్ణికా తటంబు.

అప్పటికిఁ గనుచీకటి పడుచుండె. నొరులెఱుంగకుండ మమ్మిందు దింపి విమానముతోఁగూడ నిర్ఋతి కింకరులంతరిక్షమున కెగసిపోయిరి. మేమును మెల్లఁగ నటఁగదలి వీధుల నిడిన దీపముల నడుచుచు విశ్వేశ్వరుని యాలయమునకుఁ బోయి ప్రదక్షిణ పూర్వకముగా గుడిలోనికిం జని స్వామిని సేవించి యారాత్రి కాకోవెల మంటపములోఁ బండుకొని వేకువజామున లేచి తిరిగి యాగృహం బద్దకుఁ దీసికొని యిందు వసించితిమి. నేఁటి యుదయంబున నీ జవరాండ్రు గంగాస్నానంబున కరుగుటయు దేవకన్యకలని పలుకుచు జనులు మూగుచుండిరి. అవింతఁ జూచియేకదా! నీవును వచ్చితివి. ఆ గదిలో నున్న నాతే తీర్థపల్కయు విద్యావతియు. నిదియే నా వృత్తాంతము నీవిందు వత్తువనియే విశ్వేశ్వరుని యాలయము గోడ ప్రక్కనొక విగ్రహముక్రింద నొక పద్యము వ్రాసితిని. చూచియే యుందువు, నాపోక విని నా తలిదండ్రు లేమనిరి? అక్కడ విశేషము లెఱింగింపుమని యడిగిన సిద్ధార్థుఁ డిట్లనియె.

ఆహా! మోహనా! సంకల్పసిద్ధుఁడవనిన నిన్నే చెప్పవలయును. నీ సంకల్పము విని నిన్నుఁ బిచ్చివానిగాఁ గణించితిని. మనుష్యకోటిలో నీయట్టి యదృష్ట వంతుఁడు లేఁడు. దివ్యలోకముల జూచి వచ్చితివి అప్రతిమాన రూపసౌందర్యాభి రామలగు రామలం బెండ్లియాడితివి. ఇంతకన్న జన్మమునకుఁ గావలసిన దేమి యున్నది? నీవు మిగుల ధన్యుఁడవని పొగడెను. ఆ దివసము తత్కథాలాపములతో వెళ్ళించిరి. వారు మఱునాఁడు గంగస్నానము జేసి యథావిధి తీర్థ దేవతల నారాధించి విశ్వేశాది మహాదేవలింగంబుల సహస్రనామముల నర్పించుచు భక్తిపూర్వకముగా స్తుతింపుచు మహానందముతో నారాధించిరి. మోహనుఁడు తలిదండ్రులఁ జూడ నుత్సాహపడుచు తనదేశమునకుఁ బ్రయాణమగుచు సిద్ధార్థుండు తాను గొన్నినాళ్ళు కాశీపురంబున వసింతునని యు భార్యలతో నీ వింటికిం బొమ్మనియు నతనితోఁ జెప్పినంత

నంగీకరింపక వానినిగూడ నింటికిరమ్మని బలవంతపరచెను. సిద్ధార్థునికి హృదయంబున నొకవిధమగు విచార మంకురించినది. మోహనుని భార్యల సౌందర్యములు తలంచి యాహా! అట్టిభార్యలు వీనివాని బ్రతుకేమియని చింతించును. మోహనునియందు నసూయలేదు కాని తన కట్టివైభవము పట్టినదికాదని ధ్యానించుచుండును. మోహనుం డును ఎరమరికలు లేకుండునట్లు తనభార్యలచే నతని కుపచారములు సేయించుచుండెను. వారిం జూచినంత వానిచింత మఱింత హెచ్చుచుండెను.

సీ! నాదొక జన్మమే! నేను మోహనునితో సమానముగాఁ బెరిగితిని. సమానముగాఁ జదివితిని. బుద్ధిబలంబున నధికుఁడ ననిపించుకొంటిని, వాఁడు తపస్వి వెంట దేశాంతర మరుగుచుండ ననదవలె నింటికడ వసించితిని. ముసలమ్మవలె వృద్ధ దంపతులఁ గనిపెట్టుకొని యుంటిని.

వీఁడున్నచోట యుండి పోయినచోట పోయి దివ్యభోగము లనుభవించి దివ్య కన్యల స్వీకరించి వచ్చెను. వాని పుణ్య మట్లున్నది. నాకర్మ మిట్లున్నది. సంపా దింపవలె లేకున్న సిగ్గుగలోఁబడి చావవలయును. ఇంటికిఁ బోయి వానివెంట వెంటఁ దిరుగుచు వాని భార్యలం జూచి యుబ్బిళ్ళూరిన డెందముతోఁ గొందల మందనేల? వాని ననుగ్రహించిన సిద్ధుండు నన్నేమిటి కనుగ్రహింపఁడు. అతం డుండుచోటు గురుతు జెప్పెను గదా? పోయి చూచెదంగాక యని మనంబున నిశ్చయించుకొని మోహను నితోఁ గొన్ని పయనములు పోయినట్లే పోయి యొకనా డెవ్వరికిం దెలియకుండఁ గాశీ పురంబునకుఁ బారిపోయెను.

నాఁటి ప్రయాణసమయంబున మోహనుండు సిద్ధార్థుం గానంపరితపించుచు వెదకుచుండ మీవార్త ముందుగా మీ తలిదండ్రుల కెఱింగింప మహేంద్రనగరంబున కరిగెనని పరిజనుం డెవ్వఁడో చెప్పఁగా నిజమనుకొని యతండు హుటాహుటి పయనం బుల మహేంద్రనగరంబున కరిగెను.

ఇంద్రమిత్రుఁడు కాశీపురంబు నుండి సిద్ధార్థుఁడు వ్రాసినజాబు చూచినది మొదలు రాజ్యతంత్రములు మంత్రి యధీనముఁ జేసి పుత్రవియోగచింతాక్రాంత స్వాంతుండై భార్యతోఁగూడ నిద్రాహారములు సేయక మంచము పట్టియుండెను.

అప్పు డెవ్వరో వచ్చి నీపుత్రుండు దివ్యరూప భార్యలతో మహావైభవంబున వచ్చుచున్నాఁడని చెప్పినంత నత్యంత బలసంపన్నుండై యేమేమీ! నా మోహనుఁడే వచ్చుచున్నాఁడా? సిద్ధార్థుఁ డెఱింగించిన విషయ మసత్యమా యేమి? అని యాలో చించుచుండఁగనే మోహనుఁడు వచ్చి యతనిపాదంబులం బడి నమస్కరించెను.

నా కన్నతండ్రి వచ్చెనాయని లేచి గ్రుచ్చి యెత్తి యానందబాష్పములచేఁ గన్నులు నిండింపఁ బడ గద్గదికచే మాటాడలేక పెద్దతడ వూరకుండి వత్సా! నీ మిత్రుఁడు నీపై లేనిపోని నిందలు వ్రాసెనేమి? వాఁడు వచ్చెనా? ఎందుఁ బోయితివి తండ్రీ అని యడిగినఁ గుమారుం డిట్లనియె.

తండ్రీ! యీగాథ చాల పెద్దది. తరువాత నెఱింగించెదఁగాని నామిత్రుఁడు సుందిందు రాలేదా? అయ్యో! వాఁడు మఱలఁ గాశికిఁ బోయెం గాఁబోలు. వానికి విరక్తి గలిగినదని తలంచుచుఁ దల్లికడకుఁ బోయి కోదండ్రుఁ జూపి ప్రమొక్కించి చుట్టములఁ గనిగి బంధువుల నాదరించి సిద్ధార్థుని తలిదండ్రులకడకుఁ బోయి నమస్కరించి యున్నసియె.

నా మిత్రుఁడు నాకొఱకు చాల కష్టపడియెను. కాశీపురము వదలి రానని బలవంతమున వెంటఁబెట్టుకొని వచ్చితిని. దారిలో మాకుఁ గనంబడలేదు. మీకిం వార్తఁ దెలుపుటకు నింటికి వచ్చెనని తలంచితిమి. వాఁడు కాశీపురంబునకుఁ బోయియుండును. నేనింకఁ బోయి తీసికొని వచ్చెదనని తననేమముఁ దెలుపుచు వారి నూరడించెను.

భారతని రాకకు సంతసించుచుఁ గుమారుని వియోగమునకుఁ బరితపించుచు నుండిరి. ఇంద్రదమిత్రుఁడు కుమారునికి వెంటనే పట్టాభిషేకము సేయఁదలంచి యా సంతోషవార్త మంత్రిముఖముగా వానికి దెలియఁజేసెను. సిద్ధార్థుఁ డింటికి వచ్చినం గాని యేపనియుఁ జేయనని ప్రత్యుత్తర మిచ్చెను. సిద్ధార్థుని కొఱకుఁ బెక్కండ్రు దూతలఁ గాశీపురంబున కనుపుచుఁ ఇంద్రదిరి తండ్రియగు భీమవర్మకుఁ దమరాక దెలియునట్లుత్తరము వ్రాసి యిచ్చెను. మిత్రవియోగశోకంబున మోహనుఁడు భార్యలతో నాప్తులతోఁ దిన్నఁగా మాటాడక తన పోయి వచ్చిన వృత్తాంతముఁ జెప్పక కాలక్షేపముఁ జేయుచుండెను. ఒకనాఁడు సిద్ధార్థుని దీసికొని వచ్చుటకు మోహనుఁడు పయనం బగుటయు రాజప్రధాను లిద్దరు వచ్చి యాటంకపఱచుచు మేమే పోయి వానిం దీసికొని వత్తుమని చెప్పుచు మఱల మఱికొందఱు పాదుపపురోహితుల వారణాశీపురంబున కనిపిరి.

మోహనుఁ డేపియుం దోచక యొకనాఁడు ప్రొద్దున్న గుఱ్ఱమెక్కి నగర ప్రాంతకాంతారమునకు విహరింప నరిగెను. ఒకచో నొక వింతయైన రంధ్రములు గల మందసము గనంబడినది. అది యేమియో యని యాలోచించుచు గుఱ్ఱమును నిలిపి అందేమి యున్నదో చూడుమని తనవెంట వచ్చిన పరిజనుల కాజ్ఞాపించెను.

వాఁడు దాని పక్కకుఁ బోయి యటు నిటు చూచి బాబూ! ఇది పోనువలె నున్నది. దీనిలో మనుష్యుఁ డున్నాఁడు. ఇక్కడి కెట్లు వచ్చెనో తెలియదని తెలిపినఁ దనాలున గుఱ్ఱము దిగి యతండు వంగి తొంగిచూచి ప్రాణావశిష్టుఁడైయున్న యొక పురుషుం గాంచి నీ వెవ్వఁడ విందెట్లు పడి యుంటివని పెద్దయెలుంగున నడిగిన హీన స్వరముతో నన్ని పోనుసంతి యెవ్వలికిఁ దీయించిన నంతయుం జెప్పెదనని ప్రతి వచన మిచ్చెను.

అప్పు డతండు దానిం బగుల గొట్టించి చూచి సిద్ధార్థుండే యుండుటను... రాజపుత్రుండు అయ్యో! మిత్రుఁడా! యిందుంటివేల? ని న్నిందుఁ బెట్టినవా రెవ్వరు? ఇంత చిక్కితివేల? నీవృత్తాంతముఁ జెప్పుమని పలుకుచు

నతని మెల్లన లేవనెత్తి తదవస్థకు దుఃఖించుచు మెల్లన గుఱ్ఱముపై నెక్కించి తాను గళ్ళెముఁ బట్టుకొని గుఱ్ఱమును నడిపించుచు నింటికిం దీసికొనిపోయి పరుండఁ బెట్టి యెవ్వరితో మాటాడనీయక తానే వాని నుపచారములు సేయఁబూనెను. సిద్ధార్థుఁడు చచ్చినంత పాటుపడి వచ్చెనని పట్టణమంతయుఁ జెప్పుకొనుచుండెను.

అతని రాకవలన దలిదండ్రులే కాక ప్రజలందరు నుత్సవములు సేయఁ బూనిరి. నాలుగుదినములకు సిద్ధార్థునకు మాటాడుటకు సామర్థ్యము కలిగినది అప్పుడు రాజపుత్రుఁడు రహస్యముగా నీకిబంధన ప్రాప్తి యెట్లు కలిగినదో చెప్పుము. అని యడిగినఁ గన్నీరుఁ గార్చుచు సిద్ధార్థుం డొక రహస్యప్రదేశమునఁ గూర్చుండఁ బెట్టి తనకథ నిట్లు చెప్పదొడంగెను.

196 వ మజిలీ.

మండోదరికథ

ఉ. ఎవ్వఁడు తొంటిజన్మమున నెట్టితపోవ్రతదానధర్మముల్
సివ్వటిలంగఁ జేయునొ ఫలించును తత్సమభోగభాగ్యముల్
నివ్వెఱఁ బూర్వపుణ్యములు లేక దివంబున కేగ మేరువుం
ద్రవ్వి శిరంబుమీఁద నిడిన నృరువై పడుఁ గాక నిల్చునే.

వయస్యా ! ముందుగా నీవు నా యుదంతమును బోలిన చిన్న కథ యొక్కటి చెప్పెద నాకర్ణింపుము.

మాంగళిక యను గ్రామంబునఁ బింగళుండను కాఁపు కాపురముఁ జేయుచుండెను. వాని కెందరేని పిల్లలు గలరు తినఁ గూడులేదు. విప్పచ్చరము బాధింపఁ బిల్లలం బెనుప నేయుపాయంబు దోపక యడవికిం బోయి కట్టెలం దెచ్చి గ్రామమునఁ నమ్ముచు దాన వచ్చినసొమ్మునఁ [illegible]మపుగాఁ గుటుంబమును బోషించుకొనుచుండెను.

ఒకనాఁడు వాఁడు వేకువజామున లేచి గొడ్డలి భుజముపై నిడుకొని పోలమునకుఁ బోవుచుండఁ జినుకు చినుకుగా నుండియుండి క్రమంబున బలసి ధారాపాతముగా వర్షము గురియఁ జొచ్చినది. వాఁ డాయడవిలోఁ దిరుగుచుండ [illegible] యమ్మ నారున్న చావడి గనంబడినది. అందు నిలుచుండి [illegible] వర్షబాధ [illegible] గలుగలేదు. కాని మఱియొకబాధ [illegible].

అక్కటా ? ఈవానచేఁ బడి గనుచుంటిని. [illegible] దరిసినవి. మధ్యాహ్నము కావచ్చినది. ఒక్క [illegible] సమర్థుఁడ [illegible]. [illegible] కావడి తీసికొనిపోక యూరక యింటికిఁ బోయినఁ [illegible]. పిల్లలన్నమునకై యేడ్చుచుండ [illegible]. దైవమా ! యని ధ్యానించుచు దారుస్తంభముగా [illegible] మూరియుచు నిట్లు తలంచెను.

ఆహా! దైవము తిండిలేక యెవ్వరిం జంపఁడు. ఎట్లో యాహారము గల్పించుచుండును. ఇంతవఱకు దీని నేను జూచియుండలేదు. ఈదారువు లవలేశ మేని గలిగియున్నది. బయవుకావడి పేళ్ళకాగలదు. నేను మునుపు కావున నిప్పుడేవెల రాఁప చ్చును. మంచియాధారమే దొరికినదని సంతసించుచు దానఁబెంతకుఁబోయి తచ్చిరో మధ్యము గురిఁజూచి గొడ్డలియెత్తి వేయఁబోయినంత నాయమ్మవారు ప్రత్యక్షమై ఆ! నిలు నిలు మూర్ఖా! నన్నే గొట్టుచుంటివా! నే నమ్మవారినని యెఱుఁగవా? అని యల్కతో బల్కిన వాఁడు గొడ్డలి క్రిందఁబారవైచి చేతులు జోడించుచు తల్లీ! రక్షిం పుము రక్షింపుము. నాతప్పు మన్నింపుము. నీవమ్మవారవని యెఱుంగక కొట్టఁబూని తిని. ఈ దావడిలో నెవ్వరో స్తంభము పాతిరనుకొంటిని. ఎఱింగిన నిన్నట్లు చేయు దునా? అపరాధము. అని పాదంబులఁబడి వేడికొనియెను.

అయ్యమ్మవా రతివలఁకు బాడనుకొనిన మాటలన్నియు విన్నది. కావున వానియందు గనికరము గలిగి యోరీ! నీతప్పు మన్నించితి. నీదరిద్రము తెలిసికొం టిని. నీవును నీ పిల్లలును నిత్యతృప్తులగు తెఱంగెఱింగింతు వినుము. నీవింటికింబోయి స్నానముజేసి వంటయిల్లు శుద్ధిచేసి క్రొత్తకుండలందెచ్చి పొయ్యిమీఁదబెట్టి మూఁత వేయించుము. మూఁతదీసిచూచ నీవు గావలసిన యాహారపదార్థము లన్నియు వానిలో నుండును. నీవు నీపిల్లలు నిత్యము తృప్తిగా భుజింపుము. పో మ్మీరహస్య మెవ్వరికిం జెప్పకుమని పలుకుచు నాదేవి యంతర్ధానము నొందినది.

ఆ కాపు మహాసంతోషముతో నా గొడ్డలి యందు బారవైచి యింటికిం బోయెను. భార్య మగనిరాక కెదురుచూచుచు నూరక వట్టిచేతు లాడించుకొనుచువచ్చిన మగనిం జూచి నేడెట్లు వేగుననుకొంటిరి. కట్టె లెందును దొరకలేదా? ఈ కాపురము నేను జేయలేనని విసిగికొన, నవ్వుచు దొందరపడకుము. మనము సుఖించు తెఱవొండు భగవంతుఁడు చూపెనని యా వృత్తాంతమంతయు నెఱింగించెను. ఆ కథవినిన వాని భార్య ప్రహర్ష సాగరమున మునుఁగుచు నప్పుడపోయి నూతన ఘటంబులం దెచ్చి వినయముతో పొయిలమీఁదబెట్టి మూఁతవైచి తీసిచూడ నంత షడ్రుచిభపదార్థములచే నవి నింపఁబడి యున్నవి. పిల్లలు వారు తృప్తిగా భుజించి యమ్మవారిని స్తుతియింపు చుండిరి.

ఆ యుదరదివసంబుగాను నిత్యమా రీతినే చేయుచుండ నుండలు పదార్థములచే నిండుచున్నవి. ఆపు దినటులేనాక యితరులకుఁగూడ పిండివంటలతో నిత్యము భోజనము పెట్టుచుండిరి.

పొరుగింటి తఱుఁకి మండోదరి యనునది యా కాపువాని పదార్థ సమృద్ధి [illegible] యసూయాపరత నర్చుటకు [illegible] పెండ్లాము నిత్యము [illegible] [illegible] విన్నది. [illegible] ఏ పదార్థము [illegible] నిత్యము పిండివంటలతో సంతర్పణము చేయుచున్నాఁడు. ఈ

భాగ్యము వీరికెట్లు కలిగెనదో తెలిసికొనవలయునని యాలోచించు నొకనాడు ఆ కాపు వాని పెద్దకుమారు నెనిమిదేండ్ల వానింజీరి యోరీ! మీకు నిత్యము ఈ పిండివంటకము లెక్కడివి? మీ యమ్మ వండుచున్నదా? అని యడిగిన వాడిట్లనియె.

ఇవి మా యమ్మ వండుటలేదు మా యయ్య మునుపటి నొక దినం బడవికిఁ బోయి పొయికట్టెలు దొరకక విచారించెనట. ఒక చావడిలో నమ్మవారున్నదట. దాని నెత్తిమీద గొడ్డలితో గొట్టబోయిన గొట్టవద్దనిచెప్పి కుండలుతెచ్చి మూతవేసి తీసిన బూరెలు గారెలు నన్నము నిండియుండునని జెప్పినదట. అట్లు చేయుచున్నారు. కుండలు నిండుచున్నవని యా పిల్లవాడు తలిదండ్రు లనుకొనిన మాటలు విని యున్నకతంబున నా రహస్య మా మండోదరికి జెప్పివేసెను.

ఆ ధూర్త యావృత్తాంతమువిని మేలు మేలు యా కూలిదాని యదృష్టము పండినది వంటయైన జేయనక్కరలేదు. నిత్యము పిండివంటలతో భోజనం జేయవచ్చు. నాకీ దిక్కుమాలిన కాపుర మెక్కుత వచ్చినదో యే సుఖములేదు. తెల్లవారినది మొదలు వంటపని వార్పుపని సరిపోవుచున్నది. చేయూత యిచ్చువారైనలేరు. అని తలపోయుచు చిర్రు బుస్సుమని నిద్దలేదో యడుగవచ్చిన గొట్టుచు జట్టి పగులగొట్టుచు బుట్టల దన్నుచు మగడు వచ్చుసరికి రట్టుచేయుచు వంటజేయక యందరిం దిట్టుచుండెను.

వంట యైనదా? అని మగ డడిగినతోడనే ఆ, అయినది తిందుగానిరా; ఎందుకు నీ పుట్టుక మగవాడవను మాటయేకాని యాడుదానికన్న గనిష్ఠుడవు ఏ పనియుం జేతగాదు. నేనిక వండలేను. వంటవాండ్రం బెట్టుకొనుము, లేకున్న మాను డని దురహంకారముగా బలికిన నతండు నే డేమి వచ్చినది? మీ యమ్మ యిట్లలుగు చున్నదేమని పిల్లల నడిగిన వాండ్రిట్లనిరి.

అమ్మ ప్రొద్దుననుండి యిట్లే తిట్టుచున్నది. అన్న మడిగిన మమ్మందర బాదగొట్టినది. మమ్మగాక కుండలం గొట్టినది. ప్రొద్దుట నా కాపువాని కుమారునిం జీరి యేదో యడిగినది. వాడేమి చెప్పెనో తెలియదు. అప్పటినుండి యిట్లు రట్టు చేయుచున్నదని చెప్పిరి.

అప్పు డతండు మమ్మేల దిట్టెదవు? నీ యభిప్రాయ మేమియో చెప్పుము. నీవు చెప్పినట్లు చేయుచున్న యప్పుడు నిందింపుమని బ్రతిమాలికొనగా కాపువట్టిచెప్పిన కథ యంతయుం జెప్పి యిప్పుడు నీవందుబోయి యా యమ్మవారిం గొల్వుము. ఏమి కావలయునని యడిగిన వానికివలెనే మనకుగూడ బదార్థము లన్నము లిచ్చు నట్లు కోరుము. అందుల కొడంబడితివేని యిప్పుడు వంటజేసెద లేకున్న బస్తుండుదునని చెప్పిన విని యా యజమానుం డించుక యాలోచించి యిట్లనియె.

ఓసీ! నీ మాట వడువున గావించెదగాని [illegible] వినుము ఏ వేల్పైన సేవించిన వరం బిచ్చునుగాని కొట్టబూనిన వరమిచ్చునా? ఇందుల కేమందు

వనవుడు భయముమీద జరిగిన పనులు భక్తిమీద జరగవు. ఆ శంకిలతో బనిలేదు. నీవందుబోయి యట్లుచేయుదువా ? ఒకటేమాట చెప్పుమని పలికిన నాత డేమియు ననలేక చేసెదనని యొప్పుకొనియెను. నాటి రాత్రి మండోదరి పెద్దగొడ్డలి యొకటి తెచ్చి యింటబెట్టినది జాము తెల్లవారగట్ల మగనిలేపి చేయవలసిన విధానముజెప్పి గొడ్డలియిచ్చి యడవి కనుపుచు భోజనపదార్థములు తప్ప మరియొక కోరికి కోరకు సుమీ? అని పలుమారు చెప్పి యంపినది.

అత డాగొడ్డలి మూపుపై నిడుకొని యడవికింబోయి యా యమ్మవారున్న చావడి వెదకి పట్టుకొని యట్టి గొడ్డలియెత్తి కొట్టబోవుసంత గల్పాంతసముద్దీప్త మేఘ గర్జారవమువలె భయంకరముగా గేకవైచి ఎవడవురా ! నన్ను గొట్టజూచుచున్నావు పాపాత్ముడా ! అని యదలించుచు వాని జుట్టుపట్టుకొని వంచి యొడలెల్ల జీట్ల గొట్టినది

వాడు మొఱ్ఱోయని యరచుచుఁ దల్లీ ! రక్షింపుము. ఇది నాకుఁబుట్టిన బుద్ధిగాదు. ఆ కట్టెలమ్ము వాడిట్లు చేసిన వరములిచ్చితివని విని నా భార్య యట్లు చేయుమని పంపఁగా వచ్చితిని. ఈ యపరాధము మన్నింపుమని వేడుకొనఁగా నా యమ్మవా రిట్లనియె.

ఓరీ! వాఁడు దరిద్రుఁడు. దెలియక నన్నుఁ గొట్టబోయెనుగాని నీ వలెనే యెఱిఁగి చేయలేదు. ఇది నీ భార్య ప్రోత్సాహమా ? కానిమ్ము ఆ కట్టెలవానికి నే నాహార పదార్థములన్నియు నిచ్చితిని కాని నేతినిచ్చుట మరచితిని. పాపము వాఁడు నిత్యము నిరభిగారపు బోగిరము తినుచున్నాఁడు. నీవు ప్రతిదినము వానికి రెండు సేరులు నేతినిచ్చుచుండెదనని యొప్పుకొంటివేని నిన్నిపుడు విడిచెద. లేకున్న మడియ జేసెద నేమనియెదవని యడిగిన వాఁడు గడగడ లాడుచునట్లే చేసెదనని యొప్పు కొనక తీరినదికాదు. ఇప్పుడొప్పుకొని యానక నెగవైచిన నా మహిమ యెఱుగుదుగాక జాగ్రత్త. పో పొమ్ము. నిన్నుఁ జూచి విడిచితినని జుట్టు వదలి యమ్మవారు వానిఁ ద్రోసివేసినది. ఆ త్రోపు విసరున వాఁడెక్లో యింటిలో వచ్చిపడెను. లేకున్న వానికిఁ దగిలిన దెబ్బలకు మూఁడు దినములదనుకఁ గదలలేక పోవలసినదే.

ఈ లోపల మండోదరి గదులన్నియు నలికి ముగ్గులు పెట్టినది. స్నానం చేసి క్రొత్తరుందలు మూటున్న చాల దెచ్చినది. పోయిలమీఁద బెట్టి మగని రాక నెదురుచూచుచు వంటచేయలేదు. బంధువు లెవ్వరయినఁ గనంబడి యిన్ని కుండ లెక్కడికి తెచ్చుచుంటివి. మీ యింట నేదియైన శోభనమా ? అని యడిగిన రేపు సంతర్పణ చేయుదుము. మీరందఱు రావలయునుఁడీ అని చెప్పుచుండినది.

ఇంతలో మగఁడు వాకిటకువచ్చి యొడలెఱుఁగక పడిపోయెను. మండోదరి బాపురేనన్ను మగనిఁజూచి అయ్యో ! అయ్యో ! నీ దేహమంతయు నిట్లు వాచిన

దేమి ? దొంగలు గొట్టిరా ఏమి? నీవేపనిఁజేసిన నిట్లే జరుగునని తిట్టుచు నీవు పోయిన పని యేమైనది చెప్పుమని యడిగినంత నతం డట్లకే దెలివిఁ దెచ్చుకొని యిట్లనియె.

నీవు రాకాసివి. నీవు దోచినంతఁ జేయుదువు వలదన్న దిట్టుదువు. నీ నోటికి వెఱచి ప్రతిఁ జెప్పజాలకున్నాను. దేవతలు కొట్టినఁ గోలిక లిత్తురా అని నే ననిన నేమేమో ప్రగల్భములు కొట్టితివి. గొర్దలి యె త్తితినో లేదో పెద్ద రూపముతో నొక దేవత యెదుర నిలువంబడి నా జుట్టు పట్టుకొని చావఁగొట్టినది. అబ్బా ! ఆ దెబ్బలకు నేనుగావున బ్రతికితిని; మఱియొకఁడైనఁ జావవలసినదే. పిడుగఁగొట్టి వదలి పెట్టినది పెండియుం దల్లికడపున జనించితినని యూర్పులదవఁ జెప్పిన విని యా బెగడంత యిట్లనియె.

నీవు మొదటనే యడుగుచున్న మాటఁజాడితి వంతకన్న నెక్కువ జరుగునా? ఆ కాపువానికి దాని మగఁడు చేసేమి? ఆ పిండుకుండ వానికట్టి వరములిచ్చి నిన్నిట్లు కొట్టనేల? ఆ మాటలడుగలేక పోయితివా? పెద్దగొంతుక పెట్టుకొని నా యొద్ద నేర్చెదవు. మఱియొకచోట మాట్లాడవలెరవు. మా మంచివని జరిగినది నాకు సంతోష మైనదని పలుకుటయు నతడు అయ్యో ! ఆ లక్ష్మి నా బ్రహ్మాండమంతయు జుట్టు పట్టుకొని లక్ష్మి దండ నేమో యడిగితిరా యాజ్ఞాపించుచుంటివి నన్నుఁ జంపకనే విడిచినది మఱియొకప్పుడైన నప్పుడే చంపివేయునని చెప్పి యతండు మఱియు నిట్లనియె.

నీతో మరియొకమాట జెప్ప మరచితిని. మనము నిత్యమా కాఁపువానికి రెండు సేరులు నేతి నిచ్చుచుండ వలయునఁట. ఇదియొక జట్టీఁద బడినది. వానికిఁ దానిచ్చుట మరచినదట. లేయకున్న మనమని పట్టెదనని చెప్పినదని యాకథ చెప్పిన విని యా మండోదరి ఆ! రమ్మనుము తనకుఁగూడ నిత్యము పేడనీళ్ళు గొట్టుచుండెద నా సంగతి యెఱుంగదు. నీ మెత్తతనము గని పెట్టి యట్లన్నది. అని నోటికి వచ్చి నట్లుగా నా యమ్మవారిం దిట్ట మొదలుబెట్టెను.

అప్పుడా మండోదరి యుదరంబు కదవయంతగా నుబ్బి యూపిరి యాడక నేలంబడి కొట్టుకొనుచుండెను. దేవతా ద్రోహ మూరకపోవునా ! చుట్టు పక్కలవారు ప్రోగుపడి జరిగిన చరిత్రమంతయు విని నవ్వుచు మండోదరితో నిత్యము కాఁపువానికి నేయి నిచ్చెదనని దండము బెట్టుకొనుము. లేకున్నఁ జచ్చిపోయెదవు. నీవు జడియుటకు మనుష్యులా యేమి ? మూఁడు లోకములు పాలించుతల్లిని నిందింపవచ్చునా ? అని చెప్పుచు వారు బలవంతమున దానిచే నట్లు చేసెదనని యమ్మవారికి దండము పెట్టించిరి. అంతలోఁ గడుపుబ్బు తీసినది.

దాని మగఁడప్పుడే పోయి రెండు సేరులు నేయి తెచ్చి యా కాఁపువాని కిచ్చి దండము పెట్టెను. ఆ మఱునాఁడు నేయి తెచ్చుటకు, గొంతెము బాగుచేసినంత దాని కడుపప్పుడే యుబ్బుటకుఁ బ్రారంభమైనది. ఆడియుచు మఱి మఱి పోయి నేయి

సమర్పించి వచ్చుచుండునది. ఏదిన పీఁయకపోయినను మందోదరి కిడు పుబ్బుచుండును.

ఇక్ష్వు పొలములు నమ్ముకొని యా జన్మాంతము కాఁపువానికి నేతి నిచ్చుచుండిరి మిత్రుఁడా! నా చరిత్రము నట్లెయున్నది. నీకడ నిజము దాపనేల ? నేను మొదట నీ సంకల్పము విని పిచ్చివాఁడవని తలంచితిని, తరువాత నీ వంటి ధన్యుఁడు లేఁడని యానందించితిని, నీవు వోలె నేను గూడ నా సిద్ధు నాశ్రయించినఁ బాద లేవన పీఁయక పోవునా ? దానఁ బుణ్యలోకముల కరుగకుందునా ? అని తలంచితిని కార్య సాఫల్యమైన పిమ్మట నీవువోలె నేనును కృతార్థుఁడ నైతినని నీతోఁ జెప్పవలెనని యెంచి మొదట నా సంకల్పము నీతోఁ జెప్పక వెంటయుఁ గాశీపురంబున కరిగితిని.

భక్తిపూర్వకముగా గంగలో స్నానము జేసి విశ్వనాథు నారాధించి యెట్లో నీవు జెప్పిన గుఱుతుల ననుసరించి పశ్చిమము గాఁబోయి యా సిద్ధుని పర్ణశాల గనుగొంటి. నదియును శిథిలమై దళ్ళకును గవ్వునకును వైచిన తాటియాకులు చెదలుపట్టి పుట్టలు పెరుగఁ జూచుటకు భయంకరమై మనుష్య సంచార మెన్నఁడును లేని దానివలె గడ్డిమొలచి జీబురుమనుచు వెలయుచున్నది.

కొంతసేపది యగునా కాదా యని సందియ మందుచు ప్రాంతమం దిట్టిది మఱియొకటి లేమింజేసి యదియే యని నిశ్చయించి తెగించి యా పుట్టలోనే యొకచో నిలువంబడి చేతులు జోడించి యా సిద్ధు నిట్లు ధ్యానించితిని.

ఉ. ఓ మహనీయ నైష్ఠికగుణోత్తర ! యోకరుణాలవాలా ! ని
ష్కామనిరస్త సంసృతివికార ! విరక్త సురక్త భక్త చిం
తామణి వంచు నీదగు పదంబులఁ బట్టఁగ వచ్చితిన్ యతి
గ్రామణి భక్తు శిష్యునెసఁ గామ్యములిచ్చి యనుగ్రహింపుమీ.

క. అణిమాది సిద్ధి సంఘన
గణనా తీత ప్రభావ కర సిద్ధ గ్రా
మణి వంచు నిన్ను నెల్లెడఁ
బ్రణుతింపఁగ నాశ్రయింపఁ వచ్చితిఁ దండ్రీ !

గీ. గంగలోపలఁ బడి దైవికమున నీదు
చరణములఁ బట్టినంత నా సఖుని వెతలు
వాయ సుర లోకమున కేగఁ జేయవే మ
హాత్మ ! నేఁడు ప్రసాదింపు మట్లు నన్ను.

అని చీఁకటి పడువఱకు నా సిద్ధుం బ్రార్థించుచు నెవ్వరి గానక నందుండలేని మఱలఁ గాశీపురంబున కరిగితిని. ప్రతిదినము ప్రొద్దున్న లేచి గంగాస్నానము జేసి విశ్వపతి నారాధించి యాపాడు పర్ణశాలకుం బోయి సాయంకాలము దనుక సిద్ధుం బ్రార్థించుచు జీకటి పడినంత దన్నుగ్రహము గలిగినది కాదు, అప్పుడు నా మనస్సు

విసువు నసూయయము జనింప నాడు వాడుత్ప్రకార మా పర్ణశాలకుఁబోయి పెద్దతడవు సిద్ధుం బ్రార్థించి సీ ! ఇక నా బ్రతుకేల,

క. పోవంగావలెఁ బోయిన
దేవేంద్రుని లోకములకు ధృతిఁజాదేనిం
జావం గావలెఁ బ్రబల
గ్రావాదుల నిట నటంపఁ గదు తెగువమెయిన్.

ఒక పెద్ద పాషాణముపై శిరంబువైచి వ్రక్కలుసేయ నుంకించునంతలో నా ప్రాంతమున ఆ ! ఆ ! మూర్ఖా ! నిలు, నిలు, బలవన్మరణంబు పాపహేతువుకాదా అని యెవ్వరో పలికినట్లయినది. ఆ ధ్వని విని నేనా యుద్యమము మాని తలయెత్తినలు వంకలు చూచుచుండ నీ యభీష్టమేమి చెప్పుమను మాట మఱియొకటి వినంబడినది. అప్పుడు నేను జేతులు జోడించి మహానుభావా ! నీకు నేటికి నాయం దనుగ్రహము గలిగినదియా ? నా కామితం బిదివరకే చెప్పియుంటిని. నా మిత్రుడు మోహనుని కిచ్చిన పాదలేపనమే నాకిమ్ము. పుణ్యలోకముల జూచి వచ్చెదనని పలుకుచుండగనే యొక బరిణి నా ముందర బడినది. నేనది యందుకొని మూత దీసిచూడ బసరుతో జేసిన కాటుక యందున్నది. అదియే పాదలేపమని నిశ్చయించి పరమసంతోషముతో నా బరిణి మూటగట్టుకొని భయంకరమగు నాపర్ణశాలలోనికి బోయి చూచితిని. కాని యెవ్వరు గనంబడలేదు.

సిద్ధుండు దర్శన మీయకయే యభీష్టము దీర్చె నెట్లయిన లెస్సయే యని నిశ్చయించి చెచ్చెరం గోపురంబునకు వచ్చి విశ్వనాథు నాలయంబునకుబోయిస్వామికి మ్రొక్కి మణికర్ణికా తీరంబుజేరి యాకసము వంకజూచుచు నీవుపోయిన నక్షత్రము నకు బదిబారలదూరములో నున్న మఱియొక చుక్కం గురిచూచి పాదలేపనముగొంత పాదములకు రాచికొని కన్నులు మూసికొని యానక్షత్రము కడకు బోవలయునని తలంచి కన్నులం దెరచిచూడ నెక్కడికిం బోక యందేయుంటిని.

పి శా చ లో క ము క థ

ఓహో ! నన్ను సిద్ధుండు మోసముజేసెనా ? కాటుక చాలినది కదా ! ఈ మాటంతయును రాచి చూచెదంగాక యని తలంచి వెండిము నిందున్నకాటుకనంతయు బాదములకు రాచికొని కన్నులు మూసికొని ధ్యానించినంత లోకాంతరమున కరిగినట్లు తోచినది. కన్నులు దెరచి చూడ నది భూలోక విలక్షణమగు భువనముగా దోచినది. అది పిశాచలోకమట. కర్మననుసరించి బుద్ధి నొదవుచుండునుగదా ! ఇన్ని నక్షత్రములుండ నా లోకమే పోవుటకు గనంబడవలయునా ? అదియు గంధర్వాదిలోకములలో జేరినదియే. ఇంద్రునిచే బాలింపబడు పుణ్యలోకమే కాని యందు దమోగుణ

ప్రధానములగు దానవ్రతాదులు చేసినవారు చేరుచుందురట పుణ్యలోకములలోనెల్ల నదియే తక్కువది. మఱియును

చ. వికృతముఖంబులుం గురుచవెండ్రుకలు న్మిడిగ్రుడ్లు పెద్ద మ
స్తకములు తొట్రపాతెఱల సాగినతోరపు గొగ్గిపండ్లు లూ
చకడుపు లర్ధకాళ్ళు మసిఛాయలు గల్గి గడుంగడుం భయా
నకముగ నాకు నక్కడఁ గనంబడె గొన్ని పిశాచరూపముల్.

అట్టివారిం దూరమునఁ జూచి యది యమలోక మేమోయని వెఱచుచుఁబడి యంగలు వైచినంత దండహస్తులగు పురుషు లిరువురు నన్నుఁ జూచి నా చెంతకు వచ్చుచున్నట్లు కనంబడిరి.

నేను వారింజూచి వారు సీమారక్షకులుగాఁబోలు. కనకమణిమయ కటక మకుటాంగదాది విభూషణములచే నలంకరింపఁబడక భయంకర వేషములతో నున్నా రేమిటో యని యాలోచించుచుండ వారు నా కడకు వచ్చి నీ వెవ్వఁడవు? ఇందేల వచ్చితివి? అని యడిగిన నే నించుక వెఱపుదోప నిట్లంటి.

అయ్యా! నేనొక పుణ్యపురుషుండఁ గాశీవిశ్వనాథుని యనుగ్రహంబున నీ పుణ్యలోకంబునకు వచ్చితి నిది యేలోకము? మీరు సీమారక్షకులా? ఇందు ప్రధానదండనాథుని పేరేమి? నాటకులెవరు? గాయకు లెవ్వరు? భోగిని యెవ్వతె? అని నీవు వోలె నడిగితిని. వాండ్రు నా మాట విని నవ్వుచు నోరీ! నీ మోసము లింక సాగవు. ఇది పిశాచలోకము. మేము దేవదూతలము. నీవు తీర్థశల్కు నెత్తి కొని పోయిన దొంగవు. నేటికిఁ దొరకితివి. నీ కొఱకే దేవలోకములన్నియు నింద్రుండు కాపు పెట్టించెను పాపము నీ వది యెఱుంగక వెనుకటి వలెనే వచ్చి యందలి భోగిని నెత్తుకొని పోవలయునని తలంచితివి కాఁబోలు. బడిశములోఁ బడిన మత్స్యమువలెఁ జిక్కితి వెందుఁబోఁగల వని పలుకుచు వారు నా చేతులు గట్టివైచి లాగి కొని పోయి యీ బోనులోఁ బెట్టి యింద్రుని కడకుఁ దీసికొనిపోయిరి.

వయస్యా! నాకు దీనిలో నుండుటచేఁ గన్నులారఁ బుణ్యలోకములఁజూచు భాగ్యమైన గలిగినది కాదు. ఇతరుల మాటలు మాత్రము వినంబడును. ఈ పెట్టె నా యింద్రుని నికటంబున బెట్టి దేవదూతలు నా తెఱం గెఱింగించుచుండ నీ మామ నిరృతి మహారాజు అక్కడికి వచ్చెను. దేవమాత లాయన నాక మహేంద్రుని కెఱింగించిన మాటలు నాకు వినంబడినవి.

ఎదురు వచ్చి సురపతి నిరృతిని దీసికొనిపోయి తన ప్రక్క గూర్చుండఁ [illegible] పూర్వకముగా గమనకారణం బడుగుచుండ నతం డిట్లనియె —
[illegible] ? తీర్థశల్కుడు రక్కసు లెత్తికొని పోయిరని మీరు భ్రాంతి పడి [illegible] పట్టితిరండీ! మీ యాజ్ఞవడుపున రక్కసుల నెల్ల సన్మార్గప్రవర్తకుల

గావించుచున్నాను. అని యెట్లు నోయినదో మీకు దెలిసినదియా ? అని యడిగిన మహేంద్రుఁ డిట్లనియె.

నికషపట్టి : నే నట్టివాని కొరకు గట్టి ప్రయత్నమే చేయుచుంటిని. పుణ్య లోకము లన్నియుఁ గాపు పెట్టించితిని. మా దూతలు నిన్ననే పిశాచలోకములో నా దొంగం బట్టికొని తీసికొని వచ్చినారు. ఆ పెట్టెలో నున్నాఁడు. చూడుమని పలికిన విని నిర్ఋతి వెంటఁ గంచుచు నేనున్న పెట్టెకడకు వచ్చి సందులనుండి తొంగి చూచి యోరీ ! నీ వెవ్వండవు. పిశాచలోకమున కెట్లు వచ్చితివి ? తీర్థశల్యక నెత్తికొని పోయినవాఁడవు నీవేనా ? నిజము చెప్పుము. నిక్కము చెప్పిన విడిపింతు. లేకున్న దండింతురని యడిగిన విని నేను చేతులు జోడించి, అతండు నీకు మామయని యెఱిం గిన కతంబున నెదద నుదుటు గదుర నిట్లంటి.

మహాత్ములారా ! మీకడ నసత్యము లాడుదునా, పులిని జూచి నక్క వాతఁ బెట్టుకొనిన దన్నట్లు నాపని యైనది వినుండు. మహేంద్ర నగరాధీశ్వరుండగు నింద్ర మిత్రుండను రాజునకు జగన్మోహనుండను పుత్రుం డుదయించెను. నేను వాని మిత్రుండ సిద్ధార్థుఁ డనువాఁడ. నా మిత్రుఁడు సిద్ధతపోషధి ప్రభావంబునఁ దేవ లోకంబునకు నరిగి యందు దీర్ఘశల్యకం గూడికొని యటనుండి నిర్ఋతిలోకమున కరిగి యందాను జనాధుని పుత్రికచే స్వయంవరమున వరింపఁబడి యిద్దరి భార్యలతో నింటికి వచ్చెను.

వాని వైభవముఁ జూచి నేను నాసిద్ధు నాశ్రయించి పాదలేపనము సంపాదించి యా నక్షత్రలోకమున కేగితిని. నా దురదృష్ట వశంబున నది పిశాచలోక మైనది. అందున్నవారలు నన్నుఁ జూచి బెదరించుచుఁ గట్టి యీ పెట్టెలోఁ బెట్టి యిక్కడికిఁ దీసికొని వచ్చిరి. ఇదియే నా వృత్తాంతము. తీర్థశల్యకను నే నెత్తుకొని పోలేదు. నిజము చెప్పితిని, నన్ను విడిపింపుడు, మా దేశమునకు బోయెద. పూర్వ జన్మమున సుకృతము జేసికొనలేదు. పుణ్యలోకంబుల జూచు భాగ్యమైన బట్టినది కాదు అని దీనుండనై వేడికొనగా నా కథ విని యింద్రుండు నిర్ఋతి కిట్లనియె.

దానవేంద్రా ! ఇది యేమివింత ! వీడు చెప్పిన యుదంతము నిజమేనా ? తీర్థశల్యక నెత్తికొని వచ్చిన వానికే నీ కూతుం బెండ్లి జేసితివా ! వాని గొంచిపోయిన చెప్పితివి కాదేమని యడిగిన నతం డిట్లనియె.

మహేంద్రా ! నీకా వృత్తాంతము చెప్పుటకే నే నిప్పు డరుదెంచితిని. అందు లకే తీర్థశల్యక నెత్తికొని పోయిన దొంగం బట్టించితిని. మీరు చెప్పిన వింతవిని నే నడిగితిని. వీడు చెప్పిన కథయంతయు సత్యమైనదియే. గంగామహాత్మ్యప్రతిపాదకమగు నీ యుదంతము చమత్కార రూపమునలె నొప్పుచున్నది. వినుండు. ఆ తీర్థశల్యక వెనుకటి తీర్థశల్యక కాదు. కపిల యను రెడ్డికోడలు. [illegible] ఇల్లు విడిచి వాని వెంటబడిపోవుచు దైవికముగా గంగలోబడి మృతి నొందినది.

మరణ సమయంబున నా మోహనుడే పతి కావలెనని ప్రార్థించినది. గంగా గర్భ మరణ సుకృతంబునం జేసి యది యప్సరోలోకమున కేగినది. మీరే దానికి తీర్థఫలాధికార మిచ్చితిరి. మఱియు,

సీ. బ్రహ్మచర్యం బొక్కరాత్రి దైవికముగ
మరచి తప్పినయట్టి మానవుండు
కలకాలమెల్లను గామిక వ్రతములు
సలిపినట్టి చకోర లోచనయును
బలిమి నొక్కనికి లోబడి వాని నెవ్వేళ
బతిగా దలంచిన పద్మగంధి
వశమందు లేని యప్పుడు ప్రమాదంబున
మోసపోయిన యట్టి ముద్దరాలు

గీ. మంత్రసంసిద్ధి నొక సిద్ధముని నొంటె
నొక్కవేలుపు నొంటె ప్రియుండు వనుప
బుత్రసంతాన లబ్ధికై పొందినట్టి
యంబుజాసన యచ్చరయై జనించు.

అని కాశీఖండంబునం జెప్పబడియున్నది. అది యట్లుండె చంద్రిక యను రాజపుత్రిక యా మోహనునే వరించి వానివెంటబోవుచు గంగలోబడి మృతి నొందు నప్పుడు దానివలె వాడే తనకు భర్త గావలయునని తలంచినది. తత్సుకృతంబున నట్లేగర్భంబున నాకు బట్టిగా బుట్టినది. వారిద్దరికోరిన ప్రకారము మోహనునికి బ్రహ్మలోకగమ నాధికారము గలిగినది. ఆ కాంతలు నాసంగాత నితరుల నెట్లు వరింతురు. ఆ కన్యలకు జాతిస్మరణము గలిగియున్నది. నేను నా పుత్రికకు స్వయంవరము జాటించితిని. దేవయోనివిశేషు లందరువచ్చిరి. అది యెవ్వరిని వరింపక దైవికముగా నాసభకు వచ్చియున్న మోహనుని వరించినది.

అందులకు నేనేమి చేయుదును ? నిర్బంధించి యడుగ దన ప్రాక్తనజన్మ వృత్తాంతము జెప్పినది. దానంజేసి నేను నానందనను వానికే పెండ్లి జేసితిని. కాశీగంగా ప్రభావ ప్రక్రియలకు మనము విధేయులమై యుండవలయుంగదా. మనయధికారములు వాని నతిక్రమింపజాలవు. ఈ సంబంధము లన్నియు మీకెఱిగించి మాయల్లునకు నమృతము యాచించునిమిత్తము మీకడ కరుదెంచితిని. పాలకొఱకు బాలిని మోయవలయుం గదా. వీడు నా యల్లునిమిత్రుడగుట సత్యము. మోహనునకుంబోలె దనకుగూడ దివ్యభోగములు గలుగునని సిద్ధు నాశ్రయించి యిందు వచ్చెను. లాభము లేకపోవుటయేగాక నట్టి పరాభవము జరిగినది.

[illegible] ఎవని యనన్య[illegible] [illegible]
పథమున కేగినన్ శతధృతింబరికించిన [illegible]

భవుఁగనుగొన్న; నన్ను విభవంబులకు మృతి నీవు ? జెందియ
ట్టివి తనకబ్బగాఁ బ్రతిఘటించినవో; దలవంపులో తుదిన్.

అని నిర్భృతి యావృత్తాంత మంతయు నెఱింగించుటయు శతక్రతుం డెట్టెట్టూ ? ఈ యింద్రజాలము భాగీరథీసింధకాకల్పితమా ! సరిసరి. అందులకు మనము వందనము సేయవలసినదే. వీఁడు నీయల్లుని మిత్రుఁడా ! కాశిలో మృతి నొందలేదు కాఁబోలు నందులకే యిట్టి నిర్భాగ్యస్థితి పట్టినది. వినిమయ లోకంబునకుఁ బంపి శిక్షింపఁ దలంచుకొంటి నిందులకు నీ వేమందువు ? అనుటయు నిర్భృతి యిట్లనియె.

అనిమషేంద్రా ! వీఁడు గాశిలోఁ జావలేదను మాటయేకాని గంగాతీర్థముల సేవించెను. విశ్వనాథు నర్చించెను పెద్దలఁ బూజించె వీఁడు నిరపరాధి. యమలోక ప్రేరణార్హుఁడు గాఁడు వీని నింటికే పంపివేయుఁడు బోనుఁదప్పించి పుణ్యలోకములఁ జూపింపుఁడని పాప మాపుణ్యాత్ముఁడు పెద్దతడ విం ద్రుం బ్రార్థించెను. కాని యింద్రుఁ డా మాటకు సమ్మతింపఁ డయ్యెను.

మత్సరాకృత మిట్టుంద నెవ్వఁడు తప్పింపఁ గలఁడు. తుదకుఁ ద్రిదశపతి నిర్భృతినందలి యనురాగంబునంజేసి నన్ను యమలోకంబునకుం బంపక యీ పెట్టె తోనే మహేంద్రపుర ప్రాంతమున విడిచిరమ్మని కింకరుల కాజ్ఞాపించెను. దేవదూత లరనిమిషములో నాపెట్టెతో నన్నిందుఁ బడవిడిచిపోయిరి. ఆ వెంటనే నీవు వచ్చి లేవఁ దీసితివికాని మఱియొకదిన మందుండినఁ జచ్చిపోవువాఁడనే. నేను గూడ నా గంగలోఁబడి చచ్చినచో నీ యవమానము రాకపోయెడిది. సీ ! నా జన్మమేం ! పుణ్య లోకమున కేఁగియుఁ జూడలేక పోయితిని. ఆ రంధ్రముల వెంబడి చూతమన్న నేమియుఁ గనంబడునది కాదు. నేను వట్టి పాపాత్ముండనని దుఃఖించుచుండ నోదా ర్చుచు మోహనుం డిట్లనియె.

వయస్యా ! ఆ కాంతలు సేసిన సుకృతంబునంగాని నాకుఁ గూడ నీ యవ మానము రావలసినదే. గంగామహిమచే నది దప్పినది. వారందుఁ బడి మృతి నొందుటచే వారి కోరికలు చెల్లినవి. పోనిమ్ము. నీకు వచ్చిన లోపమేమి ? మన మింటనే స్వర్గ సుఖముల ననుభవింతముగాక నిర్భరతరుణులఁ దిరస్కరించు మింటిబోఁటుల నీకుఁ బెండ్లిఁగావించెద విచారింపకుము.

అని యూరడింపుచున్న సమయంబున నిర్భృతి యాఁతుని వచ్చి సుసోమా ! మీ మామగారు మహేంద్రుని యాచించి మీ నిమిత్తము యప్సరోబిందువులఁ బంపి యున్నాఁడు. వేగం ద్రోలుఁడని పలికిన సంతసించుచు నతండు గోనీరములతో నా బిందువులం గలిపించి సగము మిత్రునికిచ్చి శేషించిన సగము తాను ద్రావెను.

దానంజేసి వారిరువురు జరారోగములు లేక చిరజీవులై యొప్పిరి. మోహనుఁడు పట్టాభిషిక్తుఁడై సిద్ధార్థునకు మంత్రిత్వపదవి నిచ్చి యచ్చరలం బుర

దించు ముద్దుగుమ్మల నిద్దరం బెండ్లిఁ జేసి దేవకాంతా సంభోగోత్సుక విముఖునిఁ గావించెను. మఱియు మోహనుండు చంద్రిక తండ్రియగు భీమవర్మను రప్పించి తమ వృత్తాంత మంతయుం జెప్పి యతనికిం గుఁతునం దసురాగాంకురము గల్గునట్లు జేసెను. విద్యావతి ప్రాగ్జన్మ సంబంధ బాంధవ్యంబునంజేసి తల్లిదండ్రుల నాదరిం చుచు వారి మన్ననలం బడయుచుండెను. ఇష్టము వచ్చినప్పుడు నిర్రుతి లోకములోనికి బోయి వచ్చుచుండును. మోహనుం డట్లిరువురు భార్యలతో మిత్రునితోఁ బంధువులతో నాకభోగంబు లనుభవింపుచు బెద్దకాల మారాజ్యము పాలించెను.

అని యెఱిగించి మణిసిద్ధుండు గోపా ! ఈ కథవలన గాశీమహాత్మ్యంబు దెల్లమైనదా ? యని యడిగిన వాడురమున జేయిపైచికొని స్వామీ ! కాశీమహిమం బెంత వింతగా నున్నది ? అహా ! ఎక్కడి కపిల ? యెక్కడి చంద్రిక ? యెక్కడి దేవ త్వము ? విచారింప నిందు మోహనునిప్రజ్ఞ యేమియు గనంబడదు. వారిద్దరు గంగలో బడి మృతినొందుచు వానినే పతి గావలెనని కోరుటచే మోహనుని కాభోగము పట్టినది. లేనిచో సిద్ధార్థునికైన పరాభవమే యైయుండును.

అయ్యగారూ ! మన మింక గాశీపురం బెన్నినాళ్ళకు బోవుదుము. ఎప్పుడు గంగలో మునుంగుదుము ? మనముగూడ నోడదాటునప్పుడు నావ మునిగిన బాగుం డును. దెరియొక పుణ్యలోకము బాలింతుమని పలికిన నవ్వుచు నాజడదారి యిట్లనియె.

వత్సా ! మనకట్టి తుచ్ఛభోగము లేటికి ? ఆ వృత్తిరహితమైన కైవల్య మందుదుముగాక. కాశీపురము కల్పవృక్షము కాదా ? ఎవరి కోరిక యెట్లుండునో యట్టి సంతోషంబు గూర్చును. ఇక కొలదిదినములలో నాయూరు చేరగలము. అందుజేరి మోక్షలక్ష్మి బడయగలమని పలుకుచు శిష్యు సంతోషపరచెను.

తదనంతరంబ.

ఉ. కావడి యెత్తి వాడు వెనుకం ఆనుదెంచుచు మున్ను విన్న నా
నావిధ సత్కథల్ మనమునం దలపోయుచు దచ్చమత్క్రియా
భావము లెన్నుచుంత బ్రణవంబు జపించుచు దీక్ష మోక్షల
క్ష్మీవిభవప్రమోది మణిసిద్ధుడు ముందుగుగన్ పథంబునన్.

197 వ మజిలీ

వి క్ర మా ర్కు ని క థ

క. చంద్రాననార్ధగాత్రా । చంద్రాంశుశ్వేతభూతిచర్చితగాత్రా
చంద్రార్కానలనేత్రా । చంద్రార్ధజటావిచిత్ర సాధుచరిత్రా॥

దేవా ! అవధరింపుము. మణిసిద్ధుం డమ్మజిలీయందు గాల్యోకరణీయంబులం దీర్చుకొని భోజనానంతరంబున దనచెంత వినయమితోత్తమాంగుడై నిలుపంబడియున్న గోపకుమారుంగాంచి చిఱునగవుతో నిట్లనియె.

క. నగరవిశేషంబుల జూ
డఁగఁబోయినవాఁడ గనఁబడఁడు నేఁటికి నీ
నగుమొగము గనఁగ నన్నఁడు
గగ వచ్చినయట్లు తోఁచెఁగద యదియేమో ?

వేగ వివరింపుమని యడిగిన వాఁడు ముసిముసి నగవులతో స్వామీ ! మీరెఱుఁగనిదిలేదు. నిన్న బెద్దదూరము నడచివచ్చుటచే నొడలు బడలియున్నది. నే నెందునుం బోలేకపోయితిని. అట్లయినను నేను మీరు నాకీయవలసిన కృతియందలి విషయవాదనగాను వినుడు.

గీ. విక్రమార్కమహారాజ చక్రవర్తి
సాహసౌదార్య వితరశౌర్యధైర్య
ముఖ్యసుగుణంబు లెన్నంగ మూఁడునరుసు
మేను గరుపొంద గలుగఁగ మానసంబు.

గీ. అక్కడక్కడ నట్టి కథాంతరములు
చెప్పితిరి తచ్చరిత్ర సంక్షేపముగను
మున్ను నాకిప్పు డది తృప్తి నొంపనమ్మ
హాత్మకథలెల్ల దెలుపు డాద్యంతముగను.

అని వేడుకొనుటయు సమ్మహాత్ముండు పరమానంద బంధురహృదయుండై మణివిశేషంబున దత్కథారహస్యములెల్లం దెలిసికొని యిట్లుం జెప్పఁదొడంగెను.

సీ. కాలకంఠుడు మహాకాలాభిధానుఁడై
యెందుభక్తులకోర్కె లిచ్చుచుండు
శైలకన్యక మహాకాళినాఁ పేర్పొంది
వసియించునే పురప్రాంగణమున
చంద్రాన్వయావనీ చక్రవర్తులు మున్ను
పాలించిరే మహాపట్టణంబు
మాళవదేశభూమండనంబై యొప్పు
పేర్మిమై నేపుట వేవసంబు

గీ. పుడమి మోక్షప్రదంబులౌ పురములేడు
నానిలో విశ్వకర్మచే బూని సకల
సంపదల కాస్పదముగ నిర్మింపబడియె
నేపురం బట్టి యుజ్జయినీపురంబు.

మహేంద్రాదిత్యుండను మహారాజు విపక్షబలసూదనుండై మహేంద్రుండువోలె న్నాప్రోలు పాలించుచుండెను. పార్వతీలక్ష్మీ సరస్వతులకు దులయగు శీలముగల సౌమ్యదర్శనయను భార్యతో బెద్దకాలము రాజ్యముజేసియు సంతానము బడయక నా

యొదయుదు పరితపించుచు మహేశ్వరు నారాధించుటయు నమ్మహాత్ముండు స్వప్నంబున సాక్షాత్కరించి నరేంద్రా! నీయంతశ్శుద్ధికి సంతసించితిని. ప్రథమగణ ప్రముఖుండగు మాల్యవంతుని యంశంబున త్రిలోకవిఖ్యాతుండగు సుతుడు నీ కుదయింపగలడు. రాక్షసాంశమువలన బుడమి జనించిన తుచ్ఛమ్లేచ్ఛులనెల్ల వధియింపగలడు. మఱియు యక్షరక్షః పిశాచాదులు భూతభేతాళాదులు వానివశంబున నుండగలవని యానతిచ్చి యా మృత్యుంజయుం డంతర్హితుడయ్యెను.

మేల్కాలగని మేల్కాని యజనపతి యపరిమిత సంతోషముతో మనీషులకు నూత్నరత్నభూషాంబరాది పారితోషికము లిచ్చి పుత్రోదయమును గురించి ముచ్చటింపుచుండ దత్పత్ని యంతర్వత్నియై శుభలగ్నంబున బుత్రరత్నమును గనినది. జన్మకాల లగ్నద్రేక్కాణ హోరాదులం బరీక్షించి వీడు త్రిలోక విఖ్యాతయశుం డగునని తెలియపరచిరి.

మహేంద్రాదిత్యుండును బుధజనస్తుత్య పురుషాపత్యసంప్రాప్తిం జేసి యుల్లాసము జెందుచు భూసురులకు షోడశమహాదానములం గావింపుచు జాతకర్మానంతరమున,

క. శోధించి విక్రమంబున
నాదిత్యుం బోలుకతన నన్వర్థముగా
భూధవుడు పెట్టె బట్టికి
నాదరమున పేరు విక్రమాదిత్యుడనన్.

మఱియు కులక్రమాగతుడగు సుమతియను ప్రధానమంత్రికి మహామతియనియు, భట్టియనియు నామంబులు గల పుత్రుండును పురోహితునికి శ్రీధరుండను నందనుండును ద్వారపాలుడు వజ్రాయుధుండను వానికి భద్రాయుధుండను పుత్రుండును జనించిరి. ఆ మువ్వురను రాజపుత్రునితో జతపరచి యా నరేంద్రు డాహార విహారశయ్యామజ్జన క్రీడా విశేషాదు లొక్కచోటనే జరుగునట్లు నియమించి యుచిత కాలంబునం జదువవేసి యుపాధ్యాయులవలన గ్రమంబున సకలవిద్యలు నేర్పించుచుండెను. గురువులు నిమిత్తమాత్రమున కేకాక విక్రమాదిత్యునకు వారివలన నించుకయు ప్రయోజనములేదు. సమస్తవిద్యలు నోజోబల తేజంబులు అహమహమికగా వచ్చి యతని నాశ్రయింపుచుండెను. మఱియు,

సీ. వేదశాస్త్రపురాణ వివిధాగమంబులు
కరతలామలకంబుగా నెఱింగె
నవరసోజ్జ్వల కావ్యనాటకాలంకార
సమితి నామూల చూడముగ జూచె
శృంగార కామశాస్త్ర ప్రపంచంబులు
పల్లవి పాటగా బరిచయించె

వారణస్యందన వాహనా రోహణ
క్రమమున మర్మ కర్మముల దెలిసె

గీ. నృత్యగీత విద్యా ప్రౌఢి నిర్వహించె
సకల దివ్యాస్త్ర శస్త్ర ప్రశ స్తిమించె
దేజమున నొప్పి భట్టి ద్వితీయుడగుచు
విక్రమాదిత్యు డసమాన విక్రముండు.

క. పూవునకు జన్మతోడనే
తావుల్ ప్రణవించునట్లు తద్బాలునకుం
భావమున సుగుణ పుంజము
లావిర్భావంబు నొందె సద్వృతరీతిన్.

రాజపుత్రుండు మవ్వర మిత్రులతోఁ గూడికొని యొకనాడు కేళీలాల సుండై యుద్యానవనంబునకు బోయి విహరింపుచు క్రీడాంతరమున నిట్లు సంభాషించెను.

విక్ర — భట్టీ! శ్రద్ధబట్టి గట్టిగా జూచుచుంటి వది యేమి పుస్తకము ?

భట్టి — మహాభారతసారము.

విక్ర — అందేమి యున్నది ?

భట్టి — ఇందు పాండవుల పరాక్రమము అద్భుతముగా వర్ణింప బడి యున్నది.

విక్ర — చాలు. చాలు. పాండవులకు బరాక్రమ మున్నదా ?

భట్టి — అటనుచుంటివేల? అర్జునుడు మహావీరుడు కాడా ? భీముని పరాక్రమ మేతన్మాత్రమే పరిహాస కల్పితమా ఏమి ?

విక్ర — కాదు. సత్యమే. పాండవులు వీరులే యైనచో శత్రువులు లక్క యింట బెట్టి నిప్పంటించినప్పుడు గుహామార్గంబునబడి రాత్రికి రాత్రికి నదులు దాటి యరణ్యము లతిక్రమించి మారువేషములతో బల్లె లజేరి బిచ్చమెత్తుకొని జీవింతురా ? అయ్యయ్యో! ఈ పని క్షత్రియ కులజులకెల్ల దలవంపులుగాదా ?

భట్టి -- అన్నా! అప్పుడు వారు పిరికిపందలై పారిపోయిరందువా ? ఏమి ?

విక్ర — సందియమేలా! కానిచో నప్పుడే పోయి దుర్యోధనుం బట్టికొని కట్టి ధృతరాష్ట్రు నెదుటబెట్టి నీపట్టి యెట్టిపని చేయఁజూనెనో చూచితివా ? అని యడిగిన తగిన శాస్తి చేయనే చేయుదురు.

భట్టి — పోనీ పరాక్రమశాలి కాకున్నను సుగుణశీలియని యొప్పు కొందువా ?

విక్ర — అతండు ప్రాకృతుడు వోలె విత్తసక్తుడుగాని విరక్తుడుకాడు.

క్షణభంగురములగు దేహభోగంబులకై పితామహుని గురువుల గురుపుత్రుల భ్రాతలం మామల బంధువుల నందరను జంపించె నింతకన్న నవివేక మున్నదా? తాను బట్ట భద్రుండై యెల్లకాల ముట్టికట్టుకొని యుయ్యేల నూగెనా యేమి?

భట్టి— పోనీ భీష్మ ద్రోణులు గొప్పవారని యొప్పుకొందువా?

విక్ర— పెద్దల నాక్షేపించుటకాదు గాని వారియందున్న దోష మెవ్వరి యందును లేదు. వినుము. ఏ లోకములోనో నే రాజ్యమం దేకాలమందైన నెట్టి యపరాధము జేసినను రజస్వలయైన యాడుదాని సభకీడ్చుకొనివచ్చి కట్టిన పుట్టంబులు విప్పి యవమానపఱచిన వారెవ్వరైనం గలరా! మహాసభలో నట్టి దుష్టచర్య సేయు చుండ సి. సీ. యని వారివంక పెడ్డగుడ్లతో మిడుతు మిడుకుతు చూచుచుండెడి భీష్మ ద్రోణులు పెద్దమనుష్యులే? వేతనభుక్కు ద్రోణుని మాటయటుండనిమ్ము భీష్మని కేమివచ్చినది. అతండు రెండుకన్ను లెత్తిచూచిన దుర్యోధనుండు నిలువఁగలఁడా? వాఁడు చేయు దుష్టకార్యములకుఁదోడు పోవుచుండలేదా. ఉత్తర గోగ్రహణమునకుఁ దానుగూడఁ నేమిటికిఁ బోవలయును? రానివిన శిరచ్ఛేదముఁ జేయునాయేమి? దుర్యోధనుఁడాడిన మాటకుఁ బాడిన పాటకు దాసుడైవుచుదు భీష్ముఁడు ధర్మాత్ముండనిన నెట్లు సమ్మతింతును? తానొక్కటియుఁ జేయలేదు. కాని శాంతిపర్వమంతయు ధర్మములతోఁ గుప్పివైచెను.

భట్టి— కర్ణుఁడు వితరణశాలి యనిన ననుమోదింతువా?

విక్ర— సరి సరి తమ్ముఁడా! నన్నుఁ బరనిందాసహిష్ణునిఁగా దలంచు చుంటివా ఏమి? వారు మహానుభావులు వారి గుణదోష తారతమ్యంబు లెన్న నేనెంత వాఁడను. సాధ్వీశిరోమణియగు ద్రౌపది నవమాన పఱచుచుండఁ జూచి యూరకొనిరని కోపముతో నట్లంటి నా పాపము శమించుఁగాక.

భట్టి— అన్నా! నీ వనినట్లు వారియందుఁ గొన్ని లోపము లగుపడు చున్నవి కాని వాని నెన్నుటకు మనకధికారములేదు.

శ్రీధరుఁడు— అన్నా! విక్రమార్కా! నేఁడు శుక్రవారము రాత్రి మహాకాళియాలయములోఁ జాత్రామహోత్సవములు పెక్కులు జరుగును. పోయి చూతమా?

విక్ర— ఆ యాలయ మేమూల నున్నది?

భద్రాయుధుఁడు— శ్రీధరా! నీ వనవసరము మాటలాడకుము. చీఁకటి పడుచున్నది. ఇంటికి బోకున్న నుపాధ్యాయులు కోపింతురు.

విక్ర— శ్రీధరా! వీఁడు నీకు గనుసన్నఁజేసి మాట్లాడుచున్నాఁడేమి? అందుఁ బోఁగూడదా యేమి?

శ్రీధ— (నవ్వుచు) బోఁగూడదని రాజుగారు శాసనముజేసి యున్నవారట నే నెఱుఁగను.

విక్ర — భద్రా! నిజము చెప్పుము, లేకున్న నిన్ను మా మిత్రులనుండి తొలగింతుము.

భద్రా — దేవా! మఱి యేమియును లేదు. ఆ దేవి కోవెల ముంగల నగాధ మగు తటాకి మున్నది దుడుకుతనంబున నందుఁ బడుదురనియు నాయమ్మ రూపము భయంకరముగా నుండుటఁ జూచి వెఱతురనియు మనల నెప్పుడు నందుఁ బోనీయఁ గూడదని తద్వార రక్షకుల కాజ్ఞాపించిరి. అందుఁ బోయి వారిచే నాటంక పెట్టఁబడ నేల ? యని యట్లంటిని. మీకడ రహస్యములుండునా !

విక్ర — అమ్మవారి యాకారము చూచి వెఱచుటకు మనమంత చంటి పిల్లలమా ? మనమీదగలము తటాకము లోతుగానున్న నేమి ? దీనికి వేరెద్దియో కారణ ముండునేమో భట్టీ విచారింపుము, శ్రీధరా! నీ వెప్పుడైన నాలయము లోపలికి బోయి చూచితివా ?

శ్రీధ — పలుమారు మా తండ్రితోఁబోయి చూచితిని.

విక్ర — లోపల నేమి వింత లున్నవి ?

శ్రీధ — అమ్మకచెల్లా! కన్నులు పండువుగా నుండును. మన కోటవలె జుట్టుఁ బ్రహరి యెత్తుగా నున్నది. తూరుపున నుత్తరమున ద్వారములున్నవి. లోపల గోడ నంటి చండికాలయములు కాంచన మణిశిఖర శోభాపగద్గగితములై పెయికి మించి యున్నవి. శాతకుంభ స్తంభ విభ్రాజమానంబులగు కళ్యాణమంటపములు నూఱునకుఁ దక్కువ యుండవు. కాంచన ధ్వజ స్తంభములు కింకిణీ చయాంకితములై తాళ వృక్షముల వలె నందందు స్థాపింపబడియున్నవి. మఱియు నమ్మవారి ముఖ మంటప శిఖరంబులు నవరత్న శిలావినిర్మితంబులై కన్నులకు మిరిమిట్లు గొల్పుచుండును. అందు రాత్రుల నొక దీపమే సహస్ర దీపములవలె మణులఁ బ్రతిఫలించి కనంబడు చుండును.

ఏఁడు ముఖమంటపములు దాటి లోపలికిఁ బోయిన మహాకాళి విగ్రహము భయంకరాకారముతో నోరు దెఱచుకొని, అగ్నిజ్వాలవలె వ్రేలాడు నాలుకతో ధవళ కుంభాభమ్ములగు దంష్ట్రలతోఁ గనంబడును. భద్రుఁడనినట్లు హటాత్తుగాఁ జూచిన వెఱపుగలుగక మానదు. కపాల మాలికలు వ్రేల నవరత్నోజ్వల భూషణములచే నలంకరింపఁబడి కాల్రిక్రింద దేనినో త్రొక్కిపెట్టి సింహముపైఁ గూర్చుండునట్లాశక్తి విగ్రహ మొప్పుచున్నది. ఆ గుడికి దక్షిణ దెస నానాకుసుమ ప్రసవతరు లతావిలాసములచే నొప్పు పుష్పవనము నాటఁబడి యున్నది. ముఖమంటపమున కల్లంత దవ్వులో విశాలరమణీయమగు తటాకము విరాజిల్లుచున్నది. నాలుగు దెసల స్ఫటిక సోపానములు గలిగి కువలయ కమల కల్హార వాసనలు నాసాపర్వము గావింప మధుపఝంకార ఘుఘరితంబైన యొడ్డుకోలను చుట్టు తీరమున సముష్నత [illegible] సమాచ్ఛాదిత తటాకార్థభాగంబై మఱింపృష్టం బొందు ప్రకాశించుచున్నది. ఆ సరసిలోఁ

త్రిశాలాగ్రమగు నుక్కు కంబమొకటి గన్పట్టుచున్నది. ఆ ప్రదేశమున నింక ననేక విచిత్రము లున్నవని చెప్పుదురు. నన్నా దెసకు బోనిచ్చిరికారు. అనిశ్రీధరుఁ డాకా కాలయములో నున్న వింతలన్నియు నెఱింగించెను.

విక్రమార్కుండు విని యోహో! యిన్ని విశేషములు మన యూరనుంట నెన్నఁడుం జెప్పితివి కావే? కానిండు నేఁడంటఁబోయి చూతము రండు. లెండు లెండని పలికిన విని భట్టి యిట్లనియె. మీ తండ్రిగారే కారణము చేతనో మనల నందు రానీయవలదని యాజ్ఞాపించినారఁట. దాని యానతి దాటిచే మనమెంత వారమైనఁగావలి వారందుఁ బోనిత్తురా? కావున రేపు ప్రొద్దున్న నర్చకుల నాశ్రయించి వారివెంట లోనికిఁ బోవుదము గాక. ఇప్పుడు పోవలదని యుపాయము చెప్పిన నామాట కందఱు సమ్మతించిరి. అర్చకుల నే నెఱుంగుదు. మా యింటి ప్రక్కనే వారి లోగిలి. ఈ రాత్రియే మాటాడి యుదయంబున లోపలికిఁ దీసికొని పొమ్మని యడిగెద ననుటయు విక్రమార్కుండు తన వ్రేలి యుంగర మొకటిఁ దీసి యిది యా యర్చకునికిఁ గానుక యిచ్చి యభీష్టము దెలుపుము. అంతయు నతండే చేయఁగలఁడని చెప్పి యా యంగుళీయక మతని కర్పించెను అందఱు లేచి నిష్క్రమించిరి.

అని చెప్పి యప్పటికిఁ గాలాతీతమగుటయు మణిసిద్ధుండు అవ్వలి కథ పైమజిలీయందుఁ జెప్పఁ దొడంగెను.

198 వ మజిలీ

ఉట్టికోసిన కథ

విక్రమాదిత్యుని సౌందర్యము త్రిభువ నాశ్చర్యకరమైయున్నది. కంతు వసంత జయంతాదు లతనితోఁ బోల్పఁదగరు. అతని సుగుణంబులు వర్ణింప సహస్ర ముఖునికైనఁ బెద్దకాలము పట్టును. పండ్రెండేఁడుల వయసు నాఁటికే సకల విద్యలు గ్రహించెను. చెక్కుటద్దముల వంటి బుగ్గలు గిల్లిన పాలు గారుచుండెను. మీసము లైన రాలేదు. కొరమ తుమ్మెదలం దెగడు నిగనిగని కురు లరుదుగ వెనుక జీరాడ మెలగుపై కెగసివచ్చిన చంద్రబింబంబు డంబున నతని మొగంబు మెరయుచుండెను. నవ్విన రదనద్యుతు లెల్లెడ వ్యాపింప ముద్దులు మూటఁగట్టుచుండును. పలికినఁ దేనె లొలుకు చుండును. ఆ కర్ణాంత విశాలములగు నేత్రములు విప్పి చూచినఁ గరుణా రసము దొప్పఁదోఁగుచుండును. అతండు వీరపురుషవేషముతో నశ్వారూఢుండై రాజ మార్గంబున నరుగుచుండ నిత్యము క్రొత్తవానివలె మత్తకాశినులు చిత్తజాయత్తచిత్తులై వింతగాఁ జూచుచుందురు.

ఎప్పుడు తెల్లవారు నెప్పు డా కాశికాలయమునకు బోతునని తలంచుచు విక్ర మార్కుం డారాత్రి నిద్దుర పోలేదు. తెల్లవారినతోడనే యతండు [illegible] [illegible] వాకిటి ప్రహరము [illegible] చేసికొనుచున్న సమయంబున

ముప్పురు మిత్రులు నతని యొద్దకుఁ వచ్చిరి. శ్రీధరా! రాత్రి యర్చకునితో మాట్లాడితివా ? ఏమనియెనని యడిగిన నతండు రాజపుత్రా! అర్చకుఁడు మొదట నేమో చెప్పఁబోయెంగాని నీ యుంగరము ఇచ్చిన వెనుక మోము వికసింప మనసార నంగీకరించి యుదయభోగ సమయమునకే రమ్మని చెప్పెను.

వేళయైనది పోవుదము లెండని పలికిన విని సంతసించుచు రాజపుత్రుండు లోపలఁ బట్టు పుట్టంబులం గట్టికొని పైసంగీలు దొడగి యుపహారములఁదెమ్మని నియోగించి పూజారి యెఱింగించిన తటినమ్మవారి యుత్తరగోపురము దరికిఁ బోయి నిలువంబడియెను. వారి రాకకై యెదురుచూచుచున్న యర్చకుడు రాజపుత్రు నమస్కారము లందికొని చేయి పట్టుకొని ముద్దు పెట్టుకొనుచు ద్వారపాలునితో నీ బాలుని దేవతాదర్శనమునకై తీసికొని పోవుచున్నవాఁడ నితండు భర్తృదారకుం డెఱుఁగుదువా ? అని పలికిన విని వాఁడు లేచి నమస్కరింపుచు స్వామీ! రాజశాసనము మీరు వినలేదా ? సెలవు లేనిదే రాజపుత్రాదుల నీ యాలయములోనికిఁ బోనీయవలదని ప్రభు వాజ్ఞాపత్రిక పంపియున్నాఁడు. పోనిచ్చిన మాకు మాటరాదా? అనుటయు నర్చకుండు సరిసరి మాటలకు నేమిటికి ? వెంటఁబెట్టుకొని తీసికొనిపోయి యమ్మవారి దర్శనముఁ జేయించి యిప్పుడే తీసికొని వచ్చెద నంతలో నేమి యుపద్రవ మున్నది. ఇంక కొలది కాలములో నీతండే మనకు ప్రభువు. ముందు పనులు విచారించి యదలించిన వాఁడు జడియుచు స్వామీ! మొరుపులం దెలియనంత వేగము తీసికొని రావలయుం జుఁడీ యని పలుకుచు సలాము చేసి వారిని లోపలికిం బోనిచ్చెను.

అప్పు డాయర్చకుండు వారివెంటఁ బెట్టుకొని తీసికొనిపోయి లోపలి విశేషములన్నియుం జూపుచు వెలుపెలి నాయా దేవతా విశేషముల తెఱంగెఱింగించుచు గోపుర ప్రాకారమంటపాదుల గట్టించిన వారి పేరులు శిలాశాసనంబుల జదివి వినిపించుచుఁ బ్రదక్షిణ పూర్వకముగా గర్భాలయంబునకుఁ దీసికొనిపోయి కర్పూరము వెల్గించి దేవీ విగ్రహ విశేషంబులన్నియుఁ జూపుటయు నా నృపనందనుం డమందానంద తుందిల హృదయారవిందుండై సాష్టాంగ నమస్కారము గావింపుచుఁ జేతులు జోడించి నిలువఁబడి యమ్మవారి నిట్లు వినుతించెను.

శ్లో॥ జయమహిషాసుర మారిణి దారిణి దురదానవస్య శూలకరే
జయ మహోత్సవ కారిణి ధారిణి భువనత్రియస్య మాతృవరే!
జయజగదభినుతచరణే శరణే నిశ్శ్రేయసస్య భక్తానాం
జయకృత భాస్కర కిరణే హరణే దురితాంధకారబృందానాం॥

క. దేవీ ! నీపదయుగళా
బ్జంబుల భక్తివెలయ సేవింతు సదా
పాపంబున నీభక్తునం
గావుము సన్నుతుడు భద్రకాళీ ! కాళీ

అని నుతియింపుచుఁ బ్రసాద మందుకొని దుర్గగుడి నిర్గమించి యందొక మూల రుధిరమేదో మాంసకర్దమ దుర్గంధబంధురమై యున్న విశాల వధ్యశిలాఫలకముం గాంచి రాజకుమారుం డేవగించుకొనుచు నిదియేమని యడిగిన నర్చకుండు రాజపుత్రా! ఆవలించుఁ దాము మ్రొక్కిన మ్రొక్కులు మహిష కుక్కుట మేష ప్రముఖ జంతుసంతతులఁ దెచ్చి యమ్మవారికి బలి యిచ్చుచుందు రిది వధ్యశిలయని యెఱింగించి నంత స్వాంతమున వేరిజనింప నిట్లనియె.

అక్కటా! అమ్మవారు నోరులేని జంతువుల బలవంతమునఁ దెచ్చి చంపి సంగాని కామ్యము లీయదా? అయ్యయ్యో! సకలనిశాచర ప్రపంచక రక్షకురాలగు కాత్యాయనియే, పెద్దపులివలె మాంసాశన మపేక్షించినచో రక్షించువా రెవ్వరు? ప్రభావ ప్రకటనమున కిదియా నిదర్శనము. తానపర్ణయై తపంబు గావించి యీశ్వరు నర్ధదేహ మెక్కిన దుర్గ యిట్టి తుచ్ఛపు కోరికల గోరుట విపరీతము కాదా! అని యాక్షేపించిన విని యర్చకుం డిట్లనియె.

రాజపుత్రా! అట్లనవలదు. ఈ భక్తిప్రభావ మత్యద్భుతము. ఎంతెంతియో దూరము నుండి వచ్చి బ్రాహ్మణులు గూడ బలి యిచ్చి పోవుచుందురు. అపరాధము చెప్పికొనుమని బోధించిన రాజనందనుఁడు నిజమాడిన నామెకు నిష్ఠురమేల రావలయు. నామె చేయుచున్న పని తప్పని మున్ముందీకిం బలుకుచున్నవాఁడ. ఆకలంగులం దీని పొట్టనిండించు కొనరాదా? ఖడ్గపాతవ్యథ సైరింపక యీ మృగంబు లెంత పరితపించునో జాలి యుండవలదా? అని యనేక ప్రకారంబుల జంతుహింసా ప్రతికూలములగు మాట లాడుచు నటంగదలి సుమనోహరంబై నందన వనంబునుం బోలి యున్న పుష్పవనంబున కరిగి యందలి ప్రసూనవాసనల నానందింపుచుఁ దూరుపు దెసకు వచ్చి హంస కారండవాది జలవిహంగకూజిత మనోహరమైయొప్పు కాసారంబు సోయగం బభివర్ణించుచుఁ బ్రాక్తీరంబు జేరి యందలి విశేషంబులఁ బరికింపుచు వటశాఖాపినద్ధమగు నుట్టియు దానిక్రిందులుగాఁ ద్రిశూలాగ్రమగు నినుపకంబంబునుం గాంచి యిదియేమని యడిగిన నర్చకుం డిట్లనియె.

భర్తృదారక! తద్వృత్తాంత మంతయు నా శిలాస్తంభ కీలితమందు తామ్రశాసనంబు చదివినఁ దెల్లము గాఁగలదు. నేఁపు మరల వత్తురుగాక నేఁటికిఁ బొద్దు పోయినది పోవుదము రండని పలుకగా వినిపించుకొనక విక్రమాదిత్యుండు సత్వరంబున నా స్తంభంబు దాపునకుఁ బోయి యా శాసనం బిట్లు చదివెను.

ఉ. ఈ వటవృక్షశాఖలపయిం దగిలించిన యుట్టియెక్కి యి
ట్లావిధిఁ జేతులై దును వెసంగదెగఁగోసి యసింత్రిశూలధా
రావినిపాతితాంగుడయి ప్రాణముల న్విడనాడ వానికే
దేవి ప్రసన్నయై యభిరతం బొసఁగూర్చు నభీష్ట కామ్యముల్.

అని యున్న పద్యము మున్మారు పఠించి యా శాసనము లిఖించి యెంత

కాలమైనదని యర్భకు నడుగుటయు నతండు రాజపుత్రా ! ఇది వ్రాయఁబడి యెంత కాల మైనదో యెవ్వరికిం దెలియదు. నేను గాక మా తాతగాక యతని ముత్తాతయు నెఱుఁగడని చెప్పిన విని విక్రమార్కుండు మీ రెఱిఁగిన తరువాత నిందు వ్రాయఁబడిన రీతి నెవ్వరుం జేయలేదా ? అనుటయు నా పూజారియు నట్లు చేసినచో నీ యుట్టి యిట్లేల యుండెడిని ? తెగి పడి యుండదా ? అని యతం డుత్తరము చెప్పెను. అప్పు డాచాచపట్టి దరహసితవదనారవిందుఁడై యోహో ? అనుటకుఁ గామ్యసిద్ధియింత చేయవసుంత బలు లిచ్చి యన్యజీవనముల హింసింప నేమిటికోయని పలుకుచు భట్టి నీవాయుట్టి యెక్కి చేరులు తెగఁగోయలేవా ?

భట్టి — అమ్మయ్యో ? అట్లు కోసిన నా ప్రిశూలాగ్రిమునఁ బడి సమయనా ?

విక్ర — సమసిననేమి ? అమ్మవారు ప్రత్యక్షమై యభీష్టముల నిచ్చునంట కాదా !

భట్టి — ఏమో. అది యెంత సత్యమో అట్టి సాహసము నేను చేయఁజాలను. ఆ ప్రత్యక్షఫలంబుకన కనపడు ప్రత్యక్ష శరీరమును నొవ్వఁజేయనేల ?

విక్ర — సత్యమని నమ్మినచో చేయవలయును. మోక్షము పరాత్మప్రత్యక్షముగాదా? అందులకై యోగులు దేహమునెంత క్లేశపరచుచుందురో చూడ లేదా ?

భట్టి — ఏమో బాబు ! ఆ త్రిశూలము జూడ నా మేనఁ గంపము జనించుచున్నది. వేగ మింటికిఁ బోవుదము రండు.

విక్ర — శ్రీధరా ! నీవాయుట్టి యెక్కలేవా ?

శ్రీధ — ఉట్టిమాట యటుండనిండు. చెట్టే యెక్కలేను.

విక్ర — భద్రా ! నీవో ?

భద్ర — నా కట్టిసాహసము లేదు. మహారాజా !

విక్ర — అర్భకుఁడా ! నీవైన నట్లు చేయరాదా ? యభీష్టములఁ బడయుదువు గాక.

అర్భ — తండ్రీ ! నా కట్టి సాహసమే యున్నచో నీ పూజారితనమేల చేసికొందును.

విక్ర — ఆహా ! ఈ శాసనము లిఖించి యెంతో కాలమైనను నొక్కఁడుండు నిందలి నిజానిజంబులు పరీక్షించినవాఁడు లేకపోయె. లోకమెంత వ్యక్తిశూన్యమైనది ? దీని యదార్థము త్రుటిలో నేను గనుంగొనియెదఁ జూడుఁడని పలుకుచు.

మ. కటిచేలంబు బిగించి కేశములు చక్కంజుట్టి చేతుల్ సము
త్కట భంగిన్నవి రాచిలేచి వెస నుత్సాహంబు దీపింప నా

పటుభూజతము నెక్కి విక్రముఁడు దుర్వారంబుగానుట్టి చెం
గటకుం బోయెఁ దదాప్తలోక్కట మహాక్రందంబుగావింపగన్.

అప్పుడు భద్రాయుధుం డవ్విధంబు తండ్రికి తెలియఁగింప నతిరయంబున రాజమందిరంబునకుం బరుగిడుకొని పోయెను. శ్రీధరుండు అయ్యో! అయ్యో! ఎట్టి సాహసము. ఎంత ముప్పు. త్రికూటాగ్రమున బడినఁ బ్రతుకుదువా? ప్రాణ మిత్రమా! మిత్రుల విడిచిపోయెదవా వలదు. వలదు నిలు నిలు దిగు దిగు మని యేడ్చుచు నఱచుచుండెను.

భట్టియు వయస్యా! శ్రీధరుఁడు నీ నిమిత్త మెట్లు దుఃఖించుచున్నాడో చూడుము. నాదెస జాడవేమి! ఇఁక మాతో మాటాడవా? ఇంత యక్కటికములేని వాఁడ వైతివేమి? అయ్యో! తపఃపూజారి తనకు శిరచ్ఛేదమగునని పరితపించుచున్నాఁడు. జాలిగలవాఁడవు వా. కొరకైన నీయుద్యమము మానుము. కత్తితీయకుము తీయకుము చేరలు కోయకుము. ఆ ఆ. నిలు నిలు నాతో మూడుమాటలాడి నీయిష్టమువచ్చినట్లు చేయుము. క్షణములో మనకు వియోగము గలుగుచున్నది. యొక్కమాటయైన నాడి యుట్టి కోయుము. తండ్రీ! నీయట్టిపుత్రుండు మాకు దొరకునా? అని దుఃఖింప జీవసగవృతో వెఱ్ఱికారలు మీ క్రియాతురతతో బనిలేదు. నేనెందుబోయెద శోకింపకు డని పలుకుచు నుట్టిలో గూర్చుండి త్రాళ్ల సవరించుకొనుచుండెను.

భద్రాయుధుం డతిరయంబున బరుగిడికొనిపోయి మహేంద్రాదిత్యునితో మహారాజా! నీ కుమారుండు కాళికాలయంబునకుం బోయి మఱ్ఱికొమ్మకు ద్రేలంగట్ట యున్న యుట్టి యెక్కి దాని త్రాళ్ళు గోయ యత్నించుచున్నాఁడు. మే మెంతచెప్పినను వినలేదు. త్రాళ్ళుతెగిన, గ్రింద తటాకములోనున్న శూలాగ్రముపై బడి ప్రాణములు విడుచును. వేగవచ్చి వారింపుడని కేక పెట్టెను.

ఆ మాట విని యా యొడయఁడు పిడుగుపడిన ట్లదలుచు నేమీ! ఏమీ. విక్రముఁ డాగుడిలోని కెట్లు పోయెను. ద్వారపాలు రెట్లు పోనిచ్చిరి. వీడు దుడుకువాఁ డనియే యట్టిశాసనము గావించితిని. అయ్యో! అయ్యో! అని యరచుచు నొండు విచారింపక వీధింబడి పరుగిడ దొడంగెను. పరివారము గుంపుగా వెంటబడినది. వారు వపురౌతులు గుఱ్ఱములెక్కి ముందు పరుగిడిరి. పౌరులందఱు పరితాపముతో నాకోవెల దెసకే పరుగిడుచుండిరి.

యమ్మేదినీపతి పాదచారియై కొంతదూరము పోవునంతకు గుఱ్ఱపురౌతు లెదురువచ్చి జయమహారాజా! యువరాజు కుశలియై యున్నవాఁడు అని చెప్పిన విని యతఁడు వారికి బారితోషిక మిచ్చి మెల్లగా నా యాలయంబునకుం బోయెను.

ఆహా! ఏమి సాహసము. ఏమి ధైర్యము. ఏమి చొరవయని జనులారక విక్రమార్కుని సుగుణంబులం బొగడుచుండిరి తత్ప్రదేశమంతయు పౌరులచే నిండింప బడినది. జనుల దప్పించుకొనుచు మహేంద్రాదిత్యుఁడు అల్లన లోనికింబోయి యేడీ!

దుడుకుపట్టి ఎందున్నవాఁడని యడుగుచుండ నక్కుమారుండు వినయవినమితోత్తమాంగుఁడై యతనిఁదండ కరుదెంచి నమస్కరించుటయు దీవించుచు గౌఁగిటం జేర్చుకొని యిట్లనియె.

అమ్మయ్యా! ఇప్పటికి నాడెందము కుదురుపడినది. అబ్బా! యీ సాహస మెవ్వరిని బాధించితినో నాపరితాప మిట్టిదని చెప్పఁజాలను. భట్టీ! ఇటురా; ఏమి జరిగినది! ఉట్టికోసెనా; కోయకుండ వచ్చెనా! అని యడిగిన భట్టి యిట్లనియె.

మహారాజా! అతండు పట్టినపట్టు విడుచునా! ఉట్టి కోయకుండ దిగువాఁడే బాబూ వీనిస్నేహము జేయఁగూడదు. చెట్టెక్కి యుట్టికోయవలదని యెంత బ్రతిమాలినను వినిపించుకొనక చిరునగవుతో నాయుట్టిలో గూర్చుండి యించుకయు సంశయింపక వెరపక భయపడక యెడమచేత నాయుట్టి త్రాళ్ళన్నియుం గలిపి పట్టుకొని కుడిచేత గత్తిం బూని పరపర గోసిపారవైచెను.

అప్పుడు తళుక్కుమని యొకమెఱుపు మెరసినట్లై మాకన్నుల జీకటి గ్రమ్మినను ముహూర్తకాలము మాకేమియు గనంబడలేదు అందు లట్లు నిలువంబడితిమి అంతలో మా మిత్రుండు ఘంటలు మూఁగాక తటాకతీరంబున గ్రొత్తపన్నెతో నిలువంబడి యుండ జూడఁగంటిమి. పరుగున బోయి కౌఁగలించుకొంటిమి. ఇంతియ మే మెఱింగినది తరువాయి కథ యతండే చెప్పవలయునని పలికిన విని యా నృపతి పోనిమ్ము అపద దప్పినదికదా. పిమ్మట జెప్పుదువులే యని పలికి యప్పుడింటికిం దీసికొనిపోయెను.

మహాకాళి రాజకుమారునికిఁ బ్రత్యక్షమై యనేకవరంబు లిచ్చినదని పౌరులెల్ల వింతగాఁ జెప్పుకొనుచుండిరి. ఆ వార్తవిని మరునాఁడు భట్టివిక్రమార్కునితో వయస్యా! నిన్నటుట్టి కోసినపిమ్మట నేమిజరిగినదియో మాకుఁ దెలియలేదు. అమ్మవారు ప్రత్యక్షమై నీకు వరంబులిచ్చినదని గ్రామములోఁ జెప్పుకొనుచున్నారు. మా కప్పుడు కన్నులు జీకట్లుఁ గ్రమ్ముటచే నేమియుం దెలిసినది కాదు. ఇంతలో మీతండ్రి నిన్నంతఃపురమునకుఁ దీసికొని పోయెంగదా! ఏమి జరిగినదియో యదార్థము జెప్పుమని యడిగిన నతం డిట్లనియె.

మిత్రులారా! వినుండు ఉట్టిం గోసి నే నాత్రికూలాగ్రమునం బడఁబోవు నంతలో నా మహాకాళి దయారసపూరితచిత్తయై మెత్తని తన చేతులు రెండును సాచి నన్నందుఁ బడకుండఁ బట్టికొని పాదపీఠమునకు లాగికొనుచు ముద్దుపెట్టుకొని యుపలాలించుచు వత్సా! నీ సాహసధైర్యసత్వములకు సంతసించితిని. నీకు సాహసాంకుఁడని బిరుద మొసంగితిని. వేయిసంవత్సరము లవిచ్ఛిన్నముగా నీరాజధానిఁ బాలింపఁ గలవు. నీకీర్తి మూఁడులోకంబులు వ్యాపింపఁగలదని పలుకుచు నీ యభీప్సితంబులం దెలుపు మొసఁగుదునని యడిగిన స్తుతిపూర్వకముగా నేనిట్లంటి.

అంబా! అస్థిరంబులగు భోగంబులయందు నా మనసభిరుచి వహింపదు.

వేయేండ్లు రాజ్యము చేసినను నెప్పటికైన నవనవనయున్నదియా లేదా ? సకలలోక నాయికవగు నీవు ప్రత్యక్షమై సన్నీక్షించిరిని వింతకన్న మిన్న యేమున్నది. అయినను గోవుకొను మందిని కావున నిన్నొకిండు ప్రార్థించుచుంటి వినుము.

తల్లీ ! నీవాదిశక్తివి. ఈ భూతకాలంబులన్నియు నీవు గన్నుమూసిన నశించును. కన్నుదెరచిన వసించును. ఇట్టి నీవు పెద్దపులివలె మృగబలి నాసించుట నాకు సిగ్గగుచున్నది. నేటి దుదనుండి యట్టి బలు లంగీకరింపనని నాకు వరంబిత్తు వేని మహాసామ్రాజ్య ప్రదానముకన్న నెక్కుడుగా సంతోషించెద నిదియే నా యభీష్ట మని పలికిన విని యాలోకజనని చిఱునగవుతో నన్ను మఱియు ముద్దుబెట్టుకొనుచు బాలా ! నీకి మేలుబుద్ధిలెక్కడ కలిగినవి. ఆహా నీ సుగుణంబులు గణనీయంబులని పొగడుచు నిట్లనియె.

కుమారా ! నీకు నిజము చెప్పుచున్నాను వినుము. గతానుగతికోలోకః అను నార్యోక్తి వినియుంటివా ? పశుబలియిండు మీయభీష్టముల దీర్తునని నేనెవ్వరితో నైనఁజెప్పితినా ? ప్రజలందరు నిజము దెలిసికొనలేక ఫలాపేక్షంజేసి యొకరు చేసిన పనియే రెండవవారు చేయుచుందురు. అంతియకాని యది మదాదేశము కాదు. అయి నను నీవడిగితివి కావున నింతటినుండి యించట్టిపని జరుగకుండ కాసించెదనని పలికి యద్దేవి యంతర్హితురాలైనది.

ఇంతలో మీరు నాచేరువకు వచ్చిరని యెరింగించుటయు విని భట్టిషర్ష పుల కితగాత్రుండయి యతని గాఁగలించుకొని రాజపుత్రా! నీయట్టి యుత్తములకు మిత్రుల మని చెప్పికొనిన మాకు విఖ్యాతిగలుగు. నీవఖండ సామ్రాజ్య ధురంధరుఁడ వయ్యెద వని పెద్దగా వినుతించెను.

అని యెఱింగించి పైకథ పైమజిలీయిందుఁ జెప్పందొడఁగెను.

199 వ మజిలీ.

విక్రమార్కుని రాజ్యప్రాప్తి

శ్లో॥ ఉత్సాహసంపన్న మదీర్ఘసూత్రం
క్రియావిధిజ్ఞం విషయేష్వసక్తం
శూరం కృతజ్ఞం దృఢనిశ్చయంచ
లక్ష్మీః స్వయం వాంఛతివాసహేతోః.

మహేంద్రాదిత్యుఁ డొకనాఁడు భార్యతో దేవీ ! చిరంజీవి ప్రాయంబునఁ జిన్నవాఁడైనను సద్గుణగణంబులచే లోకుల నాకర్షించుచున్నవాఁడు. మనపట్టిని యోగ్య [illegible] ప్రజలు నమ్ముచున్నారని నిర్ధారించుచున్నారు. దేశదేశముల [illegible] పిల్లల నిత్తుమని చక్రవర్తుల వార్తల నంపుచున్నారు. స్వయంవర విధముల [illegible] వివాహమాడుదనని భట్టిముఖమునఁ దెలియఁ జేసియున్నాడు. మఱియు

దిగ్విజయము సేయుటకై దండయాత్ర కనుజ్ఞ యిమ్మని కోరుచున్నాఁడు. తదీయ సాహసవితరణాదిగుణంబుల నగ్గింపుచు భూపాలురనేకులు నాకుఁ బత్రికలు వ్రాయుచున్నారు. మనము పెద్దవార మైతిమి. వాని రాజ్యపట్టభద్రుంజేసి వారణాశీపురంబున కరుగదమని పలికిన నామెయుఁ జాల సంతోషించినది. ప్రజలావార్త విని వృద్ధరాజు నభినందింపుచు దమయుత్సాహమును వెల్లడించిరి. శత్రువులు దల్లడించిరి, మిత్రులుప్పొంగిరి. నాస్తికులు పొరలిల్లిరి.

మహేంద్రాదిత్యుం డొకశుభముహూర్తమునఁ జతుస్సముద్రోదకములఁ దెప్పించి మహావైభవముతో విక్రమార్కునిఁ బట్టాభిషిక్తుం గావించి దీవించుచు నిట్లనియె. వత్సా! దేవతలుఁగూడ నీయందుఁ బ్రీతులై యున్నారని వినుచున్నారము. దేవరక్షితుండవగు నీకేకొఱంతయు నుండదు. కాని నీయందుఁగల ప్రేమచే నన్నిట్లు వాచాలునిఁ జేయుచున్నది వినుము. లక్ష్మీమదము, నూత్నయౌవనగర్వము, అమానుషశక్తి, ప్రతిభ, ప్రభుత్వాతిశయము ఇవి యొక్కటియే సర్వానర్థములకు మూలమైనవి. అన్నియుఁ గలసినఁ జెప్పవలసినది లేదు. రాజ్యమదావిష్టులగు రాజులు కన్నులు మూసికొని పోయి తమ్ము దా నెఱుంగక పూజ్యులఁ బూజింపక గురువుల మన్నింపక మిత్రుల నాదరింపక చూచుటయే మహోపకారము, పలుకుటయే సామ్రాజ్యార్పణముగాఁ దలంచుచు గర్వాభిభూతులై పెద్దల మాట వినక తామే సర్వజ్ఞులమని తలంచుచుందురు.

అతికుటిలకష్టచేష్టాదారుణంబగు నిట్టి రాజ్యతంత్రంబున సక్తుండవు కాక మహామోహాంధకారంబు ప్రజ్ఞాదీపంబున నణంగఁ ద్రొక్కుచు జనులచేఁ బరిహసింపఁబడకుండ సాధువులచే నిందింపఁబడక, గురువులచేఁ దిరస్కరింపఁబడక, విద్వాంసులచే శోచింపఁబడక, విటులచే నవ్వఁబడక సేవకవృకంబులచే వంచింపఁబడక స్త్రీలచే విడంబనఁజేయఁబడక లక్ష్మీమదంబున నున్మత్తుండవుగాక మన్మథునిచే బాగఁబడక విషయములచే నాకర్షింపఁబడక రాగములచే నపహరింపఁబడక ధీరుండవై యుండవలయును.

మఱియుఁ బండితునైనను వసిష్ఠాత్మునైనను ధీయుతునైనను పురుషుని దుర్విషత యగు నీ రాజ్యలక్ష్మి ఖలునిగాఁ జేయును. కావునఁ బలువురి గీతాదులఁ [illegible]. నీవిఁక నవయౌవనరాజ్యాభిషేక సుఖం బనుభవింపుము. దిగ్విజయముఁ జేయుము. శత్రునృపతులతలలు వంగఁజేయుము. బంధువుల నాదరింపుము [illegible] బంధుమిత్రభృత్యదాసదాసీజనంబుల విడువకుము. నాస్తికులను సమీపమునకు రానీయకుము. సర్వదా సాధుసంగమము గలిగి వర్తింపుము. [illegible] నాశ్రయింపకుము. అని దండనీతి యంతయు నుపదేశించి రాజ్యమంతయు మంత్రులతోఁ గూడ నతనియధీనముఁ గావించి మహామతియగు నట్టి ప్రధానమంత్రిగాఁ

జేసికొని యతనితోఁగూడ రాజ్యము పాలింపుమని పలుమారు చెప్పిచెప్పి భార్యతో గూడ నావృద్ధరాజు కాశీపురంబున కరిగెను.

భద్రాయుధుండు ద్వారపాలుఁడై శ్రీధరుండు మిత్రుడై భట్టి మంత్రియై సంతతము విడువక తన్ను సేవింప విక్రమార్కమహారాజు భూభారంబు భరించి ప్రజలం బాలింపుచుండెను. ఒకనాఁడు విక్రమార్కుండు పేరోలగంబున సమయంబున నొకపరివ్రాజకుం డరుదెంచి యాశీర్వదించి యొక ఫలం బర్పించి తదానతి నాసన్న పీఠంబునం గూర్చుండెను. అవ్వసుధాపతి యాఫలంబు భట్టిచేతి కిచ్చుటయు నతండు దానిం బరీక్షించి చూచి యోహో! ఇది యపూర్వము. కృత్రిమమువలె గనంబడు చున్నది, పరీక్షించెదం గాక యని పలుకుచు దాని నేలపై వైచికొట్టెను. చితికినది. అందొకరత్నము దివ్యప్రభాధగద్ధగితమై యొప్పుచుండుటం జూచి రాజు వెఱఁగుపడుచు సన్యాసి కిట్లనియె.

ఆర్యా! మీరు సర్వసంగపరిత్యాగులు. సమలోష్టకాంచనులు. ఇట్టి మీకీ కృత్రిమఫలం బెక్కడ లభించినది; లభించుగాక మా కీయనేల? మాతో మీకేదేని పని గలిగిన గోరినంతం జేతులు గట్టుకొని కావింపమా! అని పలికిన విని యా పరివ్రాజకుండు నారాయణస్మరణ గావించుచు నరేంద్రా! ఇట్లనుట నీకే తగును. మేము తపస్సిద్ధులమగుట సంకల్పమాత్రముననే యిట్టివింత లుత్పన్నంబు లగుచుండును. మీరితో మా కేమియు బ్రయోజనము లేదు మీతో నొక్క ప్రయోజనము గలిగి 'రిక్తహస్తేన నోపేయా ద్రాజానం దైవతం గురుం' వట్టిచేతులతో రాజును, దేవుని, గురువును జూడరాగూడ దను నార్యోక్తి ననుసరించి దీని దెచ్చితిని. కాని మణియొకటి రాదు. నా యభీప్సితము వినుము.

రేపు రాబోవు కృష్ణచతుర్దశియందు నిక్కడకు దక్షిణముగా మూడు యోజనముల దూరములోనున్న శ్మశానవాటికలో వటవృక్షముక్రింద నొకమంత్రసిద్ధి సాధింప దలచుకొంటి. భూతభేతాళము లాసిద్ధి కంతరాయము సేయ దలంచుచుండును. నీవు వచ్చి నిర్విఘ్నముగా నాకార్యము నెరవేరునట్లు సహాయము చేయవలసి యున్నది. అని రహస్యముగా బరివ్రాజకుడు విక్రమార్కుం బ్రార్థించెను.

అమ్మహారాజు చిఱునగవుతో నోహో! ఇంతమాత్రమునకే ఈస్తోత్రము. చాలు చాలు. మీరు వోయి హోమసంభారంబుల సమకూర్చుకొని యుండుఁడు. నేను నాటిసాయంకాలమున కచ్చటికివచ్చి మీకు సహాయము గావింతునని యభయహస్త మిచ్చి యంపివేసెను.

తరువాత భట్టి విక్రమార్కునివలన బరివ్రాజకుని కార్యము దెలిసికొని [illegible] ప్రాణాంతక దేవతలకు [illegible] బలి [illegible] యున్నది. [illegible] గనంబడుచున్నాడు. [illegible] రమ్మని చెప్పుటవలన

సందియముగా నున్నది. వానియెడ జాగరూకుడవై యుండవలయుం జుమీ ! అని చెప్పిన నవ్వుచు నృపతి యిట్లనియె.

క. కానిది కారాన్నటికిని
గానున్నది మానదెపుడు కాశది దైవా
ధీనం బీవిధి నెఱిగిన
ధీనిధి చింతింప డెపుడు దేనికినైనన్.

భట్టీ ! భవితవ్యత యెట్లుండునో యట్లు జరుగక మానదు. అందుల కెప్పుడును విచారింపవలసినది కాదు. కపటంబు జేసి నన్ను దీసికొని పోవదలంచెనా వాని దోషము వానికే ఘటించు నిందులకు వగవవలదని యుపదేశించి వసుమతీపతి యా చతుర్దశినాడు ఖడ్గహస్తుండై యొక్కచుండ నీలపటోత్తరీయముతో బయలుదేరి సాయంకాలమున కాపర్వతబాజువు దెలింగించిన శ్మశానభూమికిం బోయెను.

సీ. చట చటారావ విస్ఫుటచితానల సము
ద్భూత ధూమము గన్నుదోయి మూయ
కదలేక మనుజ కంకాళ కపాలాస్థి
చయము లెల్లెడ నిండి భయముతో గొలుప
భూతభేతాళ ప్రభూత ఘోషములతో
గలసి పేరు ధ్వనులన మంటి
బాలవృద్ధస్త్రీశవ ప్రతీకములు భీ
భత్సరూపమునఁ జూపట్టుచుండ

గీ. భైరవుని దారుణంపు టాకారమనఁగ
వెలయునట్టి శ్మశానభూతలముఁ జేరి
వెఱపొకింతయు లేక పృథ్వీధవుండు
పటపటప్రేక్షింప నున్న యజ్ఞటిసి గాంచె.

రసంగొని నమస్కరింపుచు భిక్షరుండా ! నేనిటుంచ్చితి. కర్తవ్యమేమి యని ఖడ్గహస్తుండై యడిగిన నతండు స్తుతిపూర్వకముగాఁ జేయవలసిన కృత్యమంతయును దెలియఁ జేయుటయు నా సాహసాంకుండు అంధకారబంధురంబైన యాయర్ధరాత్రంబునఁ జిలాఘోషమా సలంబగు శ్మశాన మధ్యభాగమునందుగా చకితముగా రెండుక్రోశముల దూరములో నున్న శింశుపావృక్షము నరసి వానికొని యాచెట్టు మొదట వాలనున్నశింప గొట్టుచు ప్రేలంగట్టఁబడియున్న పుష్పశవమును గాంచి సన్న్యాసి యెఱింగించిన శవం బిదియే యని నిశ్చయించి యెంచుకయును వెఱుగక చేరవతో తరువెక్కి యాశవము గట్టఁబడియున్న త్రాడుం దెగఁగోయుటయు నాశవము నేలఁబడ ప్రాణము గలిసినది. పడినవ్యదపేరంబోలె నాడో ! యని పెద్దయెలుంగున నేడ్చెను. అప్పు నాస్కపాలుండు కాంచెను అహో ! దీని శవ మనుకొని నేలం బడ

ద్రొక్కితిని. జీవమున్నది కాఁబోలు; సన్యాసి చెప్పినతరువిదియే యగునా? అని యాలోచించుచు నల్లన చెట్టు దిగివచ్చి పతనవ్యథ వాయ నిమురుటకై దానిమేనఁ గేలు మోపినంతఁ బ్రళయభైరవాట్టహాసముఁ గావించినది.

ఓహో! తెలిసినది. దీనికొఱకు నేను జాలినొందఁ బనిలేదు. ఇది బేతాళాధిష్ఠితమగు శవంబు. దీనిగురుతు లన్నియు నతండు చెప్పినట్లే యున్నవి. అని తలంచుచు నోభూతరాజమా! నిన్ను నే విడుచువాఁడను గాను. నన్నేల చిక్కులు బెట్టెదవు! నావెంట రమ్మని పలుకుచుండగనె నాశవం బంతర్ధానము నొందినది.

అయ్యో! మరచిపోయి మాట్లాడితిని. మాట్లాడిన నది యదృశ్య మగునని సన్యాసి చెప్పియేయున్నవాఁడు. అయినఁ గానిమ్ము. అది యెక్కడికిఁ బోఁగలదు. అని నలుమూలలు పరికించుచుండ నాతరుమూలమున వెనుకటివలె వ్రేలాడుచుండెను. అన్న! ముద్దా! నీశాంబరీడాంబికములకు నేను లొంగువాఁడను కాను నిన్నుఁ గొంపోక విడువను రమ్ము. రమ్ము. అని పలుకుచు వెనుకటివలెనే యాశవమును నేలం బడవైచి తదట్టహాస ఘోషములకు జడియక యప్పినుఁగు కాలుచేతులు గట్టి భుజముపై నెక్కించుకొని యుత్తరాభిముఖుండై యరుగుచుండెను.

అప్పు డాశవసంస్థితుండగు బేతాళుండు మహారాజా! ఈయర్ధరాత్రంబున నీస్మశానములో నీచెట్టుదెంతకు వచ్చి నన్నుఁ బట్టుకొని నాయరపులు విని బ్రతికి యున్నవాఁడవు. నీవంటి సాహసాంకుని మూఁడులోకంబులయందును జూడనేరను. మనుష్యమాత్రుఁన కిపనిఁ జేయశక్యమా? నీధైర్యము నీసాహసము నాకు మిగులసంతోషము గలుగఁ జేసినవి. నిన్ను మెచ్చుకొంటి. వినోదముగా నీకొక కథఁ జెప్పెద నాలింపుము.

ప ద్మా వ తి క థ

ధారుణీ కైలాసంబగు వారణాసీపురంబునఁ బ్రతాపముకుటుండను రాజు రాజ్యము సేయుచుండెను. అతనికి వజ్రముకుటుండను కుమారుఁడుగలఁడు. వాని సౌందర్యము త్రిభువన స్తోత్రపాత్రమై యున్నది. మహామతియను మంత్రిపుత్రుఁ డారాజపుత్రునకుఁ బ్రాణమిత్రుఁడై యనుసరించి తిరుగుచుండును.

వారిరువురు నొకనాఁడు సముచిత పరివారముతోఁ గూడికొని వేటకై దూరదేశకాంతారములకేగి యాఖేటనపాటవంబులఁ బెక్కు మృగంబులఁ బరిగొని పరిజనులకు దూరమై యలసి పిపాసాలాలసులై జలాశయముండుచో టరయుచు గుఱ్ఱములెక్కిపోయిపోయి యొకచోట—

చ. పరిమళ బంధురప్రసవ పత్రవిచిత్రఫలప్రసూన భా
సుర వివిధద్రుమోపల విలోలిత తీరము నారసౌరభాం
బురుహ చరన్మధువ్రత మభోగవిరాజ మనోజ్ఞ మన్నిభా
స్వరము సరోవరం బొకటి ప్రాంతమునం గనిపించె వారికిన్.

అం దొకతీరమున సఖీపరివృతయై తీర్థంబు లాడుచున్న మించుబోఁడి యొర్త రాజపుత్రుని హృదయ మాకర్షించినది. స్వశరీరలావణ్య ప్రవాహంబున నాతటాకంబుఁ బూరించుదానివలె దృష్టిపాతంబుల నూత్నోత్పలవనం బందు సృష్టించు దానివలెఁ జతేందువగు మొగంబునందుఁగల యరవిందంబుల దిందుపఱచు దానివలె నొప్పుచు దివ్యాకృతిఁగల యాకలకంఠం జూచి యతండు చిత్తరువునం దచిత్తుఁడై యుత్తల మందుచుండ నయ్యిందువదనయుఁ గందర్పసుందరుండగు నారాజనందనుం గాంచి పంచశరశరవిద్ధ హృదయయై సహజాలంకారంబగు లజ్జచేఁ దల వాల్చికొని యోరచూపుల నతనిం జూచుచు నతండు చూడఁ దనదృష్టుల మరలించుకొనుచు వివిధ విలాస తరంగి తాంతరంగియై యొప్పుచు నతండు చూచుచుండ సాకూతంబుగా శిఖావతంసముగా నిడిన యుత్పలముఁ దీసి కర్ణంబునం బెట్టినది. మఱియొక పద్మంబు శిరంబున నుంచినది. హృదయంబునఁ గరంబు నిలిపినది. కాని రాజపుత్రుఁ డా సంజ్ఞల నేమియు గ్రహింపలేక యూరక యున్మత్తుఁడువోలెఁ జూచుచుండెను. అంతలో నా కాంతారత్నము బరిజనులతోఁగూడ వాహనం బెక్కి తనదేశమునకుం బోయినది.

రాజపుత్రుండును భ్రష్టవిద్యుండగు విద్యార్థియ చందంబున మతిచెడి యుస్సురని నిట్టూర్పు నిగిడింపుచుండ మంత్రిపుత్రుండు వయస్యా ! జలంబుల గ్రోలి యవ్వలికిఁ బోవుదము రమ్ము. అమృతోపమానంబగు తోయంబు సమీపంబుననుండ నూరక చూచుచుంటివేమి ? కాసార విలాసంబులా ? పిపాసాలసుండ వింతసేపెట్లు తాళితివని యడిగిన రాజపుత్రుం డిట్లనియె.

మిత్రమా ! నాయాత్రము నీతో నేమని వక్కాణింతును ? మన మిక్కడికి రాకున్నను జక్కగా నుండెడిది. జగన్మోహన విలాసాకారభాసుర యగునాతరుణీలలామము నా కన్నులం బడకున్నను బ్రతికిపోవుదుము, కనంబడియు నాదెసఁజూడకున్న నీపరితాపము లేకపోవుంగదా ! చూచినను శృంగారలీలల నేల ప్రకటింపవలయును ? ప్రకటించి కొంతసే పిందుండక మెఱుపువలె నంతలో లేచిపోవ వలయునా ? తదీయ కులశీల నామదేశంబు లెట్టివో తెలియవు, నా మనోవ్యథ దుర్భరముగా నున్నది. ఇట్టి బాధ నే నెప్పుడు పడి యెఱుంగ నిందుల కేదియేని ప్రతికారము గావించి నీమిత్రు బ్రతికించు కొమ్మని పలికిన విని మంత్రిపుత్రుండు నవ్వుచు నిట్లనియె.

వయస్యా ! రహస్యముగా మీచేష్టలన్నియు నేను బరీక్షించుచునే యుంటిని. నీవు విచారింపవలదు. ఆ చిన్నది సాకూతముగాఁ దనకులశీల నామంబులు దెలియఁ జేసియున్నది. నీవు గ్రహింపలేక పోయితివి. వినుము కర్ణంబున నుత్పలం బిడుటచే కర్ణోత్పలుఁడను రాజు రాష్ట్రంబున జన్మించిననియు దంతములు రాయుటచేఁ దంతఘాటకుని కూఁతుర ననియుఁ బద్మధారణంబునంజేసి పద్మావతి యను పేర గలదిగా నిరూపించినది. మఱియు హృదయంబున హస్తముండుటచే నా ప్రాణములు నీయందే యున్నవని సూచింపఁ బడుచున్నవి. మఱియు నాకర్ణోత్పలుఁడు కళింగరాష్ట్రంబున

నున్న వాఁడని ప్రసిద్ధి. దంతఘాటకుఁ డతని ప్రసాదవిత్తుఁడు, సంగ్రామవర్ధనుఁడను నామాంతరము గల యతనికిఁ ద్రిలోకసుందరియగు పద్మావతి యను కూతురు గలదని అదివఱకే నేను వినియుంటిని. ఆ కన్యకయుం దతనికి ప్రాణములకన్న నధికమగు ప్రీతిఁ గలదని చెప్పుకొందురు. ఈవృత్తాంత మింతకుమున్నె వినియున్నవాఁడఁ గావున నా సంజ్ఞలన్నియు గ్రహించితిని. అని యెఱిఁగించినంత నత్యంత సంతోషముతో నతనిం గౌఁగలించుకొని యిట్లనియె.

వయస్యా ! నే నాసుందరీమణి సౌందర్యాలోకన వివశుండనై యేమియు గ్రహింపలేక పోయితిని. నీవు మిక్కిలి బుద్ధిమంతుఁడవు. ఎట్లైన నా కన్యకారత్నము స్వాధీన మగునట్లు చేయుమని ప్రార్థించెను. అప్పుడే నారివురు బయలుదేరి క్రమంబునఁ గళింగదేశంబున కరిగి యందుఁ గర్ణోత్పలుని నగరము ప్రవేశించి దంతఘాటకుని గృహమును వెదకికొనుచుఁ బోయి తత్ప్రాంతమందున్న యొకవృద్ధాంగన గృహంబు బ్రవేశించి అంబా ! యీ యూర సంగ్రామవర్ధనుండను దంతఘాటకుని నెఱుంగుదువా ? అని యడిగిన నా జరఠ యిట్లనియె. అయ్యో ! అతని నెఱుఁగకేమి ? నే నతని కూతురు పద్మావతికి ధాత్రినై నన్నామె చెంత నుండునట్లు నియమించెను. అదియే వారియిల్లు. నాకుదగిన పుట్టంబులు గట్టలేమిం జేసి యిప్పుడామె యొద్దకుఁ బోవుట మానివేసితిని. నా కొడుకు దుర్మార్గుఁడు. నా వసనంబుల జూదమాడి యోడిపోయెనని చెప్పిన విని సంతసించుచు మంత్రిపుత్త్రుండు ధాత్రీ నీవు విచారింపకుము. నీకుఁ గావలసిన వస్త్రంబులు దెచ్చికొనుము, సొమ్మిచ్చెద నని రెండు మాడల చేతం బెట్టెను.

అది మిగుల సంతసించుచు మంచివస్త్రంబులు దెచ్చికొని బాబూ! నీకు నా వలనఁ గాఁదగినపని యేదైనఁగలదేని వక్కాణింపుఁడు. కావించి కృతకృత్య నయ్యెద నని పలికిన విని మంత్రితుఁడు అమ్మా! నీవు మంచిదానవు. మా రహస్య మెవ్వరికిం దెలియనీయకుము. పద్మావతి యొద్దకుఁబోయి మా మాటగా నిట్లు చెప్పుము. నీవల్ల నాఁడు తటాక ప్రాంతమునఁ జూచిన రాజకుమారుఁడు నీ నిమిత్తమై వచ్చియున్నాఁడు. పరిచయముచేత నే నీరహస్యము నీ కెఱింగించితినని చెప్పుము.

అని యుపదేశించి పంపుటయు నా వృద్ధ యతివేగముగాఁ బోయి మఱి రెండు గడియల కరుదెంచి కన్నుల నీరు గ్రమ్మ వారి కిట్లనియె అయ్యా ! నేను రహస్యముగాఁబోయి మీ రన్న మాటలఁ బద్మావతికిం జెప్పితిని. అప్పుడు మప్పిరి గొప్ప కోపముతో నా యొప్పులకుప్ప దెప్పునఁ దనచేతుల కప్పురంబు నద్ది నా రెండు దవడలమీఁద జెంపకాయలు గొట్టినది వ్రేళ్ళంటుకొని యా చిహ్నములు గనంబడుచున్నవి. చూడుడు అని దుఃఖించుచుఁ జెప్పికొన్నది. అప్పుడు రాజపుత్త్రుఁడు పిన్నమ్మా! నీవా పూవుఁబోఁడి చేసిన చేష్టలు వేఱొకలాగున భావించి నాయందే లగ్నమైన చిత్తముతో నేమేమో సంజ్ఞలం గావించినదని జెప్పితివి. అది కాముకాశయము.

ఆ చిన్నది సక్తయే యైనచో మనవార్తవిని యీమె నిల్లేలఁ గొట్టును. ఇఁక విరాళిఁ జేసికొని మనము పోవచ్చునా? అని యడిగిన మంత్రిపుత్రుం డిట్లనియె.

మిత్రమా! ఇంతమాత్రమునకే కార్య నైరాశ్యముఁ బొందెదవేల! ఆ చిన్నది కడు జాణ. అదియు భావసూచకమే! వినుము ఇవి వెన్నెలరాత్రులు పది మిగిలియున్నవి. అవి దాటినఁగాని సంగమావకాశము గలుగదని తెలియఁజేయుచుఁ గర్పూరములోఁ బది ప్రవేశ్యంబెంచినది, తొందరపడకుమని బోధించెను.

వెన్నెలరాత్రులు గతించిన తరువాత మఱి రెండుమాడలా వృద్ధచేతిలోఁబెట్టి మంత్రిపుత్రుండు తల్లీ! నీవొకసారి యా నారీమణి యొద్దకుఁబోయి కూర్చుండుము. ఏమియు మాటలాడవలదని బోధించి యంపుటయు నది పోయి వచ్చి యచ్చతురుల కిట్లనియె.

అయ్యా! మీ మాటవరుసఁబోయి నేనేమాటయు నాడక నాకడదాపునఁ గూర్చుంటిని. ఆ పద్మావతి వెనుక నేనుజేసిన యపరాధ మున్గడింపుచుఁ బాదాణిలో మూఁడు వ్రేళ్ళు జొనిపి నా యురంబున గొట్టినది చూడుఁడు. గురుతు లెట్లుంటు కొన్నవో అని చెప్పినది.

ఆ మాట విని రాజపుత్రుఁడు మొగంబు నధైర్యము దోప వయస్యా! నన్నూరక వెఱ్ఱియాళఁ బెట్టుచుంటివి. మనయందిష్టమున్న నిట్లు సందేశహారిణిం గొట్టునా? అని పలికిన విని మంత్రిపుత్రుఁడు వయస్యా! నిదానింపుము. ఇదియు నభిప్రాయ సూచకమే. తాను రజస్వల యైనట్లును మూఁడు దినములు తాళుఁడని సూచించుచున్నది. అని యోజింగించిన యతనికి సంతోషము గలుగఁజేసెను.

మూఁడు దినములు గడచినవెనుక మంత్రిపుత్రుఁడు వెండియు నా వృద్ధురాలి చేతిలో నాలుగుమాడలు పెట్టి యెప్పటి కష్టపడి మఱియొకసారి యా నారీరత్నము నొద్దకుఁ బోయిరమ్ము. ఏ మాటయుఁ జెప్పవద్దని పలికి యామె నంపెను. ఆ జరఠ వెనుకటివలెనే పోయి పద్మావతిం జూచినది. ఆ చిన్నది యేమియుం మాటాడక చాల గౌరవించి వినోదములు పెక్కులు గావింపఁజేసి సాయంకాలము దనుక నందుండ నియమించినది.

ఆ వృద్ధ అమ్మా! పోయివత్తు ననుజ్ఞ యిమ్మని పలుకుచు ద్వారదేశము చేరునంత వీథిలో గోలాహలధ్వని వినంబడినది. పెద్ద యేనుఁగునకు మదము దిగినది. గొలుసు త్రెంచుకొని పారిపోవుచుఁ గనంబడిన వారినెల్లఁ గొట్టుచున్నదని జనులు నలుమూలలకుఁ బరుగిడుచున్నారు.

అప్పుడు పద్మావతి వృద్ధను నీవు రాజమార్గంబునం బోవలదు. ఈపీటకుఁ ద్రాళ్ళు కట్టెదము. దీనిపైఁ గూర్చుండుము. పెద్ద గవాక్షముదారిని దొడ్డిలోనున్న తోఁటలోనికి దింపెదము. ప్రక్కనున్న చెట్టెక్కి ప్రహరిదాటి యవ్వలికిఁ బొమ్మని యుపాయము చెప్పి యట్లు చేయించినది.

వృద్ధ ప్రహరిదిగి యింటికివచ్చి జరిగినచర్య యంతయుం జెప్పినది. రాజపుత్రున కేమియుఁ దెలిసినదికాదు. మంత్రిపుత్రుఁడు రాజపుత్రుని బుజముపైఁ గొట్టుచు వయస్యా! నీ యభీప్సితము ఫలించినది. నిన్నంటియున్న తుంటవిల్కానిఁ గృతార్థుం గావింపుమని పలికిన నతండు వయస్యా! ఎట్లు గ్రహించితివి? అది వృద్ధతో నేకాంతముగా నేమాటయైనం జెప్పినదాయేమి? చెప్పుము, చెప్పుమని యడిగిన నప్పుడు మంత్రిపుత్రుఁడు మిత్రమా! నీ కింకనుఁ దెలియలేదు. అది చేయించిన చర్య యంతయు వృద్ధయందుఁగల ప్రేమచేతఁగాదు. నిన్నట్లు రమ్మని మార్గము దెలిపినది. నీవీరాత్రి యందుఁ బోవచ్చును. కార్యసిద్ధి యగునని చెప్పి వాని సంతోషపారావార వీచికలలో ముంచివైచెను.

పెందలకడ భోజనముచేసి రాజపుత్రుండు చక్కఁగా నలంకరించుకొని యుండ వృద్ధచెప్పిన మార్గంబున మంత్రిపుత్రుఁ డతని నా యింటిప్రహరియొద్దకుఁ దీసికొనిపోయి దాపుననున్న వృక్షశాఖా మూలకముగా నతని ప్రహరి యెక్కించెను. తరువాత నతండు లోపలనున్న చెట్టుకొమ్మమీఁదుగా నుద్యానవనములోనికిఁ దిగి యందొక గోడప్రక్కను వ్రేలాడుచున్న పీఁటపైఁ గూర్చుండి త్రాళ్ళు కదిపెను. లోపల నొక చిన్న గంట మ్రోగినది. ఆ వెంటనే త్రాళ్ళు పైకిలాగఁబడినవి. గవాక్ష వివరమునుండి యా రాజపుత్రుఁడు పద్మావతి యున్న మేడమీదికిఁ బోయెను.

అది యంతయుం జూచుచు మంత్రిపుత్రుఁడు తిన్నఁగా నింటికిం బోయెను.

రాజపుత్రుఁ డా యింటిలోఁ బ్రవేశించి యందు —

సీ. తతహంసతూలికా తల్పంబునను దల
  గడ నోరఁగా జేరఁబడి యొయ్యార
మమర సన్నని వలిపెము జరీమెఱుఁగు ప
  రఁగుపైటలోని తోరంపుగబ్బి
గుబ్బలుబ్బగమై నగుచొప్పుపొంగఁదా
  వ్రాసిన రాజపుత్రకుని చిత్ర
ఫలకము వీక్షింపుచు లలితాంగయగు నలం
  కారదీప్తులఁ దిరస్కారపరుపఁ

గీ. పార్థచంద్రాననంబు ప్రఫుల్ల పద్మ
పత్రనిభ నేత్రములు మృదుపదయుగంబుఁ
[illegible]
[illegible] పద్మావతిని [illegible]
[illegible] యారాజనందనుం డింపెసఁగఁ దనలేమికి మిగుల సంతసించుచుఁ

జేరంబోవునంతలో నక్తలోదరి యదిరిపడి యదెటేచి యెదుర నభినవమన్మధుండువోలె నొప్పుచున్న యా రాజకుమారుం గాంచి హర్షపులకిత గాత్రయై కంఠాశ్లేషంబు గావింపుచుఁ గపోలముల ముద్దువెట్టుకొనుచుఁ దల్పంబునం గూర్చుండఁబెట్టి పొగడుచు —

క. మముఁ గడుఁ గమపెట్టితి నను
క్షమియింపుఁడు మీదు బుద్ధికౌశలమునకుం
బ్రమదంబుగలిగె మన్మతి
సమయంబు గ్రహించితిరి విశాలమనీష.

అని పొగడుచు శృంగారలీలా తరంగి తాంతరంగియై తనకుగల యనంగ శాస్త్ర పాండిత్యము తేటపడ ననేక రతివిశేషంబుల నా రాజకుమారు నపార సంతోష పారావార తరంగముల నోలలాడించినది. అట్లా రాజపుత్రుండు గుప్తముగా నా వాల్గంటి యింటనుండి తుంటవిల్కాని వెడుకలతోఁ బది యహోరాత్రము లొకగడియ వలె వెళ్ళించి యొకనాఁ డాచేడియతోఁ నిట్లనియె.

మానవతీ! నీ వలపు తీపులకుం జిక్కి నీపక్కనిడువక పెక్కుదినములు గడిపితిని. నా ప్రాణమిత్రుఁ డొక్క డీయూర నా వృద్ధయింట నున్నాఁడు. వాని నొక్కసారి చూచివచ్చెద ననుజ్ఞయిమ్మని పలికిన నక్కలికి యులికిపడి యేమీ ? నీ కొక మిత్రుఁ డున్నాడా ? నా సంజ్ఞలన్నియు గ్రహించినవాఁ డాతడా నీవా ? అని యడిగిన నతఁ డిట్లనియె.

అతివా ! అతండు చాల బుద్ధిమంతుఁడు. నీవు గావించిన చర్య యొక్క టియు నా యూహకు రాలేదు. అన్నియు నతండే గ్రహించి నన్నిందుఁ దీసికొని వచ్చెనని యా వృత్తాంత మంతయుం జెప్పెను. ఆ మాట విని యా ధూర్త అయ్యో ! నీ మిత్రునిమాట యెప్పుడుం జెప్పితిరి కారేమి ? ఇన్నినాళ్ళు బూజింపక యపరాధి నైతి. మీకు మిత్రుఁడు. నాకుఁ బూజ్యుఁడు. తాంబూలాదివస్త్ర ప్రదానంబున నతనిని ముందుగనే సంతసపరపవలసినది. చెప్పనితప్పు మీయందే యున్నది అని పలుకుచు నా రాజపుత్రుని వెనుక వచ్చినదానినే గోడదాటించి యతని నివాసమున కనిపినది. రాజ పుత్రుండు వృద్ధయింటికింబోయి తన రాక కెదురుచూచుచున్న మంత్రి పుత్రుం గౌఁగలించుకొని వయస్యా! నీ బుద్ధిబల మున నాకననుభూత పూర్వమగు సంతోషము గలుగఁజేసితివి. పద్మావతి మిక్కిలి రసజ్ఞవతి. తేజోవతి. అట్టిదాని నెందును గాంచి యెఱుంగ నాహా! తత్రీడ్కాసల్లాప వినోదంబు లేమని చెప్పుదును ? అని పొగడుచుఁ దాని నాయింటిలోఁ బ్రవేశించినది మొదలు నా క్షణమువఱకు జరిగిన యాయా చర్య లన్నియుఁ బూసగ్రుచ్చినట్లు తెలియపరచెను.

అప్పుడు మంత్రిపుత్రుఁడు అయ్యో! అన్నియుం జిక్కెగాఁ జేసితివి దాని యా సంజ్ఞ లన్నియు నా మిత్రుఁ డెఱింగి చెప్పెనని చెప్పుట పొరపాటు. దానివలన

గొన్ని ముప్పులు రాఁగలవు. నేనే తెలిసికొంటినని పలికిన లోపమేమి వచ్చును. అని యాక్షేపించిన విని రాజపుత్రుండు యథార్థ కథవలనఁ బ్రమాదమున్నదని నాకుఁ దెలిసినదికాదు. నేనే చేసితివంటివేని మతియొకటి యడిగెద. నేమి జేయుదును. ఆమె కు నీయందు గౌరవము గలుగునిమిత్త మట్లు చెప్పితిని. నిన్నెంతయో పొగడినది. నీకు సపర్య చేయనందులకు మిక్కిలి పశ్చాత్తాపము నొందుచున్నదని సమాధానము చెప్పెను.

వారట్లు మాట్లాడుకొనుచుండఁగనే తెల్లవారినది. ప్రాతః కృత్యంబులు దీర్చుకొని యా మాటలే ముచ్చటించుకొనుచున్న సమయంబునఁ బద్మావతిసఖురాలొకతె యరుదెంచి తాను దెచ్చిన పంచభక్ష్యాన్న తాంబూలాదులు వారియెదురనుంచి వారికి నమస్కరింపుచు మంత్రిపుత్రునితో నార్యా! నేను పద్మావతి సఖురాలను, ఆమె మీ సేమము దెలిసికొని యర్పించి రమ్మన్నది. ఈ భక్ష్యభోజ్యాదులు మీ నిమిత్తము స్వయముగా వండి యుందుఁ గంపినది. మీ మిత్రు నాహారమున కుందుఁ బంపుచున్నది. అని యతినిపుణముగాఁ బలుకుచు విని మీరు భుజింపుఁడని మంత్రి పుత్రునకుఁ గొన్ని పిండివంటలు నిరూపించి చూపుచు నవి యందుంచి యాపైవలి పద్మావతి యొద్దకుఁ బోయినది.

పిమ్మట రాజపుత్రుఁడు వయస్యా! నీ వే మేమో పలికితివి. పద్మావతికి నీయం దెంత ప్రీతియో తెల్లమైనదియా? స్వయముగా వండి పిండివంటకములఁ బంపినది. నిన్న నాతో నెంతఁగా పొగడిన దనుకొంటివి? నీవు వేఱొక్క రీతి శంకింప నర్థము చెప్పలేకపోయితిని. ఇఁక నీనిని భక్షింతము లెమ్మని పలికిన విని చిఱునగవుతో మంత్రిపుత్రుండు మిత్రమా! నీకొక చిత్రము చూపించెదఁ జూడుము. దాసి నా చేడియకు నాయం దెట్టిప్రీతియో తెల్లమై కాఁగలదని పలుకుచు నా భక్ష్యములలో నొకదాని నేరి యందున్న సారమేయము ముందరవైచుటయు నా కుక్క దానిం దిని గడియలోఁ బ్రాణము వదలినది.

రాజపుత్రుఁ డావింతఁ జూచి మిత్రుం గౌగలించుకొని అయ్యో! పెద్ద గండము దాటినది. ఇది నీ వెట్లు గ్రహించితివో తెలియదు. నీ మతి కౌశలమునకు బృహస్పతియైన నెనగాఁడు. నేను దాని కపటము గ్రహింపలేకపోయితిని. అన్నన్నా అది నిన్నుం బెద్దగా స్తుతింపుచుంచ సత్యమని నమ్మితిని. నిన్ను జంపుటవలన దానికేమిలాభమో తెలియకున్నది. దీని నెట్లు తెలిసికొంటివని యడిగిన సచివసూనుం డిట్లనియె.

వయస్యా! పద్మావతి సఖురాలు భక్ష్యముల నీకును నాకును విభజించుటతో [illegible] ప్రతిభక్ష్యము గుఱుతుఁ జూచుచు నా ముందర నిడినది. నన్ను గప [illegible] దాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రతీకారము గావించుములే. అని పలికిన విని రాజ

పుత్రుఁడు చాలు చాలు. ఇఁక నేను దానియొద్దకుఁ బోఁజాల నది యెంతపనియైనం జేయగలదు. మన మింటికి బోవుద మనుటయు మంత్రిపుత్రుఁ డిట్లనియె.

వయస్యా ! అట్లనరాదు. దానికి నీయందుఁ బ్రీతి గలిగియున్నది. తగిన ప్రతిక్రియఁజేసి పిమ్మటఁ బోవుదము గాక. అని వారు మాటాడుకొనుచుండఁగవీధిలో శోకాకులమగు జనకలకలధ్వని యొండు వినంబడినది. అయ్యో ! అయ్యో ! రాజకుమారుండు బాలుఁడు విపన్నుఁడయ్యె నక్కటా ? ఒక్కఁడే కొడుకు. రాజున కెట్టి యాపద వచ్చినది ? అని ప్రజలు గుంపులుగాఁగూడి చెప్పుకొనుచుండిరి.

ఆ వార్తవిని మంత్రిపుత్రుఁడు రాజపుత్రునితో నీకొక యుపాయము జెప్పెద నట్లు కావింపుము. ఈ రాత్రి శూలము ప్రచ్ఛన్నముగాఁ దీసికొని పొమ్ము. వెనుకటి దారినే దానియింటికిం బోయి రాత్రి మత్తుపదార్థములు దానికి మస్తుగాఁద్రావించి క్రీడాంతరమున నది యొడలు దెలియకుండఁ బడియున్న సమయంబున నా త్రిశూలము నిప్పులోఁగాల్చి దాని పిఱ్ఱమీఁద నంటించుము. అప్పుడును నదిలేవదు. తరువాత దాని మేనియాభరణము లన్నియు మూటగట్టుకొని ప్రచ్ఛన్న మార్గమున నిందురమ్ము. తరువాత జేయఁదగిన యుపాయ మెఱింగింతునని చెప్పుటయు రాజపుత్రుండు సమ్మతింపుచు నతం డిచ్చిన త్రిశూలము గైకొని చీఁకటిలోఁ బ్రహరిదాటి ప్రాకారముల మున దాని యంతఃపురమున కరిగి కొంతసే పసంగ్రక్రీడారంగమున సంతృప్తముగావించి యతం డాలలన యలసియున్న సమయంబునఁ దాఁదెచ్చిన మత్తుపదార్థ మానాతి తిను చుండెడి పంటకములోఁ గలిపి మత్తుగలుగ జేసెను. అప్పడతి యొడ లెఱుంగక గాఢముగా నిద్రఁబోయినది. త్రిశూలముం గాల్చి పిరుదుపై నంటించి చిహ్నము గలుగఁజేసి దాని మేని యాభరణములన్నియు దీసి మూటఁ గట్టుకొని రివ్వున గోడదుమికి ప్రహరి యెక్కి యిక్కడకుం జని మంత్రిపుత్రునకా నగ లన్నియుం జూపెను.

మంత్రిపుత్రుఁడు మిత్రుని మెచ్చుకొనుచు మఱి నాలుగు దినములు గడిపి కాషాయాంబరములు ధరించి తానొక యవధూత వేషము వైచికొని రాజపుత్రుని శిష్యునిగా నటింపించి శ్మశానవాటికలో గూర్చుండి పద్మావతి యాభరణములలో ముత్యాల హార మొకటి రాజపుత్రున కిచ్చి యిది యంగడికిఁ దీసికొని పోయి యమ్మకము జూపుము. రాజభటులు వచ్చి నిన్ను బట్టుకొనిన నిట్లు చెప్పుము. అని యేమేమో బోధించి యంపెను. అతం డాహారమునం బంగడికిఁ దీసికొనియమ్మఁజూపుచుండెను ఎవరును నియ్యది యెటు నిటు త్రిప్పుచుండెను. నంతమాటకుఁడు మిక్కిలి భాగ్యవంతుఁడు. ప్రాణము లన్నియుఁ బ్రతికిపై బెట్టుకొని యున్నవాఁడు. పుత్రిక వస్తువులన్నియు దొంగలెత్తుకొని పోయిరని దాదులవలన విని యా వార్త గ్రామాధికారికిఁ దెలియఁ జేసియున్నవాఁడు. అయ్యధికారి రక్షకభటులతోఁ జెప్పియున్న నతండును నవ్వాపటి వెదకుచున్నవాడు. మాత్రాదాపంగిబ రాజపుత్రుని చేతం బొడచి రాజభటులతనిం బట్టుకొని యిది నీకెక్కడిది ? నీవు సన్యాసివయ్యు భూషణముల నెట్లు సంపా

దించితివని యడిగిన నతండు కింకరులారా ! దీని వృత్తాంతము నా కేమియుం దెలియదు. నా గురు వీపీటి శ్మశానవాటికలో జపము చేసికొనుచున్నవాఁడు. అతండు దీని నమ్మి సొమ్ము దెమ్మనుటచేఁ దెచ్చితినని వాక్రుచ్చుటయు నా రాజభటు లతని నా వస్తువుతో గ్రామాధిపతి యొద్దకుఁ దీసికొనిపోయి చౌర్యవస్తువును జూపుచు నతండన్న తెఱంగెఱింగించిరి.

అప్పుడు గ్రామాధికారి దంతఘటకుని బిలిపించి యీ హారము నీ వమ్మితి వేనా ? అని యడిగిన నతండిట్లనియె. ఇది నా కూఁతురు ధరించునది. మిక్కిలి వెలఁ గలదని యెఱింగించెను. అప్పుడు నగరాధ్యక్షుఁడు రక్షక పురుషులతో రాజపుత్రుని వెంటఁబెట్టుకొని శ్మశాన వాటికకుఁ బోయి యందు మహాతపస్వివలె జపము జేసికొను చున్న మంత్రి పుత్రుం గాంచి యయ్యధికారి నమస్కరింపుచు మహాత్మా ! నీవు సర్వ సంగపరిత్యాగ యోగ్యంబగు నాశ్రయంబున వసించియు నీ ముక్తాదామంబెట్లు సంగ్ర హించితివి ? దీని మీ శిష్యున కిచ్చి యమ్మిమ్మని చెప్పితివఁట సత్యమేనా ? అని యడి గిన మంత్రిపుత్రుండు మెల్లనఁ గన్నులం దెరచి వారినెల్లఁ గూర్చుండుమని సంజ్ఞ చేయుచు నిట్లనియె.

నేను బరివ్రాజకుండ నొకచోట నుండువాఁడను గాను మహారణ్యముల సంచారము చేయుచుందును. నేను దైవికముగా నాలుగు దినముల క్రిందట నీ యూరు వచ్చి రాత్రి శ్మశానములో బసఁజేసితిని. అప్పుడు నేనింద్రజాలంబున యోగినీ సమూహ మొకటి తిరుగుచుండఁ జూచితిని. వారిలో నొక యోగిని రాజపుత్రుని శవ మును దీసికొని వచ్చి యతని గుండెకాయఁ జైకి పెకలించి భైరవునికి నివేదనఁ గావిం చినది పిమ్మటఁ బానమత్తయై నృత్యము గావించుచు నా యొద్దకు వచ్చి యనేక వికార ములు జూపుచు నా జపమాలికను హరింపఁ బ్రయత్నించినది.

అప్పుడు నేను దానిని మంత్రబద్ధం గావించి యీ త్రిశూలము గాల్చి దాని కుడి పిరుదుపై వాతపెట్టి దాని మెడలోనున్న యీ ముక్తాదామంబు లాగికొని వదలి వేసితిని. ఈ హారము తాపసులకర్హ మందఁ దగదని మా శిష్యునకిచ్చి యమ్ముకొని రమ్మని చెప్పితిని. ఇదియే దీని వృత్తాంతమని పలికిన విని గ్రామాధ్యక్షుండు విస్మయా కుల హృదయుండై యేమి చేయుటకుం దోచక యప్పుడే రాజునొద్దకుఁ బోయి యా హారమును జూపుచు శ్మశానవాసి చెప్పిన కథ యంతయుం జెప్పి యిప్పుడు గర్తవ్య మేమియో మీరే యోచింపుడని చెప్పిన విని యా నృపాలుం డాలోచించి యప్పుడే యొక వృద్ధురాలిని రాజభటుల వెంట బద్మావతి యింటికి బనిపి పరీక్షించి రమ్మనినియో గించెను.

అది వచ్చి పద్మావతి కుడిజఘనంబుపై త్రిశూలాంకమున్నదని చెప్పినది. మంత్రి యనుపుల వలన నా మాట గ్రుచ్చుకొని నరేంద్రుండు అక్కటా ! నాముద్దు పట్టిం గనుగొన్న యడియే. పగలిట్లుండి రాత్రుల విహరించి జంతువుల

హింసించుచున్నది. కాఁటోలు దీని నిగ్రహించుట యెట్లో యని యాలోచించుచున్నప్పుడే యా శ్మశాన భూమికిం బోయి మంత్రిపుత్రుం గాంచి నమస్కరించుచు మహాత్మా! మీ ప్రభావ మగమ్యము. మీయున్నకిఁ దెలిసినదో మొన్న నా పుత్రుండు చావక పోవుంగదా? ఢాకినీ దేవతలు బాలఘాతుకలని విని యుంటిమి. పద్మావతి ఢాకినియే కాఁటోలు. మా యూరిలోనుండి నా పుత్రుం బరిమార్చినది. గతమునకు వగచినఁ బ్రయోజనము లేదు. ఇటుపైన దీని నెట్లు నిగ్రహింపవలయునో మీరే సెలవీయవలయును. లేనిచో నున్న వారిఁగూడఁ జంపఁగలదని ప్రార్థించిన విని నప్పుడు నా కపటనాటకుఁడు రాజా! ఆ చిన్నది ఢాకినియే కావచ్చును. నా మహిమ యెఱుంగక నా పైకిఁ గూడ నురికివచ్చినది. ఇది యనవెంత భూతభేతాళములే నా చెంతకు రా వెఱచుచుండును. కావుండు మీకుమంత్రభస్మ మిచ్చెదను. ఆ మచ్చెకంటి నీ యూరునుండి లేవఁగొట్టుటయే శ్రేయస్కరము. అది యిందుండిన మున్ముందుకాల ప్రమాదములు రాఁగలవు. మహారణ్యములో విడిచి గ్రామము చుట్టు నీభస్మము జల్లుడు. ఇఁక నెప్పుడు నీ పట్టణము సేరలేదని సంచిలోనుండి విభూతి దీసిమంత్రించి యిచ్చెను.

రాజు దానిం [illegible] రహస్యముగాఁ గొందఱఁ బల్లకితో నాఁటి యర్ధరాత్రమున [illegible] బద్మావతిని బలవంతముగ పల్లకిలోఁ [illegible] మహారణ్య మధ్యంబున విడిచిరమ్మని నియోగించుటయు వా రట్లు గావించిరి.

పద్మావతి మహారణ్య మధ్యంబున విడువఁబడి యోహో! ఈ కపటమంతయు బుద్ధిమంతుఁడగు మంత్రిపుత్రునిచేఁ గల్పింపఁబడినది. నేనిప్పు డేమి చేయుదును? ఎవ్వరితోఁ జెప్పుకొందును? నా చేసిన కృత్రిమము నన్నే కొట్టినదని దుఃఖింపుచుండ నింతలోఁ దెల్లవారినది. తాపసవేషములు దీసి పారవైచి వారిపురుషరూపము లెక్కి యక్కలికి యున్న యడవికిఁబని వెదకికొనుచు నొక చెట్టుక్రింద జింతించుచున్న యా కాంతారత్నమును జూచి కపట విస్మయ మభినయించుచు బాలా? నీ వెవ్వని కూఁతురవు? ఇవ్విపినంబున నొంటిగా నుంటివేల? నీ వృత్తాంత మెఱింగింపుమని యడిగిన నప్పడఁతి వారికి నమస్కరించుచు మంత్రిపుత్రు నుద్దేశించి యిట్లనియె.

మహామతీ! భూమండలమున నిన్నుబోలు బుద్ధిమంతులు లేరు. బుద్ధిలేక నిన్నవమానపఱచిన నా తప్పు మన్నింపుము నాకుఁ దగిన ప్రాయశ్చిత్తము గావించితివి. ఇంతటితో విడచి నన్ను స్వీకరింపుఁడు. బుద్ధి వచ్చినది. తప్పువను లెన్నడును జేయును. దైవముతోడిన ప్రమాణికము జేయుటయు మంత్రిపుత్రుఁడు రమణీ! మా రాజపుత్రుండు నీ సౌందర్యచాతుర్యాది విశేషంబుల కానందించి నిన్ను వలచుటచే దేశములు దిరిగి తిరిగి నీనికటమున కరుదెంచితిమి. దైవానుకూలంబున మీ యిరువురం గలసికొని యానందించితిరి. స్త్రీ చాపల్యంబునం జేసి నీవు గావించిన ద్రోహమునకు ఫలము జూపితిమి. ఇఁక వెఱవకుము. మా రాజపుత్రుఁడు నిన్ను ధర్మపత్నిగాఁ

స్వీకరించుము మా వెంట రమ్మని పలుకుచు గుఱ్ఱమెక్కించుకొని తమ నగరంబునకుఁ దీసికొని పోయిరి.

రాజపుత్రుఁ డాపద్మావతిం బెండ్లియాడి వేడుకలం గుడుచుచుండెను. పద్మావతి తలిదండ్రులు పుత్రికావియోగశోకంబునఁ బరితపించుచు నా యడవికిఁ బోయి వెదకి వెదకి పద్మావతిం గానక యాకనక గాత్రిని మృగములు భక్షించినవని నిశ్చయించి మోహాతిశయంబునఁ బ్రాణములు విడిచిరి.

అని భేతాళుం డాకథ చెప్పి మహారాజా! ఇందు నాకొక్క సందియము గలుగుచున్నది. దాని నీవు విశదపరుప వలయును. ఆ దంపతులు శోకవేగంబున బలవంతముగా మృతినొందిరిగదా! ఆ పాపము మంత్రిపుత్రునిదా? రాజపుత్రునిదా? నీవు మిగుల బుద్ధిమంతుఁడవు. నిరూపించి చెప్పుము. తెలిసియుండియుఁ జెప్పకుంటి వేని నీ తల నూఱువ్రక్కలై పోగలదు సుమీ? అని యడిగిన విని శాపభీతిచే నూరకొనక యిట్లు చెప్పెను.

భూతపతీ! ఆ పాతకము ఆ ముగ్గురలో నొకనికిం జెందదు. ఆ దేశ మేలెడు కర్ణోత్పలునికిఁ జెందునని పలికెను. అయ్యో! అందులకుఁ గారకులగు నా ముగ్గురిలో నొకని కంటవలెఁ గాని రాజేమి యెఱుంగును? అతని నెట్లు చెందఁగలదు? హంసలు శాలుల భక్షించిన కాకుల శిక్షింపవచ్చునా? అని యడిగిన విక్రమార్కుం డిట్లనియె.

భూతేంద్రా! వారు ముగ్గురు దోసకారులు కారు వినుము. మంత్రిపుత్రునకు ప్రభుకార్యము దీర్చుట విధి. పద్మావతీ రాజపుత్రులు కామశరాగ్ని తప్తులగుట స్వార్థమును సంపాదించుటలో దోషము లేని వారలే. కర్ణోత్పలుఁడు నీతిశాస్త్రముల శిక్షింపఁబడనివాఁడు చారులచే లోకుల నిజానిజంబులఁ బరీక్షించుచుండవలెను. ఎవ్వఁడో వచ్చి యేదో చెప్పినంత మాత్రమున నిజము విమర్శింపక ప్రజల దండింపవచ్చునా? అదండ్యుల దండించిన రాజు మహాపాతకముఁ బొందఁగలఁడు. నిర్దోషిణియైన పద్మావతిని దండించుటచే దాని తలిదండ్రులు దేహత్యాగము గావించిరి. అందులకుఁ గారకుఁడు రాజుగాక వారా? అని చెప్పినంత సంతసించుచు నా భేతాళుఁడు అతని భుజమున నదృశ్యుండై శింశుపాతరుమూలమును జేరెను.

భేతాళవశ్యము

విక్రమార్కమహారాజు తన భుజంబున భేతాళుం డదృశ్యుఁ డగుటయు నెఱుపక మఱల సత్తరువరంబు చెంతకరిగి యందు ప్రేలాడు శవముం బరికించి వెనుకటివలెనే యాకుణపమును నేలం బడనేసి కాలు సేతులుం గట్టి స్కంధమునం బెట్టుకొని సాహసంబు వహించి వచ్చుచుండ భేతాళుండొక కథ చెప్పి యందలి సంధియము దీర్ప

మని యడుగుటయు నతండు శాపంబునకు వెఱచి యుత్తర మిచ్చెను. మౌన భంగం బునం జేసి యతం డదృశ్యుండై శింశుపాతరువు జేరెను.

ఈరీతి నిరువదినాలుగుసారులు కట్టి తీసికొనివచ్చి భేతాళుఁడు చెప్పినకథకు ప్రత్యుత్తర మిచ్చుచు నతనిం గోలుపోవుచుండెను. భేతాళుండు చివరఁజెప్పిన కథకు విక్రమార్కునకుఁ ప్రత్యుత్తరము దోఁచినది కాదు. మౌనముద్ర వహించి తీసికొని పోవుచుండ నా భూతరాజు మహారాజా! నీ సాహసమునకుఁ జాల సంతసము గలిగి నది. నీకు మేలుజేయు తలంపుతోనే యిట్టికథఁ జెప్పితిని. నివంటి పరోపకార పారీ ణునిఁ జిక్కులం బెట్టఁగూడదు నిన్ను నీయాతా యాతా యాతనలం బెట్టినందులకు క్షమింపుము. ఆక్షపణకుఁడు నిన్ను నాకు బలి యిచ్చు తలంపుతో నీహోమము గావింపుచుండెను. వానినే నీవు నాకు బలినిమ్ము. నీకు వశుండనై యుండెదనని చేయఁ దగిన కృత్యముల బోధించెను.

విక్రమార్కుం డామాటల కంగీకరించి యయ్యర్ధరాత్రంబున నా శవ మును మోసికొనిపోయి యాక్షపణకుని ముంగల నిలువంబడియెను.

కృష్ణపక్ష క్షపారాత్రమగు నా రుద్రభూమియందు విశాలశాఖాచ్ఛాదిత గగనభాగమగు వటవృక్షము క్రిందఁ గుణపరిక్తంబున నలికి గౌరవర్ణమగు నస్థిచూర్ణం బున ముగ్గుపెట్టి మంతలము గల్పించి యందు నాలుగుదెసల నసృక్పూరితములగు పూర్ణకలశముల నిడి తైలదీపములు వెలిగించి, యమ్మండలమధ్యంబున నగ్ని ప్రజ్వ రిల్లంజేసి తగిన సంభారములు జేర్చి యం దభీష్టదేవత నెన్నుచు హోమము జేయు చున్న యాభిక్షుకుఁ డట్లు వచ్చిన విక్రమార్కునం జూచి యట్టిలేచి యత్యంత సంతో షముతో మహారాజా! నీ యనుగ్రహంబున దుష్కరంబగు మద్వ్రతసిద్ధి పూర్ణము కాఁగలదు. ఓహో! విచారింప మీవంటివారెక్కడ! హేయంబగు నీకార్యం బెక్కడ! నిజము చెప్పుచున్నాను. మీ క్షత్రియకులంబున నిట్టిధైర్యశాలి నెందును జూచి యెఱుం గను.

ఆత్మీయలాభం బించుకయు నపేక్షింపక పదార్థము నతిక్లేశముతో నిట్లు సాధించుట నీకే చెల్లును. మహాత్ముల కిదియె సహజగుణంబని విద్వాంసులు చెప్పు దురు. ప్రాణములు పోయినను ప్రతిజ్ఞను పాలింతురు అని స్తుతిఁ జేయుచు నా భిక్షు కుఁడు భేతాళాధిష్ఠిత మగు శవము నతని భుజమునుండి దింపి స్నానము జేయించి పుష్పమాలికలచే నలంకరించి యాశవము నామండలమధ్యంబున నునిచెను. పిమ్మట నా క్షపణకుండు చింతాభస్మోద్ధూళిత గాత్రుఁడై శవకేశముల యజ్ఞోపవీతముగా వేసి కొని ప్రేతవసనంబు ధరించి యామండపంబున నిలువంబడి క్షణకాలము ధ్యానించి మంత్రబలంబున నాహూతుంజేసి భేతాళు నాశవంబునఁ బ్రవేశపెట్టి యథావిధి నర్చిం చెను. అర్ఘకపాలంబున నిడిన నరకళేబరరక్తంబున నర్ఘ్యం బిచ్చి పుష్పగంధానులేప నము లర్పించి మనుష్యనేత్రంబుల ధూపం బిడి నరమాంసమున బలులు దీర్చి పూజావ

సానంబున, ఖడ్గహస్తుండై ప్రాంతంబున నిలువంబడియున్న విక్రమార్కుం గాంచి మహారాజా ! నే నర్చించిన యీ మహాదేవతకు నీవును సాష్టాంగ నమస్కారము గావింపుము. శుభంబులు చేకూరునని యుపదేశించిన విని యతండు భేతాళుచే సంతకముతున్న తదీయ దుశ్చేష్టితం బెఱింగి యున్న కతంబునఁ గపటంబుగా నిట్ల నియె.

పరివ్రాజకా ! సాష్టాంగ నమస్కారము నెట్లు చేయవలయునో నే నెఱుం గను. నీవు గావించి చూపిన నట్లు చేయు వాఁడనని పలికిన విని యాదుష్టుండుసాష్టాంగ ముగా నేలం బండుకొని యిట్లు చేయుమని పలుకుచుండఁగనే యామండలాధిపతి తన చేతనున్న మండలాగ్రంబున వాని శిరంబు ఖండించి తదీయ హృదయ పిండములతో చ్ఛిన్నశిరంబున భేతాళునకు నైవేద్యము గావించెను అప్పుడు సాధు ! మహారాజా ! సాధు, అని భూతప్రేతాదు లతని ప్రశంసించినవి.

నరకళేబరమున వసించిన భేతాళుండు తుష్టుండై దివ్యరూపంబున నెదుర నిలువంబడి మహారాజా ! సకల సద్గుణ సంపన్నుండవు సాహస ధైర్యస్థయిర్యాదుల నన్నుఁ బోలిన వాఁడెందును లేఁడు. క్షపణక బలిప్రదాన పుణ్యంబున నేన కాక నీకు భూతప్రేతా శాకినీ ఢాకినీ పిశాచాదుల వశ్యంబులై యుండగలవు నీపేరు దలంచి నంత భయాక్రాంత స్వాంతములై పారిపోవును. నీవు తలంచినప్పుడెల్ల వచ్చి నీకు దాసుండనై చెప్పిన పనుల సాధించుచుండెదను. అని మఱియు ననేకవరంబు లిచ్చి యా భేతాళుండు నిజవాసంబునకుఁ బోయెను.

విక్రమార్కుండును క్షపణకుండు కావించిన దుశ్చేష్టితమును గురించి వితర్కింపుచు ఖడ్గహస్తుండై తెల్లవారక పూర్వము స్వసదనంబు బ్రవేశించి జరిగిన వృత్తాంతమంతయు భట్టికిం జెప్పి శాంతికపౌష్టికాది హోమంబుల గావించి క్షపణకవధ మహాపాతకము వాయఁ జేసికొనియెను.

200 వ మజిలీ

మ ద న మం జ రి క థ

క. చేసిన యుపకారము మది
బాసిల్లగ నోపినంత ప్రత్యుపకారం
బాసక్తి జేయనుండిన
సీ, సీ, యాజన్మమెక్క శివమె యెందున్.

ఆహా ! మహానుభావుండగు విక్రమార్కుఁడ కవత్తి నాను గావించిన యుప [illegible] నీకేమి చేయఁగలవాఁడను ధనవకవస్తువాహనాదు లిచ్చి సంతసపరుత [illegible] బలంచి నన్నుఁగాన్నైన [illegible]. తదీయసాహస [illegible] బులు త్రిభువనాశ్చర్యకరంబులుగా నున్నవి. ప్రాణము తృణ

ప్రాయముగా నెంచి సంచరించు నా పుణ్యపురుషుని వస్తుప్రదానంబున సంతసపఱుపఁ గాలను అతం డింత దనుక నవివాహితుండై యున్నట్లు విన్నదాన నప్రతిమాన సౌందర్య ప్రతిభా సమానుండగు నాదివ్యమంగళ విగ్రహునకు సరిపడిన పొన్నికొమ్మ యెందున్నదో ? మూడులోకంబుల నరసి యాసరసునకుఁ బెండ్లిచేసి కృతకృత్యురాల నగుదును. నిందులకు నా కనుజ్ఞ యిండని కుబేరుని తమ్ముఁడు మాణిభద్రుని భార్య మదనమంజరి యను యక్షకాంత యొకనాఁడు భర్తం బ్రార్థించినది.

అతండు సంతసించుచుఁ బ్రేయసీ ! అట్టి చేడియకై మూఁడులోకములు దిరుగనేల ! నీయక్క కూఁతురు త్రిపురసుందరి చక్కనిది కాదా ! దానిం బెండ్లిఁ జేయరాదా ? అతండు మనుష్యుండని యమ్ముదిత నిరసించునేమో యనియా నీ సందియ మనుటయు నా మదనమంజరి యిట్లనియె.

ప్రాణేశ్వరా ! మనుష్యులలోనే కాక సుర గరుడోరగ సిద్ధ విద్యాధర యక్ష కిన్నర కింపురుషాదులలో స్వర్గమర్త్యపాతాళములలో భూతభవిష్యద్వర్తమాన కాలములయందు నమ్మహామహునిం బోలిన సాహసుఁడు పరాక్రమశాలి వదాన్యుఁడు విద్వాంసుఁడు సౌందర్యవంతుఁడు తేజోమూర్తి లేఁడు కలుగఁడు. అని శపథముజేసి చెప్పఁ గలను. అక్కా ! అమ్మహాత్ముని సుగుణంబులం దలంచికొనిన మేను పులకరించు చున్నది. త్రిపురసుందరి యంగీకరింపదని కాదు. ఆ సుభగునకుఁ దగదని యాలోచింపుచుంటి ననుటయు మాణిభద్రుం డిట్లనియె.

త్రిపురసుందరి త్రిలోకసుందరి యని వాడుకఁ బడసియున్నది కదా ? వేల్పులుగూడ దానిం బరిగ్రహింపఁ బ్రయత్నించుచున్నారే. అదేని కది యేమిటికి జోడుకాదు ? అని యడుగుటయు నక్కులకాంత తోడగుం గాక యమ్మహారాజు తొలుత స్వజాతి యువతిం బెండ్లియాడి కాని యితరులఁ బరిగ్రహింపఁడని వింటిని. ఈ వాలంటి నతనికి రెండవభార్యగాఁ జేయఁదలంచుకొంటి. కావున నిప్పుడు పుడమింగల దేశములఁ దిరిగి సుందరీలలామం బరిశీలించెదంగాక యని పలుకుచు నయ్యక్షకాంత యసహాయంబున భూలోకంబునకుఁ బోయినది.

సీ. అంగవంగాదిక సకలభూములు దాటి
కుంతల ద్రవిడ సింధ్వాంతములను
సౌరాష్ట్రనాథు ప్రాసాద ముల్లంఘించి
కాశ్మీర పురు పట్టణములు గాంచి
చోళ కాంభోజ నేపాళ భూపాలుర
యంతఃపురస్థ కన్యకల నెఱిఁగి
బర్బరాంగాంధ్ర చోళ పతుల నిశాంతముల
రాణివాసముల దర్శనముఁ జేసి

గీ. మఱియుఁ గర్నాట పాంచాల మగధ లాట
కోసలాది ధరానాయకుల కుమారి
కలఁ గనుంగొని యాధరాతలపతీద్యా
నాంతరగారస విడిచి యక్షకుల వనిత.

మఱియు ద్వీపాంతరంబుల దిరిగి యంతటను సంచరించుచు నొకనాఁడు మలయవతీ నగర ప్రాంతోద్యానవనంబునకుం బోయి యందలి వింతలు చూచుచు నందుఁ బుష్పములు గోయుచున్న యొక జవరాలిం గాంచి మించుబోఁడీ ! నీ వెవ్వతెవె ? ఈ యుద్యానవన మెవ్వరిది ? ఈదేశము పేరేమి ? అని అడిగిన నప్పడఁతి యప్పడంతుకతో నాపెం జూచుచు నిట్లనియె.

ఇంతీ ! నీవడిగిన వృత్తాంతము తరువాత జెప్పెదంగాని ద్వారస్థులకుఁ గనఁబడకుండ నీ వనములోనికి నీవెట్లు వచ్చితివి ? నీ వెక్కడిదానవు ? నీ చక్కదనము జూచి జగము గొలువుచున్నది. ముందు నీయుదంత మెఱింగింపుమని యడిగిన యక్షకాంత యిట్లనియె.

పద్మాక్షి ! నేనొక యక్షకాంతను. కుబేరుని తమ్ముని భార్యను నాపేరు మదనమంజరి యండ్రు. మేము గగనసంచారంబున నెల్లలోకములు దిరుగుచుందుము. ఆకాశమార్గంబునఁ బోవుచుండ నీయందలి కుసుమసౌరభ్యములు నన్నిందు లాగికొని వచ్చినవి. నభోమార్గంబున లోపలికి వచ్చితినని జెప్పిన విని యావనిత యామెకు నమస్కరించుచు దేవీ ! మీరు దేవతలు. మీదర్శనము జేయుటచే నేఁడు నేను కృతార్థురాల నైతిని. వినుండు. ఇది మలయవతి యను నగరము. మలయధ్వజుఁడను రాజు దీనిని బాలించుచున్నాఁడు. ఆ నృపతికి మలయవతి యను కూఁతురు గలదు. త్రిలోకసుందరి యగు నా మగువకు నేను సఖురాలను పరిచారికను. ఈ యుద్యానవనమున నా వనజగంధి విహరించునది. నిత్య మీపాటి కాపాటలగంధి యీ తోఁటకు వచ్చునదియే నేఁడొకలితో నస్వస్థతగానుండి పెందలకడ లేచినది కాదు. ఈ పూవు లాయింటి నిమిత్తమే కోసికొని పోవుచున్నదాన నని యంతటి వృత్తాంతమంతయుం జెప్పినది.

యక్షకాంత — సరోజముఖీ ! మీ రాజపుత్రిక త్రిలోకసుందరి యనుచుంటివి. చక్కఁదన మొక్కటియేనా విద్యలేమైనం జదివినదా ?

పరిచారిక — ఆమె విద్యావతి యగుటయే యింతవఱకు వివాహము గాకుండ నాటంకము గలిగినది.

యక్ష — వివాహమునకు విద్వత్తేమి యాటంకముఁ జేయును ?

పరి — మహారాజులు స్వయంవరములఁ జరిగినవి. భూమండలంబునం గల రాజులెల్లరు వచ్చిరి. ఆమె యెవ్వరిని వరించలేదు.

యక్ష — ఆమె వరింపఁ దగిన వరుం డెట్టివాఁడుగా నుండవలయును ?

పరి — అబ్బా! నేఁ జెప్పఁజాలను. ఒక్క చక్కఁదనము ఒక్క విద్య ఒక్క శౌర్యము ఒక్క ధైర్యము ఒక్క సాహసము పనికిరాదు. అన్ని గుణములు గలిగిన వాఁడెక్కడ దొరకును? విరించి యామెకొఱకుఁ గ్రొత్తగా సృష్టింప వలయును.

యక్ష — ఆమె కోరెడు గుణము లన్నియుం గలవానిఁ దీసికొనివత్తు నా కేమి పారితోషిక మిప్పింతువు.

పరి — ఏమో! అబ్బా! నే జెప్పఁజాలను. మన్మథుఁడు విద్యా శూన్యుఁ డనియు జయంతుఁడు వితరణ విముఖుఁడనియు నలకూబరుఁడు పరాక్రమ రహితుఁ డనియు నామె వారినే యాక్షేపించుచుండు నితరు లామెకు నచ్చుదురా?

యక్ష — ఆమె కేమియు వంకలు లేవా!

పరి — ఆమె కేలోపములేదని నేను శపథము జేసి చెప్పఁగలను.

యక్ష — నీ వామె చక్కఁదన మెక్కుడుఁగా పొగడుచుంటివి. నన్నొకసారి యామె యొద్దకుఁ దీసికొని పోయెదవా?

పరి — అమ్మా! నీ విందే యుండుము. నేను బోయి నీ వృత్తాంతము సెప్పి యామె సెలవుఁ బొంది దీసికొనిపోయెద నట్లయిన వారు రాజపుత్రికలు గదా!

యక్ష — అదియే లెస్స. నీవు పోయిరమ్ము. నేనిందే యుండెదననుటయు సంతసించుచు నక్కాంత మలయవతి శుద్ధాంతమున కరిగినది. మదనమంజరియు దాని వెనుకనే తిలోహితయై రాజపుత్రికయున్న గదియొద్ద కరిగినది. అట్టి సమయమున మలయవతి పర్యంకము మీఁదనే కూర్చుండి మఱియొక సఖురాలితో నిట్లు ముచ్చటింపు చుండెను.

మలయవతి — సఖీ! నా స్వప్న వృత్తాంతము నీతో నేమని వక్కాణింతును సిగ్గు సిగ్గు. దాపున నెవ్వరు లేరుగదా.

సఖి — నిన్నింత ప్రొద్దెక్కువరకు లేపకుండఁగ జేసిన యాకలతెఱం గెఱుంగ నా యంతరంగ మూరక వేగిరపడుచున్నది. ఇంకొరులు లేరు. సత్వరముగాఁ జెప్పుము.

మల — వాల్గంటీ! నా కిటువంటి స్వప్న మెన్నఁడును రాలేదు. వినుము. ద్వీపాంతరవాసి యెవ్వఁడో యొక చక్కని పురుషుఁడు. అని కన్నులు మూసికొని ధ్యానించుచు నెంతవఱకుఁ జెప్పితిని?

సఖి — చక్కని వాఁడని చెప్పి మోహావిష్టవైతివి! అని చక్కఁదనము నీకు నచ్చినట్లున్నది. కానిమ్ము తరువాత నేమి జరిగినది?

మల — చక్కనివాఁడా యని యడుగుచుంటివా! నా హృదయంబున నెట్టి సౌందర్య మెంచవలయునని చిత్రించుకొని యుంటినో యట్లే యున్నవాఁడు.

సఖి— ఊఁ, తరువాత వాఁడేమి జేసెను ?

మల — వాఁడేమి జేసెనో సిగ్గువిడిచి చెప్పవలయునా ? వినుము.

చ. పొలుపుగఁ జెంతఁ జేరి వలపు ల్మొలపించు పటోవిజృంభణన్
వెలయఁగ నక్కుఁ జేర్చి నునువెనలి దువ్వుచు మోము మోమునన్
గలిపి కపోలచుంబల మొనర్చుచు వాతెఱ తేనె గ్రోలె నిం
పలవడ నామనోహరుఁడహా, వెసపై విపరీత్వ మందగన్.

సఖి— మేలు మేలు, స్వప్నమందైన నీ మనోరథ కుసుమంబు ఫలించి నది. మంచిదియే తరువాత.

మల — అంతలో కాతోదరి వచ్చి సఖీ ! తెల్లవారుచున్నది. యుద్యాన వనంబునకుఁ బోవుదము లెమ్మని లేపి నాకల నంతరాయము గలుగఁ జేసినది.

సఖి — అయ్యయ్యో ! మంచి యంతరమున నంతరాయము గలిగినది కదా ? కాతోదరిని శిక్షింపవలసినదే.

మల — నీ వనవల్లె పాపము కోపముతో దానిం దన్ని నేను రాను నీవు పొమ్మని పలికి క్రమ్మరఁ గన్నుల మూసికొంటిని.

సఖి— మఱల నాకల దోచినదా ?

మల— ఏల తోచెడిని ? దానిం ధ్యానించుచుంత నిద్రయే పట్టినదికాదు. వాని యాకారము కన్నులకుఁ గట్టినట్లే యున్నది. తూలికయు వర్ణికపాత్రికయు నిటు దెమ్ము. చిత్రపటంబున లిఖించెదంగాక యని తత్పార్శ్వగిఁ దెప్పించుకొని యప్పుడే యప్పురుషుని యాకారము వ్రాసి చెలికత్తియకుఁ జూపినది. అయ్యంబుజాక్షి వస్వ్య సహసయై వింతగా నా చిత్రఫలక ముపలక్షించుచుండెను. కాతోదరి వారి సంవాదము పొంచియుండి యాలించుచు నంతలో నెదురకు వచ్చి మచ్చెకంటికి ఇదిగో నీ మనోహరు నర్చించుటకై పూవులం దెచ్చితిని. పూజింపుమని పలుకుచుఁ బుష్ప భాజనం బెదురఁ బెట్టినది. మలయవతి తలయెత్తిచూచి చాటుననుండి మా మాటల నాలకించితివా యేమి ? పూజింపుమనుచుంటివి. మంచిసమయమునన లేపితివిగదా ? చూడు మీతఁ డెవడో చెప్పుకొనుము అని యా చిత్రపటము చూపినది.

చూచి తలయూచుచు నా పరిచారిక రానిమ్ము. తొందరపడకుము. ఈ రాత్రి మఱల నాచతురుఁడు కలలోవచ్చి తరువాయిపని నెరవేర్చునులే. అని పరిహాస మాడినది. మలయవతి నవ్వుచుఁ బూతోటనుండి యప్పుడే వచ్చితివేల ? నే సంధ్యా గానలయ నను కొనుచుంటినే యనవుఁ డా మగువ యిట్లనియె.

గజగమనా ! నా యాగమన కారణంబు వినుము. యక్షకుల సార్వభౌముఁ గను కుబేరుని తమ్ముఁడు మాణిభద్రుని యిల్లాలఁట. మదనమంజరి యను మదనవతి గగనమార్గంబున పంచెం బోవుచు మన యుద్యానవనమునందలి ప్రసూనముల సౌరభ్యము నాస్వాదింప గోరి నా తోటలోనికి దిగివచ్చి వింతగాఁ జూచుచుండ

నే గనుఁగొంటిని. ఆమె చక్కదనము నీవు జూచిన మిగుల మెచ్చుకొందువు. మా యిరువురకు మాటలు గలిసినవి. ప్రస్తావములో నీ రూపము నీ విద్య నీ గుణములు నీ యభిలాషల తెఱం గెఱింగించితిని. నీకుఁ దగిన వరుండెందో యున్నవాఁడని చెప్పుచు నిన్నుఁ జూడ నెందు వత్తునన్నది. కాని సెలవులేక తీసికొని వచ్చిన నేమందువో యని యందే యుంచి వచ్చితినని చెప్పినంత నా కాంత కంటకింబడి యిట్లనియె.

గీ. సకల జగదీశుఁడగు మహేశ్వరుని సఖుఁడు
ధనదుఁ డుత్తముఁ డతని సోదరునిపత్ని
నన్నుఁ జూడఁగవచ్చెనన్న వలద
టందువే! అజ్జకొజకు మర్యాద యగునె ?

కుబేరుఁడన సామాన్యుఁ డనుకొంటివా ? మన యైశ్వర్యమంతయు వారి గోటి కొనతోఁ బోలఁజాలదు. వారు వేల్పులు. పూజనీయులు. తదాగమనం బనుగ్రహంబుగాఁ దలంపక యంత పెద్ద వచ్చితివే చాలు చాలు. వేగఁబోయి యపరాధము జెప్పికొని ప్రార్థించి తీసికొనిరమ్మని యప్పుడే యత్త ననిపినది.

మదిరమంజరియు నా ప్రాంతమందుఁ దిరోహితయై నిలువంబడి వారి మాటలన్నియు నాలించుచు నయ్యిందువదన సౌందర్యాతిశయ మాపాదమస్తకముగా విమర్శింపుచు —

ఉ. మేలు! బలే! సెబాసు! పరమేష్ఠి విశిష్టత విక్రమార్కభూ
పాలు నిమిత్త మీకిసలపాణి సృజించెనిజంబు కానిచో
బాలిక సర్వసద్గుణ విభాసురుని స్వయఁ గోరి యెవ్వనిం
బోల వరింపకున్నె తలపోయ స్వయంవరకార్యదీక్షలన్.

ఇన్ని దేశములు దిరిగినందులకు నేఁటికి నా పరిశ్రమ సఫలమైనది. ఈ కలువకంటిలలోఁ గన్న చెల్వం దాతండే కావచ్చును. చిత్రఫలకముఁ జూచిన నా కిప్పుడే తెలియగలదు. దైవమే నన్నిక్కడికిఁ దీసికొనివచ్చెను. ఉపశ్రుతివలె నాకి శుభోదర్కము వినంబడినది. గాక వనమోహిని నా పుణ్యమూర్తికిం బెండ్లి జేసి కృతకృత్యనగుదు. ఈ భూతలీయ సౌందర్య చాతుర్య సాహస వితరణాదిగుణంబు లభివర్ణించెద నని తలంచుచు యక్షకాంత క్రమ్మర నుద్యానవనమ్మునకుఁ బోయి పుష్పలతా విశేషంబులం జూచుచుండెను.

అంతలోఁ బరిచారిక వచ్చి నమస్కరింపుచు దేవీ! మా రాజపుత్రిక మిమ్ము విడిచి వచ్చినందులకు నన్ను నిందించినది. మీ రాకవిని మిగుల నానందించినది పోవుదము రమ్ము అని సానునయముగా బలికిన విని యమ్ముదిత ముదితహృదయయై యమ్ముదవతి వెంట నా వాల్గంటికిం బోయినది.

అంతలో మలయవతి జలకమాడి సూక్ష్మమాల్యాంబరానులేపనాదులచే

నలంకరించుకొని పీఠములు సవరింపఁజేసి యాసరసిజాననరాక కెదురు సూచుచుండఁ బరిచారికవెంట నా కలువగంటి వచ్చినది. పదియడుగు లెదురువోయినది. పన్నీటఁ బదములఁ గడిగి శిరంబునఁ జల్లుకొన్నది తడి ముత్తి హారతు లిచ్చి రత్నపీఠంబునం గూర్చుండఁబెట్టి సఖులచే వింజామరల విసరింపుచు వినయముతోఁ జేతులు జోడించి యున్నదియె.

దేవీ! నీ వృత్తాంతము నా పరిచారికవలనం దెలిసికొంటి. నీ యకారణ వాత్సల్యమునకు మిక్కిలి యానందించితిని. నా నోములు ఫలించినవని మానుషదుర్లభ మగు నీ దర్శనముఁ జేసి కృతార్థురాలనైతినని పెద్దగా పొగడి అమ్మా! నీవెం దుండి యెందుఁ బోవుచు నిందు వచ్చితివి. నీకు మంగళంబేకద! అని యడిగిన మదన మంజరి యాదరించుచు నిట్లనియె

రాజపుత్రి! నా చరిత్ర మించుకఁ జెప్పెద నాకర్ణింపుము. మా కాపుర మలకాపురము. నా భర్త కుబేరుని తమ్ముఁడు మాణిభద్రుఁడనువాఁడు. మా తండ్రి దుందుభి. నా పేరు మదనమంజరి యండ్రు. నేను నా భర్తతోఁ గూడికొని మూఁడు లోకములు తిరుగుచుందును. భూలోకములో నుజ్జయిని యను నగరముగలదు. దాని సర్వసంపదలకు నాకరముగా విశ్వకర్మ నిర్మించెను. ఆ నగర ప్రాంతమందు మకరందమను నుద్యానవనము గలదు. అత్తోఁట నందనచైత్ర రథాదుల మించి యున్నది.

ఒకనాఁడు మే మాయుపవన ప్రాంతమునుండి పోవుచు నందలి వింతలు సంతసముఁజేయ నాయారామమునకుఁబోయి మనోహరునితోగూడఁ గొన్నిదినము లందు విహరించితిని. అందలి ఫలపుష్పలతా విశేషములు మమ్మందుండి కదల నిచ్చినవి కావు. ఒకనాఁడు ప్రాతఃకాలమున నే నందు బాలాతపము సేవింపుచుండ

క. కాల మొకకేలఁ దనరఁ గ
పాలం బొకకేలఁ గ్రాల భయదాకృతి నా
మ్రోల న్నిలువంబడెఁ గా
పాలికుఁ డొకఁడురుజటావిభాసితాంగుఁడై.

న న్నెగాదిగ జూచుచుండ గుండెదెదరి బెదరుదోప నీవెవ్వఁడ విం దేల వచ్చితివని యడిగితిని. వాఁడు చేడియా! నీ చక్కఁదనము నా హృదయమును వ్రక్కలు చేసినది నీ యధరామృతం బొకసారి త్రావనిత్తువేని నా సంతాపము చల్లారునని పలికిన నలుకతో నేనోరీ! తులువా! నిలు నిలు. మా మగనా రిప్పుడే వత్తురు. నేనొంటిదాననని యవాచ్యము లాడుచుంటివి. పో. పొమ్ము. పోకున్న నీ మదము నడపును జేయఁగలరని తిట్టితిని.

వాఁడు ఏడిచూపుల నన్నుఁ జూచుచు నోసీ! నీ అవ్వనము క్రొవ్వున నొప్పనాడితివి. నే నెవ్వఁడనో యెఱుంగుదువుగాక. నిన్ను మంత్రబద్ధం జేసి

భైరవునిచే నాయన్న నెలపున కీడ్పించి తెప్పించుకొందుఁ జూడుమని పలుకుచు నప్పుడే యావీటి వల్లకాటికిఁబోయి యం దొకచో నగ్ని వ్రేల్చి మదీయ నామం బుచ్చరించుచు వశ్యమంత్రములచే భైరవునిగుఱించి హోమముఁ జేయుచుండెను.

నే నావిధ మంతయుఁ దెలిసికొని నా భర్త వచ్చిన తరువాత జరిగిన కథ జెప్పి యా కాపాలికుఁడు చేయు క్రియకుఁ బ్రతిక్రియఁ గావింపవలయునని ప్రార్థించి తిని. అప్పు డాయన మిక్కిలి పరితపించుచు నన్ను వెంటఁ బెట్టుకొని తన యన్న యగు కుబేరునొద్దకుఁ బోయి యిట్లనియె,

క. అన్నా! మే ముజ్జయినిం
జెన్నగు పూతోఁటలో వసించి చరింపం
గన్నాఁ డొక కాపాలికుఁ
డెన్నిక నీమరదలను సుఖేచ్ఛఁ దలిర్పన్.

ఈమెచే నిరాకరింపఁబడి మంత్రబద్ధంజేసి రప్పించుకొను తలంపుతో హోమముఁ జేయుచున్నాఁడు. ఈ యుపద్రవముఁ దప్పింపుమని కోరిన విని కుబేరుండు,

సీ. సురలోకము లకన్న ధరణీతలంబు సుం
దరమైనదంచునం దరిగినారొ ?
మనచైత్రరథమున్కన్నను శోభనొప్పారు
మకరంద మనియందు మసలినారొ ?
కాపాలికులు కడుంగడు నుత్తములటంచు
వారుండు తావులఁ జేరి నారొ ?
దుర్మార్గులకు నెప్డు దూరస్థులై యుంట
మంచిదౌ ననుమాట మరచినారొ ?

గీ. యేమిటికిఁ బోతిరో ? మీర లిలకు నటకు
అకట! కాపాలికాధముం డొకఁడు యక్ష
కులపదూమణి నిజమంత్రబలములన
బాగికొనినపోవ నెంచుట బాగు! బాగు!

అని మమ్ము మదలి చుచు నందులకుఁ బ్రతిమంత్రవేత్త యెవ్వడని యాలోచించియు నేమియుం దోచక మమ్ము వెంటఁబెట్టికొని యప్పుడ స్వర్గలోకము నకు నిర్గమించి మహేంద్రునికి మమ్ముఁజూపుచు జరిగినకథ యంతయుం జెప్పి వీరి యాపదఁ దప్పింపుమని ప్రార్థించెను.

శచీపతి బృహస్పతిని రప్పించి కార్యమెఱింగించి యందులకుఁ బ్రతిక్రియ యెట్లని యడిగిన నతండు విమర్శించి,

క. కాపాలిక మంత్రస్థుం
డా పశుపతి భైరవుం డహంకారముతో
నేపసియెనసు జేయుఁ త
దాపాదితఁబట్టి శక్యమా! విధికైనన్.

ఇప్పని మనవలనం దీరునదికాదు పరమేష్ఠికడకుఁ బోయి ప్రార్థింపు మనుచని యుపాయముఁ జెప్పుటయు దదామంత్రణంబున రాజరాజు మే మనుసరించి రా బ్రహ్మలోకంబునకుఁ బోయి తత్పాద పద్మములకున మస్కరింపుచు నిట్లు విన్నవించెను.

సీ. విశ్వేశ! వినవయ్య విన్నపం బొక్కటి
వీఁడు నాతమ్ముఁడు వీనిభార్య
యిది వీరు క్రొవ్వినెమ్మది నింటనుండ లే
కననిమ్మజులు నీపురాంతికమున
వలయు పూఁదోఁటలో విహరింపఁ గాపాలి
కాధముం డొక్కఁ డియ్యతివ వలచి
మంత్రబద్ధగఁ జేసి మగువఁ గొంపోవంగ
హోమంబుఁ గావింపుచున్న వాఁడు

గీ. సకల కమరులు భయపడు తఱులు వచ్చె
నొక్క! దానికిఁ బ్రతిహతం బొకఁడు లేదె?
సృష్టికర్తవు నీవేమి చేయలేవు
తాత! తప్పింపు మీయార్తి దలఁచి పూను.

అని ప్రార్థించుటయుఁ జతుర్ముఖుండు ముఖంబులఁ ద్రిప్పుచుఁ గుబేరా! నిర్వంశనన్నట్లు కాపాలికుల మంత్రబలం బట్టిదేసుమీ! తన్మంత్రాధిష్ఠాతయగు భైరవుని నావ నవ్వఁ దోఁపఁగలఁడు. అందులకొక యుపాయంబు సెప్పెద నాలింపుము. ఉజ్జయినీపురం బిప్పుడు విక్రమార్క మహారాజు పాలించుచున్నాఁడు. ఆ సత్పతి పేరు దలంచినంత భూతభేతాళభైరవాదులు పలాయనము లగుచుండును. వాఁడీ యువతియును మంత్రబద్ధంజేసి లాగికొని పోవునప్పుడు విక్రమార్కునిగుఱించి యాక్రోశింపుము. నీ యాపదఁ దాటఁగలదని యొఱింగించిన వీని విడంచి నభినందింపుచు మే మందఱము పత్నుల నలకాపురంబున కరుదెంచితిమి.

నాలుగుదినంబులు సుఖం బుంటినో లేదో యొకనాడు కపాలహస్తుండు భూతసేవితుండు భయంకరాకారుండునగు భైరవుండు నాకడకువచ్చి పదపద కాపాలి పిలుచునది. అని నాచేయి పట్టుకొని లాగికొని పోవుచుండెను. నేను మొఱపెట్ట నా యలకాపురంబులోని వారెల్ల వచ్చి యడ్డుపడిరి. కాని వాని నాపలేక పోయిరి. ఆ భైరవుఁడు బలాత్కారముగా నన్ను భూలోకమున కీడ్చుకొని పోవుచుండెను. అప్పుడు

నాథర్త బ్రహ్మవాక్యముఁ దలంచి యుజ్జయినీ పురంబున కరిగి విక్రమార్కుని ద్వార మున నిలుచుండి పెద్దయెలుంగున ఓ మహారాజా విక్రమాదిత్యా ! ఆదిత్యసమతేజా ! మీ రాజ్యములో నొక కాపాలికాధముఁడు మహాపతివ్రత యశఃకాంతం జెరఁబట్టు చున్నాఁడు. వేగవచ్చి రక్షింపవె ? దీనశరణ్యా ! అని వేడికొనియెను.

అపరిదేవనము బాధలవలన విని యమ్మహాత్ముఁడు ఖడ్గహస్తుఁడై భయప డకుఁడు వెఱవకుఁడు నేనిదే వచ్చుచున్నాఁడనని పలుకుచు నార్తయొద్దకు వచ్చి యయ్యుపద్రవము విని యతివేగముగా నా స్మశానభూమికిఁ బరుగెత్తుకొని వచ్చెను.

అట్లు నన్నా భైరవుండు లాగికొనిపోయి యా పితృవనములో మండుచున్న చితిపై నొప్పు శవముపై గూర్చుండి హోమము జేయుచున్న కాపాలికుని నికటంబునకుం దెచ్చెను. వాఁడు నన్నుఁ జూచి కొమ్మా ! రమ్ము. రమ్ము. నిన్నిట్టా రప్పించితినని కోపింపకుము. ఇప్పుడైన నాశక్తి తెలిసినదియా ? నీ యవ్వనామృత మిచ్చి కాపాడుమని పలుకుచు జితి దిగి నాచెంతకు వచ్చుచుండెను. అప్పుడు నేను భయాక్రాంతస్వాంతనై హా ! విక్రమార్కమహారాజా ! హా ! దయానిధీ ! ఆర్తరక్షకా ! అని మొఱపెట్టునంతలో —

ఉ. ఎవ్వఁడవురా దురాత్మకుఁడ ! మదీయపురాంతికమందె యిట్లు మం
త్రనిధి మహాపతివ్రత సధర్మరతిం జెరపం దలంచు చుం
టివి ! భవదీయ మస్తము పరేశ్వర పక్కాలుజేసి నీదు భై
రవునకె భోజనం బిడుదురా నిలు మిప్పుడె చూడు దుర్మతీ !

అని పలుకుచు నలుదెసలం బరికించి యోరీ ! అగ్నిశిఖా ! ఇటురా అని పిలుచునంతఁ గన్నులు నిప్పులు గ్రక్కుచు నరుణజటాకలాపము వ్రేలాడ భయంకా రము గావింపుచు నోరుఁ దెఱచికొని యా భేతాళుం డరుదెంచి చేతులు జోడించి మహాత్మా ! సెలవేమి ? అని యడుగుటయు నమ్మహారాజు పరదారాపహర్తయగు నీ కాపాలికాధముని శీఘ్రము వధింపుమని యాజ్ఞాపించెను.

అప్పు డయ్యగ్నిముఖుండు హుమ్మని మొగంబు దెఱచికొని కాపాలికుని మీఁది కురికినంత వాఁడు వెఱచి చితియురికి వెనుకముందు జూడక కాలికొలఁది పారఁ దొడంగెను. అగ్నిశిఖుండు వానివెంటఁబడి తరిమి వాని రెండు కాళ్లనుం బట్టికొని గిర గిర ద్రిప్పి నేలంగొట్టుటయు ముఖనాసావివరములనుండి రక్తంబుగార నాపాపాత్ముండు గిలగిలఁ దన్నికొనుచుఁ బ్రాణములు విడచెను.

ఆ స్మశానములోఁ దిరుగుచున్న యమశిఖుండను మఱియొక్క భేతాళుం డాకాపాలికుని శరీరములోఁ దూరి గంతులు వైచుచు నగ్నిశిఖునిపై నెదురొడ్డి పోట్లా డుటకు డీకొనియెను. ఇరువురకుఁ గొంతసేపు ముష్టియుద్ధము జరిగినది. అగ్నిశిఖుండు యమశిఖునితోఁ బోరుచు ఓరీ ! నన్నెఱుఁగవా తొలఁగుము. నేను మహానుభావుండగు విక్ర మార్కచక్రవర్తిగారి యాజ్ఞానుసారమున నీకాపాలికుఁ బరిమార్చితిని. నీవెవ్వఁడవు ?

నాకాహారము గానున్న యీ శవములోఁ జూరి గంతులు వైచుచున్నావు ? నీయుదంత
మెఱింగిన వదిగో ! ఖడ్గహస్తుండై యామహారాజందు నిలువంబడియున్నవాఁడు. నీపీడ
వదలించఁగలఁడు. వారిసామర్థ్య మెఱుంగక నీవిట్లు వచ్చితివని పలికిన విని వాఁడు
వెక్కిరించుచు విక్రమార్కుఁడన నెవ్వఁడు ? ఢాకినీవల్లభుఁడా ! భూతచక్రవర్తియా ?
భేతాళసార్వభౌముఁడా ? అతనిపేరు చెప్పి నన్ను బెదరింపుచుంటివి ? నీ మాటలకు
నేను వెఱచువాఁడనుగాను. పోరరమ్ము. రాకున్న నీయాహారము నాకిచ్చి పొమ్ము అని
బెదరించిన నవ్వుచు నగ్నిశిఖుం డిట్లనియె.

ఓరీ ! దుర్మతీ ! నేను నీకు వెఱచి యట్లంటి ననుకొంటివిరా ! స్వజాతి
ప్రీతిచే హితము జెప్పిన వెక్కిరించుచుంటివి ? అతఁ డెవ్వఁడో చెప్పవలయునా !
తదీయ ప్రభావద్యోతకమగు నొక్కకథఁ జెప్పెద నాలింపుము. నీకుఁ దెలియఁగలదు.

ఢాకినేయుని కథ

ఈ నగరంబున ఢాకినేయుండను జూదరి గలఁడు. జూదరులలో నట్టి
మొండివాఁడు లేడు. వాఁడు జూదమాడి పెక్కురొక్కము సంపాదించెను. తాను
గెలుచునా సొమ్మిమ్మని యప్పుడే వేధించును. ఓడెనా ? గద్దించి యెగవేయును కితవు
లందరు గుమిగూడి జూదమాడి వాని నోడించిరి. ఓడిన సొమ్మిమ్మని యడిగిననేమియు
మాటాడక రాతివిగ్రహమువలెఁ గదలక కూర్చుండెను. జూదరులు త్రాళ్ళతోఁ గట్టి
వానిని బెట్టునను వ్రేలాడఁగట్టి కశలతోఁ గొట్టిరి ఎట్లు నిర్బంధపెట్టినను చట్టురాయివలెఁ
గసలక కిక్కురుమనక యట్టె నిలువంబడి యుండెను. అట్టి మొండెకత్తె భూలోకములో
లేఁడు. ఆ ధూర్తులు వానిం గొట్టుటకు విసువుఁజెంది వానిం బట్టి మోసికొనిపోయి
యూరిబయట నున్న యగాధమగు పాడునూతిలోఁ బారవైచి తమ నెలవులకుఁ బోయిరి.

వా డాచీఁకటి నూతిలోఁబడి కొట్టుకొనుచున్న సమయంబున నందున్న
యిరువురు పురుషులు వానిం బట్టికొని యోరీ ! నీవెవ్వఁడవు ? ఇందేల పడితివి ? నీ
వృత్తాంతము జెప్పుమని యడిగిన వాఁ డిట్లనియె. మహాత్ములారా ! నేనొక జూదరిని.
ఢాకినేయుఁడనువాఁడ. కితవులు నన్నుఁ జావఁగొట్టి యీ నూతిలోఁ బడవైచి పోయిరి.
మీరెవ్వరు ? ఇందేల యుంటిరి ? నాయాపద దాటింపవచ్చిన భగవంతులని తోఁచు
చున్నది. నన్నీనూతినుండి దాటించి రక్షింపుఁడని వేడుకొనుటయు వారిట్లనిరి.

ఢాకినేయా ! మేమిద్దరము బ్రహ్మరాక్షసులము. వెనుకటి జన్మమునందు
మేము గావించిన దురంతచర్య లనేకములు గలవు వినుము.

౬. దారులు గాచి పాంథసముదాయము డాయఁగ నడ్డమేగి కాం
తారములందు దోచికొని తద్ధనమెల్ల దయావిహీనతన్
[illegible]
[illegible] రచర్యల నెఱప్ బెదరం జంపుచుం బాపటన్.

మ. ఒకనా డిద్ధరఁ దాపసోత్తములు మంత్రోపాసనాసక్తిఁ గా
శికిఁ బోవంగని మార్గమధ్యమున నా సిద్ధార్థుల న్మీఁదు గా
వక సిద్ధ్యాధికులంచు ఘోరిలగుడన్యాసంబుల స్సిన్నమ
స్త్రీకులంజేసి వహించినారు మొదలంతన్యాసి యారూపముల్.

భూతభేతాళ శాకినీ ఢాకినీ ప్రభృతులు మాకు వెఱచుచుండు. మేము భూమండలంబెల్ల నిరాటంకముగా సంచరింపుచు మాంత్రికులకు లొంగక తాంత్రికుల లక్ష్యపెట్టక—

సీ. నెలఁదప్పి బాహ్యసీమలఁబందుకొనెడు రా
కాసుధాకిరణ సంకాశముఖులఁ
బ్రసవమై జాతకర్మ సమయంబున బిడ్డ
తోఁ బీటఁ గూర్చున్న తొయ్యలులను
ప్రథమార్తవమునఁ దీర్థంబాడు నాఁడు వెం
ట్రుక లార్చుకొను సరోరుహ వదనలఁ
బట్టాభిషిక్తయై పట్టపేనుఁగ నెక్కి
భర్తతో నూరేగు పడఁతుకలను

గీ. పట్టికొని రక్తమాంసముల్ బొట్టి పీల్చి
పిప్పిచేయుచుఁ గడదేర్చి విడుతు మహహా!
మాంత్రికులు తాంత్రికులు పెక్కుమంది వచ్చి
చెచ్చి రొక్కట మాదుతర్జనల కదలి.

గీ. పురుగుపట్టిన పెనుమొక్కవోలె మేము
చేరిపట్టిన సతి కదలేదు వలదు
విడుచువారము గామెట్టి విధులనైన
బ్రహ్మరాక్షసులనఁగ దుర్భరులుగారె?

అట్లు పెక్కండ్ర అబలాండ్ర రక్తమాంసములఁ బొట్టలం బెట్టుకొనియుఁ దృప్తివహింపక భూమండలంబెల్లఁ బరిభ్రమించుచు గ్రహచారము సాలక యొకనాఁ డీయుజ్జయినీపురంబు చేరి యందు మంత్రిపుత్రికయు షరాబుకూఁతురును నుద్యానవనములో విహరింపుచుండఁ జూచి యౌవ్వనబాలిక వారిం బెనగియొకరము నావేశించితిమి.

క. తల విరియఁ బోసికొని వలు
వలు జారఁగ దంతఁ బఱచి వనితలు తమ్ముం
బిలువఁగ వచ్చిన చుట్టం
బుల బాదరి మీఁదఁ బడి సముద్రేకమునన్.

అప్పుడు వారిని భూతావిష్టలుగాఁ దలంచి దభ్షు లతిజవంబునంబోయి

వారి తలిదండ్రుల కెఱింగించుటయు నత్యంత దుఃఖ పరిభూత చేతస్కులై వా రఱుదెంచి,

శా. అమ్మా! రమ్మిది యేమి పాపమిటు లుగ్రాకారవైయుంటి వీ!
యమ్మ న్నన్ను నెఱుంగవో యని యమాత్యాభాస్వ చేరింజనన్;
హుమ్మంచు న్వెఱపించె మంత్రిసుత రౌద్రోద్రేక మేపారఁ గ
న్నొమ్మల్ ద్రిప్పుచుఁ బారిరా ప్రజను లమ్మో యంచు నార్తధ్వనిన్.

మఱియు నాతిలోదరు లన్నదావేశంబునం జేసి యనేక వికార చేష్టలఁ బ్రకటింపుచుఁ జూడవచ్చిన వారినెల్ల బాపమోదుచుండఁ దజ్జనులు లతిరయంబునం బఱచి విక్రమార్క మహారాజున కంతయు నివేదించిరి.

అన్న రేంద్రుండు కృపాణపాణియై మాయన్న నెలవుల కరుదెంచుటయు దుర్నిరీక్ష్యంబగు తేజంబున నొప్పు నతనిం గాంచినంత మాస్వాంతంబు లత్యంత భయాక్రాంతమ్ములైనవి. సింగంబునుంగన్న మాతంగమ్ములువలె వెఱచుచుమే మాపడుచుల విడిచి కాలికొలఁది పరిగిడఁ దొడంగితిమి.

తదీయ ప్రతాపానలశ్వాలలు నలుమూలలు వ్యాపింప మా చూపులకు మిఱుమిట్లు గొలుపుచు మమ్మే దెసకుఁ బారిపోనీయక పేడి గలుగఁ జేసినవి. ఎందుఁబోవుటకుఁ గనులు గానక తొట్రుపడుచున్న మాకత కమ్మహాత్ముం డరుదెంచి హుంకారముతో మమ్ము బరిభవింపఁ బూనుటయుఁ బాదంబులం బడి నిన్ను శరణుఁ జొచ్చితిమి. రక్షింపుమని ప్రార్థించితిమి. అక్కరుణాకరుండు మమ్ము జంపక పాపాత్ములారా! ఇక నెన్నఁడేని యిట్టి పని చేసితిరేని మిమ్ము భస్మము జేసెద నిందుకుఁ బ్రాయశ్చిత్తముగా మీకొక సంవత్సరము శిక్ష విధించితి నెక్కడికిం బోకుండ మా యూరి బయటనున్న పాడు నూతిలో బడి యుండుఁడు. అని పలుకుచు మమ్ముఁ గట్టించి యీ నూతిలో బడవేయించెను.

సంవత్సరమునకు నింక నెనిమిది దినములు కొఱతగా నున్నవి తరువాతఁ బైటికి వత్తుము. ఢాకినేయా! నీవు మాకొక యుపకారము సేయుదువేని నిన్ని కూపము నుండి పై కెక్కింతుము. క్షుద్బాధ మాకెక్కువగా నున్నది. ఈ యెనిమిదిదినములు నిత్యము సరిపడిన యాహారముదెచ్చి మాకర్పించుచుండవలయును. ఇది మాకోరిక, యేమందువు? ఇప్పు డొప్పుకొని పిమ్మట మఱియొకరీతిఁ గావింతువేని పైకివచ్చినతరువాత ముందుగనే నీపని పట్టెదము సుమీ. బ్రహ్మరాక్షస ప్రభావం బెఱుంగుదువా? అని పలికిన విని యా జూదరి వారిమాటల కనుమోదించెను.

బ్రహ్మరాక్షసులు మెల్లఁగా వాని నూతిపై కెక్కించి విడిచివేసిరి. ఆ జూదరి కొంతమాంసము సంపాదించి నాఁడిరాత్రి శ్మశానవాటికలోఁ దిరుగుచు మాంసమో యన్యమాంసము, కావలసిన భూతభేతాళములు వేగముగా రండు, కడు మంచి మాంసము బేరలు పెట్టెను. ఆ ధ్వని విని నేను మెల్లఁగా వాని దాపునకుఁ

బోయి యా మాంసమేమి వెలకిత్తువని యడిగితిని. వాఁడు నన్నుఁ బరీక్షించి చూచి మీ రూపబల ప్రభావముల నా కొకసారి యెఱవిత్తురేని యీ మాంసము మీ కిత్తునని చెప్పితిని.

నా రూప ప్రభావములతో నీకేమి ప్రయోజనము. వానిం బుచ్చుకొనియేమి చేయుదువు ? తిరుగా నెన్నిదినముల కిత్తువని యడిగితిని. అతండు తన కథ యంతయుం జెప్పి నన్ను వంచించిన జూదరులం బట్టికొని బలవంతముగ నా నూతిలోఁబడ వేసి యా బ్రహ్మరాక్షసుల కాహారము గావించెద నెనిమిదవనాఁడు మీ రూప ప్రభావములు మీ కిచ్చి వేసెదనని చెప్పి నన్ను నమ్మించెను.

నే నప్పుడు నా రూప ప్రభావములు వానికిచ్చి యా మాంసము పుచ్చుకొంటిని. వాఁడు మిగుల సంతసించుచు నప్పుడా గ్రామము లోనికిఁ బోయి తన్ను మున్ను వంచించిన జూదరుల నేడ్వురం బట్టికొని కట్టిపెట్టి దినమున కొక్కొక్కని వంతున నా నూతిలోఁ బడవేసి యా భూతముల కాహారము సమర్పించెను.

ఎనిమిదవనాఁ డంత బవసియుట చేసియు నాహార వస్తు వానికి దొరకినది కాదు. వాఁడు విచారించుచు మఱల నా శ్మశాన భూమి కరుదెంచెను. నేను వానిం జూచి ఢాకినియా ! నీ పని తీరినదియా ? నా స్వరూప ప్రభావములు నాకిచ్చితివా ? అని యడిగితిని. వాఁడు దీనవదనుండై మహాత్మా ! నీ యనుగ్రహమున నేఁడుదివసములు గడిపితిని. నేఁ డేమియుఁ గనంబడకున్నది. నేఁ డేమియు లేకున్న రేపు వాండ్రు పైకి వచ్చి ముందుగా నా పని పట్టుదురు. ఏమి చేయుటకుం దోచకున్నది. అని విచారింపుచుండ నేనోయీ ! ఆ నూయి యెంతదూర మున్నది ? నాకుఁ జూపెదవా ! ఆ బ్రహ్మ రాక్షసులం జూచెద ననవుఁడు రమ్ము రమ్ము. దాపుగనే యున్నదని పలుకుచు నన్నా కూపసమీపమునకుఁ దీసికొనిపోయెను.

బహుతృణకంటక లతావృతమై భూసమరుద్ధమై యంధకార బంధురంబై యగాధమై సర్పభేకకచ్ఛపాజగర భయంకరమై యొప్పు నప్పాడు నూతికడకుఁ బోయి లోపలకు వంగి తొంగి చూచుచుంటిని.

అప్పు డాకృతఘ్నుఁడు నారెండు కాళ్ళుపట్టుకొని యెత్తి గుభాలున నన్నా కూపములోఁ బడవేసెను. అందున్న బ్రహ్మరాక్షసులు నన్ను భక్ష్యమనుకొని పట్టికొని నా యొడల ముక్కలుగా నిరువఁబోయిరి.

నేను వారికి లొంగక కరపద ప్రహారంబులఁ బీడ గలుగఁ జేసితిని. అందు నాకును వారికినిఁ బెద్ద ముష్టియుద్ధము జరిగినది. అందు నాకే జయము గలిగినది. మదీయ పరాక్రమమునకు లొంగి వాండ్రు బాబూ ! నీ వెవ్వఁడవు? ఆ ఢాకినేయుఁడు మా పని పట్టుటకు నిన్నిందుఁ బడవేసెనా యేమి ? నీవు మనుష్యుఁడవు కావు. నీ పరాక్రమము స్తోత్రపాత్రమై యున్నది. నీతో మైత్రిం జేయఁ దలంచితిమి. నీ వృత్తాంతము జెప్పుమని యడిగిన నేనిట్లంటిని.

బ్రహ్మరాక్షసులారా! నేను మీ కథ నెఱుంగుదును. నే నగ్నిశిఖుం డను బేతాళుండ. ఢాకినేయుఁడు మీ నిమిత్తము నా బల్యప్రభావము లెరవు దీసికొనిపోయి మీ కేకదినము లాహారము నర్పించెను. నేఁడేమియు నాహార పదార్థము దొరకలేదని పరితపించుచు నన్నీ నూతి యొద్దకుఁ దీసికొని వచ్చి తొంగి చూచుచుండ గాల్లెత్తి నన్నిందులోఁ బడవైచెఁ గృతఘ్నుఁ డెట్టిపనిజేసెనో చూచితిరా? బలవంతుఁడఁగావున సరిపోయినది. లేకున్న మీకాహారము కావలసినదేనా? అని నా వృత్తాంతమంతయుం జెప్పితిని.

బ్రహ్మరాక్షసులు అమ్మ ఢాకినియా! యెంత పని జేసితివిరా? అనివెఱఁగందుచు నౌను జూదరులకుఁ గల యూహాపోహ లెవ్వరికిం గలుగవు. కితవుల నెప్పుఁడు నమ్మఁగూడదు. టింటాకరాళుండను జూదరి యింతకన్నను టక్కరి. వాని చరిత్ర వినిన నీవు మఱియు వెఱఁగందఁ గలవు వినుమని యక్కథ నిట్లుచెప్పఁ దొడంగిరి.

టింటాకరాళుని కథ

తొల్లి టింటాకరాళుం డను జూదరి యుజ్జయినీపురంబున వసించెను. ద్యూతక్రీడలలో నా కాలమున వాని నోడించినవాఁడు పుడమిలో లేకపోయెను. అభినవ శకుని యని వానికి బిరుద మొసంగిరి. ఒకనాఁ డీపీటి జూదరు లందఱు గుమిగూడి జూదములో వాఁడెవ్వరి పక్షము జేరక తటస్థుఁడుగా నుండుటకును నిత్యము వానికి నా యూరనున్న కితవులు నూరుపర్తిక లిచ్చుకొనునట్లుల నియమముజేసి వానినొప్పించి యట్లర్పించుచుండిరి. వాఁడు ప్రాయమునఁ జిన్నవాఁడు రూపమునఁ జెప్పదగినవాఁడు యుక్తిప్రయుక్తులలో మిగుల నేర్పరి అట్టివాఁడైనను వాఁడు జూదరి యగుటనెవ్వరుఁ బిల్ల నిచ్చిరికారు. భార్యాపుత్ర బంధు శూన్యుండగు టింటాకరాళుండు నిత్యము తనకు జూదరు లిచ్చు నూఱుగవ్వలు పెట్టి గోధుమ చూర్ణముకొని తడిపి ముద్దగాఁ జేసి మర్దించి యప్పములుగా జేసి సాయంకాలమున శ్మశానమునకు నడచు చితాంగారముల నా యప్పముల గాచి రాత్రి మహాకాలు నియాలయమునకు వచ్చి దీపము చమురులో ముంచి యా యపూపముల భక్షించి యాకలి యడంచు కొనుచుండును. మఱియు నక్కోవెల ముఖమంటపము నందె పండుకొని నిద్రఁబోవును.

ఇట్లు కొంతకాలము జరిగినది. ఒకనాఁడు రాత్రి యాదేవళములోఁ బండి కొని వాఁడిట్లు ధ్యానించెను. అయ్యో! నాకు జూదములో నెంత నైపుణ్యమున్న నేమి? నా కర్మము నాతో నెవ్వరు జూదమాడరు. దాపునకైన రానీయరు. నూరు గవ్వలునా మొగానఁ బారవేయుదురు దాన వచ్చు పిండివలన నాకుఁ గడుపు నిండదు. ఏమి చేయుదును. నా కెన్నెని యూహాలు గలవు. నా కడుపుననే జీర్ణమగుచున్నవి. కానిమ్ము ఈ యాలయసర్వ భాగముల దేవతా శ్రీ విగ్రహములు సుందరముగా నమరింపఁబడియున్నవి. ఈ మాతృ దేవతల జూదమునకు బిలిచి యాడి యోడించెద. మీ రెన్నఁడైన నోడిన విత్తము దెచ్చి యియ్యఁగలరు. నేనే యోడితినా నా యొద్ద మీ

రేమి దీసికొనఁగలరు కావలసిన నా కిచ్చు నూఱుగవ్వలు మీఁదఁ బారవైచెదనని యాలోచించి యా జూదరి వారి కిట్లనియె.

ఓ మాతృగణములారా! మిమ్ము నేఁడు నాతో జూదమాడఁ బిలుచుచున్నాఁడను. ఓడినవారు గెలిచినవారికి నూరు బంగారుమాడ లిచ్చుకొనవలయును. ఇదియే పణము. సమ్మతించితిరా. ఇద్దరియాట నేనే యాడెదను. చూడుఁడిదిగో పాచికలు వేయుచున్నాను. ఇది నా యాట. ఇది మీ యాట. నా యాట గెలచినది. చూచితిరా మీ రోడిపోయితిరి. నా కీయవలసినమాడ లీయుఁడు. అమ్మలారా! తీసుకొని రండు. ఊరకున్న నేను విడువువాఁడనుకాను. జూదరులకు దయా దాక్షిణ్యము లుండవు. అని పెద్దకడవు విగ్రహముల కడకుఁబోయి యడిగెను.

రాతి విగ్రహములు మాటాడునా? ఎంతసేపడిగినను ప్రతివచనము వినంబడలేదు. అప్పుడు వాఁడు లేచి కోపముతో మాతృగణములారా! మీరు నా ప్రజ్ఞ యెఱుంగరు. మౌనము వహించియున్న విడుతునని తలంచుచుంటిరికాఁబోలు. సొమ్ము తీసికొనువఱకు వదలను. ఇదిగో మీరిండ మాటాడకున్న రంపములతో మీ యవయవంబులం గోసి పారవైచెద. హాయిగా నిందుంటి సుఖించుచున్నారు. ఆ సుఖమేల పాడుచేసికొందురు అని పలుకుచు రంపము దెచ్చుటకు వెళ్ళఁబోవు సంతలో ఆ! నిలు. నిలు. గడియతాళుము. నీ సొమ్మిచ్చి వేయుదుము అని యాకాశవచనముగాఁబలికి యెక్కడికో పోయి వాని కీయవలసిన బంగారము దెచ్చి యిచ్చివేసిరి.

ఆ సొమ్మందుకొని వాఁడు తాను వైచిన పాచిక పడినదిగదా యని సంతసించుచు మఱునాఁడుగూడ వారిం జూదమునకుఁ బిలిచి యాడి యోడించి సొమ్మిమ్మని నిర్బంధించుటయు నా దేవత లేమియుం జేయలేక యెక్కడికో పోయి బంగారము దెచ్చి యిచ్చుచుండిరి. ఇట్లు ప్రతిదినము వాఁడు జూదమాడి యోడించుచు మాతృగణమువలనఁ జాల బంగారము సంపాదించెను.

ఇట్లు కొన్నిదినములు జరిగినంత నొకనాఁడు చాముండ యను శక్తి యా మాతృగణమును బరామర్శింప నచ్చటికి వచ్చినది. అందున్న మాతృశక్తు లన్నియు విచారముతో నుండుటం జూచి అక్కలారా! మీరిట్లు దుఃఖభాజనులై యుంటిరేల? మహాకాళనాథుని యాలయములో వసించియుఁ జింతించుటకు హేతువేమి వచ్చినది? అని యడిగిన నా దేవత లిట్లనిరి.

అక్కా! మా యిక్కట్టు నీతో నేమని వక్కాణింతుము. ఒక్క జూదరి మా పని పట్టుచున్నాఁడు. పిలువని పేరంటకముగా మీతో జూదమాడితి. మీ రోడితిరని చెప్పి యోడిన మాడల నిమ్మని నిర్బంధించుచున్నాఁడు. అలకాపురంబున మా కొక పరిచితురా లున్నది. నిత్యము నామె యొద్దకుఁబోయి వేడికొని వీని కీయవలసిన బంగారము దెచ్చి యిచ్చుచుంటిమి. ఎంత పరిచయమున్నను నిత్య మడుగుటకు మిగుల మొగమాటముగాదా? వీఁడు నిర్బంధము మమ్ము దేవనిగా వేపుచున్నాఁడు. ఈ యావదఁ

వచ్చునట్లు కాన్పించదు. ఇందుండి లేచిపోవుదుమా అని యాలోచించుచున్నాము. కాని చిరకాల వాససుఖంబు విడువ నంగీకరింపకున్నది. సామ్మొయ్యకున్న పీడు మొండిగ రాసు. ఎట్టిపనియైనం జేయఁగలఁడు. ఈ చిక్కులోఁబడి నిద్రాహారములు లేక విచారించుచున్నా మని మాతృదేవత తెలియంగించిరి. ఆ చాముండ నవ్వుచు నోహో! ఇదియా మీ వంత ! యుక్తిఁ దెలిసిన యా వంతయు మీకుఁ జింత యుండకపోవుంగదా ? వాదముల పరిపాటి మీరెఱుంగరు కావున నిట్లు తలఁచుచున్నారు వినుండు. నేఁటిరాత్రి వాఁడు మిమ్ము పాడమాడఁ బిలిచినప్పుడు మేమాడఁజాలమని ప్రతివచన మియ్యుఁడు. అప్పుడు మీ జోలికి రాఁడు. వాఁడు నిత్యము పిలుచుండ మీ రూరకొనుటం జేసి యది మీ యంగీకారమని తలంచి మీ పని పట్టుచున్నాఁడు. ఆటకు రా మనిన మిమ్మే మియుం జేయఁజాలడని యుపాయముఁ జెప్పి యా శక్తి యరిగినది.

మాతృగణము బానాఁడు మిగుల సంతసించుచు రాత్రి వాఁడు జూదము నకుఁ బిలిచినంత —

గీ. ఓయి టింటాకరాజ ! పోవోయి నేఁడు
జూదమాడఁగ రాము నీ తోడ మేము
జాల యోడితి మింక మా జోలిరాకు
మొరులతో నాడుమని పల్కి రూహదెలిసి.

ఆ మాటలు విని వాఁ డేమియు మాటాడక అయ్యో ! వీరీ యాట పరిపాటి యెట్లో తెలిసికొనిరి నిత్యము బంగార మిచ్చుచున్నదని యుబ్బుచుంటి నేఁడేమిజేయుదునని యాలోచించుచు నాయా వరణములో నొక్క దెసనున్న భైరవాలయము నకుఁబోయి —

గీ. కాలభైరవ ! నీకష్ట కేలియందుఁ
బ్రీతియుండికపోవ దీ రేయి నీవు
జూదమాడుము నాతోడఁ జాతునీదు
పటిమ దీనికిఁ దగినట్టి పణము పెట్టి.

అని యాటకుం జేరిన భైరవుండు మాతృగణములు నిత్యము వడియెడు నడుము తెలియంగియున్న వాఁడగుట మౌనము వహింపక వెంటనే యిట్లుత్తర మిచ్చెను.

గీ. ఓయి ! టింటాకరాజ ! పోవోయి నేఁడు
జూదమాడఁగరాను నీతోడ నేను
జాలనోడితి నింక నా జోలిరాకు
మొరులతో నాడుకొనుమని యుక్తిఁబలికె.

ఆ పలుకులు విని వాఁ డులుకుచు ఓహో ! వీ రెట్లో యూత ప్రతిమూర్తు లందఱు గ్రహించిరి. ఏమి చేయుదునని యాలోచించుచు నందున్న దేవతావిగ్రహముల గొప్ప సమూహముఁ బిలుచుచుండ నవి యంత్రములవలె వెంటనే టింటాకరాజా !

మేము నీతోఁ జూదమాడఁ జాలము. ఓడితిమని ప్రత్యుత్తర మిచ్చుచుండునవి. దానం జేసి వాఁడు వారి నేమియుం జేయలేకపోయెను.

మఱియొకనాఁడు రాత్రి వా దేమియుం దోచక విచారించుచుఁ గోపుర కవాట వివరములనుండి మహాకాళనాథుని దర్శనము జేసి —

క. కాళీ ప్రాణేశ! మహా
కాళా! నీనేర్పు జూతుఁగద నాతో నీ
వేళ నిటఁ జూద మాడఁగ
రా? లే లెమ్ముద్దమీ? వరాలెన్నైనన్.

అని పిలుచుటయు —

సీ. టెంటాకరాళ నీవంటి జూదరివాఁడు
మూఁడులోకంబుల లేఁడు చూడ
నీతోడ నాడంగ నేర్పు నాకును లేదు
నే నోడిపోయితి నీకు నేఁడు
పలుమారు నీవిట్లు పిలువనోడితిమన్న
జనులచే మాకుఁ బూజ్యత నశించు
బ్రతిమాలికొంటి నీపై వేలుపుల జోలి
కిని రాకు నీకుఁ జాలిన కితవుని

గీ. తోడనాడుమటంచు మృత్యుంజయుండు
బలికె ననమర్త్యులట్లు వెల్పులును పాప
భయవిసర్జితులైన దుష్పృథుల కెపుడు
వెఱచుచుందు రుపేక్షభావించి మదుల.

టెంటాకరుఁ డట్లు దేవతలచే వంచింపబడి యాత్మగతంబున నిట్లు తలంచె. నాహా! కందమూలాదుల భక్షింపుచు దారుణారణ్య మధ్యంబులఁ దపంబుజేయు మహర్షులతో నైన సంభాషించుకొని యీ దేవతలు దురోదరవ్యాపార రతుండనగు నాకు వెఱచి నీతో జూదమాడలేమని పలికిరి. ఇంతకన్న వింత యేమున్నది? భక్తకల్ప ద్రుమంబగు మహాకాళనాథుండు నీతో నాడ లేను నాజోలికిరాకు. అని నన్నుఁ బ్రతిమాలికొనుట మత్పురాకృత సుకృతముగాక వేఱొకటి కలదా? ఇమ్మహాత్మునే శరణంబు నొందెద నెట్లు రక్షింపఁడో చూచెదంగాక యని తలంచి స్వామికి సాష్టాంగ నమస్కారములు గావించుచు నిట్లు వినుతించెను.

గీ. మేదినీధరకన్యతో జూదమాడి
యుడుపవృషభేశ చర్మము లోడి...
...నువిస్తృత గండుండవైన నీదు
విమల సద్గుణకంబాత్మ వినుతిఁజేతు.

సీ. ఎవని యిచ్ఛామాత్ర నింద్రాదిదేవతల్
 శాశ్వతైశ్వర్య విస్ఫురలైరి
యెవఁడు సిరియింటఁబై భువనరక్షణఁ బాల్పఁ
 గరిశ[illegible]ములనెల్ల
నెవ్వఁడు కినుకఁ గన్నెఱ్ఱఁ జేసినయంత
 సకలలోకములు భస్మంబులగును
ఏ వానికరుణ రాజీవసంభవహరి
 ప్రముఖామరాళికి ప్రాపకంబు

గీ. అట్టి నీమహిమ లెంతని బట్టి యిట్టు
లోఁడఁదగునయ్య కీడులోభిపై మహాత్మ!
యాత్రికామరవృక్షంబ వంద్యుఁడనన్ను
పట్టి వాడఁదయేలఁ జోఁగొట్టుకొందు.

ఉ. బాలశశాంక శేఖర! కపాలమున న్భుజియింతు నీవు మైఁ
జాల విభూతిఁ బూయుదు శ్మశానమున న్వసియింతు నేను నే
వేళ విభూతిఁ బూసికొని పేదఁగపాలమున న్భుజింతు నా
ఖీల తరశ్మశానమున వృత్తిసమానమె నీకు నాకు నా!

అని స్తుతియించుటయు భక్తజన వత్సలుండగు మృత్యుంజయుండు వానియం దనుగ్రహము జనింప నోరీ నీవీ కోవెల నాశ్రయించుకొని యుండుము. పథంబులు జేయురునని యంతర్ధానమునుగాఁ బలికెను.

అప్పలుకులు విని కులుకుచు వాఁ డాగుడి విడువక తిరుగుచుండ నొక నాఁడు రాత్రి మహాకాళీ తీర్థంబునఁ గొందరు దేవకన్యకలు వచ్చి జలక్రీడ లాడుచుండిరి. ఆ రహస్య మెఱిఁగి టింటాకరాజు నందలంబున రూ [illegible] కళావతియను నచ్చర గట్టునం బెట్టిన పుట్టం బెత్తికొనిపోయి దాచెను.

దానంజేసి యా యచ్చెరలేటి వానికి భార్యగ నుండక తప్పినది కాదు. ఆ కళావతి పగలెల్ల నాకసమున నింద్రుసభఁ బరిచర్యలు సేయుచు రాత్రులువచ్చి యీ జూదరిని మదనక్రీడలచే మురిపించుచుండునది. నాఁడు వేడుకొన నా చేడియ యొకనాఁడు వాని నాకసమునకుఁ దీసికొనిపోయి యందలి వింతలం జూపించి వెండియుం దీసికొని వచ్చినది.

ఆ వార్త యింద్రుండెఱింగి యప్పురంగయనను గజపురంబున నున్న దేవళములోని శిలాస్తంభంబున సాలభంజికగా నుండుమని శపించుచు నాయాలయము నేవఁ డుద్ధరించునపుడు శాపాంతమగునని యానతిచ్చెను.

[illegible] శాపం బనుభవింపఁ బోయెను. ఆ [illegible] దాపవేషంబు ధరించి

నాగపురంబున కరిగి తన బుద్ధిబలంబున నన్నగరాధీశ్వరుని దనకు శిష్యునిగాఁ జేసికొని యా దేవాలయమును నేలమట్టము గావింపఁజేసెను. వెంటనే కళావతి పూర్వ రూపము వహించి వానిం జేరినది. ఢింటాకరాక్షసుండును బుదమిఁ బెద్దకాల మా మద్దిగుమ్మలో సుఖించెను.

అగ్నిశిఖ : ఢింటాకరాక్షసుం డెటువంటి యుక్తిలంపటుండో వింటివా ? ఢాకినేయుఁడు నిన్నినూతఁ ద్రోయుట యేమిచిత్రము. అని బ్రహ్మరాక్షసులు నాతో ముచ్చటించిరి. కానిండు. నేటితో సరియైనా ? నేను రేపు బోయి వానిపని పట్ట కుందునా ? అని పలుకుచు మరునాఁ డాసూయి బయలువెడలి నే నీ యూరంతయు వెదకి యొకపొలిమేరలో వానిం బట్టుకొని నాబలప్రభావములు లాగికొని వానిం గద తేచ్చుటకుఁ బ్రయత్నించుచుండ నీ మహారాజు దైవికముగా గుఱ్ఱమెక్కి యా దారిం బోవుచుండెను.

వాఁ డాభూపతిం జూచి మొఱ్ఱోయని యరచుచు మహాప్రభూ! నన్ని బేతాళుఁడు చంపుచున్నాఁడు. రక్షింపుమని ప్రార్థించెను. ఎవఁడవురా నీవని యాతఁ డొక్కకేక పెట్టినంత నేను వానిని విడిచి కాలికొలఁది పారఁదొడగితిని. అప్పుడు తన గుఱ్ఱమును నా వెంటఁ బరుగెత్తించి యరనిమిషములో నామరముల్లు దొక్కి కరవాలాగ్రంబు నా శిరంబున గ్రుచ్చినిలఁబెట్టి తప్పించుటయు నేను గదలలేక యమ్మహారాజు పాదంబుల బట్టికొని దేవా! ఇది మొదలు నీకు నేను దాసుండనై నీవు తలంచినప్పుడు వచ్చి నీవు చెప్పిన పనులఁ గావింపుచుండెద నన్ను విడువుమని ప్రార్థించితిని.

ఆ దయాళుండు కానిమ్ము. నీ విటుపైన మనుష్యుల జోలికి రాఁగూడదు. వచ్చితివేని నన్నెఱుంగుదువా! జాగ్రత్త. పొమ్మని వదలివేసెను. యమశిఖా? విక్రమార్కుండన నెవ్వఁడో యిప్పుడైన దెలిసినదా ? మన చక్రవర్తియగు మహాభేతాళుం డతనికి దాసుండని యెఱుంగుదువా ! నా యాహారమును విడిచి పొమ్ము. అమ్మనుజపతి యెఱింగిన నీపీచ మడంచునని పలికిన పండ్లుకిలించుచు యమశిఖుం డిట్లనియె.

అగ్నిశిఖా: మనమిద్దరము నొక్కబడిలోనే చదివికొంటిమి. నీబిభీషికలకు నేను వెఱచువాఁడనా పో. పొమ్ము. నాపాలైన యీ భక్ష్యము నీకీయనని గద్దించి పలికెను. అప్పుడా శవమునకై యా భేతాళు లిద్దరు మల్లుల గ్రుద్దులాడఁ దొడంగిరి.

అప్పుడు విక్రమార్కుఁ డవ్వింత యెఱింగి తన చేతనున్న కత్తికొనచే నేల నా యమశిఖుని విగ్రహము గీసి తదవయవములు ఖండించెను. యమశిఖుఁ డా శవమును విడిచి కాలుచేతులు దెగి నేలంబడి యేడ్చుచుండ నగ్నిశిఖుండు వాని సందిటిం బట్టికొని యుక్తి మీరంగా దారపైచి యా ఖండపాలినని శవమును భక్షించి తదా మంత్రబలంబు వలన యదృశ్యుండై పోయెను.

రాజపుత్రీ! ఆ చిత్ర మంతయు నేను గన్నులారఁ జూచితిని. చెవులార

వింటిని. పరమానందముతో నే నమ్మహానుభావుని పాదంబులంబడి మహారాజా ! నీవు బ్రహ్మాదులచేఁ జేయశక్యముగాని యుపకారము నాకుఁ గావించితివి. ఇందులకుఁ గృతార్థురాలనైనా యావజ్జీవము మీ నామము స్మరించుకొనుచు మీ భక్తురాలనైయుండుట తప్ప ప్రతిక్రియ యేమియుం జేయఁజాలనని పెద్దతడవు వేడికొంటిని.

అమ్మహాత్ముఁడు మందహాస సుందరవదనారవిందుడై సుందరీ ! మీరు వేల్పులు. మేము మనుష్యులము. మీరు సంతసించుట మాకు మహాప్రసాదముగాదా ? ఇంతకన్నఁ బ్రతిక్రియ యేమి యున్నది ? నీ పలుకుల కానందించితి. పదిలముగా నింటికిఁ జనుమని యానతిచ్చుటయు నేను పలుమా రాపురుషసింహుని పాదములకు మ్రొక్కి మ్రొక్కి భర్తం గలసికొని యత్యంత సంతోషముతో నిటికిం బోయి పునర్జన్మ మెత్తినట్లుగాఁ జుట్టాలం గలసికొని యానందించితిని. మలయవతీ వినుము —

క. చేసిన యుపకారము మది
బాసిల్లఁగ నోపినంత ప్రత్యుపకారం
బాసకిఁ జేయకుండిన
సీ. సీ. యాజీవితొక్క జీవమె చెపుమా ?

అని తలంచి భూమండల స్వాముల్లం బంతయు నొక్క గవ్వఁగానైన గణింపక యగ్నిసాత్కృతము గావించెను నావితరణాలికి నే నేమిచ్చి సంతోషపరచ గలను. చతుస్సముద్ర ముద్రితమైన భూచక్రబంతయు బరిభ్రమించి యా తేజో మూర్తికి సరిపడిన లావణ్యవతి నేరితెచ్చి పాణిగ్రహణవిధి నెఱవేర్చెదనని యుడుత భక్తిగాఁ దలంచి బయలుదేరి యేబదియారు దేశంబులుం దిరిగితిని. ఎందును దగిన యిల్లాలు గనంబడదయ్యె. ద్వీపాంతరధరాకాంత సంతానముల నరయు తలంపుతో నీ దేశ కరుదెంచితి నిదియే నావృత్తాంతమని మదనమంజరి మలయవతికిఁ దనవృత్తాంత మంతయు నెఱింగించినది.

అని చెప్పువఱకు వేళ యతిక్రమించినది. పై కథ తరువాత నివాస దేశం బునఁ జెప్పఁబూనెను.

201 వ మజిలీ.

మలయవతి కథ

అట్లు మదనమంజరి తం యాగమన కారణ రూపముగా విక్రమార్కుని యుదంత మక్కాంతామణి కెఱింగించి యంతలో పార్వతీ పూజాసమయ మగుటయు దత్పరినివేదితమగు గదియందు వసించి దేవతార్చన గావింపుచుండెను.

అప్పుడు మలయవతి తలోదరితో సఖీ ! యిప్పుడీమె జెప్పినయుపన్యాసము వింటివిగద. ఆ విక్రమార్కుఁడే నీకు దగిన వరుండని సూచించినది. అతని చరి

త్రముల విన భూత బేతాళాదుల వశము జేసికొను మంత్రికుండట్లు తోచుచున్నది. తది తరగుణ విశేషము లేమియుఁ దెల్లము కాలేదు. భూలోకమునంగల కలకంఠులలో నత నికిఁ దగిన మగువ దొరకలేదని చెప్పిన మాట యెంతసత్యమో గ్రహింపవలయును. వాని చిత్రఫలకము దెచ్చినదేమో యడుగుము. నా స్వప్నమున కిమె మాట లుపశ్రు వతులవలె నున్నవని తోచుచున్నది. భగవత్సంకల్ప మెవ్వరికి దెలియదు. ఆయుక్తిగా మాట్లాడి తద్విశేషంబులం దెలిసికొని రమ్మని పంచిన నమ్మించుబోఁడి మెల్లన నా గది లోనికిం బోయి తజ్జాపవశాన నసుయ మరసి నమస్కరింపుచు నిట్లనియె.

దేవీ ! నీకుఁ బూజాసమయ మగుటచేఁ దరువాతి కథ వినుటకు మా కవ కాశము గలిగినదికాదు. నీ సఖులాలు కోరిన గుణంబులన్నియు గల వరుం దీసికొని వత్తునని నాతోఁ జెప్పియుంటిమి. అతం డీతండేనా యేమి ? అట్లైన భూతభేతాళ వశ్యము తప్ప తదీయ సాహస వితరణాది గుణవిశేషంబులెఱింగించితివి కావేమి? అని యడిగిన నవ్వుచు నా జవ్వని యిట్లనియె. ముదితా ! తదీయ సాహస వితరణాదిగుణ లేశ కథంబునకు ననంతుం[illegible] మను బోటి వారి కెట్లు శక్యమగును.

చ. కనుఁగొనవేయు [illegible]
మనమున సంచరించిన ననంతు[illegible]
గొనకొని విక్రమార్క [illegible]
యసుదిన మీ విక్రమార్క మహాద్భుతమంచు వచింపనేటికిన్.

గీ. ఎంత వెలగల వసువయేని చేత
నున్నఁ జాలిచ్చివేయు నాసన్నవర్తి
యైనయాతఁడె పాత్రుండు దాకమునకు
నతని వితరణ[illegible] బ్రహ్మకు వశంబె.

మఱియు నడిగినది యసనేల నడిగినంతఁ దన ప్రాణమునైనఁ గోసి యిచ్చెడు మహానుభావుని కితరవస్తువులు లెక్కయేల ? ఉట్టికోసిన కథయుఁ భేతాళుం గట్టి తెచ్చిన విధానమును వినియు నతని సాహస గుణం బెట్టిదని యత్తిగితి వింతకన్న నవివేక మున్నదా ? తదీయసౌందర్యాతిశయముఁ జూతువేని ఇదిగో చిత్రఫలకము చూచుకొమ్మని చేతికిచ్చినది.

తలోదరి దాని నందుకొని వింతఁ జూచుచు మెచ్చుకొనుచుం దీసికొనిపోయి మలయవతి కిచ్చినది. అది తాను వ్రాసిన దనుకొని యవ్వనిత యిది నీ చేతి కెట్లు వచ్చినది ? దర్పణపేటికనుండి తీసితివా ? అని యడుగుటయు నవ్వుచు నా జవ్వని యక్షకాంత చెప్పిన మాట లన్నియుం జెప్పి యిది ఆమె వ్రాసి తెచ్చిన చిత్రపటమని యెఱింగించినది.

అప్పు డాచిన్నది మున్ను వ్రాసిన చిత్రఫలకము దెప్పించి చూచి రెంటికి నించుకయు భేదము లేకుంటకు విలికించి ఔరా ! యెంత చోద్యము ! ఆమె చెప్పిన

వాఁడు నా కలలోఁ గనంబడినవాఁడేనా యేమి ? ఇది యక్షిణీ ప్రభావము గాదుగద. ఇట్టి విశ్వాసప్రసంగంబులు తథ్యంబు లగుచుండునా ! బాపురే యని యాశ్చర్యమందు చుండఁ దలోదరి యిట్లనియె.

దీని నీవు గలలోఁ జూచినవాని చిత్రఫలకము వ్రాసితివి ఆమె ప్రత్యక్షముగాఁ జూచి వ్రాసినది. రెండు నొక్క పోలికగా నుండుట నాతఁడే యాతఁ డను టకు సందియము లేదు. యక్షకాంత చెప్పిన మాటలలో నణుమాత్ర మతిశయోక్తి యుండదు. దైవఘటన మత్యద్భుతము. ఫలము చేకూరునప్పుడు నన్నియు నట్లే ప్రోగపడును. ఆమె జపము నుండి లేచినది ఆమె యొద్దకుఁబోయి ప్రత్యక్షముగా నతనిం జూచు ప్రయత్నము జేయుదము గాక రమ్మని చెప్పిన నయ్యువిద లప్పుడే యా యక్షిణి యున్న గదిలోనికిం బోయి యామెకు నమస్కరించుచు నిట్లనిరి.

తల్లీ ! నీ యకారణ వాత్సల్యమునకు మిగుల గృతజ్ఞులము. నా పరిచారిక నీకతఁ దెలియక యేమేమియో వంకలు జేసెనఁట. ఆ తప్పు నీవు మన్నింప వేడు చున్నాను. తోఁటలో నున్నప్పుడు మా తలోదరితో నీవు నా కేదియో యుపకారము జేయుదునని వర మిచ్చితివఁట. దానిం దయచేయుమని యిప్పుడు నేను గోరుచున్నాను అని వేడుకొనుటయు నవ్వుచు యక్షిణి యిట్లనియె.

నాతీ ! నీవు నే నిచ్చిన చిత్రఫలకము జూచితివా ? నీ వాతనికిఁ దగుదువని నిశ్చయించితిని. నీవు గోరిన గుణంబులన్నియు వానియందున్నవి. నీ వంగీకరించిన నిప్పుడ పోయి ముహూర్తము నిశ్చయించెద నా వెంట నీ పరిచారికం బంపుమని యడిగిన మురియుచు మలయవతి యిట్లనియె.

దేవీ ! నీ కింకొక విశేషముఁ జెప్పమరచితిని. నాకు రాత్రి వింతయైనకల వచ్చినది. అందు నీ వెఱింగించిన సుందరుఁడు నా డెందము హరించి వింతపనులు జేసికొనియెను. నీ వెఱింగించినవాఁడే యతఁడని చిత్రఫలకముల వలనం దేలినది. ఇదిగో యతండు కన్నులకుఁ గట్టి నట్లుండ చిత్రఫలకము నేను వ్రాసితిని. చూడుము. ఈతఁ డాతఁ డగునో కాఁడో విచారింపుము. స్వప్నము యధార్థము జేసి నా యభీష్టము నెరవేర్పుమని ప్రార్థించినది.

యక్షకాంత — కాంతా ! నీ యభీష్టము పరమేష్ఠియే నెరవేర్చెను. నీ కాతండు భర్తయని బ్రహ్మ లిఖించియున్నాడు. కానిచో నేనింత దూరమేల వత్తును ? కానిమ్ము. నీవు నీ గది యలంకరించుకొని యుండుము. మదీయ యక్షిణీ ప్రభావంబున నమ్మహానుభావు నిందుఁ దీసికొని వచ్చి నీ కర్పించెదఁ దరువాత నీ యిష్టము వచ్చినట్లు జరిగించు కొమ్మని పలుకుచుఁ దదామంత్రణంబు వడసి మనోవేగముగా నుజ్జయినీ నగరంబున కరిగి నృపాలుని శుద్ధాంతము జేసినది

అప్పుడు విక్రమార్కుఁడు తల్పంబునం బండికొని యుండ శ్రీధరుఁ డను

చెలికాఁడు దాపునఁ గూర్చుండి యిట్లు సంభాషించుచుండెను దేవా! నీవు విజయ యాత్రకు వెడలి నానా దేశంబులుం దిరిగి వచ్చితి వందు —

సీ. సౌవీరభూనేత శరణుజొచ్చినఁగాచి
తంగేపచేఁ గప్ప మందికొంటి
పాంచాలబతి బాహుబల దర్పముడిపితి
చోళభూపతిఁ బారఁ దోలినావు
యవనావనీశుఁ బాదాక్రాంతుఁ జేసితి
వెంకటేశ్వరునిఁ గట్టించినావు
నేపాళభూపాలు నేపడంచితివి బ
ర్బరనాయకునిఁ బట్టి పరిభవించి

గీ. తెల్ల భూమీధవులను జయించి పిదప
మంచి మాటలచే నూరడించి వారి
వారిదేశము లిప్పించి పంపి తహహ!
నీ గ్రహానుగ్రహత్వంబు నీరి మెరయ.

మహారాజా! భవదీయ దాక్షిణ్యాది రక్షితులగు క్షితిపతు లత్యంత విశ్వాసముతోఁ గానుగలం దీసికొని వచ్చి దర్శనార్థులై వేచి యున్నారు. నేఁటి యుదయము నుండియు నీ వెవ్వరితో మాట్లాడక చింతా పరాధీనమానసుండవై యున్నవాఁడవట. పరిజనులు నీ కడకు రావెఱచుచున్నారు. అందలి కారణం బేదియో వివరింపరానిదా అని యడిగిన శ్రీధరున కమ్మహీధవుం డిట్లనియె.

వయస్యా! భట్టి విదేశాగతులగు భూపతుల సత్కరించుచున్నాఁడని విని నీ కొఱకు రెండువార్తల సంపితిని. అందలి కారణంబు వినుము. నిన్న నా కొక చిత్రమైన కల వచ్చినది. దానిం దలంచుకొనుచుండ నొండు తోఁచకున్నది. అట్టి వినోద మదివఱకు నే నెఱుంగను.

శ్రీధరా! నేను దేశాటనము జేయుచు సముద్రముఁ దాటి ద్వీపాంతరమున కరిగి యందొక విచిత్రమైన పట్టణముఁ జేరితిని. అన్నగరము సమున్నత ప్రాసాదముల చేతను విశాలమగు వీధులచేత మనోహరమై యొప్పుచున్నది. నే నాపుర విశేషముల జూచుచుఁ దిరుగుచుండ నొక దంత నేడంతరములు గల మణిసౌధము నాకుఁ గన్నులపండువఁ గావించినది. చోరవమై నేనందుఁ బ్రవేశించి యాదివకే భవన విశేషములం జూచుచు వేఁగుపాటుతో నందొక దెస వెలయుచున్న స్ఫటిక సోపానముల నుండి పైయంతరమునకుఁ బోయితిని. అందెవ్వరును గనంబడలేదు. ఆ భవనము నాలుగు దెసలు పరికించి యందొకచో నున్న మెట్ల వెంబడి మఱియొక యంతరమెక్కితిని. అందును జనులు లేరు.

జనశూన్యమైన యారంతరములు బరిశీలించి చూచి చూచి యాశ్చర్యముతో

నేఁడవ యంతరమునకుఁ బోయితిని. ఆహా! అందలి యలంకారములు వినుతింప బ్రహ్మ కశక్యముగాదు. కన్నులకుఁ గట్టి నట్టున్నవి. ఆ వింతలం జూచుచుఁ బోవం బోవ దివ్యాలంకార శోభితం బగు నొక సుందర మందిరంబున హంస తూలికాతల్పంబున బండుకొని యున్న యొక యన్న మిన్న నా కన్నులం బడినది.

అందా పొన్న కొమ్మం గాంచి నేను మేను బులకింప బంగారు బొమ్మ యేమో యని తిలకింపుచుంత నక్కలువంటి యట్టె లేచి నల్లన వచ్చి నమస్కరించి యుంచుకి మోముపంచి మనోహరా! మీ కొఱకే యుందు వేచియున్నదాన ననన్యరక్త నన్నుననురక్తి నధీనం గావించుకొనుచు మీరే నా భర్తలని పలుకుచుఁ దొంగలిరెప్పలల్లార్చుచు నా మొగం బవలోకించుటయు నేను పరవశుండనై నీ వెవ్వతె వెవ్వరిదానవు? పే రెయ్యది అని యేమియు నడుగక యుఁడుగని తమించటాలున నవ్వాలుగంటిం గౌఁగలించుకొంటి. ఆహా! తత్పరిరంభణ సంరంభము దలంచుకొన మేనం బులకలు నొందుచున్నవి చూడుము, అట్లు —

చ. మెనియఁ గవుంగలించుకొని శీతమృగేక్షణ సిగ్గువాపి నె
మ్మొగమున భామ జేరిచి కపోలయుగం బొగిముద్దు పెట్టుకొం
చగణిత పీలఁగ్రాల మధురాధర సార సుధారసంబు గ్రో
లఁగఁదమి నంగనీరచనలం దెదవి దటిఁ జేయుసంతలోన్.

గీ. విక్రమార్క మహీపాల! విజయశీల!
మిత్రుఁడుదయాద్రి కూట సమీపమునకు
వచ్చుచున్నాఁడు చీకటుల్ ప్రయ్యజేసి
మేలుకొనుమయ్య హాలోగ మేలుకొనుము.

అని పాడుచు నావాడు వైతాళికుఁడు నా స్వప్నసుఖంబున కంతరాయము గలుగఁజేసెను. శ్రీధరా! అయన్న మిన్న నా కన్నులకుఁ గట్టినట్లున్నది గదా? ఆ చపలనాగ సోయగంబు త్రిజగ నాశ్చర్యకరంబు వినుము.

చ. కలికిమిటారితళ్కు వెలికన్నులు జేరలమీరిమ్మి రే
కుల నిరసించు నద్దములపున్ చుచిఁ దప్పులు దిద్దు ముద్దు చె
క్కులు చమ్మెగంబులు చకోరయుగంబు బాయ చీ
మల నునుబారు గేయఁ దరమా! కరమా చెలిరూపమెన్నగన్.

గీ. తరుణి కెమ్మోవి తేనె నమృతంపు బావి
[illegible]లింప్ల మరుని పిరంగిగుండ్లు
[illegible] బంగారు చూలఁబల్కు
[illegible] నెన్నెలలనవ్వు.

మ. [illegible] గళంబు దం
[illegible] మాతొద లోపద ద్వయం

బాబాకమనీయ దేహరుచులా హాయలేమని చెప్పవాఁడ నా
హా! కనకాంగి రూపు తెలియంబడు గన్నులఁ గట్టినట్లుగాన్.

వయస్యా! ఆ భాసురగాత్రి రూపరేఖా విలాసము లిందు వ్రాసితిని. చూడుము. అని తాను వ్రాసిన చిత్రపటము చూపుచు ఇది సముద్రము. ఇది యా ద్వీప మీదారిఁ బోయిన నీ పట్టణము జేపదము ఇది యవ్వీటి శృంగాటకము. ఇదియే యా చేడియయున్న మేడ. ఇదిగో యేడవ యంతరమున హంసతూలికా తల్పంబున నా చిన్నది పండుకొనియున్నది, తిలకింపుము. శయ్యదిగి వచ్చిన యా మచ్చకంటి రూపమిది. మా చిట్టకంబులివి కంటేయని యా స్వప్న విధాన మంతయుం జూపించెను.

శ్రీధరుఁడు తత్ల్లేఖన చమత్కారము తత్సుందరీ సౌందర్య ప్రతిభా విశేషముం జూచి తలయూచుచు.

గీ. స్వపరబ్దపదార్థంబు చంచలంబు
గాక సత్యంబె యిది యెఱుంగవె నృపాల
ధాత్రిమృగి తృష్ణలో సీవ బ్రాపఁదివ్వను
నట్లు వలన తగాంతువె యతివకొఱకు.

సర్వజ్ఞుండవు. నీ యెఱుంగనిది కలదే! దేవకాంతలు వచ్చి వరింప దిరస్కరింతు. వీయింత సిమిత్త మిట్టులలపద నేమిటికి ? స్వస్థచిత్తుండవై యాస్థానమునను రమ్మని బోధించిన నా రాజపందాస్యుం డుస్సురుమని నిట్టూర్పు నిగుడించుచు నిట్లనియె.

మిత్రుడా! నీ వనినట్లు స్వప్నోపగతం బసత్యంబని యెఱింగియు నా భ్రాంతి బోకున్నది. ఆ చిన్నదానివలపు నా డెందము బాగినది. నేఁడు పండుకొని నిద్రించునప్పుడు తత్స్వప్న విశేషంబు వెండియుం బొడగట్టునేమోయని యాసగా నున్నది. నేఁడింటు వైతాళికుల లేపవద్దని చెప్పుము. నా యంతట లేచువఱకు నన్నెవరు మేల్కొలుపఁగూడదు అని యతనికిం జెప్పి యొప్పింపఁజేసి యారేయి నా జవరాలిం దలంచికొనుచు నా భూపాలుండు నిద్రవోయెను.

మదనమంజరి విక్రమాదిత్యు నంతఃపురంబునఁ దిరోహితయై వసించి వారి సంవాద మంతయు నాలించుచు నా చిత్రపటముఁ జూచియున్న కతంబున నందు వ్రాయఁబడిన రూపము మదనమంజరిదని గ్రహించి ఘటనా చమత్కారమునకు మిక్కిలి వెఱఁగందుచు దాను దలంచిన పనికి దైవము తోడ్పడెనని సంతసించుచు మెల్లన దాపునకుఁబోయి యడిచి ప్రభావంబున నతనికి మైకము గలుగఁజేసి యెత్తికొని సత్వరంబున మలయవతీ నగరంబునందలి మలయవతి యంతఃపురమునకుఁ దీసికొని పోయి రాజపుత్రిక పండుకొనియున్న తల్పంబునం బండుకొనఁబెట్టి తిరోహితయై యా ప్రాంతమున నిలువంబడి చూచుచుండెను.

మలయవతి యతనిచేయి తగిలి యప్డులేచి తన తల్పంబున మన్మథకల్పు నా నృపాలుం గాంచి మేను పులకింప వెఱఁగుపాటుతో దిలకింపుచుఁ దాను వ్రాసిన చిత్రఫలకంబు సరిజూచి తలయూచుచు మేనుబ్బ గొబ్బున లేచి సింగారించుకొని తల్పోపాంత పీఠంబునం గూర్చుండి తంత్రుల సవరించుచు మెల్లగా వీణ వాయించు చుండెను.

అంతలో నా నృపతి మేని మైకము వాసినది. ఆ ధ్వని విని హా! వైతాళికా! నేఁడు నిన్ను బాధపడవని యాజ్ఞాపించినను వెండియుం బాడుచుంటివేల? స్వప్న సుఖాంతరాయము గావింపవచ్చిన యమిత్రుండవలెఁ దోచుచుంటివే? నీ మేలు కొలుపులు చాలింపుము. అని కసరుచు తెల్ల వారుచున్నదా యేమి? అయ్యో! నేఁ డేకలయు రాలేదేమి? అని పలుకుచు నట్టె లేచి నలుమూలలు నూచెను తన గది యవిరాడని నిశ్చయించి మరల నా స్వప్నవిశేషము బొందఁగట్టుచున్న దని తలంచి కన్నులు మూసికొని యట్టె పండుకొనియెను. అప్పు డయ్యొప్పులకుప్ప వీణమీఁద నీ క్రింది పద్యము స్వరయుక్తముగా గీతముగాఁ బాడినది.

సీ. కలలోన వచ్చి యుత్కంఠ మత్కంఠ మా
  శ్లేషం బొసర్చిన చెలువుఁ డితఁడె
నిగియఁ గౌఁగిలిఁజేర్చి నగవుతోఁ జెక్కుట
  ద్దముగ ముద్దిడుకొన్న రమణుఁ డితఁడె
ప్రేమఁ బట్టి నిల్వంది నెలత లేనెఁ
  గ్రోలంబుఁ గాన సుఖాంబుధి నితండె
వెంటనంటి వచ్చి యువ్విళ్ళుగఁ జిత్తము
  తుకొనిపోయిన క్రొత్తఁజెంగ యితఁడె
గీ. అమరగంధర్వకిన్నర యక్షసిద్ధ
సాధ్య విద్యాధరాది ఖేచరులయందు
సాటిఁదో వీఁడు క్రమ్మర సేగుదెంచె
వీనిఁ బోకుండ నిటఁ గట్టి వేయవలయు.

ఆ గాన మాలించి యా నృపాలుఁ డోహో! ఇది వైతాళిక స్తోత్రపాఠము కాదు గాయనీ వీణాగానమువలె వినంబడుచున్నది. మరల నా కలల వచ్చినవి కాఁబోలు నగునగు, నా గానము నా ప్రియురాలు పాడినదే? నాకు మెలకువ వచ్చిన దనుకొంటిఁగా దిది నిద్రయే అని లేచి నలుదెసలు పరికించి మంచము ప్రక్క నమ్ముంచు బోఁడింగాంచి పంచశరవిద్ధ హృదయుఁడై యాలసించిన స్వప్నాంతరాయ [illegible] భయముతోఁ దటాలున శయ్యదిగి తెగువమై నా పల్లవపాణిం బట్టుకొని,

గీ. [illegible] చాలింపు [illegible]
[illegible] పోయితి [illegible] స్వప్న [illegible]

జాగుచేసినఁ గల యదృశ్యత వహించు
రమ్ము కెమ్మోవి రుచిఁజూడ నిమ్ము సరగ.

అనుటయు నా కుటిలకుంతల యది కల గాదని తెలిసికొని మోహవివశ యయ్యె నక్షమ తవలె మనోహరా! మ్రుచ్చువలె వచ్చి నాడెందము మ్రుచ్చిలించు చుంటి వట్లు చేయుటకు నేను వేశ్యననుకొంటివా ?

గీ. పేరు సెప్పి కులము పెద్దల వివరించి
గుణవిశేషములను గణుతిఁ జేసి
చెంత కరుగవలయు నంతియకాక వే
గిరము పడుట కాట తెరవనొక్క.

అనుటయు నమ్మహారాజు సముద్దీపితంబగు వ్యామోహంబున,

క. ఉజ్జయినీ రాజ్యపతిని
మజ్జనకుండల మహేంద్ర మార్తాండుఁడను ఘూ
ర్జజ్జాత మెల్ల గెలిచి భ
వజ్జితమతి నైతి స్వప్నపథమునఁ దరుణీ!

నాపేరు విక్రమాదిత్యుఁ డందురు. భవదీయ కులశీలాభిధానము లెఱింగించి మచ్చిత్తానందము గావింపవాదే యని పలికిన విని యక్కలికి కులుకుచు లేచి నమస్కరించి మహారాజా! ఈ పీఠ మలంకరింపుము. యుష్మత్సాహస వితరణాది సుగుణ గణంబు లిదివఱకు మదనమంజరి యను యక్షకాంతవలన వినియుంటిని. భవద్దర్శనంబునఁ గృతార్థురాలనైతినని స్తుతియింపుచు మహాత్మా! మూడువేల యోజనముల దూరములో నున్న మీ నగరమునుండి యీరాత్రియందు నిక్కడి కెట్లు వచ్చితిరో యెఱింగింపుఁడు. తరువాత నా వృత్తాంతము జెప్పెదనని యడిగిన నతం డిట్లనియె.

విక్ర — తరుణీ! ఇది నిక్క మనుకొనుచుంటివా ఏమి ? కాదు. స్వప్నము.

మల — మహారాజా! మన మిట్లు మాట్లాడికొనుచుండ స్వప్న మెట్లగును ?

విక్ర — ఇదివఱ కొకసారి యిట్టి స్వప్నము వచ్చినది. జ్ఞాపకమున్నదా? ఇదియు నట్టిదే ?

మల — ఓహో! నిజముగా మీరు వచ్చితి రనుకొనుచున్నాను. ఇది స్వప్నమా ?

విక్ర — స్వప్నమే. ఈ సుఖము క్షణసంగురము. ఏ వైతాళికుఁడో లేపగలఁడు. నిద్రాభంగమైన నేమి జేయగలము ?

మల — మన కన్నులు తెరపఁబడియున్నవే. టీని స్వప్నమందురేమి ?

విక్ర — తరుణీ ! నీ పుణ్యము బిగ్గరగా మాట్లాడకుము. మెలకువ రాఁగలదు.

మల — మనోహరా ! స్వప్నమో నిజమో యేదైన నేమి ? నేను దరి దండ్రులచాటు దానఁగదా ఇప్పుడు పెగిరింపనేల శాస్త్రోక్తవిధినే నన్ను బరిగ్రహింప వలయు. నేను మలయధ్వజుఁడను నృపాలుని పుత్రికను. నా పేరు మలయవతి యండ్రు. కొలఁదిదినములలో నాకు స్వయంవర మహోత్సవము జరుపుదురు. అందు దేవర విచ్చేసి నన్నుఁ బరిగ్రహింపవలయు నిదియే నా యభిలాష అని పలుకుచు సతని చేయి పట్టుకొని యవ్వలికిం బోలగినది. అంతలో సతనికి మదనమంజరి వ్యామోహము గలుగఁజేసి తీసికొనిపోయి యుజ్జయినీపురంబునఁ దదీయ తల్పంబునం బండుకొనఁ బెట్టినది.

అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించినది తదనంతర కథా విధానంబు మఱల నిట్లు చెప్పఁబూనెను.

202 వ మజిలీ

మలయవతి వివాహము

నాఁడు విక్రమార్కునకు వెంటనే మెలఁకువ వచ్చినది. తాను జూచిన విషయములన్నియు స్వప్నదృష్టములనియే నిశ్చయించి యా విశేషములే ధ్యానించుచు దిరుగా నిద్రఁ బోదయ్యెను. మహారాజు లేచువఱకు నెవ్వరును లేపవలదని పరిజనుల శాసించుచు శ్రీధరుఁడు వాకిలిఁ గాచికొని యుండెను. అతని యలుకుఁడు విని విక్ర మార్కుండు శ్రీధరా ! శ్రీధరా ! ఇటురా. అని కేక వైచెను. దాపునకుఁ బోయి నేఁడు నిద్రదోలేదా యేమి? పెందలకడ లేచితిరేమని యడిగిన శ్రీధరునితో వయస్యా ! ఇది యొక యింద్రజాలమువలె నున్నది. ఈసారి యా స్వప్నము మఱింత వింతగాఁ గనఁబడినది. వింటివా ? మలయవతి నగరము మలయధ్వజుండు, మలయవతి ఈ పేరులు నీ వెన్నఁడైన వింటివా ? తుంటవిల్కానిబారిం బడవైచినది యా మలయ వతియె. అని తాను జూచిన విశేషము లన్నియు నెఱింగించెను.

శ్రీధరుఁడు విని మహారాజా ! మలయవతి స్వయంవర మిదివఱకు రెండు మూఁడుసారులు జరిగినది. ఆ తరుణీలలామము ఎవ్వరిని వరించినదికాదు. అప్పుడు మనకుఁగూడ బత్రికలు వచ్చినవి. దేవర మరచితిరి. ఆ పేరులన్నవి యేమని చెప్పుటయు నృపతి యిట్లనియె.

ఇది కడు వింతగా నున్నది. కలయని కలయుం గాదు. నిజమని నిజము గాదు ఆ చిన్నది నా వృత్తాంత మడిగి తన కులశీల నామంబులు దెలియఁ జేయుచు స్వయంవరమున వరింపుచున్నది. మఱియొక చిత్రము వింటివా ! నేనది కలయనియు వెలుపల వచ్చునేమోయనియు వెఱచుచు నా చిన్నదానితో ముచ్చటించితిని. కల కాదు

నిజమే యని యక్కలికి పలికినది. ఇది యేమి చోద్యమో నాకుఁ దెలియకున్నది. మలయవతి యను యువతి యున్నదని నీవు వింటివా ? ఇంకను బెండ్లి కాకున్నచో దానిం బరిగ్రహింప వలసినదే ! అందలి నిజానిజంబులం జారులం బంపి తెలిసికొన వలయునని యాజ్ఞాపించెను. అంతలోఁ దెల్లవారినది. విక్రమార్కుఁడు ఆస్థానము కరుదెంచి పీఠ మలంకరించెను. అప్పుడు పెక్కండ్రు భూపతుల వెంటబెట్టుకొని వచ్చి భట్టి వారి నుచితాసనాసీనులం గావించి వేఱు వేఱ వారి వారి యభిధానంబుల నా నృపాలున కెఱింగించుచు వారు దెచ్చిన కానుకల నందు రాజుగాఁ జూపించెను.

అప్పుడు విక్రమార్కుండు వారి నెల్లఁ జల్లని చూపులఁ జూచి యాదరిం చుచు వారి వారి దేశంబుల నభినందింపుచు నిట్లనియె. నృపతులారా ! మీలో నెవ్వ రైన మలయవతీ నగర మెం దున్నదో యెఱుగుందురా ? మలయధ్వజుఁడను నృపాలుని పేరు వినియుంటిరా ? అని యడిగిన వారిలోఁ గొందరు లేచి యిట్లనిరి.

దేవా ! ఆ నగరము ద్వీపాంతరమం దున్నది. మలయధ్వజుని కూఁతురు మలయవతి మిక్కిలి చక్కనిది. దాని స్వయంవరమునకు మే మాటికిఁ బోయితిమి. అం దెవ్వరిని వరించినదికాదు. ఆ చిన్నదాని కోరికలు చాల నసాధ్యములు. ఆమె కోరిన లక్షణములన్నియు దేవర యం దున్నవని చెప్పఁగలము. మలయధ్వజుఁడు చాల మంచివాఁడు. మే మెఱుంగుదుము. అని యా స్వయంవర వృత్తాంత మంతయుఁ జెప్పిరి.

అయ్యుదంతము విని యా నృపతి యపరిమిత కౌతుకావేశముతో నప్పురం బున కరుగవలసిన తెరువు దెఱంగంతయు దెలిసికొని యా ధారుణీపతులకుఁ బారితోషి కము లిప్పించి వారి వారి దేశముల కనిపి భట్టితో నేకాంతముగా నిట్లు ముచ్చటించెను.

సుమతీ ! నా కల తెఱంగంతయు నీ కెఱింగించితిని గదా? ఇది స్వప్నమే యందువా ? రెండవసారి చూచిన విషయంబులు నాకు స్వప్నములుగాఁ దోచుటలేదు. అది యింద్రజాలమువలె నున్నది. మలయవతి నా వృత్తాంతము తనకు మదనమంజరి యను యక్షకాంత చెప్పినదని నీవే నా భర్త వనియు స్వయంవరమున నన్ను బరి గ్రహింపు మనియు నుపదేశించుచు నది కలకాదు నిజమే యని నాకు నచ్చ చెప్పినది. నిజముగా నా మలయవతి నన్ను వరించునందువా ? నీకేమి తోచుచున్నది. అని యడి గిన నవ్వుచు భట్టి యిట్లనియె.

మహారాజా ! కొన్ని స్వప్నములు సత్యార్థమును సూచించును. తరుచు తనకుఁ బరిచయము గలవారితో ముచ్చటించినట్లు వచ్చుచుండును. ఎఱుంగని వారిం జూచినట్లు సంభాషించినట్లు కలవచ్చును గాని యథార్థమగుట వింతగానున్నది కానిమ్ము. దీని విషయమై నీ కింత చింతయేల ? మలయవతి మిక్కిలి చక్కనిదైన నగుంగాక. దేవకాంతల కన్న నధికలా కాయేమి ? నీలువుం జవరాండ్రని నసుమతిం షని నీ వా కౌలఁతికై వలవంత గొంతు విధి వింతగా నున్నది నీవభిలషించిన నా

యోషామణిం గడియలోఁ దీసికొనివచ్చి పెండ్లి జేయఁగలఁమని పలికిన విని కునుకుచు నృపతిలకుం డిట్లనియె.

మిత్రవరా! నా చిత్త మదియేమియో కాని యా మత్తకాశినియం దాయత్తమై యున్నది. మనసు పోయియో చారుల నంపియో యెట్లో యామలయధ్వజసుతతో మైత్రిఁ గలిపికొని యావాచవట్టి నా చెట్టఁబట్టునట్లు కావింపవలయును. ఇందులకుఁ దగిన యుపాయ మాలోచింపుమని కోరిన విని సచివోత్తముఁ డట్లు కావింతునని యతని కుత్సాహము గలుగఁ జేసెను.

మఱి యొకనాఁడు భట్టి శ్రీధరునితోఁ గర్తవ్యము నుగురించి వితర్కించుచున్న సమయంబున మలయధ్వజుని దూతలు కొందఱు మలయవతీ స్వయంవరాహ్వాన పత్రికలు దీసికొనివచ్చి యర్పించిపోయిరి.

మిత్రులిద్దరు ధాత్రీపతికత్తెఱం గెఱింగించి యానందసాగరమునఁ దీర్థ మాడించిరి. అప్పుడు స్వయంవర దివసము ముప్పదిదినము లున్నను నృపాలుండు ప్రయాణమునకు వెగిరపడుచు దైవజ్ఞ నిర్దిష్ట శుభముహూర్తంబున నువ్వురు మిత్రులు ననుగమింపఁ జతురంగ బలములతో బయలుదేరి కతిపయ ప్రయాణంబుల మలయవతీ నగరంబున కరిగి యా నృపాలునిచే సత్కరింపఁబడి నియమితమగు విడిదియందు వసించి స్వయంవరోత్సవ దివసంబున కెదురు చూచుచుండెను.

క్రమంబున నానా దేశములనుండి యనేకులు రాజకుమారులు వచ్చి యప్పట్టణ మలంకరించిరి. మఱియు వారు విక్రమార్కుని రాక విని —

చ. వితరణశాలి సర్వ పృథివిజయ లబ్ధయశుండు విక్రమ
క్షితిపతి వచ్చె నింక సరసీరుహలోచన యాశశాంకునిం
గుతుకములో వరించు మనకుం దలవంపులు గావంగనేల వ
చ్చితి మకటా! యటంచు మదిఁ జింతిలఁ బొల్పడి రెల్ల భూపతుల్.

మలయవతియు సఖీముఖముగా విక్రమాదిత్యుని రాక విని రాకాగమనంబునకు సముప్పొంగు భంగమాలియుంబోలె హృదయంబు సోత్సుకతం బొరయ సుముహూర్తంబు ప్రతీక్షించుచుండెను.

సీ. సరసిజన్మలమరునిగారింపు పట్టు పు
ట్టువు కుఱికాంపనాః మున వరుస
శ్రేణిగా వైచిన సింహాసనముల నా
త్మీయ ప్రభుత్వ పరిమేయసరణి
సకల దేశాధీశ్వర కుమారులు మీర
సన్నిధానము లైశ్వర్య గరిమఁ
బలుపు చిహ్నములతో నెలమి నాసీనులై
యువ్వహామణిరాక నరయుచుండ

గీ. దివ్యమాణిక్యకిరణ దేదీప్యమాన
కాంచనాభరణా లంకృతాంచితాంగి
యగుచు నా రాజసుత సభను స్థమూని
తిరిగెనందు నరేంద్ర శేఖరులఁ గనుచు.

అట్లు తిరిగి తిరిగి పరికించి యయ్యంబుజాక్షి నక్షత్ర కులంబున నక్షీణ ప్రభాక్షీణుండగు నిశాకరు చందంబున నాక్షత్రపుల కులంబున సమధికద్యుతి విద్యోతమానుండగు విక్రమాదిత్యుం గాంచి హృదయ రాజీవంబు వికసింప నెల్ల రాజలోకంబు సూచుచుండఁ దనచేతనున్న పుష్పదామం బతని కంఠంబునవైచి నమస్కరించినది. అప్పుడు సభ్యులెల్లరు జయవిక్రమార్కా! అని కరతాళములు వాయించిరి. మిత్రనృపతు లభినందించిరి. ఆ మిత్రులు వినమిత శిరస్కులై తమ నెలవులకుం బోయిరి. అంత మలయధ్వజుఁడును విక్రమార్కుని ప్రఖ్యాతి యంతకు మున్న విని యున్నవాఁడగుట మిగుల నానందింపుచు నమ్మహారాజును సమిత్రముగా దోడ్కొనిపోయి యభూతపూర్వకములగు మహోత్సవములతో సమంత్రకముగా మలయవతి నతనికిచ్చి పాణిగ్రహణ విధి నిర్వర్తింపఁ జేసెను.

ఆ శుభోత్సవ క్రియలయందు మిత్రులు శత్రులు గూడఁ బరిచారకులవలె విపులముగా నుపచారములు గావించిరి. మఱియు దీక్షావసాన దివసంబు నాఁటిరాత్రి సమధికాలంకార భాసురంబగు శుద్ధాంత నిశాంతాంతరంబున విక్రమార్క సార్వభౌముండు మలయవతి విలాసవతితోఁ గేళీలాలసములగు వచనములతో ముచ్చటించుచున్న యవసరంబున —

గీ. అరయ నిప్పటికేయ గృతార్థనైతి
తీర్చుకొంటి నొకింత మదీయఋణము
మలయవతితోడ నీరేనిఁ గలిపి యహహ!
కలిగె ననుకూల దాంపత్య కలనమిపుడు.

అని పలుకుచుఁ జేతులు జోడించి యెదుర నిలఁబడి నంత నమ్మహీకాంతుండు వింతపడి చూచుచుండ మలయవతి యల్లన నిట్లనియె.

మనోహరా! ఈ తరుణీమణి యెవ్వతియో యెఱుంగుదురా? మీరు జేసిన యుపకారము మఱవక మీకుఁ దెలియకుండఁ బ్రత్యుపకారము జేయఁదలంచి మీ నిమిత్తమై భూమండలం బంతయుఁ దిరిగిన కృతజ్ఞురాలు, యక్షపత్ని యీమెయే. నన్ను మీ పాద సేవకురాలిగాఁ జేసిన ధన్యాత్మురాలీమెయే. ఈమెయే మదనమంజరి యని యా యువతి గావించిన పనులన్నియు నెఱింగించినది.

ఆ కథ విని యమ్మహారాజు అమ్మా! నేఁజెల్ల! నన్ను స్వప్న విభ్రాంతుం జేసిన యింద్రజాల పింఛికవు నీవా? అన్నన్నా? ఎట్టి మోహము గలుగఁ జేసితివి? మేలు మేలు. నీ ప్రజ్ఞావిశేష శక్తికి మెప్పు వచ్చినది. దేవీ! నా వలన నీకుఁగాఁదగిన

పనియే చేసిం గలిగిన వక్కాణింపును చేసి కృతజ్ఞురాలనయ్యెదనని యడిగిన మదన మంజరి యిట్లనియె.

మహాత్మా ! నీవు నాకుం గావింపవలసిన యుపకార మిదివఱకే చేసి యుంటివి. అందులకు నీకు నేను బ్రతి క్రియ యేమియుంజేయ జాలను. అదియట్లుండె నా మనసున నొకకోరిక యున్నది వరమిచ్చితి కావున నడుగుమంటివి. నాయక్క కూతురు త్రిపురసుందరి యను సుందరి యున్నది. దానిం ద్రిభువన సుందరి యనియే చెప్పంజాలినది దాని మీకుం ద్వితీయ సేవకురాలిగాం జేయదలంచు కొంటి నంగీకరింప వలయునని కోరినం జిరునగవుతో నరుండు మలయవతి మొగముజూచెను. మలయవతి కేలుమోడ్చి మహాత్మా ! అట్లు చేయుట నా కెంతయు నభిమతము. తన కూతును పిలిచి యాను మహిషిపదం బొసంగూర్చిన యామె కోరికం దీర్చుటకంటె యుత్తమకార్య మేమియున్నది ? దేవతా బంధుత్వప్రాప్తింజేసి నూత్న విశేషంబుల దెలిసికొను భాగ్యము గూడం బట్టును. అన్ని విధముల నిప్పని సమంజసమై యున్నదని చెప్పి యతనికి సంతోషము గలుగంజేసినది.

మదనమంజరియు పుష్పమంజరుల నారిపై జల్లి నే నిప్పుడు బోయివచ్చెద. వెంటియు నుజ్జయినీపురంబునం గలిసికొనియెద. నను జ్ఞాయిందని చెప్పి యలకాపురం బున కరిగినది.

విక్రమాదిత్యుడును మలయవతితో ననంగల్పోక్త ప్రకారంబున శృంగార కేళీవ్రతానుష్ఠాన తత్పరుండై కొన్నిదినంబులందుండి పిమ్మట నా పౌన్ని కొమ్మను వెంటంబెట్టుకొని నిజపరిజనము సేవింపం గ్రమ్మర నుజ్జయినీ పురంబున కరుదెంచెను.

అని యెఱింగించుటకు వేళకుం గాలాతీతమైనది. తరువాత నను వృత్తాంత మవ్వలి మజిలీయం దిట్లు చెప్పందొడంగెను.

203 వ మజిలీ

బంగారుస్థంభముకథ

శ్లో॥ అయం శిఖరిగంగాస్తంభమార్గేణగత్వా
ప్రతిదిన మతి మాత్రస్వర్ణదాంకిత్యం భూపాం
ఖరకిరణ సకాశాత్ ప్రాప్యతాం బ్రాహ్మణాయ
ప్రతరదతిదరిద్రాయేతి సైషోప్యసక్తి

వ. పుడమి నెటనైన గానీ
వడుచిత్తంబైన వార్త గలదని విన్నం
నదయర నటకేగుదు న

...... వని యాటి వచ్చు గుణ్యానుమతోడన్.

...... మహాత్మా ......బోయి రెండు గంటల కాలము వసించియుండును. అప్పుడు

దేశాటనము జేయుచు నందు వచ్చియున్న యతులఁ బరివ్రాజకుల సిద్ధుల నెందరైనను వింతలం జూచి వచ్చితిరా యని యడుగుచుండును.

ఒకనాఁ డమ్మహారాజేశ్వరుని సేవింప వచ్చిన యొక పరివ్రాజకుం గాంచి నమస్కరింపుచు నొకగేస్తు మహాత్మా! నాకుఁ దత్త్వోపదేశము గావించి కృతార్థులం గావింపుమని ప్రార్థించుటయు నా పరివ్రాజకుం డిట్లనియె.

ఓయీ! నీవు గృహస్థుండవు. గృహస్థ ధర్మములఁ జక్కగా నెరవేర్చు కొనినఁ దత్త్వగ్రహణాధిక ఫలంబు కాగలదు. వినుము. దుర్జన సహవాసమెన్నఁడును జేయకుము.- ఎవ్వరితో విరోధము వలదు.

శ్లో. అనుభవత దత్త విత్తం మాన్యం మానయ సజ్జనం భజత
అతిపరుషపవనలులితా దీప శిఖే వాతిచంచలా లక్ష్మీ.

నీకున్న ధనము లెస్సగా ననుభవింపుము. ఒరులకుఁ బెట్టుము. మాన్యుల సన్మానింపుము. సజ్జనుల సేవింపుము. సంపదలు గాలిలోఁ బెట్టిన దీపమువలె నతి చంచలములని తెలిసికొనుము. పరులకు సంతాపము గలుగఁ జేయకుము, అపరాధము లేక భృత్యుల దండింపకుము. రాఁబోవు దానికిఁ జింతింపకుము. శత్రువులకైన హితము గోరుము. ధ్యానాధ్యయనాదులతోఁగాక దివసము వృధాగడుపకుము. స్త్రీలకు రహస్యము జెప్పకుము తల్లిదండ్రుల సేవింపుము. దొంగలతో మాట్లాడవలదు. కొంచెము కొఱకు నెక్కుడు వ్యయము చేయకుము. అర్థులకు దానము లిమ్ము. ధర్మస్థానముల నసత్య మాడకుము. త్రికరణములఁ బరోపకారము తలంపుచుండుము. ఈ గుణంబులు గలుగు గృహస్థుండు సర్వజన పూజనీయుండై తత్త్వవేత్తకన్న నుత్తమ లోకము బొందఁగలఁడని యుపదేశించెను.

విక్రమార్కుండు ప్రచ్ఛన్నముగా నందుండి యమృతోపమానంబులగు నా పలుకులు విని యుబ్బుచు గొబ్బున నట్టి నికటంబున కరిగి సాష్టాంగ నమస్కారము గావించి యిట్లనియె.

మహాత్మా! మీ యాచారము సర్వసంగపరిత్యాగత సూచించుచున్నది. మీ పలుకులు వేదశాస్త్ర సమ్మతములు. సర్వగ్రంథంబులు మీ కంఠగతములై యున్నవి. మీ పాదసేవకన్న గృహస్థున కుత్తమ ప్రయోజనంబు లేదు. మీ దర్శనము చేత కృతార్థుల మైతిమని వినుతింపుచు మఱియు నిట్లనియె.

క. ఏ యే దేశము లరిగితి
రేయే తీర్థములఁ గంటి రేయే వనముల
నేయే గిరులం జూచితి
రాయా దేశముల వింత లానతి యీరే.

మహాత్మా! మీరు జూచినవానిలో నేదియేని యాశ్చర్యకరమైన విశేషమున్న

వక్కాణింపుఁడని ప్రార్థించిన విని యతండు విక్రమార్కుండని యెఱింగి యాశీర్వచన పూర్వకముగా నిట్లనియె.

మహారాజా! నేను చతుస్సముద్రముద్రితమైన భూలోకమంతయుఁ బరిభ్రమించితిని. నా చూడని దేశంబులు, నా చూడని విశేషములు లేవు. నా చూచినంత మేర భవదీయ యశోవిసరంబులు వ్యాపించుచునే యున్నవి. అది యట్లుండె. ఇక్కడికి నుత్తరముగా లక్షయోజనముల దూరములో సహ్యగిరియను నొక పర్వతము గలదు. దాని ప్రక్క సూర్యగంగయను పెద్ద తటాక మొప్పుచున్నది. తత్కాసార మధ్యంబున స్ఫటిక శిలాఘటితంబై దేవయాతన మొకండు ప్రకాశిల్లుచున్నది. అందుఁ బూజింపఁబడు స్ఫటిక లింగంబు సూర్య ప్రతిష్ఠితంబని చెప్పుదురు. తదాలయపురోభాగంబు నందలి తటాకజలంబు నుండి సూర్యోదయ సమయమున నొక బంగారు స్తంభంబు బయలు వెడలి తాళవృక్షము వలెఁ గ్రమంబున నెదుగుచు మధ్యాహ్నమైనంత సూర్యునంటి క్రమంబున మరలి సూర్యుఁడస్తమించువరకు నడుగూడఁ దజ్జలంబున నడంగుచుండును.

ఆ వింత నేను బదిదినములం దుండి కన్నులారఁ జూచితిని. ఆ స్తంభాగ్రపీఠంబున దారుశిలాలోహము లేవి యుంచినను సాయంకాలమునకు భస్మావశేషమై కనుపట్టుచుండును. అది సూర్యాకర్షిత యంత్రమో కాలతంత్రమో యెవ్వరికిం దెలియదు. ఆ స్తంభంబెంత కాలమునుండి యట్లుత్పన్నమగుచున్నదో యెఱింగినవారు లేరు. నేఁ జూచిన వానిలో నిదియే విచిత్రమైన వార్తయని తెలిపిన విని విక్రమార్కుండు మూపు వెగరవైచుచు మంచి వింత వార్తఁ దెలిపితిరి. సంతసించితినని మురియుచు నయ్యతివలన నప్పర్వతమునకు మార్గము దెలిసికొని యక్కడికి వెళ్ళవలెనంటే సంవత్సరము పట్టునని విని యా పరివ్రాజకు ననుమతి వడసి యింటికి వచ్చి యిట్లు ధ్యానించెను.

ఆ సూర్యగిరి యిక్కడికిఁ జాలదూరములో నున్నది. గుఱ్ఱమెక్కి రాత్రింబగలు పోయినను సంవత్సరము పట్టును. ఈ వార్త భట్టి వినిన నడ్డుపెట్టుఁ. శ్రీధరుఁడు విఘ్నము సేయును. భద్రుం డంగీకరింపఁడు. ఎవ్వరికిం దెలియకుండఁ బోవుటయే యుచితమని నిశ్చయించి నేను వచ్చువఱకు రాజ్యము భట్టి పాలించుచుండవలయునని పత్రిక వ్రాసి పరుపు క్రింద నిడి మలయవతిని బుట్టింటికి బనిపి యన్య సహాయ మేమియు లేక చంద్రహాస మాత్ర సహాయుండై యొకనాఁడు వేకువజామున నేకాంతముగా గుఱ్ఱమెక్కి యుత్తరాభిముఖుండై

శ్లో. నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతిస్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించినారాయణశంకరాత్మనే.

అని ధ్యానించుచు నారదసన్నిభానను గన్పింపనీకుండ ధ్యానించుచు బయలు వెడలి పోవుచుఁ బల్లెటూరుల బసలుఁ జేయుచుఁ బోయెను. చోరుఁ జంద్రహాసము,

ఎక్కినగుఱ్ఱము, కట్టిన వస్త్రంబులు గాక యతని చేతఁ గాసైననులేదు. కోరినఁ బంచ భూతములు గాంచన మర్పింపవా ? అని యతని ధైర్యము.

అతం డట్లు పూటాపూటి పయనంబులు సాగించుచు నొకనాఁడు మిట్ట మధ్యాహ్న మొక యేటావలిఁబడి పోవుచు ఖరకిరణ సంప్రఖరీయమై పెదవులెండ నీరుండు తా వెండుకం గానక పరితపించుచు నరిగి యొట్టకే నొకచెట్టునీడం జేరి వాహనము దిగి చెమ్మట లార్చుకొనుచున్నంతలోని —

సీ. ఈ దేహభారమింకేనోప నని తెల్పు
కరణి దారుణ శిరఃకంప మొప్ప
నక్షత్రమాలిక ప్రేఖలందుఁ ద్రిప్పకయె కం
పమునఁ ద్రిప్పెటునట్లు భ్రాంతిఁగొలుప
పొరలడ్డుపటి కన్నులరచూపు లమరంగ
నొసలు ద్రిప్పుచు బొక్కినోరుగపల
నొతలి చర్మకబెల్ల మడతలు వారంగఁ
బలపలవలిబట్టతల దలిర్ప

గీ. వీఁథకృష్ణాజినము చుట్ట పెనఁక్రపేం
దండమొక చేత రాగి పాత్రయొకచేతఁ
బూనియచ్చోటి కొక వృద్ధభూసురుండు
వచ్చె నిట్టూర్పులదర జీవచ్ఛవముగ.

అస్పరని నిట్టూర్పులు విగిడింపుచుఁ గృష్ణాజినము దింపి యతి ప్రయత్నముచ నాచెట్టునీడం గూర్చుండి రాగిజారీలోని చిన్నపాత్రలో గొంచెము నీరుపోసుకొని త్రాగి వార్చి యిటు నటు చూచుచు నా ప్రాంతమందున్న విక్రమార్కుంగాంచి, అ కూర్చున్నవా రెవ్వరుబాబూ ! అని అడుగుటయు.

విక్రమార్కుఁడు — భూసురోత్తమా! నమస్కారము. నేనొక బాటసారిని. మీవలెనే వచ్చి యిందుఁ గూర్చుంటిని.

బ్రాహ్మణుఁడు — (ఆశీర్వదించి) ఎందుఁబోవుచున్నావు బాబూ ?

విక్ర — ఉత్తరదేశ మేగుచుంటి స్వామీ ! మీకు సరిపడఁగా సంపూర్ణమైన యుదక ముండునా.

బ్రాహ్మ — అయ్యో ! మిగులలేదేమి ? తృప్తిగాఁ ద్రాగుము అని పంచపాత్రలో పోసి యిచ్చెను.

విక్ర — నాలుగు పూఁటల యుదకము ద్రావి నేను చల్లఁబడి అప్పుడే యిప్పటికి నేను బ్రతికితిని. బ్రాహ్మణుఁడా ! మీ మేలు నే మరువఁజాలను. స్వామీ ! మీ రెందుఁబోవుచున్నారు ? ఎందుండి వచ్చుచున్నారు ?

బ్రాహ్మ — బాబూ ! మాది సంజీపురమను నగరము. ఉత్తరదేశ

మెందున్నది. ఏండ్లుగడిచిన తరువాతఁ బెండ్లి యాడితిని. సంతానము గలిగినది. దరిద్రబాధ పడలేక యుజ్జయినీ పురంబున విక్రమార్కుండను మహారాజు, అర్థికల్ప వృక్షంబై యాచకుల భూపకులం జేయుచున్నాఁడని విని యా ధర్మాత్మునిం జూడఁ బోవుచున్నాఁడ నా నగర మిక్కడి కెంతదూరమున్నది బాబూ ?

విక్ర — పదిదినముల పయనములో నున్నదికాని అతం డిప్పు డూర లేఁడు గదా పాపము. చాల శ్రమపడి పోవుచున్నారు. సంవత్సరము వరకు రాఁడని విన్నాను.

బ్రాహ్మ — హా! పరమేశ్వరా! అని నేలంబడి మూర్ఛిల్లెను.

విక్ర — (లేవనెత్తి) విప్రోత్తమా! ఇట్లు దుఃఖించెద వేమిటికి! భూలోకమున నాఁతడే వదాన్యుఁడా యేమి ? మఱియొకని నాశ్రయింపరాదా ?

బ్రాహ్మ — (లేచి) అయ్యో! నా దరిద్రదేవత నాకంటె ముందుగా వచ్చినదే! అడుగామడగా నడచుచు గంపెడాసతో మార్గ ఖేదము గణింపక వచ్చుచుంటి. ఇల్లు బయలుదేరి మూఁడునెలలైనది కాళు లెట్లు బొక్కు లెక్కినవియో చూడుడు అక్కటా! విక్రమార్క! నీ దర్శనముగను నా యిక్కట్టులెల్ల బాయునను సంతసముతోఁ గష్టములు లెక్కసేయక వచ్చుచుంటిఁ దండ్రీ నే నిప్పుడేమి జేయుదును ? నెందుఁ జొత్తు నాకిఁక మరణమే శరణము తిరుగా వట్టిచేతులతో నింటికిం బోఁగలనా! అని దుఃఖించుచుండ వారించుచు విక్రమార్కుం డాత్మగతంబున నిట్లు తలంచెను.

అయ్యో! ఈ బ్రాహ్మణుని పరిదేవనము వినలేకున్నాను. ఇచ్చుటకుఁ జేతఁ గాసైన లేదు. తిరుగా నింటికిం బోయితినేని నా మిత్రులు గదలనీయరు. వీరి దరిద్ర మెట్లు పోఁగొట్టగలనని యాలోచించుచు నయ్యా! ఊరక యేల దుఃఖించెదరు? మీ కాన్నృతి యేమిచ్చునని తలంచి యరుగుచున్నారో చెప్పుఁడు; మీ దుఃఖము జూడ లేకున్నాఁడ. నీ గుజ్జమమ్మి వచ్చిన సొమ్మిచ్చునాఁడ. మీ యాశయ మెఱింగింపుడని యడిగిన నించుక ధైర్యముతో నిట్లనియె.

పుణ్యాత్మా! విక్రమార్కుండు చూచిన వేయి మాట్లాడిన బదివేల నిచ్చునని చెప్పుకొనుచున్నారు. నేను వేదము తల్లక్రిందులుగాఁ జెప్పగలను. ఇట్టి నాతో సంభాషింపకుండునా ? పదివేలైన దొరకకపోవునా ? అని యాసతో వచ్చితిని. బాబూ! ధర్మాత్ములు దేశమంతట నున్నారు. ఈ గుజ్జము నా నిమిత్తమై యమ్మ వచ్చిన సొమ్మిత్తునని చెప్పి నా దుఃఖము కొంత పోగొట్టితివి. నీవా విక్రమార్కుని కన్న నెక్కుడ వదాన్యుండవవలె నున్నావు. తండ్రీ ఈ గుజ్జమునకేమి వెలయిత్తువు. చెప్పుమని యడిగిన నమ్మహాత్మా డిట్లనియె.

పాఱుఁడా! ఈ వాయువమునకు నీ కోరిన విత్తము రావచ్చును. ఇది యుత్తమజాతి పీఠి. దీనిం గొనఁ దగినవాఁడు దొరకవలయుంగదా. వెనుకపురందు

పోవుదమని పలికిన సంతసించుచు నా భూసురుం డయ్యా! నీవు గుఱ్ఱమెక్కి ముందుగా నడుపుము. నేను మెల్లగా వత్తునని చెప్పిన నొప్పుకొనక యీ గుఱ్ఱము మీ సొమ్మైనది బ్రాహ్మణాధీనమైన వస్తువుల ననుభవింపఁ గూడదు. మీరు దీనిపై నెక్కి జూలు పట్టుకొనుఁడు కళ్ళెము పట్టుకొని మెల్లఁగా నడిపింతునని చెప్పిన నయ్యో! నేను గుఱ్ఱమెక్కఁ గలనా? యూరకయే వణకుచుందును. మీరె యెక్కుఁడని నిర్బంధించెను.

విక్రమార్కుఁడు నిర్బంధించి నా విప్రుని బలవంతమున నా గుఱ్ఱముపై నెక్కించి జూలు పట్టించి తాను కళ్ళెము పట్టికొని మెల్లగా నడిపించుచుండెను. అట్లు రెండు మూఁడు పయనములు జరిగించిన పిమ్మట దారిలో మఱి నలువురు బ్రాహ్మణులు దారసిల్లి గుఱ్ఱముపై యవధాని జూచి నవ్వుచు నిట్లనిరి.

బ్రాహ్మణులు — ఇదేమిషోయి పేరావధానీ! యీ వైభవ మెక్కడినుండి వచ్చినది?

పేరావధాని — నన్ను మీతోఁ గలిపికొని రానిచ్చితిరి కారుగదా. రానిండు భగవంతుఁ డేదియేని దారిఁ జూపకుండునా యేమి. వీగఁ బోయిఁ. విక్రమార్కుఁడు మీ యజ్ఞమును శీఘ్రముగాఁ జేయింపఁగలఁడు.

బ్రాహ్మ — అట్లనుచుంటివేల! అప్పటి వర్తమానములు నీకేమైనం దెలిసినవియుఁ యేమి?

పేరా — తెలిసినవి కొంత. మీతోఁ జెప్పనవసరములేదు.

విక్ర — మీ రెచటఁ బోవుచున్నారు?

బ్రాహ్మ — ఉజ్జయినీ నగరమునకు.

విక్ర — అందేమిపని యున్నది?

బ్రాహ్మ — మేము పౌండరీకమను సవనము దలపెట్టితిమి. ఆ యజ్ఞము విక్రమార్కుని జేయించుమని యడుగుటకై పోవుచుంటిమి. అది నలుబది దినముల క్రతువు దినమున కొక వేయి రూప్యములు కావలయు నమ్మహారాజు దీనిఁ జేయించు నందురా?

విక్ర — (విచారముతో) ఆ రాజిప్పుడు దేశాటనము జేయుచుండెనని విన్నాను. సంవత్సరమువఱకు రాఁడని తెలిసినది.

పేరా — వీరిం బోసియుఁడు ఇక్కడ జెప్పనేల? అక్కడికిఁ బోయినఁ దెలియదా యేమి? మనము పోవుదము నడువుఁడు.

బ్రాహ్మ — అయ్యసూయాపరుని మాటలకేమిగాని బాబూ మీరు నిజము చెప్పుడు. విక్రమార్కుం డూర లేఁడా?

విక్ర — లేనిమాట నా స్తవమే.

బ్రాహ్మ — అయ్యయ్యో! మా యాశ యంతయు భగ్నమై పోయినది

గదా. విక్రమార్కా! మార్గమధ్యమంబున ననేక కష్టములుపడి నీ చెంత కరుదెంచు చుంటిమి. నీవు మిగుల దాతవని విని యీ యజ్ఞము జేయింపక పోవుదువా అని తలపెట్టితిమి. ఏదియుఁ గాకపోయినది. అని విచారించిరి.

పేరా — అయ్యా! నిలఁబడియెద రేమిటికి? గుర్రమును వదిపింపుఁడు. వీరి యజ్ఞమునకై దేవతలు వాదియున్నారు కాఁబోలు. విధాయక కృత్యము చేయలే కున్నాము. యజ్ఞయాగము లెట్లుసాగును?

విక్ర— అయ్యా! మీరు విచారింపకుఁడు. నా వెంట రండు. తోసిన సహాయమేదైన జేయుదుంగాక.

పేరా— ఏమందోయి. మీరు వీరిని రమ్మనుచున్నారు ఈ గుర్రమును నా కిచ్చినారుగదా! దీనిలో గవ్వయైన నుంకియనీయను. తరువాత మీ యిష్టము. వారిదారిని వారిం బోవుదానిని నెత్తికి రాచుకొందురేల? మీరు మెత్తని వారువలెఁ బోచుచుంటిరిగదా.

బ్రాహ్మ— బాబూ! నాని యసూయపర్వతము దెలిసికొంటిరిగదా? తనకే కాని యొవ్వరికి నెవ్వరు నేమియు సహాయము జేయగూడదు కాఁబోలు. మీరు పరోప కార పారీణులవలెఁ గనంబడుచుంటిరి. మీరెవ్వరు స్వామీ!

విక్ర— నేనొక బాటసారిని. మీ పరిదేవనము విని యోపిన సహాయము జేయుదునంటి. నా యొద్ద ధనముండికాదు.

పేరా — పాపము. నిజముగా వీరియొద్ద నేమియును లేదు. జాలిగలవాఁ డగుట నా దరిద్రము విని యీ గుర్రము నా కిచ్చివేసెను. ఇఁక మీకే మీయఁగలడు? మీ రెందేనిం బొండు.

విక్ర — (నవ్వుచు) అవధానిగారూ! మీకిచ్చినది మరలఁ బుచ్చుకొనను మీరు విచారింపకుఁడు. వారు మనవెంట వచ్చిన మీ కేమి కొదవ యున్నది? రానీయుఁడు.

బ్రాహ్మ— అయ్యా! తమ సాహసము స్తుత్యమై యున్నది. కాని మీ యొద్ద నేమియు లేదనుచున్నారు. మా గోరిక కొంచెది కాదు. ఎట్లు పూర్తిజేయ గలరు?

విక్ర — అది నే నిప్పుడు చెప్పజాల, వచ్చిన రండు. అని చెప్పుటయు వారు కప్పు డింకొక తెఱవు లేమిఁజేసి మజిలి యాతనివెంటఁ బోవుచుండిరి విక్ర మార్కుండు తన యంగసౌష్టవము తెల్లముగాకుండు నట్లేదియో మైపూతఁ బూసికొని కారణంబున సామాన్యుఁడువలె గనంబడుచుండెను. వారందఱుంగలసి నడచుచు నాలుగు దినంబులకుఁ ఇంద్రగిరి యను పట్టణంబుజేరి సత్రంబున బసఁజేసిరి.

విక్రమార్కుం డా నాఁడు సాయంకాల మంగడికిఁ దీసికొనిపోయి యా వారువము నమ్మఁజూపెను. దాని లక్షణములు పరీక్షించి యుత్తమజాతి యశ్వంబని

తెలిసికొని పెక్కండ్రు మూఁగి బేరములు సేయదొడంగిరి. విక్రమార్కుం డిట్లు బేరము సెప్పెను. ఈ గుఱ్ఱము వెల పదివేలు. సొమ్మంతయు నిప్పు డిచ్చివేయ వలయును. నెల దినముల లోపల వడ్డీతోఁ బదోకండు వేలిచ్చినేని నా గుఱ్ఱము నా నా కిచ్చివేయవలయును. ఈ నియమముల కొప్పుకొనియే దీనిం గొనవలయునని ప్రకటించెను.

తల్లక్షణంబుల నెఱింగిన బేహారి యొకండా విధుల కొడంబడి యప్పుడే యా సొమ్మిచ్చి యా యశ్వరత్నమును గైకొనియెను. పిమ్మట నా నృపాలుం డా విత్తమంతయు నా భూసురోత్తమున కర్పించి నమస్కరింపుచు మహాత్మా ! మీరు నన్నపుడు దాహమిచ్చి బ్రతికించితిరి. మీకుఁ దగిన యుపకారము జేయలేకపోయితిని. ఇప్పటికి దీనందృప్తిఁబొంది యింటికి దయచేయుఁడు. సంవత్సరము దాటిన పిమ్మట నెప్పుడైన నుజ్జయినీ పురంబునకు రండు. నా కాపుర మా పురమే. విక్రమార్కునితో జెప్పి తగిన పారితోషిక మిప్పింతునని పలుకుచు నా విప్రుని సంతోషపెట్టి యంపి వేసెను.

తన యశ్వరత్నము వారి వెంటఁ బోవక చిక్కులు పెట్టుచుండఁ జూచి దాపునకుఁ బోయి దువ్వుచు దురంగ సార్వభౌమా ! నీ మూలమున నేనా బ్రాహ్మ ణుని ఋణము దీర్చుకొంటి. నీవు జేసిన మేలు నా కెవ్వరుం జేసియుండలేదు. నా యావజ్జీవనము నీ మేలు మఱచువాఁడను కాను. నీకును దీనఁగొంత సుకృతముగలుగఁ గలదు. పరోపకృతికన్నఁ బురుషునకు సార్థకమైన పని వేఱొకటి లేదు. పదివంతులు గడుపు లోపల వీరి సొమ్మిచ్చి వేసి నిన్నుఁ దీసికొన గలను. విచారింపకుమనికన్నీరుఁ దుడుచుచు బుద్ధులు చెప్పి వారి కర్పించుటయు నది సంకిలింపుచు సంతోషముతో వారి వెంటఁ బోయినది.

పిమ్మట విక్రమార్కుం డానలువురు బ్రాహ్మణుల వెంటఁబెట్టికొని యొక వీధింబడి పోవుచుండనొక చాటింపు వినంబడినది. అందు ఈ నగర ప్రాగ్భాగముననున్న యెడారిలో రేఁపు మూఁడు గంటలకు గుఱ్ఱపు పందెములు ప్రారంభింతురు. అందు లకు వచ్చువారందఱు నుదయ మూఁడుగంటలకే హజారమునకువచ్చి పేరులువ్రాయించు కొని పోవవలయును. మొదటి పందెము లక్ష, రెండవ పందెముఏబదివేలు. మూఁడవ పన్నిదము ఇరువదివేలు. నాలుగవది పదివేలు అని యున్న పత్రికల బంచిపెట్టుచుఁ జాటింపుచున్నారు.

ఆ పత్రికం జదివికొని విక్రమార్కుండు మిక్కిలి సంతసించుచు విప్రు లారా ! ఇఁక మీ జన్మము పూరికావచ్చును. ధనాగమోపాయము దైవముఁజూపట్టెను. గుఱ్ఱ మెక్కి నేనీ మొదటి పందమే గెలువఁగలను. సందియము లేదు. మీరు వచ్చిన వేళ మంచిదేయని చెప్పిన నుబ్బుచు వారిట్లనిరి.

వదాన్యమణీ ! నీవు విక్రమార్కుని కన్న నధికుండవని తోచుచున్నది.

మా భాగ్యవశంబున నీవు మొదటి పందెము గెలిచినచో నా సొమ్మంతయు మాకిత్తువా? అనుటయు నతండు నవ్వుచు నా కేమియు నక్కరలేదు కాని ముందుగా గుఱ్ఱమును విడిపింపవలయును. దానికి బదొకింతు వేలు కావలయు నెందైన నప్పుదేఁగలనా? ఆ సొమ్మంతయు మీ కిత్తునని పలికిన వారిట్లనిరి.

పుణ్యపురుషా! మహా మాత్రము సమర్థులమైనచో నింతదూర మేల వత్తుము. మమ్ము నమ్మి సొమ్మువ్వరిత్తురు. మీరే యాలోచింపవలయునని పలికిరి. అప్పుడు విక్రమార్కుండు ఆలోచించి వెంటనే యా వర్తకునియొద్దకుఁ బోయి సార్థవాహా! రేఁ డూర గుఱ్ఱపు పందెములు జరుగుచున్నవి. రే పీ గుఱ్ఱము నా కొకసారి యెక్క నిత్తువా? గెలిచిన సొమ్ములో నాలుగవవంతు నీ కిత్తునని యడిగిన నతం డందుల కియ్యకొనఁ డయ్యెను.

ప్రభావతి కథ

ఆ ధన మప్పుడునుండుటకై యా విప్రుల వెంటనిడుకొని విక్రమార్కుం డా యూర ధనవంతుల నరయుతలంపుతో వీధులందిరుగుచుండ నొకచో పెద్దమేడ గనంబడినది. అది భాగ్యవంతులదని తలంచి సింహద్వారము దాపునకుఁ బోయి లోపలి వారిం బిలువఁదలంచుచు నలుమూలలు పరికింప నందొక ప్రకటనపట్టము వేలఁగట్టబడి యున్నది.

ఇది ప్రభావతి యను వేశ్యయిల్లు. ఈ వారకాంత తన ప్రక్కను కదు బెంచిన యుత్తమవంశస్థుడగు నరసున కొకరాత్రిఁ బదివేలు రొక్కమీయఁ గలదుఅని యా బల్లయందు సువర్ణాక్షరములతో వ్రాయఁబడి యున్నది. దానిం జదివికొని విక్రమార్కుం డోహో! ఇది మిక్కిలి వింతగానున్నదే గణిక యెప్పుడును నరసుని వలన వస్తువాకర్షించును గాని విటున కిచ్చుట నెందునుం జూడలేదు. ఇందుల కేదియేని కారణముండక పోదు. ఉండనీఁగాక నేనీ రాత్రి దీనియింటఁ బండుకొని యాసొమ్ము పుచ్చుకొని రేపు గుఱ్ఱమును విడిపించెద మంచి యాధారమే దొరికినదని సంతోషముతో ముచ్చటింపుచున్న సమయంబున నా దారిం గొందఱు పౌరులు పోవుచు వారి గుజగుజములు విని నవ్వుచు నిట్లనిరి.

అయ్యలారా! మీరు పరదేశులు కాఁబోలు. అందలి ప్రకటన జదివికొని మరియేమనుచున్నారాయేమి? చాలు చాలు ఇటు రండు. అది వారకాంత కాదు. మృత్యుముఖము. ధనాగ్రహిత మానసులై పెక్కండ్రు దానింటికిం బోయి యమలోకంబున కరిగిరి. ఆ వేశ్య జగన్మోహనాకారము గలదియే కాని దాని నొక బ్రహ్మరాక్షసుఁడావే[illegible] రాత్రి విటుఁడు పోయి దాని నంటినతోడనే యా రక్కసుం [illegible] వానిపట్టుక నొక్కి చంపి రక్తము పీల్చునఁట. పదిదినముల కొకసారి [illegible] దానవున కిచ్చినచో నా వేశ్యనే బాధించునఁట. అందుల కిలంజ

యిట్టి ప్రకటన పత్రికఁ గట్టించినది తెలియని వారు పెక్కండ్రు పోయి యా బ్రహ్మ రాక్షసున కాహార మగుచున్నారు. మీ రిందు సలుపక మీ దారిం బొండు. ఎఱుఁగని వారి కీవార్తఁ దెలుపుటకే యీ యూరివారి చేత మేమిందు నియమింపఁబడితిమి అని యా వృత్తాంత మంతయు వా రెఱింగించిరి.

ఆ వార్తఁ విని ధాత్రీసురులు ల్రాంతము జెందుచు బాబో! ఇఁక నుండరాదు. తెలియక వచ్చితిమి. అని పలుకుచు వెఱపుతో నా యరుగు దిగి వీధి నిలువంబడి వేఱొక చోటికిఁ బోవుదము రండని విక్రమార్కునిం జీరిరి. అతండు నవ్వుచు విప్రులారా? మీరిట్లు వెఱచెదరేల? మీ మంత్రబలంబున నా బ్రహ్మ రాక్షసుని హతము గావింపలేరా? కావున మీ రింటికిం బోవుఁడు నేనీ రాత్రి యిందుండి ప్రొద్దుట సొమ్ము తీసికొనివచ్చెద. బ్రహ్మరాక్షసునకు నేను వెఱవనని పలికి యా యరుగు దిగకున్నంత నా విప్రులు బాబూ! నీ పుణ్యము మాకు సొమ్మక్కరలేదు. అన్నమిప్పుడు కాకున్న వేఱొకప్పుడు సేయఁగలము మా దారిని మేము పోయెదము. నీ వూరక చావకుము. రమ్ము రమ్ము అని పలుకుచు నాతని బలవంతమునఁ గ్రిందకు లాగికొని వచ్చి యిట్లనిరి.

సీ. బ్రహ్మరాక్షసునిచేఁ బడకుండ బ్రతికి యి
    క్కడకు వచ్చుట మొక్కఁగంత మదియ
దాటిన వేశ్య విత్తము నిత్తు నన్నది
    యీయంగఁదగుఁ గదా? యిచ్చెనేని
యాధనం బంది పేడి బేహారి మున్నట్లు
    వారువం బీయంగ వలయుఁ గాదె
యిచ్చిన యంతనే వచ్చెనో విత్తంబు
    గెలువంగఁ దగుఁగదా తొలిపణంబు

గీ. ఇన్ని గండంబులును గతియించినపుడు
కాదె మా కోర్కె తీరుట? కదలిరమ్ము
వలదు పుణ్యాత్మ! యిందుఁ బోవంగ వలదు
సొమ్మునందలి యాసఁ జచ్చుట గుణంబె.

అని పలికిన విని నవ్వుచు నవ్వసుధాపతి నా కేమియు వెఱపులేదు. సులభంబున వానిం గడతేర్చి సొమ్ము తెచ్చెద. మీరు బసకుఁ బొండని యెంత చెప్పినను వినక యతని వెంటఁ బెట్టికొని యా జన్నిగట్టులు సత్రంబునకుం బోయిరి.

ఉన్నట్టే యందు చీఁకటి పడినతోడనే విక్రమార్కుండువారికి దెలియకుండ వేఱొక మార్గంబున భోగము దాని యింటికిం జని వీధి తలుపుఁగొట్టెను. దాని పరిచారిక వచ్చి తలుపు తీసి మీరెవ్వరని యడిగినది. నేనొక విటుండ. మీ గోడఁ గట్టిన ప్రకటన పత్రము జదివికొని ప్రభావతిం జూడ దయచేసితిని. అని ప్రాయఁ

బటివరీతి తెల్లవారగనే పదివేల రూప్యములు మీ సానియిచ్చునా ? అని యడిగిన నా పరిచారిక తల యూచుచు మెల్లగా నిట్లనియె.

భుజంగా ! తెల్లవారినపిమ్మట నీవు బ్రతికియుంటివిగదా పదివేలు నందు కొనుట. వెఱ్ఱి యాసపడి వచ్చితివి. మఱియొకచోటికిఁ బొమ్ము. ఇందు వచ్చినఁ జచ్చి పోదువు. నీయందుఁగల మచ్చికచే నిట్లు చెప్పుచున్నాను. మా సాని నీరాక యెఱుం గదు. వేగపొమ్మని పలికినది.

అతండు నవ్వుచుఁ జేటీ ! నేను మీయింటం గూడక పోవువాఁడంగాను. బ్రతికియున్న బ్రొద్దున్న నిమ్మిచ్చునా ? అని యడిగిన నీ కర్మము నేనేమి జేయు దును. రమ్ము నిమ్మియ్యక పోవదని పలుకుచు నతని లోపలికిఁ దీసికొనిపోయి కాళ్ళు కడిగి పారతులిచ్చి బలి పురుషునకుఁ జేయు నుపచారము లన్నియుం గావించినది. ఆ ద్వారకాంత సౌధాంతరము ఆయంతము కన్న వింతగా నున్నది. లోపల గంట మ్రోగినతోడనే పరిచారిక నృపాలునిఁ దదభ్యంతరమునకుఁ దీసికొనిపోయినది. అప్పుడు ప్రభావతి వింతగా నలంకరించుకొని జగన్మోహనాకారముతో నొప్పుచుఁ దదంతికమున కరుదెంచి నమస్కరించి మెడలో పుష్పదామంబు వైచి తీసికొనిపోయి తల్పంబునం గూర్చుండబెట్టి విడెమిచ్చి పూసురటిచే విసరుచు నిట్లనియె.

మనోహరా ! మీరెందలివార లీయూరెప్పుడు వచ్చితిరి ? ఎందు బోవుచుం టిరి ? మీ కులశీల నామంబు లెట్టివని యడిగిన విప్రమాత్యుం డిట్లనియె. భామినీ మాది పవమరదేశము. మేము ద్విజపుత్రులము. ఉత్తరదేశయాత్రములకుం బోవుచు నేఁటియుదయమున నీయూరు వచ్చితిమి. సాయంకాలమున మీ యింటిగోడకుఁ గట్టిన ప్రకటన పట్టముఁజూచి సొమ్మవసరము వచ్చినందున నిందు వచ్చితిమి. అందుఁ బది వేలే యని వ్రాసితివి. నాకు మఱియొక వేయి యవసరమున్నది. ఇవులిత్తువేని యెల్లుండి తీర్పఁగలనని పలికిన నక్కలికి లోపల నవ్వుకొనుచు నయ్యో ! పాపముఁ వీఁడు తనకు మూడనున్న విపత్తెఱుంగక సొమ్ము దురుచున్నాఁడు. కానిమ్ము. ఈ నడుమ నెవ్వరు రాకపోవుటచేత నాయనుర నన్నే పీక్కుచున్నాఁడు. వీనిం దీ కొన్ని దినములు నాకోలికి రాకుండునుగదా అని యాలోచించుచు స్వామీ ! మీరెంతమాత్రము సందియ మందకుఁడు. తెల్లవారినతోడనే మీరు కోరిన ధన మిత్తునని శపథము జేసి నది. పిమ్మట నాకొమ్మ యమ్మనుజపతికి గంధము బూసి తానతనిచేఁ బూయించు కొనుచున్న సమయంబున సంవర్తసమయ వలాహక గర్జారావమువలె భయంకరమగు కంఠస్వరముతో నోరీ ! దురాత్మా ! నీ వెవ్వఁడవు ? మదీప్సితయగు దీనిం బోషింపగా నెనసియున్నావు. నిజమిలు మని పలుకుచు నొక బ్రహ్మరాక్షసుండు ఉత్పతించు టయుంటి యమ్మనుష్యుని విప్రమాత్యుని వెనఁబడ్డదోసఁబోవు సంతలో నిదుర లేచి ——

క. ఓరీ ! క్రూర నిశాచర !
నారీమణిఁ బట్టి వచ్చు నధమ న్భుజ వి
స్ఫారబలంబునఁ జంపు దెఁ
రా రమ్మిఁక నీకు మూడెరా మృతి నాచేన్.

అని పలుకుచుఁ దాఁకువలె మడతపెట్టి యిమిడ్చి దాచి యుంచిన చంద్రహాసంబు దీసి చేతితో సాపుగ దుడిచినంత వజ్రాయుధమువలె నిలఁబడినది. దక్షిణహస్తంబున నాఖడ్గంబు ధరించి గిరగిరం ద్రిప్పుచు రౌద్రావేశముతో వానిపయిం బడి తన్ముష్టిఘాతంబులు గణింపక వానిం జిక్కఁబట్టి యిట్టట్టు కొట్టుకొనుచుండఁ దత్కంఠంబు త్తరించి పారవైచెను.

అప్పు డప్పడతి యొడ లెఱింగి లేచి యా రాక్షసకళేబరంబు జూచి యదలుచు నయ్యోరా యని యడుగుఁ దమ్ములంబడి మహాత్మా ! యీపెడుగు నామేన యౌవనము పొడసూపినది మొదలు నన్నావేశించి కష్టపెట్టుచున్నాఁడు ఎందరినో పురుషసింహులఁ బొట్టం బెట్టుకున్నాడు ఇట్టి దుష్టుని గడియలో మడియఁజేసితివి. నీవు నన్నావ వచ్చిన భగవంతుఁడవు గాని మనుష్యమాత్రుండవు గావు. నాయున్న సొత్తుతోఁ గూడ నీ యధీన నైతిని. నీయిష్టము వచ్చినట్లు చేసికొనుమని ప్రార్థించినది.

అయ్యతివమాటల కతండు సంతసించుచుఁ గానిమ్ము. నీవు నా యధీన వైతివిగదా. నేను జెప్పినట్లు నడుచుకొనవలయు. పిమ్మట విమర్శింతు నిప్పుడు నా కిత్తునన్న ధనం బిమ్ము. వని యున్నదని పలికిన నక్కలికి ముఱియుచు నతండుకోరిన ధన మిచ్చినది. దానిం బుచ్చుకొని యారాజు సూర్యోదయము కాకమున్న నత్రంబునకు బోయి యామిత్రుల లేపెను.

వా రతనిఁ బునర్జీవితునిగాఁ దలంచి కౌగలించుకొనుచుఁ బుణ్యాత్ముఁడా ! నీ వెవ్వఁడవో మే మెఱుంగము. రాత్రి నీ నిమిత్తమై మేము పడిన సంతాప మేమని చెప్పుదుము. బ్రతికి వచ్చితి వింతియ చాలునని పలికిన నతండు నవ్వుచుఁ దాను దెచ్చిన ధనము జూపి వీని బేహారికిచ్చి నా గుఱ్ఱమును విడిపించుకొనిరండు. నే నీ లోపల బజారమునకుఁ బోయి పేరు వ్రాయించుకొని వచ్చెదనని చెప్పి వారిని వర్తకునియొద్ద కనిపి తాను రాజపురుషులకడకుఁ బోయి యిట్లనియె.

నే నుత్తర దేశస్థుఁడ. మీ గుఱ్ఱపు పందెముల వార్తవిని యిందు వచ్చితిని. నాపేరు బలహారి యందురు. వ్రాసికొనుఁడని చెప్పినంత వారాపేరు వ్రాసికొని మూఁడు గంటలకు రమ్మని చీఁటి వ్రాసియిచ్చిరి. అతండు వెంటనే నత్రమునకు వచ్చెను. బ్రాహ్మణులు తెల్లబోయి చూచుచు నా కా వర్తకుడు గుఱ్ఱ మియ్యకున్నాఁడు. మీరె రావలయునట. వానికి గుఱ్ఱము తిరుగా నిచ్చుట కిష్టములేదు, నీవు చిక్కులుపెట్టునో యని పలికిన నలుగురితో నమ్మహారాజు వారిని వెంటఁబెట్టుకొని బేహారి యింటికిం బోయి పడ్డీతో సొమ్ము తీసికొని గుఱ్ఱము నిమ్మని యడిగెను.

వాఁ డేమియో వంకలుపెట్టి యీ నియమములు చెల్లవనియు న్యాయస్థాన మునకుఁ బోయి చెప్పికొనినఁగాని గుఱ్ఱము నియ్యననియుం జెప్పి గద్దించెను.

వాని కపటము గ్రహించి విక్రమార్కుఁడు మెల్లిగా వాని గుఱ్ఱపుసాల యొద్దకుఁ బోయి యశ్వరత్నమా! రమ్ము రమ్ము. అని పిలుచుచు సంజ్ఞగా నీల పట్టెను. అప్పు డా కత్తళాసి రాళ్ళకుఁ గట్టిన లాతిపు త్రాళ్ళం దెంచుకొని యడ్డము వచ్చిన వానిం దన్నుచు నతిరయంబున విక్రమార్కుం డున్నచోటికి వచ్చి నిలఁ బడినది.

దానిం దుష్టు నెవ్వరికిం జెప్పక చిప్పునఁ బైకెక్కి జీనును గళ్ళెము లేకుండఁగనే సత్వరముగా నడిపించుచు నరనిమిషములో పణ్యప్రదేశమునకుఁ బోయి నిలఁబడెను. ఆ ప్రదేశమున నశ్వారోహకు లందఱువచ్చి తమ గుఱ్ఱముల శ్రేణిగా నిలఁబెట్టి యున్నారు. పది నిమిషములు మాత్రమే వ్యవధి యున్నది. జీనులేదు. కళ్ళెము లేదు అలంకారములేదు. వికారివేషము. అట్లున్న విక్రమార్కునిం జూచి యందున్న సాదులందరు పకపక నవ్వ మొదలుపెట్టిరి.

అతం డెవ్వరివంకం జూడక సమయము ప్రతీక్షింపుచుండ నింతలో గంట మ్రోగినది. రౌతులు తమ తమ గుఱ్ఱములను వదలిరి. గమ్యస్థానము మూడు యోజనముల దూరములో నున్నది. అందొక యున్నత ప్రదేశమున వ్రేలంగట్టఁబడి యున్న రత్నమాలికం దీసికొని ముందుం దెవ్వరు చేరుదురో వారికి మొదటి కానుక లభించును.

విక్రమార్కుం డా మాలిక నందుకొని వచ్చుచు వారి కెదురుపడెను. ఆ వస్తువుం దెచ్చి తిరుగ రెండవమారు పోయి వారిం గలసికొని యందలి వస్తువులందక కొందల మందుచున్న వారి నతిక్రమించి చంద్రహాసాగ్రంబున బంధనరజ్జువు గోసి రత్నవలయం బందుకొని వారికన్న ముందు సభ్యులం జేరెను. తదశ్వారోహణ పాటవము జూచి యందున్న సభ్యులందఱు వెఱఁగందుచు నోహో! ఈతండు దివ్యుండుగాని మనుష్యుండు గాఁడు. వీని గుఱ్ఱమునకు ఱెక్కలున్నవి కాఁబోలు. గరుత్మంతుఁడు గూడ నంతవేగము పోయిరాలేఁడే! ఆహాహా! యని యాశ్చర్య మందఁ జొచ్చిరి. రెండుపందెముల నతండు గెలిచెనని సభ్యులు వ్రాసి యిచ్చిరి. అందున్న వారందఱు నతని పుష్పములచేఁ బూజించిరి. కిన్నరుఁడో సిద్ధుఁడో సాధ్యుఁడో కావలయు మనుష్యుఁడు కాఁడని స్తుతియింపుచుండిరి.

అంతలో నా వేహారి యతిరయంబునఁ బరుగిడుకొని వచ్చి అయ్యా! నిన్న నీ గుఱ్ఱము నితండు నా కమ్మివేసెను. నా యనుమతి లేనిదే దొంగతనముగా నితం డిప్పుడు పందెము గెలిచెను. దానంజేసి వీనిలోఁ గొంత పాలియవలయు నని యనుచుండఁగా విక్రమార్కుం డతఁడు వానితో నేమియు మాట్లాడలేదు. సలువురు పాలులు

నపార సంతోషముతో వచ్చి విక్రమార్కుని శక్తి కచ్చెరువందుచు వినుతింప దొడంగిరి.

అంతలో నా నగరాధీశ్వరుండు సుశీలుండను రాజు విక్రమార్కుని యమానుషతురంగారోహణ సామర్థ్యము విని వెఱఁగందుచు పణద్రవ్య మర్పింప నశ్వియు నిచ్చటికిఁ దీసికొనిరండని కింకరుల నంపెను. వా రాహయముతోఁ గూడ విక్రమార్కుని నూరేగింపుచఁ బౌరకాంతలు సౌధంబులనుండి పుష్పవర్షము గురిపింప నన్నృపాలుని యోలగంబునకుఁ దీసికొనిపోయిరి.

పలువురు బ్రాహ్మణులు బేహారియు నతనివెంటఁ గొల్వున కేగిరి. మఱియు బౌరసామంత జానపదాదులు వేనవేలు సభనలంకరించిరి. అప్పుడా నృపాలుండు విక్రమార్కునిఁ బెద్దగా గౌరవించి వినుతింపుచు మహావీరా! మీదే దేశము ? పేరేమి? ఎందు బోవుచు వచ్చితివని యడిగిన వెనుక యధికారులతోఁ జెప్పినట్లె చెప్పెను. అంతలో నా బేహారి నిలువంబడి మహారాజా ! ఈతం డీ గుఱ్ఱము నా కమ్మివేసి సొమ్ము తీసికొనియెను. నా యనుమతి లేనిదే బలవంతముగఁ దీసికొనిపోయి పందెము గెలిచెను. పణము గెలిచినది నా గుఱ్ఱము. ఆసొమ్ములో నాకుఁ గొంతలాభము రావలసియున్నది. ఇప్పింపుఁడని కోరిన నరేంద్రుం డిట్లనియె.

బేహారీ నీ గుఱ్ఱ మమ్మికొన నవసర మేల వచ్చినది ? అమ్మి బలవంతముగాఁ దీసికొని రానేల ? ఇందలి నిజమేమని యడిగిన నయ్యోధయందు వీరికంతయు దెలియును. వీరి నడుగుమని యా బ్రాహ్మణులం జూపుటయు రాజు మీరెఱింగినది చెప్పుఁడని పలుకఁగా నందొక వాచాలుండగు భూసురుం డిట్లనియె.

మహారాజా ! ఈతండు శిబిదధీచికర్ణాదుల మించిన వదాన్యుఁడు. ఈతని చరిత్రము వినిన మీరు మిక్కిలి వెఱఁగుపడుదురు. వినుండు —

సీ. ఎలమి గ్రుక్కెఁడు దాహమిచ్చిన పాఱున
        కయుతంబొసంగె దా హయము నమ్మి
    యజ్ఞదక్షిణ నిత్తునని మాట వరమిచ్చి
        విటతఁ గైకొని చొచ్చె వేశ్యయిల్లు
    బ్రహ్మరాక్షసుని దారవధూసమాశ్రితుఁ
        బరిమార్చి దాని యాపద నడంచెఁ
    దన వారువమునుఁ జేకొని వేశకట కేగి
        ధృతిమీర రెండు పందెములు గెలిచె.

గీ. తద్ధనంబెల్ల మాకర్పితంబు సేసె
    నిట్టి వితరణగుణశాలి యిట్టి సుమతి
    యిట్టిసాహసికుఁడు నెందేనిఁ గలఁడె
    గుణసముద్రుండు విక్రమార్కుండు గాక.

మహారాజా! ఈ మహానుభావుఁ డెవ్వఁడో మే మెఱుంగము. మే ముజ్జయినికిఁ బోవుచుండ దారిలో నెదురుపడి మే మడిగిన విక్రమార్కుం డూరలేఁడని చెప్పెను. మే మందులకు వగచుచుండ మమ్మో దార్చి యోపిన సహాయము జేయుదు నని తీసికొనివచ్చెను. దాహమిచ్చిన వృద్ధ భూసురునకు దా నెక్కివచ్చిన గుఱ్ఱమునిచ్చి యందుపై నెక్కించి కళ్ళెము పట్టుకొని నడిపించుచు నీ యూరుదీసికొని వచ్చెను. గుఱ్ఱమును బదివేలకి బేహారి కమ్మిన మాట వాస్తవము నెలలోపున సహస్రపరిమితం బగు కుశీదముతో నా సొమ్మినవోఁ దియగా గుఱ్ఱమిచ్చున ట్లొడంబడిక వ్రాయించి పుచ్చుకొంటిమి ఇదిగో చూడుఁడు. గుఱ్ఱపుపందెముల నా ర్థవిని యుబ్బుచు బేహారి కీయవలసిన సొమ్ముసకై మృత్యుముఖంబని యెల్లరు చెప్పచుండ లక్ష్యము సేయక బోగముదాని యింటికిం బోయి దాని నంటియున్న బ్రహ్మరాక్షసునిం గడతేర్చి యా సొమ్ము దెచ్చి యిచ్చి గుఱ్ఱమిమన్న నీ దుర్మార్గుఁ డీయక తగవు పెట్టెను.

క్షణము దాటిన పందెములలోని మిగిలిపోవును. అప్పుడు బుద్ధిమంతుఁ డిత నాలోచించి వాని కపటము దెలిసికొని యా గుఱ్ఱపుసాలకుఁ బోయి పిల్చినంతఁ గట్టులఁ ద్రెంపుకొని యా హయం బతిరయంబున వచ్చి యతనిచెంత నిలిచినది. దాని నెక్కి రెండు పందెములును గెలిచెను. బేహారి కీయవలసిన రొక్కము తక్క తక్కిన సొమ్మంతయు మా యజమున కర్పించి చీటినిచ్చెను. గవ్వయైన దానందు ముట్టఁ డయ్యె. నిట్టి వదాన్య చక్రవర్తి యెందున్నవాఁడని చెప్పి మరియు —

సీ. కవచకుండలము లొక్కటి మాత్రమే యిచ్చి
కర్ణుండులోక విఖ్యాతిఁగాంచె
మృతికిఁ గాల్పాపిన యతివృద్ధుఁడు దధీచి
యెముక నిచ్చి సుకీర్తి నెపఁక మెసఁగెఁ
గడిగి మూఁడడుగుల పుడమి శ్రీపతికిచ్చి
పేర్మిమై బలి పెద్ద పేరు వడసె
వెలగపండంత క్రొవ్విన మేని మాంస మీ
బూని యాశిబి యశఃపూర్ణుండయ్యె

గీ. కలదె వారల కీ వివేక ప్రశాంత
మీయుదారత యీశౌర్య మీ ప్రభావ
మిట్టి సాహస మీధైర్య మీరక్తి
వసుధఁ దొలిపుణ్యమున పేరు వచ్చెఁగాని.

అని స్తుతియింపుచు నా వృత్తాంత మెఱింగించుటయు నా నృపాలుండు దదీయగాంభీర్యమున కాశ్చర్యమందుచుఁ బరాక్రమము నభినందిచుచుఁ బెద్దగా గౌరవించెను గాని యతండు విక్రమార్కుండని తెలిసికొనలేకపోయెను.

విక్రమార్కుండు వారి స్తుతివచనంబుల కుబ్బక యపనాధియని భాఙజీ

శిక్షింపఁబడిన బేహారిని విడిపించి వాని కీయవలసిన సొమ్మిప్పించి తనకు రాజిచ్చిన సొమ్మంతయు బ్రాహ్మణార్పణము గావించి నృపతి యనుమతి వడసి బ్రాహ్మణులతో గూడ వారాకాంత యింటి కరుదెంచెను.

అతని రాక కెదురు చూచుచున్న యయ్యువతియు. దచ్చరణంబుల వ్రాలి మహాత్మా! నేను నీ పాదసేవకురాలనైతిని. పనులకు నియోగింపుమని పలికినఁ జిరునగవుతో నతం డిట్లనియె.

సుందరీ నీ వీ ధరణీ బృందారకులం జూచితివా? వీరు పౌండరీకమను మహాక్రతువు సేయఁ దలపెట్టిరి. అందు మహావ్రతమను సవనాంతర్భాగమున వేశ్యాసంభోగ మాచితంబగు బ్రాహ్మణకర్మం బగ్నిహోత్రమున కాహుతి సేయవలసిన విధి యున్నది కావునఁ దత్సవనంబు గణికాజన ప్రధానికంబని చెప్పుదురు.

నీవు వీరి వెంటఁ జని యయ్యజ్ఞంబునకుఁ గావలసిన సహాయంబు గావింప వలయు ననియే నా యాదేశము నీకునుఁ బుణ్యము రాఁగలదని చెప్పి యొప్పించి యా యొప్పులకుప్పను వారి యధీనం గావించి యతం డాఁసూరు విడిచి యవ్వలఁ జనెను.

అని యెఱింగించువఱకు వేళ యతిక్రమించినది. యవ్వలి కథ మఱల నిట్లు చెప్పఁ దొడంగెను.

204 వ మజిలీ

మన్మథసంజీవిని కథ

విక్రమార్క మహారాజు బ్రాహ్మణుల నట్లు సంతుష్టిపఱచి సువర్ణస్తంభ దర్శన వ్యగ్రచిత్తుండై యా నగరము విడిచి యుత్తరాభిముఖముగా నరుగుచు నొక నాఁడు సాయంకాలమునకు నొక యగ్రహారము జేరెను. అప్పటికిఁ గొంచెము చీకఁటి పడుచుండెను. నడివీథిలోనున్న రావిచెట్టు మొదటఁ గట్టబడిన రచ్చబల్లపైఁ గూర్చున్న యొక బ్రాహ్మణకుమారుం డెటు పోవుటకుఁ దోచక నిలఁబడి యున్న విక్రమార్కుని జూచి వచ్చి అయ్యా! తమ రెందుఁ బోవుచున్నారు? అని యడిగిన నతఁ డిట్లనియె.

నే నొక బాటసారి నుత్తరదేశమున కరుగుచున్నాను. ముందరి గ్రామ మెంతదూర మున్నది? అని యడిగిన నా విప్రకుమారుండు ముందు దాపులో నే గ్రామము లేదు. నేఁటి కిందుండి పోవుదురుగాక మా యింటికిరండు ఆతిథ్యము పుచ్చుకొని పోవుదురుగాక అని పలుకుచు గుఱ్ఱపు కళ్ళెము బట్టుకొని మెల్లగా దనయింటికిఁ దీసికొనిపోయెను.

గుఱ్ఱమును గట్టఁదగిన తావునఁ గట్టించి లోపలికిఁ దీసికొనిపోయి గౌరవించుచు నారాత్రి తానే వంటఁజేసి యా మహాత్మునికిఁ భోజనము పెట్టెను. భోజనానంతరమున విక్రమార్కుం డతఁడు చేసిన సత్కారమునకు మిక్కిలి సంతోషించుచు

నందులకుఁ బ్రత్యుపకారమేమి జేయుదునని యాలోచించుచు నాహా! మీయింట నాఁడు వారెవ్వరుఁ గనంబడరేమి? వివాహ మాడితివా? తలిదండ్రులు లేమైరి? అని యడిగిన నతం డిట్లనియె.

అయ్యో! నాకథ యెందులకు? తలిదండ్రులు చిన్నతనమందే గతించిరి. ఇంటి యాధారములేక విద్యార్థినై దేశములు తిరిగితిని. శాస్త్రాభ్యాస చేయుచున్నను నాకు శృంగార ప్రబంధములయం దభిరుచి యెక్కువయైనది. కామశాస్త్రములన్నియుం జదివితిని. కావ్యములు, నాటకములు రచియించి యఁగీకరించుచుందును. నేను జదివినవాఁడ నని యూహించి యెవ్వరైనఁ బిల్ల నిత్తుమని వచ్చిన దత్కన్యకఁ బరీక్షించి చక్కని దాని గాకున యంగీకరింపనైతిని.

శ్లో॥ ఏతా నారీ సుందరీవా దరీవా॥

అనునట్లుండిన రంభవంటి భార్య యుండవలయు. లేకున్న నడవులకుఁ బోయి తపము జేసికొనవలసినదే అని నిశ్చయించుకొంటి. నేను జదివికొను నప్పుడియప్పుడు రాజకన్యకలు గ్రహణస్నానములకై నర్మదానది కరుదెంచిరి. వారికి సంకల్పముఁ జెప్పుటకై మా గురువుగారరుగగ వారితోఁగూడ నేను బోయి యా యెలనాగలం జూచితిని. ఆ మచ్చెకంటులు లచ్చరలవలె నొప్పుచుండిరి. వారి శరీరచ్ఛాయ పదార్వన్నె బంగారమే! అహా! ఆ మోహనాంగులం జూచినది మొదలు నాకు మఱియుఁ బిచ్చి యెక్కువయైనది.

అట్టి భార్యఁగలవాఁడట్టి తపంబు గావించెనో యని ధ్యానించుచుందును. మఱియును.

ఉ. తలపయి మాలతీ కుసుమ దామము నెయ్యపుఁ గుంకుమంబుతోఁ
గలపిన కమ్మతావి విరగందపు పూతలెదం దరోమ్ము నం
దలిపులనీలకుంతల పదాలస నీలసరోరుహాక్షియుం
గలుగుట సంద్రభోగమనఁగాఁ దగదే మఱి పేలయున్నదే?

చ. ఇంచుక ముద్దు లే నగవు లింపగునవ్యవిలాస సూక్తుల
భ్యంచితలోల దృష్టియు సవారుణపల్లవమండలంబు ని
ర్మించు సలీలయానములు మేలుగ యౌవనలక్ష్మితోడవ
ర్తించుమృగాక్షి చందములని ప్రమదంబు ఘటింపఁ జాలవే.

అని సుందరీసౌందర్యచాతుర్యాది విశేషములఁ దలఁచుచు బ్రాహ్మణకన్య కలయిక నట్టి శృంగారలీలా వైపరీత్యములేమిం జేసి యపరిగ్రహితదారుండనై బ్రహ్మచారిగ నుండి యనుడు నొకనాఁడు ప్రయాగలో మాఘస్నానంబునకు మహాయోగి యొకం డరుదెంచెనని యక్కడికిఁ బోయి మూఁడునెలలు వానికి శుశ్రూషఁ గావించితినిఁ అట్టి నా సకారణ శుశ్రూషకు మెచ్చికొని యొకనాఁడు నన్నుఁ జేరి నీ వెవఁ

వవు ? నిత్యము వచ్చి యుపచారములు సేయుచుంటివి. నీ వేమి కోరి యిట్లు చేయు చున్నావని యడిగిన నమస్కరింపుచు నే నిట్లంటి.

మహాత్మా ! నాపేరు మిత్రగుప్తుఁ డందురు నేను బ్రాహ్మణ కులుఁడను. నాకుఁ ద్రిలోకసుందరి యను భార్యతోఁ గాపురముఁ జేయవలయునని యభిలాష యున్నది. మా కులములో నందఱికి తెలుండుటయే యరుదు. ఉండినను ధనహీనుఁడ నగు నాకట్టి కన్యకల నెవ్వరిత్తురు ? ఏమి తపంబు జేసినచో నట్టి భాగ్యము గలుగునో యెఱింగింపుఁడు. అట్టిదాని జపించి యుత్తరజన్మమునందైన నాకోరికఁ దీర్చుకొందు నిందులకే మిమ్మాశ్రయించు చుంటినని ప్రార్థించుటయు నాయోగి పకాలున నవ్వి యిట్లనియె

శ్లో॥ గగన నగరకల్ప స్సంగమో వల్లభానాం
జలద పటలతుల్యం యౌవనం వా ధనం వా
స్వజన సుతశరీరాదీని విద్యుచ్చలాని
క్షణికమితి సమస్తం విద్ధి సంసారవృత్తం.

బ్రహ్మచారీ ? నీవుత్తమబ్రహ్మకులంబునం బుట్టియుఁ దపోధ్యయనాది విశేషములం దెలిసికొనక స్త్రీ సంభోగ వాంఛం బొందితివి వేల ? స్త్రీ సంగమము గగన నగరము వంటిది. యౌవనము మేఘపటలమువలెనే చంచలమైనది. పుత్రమిత్రకళత్రాదులు మెరపులవంటివారు సంసారము క్షణికమని యెఱింగి యీవెఱ్ఱి మానుము. చాలు చాలు, నీబుద్ధిని మరలించుకొనుమని నన్నుఁ బెద్దగా మందలించెను.

అప్పుడు నేనతని పాదంబులం బట్టికొని యోగీంద్రా ! నీవు నాకోరికఁ దీర్పక తప్పదు. ఎన్ని జెప్పినను నామనసు తిరుగదు. ఒక్క దినమందైన నట్టి భోగ మనుభవింపవలయును. లేకున్న బలవంతమున నీ పాదమూలమున మేనువిడిచెద నని నిర్బంధించి యడిగిన నతం డాలోచించి యిట్లనియె.

విప్రకుమారా ! మధ్యలోకములో విక్రమార్కుండను వదాన్యచక్రవర్తి యర్థి కల్పవృక్షంబై యొప్పుచున్నాఁడని జాటక ప్రోసియున్నది వింటివా ! అతని నాశ్రయించిన నీ యభీష్టము దీరఁగలదు. అంతటివ్వాడుగ లేనందువా ? మఱియుక యుపాయము సెప్పెద నాలింపుము. ఇక్కడికి కొన్నియోజనముల దూరములో సుమేరుగిరి యనుపర్వతము గలదు. తచ్ఛిఖరంబున దుర్గాలయమున్నది. ఆ దేవళము ప్రాంతమునందున్న కటాహములో స్వయం ప్రభూతంబగు నగ్నిచేఁ దైలం బెప్పుడును సలసల నుడుకుచుండును. ఆ దేవిం బూజించి యందుఁ బడితివేని నీ శరీరమంతయు నదికి ముద్దగా నగును. అప్పుడు మన్మథ సంజీవియను దేవకాంత వచ్చి యమృతము జల్లి బ్రతికించును మిక్కిలి చక్కదనము గల యా దేవకాంత నీకు వశవర్తినియై యభీష్ట కామంబులం దీర్పఁగలదు. అట్టి సుందరి భూలోకమం దెందును లేదు. అందున్న

శిలాశాసనము దవ్వుదాసమంతయు వ్రాయఁబడియున్నది. అట్టి సాహసము జేయ నోపుదువని యిట్టి ఆస్కముననందే నీ యభీష్టము దీరఁగలదు.

అతిక్లేశ భూయిష్ఠంబగు తపం బెక్కడ! నీవెక్కడ! యుత్తరమిమ్మ మెక్కడ పోమ్మని పలుకుచు నయ్యోగి మౌనముద్ర వహించెను. నే నతనిమాట వడువున నిప్పుడే బయలుదేరి కొన్ని దినంబులకు మహేంద్రగిరి చేరితిని. శిఖరమెక్కి దుర్గను దర్శించితిని. గుడి ముందున్న శిలాశాసనలిపిం జదివితిని. తైలకుండముల బరికించితిని. మసగంపము జనించినది. అమ్మయ్యో! ఆ తైలమెంతకాలమునుండి యట్లు గాగుచున్నదియో! తొంగిచూచుటకే వశ్యమైనది కాదు. దానిగాలి సోకినంతఁ బర్వమునుండి పుండు బడినది. అందులో దుముకుట యెట్లు? చక్కని శార్యమాట చెప్పి యటులుంగు నిప్పు డీ దేహపీత యెవ్వడు భరింపగలఁడని తలంచి యా కుండ మును కొంత నమస్కారముజేసి వెనుక మెట్లెక్కి యింటికిం జనుదెంచితిని.

ఇదే యంతయు నాస మానితిని. కలిగినదానితో నతిథ్యభ్యాగతుల బూజించుచుఁ గాలము గడుపఁ దలంచుకొంటి. నా నడుమ విక్రమార్క మహారాజు గారికిఁ జెప్పవలయునని తలంపు గలిగినది కాని యేమిటికో మానివేసితిని. ఇదియే నా వృత్తాంతము. మీ పోలికలఁజూడ గౌరవనీయులని తోచుచున్నది. మీ రాకవలన ధన్యుఁడనైతిని. రెండు దినము లిందు విశ్రమించి పోవుదురుగాక అని సబహుమాన ముగాఁ బలికిన సంతసించుచు నా నృపాలుం డిట్లనియె.

మిత్రగుప్తా! నీ చరితము వినుటచే నాకుఁ గ్రొత్తవింత యొకటి వినం బడినది. సూత్నవిశేషములఁ జూచుటకే నేను దేశాటనము జేయుచుంటిని. నన్నా మహేంద్రగిరికిఁ దీసికొనిపొమ్ము. అవింత నేనుగూడఁ జూచి యానందించెదనని పలికిన నతం డయ్యా! ఇందులకు నన్నింత బ్రతిమాలవలసిన పనిలేదు. పోదము రండు. నా కింటికడ జరుగూట మేమియును లేదుగదా, అని చెప్పెను.

విక్రమార్కుండు నాఁటి వేకువజామున లేచి యా బ్రాహ్మణ కుమారుని తన గుర్రముపై నెక్కించుకొని యతం డెఱింగించిన మార్గంబునఁ బది దినముల కా మహేంద్రగిరిఁ జేరెను.

అతం డా విప్రునితోఁ గూడ నా గిరి శిఖరమెక్కి యందలి శిలాశాసనము జదివి లక్ష్మీనారాయణ సరస్సులో స్నానముజేసి దుర్గను సేవించి తప్తతైలకటాహము కడ కరుదెంచి యిదే యిదే చూడుమని బ్రాహ్మణుడు పలుకుచుండ ముమ్మారు వలఁ గొని కుండుగట్టెక్కి జయపరమేశ్వరా యని పలుకుచు విక్రమార్కుండు గళాలున [illegible] సలసల మరుగుచున్న యా చమురులో దుమికెను.

అప్పు డందున్న వారెల్ల హాహాకారములు గావింపుచుండ మిత్రగుప్తుండు [illegible] గోలున నేడ్చుచు నెట్టికేల కా గంగాళములోఁ దొంగిచూచెను. [illegible] శరీర మంతయుఁ బిండమై యుడుకుచుండెను.

క. ఓ గుణనిధామా! నే
నీగుణము గ్రహింప లేక నిన్నిక్కడికిన్
లాగికొని వచ్చి చంపితి
నీగురు పాతకిము నెటుల నీగుదు నయయో!

అయ్యో! పుణ్యాత్మా! నీవా వింతఁ జూపుమని యడిగిన రానన నీతో వచ్చి యిందు బలవంతముగఁ జంపితిని. ఇంత సాహసము గలవాఁడని యెఱుఁగక పోయితినే. ఇంచుకయు నా పేరికి వెఱువక గుహాలున దుమికితివిగదాఁ తండ్రీ! నీ చల్లనిమాట లెట్లు మరచువాఁడ. అక్కటా! ఈ దుష్టుని సహవాస మేమిటికిఁ జేసితివి బాబూ! అట్టి బడిన మన్మథసంజీవిని ప్రత్యక్షమగునని వ్రాయబడియున్నది గదా ఆ దేవత రాలేదేమి? ఇది వట్టిపని పలుకుచున్న సమయంబున,

సీ. పూర్ణేందు బింబమోలు నెమ్మోముతో
తొలఁకులేనగవు వెన్నెలలతోడ
నిందీవరములఁ గర్వించు కన్నులతోడఁ
దళుకారు చెక్కుటద్దములతోడ
కంధరంబు హసించి కంబుకాకారముతో
దరము సుందరము కంధరముతోడఁ
గలుకు గబ్బి మిటారి గుబ్బ పాలిండ్లతోఁ
గలదు లేదనుఁ గౌను కౌనుతోడ

గీ. సరిపదార్వన్నె పసిఁడిపైచాయతోడ
నమృత కలశంబు నొకచేతఁ గమలదామ
మొక్కచేఁబూని వచ్చి యీచక్కి నిలచె
తీవిమన్మథసంజీవినీ వధూటి.

గీ. ఈ శిలాశాసనము వ్రాసి యెంతకాల
మయ్యెనో కద! మున్ను నొక్కఁ డెవ్వఁ డిట్టి
సాహసం బాచరించెనె? సోదరుండ!
యిప్పటికిఁ బూర్ణమయ్యె మదీప్సితము.

అని పలుకుచు మఱియు దుఃఖించుచున్న మన్మథసంజీవినీ దేవత యా కుంతలునకు నట్లు ప్రత్యక్షమై ... దగఁ జేసినయన్న కలశంబునందలి యమృతం బాగ్రహించి ... మీఁదఁ జల్లుటయు దివ్య మంగళ విగ్రహముతో ... తేజము కలిగి ... అప్పుడు మన్మథ సంజీవినియు చేతులు జోడించి,

క. నీవొనరించిన సాహస
మేనాయం జేయరైరి యిదివఱ కిపుడో
దేవా ! నేను భవత్పద
సేవకురాలైతి నిను భజింతుఁ బ్రియమునన్.

నీ కేది యభీష్టమో యట్లు కావింతు నీవే నా భర్తవని పలుకుచు నక్కమల దామం బతని మెడలోఁ వేయఁబోయిన వారించుచు,

గీ. నిలు నిలు నా యిష్టము గతి
సలుపుదువుగదా పదూటి సంతస మిదిగో
నిలుచున్న వాఁడె నీపతి
చెలువుగ నాతని భజించి చెందుము సుఖముల్.

అతని నిమిత్తమే నేనీసాహసకృత్యము గావించితి నతని భజించుటయే నా యభీష్టమని పలికిన విని యా మెసజ మారుమాట పలుకలేక తన్నియమమునకు బద్ధురాలై యీ దామం బందుఁ జెల్లబోయి చూచుచున్న మిత్రగుప్తుని మెడలో వైచి వరించినది.

విక్రమార్కుండు ఆ దంపతుల నత్యంత సంపదలతోఁ దులదూగునట్లు వేల్పులం బ్రార్థించి తదామంత్రణంబు వడసి కొంతదిగి గుఱ్ఱమెక్కి యుత్తరాభిముఖుండై యరిగెను.

అని యెఱింగించి మణిసిద్ధుండవ్వల కథ పై మజిలీ యందు జెప్పం దొడంగెను.

205 వ మజిలీ.

బలిచక్రవర్తి కథ

విక్రమార్కుండట్లు మిత్రగుప్తుందను బ్రహ్మచారి యభిలాషదీర్చి యటఁ గదలి యుత్తరాభిముఖుండై పోవుచుఁ గొన్ని పయనంబులు గడచినంత నొకనాఁడొక యరణ్యములోఁ నేనుఁగకన్నను బెద్దదియగు వరాహ మొకటి యెదురఁబడి జడియక ఘుర్ఘురా రావముతో నతని గుఱ్ఱముమీఁది కుఱుకుటకుఁ బ్రయత్నించినది. అప్పు డతండు తన వాలువమును విచిత్రగమనంబుల నడిపించుచు జంద్రహాసము గేలసమర్చి గుఱ్ఱమును దానిపైకిఁ దోలెను.

శత్రురాఘాతములు పీచగలుగఁజేయ నా యదవివంది కొండల మంచు వెన్నిచ్చి పఱవఁ దొడంగినది. తత్తురంగము దానిం దరుముకొనిపోయెను. వాయువేగమున నది పారిపోవుచు నృపతి కత్తివేటునకందు సమయంబున నందున్న యొక గిలంబునం దూరి పారిపోయినది.

అప్పు డతం డా గుఱ్ఱముతో నందుఁ దోపుటకు వీలులేక గుఱ్ఱమును దిగి

యందుండుమని సంజ్ఞచేయుచుఁ జంద్రహాసుండుఁ జేతంబూని నిర్భయముగా నంధకార బంధురంబగు నబ్బిలంబునం బ్రవేశించి పోఁదొడంగెను. ఆ మార్గము పోయినకొలఁది చిన్నది కాఁజొచ్చినది. కొండంతపంది యం దెట్లిమిడినదో యని యచ్చెరువందుచు నయ్యుపహాయ కూరుండు మఱల దానికిఁ జాలినమార్గంబు నాకేల లేకపోవునని తలంచుచుఁ బోవంబోవ మఱియు నా వరాహము హ్రస్వము కాఁజొచ్చినది. శరీరనిరపేక్షుండగు నా దక్షుండు తదంతము చూడక మరలువాఁడా? కొంతదూరము వంగియుఁ గొంతదూరము పాకియుంగూడఁ బోయెను. అంతలో నతని మేనికి గమనాయాసము వాయఁ జల్లనిగాలి విసరినది. బిలావసానము సమీపముననే యున్నదని తలంచుచు మఱి పదిబారలు సాగినంతట నించుక వెలుఁగు గనంబడినది. క్రమంబున నా బిలంబు పెద్దగుట నడచుటకు వీలుపడినది అట్లు పోవం బోవ నా కందర యొక సుందరోద్యాన వనంబునకుఁ దీసికొనిపోయి విడిచినది.

అయ్యుపవన విశేషములం బరికించి యా నరపతి యువి యదృష్టపూర్వములగుట నపరిమితాశ్చర్యములో నందు విహరింపుచు నా ప్రోలి ద్వార నించుకయుం గానక నలుమూలలు దిరుగుచుండ నల్లంత దవ్వులోఁ గనకరత్న గోపుర ప్రాకార సౌధాదులచేఁ బ్రకాశించుచున్న యొక పట్టణ మతనికి నేత్రపర్వము గావించినది

అప్పు డతం డోహో! ఇది నాకు స్వప్నమా యేమి? వెనుక మలయవతీ నగరమువలె నిదియుం గనంబడినదియా! కాదు కాదు. ఇది సత్యమే. వరాహమును దరుముకొనివచ్చి గుహామార్గంబున నిందుఁ జేరితిని. ఇది యే రాజు రాజధానియో కావచ్చును. ఈ నగరాభ్యంతరంబున కరిగి విశేషంబులం జూచి వెండియు నిందు వచ్చెద నీ కదళీవనంబు మొదటగదా? ఆ గుహ యున్నది. అని గురుతులు జూచుకొని వెల్లగా నా యుద్యానవనమార్గ మతిక్రమించి పట్టణాభిముఖముగా నడుగుచు నుభయపార్శ్వములం బరికింపుచుండెను.

ఉ. ఏనరనాథుఁ డీనగరమేలునొ? మేలు! తదీయ వైభవ
శ్రీ నుతియింప నొప్పు భళిరే! యలకాదిసురాలయంబులున్
మానితరత్న హర్మ్యలసమాన విభావిభవాధిరామతన్
దీని సమానమౌనని మదింతలపోయ పయారె! సత్ప్రభల్

అని తత్పురీరామణీయకంబభివర్ణించుచుఁ బోయి పోయి తదభ్యంతరంబు సొచ్చి స్ఫటికమణిగణఘటిత మనోహరములగు వీధులంబడి యరుగుచు తనం దాత్మగతంబున,

సీ. ఏవీధిఁ గనుగొన్న శ్రీవల్లభుని గుణా
లాప సంవాద కోలాహలంబె
ఏసౌధమరసిన సిందారవుచిహ్నా
ఘుండనాలంకారశోభితంబె

ఏవేదికను జూడ గోవింద సత్కథా
బారాయణాసక్త భక్తజనమె
ఏదెస బొడగన్న ద్వాదశోర్ధ్వ్యపుం
డ్రవిరాజితాంక వైష్ణవజనంబె.

గీ. ఏనినాసముగాంచిన శ్రీనివాస
నామ సంతతసంకీర్తన స్వనంబె
శేషః పఠికింప నీమహాపట్టణంబు
హరికి నిరవైన వైకుంఠపుర వరంబొ.

అని తలంచుచు విక్రమార్కు డన్నగర వీధుల నడచుచుండ నొక్కండైన నీ వెవ్వడ వెందుఁ బోయెదవని పల్కరించిన వాఁడు లేడు. ఊరక వీధులం దిరిగి తిరిగి యతం డొక దేవాలయము ప్రక్క తటాకము ప్రోల కల్యాణమండపములోఁ గూర్చుండి శ్రీవైష్ణవులు గొందఱు పురాణము జదువుచుండ విక్రమార్కుండు మెల్లఁగా నా మండపము మీఁద నోరఁగా గూర్చుండి యా పురాణవిశేషము లాకర్ణింపుచుండెను. అప్పుడు కేశవాచార్యులు పురాణము చెప్పుచున్నాఁడు.

కేశవాచార్యులు —

శ్లో. అనిత్యాని శరీరాణి విభవో నైవశాశ్వతః
నిత్యం సన్నిహితోమృత్యుః కర్తవ్యోధర్మసంగ్రహః.

దేహము క్షణభంగురము. విభవములు మెఱపున్నను దొందరగాఁ బోపునవి. ప్రతిక్షణము మృత్యువు దేహమునకు సన్నిధానమందే యున్నది. ఇట్టి స్థితిలో మనుష్యుండు చేయఁగగిన ప్రయత్నమేమి ? ధర్మము సంపాదించుటకు సర్వదా యత్నించుచుండవలయు.

శ్రోతలలో నొకఁడగు మాధవాచార్యులు ఆహా హా! ఏమి శ్లోకమండి! ఇది యెట్టిసారమైనమాట! బాగు. బాగు! స్వామీ! ధర్మ మనఁగా నెట్టిదో సెల విత్తురా.

కేశవ — చెప్పుచున్నాను వినుండు.

శ్లో. యోదుఃఖితాని భూతాని దృష్ట్వాభవతి దుఃఖితః
సుఖితాని సుఖీచాపి సధర్మాత్మేతి శ్రూయతె
నాతో భూయస్తరో ధర్మః కశ్చిదన్యోస్తిదేహినః

ఎవ్వడుభూతములు దుఃఖింప దుఃఖించునో సుఖింప సుఖించునో వాఁడే ధర్మాత్ముఁడని చెప్పఁబడును. భూతదయకన్న నుత్తమధర్మము లేదు. ధర్మమనంగా దానికే రూఢియైనది. తెలిసినదియా ?

మాధవా — మేలు. మేలు. బాగు బాగు. నాలుగు వేదముల యొక్కసారము చెప్పితిరిగదా, కేశవాచార్యా! తరువాత.

కేశ—శ్లో. అధ్రువేణ శరీరేణ ప్రతిక్షణ వినాశినా
ధ్రువంయోనార్జయేద్ధర్మం సశోచ్యో మూఢచేతసః

ఎవ్వనికిని ముందటి క్షణ మెట్లుండునో తెలియదుగదా? అట్టి యశాశ్వత మైన దేహముచేత శాశ్వతమై యొప్పుచుండు ధర్మ మెవ్వఁడార్జింపఁడో యంతకన్న మూఢుండు పసువు పొలసుం డింకొకఁడున్నాఁడా?

మాధవా—స్వామీ! మీరు చెప్పినవి యమృతఘుటికలు గదా తరువాత.

కేశ—శ్లో. హోమధే: ధనాదీనాం దాతారః సులభాభువి
దుర్లభః పురుషోలోకే సర్వజీవదయాపరః

ధనకనక వస్తువాహనాదులు దానమిచ్చు దాతలు పెక్కండ్రుగలరు. కాని సర్వజీవములసమముగా జూచి యానందించువాఁడుండుట యరుదు. అట్టివాఁడు భూలోకములో విక్రమార్కుండను మహారాజున్నాఁడని చెప్పుదురు. కామక్రోధాదుల హృదయంబున నిగ్రహములై యుంట నట్టి గుణంబు లెట్లు కలుగును.

మాధవాచార్యులు :— నిత్యము బరోపకారమునకై ప్రయత్నము చేయు చుండవలయును. దేహమును నిర్లక్ష్యముగాఁ జూచి సాహస కార్యములు సేయుచుండ వలయును. చావునకు వెఱవఁకూడదు. ఆచార్యులుగారూ! మీరు నమ్ముదురో లేదో కాని నేనిప్పుడట్టి ప్రయత్నమే చేయుచుంటిని అని చెప్పుచుండఁగనే యాప్రాంతము నుండి యొకవృద్ధ బ్రాహ్మణుఁ డరుదెంచి మహాత్ములారా! పుణ్యాత్ములారా! రక్షింపుడు. రక్షింపుడు. మొసళ్ళున్నవని యెఱుంగక మేమీ పుణ్యసరస్సులో స్నానము చేసితిమి. నా భార్య నొక మొసలి లాగికొని పోవుచున్నది. మీలోఁ బుణ్యపురుషుఁ డెవ్వఁడైన వచ్చి రక్షింపరే యని యాక్రోశించెను.

అప్పుడావైష్ణవు లెల్ల లేచి అయ్యో! ఈ స్వామికిఁ దెలియక యాసరస్సు నకే పోయెను! అందుఁ గ్రుంకినవాఁడు బ్రదుకుట కష్టమే. మొసళ్ళు చాలఁ గలవు, ఇతరులు పోవుటకష్టమే అని పలుకుచుఁ దటాకము చుట్టును నిలువబడి చూచుచుండిరి.

అప్పుడు పురాణము చెప్పుచున్న కేశవాచార్యులు మాధవా చార్యులుగారితో స్వామీ! సమయము వచ్చినది. మనము చదివిన విషయములు యధార్థము దెలియుటకే యీ బ్రాహ్మణుఁ డిట్లు వచ్చెనేమో యొట్లయిన నేమి? మీరు సాధనము చేయుచున్నారు గదా దుముకుఁడు కొలనులో దుముకుఁడని ప్రోత్సహించుటయు నతండిట్లనియె.

స్వామీ! శరీర మాద్యం ఖలు ధర్మసాధన మని చెప్పియున్నారుగదా? ఈ కోనేరులోఁ దిగినవాఁడు తిరుగా బ్రతుకుననుమాట కల్ల. ఆమెను బట్టికొని తీసికొన రాలేకపోవుటయేగాక వృధాగాఁ జావవలసి వచ్చును ఇట్టి దాయణ క్రియ ధర్మశాస్త్ర సమ్మతమని నేనంగీకరింపను. ఆమె కాయువు మూఁడియే యందు మునిఁగినది (బుద్ధిః కర్మానుసారిణీ) అను మాటయేల తప్పును. దైవలిఖితముల మనము మార్పగలమా? ఆమె ప్రారబ్ధ మట్లున్నది. మనమేమి చేయఁగలము, ఆమెకు జలగండము విధి

విధించియున్నాఁడు. మనము చూచుచుండ వలసినదే కాని చెఱుపు చేరఁగూడదని పెద్దగా నుపన్యసించెను.

ఆ వృద్ధబ్రాహ్మణుడు మొఱపెట్టుచుండ నాలించి యందుఁ బురాణము వినుచున్న విక్రమార్కుండు వెఱవకుఁడు నేఁడే మీ భార్యను విడిపించెదనని పలుకుచు గుభాలున నాతటాకములో నుఱికి కరవాలమున నా మకరముం బరిమార్చి యావృద్ధ కాంతం బట్టికొని యొడ్డెక్కెను. అందఱు తెల్లబోయి చూచుచు నీ మహాపురుషుఁ డెవ్వఁడు? ఈ సాహసాంకుఁ డెవ్వఁడు? ఎందలివాఁడు? అని యాశ్చర్యముతోఁ జూచుచుండ నా వృద్ధబ్రాహ్మణుఁడు మహాత్మా! నా భార్యను బ్రతికించితివి నా యిల్లు నిలిపితివి నీకు నేను బ్రతిక్రియ యేమియు జేయఁజాలను. గంగాతటంబున నఱువది సంవత్సరములు గాయత్రీపునశ్చరణఁ గావించితి. తత్ఫలంబు నీకు ధారవోయుచున్నా నని పలికి యట్లు గావించెను. అంతలో నాతటాకములోనుండి వికృతాకారుఁడగు నొక పురుషుఁడరుదెంచి మహాత్మా! నేనొక గంధర్వుఁడ నైశ్వర్యమదమత్తుండనై తపోధనుం బరాభవించి మకరముగా శపింపఁబడితిని. నీచేఁ జంపఁబడి తజ్జన్మంబుఁ బాసితిని. నీవిప్పుడీ విప్రునివలన వడసిన గాయత్రీపునశ్చర్యాఫలంబు నాకు ధారవోసితివేని పూర్వరూపము గైగొందునని ప్రార్థించుటయు విక్రమార్కుండు మహాప్రసాదమని యప్పుడే యప్పుణ్యమతని కిచ్చివేసెను.

వాఁడు దివ్యరూపము ధరించి విక్రమార్కుని యశము గీర్తించుచు స్వర్గము నకు నిరమించెను. ఆ విచిత్రమంతయు నందలి వైష్ణవులు చూచి యబ్బురపాటుతో నతని చేరం జని మహానుభావా! నీవెవ్వండ వెందలివాఁడవు? ఇక్కడి కెప్పు డరుదెంచి తివిఁ నీ వృత్తాంత మెఱుంగఁ జెప్పుమని యడిగిన నతం డిట్లనియె.

నేనొక బాటసారిని. మార్గము దప్పి మీ నగరమున కరుదెంచితి నిది యే పట్టణము. దీనిం బాలించురా జెవ్వఁడు? ఇందలి పుణ్యపురుషులంజూడ వైకుంఠమువలె నొప్పుచున్నది. దీని వృత్తాంత మెఱింగింపుడని యడిగిన వారిట్లనిరి.

అయ్యా! ఇది మహాబలిపురంబు. దీన్ని బలిచక్రవర్తి పాలించుచున్నాఁడు. ఇది పాతాళలోకములో నొకభాగము. పరమభాగవత శిఖామణియగు బలిచక్రవర్తి నానా దేశములనుండి నూరువేల వైష్ణవ గృహస్థుల రప్పించి యిందుఁ గాపుర ముంచెను. ఇందు వైష్ణవ గృహములు లక్షయున్నవి. ఇంటింటివారందఱు బలికా ప్రితులు గురువులును నిత్యము వీరు తీర్థప్రసాదములఁ దీసికొనిపోయి బలికిచ్చు చుందురు. వీరి సంరక్షణయంతయు బలిచక్రవర్తియే యని యెఱింగించిన వెఱగందుచు విక్రమార్కుం డిట్లనియె.

ఆహా! ఏమినాపుణ్యము నేను వరాహయుగంబునఁ బాతాళ లోకమునకే వచ్చితిని? కృతార్థుండనైతిని. పరమభాగవత శిఖామణులు మీ దర్శనముజేసి కృతార్థుండ నైతిని. ఇంకను శ్రీమన్నారాయణుండు బలిచక్రవర్తి వాకిలిఁ గాచికొనియుండునని

చెప్పుదురు. ఆ మాట వాస్తవమేనా? అమ్మహాత్ముని గృహ మెందున్నది? యెఱింగింపు వని యడిగిన వారిట్లనిరి.

అయ్యా! ఈ నగరమునకుఁ తుది మొదలు లేదు ఇది వైష్ణవుల వీథి యండ్రు. మఱియొకటి రాక్షసులవీథి. మఱియొకటి యురగుల వీథి. అంతయు పాతాళ లోకమే యని చెప్పుదురు. బలిచక్రవర్తి గృహ మీ నగరమధ్యమున నున్నది. ఎటనుండి పోయినను నేఁడు వాకిళులు దాటిపోయినంగాని యమ్మహాత్ముని దర్శనముగాదు. ప్రతి ద్వారమునందు శంఖచక్రగదాది సాధనహస్తులు శ్రీవత్సలాంఛనులు ద్వాదశోర్ధ్వపుండ్ర ధారులైన వారు గాచియుందురు. అందు శ్రీవిష్ణుం డెవ్వఁడో తెలియదు బలిచక్రవర్తిఁగల వైభవము మహేంద్రునకు లేదని యచ్చటి విశేషములన్నియు నెఱింగించిరి.

విక్రమార్కుం డక్కడికథ లన్నియు విని యబ్బుర మందున్న వైష్ణవుల వలన బలిచక్రవర్తియున్న నెలవునకు మార్గము తెలిసికొని యొకవీథింబడిపోవుచు దారిలో ననేక విశేషములఁ జూచుచు నరిగి యరిగి క్రమంబున రక్కసు లుండువీథి సొచ్చి శ్రీవైష్ణవులకు నందలి రాక్షసుల నించుకయు భేదము గానక బలిచక్రవర్తి విష్ణుభక్తిగుణించి ప్రశంసింపుచు నురగులవీథికిం బోయెను. అందొక గృహపతి యరుగుపై నించుక సేపు విశ్రమించెను. లోపలి సంవాదమిట్లు వినంబడినది.

ఉరగుఁడు—సకియలారా! స్వర్గమున కరిగి మీరింత యాలసించి వచ్చితిరేమి? జానకీపరిణయనాటకము జరిగినదియా? అందు మీరు వేషములు వైచితిరా? మీ రేభూమికలైరి.

నాగకన్యకలు—ప్రాణేశ్వరా! మేము మీ సెలవు బూని నాకమున కరిగితిమి. జానకీపరిణయము జరిగినది అందు రంభ జానకివేషము వైచినది. మేమిద్దరము సఖులవేషము వైచితిమి. ఆ భాగములన్నియు వర్ణించితిమి. అది కడుచమత్కారమైన నాటకము.

ఉర—అందలి చమత్కార మేదియో కొంచెము వినిపింపుఁడు.

నాగ—సీతారామలక్ష్మణు లడవిలోఁ బర్ణశాలలో వసించునప్పుడు ఖరాసురుఁడు రామునిఁ బరిభవించి రమ్మని విరాధు ననుపుటయుఁ దత్ప్రేరణంబున విరాధుఁడు శుకరూపము ధరించి రామలక్ష్మణులం గాంచి తత్తేజోపరిభూతచేతస్కుండై విజయాశ వదలి శ్రీరామ రూపము ధరించి సీత నెత్తుకొని పోవఁ దలంచుచు నా ప్రాంతమందు వసించి సమయ మరయుచుండ శూర్పణఖ యరుదెంచి యతనిం గాంచి నీ విం దేమిటికి వచ్చితివని యడిగినది. ఖర ప్రేషితుండనై శ్రీరాముం జంపుటకై వచ్చితినని చెప్పెను. తానుగూడ రావణప్రేరితురాలనై శ్రీరాముని పరిభవించుటకే వచ్చితినని చెప్పినది. ఇరువురు మాటాడికొని వేరొక దెసకుఁబోయి కాచికొని యుండిరి.

సీత రాముని విడిచి [illegible]వలకు వచ్చెనేని రామవేషము వేసికొని యామె నెత్తుకొని పోవదలంచుకొని విరాధుఁ డొకమూలఁ బర్ణశాలఁ గాచికొనియుండెను.

శూర్పణఖ సీతవేషము వహించి శ్రీరాము నెత్తుకొనిపోయి విక్రీడింప వేలయునని తలంచి యొకమూల సట్టివేషముతోఁ గాచికొని యుండెను.

అప్పుడా ప్రాంతమందు దిరుగుచున్న విరాధుఁడు సీతావేషముతోఁ దూరదూరముగాఁ దిరుగుచున్న శూర్పణఖం జూచి సీత యనుకొని దాపువకు జేరి సీతా ! రారమ్మ. ఈ వనములోఁ గ్రొత్తవిశేషము లున్నవి. చూతము గాక అని పలుకుచుండ నదియు సంతసించుచు దూరదూరముగా వాని వెంటఁ బోయినది. కొంతదూరము బోయిన తరువాత సందుఁ జూచి వాఁడా సుందరిని గౌఁగిటఁ జిక్కఁబట్టి యెత్తుకొని పారిపోవుచుండ శూర్పణఖ పర్వతమువలె బరువగుటయు వాఁడు మోయలేక నిదానించి చూచి అయ్యో! శూర్పణఖవలె నున్నదే అని పలుకుచు గుభాలున నేలబడ వైచెను. ఇరువురు నిజరూపము వహించిరి. అయ్యో! నీవా! అనియు నీవా! అనియు తెల తెల్లఁబోయి చూచుచుండిరి.

వారి కపట ప్రహసనములు గూర్చి సభ్యులు కడుపు లుబ్బులాగున నవ్విరి. ఈలాటి వింత లనేకము లానాటకమునం గలవు. అంతయు రాక్షస మాయాచర్యలతో నిండింపఁబడి యున్నది.

అని యెఱింగింప విని యురగుఁడు ఆ నాటకమున కెవ్వ రెవ్వరు వచ్చిరని యడిగిన భార్య లిట్లనిరి.

ప్రాణేశ్వరా! అష్టదిక్పతులు, ముప్పది మూఁడుకోటుల వేల్పులు గరుడ గంధర్వ కిన్నర యక్ష రాక్షసాది దేవతావిశేషులెల్ల వచ్చి సభ నలంకరించిరి. మఱియు నలకాపురమునుండి కుబేరుని మరదలు మదన మంజరి యనునది పెక్కండ్రు యక్ష కాంతల వెంటబెట్టుకొని వచ్చి యీ నాటకమునఁ బెక్కుభూమికలకు సహాయము గావించినది.

మఱియు నాపె యీ నాటక మాడిన మరునాఁడే త్రిపురసుందరీ విక్రమార్కమను నాటకము దా రచించినది యందు బ్రదర్శింపఁ జేసినది. అందు మేము గొన్ని భూమికల వహింపవలసి వచ్చినది. ఆహా! ఆ నాటకమున విక్రమార్క మహారాజు సాహసపితరణాది సుగుణ గణంబులు విచిత్రముగా వర్ణింపబడినవి. అమ్మహారాజుం జూడ వేల్పులందఱు వేడుకపడుచున్నారు. త్రిపురసుందరి అమరకన్యకా కూఁతురట ఆ నృపతి రెండవ భార్యగాఁ జేయునట. గంధర్వాదిదేవతలు తమ తమ కన్యకల నతనికి వివాహము జేయఁ బ్రయత్నించుచున్నారు. అతని కీర్తి ప్రతాప సౌందర్య చాతుర్యాదులు విని దేవకన్యకలు మన్మథార్తిం బొందుచున్నారు. రెండవ నాటకమున మేము వేషములువైచుటచే నన్న దివసంబునను రాలేకపోయితిమని యచ్చేర్పడి [illegible] చెప్పిరి. అయ్యుదంతము విని యురగుఁడు చెవు విక్రమార్క [illegible] చరితశ్రవణమునందు కౌతుకముచెందినవాఁడై.

[illegible] సేయుచుండ నలింపతి, వాసుకి మునిమునుమలు

మణిమస్తకి యను జవరా లతనిసుగుణ గణంబులు విని వివాహమాడ యత్నించు చున్నదని విన్నాను. మనుష్యుండైననేమి? సకల గుణగరిష్ఠుండు, దేవతలకుం గూడఁ బూజ్యుండగునని పలికెను. వారా రాత్రి పెద్దతడవు విక్రమార్కుని యశోవిసరంబుల నభినుతించిరి.

ఆ మాట లన్నియు విని విక్రమార్కుండు సిగ్గుపడుచు మదనమంజరి కృతజ్ఞతను మెచ్చుకొనుచు నంట గదలి యా వీథింబడి పోవుచు నది రాత్రియో పగలో తెలియక విభ్రాంతుండై అహా! ఈ నగరము వీథులకుం దుది మొదలు గనం బడుచున్నవి. బలిచక్రవర్తి యున్న నెల యెంతదూరమున్నదో తెలియదు. ఇది యురగనగరమని తోచుచున్నది. వీరుగూడ వెల్పులవలె సౌమ్యదర్శనులై యున్నారు. నా భాష తెలియకనేమో వీరు నా మాట కుత్తరమీయరు. కానిమ్ము. ఎప్పటికైన నవసానము చూడకపోవుదునా? అని తలంచుచు మఱికొంత దూరము నడిచినంత నొకింత నోరంగా నొక యుద్యానవనము గనంబడినది. అందుఁ గొందఱు నాగ కన్యకలు విహరింపుచుండిరి.

వారి సౌందర్యాతిశయముఁ జూచి యాశ్చర్య మందుచు విక్రమార్కుం డల్లన వవ్వనో ప్రాంతమున కరిగి యందొక లతాకుడుంగమున మాటున నిలువంబడి వారి క్రీడాలాపము లాలించెను.

రత్నపదిక — సఖీ! మణిమస్తకా! నాటకము నందలి విక్రమార్కు వేషము జూచియే యిట్టి మోహమందితి వనుకొనఁగానెనది. మనవలన్న మనుష్యులు తక్కువ వారు. వారి వరింపఁగూడదు. నీ బుద్ధి మరలించుకొనుము.

మణిమస్తక — నెచ్చెలీ! విక్రమార్కుని వేషాభినయము జూచి వరించితి ననుకొంటివా యేమి? చాలు చాలు. అతని చరిత్ర మంతయు జదివితిని. ఆహా! ఆ పురుషసింహుఁ డెటువంటివాఁడనుకొంటివి. వినుము—

శ్లో. మహాకులీ నత్వ ముదారతాచ
తథామహాగ్య్య వినగ్రతాచ
తేజస్వితా ధార్మికతా జ్వలత్వ
మమీగుణాస్త్యగతి నాయకత్వే.

మహాకులీనత్వ దారత్వ మహాభాగ్యత్వ వినగ్రత్వధార్మికత్వ జ్వలత్వాది మహాగుణంబు లతనియందె నిరూఢములై యున్నవి. అట్టిలోకోత్తరుని మీఁద నా మనసు వాలినది మరలదు.

రత్నపదిక — తరుణీ! మొన్న మనము జూచిన నాటకములో మలయ వతి పెద్దభార్య యనియుఁ ద్రిపురసుందరి రెండవభార్య యనియు నెల్లమైననిగదా? యిరువురు భార్యలు గలవాని బొత్తు నీవెం నభిలషింపుచుంటివి.

మణి— ఎంచ బుంటివేఁ నేమి? ఆ భువనసుందరునికి భార్య యనిపించు

కొనినఁ జాలదా? వాని వైదగ్ధ్యము నీవే మెఱుంగుదువు? అతండు దక్షిణ నాయకుండు.

రత్న — దక్షిణ నాయకుఁడో పశ్చిమనాయకుఁడో నే నెఱుఁగను. నీవు వానికి మనసుగొంటివి. అతం డొక మనుష్యుఁడు మహాకులీనుండగు గాక వేల్పులు మానవుల వరింపఁబడరు.

మణి — మొన్నటి నాటకములో నెందఱు దేవకన్యక లతని వరించి విరహాతురలై పరితపించుచుండిరో చూచితివా? కులము తక్కువవాని వారేల వరించిరి.

రత్న — సరి సరి. అది నాటకము. అందలి విషయము కల్పితములు, సత్యములు కావు.

మణి — నీవు పట్టి మూర్ఖురాలవు. నీ కేమియుం దెలియదు. మదన మంజరి నిజమైన విషయములనే నాటకమాడి ప్రదర్శించినది. ఆమె కామహానుభావునం దట్టి భక్తి విశ్వాసము లున్నవి. హరిహరాదులచే జేయ శక్యముకాని యుపకార మతం డామెకుఁ గావించెనఁట.

రత్న — నన్నిప్పుడేమి చేయుమందువు?

మణి — మా తలిదండ్రులకు నా యభిప్రాయము జెప్పి యా భూలోక రత్నమునకుఁ బెండ్లిఁజేయుమని వారికిఁ దెలుపుము.

రత్న — వారంగీకరింపరని నా తలంపు.

మణి — నేను త్రికరణములచేత విక్రమార్క మహారాజును బతిగా వరించి తిని. అతఁడే నా భర్త. తదన్యు నేనంగీకరింపను. వారొప్పుకొననిచో నాకు మరణమే శరణము.

అని వారు సంభాషించుకొనుచు విహారములు చాలించి తమ నెలవునకుం బోయిరి. ఆ మాటలన్నియు మాటునుండి విని విక్రమార్కుండోహో! మదన మంజరి నేను జేసిన యుపకారము కొంచెమైనను గొప్పజేసికొని నా పేరు దేవలోకము లన్నియు వ్యాపకము జేయుచున్నది. ఆమె కృతజ్ఞత స్తోత్రపాత్రమైనది. ఆమె యాడించిన నాటకముజూచి మహేంద్రుడును నన్నుఁ జూడవలయునని తలంపు గలిగి యున్నదని వారిమాటలచేఁ దెలియబడుచున్నది. ఈ వార్తవిని నాకు సిగ్గగుచున్నది. నే నెక్కడ మహేంద్రుఁ డెక్కడ? వారి పాదరజంబునకైన నన్ను! మఱియు నీ వాసుకి మనుమరాలు మదనమంజరి స్తోత్రపాఠములు విని నన్ను వరించుటకు నిశ్చ యించుకొన్నది. ఇదియ సాదృశ్యబాంధవ్యంబు రత్నవతిక జెప్పినట్లు వేల్పులు మనుష్యులకన్న నుత్తములు. వారితో క్షణభంగురులగు మనుజులకు సంబంధ బాంధ వ్యములు కర్తవ్యములు కావు. కానిమ్ము భవితవ్యత యెట్లుండునో యట్లు జరుగక

మానవుఁడుగదా ? తటస్థుండువోలెఁ జూచుచుండెదనని యాలోచించుచు నటఁ గదలి వెండియు రాజమార్గంబునంబడి నడువసాగెను.

నాటకము జూచుటకై నాటకమున కరిగి వచ్చి నాగు లెల్లరు తమతమ గృహములలో నాత్మీయ సాహస వితరణాది గుణగణంబు లగ్గింపుచుండ నాలించుచు నమ్మహారాజు బోయి యెట్టకే బలిచక్రవర్తిగారి పశ్చిమ సింహద్వారము చేరెను. అందు దు[illegible]సివాస విభూషితోదరులు శ్రీవనమాల్యానులేప నాలంకృతాంగులు శంఖచక్రగదాది సాధనహస్తులు నూర్ధ్వపుండ్రాంకిత ఫాలురునగు మహాపురుషులు వేనవేలు గాచుకొని యుండిరి. వారికి మ్రొక్కుచు నా నృపతి యందలి గోపుర ప్రాకార మంటపాది గృహ విశేషములఁ జూచి యాశ్చర్య సాగరంబున మునింగి మహాత్ములారా ! నేనొక మానవుఁడ. పరమభాగవత శిఖామణియగు బలిదానవేంద్రునిం జూడ వేడుకపడి వచ్చితిని. వారి దర్శనము సేయింతురేయని ప్రార్థించిన నతనిమాట లెవ్వరు వినిపించుకొనరైరి. అతండు పలుమారట్లె యడుగుచుండ నందొక వీరభటు డతని దెసఁజూచి నీ వెవ్వఁడవు? విక్రమార్కుండవైతేని లోనికిఁ దీసికొనిపోయెదఁ గానిచో నవ్వలఁ బొమ్మని పలికిన విని యతండు తెల్లపోయి యిట్లనియె.

స్వామీ ! [illegible]ంట నాకు దెలిసినదికాదు. ఇప్పుడు మీరు విక్రమార్కుని పేరుచ్చరింపఁ బ్రయోజన మేమి వచ్చినది. అతం డిందు వచ్చునసుకొనుచుంటిరా యేమి ? అని యడుగుటయు నా భటుండదేమియో నాకు దెలియదు. నాకట్టి యాజ్ఞ యున్నదని యుత్తర మిచ్చెను.

పోనిండు. మీ వాక్యమున కన్యథాత్వమేల రావలయును నేను విక్రమార్కుండనే వారి దర్శనము జేయింపుఁడని వడికొనియెను. అతం డా నరపతి కరము పట్టుకొని క్రమంబున సప్తకక్ష్యాంతరంబులు దాటించి బలిచక్రవర్తి పీఠము దాపున విడిచి యవ్వలికిఁ బోయెను. అప్పుడు

క. కాంచన బలి సింహాసన
చచంన్న వరత్నకిరణ సముదయము లటి
త్పంచయమున మెరయఁగ ముకు
ళించుచుఁ గనుదోయి పతి చలింపని కడకన్.

ఇటునటు పరికింపుచున్న సమయంబున నబ్బలిచక్రవర్తి పీఠ నికటంబున విక్రమార్క నృపచంద్రుం గాంచి తటాలున లేచి గద్దియ దిగివచ్చి యతని గ్రుచ్చి యెత్తుటయు నమ్మహారాజు తత్పాదపద్మములకు సాష్టాంగ నమస్కారము గావింపుచు.

సీ. అఖిలార్థ ఘాతుకంబగు నాపద ఘటించు
నని యెఱింగియు నొసంగిన సుదాత
వఖిలవేదాంత నాయకుఁ బరాత్పరు విష్ణు
గనులారఁ దృప్తిఁగాంచిన సుకృతివి

సకల సంపద లశాశ్వతములంచుఁ దలంచి
రాజ్యమేలిన సువిరక్తమతివి
ప్రత్యక్షముగ విష్ణుపాణిఁగోరినభూమి
ధారవోసిన మహోదారయశుఁడ

గీ. వచ్యుత పదాబ్జరేణు పూతామల ప్ర
శసమ సకుఁడవు నీకు సాటి యేమ
హేంద్రుఁడైనను సాధు మునీంద్రులైన
నతుల కీర్తి పవిత్ర! ప్రహ్లాదపౌత్ర!

క. నీదర్శన మొనరించితి
నేధన్యుడనైతిఁగద నసేక జననసం
పాదిత సుకృత విశేషము
చే దానవనాథ! పూత చిత్తుఁడనైతిన్.

ఆహా! నా భాగ్యమేమని చెప్పికొందును? మానుషదర్శన దుర్లభుఁడవగు నిన్నుఁ బ్రత్యక్షముగాఁ గనుఁగొంటి. నావంటి కృతార్థు డెందును లేఁడని పొగడు కొనుచుండ నతనిని గౌఁగలించుకొని యుపలాలించుచుఁ బాణిఁ బాణిం గీలించి నిజ పీఠాగ్రంబునకుం దీసికొనిపోయి యర్ధసింహాసనంబునఁ గూర్చుండబెట్టి గారవించుచు నిట్లనియెను.

వత్సా! విక్రమార్క సంతతము భవదీయ సాహసవితరణాది సుగుణ పుంజంబుల దేవతా విశేషులు వినుతింపుచుండ శ్రోత్రానందముగా నాలింపుచుంటి దేవలోకముల నన్నిట నీ పేరు మ్రోగుచున్నదఁట ఇదివఱకు జనించిన భూపతులలో నీయంతవాఁడు లేడనుట సత్యము. ఒక్కొక్కని కొక్కొక్క సుగుణమువలనఁ బ్రఖ్యాతి కలిగినది. కాని నీవలె నిన్నిగుణంబు లెవ్వనియందున్నవి! ఆహా! నీ సుగుణంబులు వైతాళికులు వినుతింపుచుండ మేను గఱుపు జెందుచుండును. మొన్న నాటకములో భవచ్చక్రవర్తి ప్రఖ్యాతమగు నాటక మాడిరఁట.

అందు నిన్నుఁ గురించి చేసిన స్తుతిపాఠము లన్నియు మా వైతాళికులు పాఠము జేసికొనివచ్చిరి. నీవును విందువుగాక అని పలుకుచు నా పద్యములం జదువు మని మాగధుల కాజ్ఞాపించెను. అప్పుడు వాండ్రిట్లు చదివిరి.

క. జయవిక్రమార్క భూపా!
జయ నిర్వాపిత మహాసుజన సంతాపా!
జయ మనసిజరూప! ద్విష
ద్భయదాధిక సుప్రతాప! ప్రథితాలాపా!

సీ. ఱట్టివేసులు నైదు నొక్కటనసిఁ గోసి
గాఁచే వరములఁగాంచి నావు

కటిక చీఁకటి వల్లకాట భీతిలక బం
    ధించి భేతాళునిఁ దెచ్చినావు
జంపఁజూసిన దుష్టసన్యాసి బలియిచ్చి
    భేతాళు బంటుఁగావించినావు
హరిహరాదులకు శక్యము గాని పనియై
    కాపాలికుని మచ్చ మాపినావు

గీ. కరుణ వెలయఁగ మదనమంజరి భర్త
తోడఁ గూడఁజేసి తారులను బ్రోచి
తరులఁ బరిమార్చితివి దేశయాత్రఁజేసి
నన్నుఁబొగడఁగ మాకగునే నరేంద్ర!
మఱియు

సీ. కవచకుండలము లొక్కటి మాత్రమే యిచ్చి
    కర్ణుండు లోక విఖ్యాతుఁడయ్యె
మృతికిఁ గాల్చాపిన యతివృద్ధుఁడు దధీచి
    యెముక నిచ్చి సుకీర్తి వెసఁగె
వెలగపండంత క్రొవ్విన మేనిమాంస మీ
    బూని యాశిబి పేరుఁబొందె నవని

నడిగినఁ బుడమి మూఁడడుగులు హరికిచ్చి

అని చదివి మాగధులు పైనఁ జదువుటకు వందియ మందుచుండ నెఱింగి బలి చదువుఁడు అని పరులాడిన మాటలు మీకేల అని యాజ్ఞాపించుటయు

ధారుణిబలి పెద్దపేరువడసె

గీ. కలదె వారికి నిట్టివిక్రమమునిట్టి
సాహసం బీ విగత శాంతభావ
మీయుదారత కొంచెమయేని పుణ్య
వశమునను దాతలని పేరువచ్చెఁగాని.

అని మఱియుఁ బెద్దగాఁ స్తోత్రపాఠములు చదువుచుండ విక్రమార్కుఁ డంతు వారించుచు దానవేంద్రా! జగద్రక్షకునిఁ బ్రత్యక్షముగా గాంచి సకలైశ్వర్యములు నిర్వించిన మహానుభావుండవు. నీకడనా నా యుదారత వర్ణించుట! చాలు చాలు. సిగ్గు సిగ్గు అని చెవులు మూసికొనియెను. అప్పుడు బలిచక్రవర్తి యతని భుజము గొట్టుచు బాబూ! నీ కిన్ని సుగుణంబు లెట్లు కలిగినవి? నీ గుణపాఠములు విని విని యానందించి నిన్నుఁ జూడవయునని తలంచి వరాహకైతవమున విన్నిందు రప్పించితి తండ్రీ! నీ కేదేని యభీష్టమున్నఁ జెప్పుము. తీర్చెదనని యడిగిన నతం డిట్లనియె.

మహాత్మా! నీ పాదరజమునైనఁ బోలని నన్నీ భవనమునకు రప్పించి సంభావించితి వింతకన్న నధికమగు వరమేమి యున్నది. మఱియు నీ వాకిలి శ్రీవిష్ణు వెప్పుడు గాచుచుండునని చెప్పుదురు. ఆ జగదీశ్వరుఁ డీవు డిందున్నవాఁడా యెఱింగింపుమని యడిగిన నయ్యసురేంద్రుఁడు మందహాసముతో నిన్నుఁ జేయి పట్టుకొని నా చెంతకుఁ దీసికొనివచ్చి విడిచినవాఁడే విష్ణువు. మఱియు నీవు బురాణము వినుచుండఁ దనభార్య తటాకములోఁ బడెనని మొఱపెట్టి నీ సాహసము పరీక్షించి వైష్ణవులకుఁ దెలియజేసినవాఁడే లక్ష్మీవల్లభుండని యెఱిఁగించిన విభ్రాంతుండై విక్రమార్కుండు.

క. ఆహా మద్భాగ్యము
నాహస్తయుగంబు నంటెనా? మేల్మేలా
శ్రీహరి నా కొరుఁడను సం
మోహము గలిగించె మోసపోయితి నకటా?

గీ. ఎవ్వఁడో దాసు డని పరీక్షింపనైతిఁ
గాని హరియని యెఱిఁగితినేని యతని
పాదములు రెండు గట్టిగాఁ బట్టికొందు
వదలుదునె నన్ను రక్షింపుమికఁ దండ్రి!

అని యనేక విధంబుల నమ్మహాత్మునిఁ దెలిసికొని సంధులకుఁ బరితపించుచుండ నారించుచు బలిచక్రవర్తి కల్యా! భవత్సాహస వితరణాది గుణ గణంబులచే గట్టఁబడి శ్రీ వత్సాంకుండు నీ వంకకే రాఁగలఁడు. నీవు విచారింపకుమని పలుకుచు గొన్ని దినంబులు దనచెంత నునిచికొని యంతటి విశేషము లెఱింగించుచు దత్ప్రీతికరముగా రసము రసాయనము అను రెండు వస్తువు లిచ్చి తత్ప్రభావమెఱింగించి గౌరవింపుచుఁ దన భటులకు మునువచ్చిన గుహామార్గమున భూలోకమున విడిచిరమ్మని యాజ్ఞాపించుటయు వారట్లు కావించిరి.

బ్రాహ్మణ కుటుంబము కథ

విక్రమార్కుండంతట దన గృహమునుఁ గాంచి మిగుల సంతసించుచు నెక్కఁబోవు సమయంబున నమ్మార్గంబున నూరేండ్లు గడిచిన యొక వృద్ధభూసురుని చేయి పట్టుకొని యొక బ్రహ్మచారియు నొక కన్యకయు వచ్చుచు నమ్మహారాజుం జూచి యందు నిలువంబడిరి.

విక్రమార్కుండు వారు బ్రాహ్మణులని యెఱింగి నమస్కారము గావించుటయు నకం డెవ్వఁడో గొప్పవాఁడని తలంచి యా వృద్ధుం డీట్లాశీర్వాదము [illegible]

[illegible] ...ంబుదాయి భవతోసుపినాశవాటిః
...గ్రపే భుజగకంకణభూషి తాయాః

సంభ్రాంతదృష్టి సహసైవ నమశ్శివాయే
త్యుక్త్వార్ధలజ్జితనతం ముఖముంబికాయాః

శ్రీ శంకరుని పాణిగ్రహణ మహోత్సవమునఁ దన చేతిఁ బట్టికొన మహేశ్వరుని హస్తమునందుఁ గంకణముగానున్న సర్పములంగాంచి జడియుచు నమశ్శివాయ యని సగము పలికి భర్త పేరు చెప్పినందులకు సిగ్గుపడుచుఁ దలవంచుకొనిన పార్వతీ దేవి యొక్క ముఖము మీకు సకలైశ్వర్యములు నొసంగుఁ గాక యని యాశీర్వదించుటయు నా నృపాలుం డతండు పండితుండని తలంచి మీ రెందుఁ బోవుచున్నారని యడిగెను.

ఆ వృద్ధునకుఁ గొంచెము బధిర ముండుటచే వినంబడక యేమనుచున్నారని కుమారు నడిగెను. ఆ వటుం డామాట బిగ్గరగాఁ జెప్పెను. అప్పు డా వృద్ధుండు సౌమ్యా! నాకు నూరేండ్లు గతించినవి. మా కాపురము విద్యాసాగరము నేను కాల విద్యలు జదివితిని. వరుసగా నెనమండ్రు కుమారులుగలిగిరి. నా భార్య ప్రతి ప్రసవము నను నాఁడుపిల్ల పుట్టునేమోయని చాల వేడుక పడుచున్నది. పురుషులే కలుగుచుండుటం బట్టి పరితపించుచు నొకనాఁడు నాతో నాథా! నా కాఁడు వియ్యమందవలయునని చాల వేడుకగా నున్నది. అందఱు మగపిల్లలే పుట్టిరి. పండువుల కల్లుఁ దీసికొని వచ్చుటయు విందులు సేయుటయుఁ బుట్టిళ్ళు పోయుటయు లోనగు ముచ్చటలెల్ల నాఁడుపిల్లవల్లనే తీరవలయును. మనకట్టి భాగ్యము పట్టినదికాదు. కొడుండు కూఁతుం డగుదురా? కాలు వంగినఁ గూఁతురు జేసినట్లు కోడలు చేయునా? అనియూరక నిత్యము నాకడఁ బరితపించుచుండ నాలోచించి యొకనాఁడు నేను నా భార్యను వెంటఁ బెట్టుకొని యాశ్రితకల్పలత యని పేరుపొందిన మా గ్రామదేవత గుడికిఁ బోయి నమస్కరింపుచుఁ దల్లీ! జగజ్జననీ! మా కిదివరకు మగపిల్లలే కాని యాఁడుబిడ్డ పుట్టినదికాదు. ఆఁడుపిల్లకై నా యిల్లాలు మిక్కిలి యుత్సుకము జెందుచున్నది. దేవీ! ఈ మాటు మా కాఁడుబిడ్డ పుట్టిన ట్లనుగ్రహింపుము. నీ పేరు పెట్టెదము మఱియు వివాహ సమయమున నా బాలికయెత్తు బంగారముతోఁ జతుశ్శాస్త్ర పండితుండైన వరునకుఁ గన్యాదానము గావింతుమని మ్రొక్కుకొంటిమి.

ఆ మహాదుర్గ యనుగ్రహ మెట్టిదో వరికించితిరా? వెంటనే యీ యాఁడు పిల్ల నతపుష్పిస్ జడినది మొదలు నా భార్య నిత్యము దుర్గగుడికిఁ బోయి యాఁడుపిల్ల గలుగునట్లు చేయుమని ప్రార్థించుచుండునది. దేవీ కటాక్షము మాకీబిడ్డ పుట్టినది. ఆ దుర్గ పేరే పెట్టితిమి. కాని వివాహమునకు దీనియెత్తు బంగారమెట్లు తేఁగలము. మా పిల్ల కులశీల రూపాదులచే ననవద్యయై యున్నది కావునఁ జదివిన వరుండు లభించెం గాని యనుకొనినట్లు కన్యాదానమునేయ దీనియెత్తు బంగార మెట్లు లభించును? వెనుక ముందు విచారింపక యిప్పుడట్టి మ్రొక్కు మ్రొక్కుకొంటిమి. ఆఁడుదానిమాట వినుటచే మప్పునాకు మూసెను. పిల్ల పుట్టినప్పటినుండియు బంగారము కొఱకు ప్రయ

త్నించుచునే యుంటిమి. తులమెత్తుబంగారము మా యిల్లంతయు వెదకినను దొరకదు. పిల్ల యెదిగినకొలంది బంగారము మఱింత కావలసివచ్చును. వివాహకాలముగూడ సమీపించుచున్నది. పెండ్లిచేయకున్నఁ గులములో వెలివేయుదురు. ఆడినమాట తప్పుట కంటె మహాపాతకము లేదు. ఏమిచేయుటకుం దోచక పరితపించుచుండ నొక మిత్రుం డీ యుపాయము చెప్పెను.

గీ. మిత్రమాహాత్మ్యుండను కల్పవృక్షమవని
సజ్జనకోటి కోరు కామ్యములఁ దీర్చు
చింత మీరిటు చింతించు చుంటిరేల?
పొందు మీరమ్మహాత్ము పొంతకిప్పుడు.

అతని మాట విని అయ్యుదారుం డీకన్యాదానము గావించునని తలచి మూర మైనను గష్టములకోర్చి యీ కన్యకను వెంటఁబెట్టికొని యందుఁ బోవుచున్నారమని యా బ్రాహ్మణుండు తన వృత్తాంత మంతయుం జెప్పెను.

అతని చరిత్రము విని మిత్రమాహాత్మ్యుండు చిఱునవ్వు నవ్వి విప్రోత్తమా! మీరు పెద్ద అంతదూరము పోలేరేమో? ఇందులకు నాకు దోచిన సహాయము గావించెద వినుండు. నాకడ రసము రసాయనము అను రెండువస్తువులు మాత్రమున్నవి. రసమనుభవించిన వృద్ధత్వము పోయి పూర్ణయౌవనముతో నొప్పుచుఁ జిరకాలము జీవించును. రసాయనము వలన నితర లోహముల బంగారము జేసికొని యైశ్వర్యమను భవింపవచ్చును. ఈ రెండు వస్తువులలో మీకొకటి యిచ్చెద మీకేది కావలయునో యాలోచించుకొని చెప్పుఁడని పలికిన సంతసించుచు నా వృద్ధుండు కుమారునితోఁ గూడఁ గొంచెము దవ్వులకుఁ బోయి యిట్లాలోచించెను.

తండ్రి — అబ్బాయీ! యాతఁ డెవ్వఁడో తపస్విష్ఠుఁ డగు పదార్థమ్ము లియ్యఁ దోచుచున్నాఁడు. కానిచో నట్టి వస్తువు మన కిత్తునను? వీనిలో నేది కోరు మందువు. ఆలోచించి చెప్పుము.

కుమారుడు — ఆలోచించుట కేమి యున్నది. రసాయనమే కోరుదము. ఇప్పటిమట్టు యెత్తు బంగారమే గాక కావలసినంత బంగారము జేసికొనవచ్చును. మహా రాజైన మనసుఁ జాలఁడు. ఆతం డమాయకుఁడువలె నున్నాఁడు. అట్టి వస్తు విచ్చునో సత్యమా?

తండ్రి — అబ్బాయీ! నేనొక మాటఁ జెప్పెద. కోపింపకేమి. నేనీ వార్ధక్యము భరింప లేకున్నాను. యౌవనదర్పంబొన్నియుఁ దలంచుకొని దుఃఖించుచుందును. రసమును కోరవలయునని యున్నది. ఏమందువు?

కుమారుడు — బాగు [illegible]. సిగ్గులేక మాటాడెదవు. [illegible] తిరిగి యౌవనము వచ్చి [illegible] గలిసి [illegible] విశేషము [illegible] నెంతచదివిన నేమి?

తండ్రి—బాబూ! కోపింపకుము యయాతిచరిత్ర మెవ్వరైన వింటివా ? అరువదివేల సంవత్సరములు యౌవన సుఖము ననుభవించి తృప్తిబొందక తిరుగఁ గుమారుని యౌవనము గ్రహించి సుఖింపలేదా! వృద్ధులకోరికలు మీకుఁదెలియవు. నా కోరికతప్పులేదు. [illegible]దాసింపుము.

కుమా—నీవు తిరుగఁ బెండ్లికొడుకవై సుఖింతువుగాక. మఱి నీ కూఁతుర నేమి జేసెదవు. వీనియెత్తు బంగార మెక్కడ దొరకును.

తండ్రి—విక్రమార్కుని కడ కరిగి యాచింతము అతండీయక పోవఁడు.

కుమా—ఆయన నప్పు డేమి చేయఁ గలిగినది ?

తండ్రి—ఇయ్యకున్న వేఱొక తెర వాలోచింతము. తండ్రీ నా యభిలాష తీర్పుము. ఈ వార్ధకము భరింప లేకున్నవాఁడ.

కూఁతురు—అన్నా! నాకుఁ బెండ్లి కాకున్న బలవన్మరణము నొందెద. నాన్న యభిలాషయే తీర్పుము. నా నిమిత్తమై యాయన కష్టపడనేల ?

కుమా—చెల్లీ! ఈ ముసలివానిమాట విని సకలైశ్వర్యప్రదమగు రసాయనము మాని రసము యాచించమందువా? ఇంటికి బోయిన నమ్మ చంపివేయదా! వీని పడుచుదనము వలన వచ్చిన లాభమేమి యున్నది? నేను రసాయనమే యాచించెదను.

తండ్రి—సంతవు. నీకెవ్వఁ డిచ్చును? ఆ పుణ్యాత్ముఁడు ఏమి కావలయునని నన్నడిగెను కాని నిన్నడుగలేదు. నేను రసమే కోరెదను.

కుమా—నేనుమాత్ర మాయనతోఁ జెప్పలేనా యేమి? రజస్వలాభిముఖయైన కన్యక యింటనుండఁ బెండ్లిజేయక తాను బదారేండ్ల బాలకుమారుఁడై యౌవన సుఖము ననుభవింపఁ దలంచుచున్నాఁడు. మీఁవృద్ధునిమాట వినక రసాయనమే యిమ్మని కోరెదను.

కూఁతురు—అన్నా! నా విషయమై మీ యిద్దరు తగవులాడ వద్దు. రసమే కోరనిమ్ము. నా పెండ్లికై మీకేమియు భారము వద్దు. నేను బ్రహ్మచారిణినై యీ యడవిలోఁ దపము జేసికొనియెద, నే మృగమైన భక్షించిన నష్టమేలేదు.

కుమా—చెల్లీ! నీవట్లనిన నా గుండె పగిలిపోవుచున్నది. కలిగిన సంతానము చాలక మన తలిదండ్రులు అమ్మవారి గుడికిఁబోయి మ్రొక్కికొనిరఁట చేతఁ గాసు లేదు. నీయెత్తు బంగార మెట్లిత్తుమని మ్రొక్కికొనిరో తెలియదు. అమ్మ మేనఁ జిన్న పెత్తు బంగారమైన లేదుగదా? ఆఁడుపిల్లంగని సుఖపెట్టుచున్నారు. అల్లుని విందులు వియ్యపురాండ్ర విందులు మనసు తీరినది. ఏమైననసరియే కాని తండ్రిగారి కో[illegible] [illegible]లేము. అని వారు మువ్వురు తగవులాడుచుండగా నా మాటలన్నియు విక్రమార్కునకు వినబడుచునే యున్నవి. అతండు నవ్వుకొనుచునే నవ్వలికిఁ బోవలసి యున్నది. మీరు జాగుచేయుచున్నారేల? వేగ వచ్చి యేదియో కావలసినది

తీసికొనిపొందని కేః పెట్టెను చిత్రము చిత్రము. అని పలుకుచు వారు దాపునకు వచ్చిరి. వృద్ధ బ్రాహ్మణుఁడు పుణ్యాత్మా! నాకుఁ గన్నులు కానుపింపవు చెవులు విని పింపవు. దేహమంతయు నెండిపోయినది తినుదమన్నఁ బండ్లులేక నమలలేను. ఆఁకలి పెద్దగా బాధించును. ఏది తిన్నను జీర్ణముగాదు. వృద్ధత్వముకన్న బాధకరమైన యవస్థ యొకటిలేదు పిల్లవాండ్రకు ముసలితనము బాధయేమి తెలియును బాబూ! నాకారసము దయచేసితివేని ఈ బాధ తొలఁగి సుఖింతునని కోరికొనుటయు నాశే పించుచుఁ గుమారుం డిట్లనియె.

అయ్యా! మీకు లోకజ్ఞానము చాలగలిగి యుండకపోవదు. తాను పెద్ద కాలము యౌవనసుఖము లనుభవించెను. కావలసినంతమంది సంతానమును గనెను. ఒక్కనికి పెండ్లిఁ జేయలేదు. కూఁతుడు పెండ్లి కెదిగియున్నది. చిత్రివర్ణికివలె మణుగుల కొలఁది బంగారము దీసి పెండ్లికిఁ గావలసియున్నది. మాయింట జిన్న సెత్తు బంగారము లేదు. విక్రమార్క మహారాజుగారిని యాచించుటకై పోవుచుంటిమి. దారిలో మాపుణ్యవశంబున మీరు దారసిల్లి రసాయన మిత్తునని చెప్పుచుంత రసము కోరుటకంటె నవివేకమున్నదేమో యాలోచింపుఁడు. తాను చిన్నవాడైన లాభమేమి? తిరుగాఁ పెండ్లి యాడి సంతానము గనుట తప్ప వేరొక ప్రయోజనము లేదు. మీరీ చిక్కులన్నియు నాలోచించి రసాయనమే చియదేసితివేని కన్యాదానఫలము మీకు దక్కఁగలదు. మా చెల్లెలు కడు సభిమానస్తురాలు. దాని పెండ్లిని గురించి మే మిబ్బంది పడుచుంటిమని విని దుఃఖించుచున్నది. మీరాలోచించి మా కుటుంబ కలహము లేకుండఁ జేయుదని కోరెను.

విక్రమార్కుండు నవ్వుచు నౌను మీకు ధన మవసరమే. మీరన్న మాటయు నుచితముగానే యున్నది. మీ తండ్రిగారు వార్ధకబాధ పడలేక దానిం గోరిరి. అదియు నాలోచింపవలసినదే. కావున మీకు రసము రసాయనము గూడ నిచ్చువేయు చున్నాను. గైకొని పరమానందము వహింపుడు. బ్రాహ్మణులు తృప్తులైన శ్రీమహావిష్ణుండు తుష్టుండు నగునని పలుకుచుఁ దనకు బలిచక్రవర్తి పదిలముగా దాచికొనుమని చెప్పి యిచ్చిన రసము రసాయనము గూడ నా బ్రాహ్మణార్పితము గావించి గుఱ్ఱమెక్కి తా నవ్వలకుఁ బోయెను. దాతల కీయరాని వస్తువు లుండునా!

శ్లో. రాజావరాహమనుధావ్య బిలం ప్రవిశ్య
దృష్ట్వాబలిం సమధి గమ్యచతుష్టపవ్యాం
దత్తం రసాయన మనావ్యరసంచ విప్రా
యాదాదితి ప్రతిమయా వినివేద్య తేద్య.

అని యెఱింగించువఱకు గాలాతీతమగుటయు మణిసిద్ధుండప్పలి కథ పై మణిలియం బిట్లు చెప్పదొడంగెను.

206 వ మజిలీ

కేసటుని కథ

విక్రమార్కుం డుత్తరాభిముఖుండై యరుగుచు నొకనాఁడు నర్మదా తీరంబుఁ జేరి యందు వాహనము దిగి నీరు ద్రాగించు చున్న సమయంబున నా ప్రవాహములో నొకపురుషుఁడు కొట్టుకొని వచ్చుచుండెను. వానింజూచి యతం డార్తుం డయ్యెనని తెలిసికొని యా భూభర్త తటాలున నత్తటంబు దిగి నదిలో నీదికొని పోవుచు నతనిం బట్టుకొని యొడ్డునకు లాగుకొని వచ్చి విశ్రమింపఁ జేసెను.

దివ్యాలంకారసమంచితుఁడగు నాయువకుం జూచి యతండు నీ వెవ్వఁడవు? ఈ పసుపు పుట్టములతో నీ నదిలో నేమిటికిఁ బడితివి? నీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నాపురుషుం డాయాసము తీరినవెనుక నిట్లనియె.

సౌమ్యా! నీవు నన్ను బ్రతికించితివి. ఇంక రెండు గడియలు దాటిన నేను మృతినొందువాఁడనే. నే నీనదిలోఁ గొట్టుకొని పోవుచుండఁ దటస్థులై యూరక చూచు చుండిరి. కాని యిట్టి సాహస మెవ్వరు జేయలేక పోయిరి. నీవు మిగుల పుణ్యాత్ముఁడవు. నా వృత్తాంత మాలింపుము. నా కాపురము పాటలీపుత్రనగరము. నేను యౌవనము పొడసూపినంతఁ గులశీల సంపన్నయగు భార్యం బడయుటకై తలిదండ్రుల యనుజ్ఞ గైకొని దేశాటనముఁ జేయుచుంటిని.

ఒకనాఁడు నర్మదానదీతటంబునం గూర్చుండి ప్రవాహ విశేషముల నరయుచుంటి. నింతలో నొక పడవలోఁ బెండ్లివారు కొందఱరుదెంచిరి. వారు తీరమునఁ దిగి కాల్యకరణీయములఁ దీర్చుకొనుచున్న సమయంబున వారిలో నొక బ్రాహ్మణుఁడు నాకడ కరుదెంచి మదీయకులశీల నామంబు లడిగి తెలిసికొని రహస్యముగా నిట్లనియె.

సుందరుఁడా! నీవలన నాకొక యుపకారము గావలసియున్నది. అది చేయుదునంటివేని వక్కాణించెద. దానివలన నీకేమియు హాని రాఁజాలదు. అని యడిగిన నేను ఆర్యా! నాచేతనైన పనిచేయఁగలను. నిస్సంశయముగాఁ జెప్పుమని పలికిన నతం డిట్లనియె.

సౌమ్యా! నీవెంత చక్కనివాఁడవో యంతరూపహీనుఁడగు కుమారుండు నాకుదయించెను. దొప్పచెవులు దోసెకడుపు పిట్ట గుడ్లు చెప్పిదవడలు గూనివీపు లొట్ట చేతులు చెప్పవలసిన దేమి యున్నది. ఎన్ని యపలక్షణము లున్నవియో అన్నియు నా కుమారునందు వెలసి యున్నవి. నాకు భాగ్యము చాలఁ గలదు. ఒక్కఁడే కొడుకు గావున వాని కురూపత్వ మెవ్వరికిఁ దెలియకుండ రహస్యముగా దాచి కాపాడు చుంటిమి.

నేను రత్నదత్తుఁడను బ్రాహ్మణుని యొద్దకుఁ బోయి నా కుమారుఁడు

మిగుల చక్కనివాఁడని చెప్పి యతనికూఁతురు రూపవతి యను యువతిని బెండ్లి చేయుమని యడిగి మఱియు నిట్లంటి.

క. నగలెన్ని యేనిఁ బెట్టెదఁ
దగువిభవముతోడ నీకుఁ దరలి యొసగు దెం
తుఁ గదమదున్నతిఁ బెండిలి
యగు వేళం దెలియ జను లహో యని పొగడన్.

అని యనేక మాయవచనమ్ము లుపన్యసించి యావిప్రునిచేఁ దనపుత్రికను నా కుమారున కిచ్చునట్లొప్పించి తాంబూలములు పుచ్చుకొంటిమి. ఆ వివాహమునకే మేమిప్పుడు పోవుచుంటిమి. నా కుమారుఁ జూచిన నాభూసురుండు పిల్లనీయఁడు. అందుల కేయుపాయము దోఁచక పరితపించుచుండ దైవికముగా నీ విందుఁ గనంబడితివి. ఇందులకు దైవము నన్నాధారముగాఁ జూపెనని సంతసించుచుంటిని. వినుము. నీ రూపము మిగుల రమణీయముగా నున్నది.

నీవే నా కుమారుఁడవని చెప్పెదను. నేను వానితోఁ జెప్పిన దానికన్న నీ సౌందర్యము నుత్యముగా నున్నది. నీవు వివాహ వేదికపైఁ గూర్చుండి పాణిగ్రహణ విధి నెరవేర్పుము. మా యింటికి వచ్చిన తరువాత నానాతిని నా కుమారున కిచ్చి వేయవలయును. ఇదియే నీవు నాకుఁ జేయవలసిన యుపకారము, ఇందు నీకు వచ్చిన కొదవయేమి యున్నది? పెండ్లి యైదుదినములు విందు అరగింపుచు నుత్సవము లందవచ్చునని రాడిగిన విని నే నంగీకరించితిని.

నన్నుఁ దమయొంటెపైఁ నెక్కించుకొని యావిప్రుండు నర్మదా నదిని దాటి యవ్వలి యొడ్డున దిగి బంధుజనముతోఁ గూడ నాటి సాయంకాలమున కొక పల్లెటూరు చేరెను. అందొక విప్రగృహంబున వంటఁజేసికొని భుజించితిమి. నేనా రాత్రిఁ గటికచీకటిలో దేహబాధకై యోర్వఁగక చెఱువుగట్టు ప్రక్కనున్న దుద్ర భూమిలోనికిం బోయితిని.

అందొక బ్రహ్మరాక్షసుఁడు నన్నుఁ జూచి అదిలించుచు నోరు తెరచుకొని నాకడ కరుదెంచి మ్రింగుటకుఁ బ్రయత్నించఁగా నేను జేతులు జోడించి యిట్లంటి మహాత్మా! యీ శరీర మెప్పటికైన నశించునదియే. వృథాగాఁ గాకి గృధ్రములపాలు గాక మీవంటి వారి కుపచరింపఁ జేయుట మహాపుణ్యముగదా. అందుల కించుకయు నేను పరితపింపను. కాని నేనొక బ్రాహ్మణుని కుపకారము చేయుదు నని ప్రతిజ్ఞఁ బట్టితిని. నా మరణము వలన నతని కుపకారము జరుగదు. ఇత్తునన్న యర్థి కీయక పోవుటకంటె దారుణమైన పాపము మఱియొకటి లేదు. ఈ విషయమై నీవు నాకొక యుపకారము జేయవలసి యున్నది వినుము. నన్నిప్పుడు వదలుము బ్రాహ్మణ కార్యము చక్కబెట్టి యొదవనాఁడు రాత్రి నీకడ కరుదెంచెద నప్పుడు నన్ను భక్షించి నీయాఁకలి యడంచుకొనుము. నీకుఁ జాల పుణ్యము రాఁగలదని యుక్తియుక్తముగా

నా వృత్తాంత మంతయు నెఱింగించుటయు నా బ్రహ్మరాక్షసుఁడు వెఱఁగుపడుచు నిట్లనియె.

సరే, నీ మాట కంగీకరించితి. నేఁటి కైదవనాఁడు రాత్రి రావలయు. నట్లు రాకపోయిన నాయాన సుమీయని యొట్టుపెట్టెను. నే నంగీకరించితిని. పోపొమ్మని బ్రహ్మరాక్షసుఁడు నన్ను విడిచివైచెను. అప్పుడే బసలోనికిఁ బోయి యారహస్య మెవ్వరికిం జెప్పక వారితో గలసి మఱునాఁడు రత్నపాదుని యగ్రహారమునకుఁ బోయితిని.

రత్నపాదుండు మా కెదురు సన్నాహము గావించి మిగుల వైభవముతో విడిదెలోఁ బ్రవేశపెట్టెను. నారూపముజూచి కన్యాదాతయేకాక తద్బంధు జనమంతయు మిగుల సంతోషించెను. రూపవతి సఖురాండ్రిరువు రరుదెంచి విడిదెలో నన్నుఁజూచి తమ సంతోషమును వెల్లడించుచు నన్నుఁ బల్కరించి నావిద్యను బరీక్షించి మెచ్చుకొనుచు నరిగిరి.

అంత నాకు స్నాతక మహోత్సవము జరిగించిరి. ఆ రాత్రియే వివాహము గావించిరి. రత్నపాదుఁడును భాగ్యవంతుడగుట షోడశ మహాదానములు జేయుచు శాస్త్రవిధి రూపవతిని నాకుఁ గన్యాదానము గావించెను.

మేళతాళములతో నూరేగింపులతో నుత్సవములతో విందులతో నైదు దినములు నాయగ్రహారము బ్రాహ్మణ జనసంకులమై యొప్పినది. నావివాహము సీతా కళ్యాణమువలె జరిగినదికాని నాకు మాత్రము సంతోషములేదు. దివసములు గతించిన కొలది చింత యెక్కువ కాజొచ్చినది.

దీక్షావసానదివసంబున మాకు సమావేశ మహోత్సవము గావించిరి. రూపవతి రతికన్నఁ జక్కనిది. దాని చెలికత్తెలు మిగుల నందకత్తెలు. మా వధూవరుల చక్కఁదనము ముచ్చటగాఁ జూచుచుఁ బేరంటాండ్రు పాటలు పాడుచుఁ బెద్దతడవందు వికిచి పోలేకపోయిరి.

స్త్రీజనము మా గృహము విడిచిపోయిన తరువాత రూపవతి తలుపుచెంత నిలువంబడినది జగన్మోహనమగు నమ్మగువ సోయగముజూచి నేను చింతాశోక సమాక్రాంత స్వాంతుండనై యంతలో ధైర్యము దెచ్చుకొని మంచముదిగిపోయి యా యిందువదన చేయిపట్టుకొని తల్పము దాపునకుఁ దీసికొని వచ్చితిని.

ఆ పల్లవపాణి యా ప్రాంతమందున్న పీఠముపై గూర్చుండిఁ సారెలు సవరించుచు హాయిగా వీణ పాడినది. ఆ గాన మాలించినంత నా హృదయము నీరై పోయినది. తల్పంబునఁబండుకొని యట్టె ధ్యానించుచుంటిని. నిద్రఁబోయి నట్లభిన యించితి ఆ కాంత కొంతసేపు సంగీతముపాడి నేను నిద్రబోవుచున్నానని తలంచి నాకు నిద్రాభంగము గాకుండ సద్దుఁజేయక మెల్లగావచ్చి నా ప్రక్కను బండుకొని కపటనిద్రఁ బోవుచుండెను.

అర్ధరాత్రము దాటిన పిమ్మట నేను మెల్లగాలేచి యా చిగురాకుబోఁడిం బరీక్షించి నిద్రబోవుచున్నదని నిశ్చయించి బ్రహ్మరాక్షసునిఁ యభిలాష తీర్పుటకై యల్లన మంచముదిగి చప్పుడుగాకుండఁ దలుపులు దీసి వీథింబడి రెండుగడియలలో నా బ్రహ్మరాక్షసుకున్న శ్మశానమునకుఁ బోయితిని రూపవతియుఁ గపటనిద్రఁబోవుచున్నది కావున నా పయనము పరికించి నే నెందుఁ బోవుచుంటినోయని యాలోచించి నాకుఁదెలియకుండ వెనుకవచ్చి యందొకచో నిలువంబడినది.

నే నా బ్రహ్మరాక్షసు నాహ్వానము గావించి మహాత్మా! నీతోననిన ప్రకారము కార్యము దీర్చుకొని వచ్చితిని. నన్ను భక్షింపుమని పలికిన విని యతండోహో! నీవు మిగుల సత్యసంధుఁడవు. నీ కతంబున నీకులంబెగాక నీ నగరముగూడఁ బవిత్రమయినది. అని మెచ్చుకొనుచు నన్ను భక్షింపఁ బ్రయత్నించుచున్నంతలో మా మాటలు వినుచున్న రూపవతి యత్యంత వేగముగావచ్చి మానడుమనిలిచి రాక్షసేంద్రా! ఈతండు నా భర్త. వీని భక్షించిన నాగతియేమి? నే నెట్లు బ్రతుకుదానననని యడిగిన నా బ్రహ్మరాక్షసుఁడు నీకు భిక్షయే యిఁకమీఁద గతియని యుత్తరము చెప్పెను.

అయ్యో! నే నాఁడుదానను. నాకు భిక్ష యెవ్వరిడుదురు? మహాసత్వా! విచారించి చెప్పుమని యడిగిన నా రాక్షసుండు సాధ్వీ! నీ వెవ్వని భిక్ష నడుగుదువో యా వస్తువు వాఁడీయకున్న వాని తల నూఱుముక్కలై వ్రయ్యగలదని వరంబిచ్చుటయు నా మచ్చెకంటి మిక్కిలి సంతసించుచు సత్యవచనా! అట్లయిన నిన్నిప్పుడు పతిభిక్షఁ బెట్టుమని కోరితిని. నా యభీష్టము దీర్పుమని యడిగినది.

ఆ మాట విని యా రాక్షసుండోహో! గడుసుదానవే. నా నోటఁజేసిన యాహార మిత్తు ననుకొంటివా? మఱియొకరిని యాచింపుము. ఈతని విడువఁజాలనని పలుకుచుండఁగనే వానితల పెళపెళ బ్రద్దలై నూఱువ్రక్కలై పడినది. ఆ వింత నేను కన్నులార జూచి యా సాధ్వీరత్నము పన్నిన యుక్తికి విస్మయము జెందుచు నా యువతిని మిగుల నభినందించితిని.

ఆ చిన్నది నావలన జరిగిన కథయంతయు విని నా శీలమునకు మెచ్చు[illegible] సిగ్గుపడిచి పెద్దగా స్తుతిఁజేయుచు నింటికిం దీసికొని పోయినది. అంతలోఁ దెల్లవారినది. అందు మారాక పోక లెఱింగినవారులేరు. ఒక గండము గడచినదని సంతసించి సంతలో రాత్రిపడినది.

ఆ రాత్రి మాశయనగృహాలంకారములు కడువింతగాఁ జేసిరి. రూపవతికి [illegible]ంగార [illegible]నురాగవతి యని యిరువురు చెలికత్తెయలు కలరు వారును మిక్కిలి [illegible] సుహృదు నొకటే ప్రాణముగుట రూపవతితో నీ పెన్మిటి పెండ్లియాడెనో [illegible] గయనిగేర్పరచికొని యున్నారట. రెండవనాఁడు రాత్రి యాయిరువురు [illegible] నాకుఁ బరిహాసోపచారము లనేకములుగావించిరి బాల [illegible] పడిపవోలేదు. నేనును వారికిఁ దగిన పరిహాస క్రియల

గావించితిని. అందఱు తలుపు బిగించి యేగిన వెనుక రూపవతి సిగ్గువిడిచి దిగ్గున నా తల్పముజేరి ప్రాణేశ్వరా! మీరు విక్రమార్కుని మించిన సాహసులగుదురు. అక్కటా నాకు నిద్రబట్టక మేల్కొని మీవెంట వచ్చితిని కా. లేకున్న నాబ్రతుకేమికావలయును? నా కే యాధారము జూపిపోయితిరి? అయ్యయ్యో! బ్రహ్మరాక్షసుని కట్టిమాట యిచ్చి వచ్చినదో? పెండ్లి యాడ నేమిటికి? నాతో నొక్క గడియయైన సుఖింపరయితిరే. మంచి సత్యసంధులే యని యాక్షేపించుచు శృంగారలీలలకు నన్నుఁ బురికొల్పినది.

నేనప్పు డాత్మగతంబున నిట్లు తలంచితిని. అహా! ఆ వృద్ధ బ్రాహ్మణుడు నన్నీ కన్యను పెండ్లి యాడి తన కుమారుని కర్పింపుమని కోరికొనెయెను. నే నట్లు అంగీకరించితిని. అట్లు జరిగించుట శాస్త్రదూష్యమే యగుంగాక. నేనసినట్లు చెల్లించు కొనక తప్పిన మహాపాతకము. కాని యిప్పు డీ చిన్నదాని నిర్బంధ మెక్కువగా నున్నది. ఏమి చేయుటకుం దోచకున్నది. నిజము చెప్పితినేని అసలే యొప్పుకొనదు. చెప్పకున్న నీ యన్నుమిన్న నన్నుఁ గలియక విడుచునట్లులేదు. మద్భుక్తమగు నీ మగువ యితరున కెట్లు పనికివచ్చును?

ఆ వృద్ధ బ్రాహ్మణుఁడు కోరిన కోరికయు సమంజసముగా లేదు. ఒక పురుషుండు పెండ్లి యాడిన దానిని దనకుమారుని కెట్లు పనికి వచ్చునని తలఁచెనో తెలియదు. రూపవతి మహాపతివ్రత. తన మెడ మంగళసూత్రము గట్టిన నన్నుఁగాక యితరు నంగీకరించునా? అయినను నీ ధర్మసందేహము పెద్దలవలన దెలిసికొని పిమ్మట సంప్రదాయానుసారముగాఁ గావించెదంగాక. అంతదనుక నీ రహస్యము తెలియ నీయక యెద్దియోమిషఁ బన్ని దీనిం గలియకుంతఁ గాలక్షేపము జేసెదనని తలంచి తిని.

అప్పుడాతలోదరి తనచేతులతో నాచేతులు బట్టుకొని తన కపోలములపై నానికొనుచు మనోహరా! మీ రేదియో ధ్యానించుచుఁ బరాకుగా నుంటిరి. మరియెవ్వరి కయినా నేదియేని మాట యిచ్చి వచ్చితిరా యేమి? ముందుగనే చెప్పుడు. నవరణ గావించుకొనెదనని యడిగిన నేనిట్లంటి.

వాల్గంటీ! నీవంటి సాధ్వీరత్నము నాకు భార్యగా లభింప నాకు ధ్యానింప నవసర మేమియున్నది. నీవు నన్నుఁ జావునుండి తప్పించితివిగదా! ఇంక నట్టి యుపద్రవ మేమియునులేదు. నిన్నటి సమావేశన ముహూర్తము మిగిలిపోయినది. కలియుటకై నేఁడును రేపును మంచిలగ్నములు లేవు. మాయింటికిఁ బోయిన తరువాత దివ్యమగు సుముహూర్తము నిశ్చయించుకొనవలయు నిందులకై ధ్యానించుచుంటినని పలికిన నది యక్కలికి అగునగు మంచియూహయే. యిప్పుడు మించినదేమియును లేదు. విపంచిఁబాడెద నాలింపుఁడని పలుకుచుఁ దటాలున మంచముదిగి యంపలి పీఠంబున నొప్పుండి పల్లకీగానంబున నా కానందము గలుగఁ జేసినది.

ఆ నెపంబున నయ్యంబుజనేత్ర నారెండుదినంబులు నంటకుండ దాటించితిని

మూఁడవనాఁడు పెండ్లిపూఁతుం దీసికొని యా వృద్ధ బ్రాహ్మణుఁడు బంధువులతోఁ దనయింటికి బయలుదేరి సూచుబండ్లు గట్టించెను. క్రమంబున సర్మదానదీ తీరమున కరుగుచుంటిమి. అందు పొంగివచ్చిన యేటిలో వారినెల్ల గూర్చుండఁ జేసి యా వృద్ధుఁడు వేఱొక చిన్న పడవలో నన్నును మఱికొందఱిని గూర్చుండఁబెట్టి పయనము సాగింపఁజేసెను. కొంతదూరమేఁగిన నీటి వేగమునను గాలి విసురునను నతిరయంబునం బోవుచుండెను. నేనున్న పడవలోని వారెక్కడకో యేదియో మిషఁబన్ని యాపినప్పుడెల్ల నా పెద్దపడవలో నెక్కుచుండిరి. నేనా కపటము గ్రహింపలేకపోయితిని. ఆ వృద్ధ విప్రుండు నావికులకు లంచమిచ్చి నేనున్న నావ ముంచునట్లు నియమించెను. నావికులు పెద్దపడవను దూరముగాఁ బోవనిచ్చి యొకచో నానావను బుడుంగున ముంచి తా మీదుకొనిపోయి యొడ్డెక్కిరి.

నేనింత మెఱుంగనందున నగుట దైవికముగా నాయొడకొయ్య యొకటి నాచేతికి దొరకుటయు దానిం బట్టుకొని నీటిలోఁ మునుంగక యింతదూరము గొట్టుకొని వచ్చితిని పుణ్యాత్మా ? నీవు నన్ను బ్రతికించితివి. ఇది నాకు రెండవ జన్మము. కృతఘ్నుండయిన యా బ్రాహ్మణుం డట్లు చేయించెనో చూచితిరా! అని తనకథ యంతయుం జెప్పుటయు నాలించి విక్రమార్కుండు వాని సుగుణ విశేషముల మెచ్చుకొనుచుఁ బెద్దగా నగ్గించుచు నిట్లనియె.

కేసటా ! ఆ బ్రాహ్మణుఁడు నిన్నుఁ గోరినమార్గము ధర్మవిరుద్ధమై యున్నది. నీవు ధర్మపత్నిగా సమంత్రకముగా సాదరముగా స్వీకరించిన దన్యకారత్నమును మఱియొకనికి భార్యగాఁ జేయుటయెట్లు ? ఈ పని రాజు వినిన శిక్షింపవచ్చును. అది యటుండె. నాసతీ తిలకము నిన్నుఁగాక యాతనికుమారు నంగీకరించునా ? రూపవతి నీ భార్యయేకాని యతని కోడలుకాదు. ఆ చిన్నది నిన్నుఁ గానక పరితపించుచుండును. నీవు వెంటనే యా గ్రామమరిగి పెద్దమనుష్యులకు జరిగినకథఁ జెప్పి యప్పడంతుకను వెంటఁ బెట్టుకొని రమ్ము. కావలసిన నేనుగూడ సహాయము వచ్చెదనని చెప్పిన సంతసించుచుఁ గేసటుం డయ్యా ! నాకు వారిగ్రామమేదియో తెలియదు. ఇందుల సాధనము మీరే చెప్పవలయునని యతని నభినుతింపుచుండెను.

ఇంతలో నాకాశమున నేదియోకోలాహలము వినంబడినది. అది యేమియని వారిద్దఱు నింగి దిసఁ బరికింపుచుండ నాకసమునుండి యొక పురుషుఁడు వారి యుండిరనున్న నర్మదానదిలో గుభాలునఁబడి మునుంగుచుండెను. తటాలున దుమికి విక్రమార్కుండా పురుషునిఁ గూడి బైకి లాగికొనివచ్చి యాయాసము తీయ నుపచారము గావించెను. ఆ పురుషుండు నేడతీరిన పిమ్మట నారయుగఁ దన వృత్తాంత మిట్లు చెప్పఁగను.

దర్పకుని కథ

అయ్యా! వినుండు. నాపురము వేణానదీతీరమున నొప్పు రత్నపురము. నేనొక ధనికుని కుమారుండ. నా పేరు దర్పకుండందురు. నేనొకనాఁడు సాయంకాలమున మా గ్రామ సమీపముననున్న వేణానదికిఁ బోయి కాలుజారి యందులోఁబడితిని. శరవేగముగా నా ప్రవాహము పోవుచుండెను. దైవికముగా నా చేతికొక దారువు దొరికినది. దానింబట్టికొని కొట్టుకొనిపోవుచుంటిని. రాత్రియెల్ల నా ప్రవాహ వేగంబునం బోయితిని. యెంతదూర మేగితినో తెలియదు. అట్టుకొట్టుకొని పోయిపోయి యొకచోట మారువడిలోఁ బడి యొడ్డునకుఁ జేరియున్న చెట్లగుబురులోఁ దగులుకొంటిని. అప్పుడు తెలతెలవారు చుండెను.

అందలియొక చెట్టుకొమ్మ పట్టుకొని మెల్లగా గట్టెక్కి నలుమూలలు పరికించి చూచితిని. ఆ ప్రదేశమంతయు మహారణ్యముగాఁ గనంబడినది. క్రూరసత్వముల యార్పులు వినంబడుచుండెను. ఆ భయంకరారణ్యములో నెటుపోవుటకుం దోచక తొట్రుపడుచు నొకమూలకుఁ గొంచెము దూరము నడచితిని. అల్లంతదవ్వులో నొక శూన్యచండికాయతనము నా కన్నులంబడినది. కంటకక్షుద్రమార్గముల నతిక్రమించి యెట్టకే నాగుడిలోనికిం బోయితిని. అందెవ్వరును లేరు. కర్తవ్యతా మూఢుండనై యందటునిటు తిరుగుచుండ నింతలో బ్రొద్దు గ్రుంకినది. ఒంటిప్రాణముతో నాఁకలి వేధింప నా గుడిలో నొక మూలఁబండుకొని యుంటిని.

ఇంతలో యోగినులు గొందఱు భయంకరాకారములతో నాకాశ మార్గమున నా దేవాలయములోనికి వచ్చి యొకమూల నున్న నన్నుం జూచి యట్టహాసముజేసి నీ వెవ్వడవు? మానిసభూమి కెట్లు వచ్చితివి? అని యడిగిన లేచి గడగడలాడుచు జేతులు జోడించి నే నిట్లంటి. దేవతా చక్రవర్తినులారా! మీకు నమస్కారము. నేను మీ చరణంబుల శరణంబు వేడితిని. మిము శరణంబుజేరిన నన్ను రక్షింపక తీరదు. నేను వేదవేదాంగములఁ జదివిన బ్రాహ్మణుని కుమారుండ. నాపేరు దర్పకుండందురు. కాలుజారి నదిలోఁబడి కొట్టుకొనివచ్చి యిందు గట్టెక్కితిని. మీరు నన్ను నాపాడకున్న నే నీయడవిలోఁబడి మడియవలసినదే యని పెద్దఎలుగున వారికి జాలిపుట్టునట్లు వేడుకొంటిని. వారికి నాపై ననుగ్రహము వచ్చినది. ఆరాత్రి నాకు గడుపునిండ భోజనము పెట్టిరి. నూత్నాంబరాలంకారణాదులచే నలంకరింపఁ జేసిరి. ఆ రాత్రి సుఖముగా వెళ్ళినది.

మఱునాఁడు వారిలో వారిట్లు సంభాషించుకొనిరి. మనము నేఁడు చక్రపురంబునందలి [illegible] పోవలసియున్నది. వీని నిందు విడిచిపోయితిమేని మృగములు [illegible]. మనము తిరిగి యెప్పుడు వత్తుమో తెలియదు. కావున వీని వెంటఁ [illegible] యెవ్వడనో యెఱిగి తిరుగవచ్చినప్పుడు తీసికొని వత్తము. అని నిశ్చయించి [illegible] నన్నొక [illegible]లో బెట్టుకొని గగనమున

తెగసిపోవుచుండిరి. ఆకాశమునుండి వారు భూలోకమునుఁ బరీక్షింపుచుఁ బోవుచుండ నొక నగరములో నొక ధనికునియింట వివాహ ప్రయత్నము జరుగుచుండుటం దిలకించి నన్నందుంచి యా యోగినులవ్వలఁ బోయిరి.

అయ్యజమానుని యింట నా రాత్రి వివాహము జరుప నిశ్చయించిరి. పెండ్లికూఁతురు మిక్కిలి చక్కనిది దానిపేరు సుమన. ఏ కారణముచేతనో యిది వఱకు నిశ్చయించిన పెండ్లికుమారుఁడు సుముహూర్తమునకు రాకపోయెను. ఆ పెండ్లికుమారుఁడు చక్కనివాఁడు కాడని వారిలోఁ గొందఱ కిష్టములేదట. అభినవ రూపలావణ్య శోభితుండనగు నన్నందుఁ జూచి యా యజమానుడు మొదటివాడు సమయమునకు రాకపోయిన కారణంబునంబట్టి నాని యంటీసు జనింప నాప్తులతో నాలోచించి వీనిని మనయింటికి భగవంతుఁడే తీసికొనివచ్చెనని సంతసించుచు నాకుఁ జెప్పి మంగళస్నానములు చేయించి యా సుమనను నాకు వివాహము గావించిరి.

మహాత్మ్యసిద్ధమైన భోగములను మఱియుచు నేను వారింటనుండఁగా నొకనాఁటి రాత్రి మరల నా యోగినీబృందము చక్రపురమునుండి వచ్చుచు నాయున్న యునికి తెలిసికొని నన్నెత్తికొని యాకాశమార్గంబున బోవుచుండిరి. అప్పుడు మఱి యొక యోగినీగణము వారికెదురు పడియెను. వారికిని వీరికిని మాటలు గలియక జగడము వచ్చినది. అందు యోగినీగణములు రెండును ముష్టియుద్ధము ప్రారంభించినవి. ఆ గడబిడలో నేను వారిచేయిజారి యిందుఁ బడితిని. నీటిలో బడుటచే బ్రతికితినికాని లేనిచోఁ జచ్చువాడనే. మీరు నన్ను యాపదనుండి తప్పించిరి. అకారణబంధులైన మీ యుదంతముగూడ వినిపింపుడు సంతసించెదనని చెప్పిన విని నవ్వుచు విక్రమార్కుం డిట్లనియె.

మీ యిరువుర చరిత్రము నొక్కపోలికగనే యున్నది. మీ యిద్దరు చక్కని ముద్దుగుమ్మలం బెండ్లియాడిరి కాని వారి కులశీల నామంబు లెట్టివో యెఱుగరైతిరి. అని పలుకుచు గేసటుని వృత్తాంత మంతయు నతనికి జెప్పించెను. ఇరువురు నొండొరులం బోలియుంటిమని మైత్రిగలుపుకొని యాపదపాలు గాకుండ నిరువురఁ గాపాడినవాఁ డాతండే యని యెఱిఁగి విక్రమార్కుని స్తుతింపుచుఁ బుణ్యపురుషా! మాకు మా భార్య లెందుండిరో తెలియదు. ఇప్పుడు మేమేమి చేయవలయును? కర్తవ్య ముపదేశించుఁడని వేడుకొనిరి.

నేనొక పనిమీఁద బోవుచున్నాను కానిండు. మిమ్ము భార్యలతోఁ గలిపియే పోయెదం గాక నడువుఁడని యా యా గ్రామముల గురుతులు మఱియు మఱియు విని యుత్తరమార్గంబునబడి పోవుచు వారితోఁ గూడ గొప్ప పయనములు సాగించెను. ఒకనాఁడు సింహళంగాలమున కొక యగ్రహారమునకుఁ బోయి యొక గృహస్థుని యెఱుగ విడిది బసఁగొనిరి.

అప్పుడా యగ్రహారమున గొప్ప వివాహము జరుగుచుండును. ఆ పెండ్లికి

నానాదేశములనుండి బ్రాహ్మణులు పెక్కండ్రు వచ్చియుండిరి. అనేక మహోత్సవములు సేయుచుండిరి. నాఁడు రెండవదివసము రాత్రి యేదియో నాటక మాడింపఁ దలంచుకొని భోజనములు పెందలకడ గావింప గ్రామస్థులఁ బిలుచుటకు బంధువులు కరదీపికలతో బయలుదేరి తిరుగుచు నా పరదేశుల ముగ్గుర నొకయరుగుమీఁదఁ జూచి రెండు రెండు వంటలైనవి. నేఁడు పెందలకడ భోజనములు కావలసి యున్నవని లేపుటయు వారు మేము పరదేశులము, మాదీయూరు కాదని యుత్తరము చెప్పిరి.

అయ్యో! మీరు పరదేశులైన నేమి? ఇందా భేదము లేదు. మీరు తప్పక భోజనమునకు రావలయును. మా యజమానుఁడు బంధువులకన్న పరదేశులనే యెక్కువగా మర్యాదఁజేయును. తప్పక రావలయునని గట్టిగా నిర్బంధించి యప్పుడే వారిం బెండ్లి వారింటికిఁ దీసికొనిపోయి మణిపట్టములిచ్చి యొకచోటఁ గూర్చుండబెట్టిరి.

భుజించునప్పుడు కేసరుఁడు విస్తరిలో వడ్డించిన పదార్థములఁ జూచి యచ్చెరువందుచు దాపుననున్న యొక బాలునితో నయ్యా! ఈ యజమానుం డెంత భాగ్యవంతుఁడేమి? ఇన్ని పిండివంటలు చేయించెనని యడిగిన నతం డిట్లనియె.

ఈతండు మొదట దరిద్రులలో దరిద్రుఁడు. దైవికముగావచ్చి వారింటఁ గాంచనవర్షము గురిసినది. ఇప్పు డితనికిఁ జాలిన భాగ్యవంతుఁ డీ దేశములో లేడు. విను మితని కుమార్తె యెత్తు బంగారము కన్యాదాన సమయంబున చూచి వరున కిచ్చుటయేకాక మితిలేని కట్నము లర్పించెను. కూఁతురు పుట్టినప్పు డట్లు మ్రొక్కుకొనెనఁట. దాని యాచించుటకై విక్రమార్క మహారాజు నొద్దకుఁ బోవుచుండ దారిలో నెవ్వఁడో సిద్ధుండు గనంబడి రసాయన మిచ్చెనఁట. దానివలన లోహము లన్నియు బంగార మగుచున్నవి అని చెప్పుకొనుచున్నారు. వీరికి బంగారమునకుఁ గొదవ యేమి? అట్లు జరిగిన నేనింతకన్న నెక్కువగా బిండివంటకములఁ జేయింతునుగా.

అది యట్లుండె. పీతాంబరము ధరించి నేతి నొడ్డించు నా పాఱుం జూచితివా! అతఁడే కన్యాదాత. వాని కెన్ని యేండ్లుండునో చెప్పుకొనుదని యడిగిన గేసరుండు పూర్ణ యౌవనములో నున్నవాఁడు ముప్పది యేండ్ల లోపువాఁడని చెప్పెను. పక పక నవ్వుచు నాయనకుఁ దొంబదియేండ్లున్నవి. ఆ సిద్ధునివలననే వీనికి యౌవనముగూడ సంప్రాప్తించినది మున్ను జూచిన వారీతని నిప్పుడు చూచిన మిక్కిలి వెఱఁగుపడక మానరు. అని వాని వృత్తాంత మంతయుఁ జెప్పెను.

విక్రమార్కుండు ఆ విప్రుని బరికించి చూచి రసరసాయన ప్రభావముల నగ్గించుచు నా వస్తువులు సత్పాత్రహస్తంబునం బడినందులకు మిక్కిలి సంతసించెను. భోజనానంతరము వారు ముగ్గురును వెనుకటి యరుగుదగరకుఁబోయి పండుకొనిరి. ఆ సమయంబున మణికొండలు విప్రు లవ్వలి యరుగుమీఁదఁ బండుకొని యిట్లు సంభాషించుకొనిరి.

దీక్షితులు — సోమయాజులుగారూ! మీరు చాల దూరమునుండి వచ్చితిరి గదా కన్యాదాత మిమ్ము బాగా సత్కరించెనా?

సోమయాజులు — దీక్షితులుగారా! కన్యాదాత చాల తెలిసినవాఁడు. కన్యాదాన సమయంబున విద్వాంసులన్న వారికెల్ల సువర్ణదానము గావించెను. దూరమునుండి వచ్చితిననియో గొప్ప సంస్కారి ననియో నాకు నేఁబది తులముల యెత్తుగల బంగారు గంటమునిచ్చెను.

దీక్షి — మీ కిచ్చినది తక్కువయే? విశ్వపతి శాస్త్రికి బంగారుగుసపమునే యిచ్చెనఁట. ఇదంతయు రసాయన ప్రభావమని చెప్పుచున్నారు. ఇవి చివరి కినుప ముక్కలై పోవునేమో!

సోమ — అలాగునా? అందరకన్న నాకే యెక్కువగా నిచ్చెనని తలంచుచుంటి నట్లయినఁ గన్యాదాత తారతమ్య మెఱుఁగనివాఁడే.

దీక్షి — సరి సరి. విశ్వపతియనఁగా సామాన్యుఁడనుకొంటిరా యేమి? ఆరు శాస్త్రములు క్షుణ్ణముగా నెఱింగిన ప్రోడ. ఆ బూవియందు లోపములేదు.

సోమ — చివరకు మీరనసట్టివి యన్నియు నినుపముక్కలై పోవునేమో?

దీక్షి — ఏది యెట్లయిన నీరీతి నిడువఱకు మన బ్రాహ్మణులలో నిచ్చిన వారు లేరు. మా యగ్రహారములో రత్నపాదుఁడను బ్రాహ్మణుఁడుగూడ గూతురు వివాహమునకు విద్వాంసుల సత్కరించెగాని సంసారిపక్షముగా నున్నది.

సోమ — మీ దేయూరు.

దీక్షి — నర్మదానది కవ్వలనున్న మణిసౌధమను యగ్రహారము. పాపము మా రత్నపాదునకు గొప్ప యాపదయే తటస్థించినది అల్లునితో గూఁతురు నత్తవారింటి కనుపుచుండ దారిలో నర్మదానదిలో బడి యల్లుండు మృతినొందెనఁట. రూపవతి పుట్టినది. దాని చక్కఁదనము దాని గుణము మిగుల స్తోత్రపాత్రములు. దాని కైదువతనము కొఱఁతగాజేసిన భగవంతుని నిందింపవలసినది.

సోమ — సరి సరి. మా గ్రామములో నిట్టివింతయే జరిగినది. సుందరసేనుఁడను బ్రాహ్మణుండు తనకూఁతురు సుమనయను దానికి వివాహ ప్రయత్నములు చేసి తొలుత నిశ్చయించిన వరుండు రాకపోవుటచే నెక్కడనుండియో వచ్చిన యొక బ్రాహ్మణకుమారున కిచ్చి పెండ్లి జేసెను. ఆ మఱునాఁడే యాత డెందుఁబోయెనో తెలియదు. పెండ్లికూఁతురు భర్తగసంబరసందులకు మిక్కిలి దుఃఖించుచున్నది. తరువాత నేమి జరిగినదియో నాకుఁ దెలియదు. ఇంతలో నీ వివాహమునకు వచ్చితిని.

సోమ — మనుష్యు మెఱుగ మెఱుంగనివానికిఁ బిల్ల నిచ్చిన నేమిజరుగును? అందులకే మనవారు కలసిన సంబంధములే చేయుమని చెప్పుచుందురు.

దీకి — అదిగో మృదంగధ్వని వినంబడుచున్నది. నాటకము ప్రారంభించిరి కాఁబోలు. మీరు చూడవత్తురా నేను బోవుచున్నాను బాబూ.

సోమ — నా కాయాసముగా నున్నది రాలేను.

అని వారు మాట్లాడికొనిన మాట లాలించి విక్రమార్కుండు బాగు బాగు. వీరి మాటలవలన రూపవతీ సుమనః గ్రామనామములు దెల్లమైనవి. వీరిని భార్యలతో గలుపుట యీమాటు సులభమేయని యాలోచించుచు వారిపలన మఱల నా గ్రామములకు దారులడిగి తెలిసికొని యా బార్ర క రిద్దరికిఁ జెప్పి నేను రేపా రెండు గ్రామములకుఁ బోయి మీ భార్యల తావుల దెలిసికొనివచ్చెద. మీరిందే యుండుడు. కాలినడకం బోయిన జాలదినములు పట్టును. అశ్వయానమున నాలుగు మూఁడు దినములలోఁ జూచి వచ్చెదనని చెప్పి యా రాత్రి గడిపి మఱునాఁడు గుర్రమెక్కి యరుగఁబోవు సమయంబున నేమిటికో యా కన్యదాత యా వీధికి వచ్చి గుర్రమును గురుతుపట్టి తనకు రసరసాయనము లిచ్చిన దివ్యపురుషుం డితఁడే యని గ్రహించి విక్రమార్కుని బిగరగా నాలింగనము జేసికొని మహాత్మా ! ఈ వైభవమంతయు నీ దానమహత్వము ననే కలిగినది. నే నెట్టుంటినో చూచితిరా ? మీరు సమయమునకు వచ్చితిరి. మా యింటికి రండని ప్రార్థించుచు నందున్న వారికెల్ల నతని వృత్తాంతము వెల్లడించెను.

జనులు గుంపులుగా మూగికొని వింతగాఁ జూడఁ దొడంగిరి. అప్పుడు విక్రమార్కుఁ డాలోచించి అయ్యా ! నేను మీ రెవ్వరో యెఱుఁగను. నేను మీ కేమియు నీయలేదు. నన్ను మీరు మఱియొకరనుకొను చుంటిరని గద్దించి పలికి గుర్ర మెక్కి యవ్వలికిం బోయెను.

అని యెఱింగించి మణిసిద్ధుం డవ్వలికథ తరువాతి నివాస దేశంబున నిట్లు చెప్పఁదొడంగెను.

207 వ మజిలీ

విక్రముని దేశయాత్ర కథ

మాణిభద్రుడు — ప్రేయసీ ! నీ యక్కకూఁతురు త్రిపురసుందరికి వివాహ సన్నాహ మంతయుం గావించి విక్రమార్కునిం దీసికొని వత్తునని జెప్పి యూరక వచ్చితివేల ? ఇంతకాల మెం దుంటివి ?

మదనమంజరి — ప్రాణేశ్వరా ! నే నిందుండి యుజ్జయినీపురంబున కరిగితిని. అమ్మహారాజు గ్రామములో లేకపోయెను. ఉత్తరదేశమందలి వింతవార్తయేదియో విని దానింజూచుటకై బయలుదేరి దేశాటనము జేయుచున్నాఁడని వింటి. వెంటనే యతనిజాడలు దీయుచు నేనును వెనువెన్క నాతఁడు దిరిగిన దేశము లన్నియుం దిరిగితిని. ఆహా ! ఆ మహారాజు గావించిన చర్యలు వినిన మఱియు విస్మయము గలుగు చున్నది.

మాణీ— తచ్చరిత్రములు విన నాకును మేను గగుర్పొడుచుచుండును. వింతయైన చర్యయేదేని గలిగిన వక్కాణింపుము.

అంతటయు మదనమంజరి యిట్లు చెప్పఁదొడంగెను.

విక్రమార్కుండు తన పేరెవ్వరికిఁ జెప్పకుండ దేశాటనముఁ జేయుచుండెను. ఒకనాఁ డొక గ్రామప్రాంత దేశమునుండి యరుగుచు జనశూన్యమైన గొప్ప తటాకగర్భమును గాంచెను. మిక్కిలి లోతగు నాగోతిలో నాలిచిప్పెడు నుదకమైన లేదు. ఎటు జూచినను రెండు క్రోశముల వైశాల్యమున్నది. ఆ నిర్జలతటాకముఁ జూచి యతండు మిక్కిలి వెఱగుపడుచు నీకాసార మింతలోతు గలిగియు నుదకము లేక పోవుట వింతగా నున్నది. ఇందుల కేదేని కారణ ముండకపోదు విచారించెదంగాక యని తలంచి యాగోతి కడపటి నడుచుచుఁ దన్మధ్యభాగంబున నొప్పుచున్న విష్ణ్వాలయముఁ జేరి యచ్చెవ్వనకు నమస్కరింపుచు నందలి విశేషములఁ బరికింపుచుండ నొక శిలాశాసన మతనికి గనంబడినది. దానిం జదువ నిట్లున్నది.

ఈ చెఱువు మహాభాగ్యవంతుఁడగు వర్తకునిచేఁ ద్రవ్వింపఁబడినది. దీనిం ద్రవ్వుచుండ భూమిలో నీవిష్ణ్వాలయము బయల్పడినది. అతఁ డీదేవాలయమును బాగుపరచెను. తటాకములో నెంతవర్షము గురిసినను చిప్పెడు నీరైనను జేరదు. చేరినను నిలువదు. ముప్పదిరెండు గుణములు గల మహారాజు శిరోరుధిరంబున నీభూమిందడిపెనేని తటాకము జలపూరితము గాఁగలదు. అని యాకాశవాణివలనం దెలియఁబడినది. అట్టి గుణములుగల పుణ్యాత్ము లక్షసాహసము గావించిరేని పెక్కండ్ర కుపకారము. ఈ మరుభూమి నీరులేక ప్రజలు బాల యిబ్బంది పడుచున్నారు

శ్లో॥ శతమపి శరదాం ప్రతిపాలితం ధారయిత్వా
శయన మధిశయానః సర్వథా నాశమేతి
సులభవిపది దేహే సూరిలోకైరనిన్త్యే
నవిదధతి మమత్వం ముక్తికాంతోత్సుకాస్తే.

నూఱేండ్లు బ్రతికినను శరీర మెప్పటికైన నాశనముఁ జెందకుండదుగదా ? బుద్బుదమువలె క్షణభంగురమైన శరీరమున ముక్తికాంతాసక్తులగు విద్వాంసులు మమత్వము వహింపరుగదా ?

అని యున్న శాసనము ముమ్మారు చదివి యామహాపాలుండపార సంతోషముతో సత్తటాకగర్భ ప్రదేశంబున నొప్పు పుండరీకాక్షుం బూజించి యోమహానుభావ! ద్వాత్రింశల్లక్షణ యుక్తుండగు పురుషుని కంఠరక్తంబభిలషించితివట. ఇదిగో నా శిరంబు నరికి కొనుచున్నాను. మదీయకంఠ రుధిరంబునఁ దృప్తుండవై తటాకంబును జలపూర్ణము చేయుమని పలుకుచుఁ గత్తి నెత్తి కంఠమును గోసికొనఁ బోవుసంతలో లక్ష్మీనారాయణుఁడు ; నిలు, నిలు. నీసాహసమునకు మెచ్చుకొంటిని. వరంబులం గోరుకొను మని చేతి పట్టుకొని యడిగిన నమస్కరించుచు మహాత్మా ; నాకేకోరికయును లేదు.

ఈ తటాకము సంతతము మధురజలపూరితమై యుండునట్లు చేయుటయే నా యభీష్టమని యతండు ప్రార్థించుటయు లక్ష్మీధవుండు నరేంద్రా ! నీవు తీరకంబుఁ జేయుము. కాసారంబు అవ్వారిగ వారి పూరితంబుగాఁ గలదని యానతిచ్చెను. విక్రమార్కుండు గట్టెక్కిన సుమహార్ఘమునందే యాగర్భమంతయు నమృత పూరితంబై యాహ్లాదము గలుగఁ జేసినది. అందలి వారెల్ల నతఁడు విక్రమార్కుండని యెఱింగ కన్నను తత్సాహసగుణంబు పెద్దగా నగ్గించిరఁట. అమ్మహారాజు వారికిట్టి యుపకారము గావించి యవ్వలఁ బోయెనఁట. వింటిరా ! అతం డెటువంటి సాహసుఁడో ! ఇది యొక్కటి యేనా ? ఈలాటివెయ్యి లనేకములు గావించెను. తన ప్రాణముఁ దృణముగానైనఁ జూచుకొనఁడు.

ఒకచోఁ దప్తతైలంబునఁ బడి మన్మధసంజీవిని దేవతం బ్రత్యక్షముఁ జేసి కొని భూసురకుమారున కర్పించెనఁట. మఱియొకచోట వేణు వివరములో బ్రహ్మరాక్షసావేశితయగు యువతిని విడిపించి రక్షించెనట.

మఱియు శైవాలక శైలప్రాంతమందలి పలాశ నగరమను నగ్రహార వాసులగు భూసురులు ఏకచక్ర పురవాసులు బకాసురునకు వలె నపర్వతాగ్ర వాసియగు రాక్షసునకు నిత్య మొక్కొక్కఁడు పోయి యాహారమగునట్లు నియమముఁ జేసిరఁట. విక్రమార్కుండొకనాఁ డాయగ్రహారమున బసజేసి కానున్న బ్రాహ్మణకుమారునకుం మఱునాఁడు వంతు వచ్చినదని గ్రామాధికారులు వార్తఁ బంపుటయు వారు దుఃఖింపుచుండ నోదార్చుచుఁ దానా దానవున కాహారముగాఁ బోయి వధ్యశిలపైఁ గూర్చుండెనఁట. అంతలో నారాక్షసుఁ డరుదెంచి దరహసితవదనారవిందుండై యందుఁగూర్చున్న విక్రమార్కుం గాంచి మహాసత్త్వుఁడా ! నీ వెవ్వఁడవు ? ఆసన్న మరణుండవయ్యు నించుకయు విచారము లేక సంతోషముతో వసించితివి. కాఁబోవుపని యేమియో యెఱుఁగుదువా ? అని యడిగిన నతండు నవ్వుచు నిట్లనియె.

దానవేంద్రా ? నీకీ ప్రశ్నాయాసముతోఁ బనియేమి ? నేను బరార్థమై శరీరమును విడుచున్నాను సంతోషము గాక విచారమేలఁ గలుగును. అగ్నిసాత్కృతముగా నున్న నా దేహమును భక్షించి నీ యాఁకలి యడంచుకొనుము. నాకుఁ బుణ్యము రాఁగలదు. అని యుత్తరమిచ్చుటయు నోహో ? ఇదివఱ కెవ్వఁడు నింత ధైర్యముగాఁ బలికినవాఁడు లేఁడు. వ్యధఁ జేసినతోడనే యెట్టివాఁడును మున్నే చచ్చిన వధదుఃఖమును సహింపక నిర్లక్ష్యముగా శరీరమును విడుచుచున్నాఁడు. ఇట్టి సాధుపురుషుని భక్షించిన నాకు జీర్ణముకాదు. వీని ముట్టఁగూడదని తలంచుచు నతని కిట్లనియె.

ఓ మహాపురుషా ! నీవు పరార్థమై శరీర మర్పించుచుంటివి. కావున శ్లాఘనీయుఁడ వైతివి. నీగుణమునకే మెచ్చినవాఁడ. వరంబు వేఁడు మిచ్చెదనని యడిగిన

సంతసించుచు నతండు వయస్యా ! నీవు నాయందు దిష్టము గలవాఁడవైతేని యిది మొదలు మనుష్యుల హింసించుట మానవలయును.

శ్లో. యథాచ తే జీవిత మాత్మనః ప్రియం
తథా పరేషామపి జీవితం ప్రియం
సంరక్ష్యతే జీవిత మాత్మనో యథా
తథా పరేషామపి రక్ష్య జీవితం

నీదేహము నీకెంత ప్రియమో యితరుల దేహము వారికింత ప్రియముగా నుండదా ? ఇతరుల దేహములు భక్షించి నీవు నీదేహమును గాపాడుకొనుచుంటివి. ఇది యెంత యనుచితమైన పనియో యాలోచింపరాదా ? ఆ ఫలములు తినినఁ బొట్టనిండదా? ఈ హింసావృత్తము మాను మిదియే నా యుపదేశమని పలికిన సంతసించుచు నారాక్షసుఁ డట్టి వరమిచ్చి యవ్వలకుఁ బోయెను. విక్రమార్కుండు నట్లు బ్రాహ్మణరక్షణము గావించి యటఁ గదలి మఱికొంత దేశము పోయెను.

అమ్మహారాజు జీమూతవాహనసదృశకృత్యము లనేకములు గావింపుచుఁ దిరిగి దిరిగి పాతాళలోకమున కరిగి బలిచక్రవర్తిచే సన్మానితుండై రస రసాయనములఁ గానుకగాఁ బడసి వాని బ్రాహ్మణార్పితము గావించి భార్యావియోగచింతాసంసక్తచిత్తులైన కేసట దర్పసులను విప్రకుమారుల భార్యల వెదకి తెచ్చి వారితోఁ గూర్చి తరువాత మఱికొన్ని దినంబులకు సూర్యగిరిం జేరెను. నే నానృపాలుని వెనువెనే పోవుచుంటిని. క్రమంబున నేనుగూడ సూర్యగిరి కరిగితిని. జాము ప్రొద్దునప్పటికి నే నాతటాకముదాపునకుఁ బోయితిని.

జనులు గుంపులుగాఁ గూడికొని వింతగాఁ జెప్పుకొనుచు దుఃఖములఁ బొందు చుండిరి. నే నదియేమని యడుగఁగా గొందఱిట్లనిరి. పాప మొక చక్కని పురుషుం డెవ్వఁడో రాత్రి కిదేవాలయమునకుఁ జేరెను. కాంచన స్తంభవృత్తాంతమడుగ నెందులకో యనుకొంటిమి. నేఁటి యుదయమున లేచి యీ తటాకములో స్నానముఁ జేసి యర్కప్రతిష్ఠితంబగు శివలింగంబుఁ బూజించి యఘమర్షణము జపించుచు సూర్యోదయమువఱకు నీసోపానములఁ గూర్చుండెను.

అంతలోఁ గాంచనస్తంభంబు వాడుకప్రకారము జలమునుండి బయలుదేరినది. రెండు మూఁడు బార లెత్తెదిగినతోడనే వలదు వలదు భస్మమగుదువని యరచుచుండ వినిపించుకొనక గుభాలునఁ బోయి యాస్తంభాగ్రమున నున్న పీఠంబునం గూర్చుండెను. అందఱము చూచుచునే యుంటిమి. ఏమి చేయఁగలము. అతివేగముగా నాస్తంభ మెదిగిపోవుచుండ వారింప నెవ్వరిశక్యము !

అదిగో స్తంభము బాలసూర్యకము పోయినది. ఉపరి గగనంబునందలి [illegible] భస్మము చేయును. పర్వతసమానమైన [illegible] నిలుచునా ! ఈపాటికే భస్మమైయుండును.

ఆమాటలే చెప్పుకొనుచున్నారము. అతఁ డేదేశస్థుఁడో తెలియదు. వినోదముగా గుఱ్ఱముపైఁ గూర్చుండుట యనుకొనెను కాఁబోలు : భార్యాపుత్రులతోఁ బోట్లాడి బల వంతమునఁ జావ నరుదెంచెనా అని యక్కడివారు నా కా తెఱంగెఱింగించిరి.

అప్పుడు నా హృదయంబునఁ జింతావిస్మయసంభ్రమంబు లావిర్భవింప నేమిఁ జేయుటకుఁ దోచక తొట్రుపడుచు నిట్లు తలంచితిని. అక్కటా ! అనేక కోటి యోజనముల దూరములో నున్నను సూర్యాతపము సంతాపము గలుగఁ జేయుచుం డును. దాపునకుఁ జేరిన లోహములనైన భస్మముఁ జేయఁగలదె. ఈ స్తంభంబు మిట్ట మధ్యాహ్నము సూర్యునంటియే వచ్చునట యితం డెట్లు జీవింపగలఁడు ? అయ్యో ? ఇట్టి పరోపకారపారీణున కీ దుర్మరణము గలుగవలసి వచ్చినది. ఈ పుణ్యపురుషు నలకాపురమునకుఁ దీసికొనిపోయి యెంతయో యుత్సవము సేయవలయునని తలంచి యుంటి నేదియు లేకపోవును గాఁబోలు. అట్టి పని జరుగదు. ఈ మహాత్ముని దేవ తలు రక్షింపరా ?

సూర్యుఁ డీతని సద్గుణంబులు వినియుండఁడా : అదివఱ కితఁడు కావిం చిన సాహస క్రియలెన్ని సటి పెద్దదియా ? వీని కేమియు భయములేదు. సాయంకాల మున నీ సుకృతి దర్శన మగునని తలంచుచు నా దేవళముముందర నిలువంబడి చూచు చుంటిని.

ఈతని నీవెఱుంగుదువాయేమి ? పరితపించు చుంటివని యందలివారలు నన్నడుగ నేనిట్లంటి. ఈతని నేనె కాదు. పేరుచెప్పిన మీరుగూడ నెఱింగియుందురు. ఇట్టిసాహస మెవ్వఁడు చేయగలఁడో తెలిసికొనలేరా ?

సీ. బలిమిభేతాళునిఁ బట్టి తెచ్చిన మేటి
తను వంబ నుట్టిగోసిన ఘనుండు
తప్తతైలోరుపాత్రమున దూఁకిన పిఁయఁ
దడిగిన తను విచ్చినట్టి దాత
గౌరకత్త మర్పించి గ ర్భము ఖరి సం
పూర్ణంబు జేసిన పుణ్యమూర్తి
తలఁగోసి బలియిచ్చ ద్వాదశ ర్తిలా
వ్రగహంబుగనెన ప్రఖితయశుఁడు

గీ. రస రసాయనములను సిద్ధిస్వయముగ ధ
రామరున కిచ్చినట్టి మహావదాన్యుఁ
డిఁక నా ప్రమర్కమార్క్య నరేంద్ర చక్ర
వ [illegible] సాహసముల నెవ్వఁడిఁకఁ గలుగు ?

అతండు [illegible] గమాద్యుండని చెప్పినంత విని యందలి వారెల్ల హాహాకార ములు గావింపుచు [illegible] యెన్ని [illegible] గాని యుపేక్షించితిమి. ఆతండని యెఱింగిన

నడుమనే పోయితిమా? అయ్యయ్యో! వృధగా నెట్టి సుకృతి యాపద పాల్పడియెను? ఈ గ్రామమందున్న బ్రాహ్మణుల కేమియు వసతులు లేవు. ఇందలి భూమి పండదు. కడుపునిండ నన్నము లేక బాధపడుచున్నాము. ఎప్పుడో విక్రమార్కుని కడకుఁ బోయి మా బాధలు చెప్పుకొనవలయునని తలంచుకొను చుంటిమి. ఇఁక మా యాపద లెట్లు పోవును? యని యందలి బ్రాహ్మణులు దుఃఖింప వారించుచు నిట్లంటిని.

ఆ మహాత్మున కేమియు భయములేదు. చెక్కు చెదరక పుటము పెట్టిన బంగారమువలె మెఱయుచు సాయంకాలమున కిందు రాఁగలఁడు మీరా నృపతికి క్షేమ కరముగా సూర్యనమస్కారములఁ గావింపుండుఁడని ప్రోత్సహించితిని. వా రత్యుత్సాహముతోఁ బెద్ద యెలుంగున నరుణస్తోత్రములు గావింపుచుండిరి. సాయం కాలము వఱకు నందలి వారిలో నొక్కండైన నక్కడ కదలిపోలేదు. భుజింపలేదు. తదాగమనం బభిలషించి ధ్యానించుచుండిరి. అంతలోఁ బద్మినీకాంతుం డపరగిరితట నికటమున కరుగుటయు నాసువర్ణస్తంభంబు క్రమంబున హ్రస్వమై తటాకములోనికిఁ దిగుచుండెను. అప్పుడు.

క. పుటమిడిన పైడివలె వి
స్ఫుటతర తేజమున వెలుఁగుచును కంబము చ
క్కటిఁ గనుఁగొన్న నృపుఁ డెం
గటఁగని పూర్ణధ్వనుల గగనమంట జయుల్.

కరతాళములు వాయించుచు నతని విసుతింపుచుండ నమ్మహాత్ముఁ డాస్తంభాగమునుండి తటాకాంతరమునందలి మంటపమునఁ దిగి వచ్చుచుండ నందలి బ్రాహ్మణసంఘంబులెల్ల మూఁగికొని జయవిక్రమార్కభూపా! యని యరచుచు నొకచో నిలువంబెట్టి యిట్లు విన్నవించుకొనిరి.

మహారాజా! నీవు విక్రమార్కుండవని యెఱుఁగక ప్రొద్దుట నుపేక్షగాఁ జూచితిమి. ఆమె వలన నీ వృత్తాంత మంతయుం దెలిసికొంటిమి. ఈ గ్రామములో నూఱు బ్రాహ్మణ గృహంబులు గలవు. ఒక్కనికిఁ గడుపునిండ భోజనము కుదరదు. మేమందఱము మీకడ కరుదెంచి మాయిక్కట్టులఁ జెప్పుకొనవలయు నని తలంచుకొను చుంటిమి. పెరటిలోనికిఁ గల్పవృక్షము వచ్చినట్లు నీవే మాచెంగట కరుదెంచితివి. ఇఁక మా దరిద్రములు పటాపంచలై పోఁగలవు. సూర్యునిం జూచినఁ జీఁకటులు నిలుచునా? మహాత్మా? మా యూరిలోనికి రమ్ము. భార్యాపుత్రులతో మేమెట్లు బాధపడుచుంటిమో చూడుము. అని దీనులై వేడుకొనఁగా నాలించి విక్రమార్కుండు చేతులెత్తి యిట్లనియె.

బ్రాహ్మణోత్తములారా! మీకు నమస్కారము నేను మీ దరిద్రము విన జాలను. ఇదిగో యీ రత్న కుండలములు రెండును మత్సాహసమునకు మెచ్చుకొని సూర్యుండు నాకుఁ గానుకగా నిచ్చెను. ఇవి నిత్యము రెండు బారువుల బంగార

మిచ్చుచుండునంట. దీని నిప్పుడు మీకర్పించుచుంటిని. దీనవచ్చిన బంగారము మీ యగ్రహారస్థు లందఱుఁ బంచికొని భుజింపుడు. కొంతవట్టు మీ కష్టములు దీరవచ్చును. మీ కిచ్చుట కింతకన్న నిప్పుడు నాయొద్ద నేమియును లేదు. అనుగ్రహించి నన్నుఁ గృతార్థుం గావింపుడు.

అని వేడుకొనుటయు నోహో! ఇంతకన్న నధికమేమి కావలయును. మమ్ముఁ గూడఁ జక్రవర్తులఁ గావించితివని వారు స్తోత్రములు సేయుచుండ నాకుండలములు బ్రాహ్మణార్పితముఁ గావించి యటఁ గదలి తన గుఱ్ఱమున్న చోటికిం బోయి యెక్కఁ బోవు సమయంబున నే నెదుర నిలువంబడితిని. నన్నుఁ జూచి చిఱునగవుతో రాజు ఓహో! నీవు మదనమంజరివి కావా? ఇచ్చటి కెట్లువచ్చితివి.

నేను — దేవరవారు మున్ను నాకిచ్చిన వరము మఱచిపోయి దేశాటనము జేయుచున్నారు. ఆ మాట జ్ఞాపకము జేయుటకై వచ్చితిని.

రాజు — ఏమి వర మిచ్చితిని?

నేను — మాయక్కఁ గాంతుఁడు త్రిపురసుందరిని రెండవభార్యగా స్వీకరింతు మని యభయహస్త మీయలేదా?

రాజు — ఇందులకై యింత ప్రార్థనయేల? అట్లే స్వీకరింతునుగా,

నేను — మిమ్ముఁ జూడ దేవలోకవాసు లందఱు నుత్సాహము జెందుచున్నారు. ఈ దారి నలకాపురమునకు దయజేయుఁడు.

రాజు — (నవ్వుచు) దేవలోకములలో నాటకము లాడి నన్ను బెద్దగాఁ బొగడుచుంటివఁట. ఆ వార్తలు నాకుఁ దెలియుచున్నవి. సిగ్గగుచున్నది.

నేను — నేఁ జెప్పనేల? నాఁడు మీరు కాపాలికునిఁ బరిభవించిన విషయము కుబేరుఁడెఱుఁగఁడా? మహేంద్రుఁ డెఱుఁగఁడా? బృహస్పతి యెఱుఁగఁడా? పరమేష్ఠి యెఱుఁగఁడా? వారందఱు తమ వలనఁ గాదని చెప్పలేదా? బ్రహ్మ మీకతకుఁ బొమ్మని యెఱింగింప లేదా?

రాజు — సరిసరి అదియొక ఘనకార్యమనియే తలంచుచుంటిరా?

అది యొకటనేలా? ఇటీవల మీరు గావించిన సాహస వితరణాది గుణగణంబులు వేల్పులకుఁ దెలియవలే దనుకొనుచుంటిరా? బలివాకిలిఁ గాచికొనియున్న శ్రీమన్నారాయణుండు మీ చేతులు బట్టి తీసుకొనిపోయి బలిపీఠముకడఁ జేర్చిన వార్తలు దేవలోకములన్నియు వ్యాపించినవి. రసరసాయనములు వృద్ధ భూసురున కిచ్చిన మాట విని కల్పవృక్ష మాకు రాల్చుచున్నది. మహారాజా! నే జెప్పనేల?

రాజు — అది నీ కృతజ్ఞతా లక్షణము పోనిమ్ము. మఱియు నేను మిత్రులతోఁ జెప్పకుండ నీ సంభంబు వార్త విని వచ్చితిని. వారు నా జాడఁ దెలియక పరితపించుచుందురు. నేనింటికిం బోయి వారిం గలసికొని పిమ్మట మీ లోకమునకు వచ్చెద.

నేను—మహారాజా ! మీరు గుఱ్ఱముపై హుటాహుటీ పయనంబున బోయినను నాలుమాసములు పట్టును. మా యక్షిణీ ప్రభావంబున గుఱ్ఱముతోఁగూడ మిమ్ము రెండు గడియలలో నుజ్జయినీ పురంబు జేర్చెద నంగీకరరింతురే ?

అనుటయు సమ్మహాత్ముం డౌను. నీ ప్రజ్ఞ మున్ను నే నెఱింగి నదియే. నన్ను గడియలో మలయవతి నగరముజేర్చి తెల్లవారకుండ వెండియు నింటికిం దీసి కొని వచ్చిన నేర్పరివి. అల్లెరావింపుమని కన్నులు మూసికొనియెను. అశ్వసహిత ముగా రెండుగడియలలో నా నరేంద్రు నుజ్జయినీనగరము జేర్చితిని. వెండియుఁ బది దినములలో రమ్మని నాజ్ఞ యిచ్చుటయుఁ తనాపతిపడసి యిందు వచ్చితినని మదన మంజరి భర్తను దనపోయివచ్చిన వృత్తాంత మంతయు నెఱింగించినది.

అని తెలిసి మణిసిద్ధుం డవ్వలి కథ తదనంతరావసథంబున నిట్లు చెప్ప దొడగెను.

208 వ మజిలీ

ఐంద్రజాలికుని కథ

విక్రమార్కుండు కొల్వుకూట మలంకరించి హితపురోహిత మంత్రి సామంతాదులతోఁ దాను జూచివచ్చిన విశేషముల గురించి మచ్చటింపుచున్న సమ యంబున నొక యైంద్రజాలికుఁ డరుదెంచి నమస్కరింపుచు మహారాజా ! తమ దివాణ మున కైంద్రజాలికు లనేకులు వచ్చియుందురు. వారి వారి విద్యాపాటవము మీరు జూచి యుందురు. మదీయవిద్యానైపుణ్యము గూడ దేవర పరీక్షింతురుగాక. అందులకై యరుదెంచితినని చెప్పిన నప్పుడమిఱేఁ డప్పుడు మాకుస్నాన సమయమైనది. రేపువచ్చి నీవిద్యాలాఘవము జూపింపుమని గాజ్ఞాపించెను.

విక్రమార్కుండును మఱునాడు యథాకాలమునకు సకల సామంత మంత్రి పురోహిత పౌర వారసేవితుండై సభ నలంకరించి నిన్న వచ్చిన యైంద్రజాలికునిఁ గిలువుమని ప్రతీహారి కాజ్ఞాపించెను. అతండు ద్వారదేశ మంతయుఁ బరీక్షించి వాని నెందునుం గానక వచ్చి యాజాలికుఁ డెందును గనంబడలేదని చెప్పెను.

అంతలో నొకవీరుండు ఖడ్గహస్తుండై యతి మనోహర ప్రేక్షణీయలావణ్య భూయిష్ఠయగు వాల్గంటిని వెంటఁబెట్టుకొని యాసభా ప్రాంగణమున కరుదెంచుటయు వారిం జూచి సభ్యులు తెల్లపోయి చూచుచుండిరి. అప్పుడు విక్రమార్కుండు నీ వెవ్వఁడవు? ఈ కాంత నీకేమి కావలయు నిం డేమిటికై వచ్చితివని యడిగిన నవ్వీరుం డిట్లనియె.

రాజా! నేను మహేంద్రుని సేవకుండ నా పేరు వీరస్వామి యండ్రు. సురపతి యొకనాఁడు నాపైఁ గోపముజేసి భూలోకమున గొన్ని దినములు వసింపు మని శపించెను. ఈ చిన్నది నా భార్య. ఇప్పుడు స్వర్గమున దేవతలకును రాక్షసుల కును గొప్ప యుద్ధము జరుగుచున్నది. నన్ను రమ్మని వార్త వచ్చినది నేనుబోయి

దేవతలకు సహాయము జేయవలసి యున్నది. ఈ నా భార్య నెందుంచుటకుం దోచక నీవు పరనారీ సహోదరుఁడవని విని నీకడ నుంచుటకై తీసికొని వచ్చితిని నాకీ యువతి ప్రాణములకన్న నెక్కువ ప్రీతిదాయిని యైనది. దీని నీవు భద్రముగాఁ గాపాడెద నంటివేని నీకడ నుంచెద నే మనియెద వని యడిగిన నా భూపాలుం డిట్లనియె.

మహావీరా! దేవకార్య మందఱకు విధాయక కృత్యమే. నీ భార్యను బుత్రికఁగా జూచి రక్షించెద నేకొదవయు రానీయను. నీవు శీఘ్రముగాఁ బోయి వేల్పులకు విజయము కలుగునట్లు చేయుమని పలికిన సంతసించుచు నా వీరుండు తన భార్యను విక్రమార్కుని చేతఁ బెట్టి యెల్లరు చూచుచుండ నాకసమునకు నెగసి యంతర్ధానము నొందెను.

అతం డెగిరిన మువహా రకాలములో నాకాశమున అరే నిలు నిలు పోకుము పోకుము కొట్టుము పొడువుము ఱంపుము అని యోధభటుల కోలాహలధ్వనులు వినం బడినవి. ఆ ఘోషములు విని సభ్యులందరు నీవలకు వచ్చి తలలెత్తి నింగిదెసఁ జూచుచుండిరి. ఆకాశమున మహాయుద్ధము జరుగుచున్నట్లు చప్పుడు వినంబడినది.

అంతలో నా విక్రమార్కుని ముందర నెత్తురు గారుచు దృఢ ముష్టి నిష్పీడిత కృపాణమగు హస్త మొకటి జారిపడినది. నరేంద్రుండు దానిం జూచి యోహో? ఈ చేయియు నీ కత్తియు మన వీరునిదే యని తోచుచున్నది. ఇతని హస్తము శత్రువులు ఖండించిరి కాఁబోలు. అయ్యో! పాపము అని పలుకుచుండఁగనే రెండవచేయియు గాళ్లను మొండెము తలయు ఖండితములైన వేఱు వేఱ నాన్నపాలుని ప్రోలం బడినవి.

వానిం జూచి యాచిన్నది గోలు గోలున నేడ్చుచు నురము బాదుకొనుచు మహారాజా! నా భర్త శత్రువులచేఁ జంపబడియెను. దేహమతనిదే. ఇఁక నాకు గతి యేమున్నది? మృతినొంది నాపతిం గలసికొనియెద. వేగము చితి నేర్పరిపించుము. గడియ బ్రతుకజాలనని దుఃఖించుచుండ వారించుచు నోడియందు పడతీ? నీవు విచా రింపకుము. నిన్నుఁ బుత్రికవలెఁ జూచి కాపాడెద నన్నిం బడసేల నని పలికిన నక్కలికి యిట్లనియె మహారాజా! సర్వజ్ఞుండవు. నీకు నేను జెప్పవలయునా? భర్తృవిహీనమైన యీ శరీర మెందులకై పోషింతును. వినుండు —

శ్లో. శశినాసహయాతి కౌముదీ
సహమేఘేన తటిత్ప్రలీయతే
ప్రమదాఃపతి వర్త్మగా ఇతి
ప్రతిపన్నంహి విచేతనైరపి.

మఱియు —

మృతే భర్తరియానారీ సమారోహేద్ధుతాసనం
సారుంధతీ సమాభూత్వా స్వర్గలోకే మహీయతే.

చంద్రునితో వెన్నెలయు మేఘముతో మెఱుపును భర్తతో భార్యయుఁ బోవునని యుపేతినములనుఁ గొంత తెలియును. భర్త మృతుండైనంత భార్య యగ్నిసఁ బ్రవేశించిన యరుంధతి సమానురాలై స్వర్గలోకములోఁ బెద్దకాలము సుఖించును. భర్త మృత్యుడైనను భార్య సహగమనము జేసెనేని తానేకాక భర్తను గూడఁ దరింపఁ జేయును. పతిని బ్రతుకుచున్న స్వర్గమైనది మఱియొకటి లేదుగదా మహాత్మా ! నాకు వేగ చితి రచింపఁజేయుము అగ్నిం బడియెదనని దీనయై వేడికొనియెను.

అప్పుడు విక్రమార్కుండేమి చేయుటకుం దోచక కన్నీరు గార్చుచుఁ దల్లీ ! నిన్ను నీ వల్లభున కర్పింపలేక పోయితిని. నీ మరణము చూడవలసి వచ్చినది. కతి నాత్మ యెట్టు చూతునో తెలియదు. నీవు మహాపతివ్రతవు. నీమాట కడ్డు చెప్ప రాలను. శాస్త్రవిధికిఁ బ్రతికూలము సేయ నెవ్వరితరంబు, యని పలుకుచు మంచి గంధపు దారువులు దెప్పించి యా సభాప్రాంగణ భాగంబుననే చితి రచింపఁజేసెను.

ఆ యువతియు సభ్యుల కెల్ల మ్రొక్కి భర్తయవయవములతో నగ్నికిఁ బ్రదక్షిణముజేసి యాహుతాశనమునఁ బ్రవేశించి యెల్లరు జూచుచుండగనే భస్మమై పోయినది. విక్రమార్కుండు నాఁ డింటికింబోక భుజింపక యా దంపతుల గుఱించి విచారింపుచు సాయంకాలమువఱకు నా సభలోనే కూర్చుండెను. ఆరాత్రి నిద్రయుం బట్టినది కాదు. మఱునాఁడు సభలోఁ గూర్చుండి యతండా మాటలే చెప్పుచుండ—

గీ. అమ్మ నేఁజెల్ల యెట్టిమాయాబలాఢ్యు
లమరవైరులు వారిపీచము నడంప
నాకనాకన్యులకు శక్యమా కడింది
నదులఁబరిమార్చి విజయమే నందుకొంటి.

అని పలుకుచు నమ్మహావీరుండు యధాపూర్వ వేషముతో ఖడ్గమొకచేతను మందారదామ మొకచేతను బూని నింగినుండి క్రిందికిదిగి విక్రమార్కుని నికటంబున నిలిచి నమస్కరింపుచు నిట్లనియె.

మహారాజా ! నే నిటనుండి నాకంబున కరుగువఱకు దేవదానవులకు మహా యుద్ధము జరుగుచున్నది. అందు రక్కసు లుక్కుమిగిలి మాయాబలపాటవంబున నాకులఁ గాందిశీకులఁ గావించుటయు వేల్పులు వెన్నిచ్చి పారుట కుద్యమింపఁ బెంపుమై నే నందుకొని దేవతల నిలువరించి శత్రువుల కడ్డ కట్టనై యసిధారాపాతంబునఁగొందఱ నఱకియుఁ గొందఱం గొట్టియుఁ గొందఱ నేసియు రెండుగడియలతో దానవబృందం బులఁ జెండాడి పండరగావించి పారదోలితిని.

మత్కృత్యకంబగు విజయంబు విని మహేంద్రుండు సంతసించుచు మహా [illegible] గనేంబడితిని. ఇంతదనుక నెందుంటివని యడిగిన నే నిట్లం [illegible] పరమ పంబుననే నేను భూలోకమున వసించితిని. ఇప్పుడు దేవతలకు [illegible] ము పొసంగినదని విని యరుదెంచితిని. ఈ విజయమునకు దేవర

కటాక్షమే కారణమని చెప్పుటయు నా మహేంద్రుఁడు ప్రసన్నవదనుండై వీరుఁడా! నీవిక భూలోకమున కరుగవలసిన పనిలేదు. ఇందే యుండుము. అని పలుకుచు నీ మణివలయము స్వయముగా నాకరంబునఁ దొడిగెను.

అప్పుడు నేను పరమానంద భరితుండనై స్వామీ! నేనిందు వచ్చుచు నా భార్యను భూలోకములో విక్రమార్క మహారాజునొద్ద నునిచి వచ్చితిని. ఆ యువతిని వెంటఁబెట్టికొని యతివేగముగా రాఁగలను. సెలవీయుఁడని పలుకుచుఁ దదానతిఁ గైకొని వచ్చితిని. దేవరనిమిత్తమై మధుపఝుంకారము భరితంబగు నీ కల్పతరుప్రసూన మాలికం దెచ్చితి. ధరింపుఁడని పలుకుచు నాదామంబు విక్రమార్కుని మెడలో వైచి నా భార్య యెందున్నదని యడిగెను.

విక్రమార్కుం డేమియు మాటాడలేకపోయెను. సభ్యులందఱు తెల్లపోయి యొకరిమొగ మొకరు చూచికొనఁ దొడంగిరి.

వీరుఁ— ఓ మహారాజా! మాటాడలేవేమి? నా ప్రియురాలెందున్నది? చూడవలయునని నాకు మిగుల వేడుకగా నున్నది. వేగ రప్పింపవా?

విక్రమార్కుండు— ఏమియు మాటాడక కన్నుల నీరునించుచు జల తెల్లపోయి చూచుచుండెను.

వీరుఁడు— ఏమి స్వామీ! మాటాడవు?

సభ్యుఁడు నీభార్య యగ్నిలోఁబడి మృతినొందినది.

వీరుఁడు— అయ్యో! ఇది యేమి పాపము అగ్నిఁబడనేల?

సభ్యుఁడు— ఖండితములై పడిన భవదీయ కరచరణ శిరఃకబంధాదులఁ జూచి నీవు శత్రువులచేఁజంపఁ బడితివని నీ శరీరముతోఁ గూడ నీభార్య యగ్నిం బడినది. వలదని యెంత చెప్పినను వినినదికాదు.

వీరుఁడు— అక్కటా! అవియన్నియు రాక్షస మాయలుగదా!

సభ్యు— ఏ మాయలో మాకేమి తెలియును?

వీరు— మహారాజా! నీవు పరనారీ సహోదరుండవనియు సర్థిజన కల్ప వృక్షంబవనియు నెల్లరుఁ జెప్పికొనెడు గొప్పదగు నీకీర్తి విని ప్రాణసమానయగు నా భార్యను నీకడనునిచి పోయితిని. ఇట్టి నీవు నాభార్య నంతఃపురమున దాచి యగ్నిఁ బడినదని బొంకుట ధర్మమా? వేగఁ దీసికొని వచ్చి నాభార్య నర్పింపుము.

రాజు— (చెవులు మూసికొని) రామరామ. నే నట్టి పనిఁ గావింతునా? దైవముతోడు. నీ భార్య యగ్నింబడినది. ఎల్లరుఁ జూచుచునే యుండిరి.

వీరు— మహారాజా! ఏల బొంకెదవు? నా భార్య నీ యంతఃపురమున నున్నదని రూఢిగాఁ జెప్పఁగలను. వేగ రప్పింపుము.

రాజు— (అంతఃపుర చారిణుల రప్పించి) ఈతని భార్య మన యంతః పురమున నున్నదని చెప్పుచున్నాఁడు. ఉన్నదా?

సౌవిదల్లులు — దేవిగారు గాక మఱియెవ్వరును లేరు మహారాజా !

వీరు — యథారాజా తథాప్రజా అనినట్లు రాజుగారే బొంకుచుండఁ బరిజనులు బొంకకుందురా.

సౌవిద — శుద్ధాంతమున సీకాంతారత్నము లేదు మహావీరా ! లేదు. అగ్నింబడుచుండ మేము గూడఁ జూచితిమి.

వీరు — మీ రిప్పుడు పోయి చూచి వచ్చి మఱల జెప్పుడు.

సౌవిద — (అంతఃపురమునకు కిరిగివచ్చి సిగ్గభినయించుచు) మహారాజా ! ఈయన భార్య దేవిగారితో ముచ్చటింపుచు నంతఃపురమున నున్నది. ఎట్లు వచ్చెనో తెలియదు. ఇదేమి చిత్రము !

రాజు — ఏమీ ? ఆమె యందున్నదా ? వేగఁబోయి తీసికొని రండు.

సౌవిద — అంతఃపురమునఁ బోయి యాయింతిం దీసికొనివచ్చి యెదురఁ బెట్టిరి. సభ్యులతోఁ గూడ విక్రమార్కుం డాశ్చర్యమందుచు నిదేమి చిత్రమనిమాటాడ లేక యట్టే చూచుచుండెను.

అప్పుడా వీరుండు చేతులు జోడించి జయ విక్రమార్కమహారాజా ! జయ సకలమహీపాల కోటీర ఘటిత మణిగణ కిరణ నీరాజిత చరణయుగళ ! జయ అర్థిజన కల్పభూరుహ ! నేను నిన్నవచ్చిన యైంద్రజాలికుండ నిది మదీయేంద్రజాల విద్యా లాఘవము. ఇందులకై మీరు పరితపింప వలదని పలికినంత నమ్మహీకాంతుం డత్యంత విస్మయ తరంగి తాంతరంగుఁడై వాని మెచ్చుకొనుచు భాండారికుని రప్పించి నిన్న పాండ్యభూపాలుండు పంపిన సుంక మెంత యని యడిగిన వాడిట్లు చదివెను.

శ్లో. అష్టౌహాటకకోటయ స్త్రినవతిర్ముక్తాఫలానాంతులాః
పంచాశన్మదగంధలుబ్ధమధుపా ధౌరంధరా స్సింధురాః
అశ్వానాం త్రిశతం చతుర్దశరథాః పణ్యాంగనానాంశతా
న్యేతద్విక్రమ భూమిపాల భవత స్తత్పాండ్యరాట్ప్రేషితం.

ఎనిమిదికోట్ల బంగారము తొంబదిమూఁడు తులముల ముక్తాఫలములు నేబది మదపుటేనుఁగులు మూఁడువందల గుఱ్ఱములు పదునాలుగు రథములు రెండువందల వంది వారాంగనలు పాండ్యరాజు నిన్ననే పంపియున్నాఁడని చెప్పగా నా వస్తువు లన్నియుం దెప్పించి యా మహారాజు ఐంద్రజాలికునకుఁ గానుకగా నిచ్చివేసెను. అతండు మిక్కిలి సంతసించుచు నా ధనము గైకొని మహారాజువలె నిజపురంబున కరిగెను.

శ్లో. ఇంద్రజాల విదుషః ప్రవీణతాం
భూమిజానిరవలోక్య విస్మితః
పాండ్యభూపతి సమర్పితం ధనం
దత్తవానితిహిపక్షి సాంప్రతం.

అని యెఱింగించి యతిపతి కాలాతీతమగుటయు నవ్వలికథ పై మజిలీయం దిట్లు చెప్పం దొడంగెను.

209 వ మజిలీ

దేవకన్యావివాహముకథ

మదనమంజరి విక్రమార్క నృపసార్వభౌముం దలకాపురంబునకు వచ్చి త్రిపురసుందరి వివాహ మాడుననియు నప్పుడొక గొప్ప సభ జరుగుననియు నప్పుడు వేల్పు లందరు రావలయుననియు దేవలోకములన్నియుం జాటింపం జేసినది.

దానం జేసి యమ్మహారాజుం జూడ వేడుకపడుచు నా సుముహూర్తమునకు ముందుగనే గరుడ గంధర్వకిన్నర కింపురుష సిద్ధవిద్యాధర యక్ష రాక్షస ప్రభృతులు దేవతా విశేషలు స్త్రీ బాలవృద్ధముగా వచ్చి యలకాపుర మలంకరించిరి. కుబేరుండును వారి కందఱకుం దగిన విడిదెల నియమించి యాదరించెను.

మఱియు —

క. రంభోర్వశీ ముఖాప్సర
రంభోరుజనంబు నాట్య రమణీయ కళా
రంభోత్సాహాంచిత సం
రంభంబున వచ్చెనమర రాజసభంగన్.

ఉ. వేడుకఁ మూని వచ్చిరరసింప భవ్యవిభవుండు గానవి
ద్యాక నిపుణుండు తుంబురుఁ డుదారయశోనిధి విక్రమార్కభూ
జాని వివాహ లగ్న దివసంబునఁ దన్మహనీయ సాహసో
పానమిత ప్రతాప సుగుణాదుల గానము సేయు వేడ్కతోన్.

వివాహలగ్నంబా సన్నంబగుడు కుబేరుని తమ్ముఁడు మాణిభద్రుఁడు మదనమంజరీ ప్రబోధితుండై నాకంబున కరిగి దేవేంద్రుడు నడిగి మాతలి సారథికంబగు రథంబు దీసికొని భూలోకంబునకుం బోయి విక్రమార్క మహారాజుం గాంచి లగ్న పత్రిక నిచ్చి విచ్చేయుమని ప్రార్థించుటయు నమ్మహారాజు అహా! వేల్పులెల్ల నన్నుఁ బెద్దఁజేసి యాహ్వానించుచున్నారు. నేనెప్పుడైనను దద్దయాపాత్రుండనగుటఁ బవిత్రుండనని తలంచుచుంటి నెట్లయిన నమ్మహోత్సవంగాంచి కృతార్థుండ నగుటయే లెస్స యని యాలోచించుచు నవ్విమానమునకుఁ బ్రదక్షిణము జేసి మాతలి దత్తంబులగు దివ్యమాల్యానులేప నాంబరాదుల ధరించి నవ్యతర తేజోవిరాజ మానుండై యక్కాంచన రథ మెక్కి యక్కణ గతియందే నలకాపురంబున కరిగెను.

సంబరాచిత భేరీమృదంగాది మంగళ నినాదములతో నతనికి సీమాప్రవేశము నందారు నప్పటియందు గాంచి వేల్పులెల్ల నతనిని నలుసులుపుంచఁ బలువంతమగు నరసంపు కెంపుల మ్రోలఁ గూర్చుండబెట్టి తాము పాటదారులై ముందు నడచుచు రంభోర్వశులు నృత్యము సేయ దుంబురుఁడు వీణ మేలగింపఁ గిన్నరులను వదింప

నవేర మహోత్సవములతో విక్రమార్క చక్రవర్తి నలకాపురవీధుల నూరేగింపుచున్న సమయంబున యక్షకాంతలు సౌధాంతరముల వసించి సంభ్రమముతో నతనిం గాంచుచు,

సీ. వీఁడఁటే మనయక్షువెలఁది కాపాలికా
బాధము బాధఁ బాపిన ధన్యతముఁడు
వీఁడఁటే నిఖిల పృథ్వీనాథుల జయించి
కరములందిన పరాక్రమ వినోది
వీఁడఁటే కిటివెన్క వెనరసాతలమేగి
బలిచేతఁ బూజింపఁ బడినవాఁడు
వీఁడఁటే రవిదత్త పృథుకుండలముల భూ
సురుల కిచ్చిన సువితరణశాలి

గీ. వీఁడఁటే విక్రమార్క పృథ్వీధవుండు
అహహ! ఈతని సౌందర్య మద్భుతంబు
వీనిఁగోరుట సురసతుల్ వింతగాదు
మూఁడులోకంబులేలంగ వీఁడె చాలు.

అని పౌరనారీజనంబు తద్గుణంబు లగ్గింపుచుఁ బుష్పములు జల్లుచుండ నలకా నగర వీధులన్నియు నూరేగించి వివాహమంటప వేదిం బ్రవేశపెట్టిరి. ఆ శుభలగ్నమున దేవతావివాహ విధానంబున మాణిభద్రుండును మదనమంజరియుఁ త్రిపురసుందరిని విక్రమార్క చక్రవర్తికి సాలంకృత కన్యాదానము గావించిరి. అప్పుడు——

క. ఆగిరి సురకాంతలు కొని
యాడిరి తత్కీర్తిపతసు లనురాగముతోఁ
బాడిరి గంధర్వులు గమి
గూడి సురల్ పుష్ప వృష్టిఁ గురిపించి రటన్.

భూలోక కోకస్తనీ విలక్షణ నిరుపమ సౌందర్యచాతుర్యాతి శయంబులం బొలుపొందు త్రిపురసుందరిం గాంచి విక్రమార్కుండు ప్రహర్ష సాగరంబున మునుంగుచుండెను. మఱియు నవ్వివాహదీక్షావసానదివసంబున నలకాపురంబున నమ్మహారాజును గురించి గొప్ప సభ గావించిరి. అందు ముందుగా మాణిభద్రుడు లేచి యమ్మహారాజు తమకుఁ గావించిన యుపకార ముగ్గడించుచుఁ దరువాత నతండు జేసిన సాహసవితరణాది గుణగణంబులఁ దెలియఁజేసెను.

అప్పుడు గరుడ గంధర్వాది దేవతలు ఆ నృపాలునిమీదఁ రచించుకొని వచ్చిన పద్యముల నీరీతిఁ గీర్తించిరి.

గంధర్వులు— శ్లో. చిరేణహుత్వాప్యనవాప్త కామితం
ద్విజంగి రౌకస్త్రచి దార్తచేత సం
కృతార్థయామాసహే విక్రమోచిరా
దితీవా గంధర్వగణాస్తువంతి.

ఒకానొక పర్వతముందొక బ్రాహ్మణుఁడొక దేవతను గురించి యొక కోరిక మీఁద చిరకాలమునుండి హోమము జేయుచున్నను నా దేవత ప్రత్యక్షమైనదికాదు. విక్రమార్కుఁడా వార్తవిని యందుఁబోయి యతని కామితము దీర్పకున్న నాదేవతకుఁ దన శిరము నతికి బలియిచ్చుటకుఁ బ్రయత్నింపఁగా దేవత ప్రసన్నయై యా విప్రుని కోరికఁ దీర్చినది. వింటిరా ? ఈ మహాత్ముని సాహసమని గంధర్వులు పొగడినంతఁ గిన్నరు లిట్లనిరి.

కిన్నరులు— శ్లో. దత్తాని చత్వారి మహార్ణవేన
రత్నాని సో విక్రమ భూమిపాలః
మహీసురాయ ప్రదదావితీమాం
కథాంపఠంతిస్మహికిన్న రాస్తదా.

విక్రమార్కుం డొకయాగమును దలపెట్టి చేయుచు సముద్రుని గిలుచుకొని రమ్మని యొక విప్రు నంపెను. అతండు నోయి సముద్రములోఁ బుష్పాంజలిఁ జల్లి విక్రమార్క సందేశ మెఱింగించినంత సముద్రుఁడు నాలుగు రత్నములు దెచ్చి వానికిచ్చుచు వీనిలో నొకటి ధనమిచ్చును. ఒకటి భోజ్యభోజ్యాది సకల పదార్థముల నిచ్చును. ఒకటి చతురంగ బలముల నిచ్చును. ఒకటి వస్త్రాద్యలంకారము లిచ్చునని యంపెను. విక్రమార్కుం డా రత్నములఁ జూచి వీనిలో నీ కిష్టమైన దానిం దీసికొనుమని చెప్పగా నా విప్రుం డింటికిఁ బోయివచ్చి మహారాజా! నా కొడుకు చతురంగ బలము లిచ్చు దాని కోడలునగ లిచ్చుదాని భార్య భోజ్యపదార్థము లిచ్చుదానిం గోరిరి అవి మూడుఁను నాకు సమ్మతములుకావు. ధనమిచ్చుదానినే నా కిమ్మని కోరిన నవ్వుచు నాలుగు రత్నములు వానికే యిచ్చి సంతుష్టుం జేసెను. విక్రమార్కుని వంటి వదాన్య చక్రవర్తి యెవడున్నాఁడని కిన్నరులు నుతింపగా సిద్ధు లిట్లనిరి.

సిద్ధులు— శ్లో. ఇతఃపరం విక్రమభూమిపాల
సపత్సరంతకిల వర్ణినం సః
పురేలిషిచ్య ప్రదదౌధనానీ
త్యేతాంకథాంతాం ప్రవదలతి సిద్ధాః ॥

ఒకనొక బ్రహ్మచారి తపము జేయుచుఁ దన చెంత కరుదెంచిన విక్రమార్కుని జూచి యాశీర్వదించి నీ కేమి కోరికయున్నదని యడుగఁగా పెండ్లియాడి రాజ్యము చేయవలయునని యభిలాష యున్నది, ఎట్లు తీరును అని కోరఁగా నంతొక పట్టణము నిర్మింపఁజేసి చతురంగ బలములిచ్చి ధన ధాన్యములిచ్చి యా దేశమునకా

బ్రహ్మచారిని రాజుగాఁజేసె నీ మహారాజ ఉదారత వింటిరా అని సిద్ధులు చెప్పగా సాధ్యు లిట్లనిరి.

సాధ్యులు— శ్లో. మధ్యేసముద్రం క్వచిదద్రిశృంగే
దుర్గాలయే ప్రేతకబంధ యుగ్మం
చక్రేసజీవం మృదుసాహసేన
రాజేసి సార్థం ప్రవదంతి సాధ్యాః

సముద్ర మధ్యంబున నొక పర్వత కూటమున నొప్పుచున్న దుర్గాలయమున మృతినొందిన రెండు మొండెములున్నవి. తలలు వేఱుగా నున్నవి. ఈ సాహసాంకుడా గుడి కా రవిని యక్కొండకుఁబోయి శిలాశాసనము చదివి తన శిరఃక రనము జేసికొనఁబోవునంతలో నమ్మవారు ప్రత్యక్షమై యతని కంఠము కోసికొననీయక చె తిపట్టుకొని యతని కోరిక ప్రకారము ఆ మొండెముల తలలతోఁ గలపి బ్రతికించి యంపినది.

అని యమ్మహాత్మునిపై తమదమ రచించిన గీతములన్నియు గంధర్వాదులు పాడినపిమ్మట సిగ్గభినయించుచు విక్రమార్కుండులేచి వారికెల్ల మ్రొక్కుచు మహాత్ములారా! నాయందు సుగుణ లేశమైన లేకపోయినను బుత్రవాత్సల్యమునఁ బెద్దగా నగ్గించుచున్నారు. ఇది నాకు సిగ్గగుచున్నది. మీ కనేక వందనము లర్పించుచున్నాను స్తుతి పాఠములు విరమింపుఁడని ప్రార్థించుటయు వారందఱు కరతాళములు మ్రోగించిరి.

అప్పుడు మదనమంజరి మెల్లన నతని ప్రక్కకుఁ బోయి మహారాజా ! నా ముద్దు చెల్లెలింది మాయక్క కూఁతురు త్రిపురసుందరిం బెండ్లి యాడితి నానందించితిమి. మఱియు దేవతా కన్యకలు పెక్కండ్రు భవదీయ గుణ ప్రఖ్యాపకములగు సుపాఖ్యానములు విని నిన్ను వరించి విరహపరితాపంబు జెందుచున్నారు. వారందరు నీ సభకువచ్చి నీతోఁ జెప్పుమని నన్నాశ్రయించుచున్నారు. నీ వార్త ఆనశరణ్యుఁడవు గదా! వారి నాపద పాల్సేసి యెట్లుపేక్షింతువు ? కరుణించి వారినందఱ భార్యలగా స్వీకరింపఁ బ్రార్థించుచున్నానని విన్నవించుటయు స్మేరాదకుర మనోహర వదనుండై దేవీ! నీయాజ్ఞ యెట్లో యట్లు కావించెం నవహితుండ నైతినని పలుకుటయు నాయకకాంత తక్షణము యందున్న కన్యకల రప్పించిరి.

సీ. సకల కాకోదర సార్వభౌముండైన
వాసుకి మనుముకా లీసువదన
గంధర్వవంశ ప్రకాశకుండగు చిత్ర
రథు పుత్ర పుత్రి యీ రాజవదన
ఈ కాంత విద్యాధరేంద్రు కూఁతిమి పట్టి
కిన్నర కన్నె యీ సన్ను తాంగి

అప్సర ప్రవరకన్యారత్న మీయోష
దానవకన్య యీ తరళనయన

గీ. బ్రహ్మచే వీరు సృష్టింపఁబడిరి తరుణు
లిరువు రసురుల వంచింప కొఱకు మున్ను
ధనదుఁ డిందాక తనచెంత నునిచికొనియె
వారు నిన్గోరుచున్నారు ధారుణీంద్ర.

అని మదనమంజరి యా యాసుందరులం జూపుచు వీరి పెండ్లియాడు మని కోరిన శిరఃకంపమున నంగీకారము సూచింప నానందింపుచు దేవ యువతులెల్ల నతని మెడలోఁ బుష్పదామంబు వైచి వరించుచు నతని యెడమప్రక్క నిలువంబడుచుండిరి.

అట్లా మహారాజు నూర్వుర దివిజకాంతల గాంధర్వ విధానంబున భార్యలగా స్వీకరించి ప్రమోద మేదుర హృదయుండైయున్న సమయంబునఁ గుబేరుఁడు లేచి యిట్లనియె.

మహారాజా! నీ సద్గుణంబులు వినియుఁ బురుహూతుఁ డిందు రాసందులకు మిక్కిలి పరితపించుచు నిన్ను వైభవముతో విమాన మెక్కించి యందుఁ దీసికొని రమ్మని మాతలి నంపియున్నాఁడు. మనమందఱ మీ విభవముతో నందుఁ బోవుదమే యని యడిగిన విక్రమార్కుండు అహా! ఇంతకన్న నా కాచరణీయ మేమియున్నది! నేను ధన్యుఁడనేకదా? ఆ శతక్రతు దర్శనము జేసి కృతకృత్యుండ నగుదునని పలికెను.

అప్పు డతని భార్యలతోఁ గూడ నా విమానముమీఁద గూర్చుండఁబెట్టి యందు వచ్చిన వేల్పులతోఁ గూడికొని కుబేరుం డతని నాకమునకుఁ దీసికొనిపోయెను. అమరావతీ పురవీథులం దమ్మహారాజు నూరేగింపుచు దేవకాంతలు పూవులు జల్లుచుండ దేవసభా భవన ప్రాంగణమునకుఁ దీసికొనిపోయిరి.

అం దతండు విమానంబు దిగి చేతులు మోడించుచుఁ గుబేరాది దిక్పతులు ముందు నడువ సభాంతరాళంబున కరుగుచుండ మహేంద్రుడు కొంతదూర మెదురు వచ్చి యతని నమస్కారము లందికొనుచుఁ జేయిం బట్టుకొని తీసికొనిపోయి తన యర్ధసింహాసనమునఁ గూర్చుండఁ బెట్టుకొనియెను.

అప్పుడు దిక్పతులెల్ల తమ తమ పీఠము లలంకరించిరి. గరుడ గంధర్వాదు లొకవంకను దేవతాయతు లొకవంకను సిద్ధ సాధ్యాది సామాజికు లొకవంకను సభ నలంకరించిరి. బృహస్పతి లేచి ప్రారంభోపన్యాసమున విక్రమార్కుని గుణము లభినుతించెను. పిమ్మట దేవేంద్రుం డతని నుపలాలింపుచు వత్సా! విక్రమార్కా? ప్రతి నిత్యము నీవు గావించు సాహసాది కృత్యంబు లాదిత్యు లెప్పటి కప్పుడు మా చెవిం బడవేయుచున్నారు. నీ చర్య లొకదాని కన్న నొక టద్భుతముగా నున్నవి.

తృణముగానైన (పాణమును గణింపవుగదా? నీ చరిత్రమున స్వార్థపరత్వ మించుకయు గానిపింపదే? నీ సాహస కృత్యములకు మెచ్చుకొని వారు వారిచ్చిన వస్తువు లొక్కొక్కటియే భూలోకమునకు సరిపడియున్న వట్టి వాని గవ్వగానైన గణింపక యర్థులకిచ్చివేసితివే? నీ యౌదార్య మెన్నినాల్కు పొగడినను దురముట్టునా! నీ సుకృతమునకు నా స్వర్గాధిపత్య మొసంగినను సరిపడదు. పెక్కేల వినుము.

క. ఇదివఱకు పుడమి నేలిన
పృథివీపతులందు నీ ప్రవృత్తిఁగల నృపుం
డుదయింప లేదె యిఁక సుం
డుదయింపఁడు నీకు నీవయుద్ది మహాత్మా!

అని పలికినంత దిక్పతులందఱు సత్యము సత్యము అని యతని మాట లనువదించిరి. సభ్యులెల్లరు సురపతి యదార్థము వాకుచ్చెనని యుచ్చస్వరంబుల నుచ్చరించిరి. దుందుభులు మ్రోగె. గంధర్వులు పాడిరి. అప్పుడు వినోదముగా రంభోర్వసులు నృత్యముచేసిరి. అప్పుడు తుంబురుం డతని సంగీత విద్యాపాటవంబు దెలియఁదలంచి మహారాజా! ఈ నాట్యము సేయువారలలో నిది రంభ యిది యూర్వశి వీరిద్దరకు నృత్యకళా కౌశల్యములోఁ దగవు గలిగియున్నది. అందలి తారతమ్యము నిరూపింప మావశమైనదికాదు. మీరు సకలకళా పరిపూర్ణులని విని యుంటిమి. వీరి నాట్యము చూచుచుండిరిగదా? వీరిలో నెవ్వతె నిపుణయో యెఱిం గింపుమని యడిగిన నమ్మహారాజు చేతులుజోడించి యిట్లనియె.

గాంధర్వ విద్యా స్వరూపులై యొప్పుచున్న తుంబురు నారద ప్రభృతులనే నలంకరింపఁబడియున్న యీ మహాసభలోఁ గించిజ్ఞుఁడునగు నన్నిట్లడిగిన నేమి చెప్పగలను. అయినను నాకుఁ దోచినంత నుడివి తప్పులు దిద్దించుకొనియెదం గాక. రంభకంటె నూర్వశియే నృత్యవిద్యా నైపుణ్యము గలది. అని యందలి కారణంబు లన్నియుం జెప్పి దేవగాయకులనెల్ల నాశ్చర్య సముద్రంబున ముంచివేసెను.

అప్పుడు దేవేంద్రుండు మహారాజా! నీవు సకలవిద్యా పారంగతుండవు. ముప్పదిరెండు సుగుణంబులు నీయందు సంపూర్ణముగా నున్నవి. నీవు పెద్దకాలము భూమిం బాలింపఁగలవు. నీవు గూర్చుండఁదగిన సింహాసనము పుడమియందు లేదు. ముప్పదిరెండు బొమ్మలతో నొప్పుచున్న రత్నసింహాసనము నీ కిచ్చుచున్నాను. దానిపైఁ గూర్చుండి ప్రజల బాలింపుము. మఱియుఁ గల్పవృక్షంబు మొక యొకటి ఇచ్చుచున్నాను. దాని మీ పెరటిలో నాటింపుము. దాని నర్తుల కీయరాదు. మూడు [illegible] నీ యింటనుందును. కలుషితంబగు ధనంబు నీ యిష్టము వచ్చినట్లు [illegible]. దానంజేసి నీకే కొదువయు నుండదని యుపదేశించి మాతలి [illegible] విమానముపై భార్యలతో నతని నెక్కించి తానిచ్చిన వస్తువాహనము

లతోఁ గూడ నా పట్టణమంతయు వెండియు నూరేగింపఁజేసి పొలిమేరవఱకు వేలుపులతోఁ గూడ సాగనంపి యంపించెను.

మహేంద్రుఁడైన నేమి హరిహరాదులైన నేమి ? యతఁడు చేసిన సుకృతం బునకు దాసులై వెనువెంటఁ దిరుగవలసినదే కదా ! మదనమంజరియు మాణిభద్రుండు నవ్విమాన మెక్కి యుజ్జయినీ పురమువరకు వచ్చి యతని నింటఁ బ్రవేశపెట్టి తదనుజ్ఞఁ గైకొని నిజనివాసంబున కరిగిరి.

విక్రమార్కుండు తాను దేవలోకంబున కరిగి వచ్చిన వృత్తాంత మంతయు మంత్రులకెఱింగించి వారి నానందింపఁ జేయుచు నా దేవతా యువతులతోఁ గొన్ని దినంబులు క్రీడాశైలముల యందుఁ గేళికోద్యాన వనములందు నదీసైకత ప్రదేశముల యందు విహరింపుచు శ్రీకృష్ణుండవోలె దక్షిణ నాయకుండై యందఱ గంధర్వ క్రీడల నానంద పరవశలం గావింపుచు మఱియు దన్నువరించిన కళింగసేనాది రాజకన్యలఁ గొందఱం బెండ్లియాడి స్వర్గలోకంబు పాకశాసనుండువోలె ధరణీరాజ్యంబు పాలింపుచుండెను. అని యెఱింగించి మణిసిద్ధుండు,

సీ. స్తంభన మోహనోచ్చాట నాకర్షణ
మారణోద్వేజ నోన్మాననములు
వాదవయస్తంభ వశ్యపురక్షోభ
గజకరణాదృశ్య కరణములు
పసుపక్షి మృగ ముఖ్య బహురూపధారణా
విధి పరకాయ ప్రవేశములు
సర్వాంజన మహేంద్రజాల మాయోపాయ
మణిమంత్ర తంత్ర సామర్థ్యములును

గీ. ద్వీప దుర్గాది మర్గ ప్రదీపనములు
సమ్మతకిర భాస్కరోదయ వ్యత్యయములు
సకల జంతు భాషా పరిజ్ఞానములును
నాదిగాఁగల విద్యల నాతఁ డెఱుఁగు.

తత్ప్రతి పాదకంబులగు కథలు కొన్ని గలిగియున్నవి. వానిలో నీకిప్ప డుత్కృష్టియుం జెప్పలేదు. వేరొకప్పుడు వక్కాణించెదం గాక యని మఱియు,

క. ఈ విక్రమార్క చరితము
పావనమతి వినిన వ్రాయఁ బఠియించిన సు
శ్రీ వెలయుఁ బెరుగు నాయువు
సేవింతు [illegible] జంతుల్.

అని యెఱింగించుచు నవి యుష్ణగ్రహాలందు మూపు లెగర వైచుచు మహాత్మా

ఇంతటితో నతని చరిత్రము ముగిసినదని పరితపించుచుంటిని. ఇంకనుం జెక్కు కథలు గలవని చెప్పుటచే మురియుచుంటి. సావధానముగా వానినెల్ల ముందు జెప్పుదురుగాక యని యయ్యతి చరణంబుల మ్రొక్కుచుఁ గావడి యెత్తుకొని యా కథా విశేషములనే ధ్యానించుచు గురువుగారివెంట నరుగుచుండెను.

క. మంగళము శైలజామణి
తాంగునకుం దారహీరహారోపమ శు
భ్రాంగునకున్ గోరాట్పు తు
రంగునకున్ సత్కృపాంత రంగున కెలమిన్.

క. కోరిక దీరఁగ రుధిరో
ద్గారి సమాంతరమునందుఁ దగనీభాగం
బారూఢిఁజేసి యిచ్చితిఁ
గారుణ్యముతోడఁ దీని గైకొనుమభవా ?

గద్య. ఇది శ్రీమద్విశ్వనాథసదనుకంపాసంపాదితకవితావిచి
త్రాత్రేయమునిసుత్రామ గోత్రపవిత్రమధిర కులకలశజల
నిధిరాకాకుముదమిత్ర లక్ష్మీనారాయణపౌత్రకొండ
యార్యపుత్రసోమిదేవీ గర్భశుక్తిముక్తాఫల
విబుధజనాభిరక్షిత సుబ్బన్నదీక్షితకవి
విరచితంబగు కాశీయాత్రా చరిత్ర
మనుమహా ప్రబంధంబున
నవమి భాగము
సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ విశ్వనాథార్పణమస్తు.



శ్రీ లక్ష్మీ గణేష్ ప్రింటర్స్
విద్యాధరపురం — విజయవాడ 12.

